# గ్రామ సచివాలయం

## అన్ని మెటీరియల్స్ ఒకే చోట


**Visit Telugu Facts For more information**
**About గ్రామ సచివాలయం Jobs**

YouTube

https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw


గ్రామ సచివాలయం ఉద్యోగాలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులకు సులభంగా చదవడానికి వీలుగా అందుబాటులో ఉన్న అన్ని PDF మెటీరియల్స్ ఒకే ఫైల్ లాగా పొందుపరచడం జరిగినది.


ఈ PDF ని మిత్రులందరికీ షేర్ చేసి ఉద్యోగ సాధనలో వారికి మీ సహాయం అందించండి.

# గ్రామ సచివాలయం ఉద్యోగాలు

## PART A & B FULL SYLLABUS

### కేటగిరి 1 పార్ట్ A పూర్తి సిలబస్ (జనరల్ స్టడీస్ & మెంటల్ ఎబిలిటీ)

75 మార్కులు

## i) జనరల్ మెంటల్ ఎబిలిటీ రీజనింగ్

1. సంఖ్యశ్రేణులు
2. అక్షర శ్రేణులు
3. భిన్నమైనది గుర్తించుట
4. పోలిక పరీక్ష
5. కోడింగ్ డీ కోడింగ్
6. ర్యాంకింగ్ సిట్టింగ్ అరేంజ్మెంట్
7. రక్తసంబంధాలు
8. దిశాత్మక పరీక్ష
9. పదాల అమరిక - లాజికల్ సీక్వెన్స్
10. వాక్యాల అమరిక
11. తర్కవాదము
12. సంభావ్యతలు
13. గడియారం
14. క్యాలెండరు
15. వెన్ చిత్రాలు
16. అర్థమెటికల్ రీజనింగ్
17. కామన్ సెన్సు టెస్ట్

ప్రతిరోజు కరెంటు అఫైర్స్ మరియు ఉచితంగా గ్రామ సచివాలయం బుక్స్ పొందండి **Telugu Facts YouTube**

https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw

## ii) అర్థమెటిక్ మరియు దత్తాంశ విశ్లేషణ

1. ప్రాథమిక సంఖ్యామానము
2. సూక్ష్మీకరణలు
3. భిన్నాలు, దశాంశ భిన్నాలు
4. శాతములు
5. సగటు లేదా సరాసరి
6. నిష్పత్తి మరియు అనుపాతము
7. లాభ నష్టాలు
8. కాలము - పని
9. కాలము - దూరము
10. బారువడ్డి - చక్రవడ్డి
11. వయస్సులు
12. క్షేత్రమితి
13. రుసుములు
14. భాగస్వామ్యాలు
15. రైళ్ళు
16. పడవలు ప్రవాహాలు
17. పైపులు తొట్టెలు
18. దత్తాంశ విశ్లేషణ

## iii) రీడింగ్ కాంప్రహెన్షన్

1. తెలుగు
2. ఇంగ్లీష్

ప్రతిరోజ కరెంటు అఫైర్స్ మరియు ఉచితంగా గ్రామ సచివాలయం బుక్స్ పొందండి **Telugu Facts YouTube**

https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw

## vi) జనరల్ ఇంగ్లీష్

1. Parts of speech
2. Tenses
3. Active voice & Passive voice
4. Prepositions
5. Articles
6. Degrees of comparison
7. Direct and indirect speech
8. Questions & Question Tags
9. Types of Sentences - Simple, Compound & Complex sentences, Synthesis of Sentences
10. Synonyms
11. Antonyms
12. Spelling Test
13. Correction of sentences
14. Idioms & Phrases
15. One word substitutions
16. Kinds (Types) of sentences
17. Letter writing

## v) ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం

1. **కంప్యూటర్ పరిణామక్రమము - ఆవిష్కరణ, కంప్యూటర్ తరాలు**
2. **కంప్యూటర్ లోని వివిధ భాగాలు - ఇన్ పుట్, అవుట్ పుట్, ప్రాసెసింగ్ వ్యవస్థ, మెమొరి వ్యవస్థలు**
3. **ఇంటర్నెట్, ఈ మెయిల్, ఇతర నూతన సాంకేతిక వ్యవస్థలు**
4. **డిజిటల్ ఇండియా - కంప్యూటర్ అక్షరాస్యత పతకాలు**
5. **సూపర్ కంప్యూటర్స్ , సెల్ ఫోన్ టెక్నాలజీస్**

ప్రతిరోజు కరెంటు అఫైర్స్ మరియు ఉచితంగా గ్రామ సచివాలయం బుక్స్ పొందండి **Telugu Facts YouTube**
https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw

## vi) అంతర్జాతీయ, జాతీయ మరియు ప్రాంతీయ స్థాయిలో వర్తమాన అంశాలు

## (కరెంటు అఫైర్స్)

## vii) దైనందిన జీవితంలో జనరల్ సైన్సు యొక్క ప్రాముఖ్యత మరియు శాస్త్రసాంకేతిక రంగాలలో వర్తమాన అంశాలు మరియు అభివృద్ధి.

1. జీవశాస్త్రము పరిచయం
2. జీవుల వ్వర్గీకరణ
3. కణజీవశాస్త్రం - వృక్షకణము, జంతుకణం
4. వృక్షశాస్త్రం - మొక్కలు వాటి శాస్త్రీయ నామాలు - మొక్క యొక్క వివిధ భాగాలు - వాటి విధులు
5. వృక్ష శాస్త్రము - కిరణజన్య సంయోగ క్రియ, శ్వాసక్రియ ప్రసరణ ప్రత్యుత్పత్తి విసర్జన వ్యవస్థ పోషణ మరియు నియంత్రణ సమన్వయం.
6. ఉపయోగకరమైన జంతువులు - వాటి ఆర్ధిక ప్రాముఖ్యత.
7. పోషణ - పోషకాలు - విటమిన్స్ - న్యూనత వ్యాధులు
8. మానవ శరీర ధర్మ - , జీర్ణవ్యవస్థ శ్వాసవ్యవస్థ , రక్త ప్రసరణ వ్యవస్థ , నాడీ వ్యవస్థ, అస్థిపంజర వ్యవస్థ, కండర వ్యవస్థ, స్రావ అంతఃస్రావక వ్యవస్థ , విసర్జక వ్యవస్థ, ప్రత్యుత్పత్తి వ్యవస్థ.
9. జ్ఞానేంద్రియాలు - , కన్ను , చెవి , ముక్కు , నాలుక, చర్మము
10. సూక్ష్మ జీవ శాస్త్రము
11. వ్యాది విజ్ఞాన శాస్త్రము

ప్రతిరోజు కరెంటు అఫైర్స్ మరియు ఉచితంగా గ్రామ సచివాలయం బుక్స్ పొందండి Telugu Facts YouTube
https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw

## viii) ఫిజిక్స్

1. ప్రమాణాలు - కొలతలు
2. గతి శాస్త్రము
3. తరంగాలు- ధ్వని
4. ఉష్ణము
5. కాంతి
6. అయస్కాంతత్వము
7. విద్యుత్
8. ఆధునిక భౌతిక శాస్త్రం, ఎలక్ట్రానిక్స్
9. ప్రవాహి శాస్త్రము, తలతన్యత, , స్నిగ్ధత, కేశనాళికీయత.
10. మన విశ్వం - సౌర కుటుంబం

## ix) రసాయన శాస్త్రము

1. మూలకాలు - సమ్మేళనాలు - వివిధ రసాయనాల వ్యవహారిక, సాంకేతిక మరియు రసాయన నామములు
2. కృత్రిమ దారాలు మరియు ప్లాస్టిక్స్
3. పరమాణు నిర్మాణం
4. మూలకాల వర్గీకరణ
5. లోహ శాస్త్రము
6. కర్బన రసాయన శాస్త్రము
7. రసాయన శాస్త్రము - శాస్త్రం పరిశ్రమలు
8. ప్రధానమైన వాయువులు - ఆక్సీజన్, హైడ్రోజన్, కార్బన్ డై ఆక్సైడ్, ముఖ్య మూలకాలు - సల్ఫర్, నైట్రోజన్, ఫాస్పరస్ మరియు క్లోరిన్.
9. కార్బోహైడ్రేట్స్ - ప్రోటీన్లు - నూనె - కొవ్వులు
10. ఆమ్లాలు - క్షారాలు - లవణాలు

ప్రతిరోజు కరెంటు అఫైర్స్ మరియు ఉచితంగా గ్రామ సచివాలయం బుక్స్ పొందండి **Telugu Facts YouTube**
https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw

## x) సుస్థిర అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ

1. పర్యావరణం - శిలావరణం - జలవరణం - వాతావరణము - జీవావరణం - పర్యావరణ విధులు.
2. ఆవరణ శాస్త్రం
3. పర్యావరణము - సహజ వనరులు - అటవీ జల భూ ఖనిజ శక్తి వనరులు
4. జీవ వైవిధ్యత
5. పర్యావరణ కాలుష్యం
6. ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ సదస్సులు, ఒప్పందాలు, ఒడంబడికలు
7. సుస్థిర అభివృద్ధి - సుస్థిరాభి వృద్ధి అనుకూల విధానాలు
8. సుస్థిర అభివృద్ధికై భారత ప్రభుత్వం చేపడుతున్న చర్యలు
9. సుస్థిర అభివృద్ధి పర్యావరణ పరిశుభ్రతలో జీవ సాంకేతిక అభివృద్ధి
10. సుస్థిర అభివృద్ధి - జాతీయ పర్యావరణ పరిరక్షణ చట్టాలు, సంస్థలు
11. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న సంస్థలు
12. భారతదేశంలో పర్యావరణ ఉద్యమాలు లేదా జీవావరణ ఉద్యమాలు.

ప్రతిరోజు కరెంటు అఫైర్స్ మరియు ఉచితంగా గ్రామ సచివాలయం బుక్స్ పొందండి **Telugu Facts YouTube**
https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw

# గ్రామ సచివాలయం ఉద్యోగాలు

## కేటగిరి 1 పార్ట్ B పూర్తి సిలబస్ (హిస్టరీ, ఎకానమీ, జాగ్రఫీ, పాలిటీ)

75 మార్కులు

## ఆంధ్రప్రదేశ్ పై ప్రాముఖ్యతనిస్తూ భారతదేశ సంస్కృతి మరియు సంప్రదాయాలు

### i) భారతదేశ చరిత్ర

1. శిలా యుగము - హరప్పా నాగరికత - వేద కాలము
2. జైన, బౌద్ధ మతాలు
3. మౌర్య సామ్రాజ్యము
4. శాతవాహనులు
5. గుప్తులు
6. చాళుక్యులు, పల్లవులు
7. ఇస్లాం పాలకులు, ఢిల్లీ సుల్తానులు
8. మత సంస్కరణోద్యమాలు - భక్తి, సూఫీ ఉద్యమాలు
9. కాకతీయులు
10. విజయనగర సామ్రాజ్యము
11. కుతుబ్షాహీలు, మొఘల్ సామ్రాజ్యం
12. బ్రిటిష్ సామ్రాజ్య స్థాపన - బ్రిటిష్ వారి పాలనా విధానాలు
13. ఈస్టిండియా కంపెనీ గవర్నర్ జనరల్, బ్రిటిష్ పార్లమెంట్ వైశ్రాయ్ లు
14. జాతీయోద్యమం - పత్రికలు, వివిధ సంస్థల పాత్ర
15. సాంస్కృతిక పునరుజ్జీవనము - మత సంస్కరణలు
16. అతివాద, మితవాద యుగాలు
17. గాంధీ యుగము.

ప్రతిరోజు కరెంటు అఫైర్స్ మరియు ఉచితంగా గ్రామ సచివాలయం బుక్స్ పొందండి Telugu Facts YouTube
https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw

## ii) ఆంధ్ర ప్రదేశ్ చరిత్ర

1. ఆంధ్ర ప్రదేశ్ భౌగోళిక లక్షణాలు, చరిత్ర, ఆధారాలు
2. శాతవాహనులు
3. ఇక్ష్వాకులు
4. ఇతర రాజవంశాలు
5. తూర్పు చాళుక్యులు/ వేంగి చాళుక్యులు
6. కాకతీయులు
7. విజయనగర సామ్రాజ్యము
8. యూరోపియన్ల పాలనలో ఆంధ్ర దేశము - ఆంధ్రదేశంలో జాతీయోద్యమం వ్యాప్తి
9. ఆంధ్రోద్యమము - ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం
10. ఆంధ్ర ప్రదేశ్ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు ఆంధ్ర ప్రదేశ్ అవతరణ
11. 1956 నుండి 2014 మధ్య పరిస్థితులు
12. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు - నవ్యాంధ్రప్రదేశ్ ఆవిర్భావం

ప్రతిరోజు కరెంటు అఫైర్స్ మరియు ఉచితంగా గ్రామ సచివాలయం బుక్స్ పొందండి Telugu Facts YouTube
https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw

**భారత రాజ్యాంగము మరియు పరిపాలన; రాజ్యాంగపరమైన సమస్యలు 73, 74వ రాజ్యాంగ సవరణలు, ప్రజా విధానాలు, సంస్కరణలు మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రాముఖ్యతనిస్తూ కేంద్ర రాష్ట్ర సంబంధాలు.**

1. రాజ్యంగ పరిణామ క్రమం -, భారత రాజ్యాంగ లక్షణాలు ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, విధులు.
2. కేంద్ర ప్రభుత్వం - రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర మంత్రిమండలి, లోక్ సభ, రాజ్యసభ.
3. రాష్ట్ర ప్రభుత్వము - గవర్నర్, ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి మండలి, శాసనసభ, శాసనమండలి.
4. న్యాయవ్యవస్థ - సుప్రీంకోర్టు, హైకోర్టు, దిగువ స్థాయి కోర్టులు.
5. రాజ్యాంగ సంస్థలు
6. కేంద్ర రాష్ట్ర సంబంధాలు
7. రాజ్యాంగ సవరణ ప్రక్రియ - ముఖ్యమైన రాజ్యాంగ సవరణలు
8. స్థానిక సంస్థల ఏర్పాటు - సమాజ వికాస ప్రయోగాలు, సమాజ అభివృద్ధి పథకం - జాతీయ విస్తరణ సేవ కార్యక్రమము.
9. గ్రామ పరిపాలన - బల్వంతరాయ్ మెహతా, అశోక్ మెహతా, దంత్ వాలా, సింగ్వీ, సర్కారియా, మరియు తుంగన్ కమిటీలు.
10. 73వ అ రాజ్యంగ సవరణ చట్టం - చారిత్రక నేపధ్యము - ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో పంచాయితీ రాజ్ వ్యవస్థ నిర్మాణము - వివిధ కమిటీలు
    - ➢గ్రామపంచాయతీ అధికారాలు, విధులు, యంత్రాంగము
    - ➢ మండల పరిషత్ అధికారాలు, విధులు, యంత్రాంగము.
    - ➢ జిల్లా పరిషత్ అధికారాలు, విధులు, యంత్రాంగం.
    - ➢ పంచాయతీ రాజ్ సంస్థల పనితీరు, పంచాయతీ రాజ్ సంస్థ ఎదుర్కొంటున్న సమస్యలు.
11. పట్టణ స్థానిక స్వపరిపాలన సంస్థలు.
12. భారతదేశంలో రాజకీయ పార్టీలు, ప్రాంతీయ వాదం, కొత్త రాష్ట్రాల డిమాండ్, జాతీయ సమగ్రత.
13. భారతదేశంలో సుపరిపాలన - e-Governance

ప్రతిరోజు కరెంటు అఫైర్స్ మరియు ఉచితంగా గ్రామ సచివాలయం బుక్స్ పొందండి **Telugu Facts YouTube**
https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw

# ఆంధ్రప్రదేశ్ పై ప్రత్యేక దృష్టితో భారతదేశం ఆర్థిక వ్యవస్థ మరియు ప్రణాళికలు.

## ఇండియన్ ఎకానమీ

1. పంచవర్ష ప్రణాళికలు, నీతి ఆయోగ్.
2. నూతన ఆర్థిక సంస్కరణలు - 1991
3. భారత దేశంలో వ్యవసాయం రంగము
4. భారతదేశంలో పారిశ్రామిక రంగము
5. భారతదేశంలో IT పరిశ్రమ
6. రిజర్వు బ్యాంకు మరియు బ్యాంకింగ్ వ్యవస్థ
7. కేంద్ర బడ్జెట్ 2019-2020
8. ద్రవ్యము, ద్రవ్యోల్బణం
9. జాతీయాదాయం
10. కేంద్ర ప్రభుత్వ పథకాలు

## AP ఎకానమీ

1. ఆంధ్ర ప్రదేశ్ జనాభా విస్తరణ
2. ఆంధ్ర ప్రదేశ్ లో వ్యవసాయ రంగము - భూ సంస్కరణలు, నీటిపారుదల, అడవులు, వర్షపాతం.
3. ఆంధ్రప్రదేశ్లో పరిశ్రమలు స్వరూపం - పారిశ్రామిక విధానాలు - పారిశ్రామిక పారిశ్రామిక విత్త సంస్థలు.
4. ఆంధ్ర ప్రదేశ్ లోని విద్యుత్ ప్రాజెక్టులు
5. ఆంధ్ర ప్రదేశ్ IT పరిశ్రమ
6. రాష్ట్ర విభజన విభజన సవాళ్లు - కేంద్ర సహాయం మరియు సంఘర్షణ, సమస్యలు.
7. సేవా రంగం - ఆవస్థాపన సదుపాయాలు
8. ఆంధ్ర ప్రదేశ్ లో పంచవర్ష ప్రణాళికలు
9. ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్ 2019 - 2020
10. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పథకాలు.

ప్రతిరోజు కరెంటు అఫైర్స్ మరియు ఉచితంగా గ్రామ సచివాలయం బుక్స్ పొందండి Telugu Facts YouTube
https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw

## iv) సమాజము, సామాజిక న్యాయం, హక్కులు- సమస్యలు

1. భారతదేశంలో సంక్షేమ యంత్రాంగం - SC, ST అకృత్యాల నిరోధక చట్టం 1989
2. కేంద్ర స్థాయి సంక్షేమ పాలనా యంత్రాంగం.
3. ఆంధ్రప్రదేశ్ schedule కులాల సంక్షేమం.
4. అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ యంత్రాంగం - జాతీయ స్థాయిలో - ఆంధ్ర ప్రదేశ్ లో మైనారిటీల సంక్షేమం - వివిధ పథకాలు, జాతీయ మైనారిటీ కమిషన్.
5. మహిళా సంక్షేమ యంత్రాంగం, జాతీయ మహిళా కమిషన్ ( జాతీయస్థాయిలో, ఆంధ్రప్రదేశ్ స్థాయిలో మహిళ సంక్షేమం)
6. మానవ హక్కులు - సంక్షేమ యంత్రాంగం - జాతీయ మానవ హక్కుల కమిషన్ - రాష్ట్ర మానవ హక్కుల కమిషన్.
7. సమాచార హక్కు చట్టం - అధికారాలు - విధులు మరియు యంత్రాంగం.
8. లోక్ పాల్ మరియు లోకాయుక్తలు

ప్రతిరోజు కరెంటు అఫైర్స్ మరియు ఉచితంగా గ్రామ సచివాలయం బుక్స్ పొందండి Telugu Facts YouTube
https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw

# V) భారత ఉపఖండము మరియు ఆంధ్రప్రదేశ్ భూగోళ శాస్త్రము

## భారత భూగోళ శాస్త్రము

1. భారతదేశ ఉనికి మరియు క్షేత్రీయ అమరిక, ప్రధాన నైసర్గిక స్వరూపాలు.
2. భారత దేశము - శీతోష్ణస్థితి
3. భారత దేశము - సహజ ఉద్భిజ్జ సంపద అడవులు
4. భారత దేశము - నదీ వ్యవస్థ - నీటిపారుదల - బహుళార్ధ సాదక ప్రాజెక్టులు
5. భారత దేశము - మృత్తికలు, వ్యవసాయ రంగము
6. భారత దేశము - శక్తి వనరులు, ఖనిజ వనరులు
7. భారత దేశము - పరిశ్రమలు
8. భారత దేశము - రవాణా రంగం
9. భారత దేశము - జనాభా
10. భారత దేశము - దర్శనీయ ప్రదేశాలు - పర్యాటక రంగం.

## ఆంధ్ర ప్రదేశ్ భూగోళ శాస్త్రము

1. ఆంధ్ర ప్రదేశ్ - ఉనికి మరియు క్షేత్రియ అమరిక
2. ఆంధ్ర ప్రదేశ్ - నైసర్గిక స్వరూపాలు
3. ఆంధ్ర ప్రదేశ్ - శీతోష్ణస్థితి
4. ఆంధ్ర ప్రదేశ్ - ఇ సహజ ఉద్భిజ సంపద - అడవులు - వన్య మృగ సంరక్షణ
5. ఆంధ్ర ప్రదేశ్ - నదీ వ్యవస్థ - నీటిపారుదల - బహుళార్ధసాధక ప్రాజెక్టులు
6. ఆంధ్ర ప్రదేశ్ - మృత్తికలు, వ్యవసాయము
7. ఆంధ్ర ప్రదేశ్ - శక్తి వనరులు, ఖనిజ వనరులు
8. ఆంధ్ర ప్రదేశ్ - రవాణా రంగం
9. ఆంధ్ర ప్రదేశ్ - జనాభా
10. ఆంధ్ర ప్రదేశ్ - దర్శనీయ ప్రదేశాలు - పర్యాటక రంగము.

ప్రతిరోజు కరెంటు అఫైర్స్ మరియు ఉచితంగా గ్రామ సచివాలయం బుక్స్ పొందండి Telugu Facts YouTube
https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw

## ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం మరియు విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న పరిపాలన, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ, న్యాయపరమైన చిక్కులు మరియు సమస్యలు.

1. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్లు మరియు షెడ్యూల్.
2. ఆంధ్ర రాష్ట్రం నుంచి ఆంధ్ర ప్రదేశ్, రాష్ట్ర విభజన.
3. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ - నూతన రాజధాని నిర్మాణం.
4. ఉమ్మడి సంస్థలు, ఉద్యోగుల విభజన.
5. ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక పరిస్థితి - ఆర్థిక చిక్కులు - ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ.
6. వాణిజ్యము, వ్యవస్థాపన పై విభజన ప్రభావం, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, జనాభా పరమైన అంశాలపై విభజన ప్రభావం.
7. హైకోర్టు విభజన, నూతన హైకోర్టు ఏర్పాటు
8. విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్లో పరిశ్రమలు, రహదారులు, భవనాలు, సమాచారం, పర్యాటక, IT రంగాలు.
9. నదీ జలాల పంపిణీ, పోలవరం ప్రాజెక్టు
10. విభజన అనంతరం ఐదు సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు.

ప్రతిరోజు కరెంటు అఫైర్స్ మరియు ఉచితంగా గ్రామ సచివాలయం బుక్స్ పొందండి Telugu Facts YouTube
https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలు.

1. నవరత్నాలు.
2. నూతన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పథకాలు.
   - ★జగనన్న అమ్మ ఒడి పథకం
   - ★ వై.ఎస్.ఆర్ రైతు భరోసా పథకం
   - ★వై.ఎస్.ఆర్ పింఛను పథకము.
   - ★ మద్యపాన నిషేధం
   - ★వై.ఎస్.ఆర్ ఆరోగ్యశ్రీ
   - ★ జగనన్న విద్యా దీవెన పథకం
   - ★ ఫీజు రియంబర్స్మెంట్
   - ★ పేదలందరికీ ఇల్లు నిర్మాణం
   - ★వై.ఎస్.ఆర్ ఆసరా - వై.ఎస్.ఆర్ చేయూత
   - ★వై.ఎస్.ఆర్ జలయజ్ఞం
   - ★వై.ఎస్.ఆర్ అక్షయ పాత్ర
3. ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్ 2019 - 2020 లో వివిధ పథకాలకు చేసిన కేటాయింపులు.

## vii) స్వయం సేవా సంఘాలు, కమ్యూనిటీ Based ఆర్గనైజేషన్స్ ద్వారా మహిళా సాధికారత మరియు ఆర్థిక పరమైన వృద్ధి - బలహీన వర్గాల పై ప్రత్యేక దృష్టితో.

1. మహిళా సాధికారత
2. మహిళలకు రాజ్యాంగపరమైన రక్షణలు - రాజ్యాంగం కల్పించిన హక్కులు.
3. మహిళా సంబంధం చట్టాలు
4. స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళా అభివృద్ధి - డ్వాక్రా సంఘాలు
5. భారత దేశంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలు.
6. మహిళా సంబంధ అభివృద్ధి పథకాలు - భారత దేశము
7. మహిళా పథకాలు - ఆంధ్ర ప్రదేశ్

గ్రామ సచివాలయం ఉద్యోగాల నియామకాలలో
మీరు ఉద్యోగం పొందడానికి వీలుగా మన
**Telugu Facts** ఛానల్ లో
ప్రతిరోజు కరెంటు అఫైర్స్ మరియు ప్రిపరేషన్
పద్ధతులు, PDF మెటీరియల్
ఉచితంగా అందించబడతాయి.

**https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw**

YouTube

**https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw**

ప్రతిరోజ కరెంటు అఫైర్స్ మరియు ఉచితంగా గ్రామ సచివాలయం బుక్స్ పొందండి **Telugu Facts YouTube**
**https://www.youtube.com/channel/UC_xwrZCgpLleXnAwjRfNxMw**

# స్థానిక స్వపరిపాలన - మండల, జిల్లా పరిషత్

## మండల పరిషత్

- గ్రామ పంచాయతీకి, జిల్లా పరిషత్తుకు మధ్య ఉన్న స్థానిక సంస్థ పంచాయతీ సమితి.
- దీన్ని అసోంలో జనపదీయ పంచాయతీ అని ఉత్తర ప్రదేశ్‌లో క్షేత్ర సమితి అని అంటారు.
- ఆంధ్రప్రదేశ్‌లో 1983లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గ్రామ పంచాయతీరాజ్ సంస్థల నిర్మాణ క్రమంలో రెవెన్యూ పాలనలో కొన్ని సంస్కరణలు తెచ్చారు.
- 1959లో చేసిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితి, జిల్లా పరిషత్‌లను తొలగించి ఆంధ్రప్రదేశ్ మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్, జిల్లా ప్రణాళిక అభివృద్ధి సమీక్ష మండళ్ల యాక్ట్ 1986ను ప్రవేశపెట్టారు.

## మండల పరిషత్ నిర్మాణం

**మండల పరిషత్ కింద పేర్కొన్న సభ్యులతో కూడి ఉంటుంది.**

- మండల ప్రాదేశిక నియోజక వర్గాల నుంచి ఎన్నికైన సభ్యులు(ఎంపీటీసీలు).
- మండల ప్రాంత పరిధిలోని శాసనసభ్యులు
- మండల ప్రాంతంలో ఓటర్లుగా నమోదైన రాష్ట్ర విధాన మండలి సభ్యులు.
- ఎన్నికైన ప్రతినిధులచే కో-ఆప్ట్ అయిన అల్ప సంఖ్యాక వర్గ సభ్యులు, అలాగే గ్రామ పంచాయతీల సర్పంచులు, శాశ్వత ఆహ్వానితులు.
- ప్రాదేశిక నియోజకవర్గాల నుంచి సభ్యులను ఎన్నుకోవడానికి ప్రతి నియోజకవర్గం 3000 నుంచి 4000 జనాభాతో కూడి ఉంటుంది.
- ప్రాదేశిక మండల స్థాయిలో ప్రజలచేత ఎన్నికైన సభ్యులు మాత్రమే మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్ష పదవికి అర్హులు.
- మండల పరిషత్‌లో కొన్ని స్థానాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు రొటేషన్ పద్ధతిలో ప్రత్యేకించారు.
- జిల్లా కలెక్టర్, వ్యవసాయ మార్కెటింగ్ సంఘం అధ్యక్షుడు మండల పరిషత్‌లో శాశ్వత ఆహ్వానితులు. అయితే వీరికి ఓటుహక్కు ఉండదు.

## మండల పరిషత్ అధికారాలు - విధులు

- 1994 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మండల పరిషత్‌కు అనేక అధికారాలుంటాయి.
- మండల పరిషత్ పరిధిలో నివసించే ప్రజలు తమ జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవడానికి మండల పరిషత్ సహాయకారిగా ఉంటుంది. కింది అధికారాలను ఇది నిర్వహిస్తుంది.

  1. సమాజాభివృద్ధి
  2. వ్యవసాయాభివృద్ధి

3. పశుపోషణ – చేపల పెంపకం
4. ఆరోగ్యం, పారిశుద్ధ్యం
5. విద్య

## సమాజాభివృద్ధి

మానవ అభివృద్ధికి దోహదపడే వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుపర్చడంలో సహకార సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహాయం తీసుకుంటుంది.

**వ్యవసాయాభివృద్ధి:** మండల పరిషత్ ప్రధానంగా గ్రామాల అభ్యున్నతి కోసం ఏర్పడుతుంది.

- గ్రామీణ ప్రజల ప్రధాన వృత్తి అయిన వ్యవసాయరంగ అభివృద్ధికి మండల పరిషత్ ఎంతగానో సహాయ పడుతుంది. దీనికోసం కింది చర్యలు చేపడుతుంది.

1. నాణ్యతగల మేలైన విత్తనాల పంపిణీ
2. ఎరువులు, క్రిమి సంహారక మందుల సరఫరా
3. అధునాతన వ్యవసాయ పద్ధతుల గురించి ప్రచారం చేయడం
4. గ్రామీణ అడవుల పెంపకం
5. గొట్టపు బావుల నిర్మాణం
6. వ్యవసాయ అవసరాలకు విద్యుచ్ఛక్తి
7. వ్యవసాయ రుణాన్ని అందించడం
8. భూసార పరీక్ష
9. కంపోస్టు ఎరువుల తయారీ

### పశుపోషణ, చేపల పెంపకం

- సంకరజాతి పశువుల అభివృద్ధికి పర్యవేక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం
- పశువుల్లో అంటు వ్యాధులను నిర్మూలించడం
- మేలైన పశుగ్రాసం ఉత్పత్తికి తోడ్పడటం
- పశువుల పెంపకానికి సంబంధించి ఆధునిక పద్ధతుల ప్రచారం

### ఆరోగ్యం, పారిశుద్ధ్యం

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు
- రక్షిత తాగునీటి సదుపాయాల కల్పన
- అంటువ్యాధుల నిర్మూలన
- పొగలేని వంటపొయ్యి వాడకాన్ని ప్రోత్సహించడం
- టీకాల గురించి ప్రచారం చేయడం

### విద్య

- సామాజిక విద్య

www.sakshieducation.com

- వయోజన విద్య
- కమ్యూనికేషన్

## మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)

- ఈ అధికారి విధి నిర్వహణలో ఒకవైపు మండల పరిషత్‌కు మరోవైపు రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత వహిస్తారు.
- రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి సంపూర్ణ బాధ్యత వహిస్తారు.

## అధికారాలు

- మండల పరిషత్ అధ్యక్షుడితో సంప్రదించి, మండల సమావేశాల తేదీలను, ఎజెండాను సభ్యులకు తెలియజేస్తారు.
- మండల పరిషత్, మండల సమావేశాల్లో పాల్గొని పరిషత్తు వ్యవహారాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారు. అయితే తీర్మానాలపై ఓటు వేసే అధికారం లేదు.
- మండల పరిషత్ సిబ్బందిపై, ఆస్తులపై, భవనాలపై పాలనాపరమైన నియంత్రణ ఉంటుంది.
- మండల పరిషత్ పరిధిలో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును పరిశీలిస్తారు.
- మండల పరిషత్ ఆమోదించే తీర్మానాలు, తీసుకునే నిర్ణయాలను అమలుచేయడానికి తగిన చర్యలు చేపడతారు.
- మండల పరిషత్ బడ్జెట్‌ను రూపొందించి సభ్యుల పరిశీలనకు, ఆమోదానికి మండల పరిషత్ సమావేశంలో పెడతారు.

## మండల పరిషత్ ఆదాయాలు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కొన్ని ప్రత్యేక పథకాల అమలుకు బ్లాక్ బడ్జెట్ నుంచి వచ్చే నిధులు
- భూములపై గ్రామ పంచాయతీలు విధించే సెస్సుపై లెవీ వసూళ్లు
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే కొన్ని సహాయక నిధులు
- రుసుముల ద్వారా, జరిమానాల ద్వారా లభించే వనరులు
- స్టాంపుడ్యూటీపై సర్‌చార్జీలు
- భూమిశిస్తు, రాష్ట్ర ప్రభుత్వ పన్నులు, ఫీజుల్లో వచ్చే వాటా
- ఉపయోగ రుసుములు (యూజర్ చార్జీలు)

## మండల పరిషత్ వ్యయాలు

- మండల పరిషత్ అధికారులకు, ఇతర సిబ్బందికి ఇచ్చే జీతభత్యాలు.
- నూతన పంచాయతీ రాజ్ చట్టం నిర్దేశించిన ఏ ఇతర పనినైనా అమలు చేయడానికి అయ్యే వ్యయం

# జిల్లా పరిషత్

➢ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థలో జిల్లా పరిషత్ జిల్లా స్థాయిలో అత్యున్నతమైన వ్యవస్థ. ఇది జిల్లా యంత్రాంగాన్ని నిర్వహిస్తుంది.

➢ ప్రస్తుతం హైదరాబాద్ మినహాయిస్తే మిగిలిన 22 జిల్లాల్లో జిల్లా పరిషత్‌లు ఉన్నాయి.

➢ ప్రతి జిల్లాకు చట్టబద్ధమైన హోదా ఉంటుంది.

## జిల్లా పరిషత్ నిర్మాణం

ప్రతి జిల్లా పరిషత్‌లో ఆరు అంగాలు ఉంటాయి. అవి

1. జిల్లా పరిషత్
2. జిల్లా పరిషత్ చైర్మన్
3. జిల్లా మహాసభ
4. ముఖ్య కార్యనిర్వహణాధికారి
5. స్థాయీ సంఘాలు
6. జిల్లా కలెక్టర్

1. **జిల్లా పరిషత్:** జిల్లా పాలనకు అవసరమయ్యే తీర్మానాల రూపకల్పనలో జిల్లా పరిషత్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది.

➢ ప్రతి జిల్లా పరిషత్‌లో మూడు రకాల సభ్యులుంటారు.

1. ఎన్నికైన సభ్యులు 2. పదవి రీత్యా సభ్యులు

3. కో-ఆప్టెడ్ సభ్యులు

➢ ఎన్నికైన సభ్యులు జిల్లాలోని వివిధ ప్రాదేశిక నియోజకవర్గాల నుంచి నిర్ణీత వ్యవధిలో ప్రత్యక్షంగా ఎన్నికవుతారు.

➢ ఎన్నికలకు ముందు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రాదేశిక నియోజకవర్గాల పరిధిని నిర్ణయిస్తుంది.

➢ రహస్య ఓటింగ్ ద్వారా వీరిని ఎన్నుకుంటారు.

➢ మొత్తం ఎన్నికైన సభ్యుల్లో 34 శాతం వెనుకబడిన వర్గాల వారికి, 1/3వ వంతు షెడ్యూల్ కులాలు, తెగలకు సంబంధించిన వారికి, మొత్తంమీద 1/3వ వంతు మహిళలకు (గ్రామ పంచాయతీలో 50 శాతం) కేటాయిస్తారు.

➢ జిల్లా పరిషత్‌లో కింద పేర్కొన్నవారు పదవిరీత్యా సభ్యులుగా ఉంటారు.

1. జిల్లా శాసనసభ్యులు
2. లోక్‌సభ సభ్యులు
3. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన రాజ్యసభ సభ్యులు
4. ప్రతి జిల్లా పరిషత్‌లో ఇద్దరు కో-ఆప్టెడ్ సభ్యులుం టారు. వీరిని జిల్లా పరిషత్ సభ్యులు ఎన్నుకుంటారు.

## జిల్లా పరిషత్ సమావేశాలకు శాశ్వత ఆహ్వానితులు

1. జిల్లా కలెక్టర్
2. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడు

3. జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు
4. జిల్లా గ్రంథాలయ చైర్మన్
5. జిల్లాలోని మండల పరిషత్ అధ్యక్షులు

- శాశ్వత ఆహ్వానితులకు జిల్లా పరిషత్ సమావేశాల్లో పాల్గొనేందుకు మాత్రమే అవకాశం ఉంది. తీర్మానాలపై ఓటుహక్కు లేదు.

## జిల్లా పరిషత్ చైర్మన్

- జిల్లా పరిషత్‌కు ఎన్నికైన జిల్లా ప్రాదేశిక సభ్యులు తమలో ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకుంటారు.
- ఈయన పరిషత్ సమావేశాలను ఏర్పాటు చేస్తారు.
- కిందిస్థాయి పంచాయతీరాజ్ సంస్థల పనితీరును పర్యవేక్షించి జిల్లాపరిషత్‌కు ఒక నివేదికను సమర్పిస్తారు.
- జిల్లా పరిషత్ చైర్మన్‌ను అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించవచ్చు.
- DRDA జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఒక రిజిస్టార్ సంస్థ. దీనిలో అధికార, అనధికార సభ్యులుంటారు.
- ఈ సంస్థ ప్రభుత్వ సంస్థ కాబట్టి దీని ప్రధానాధికారిగా జిల్లా కలెక్టరు వ్యవహరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఈయనను నియమిస్తుంది.
- కలెక్టర్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా ఉంటారు.
- వీరు జిల్లా పరిషత్ ప్రణాళికలను తయారు చేస్తారు.
- జిల్లా పరిషత్ ఉద్యోగులపై పూర్తి పాలనాపరమైన ఆధిపత్యం ఉంటుంది.
- జిల్లా పరిషత్, దాని స్టాడింగ్ కమిటీ తీసుకొనే నిర్ణయాలను భద్రపరుస్తారు.
- రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను స్వయంగా అమలుపరుస్తారు.

## జిల్లా పరిషత్ అధికారాలు, విధులు

- మండల పరిషత్‌కు చెందిన వార్షిక బడ్జెట్‌ను ఆమోదిస్తుంది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన విధులను మండల పరిషత్‌లకు తెలియజేస్తుంది.
- వివిధ అభివృద్ధి పథకాల అమలులో మండల పరిషత్, గ్రామ పంచాయతీల మధ్య సమన్వయాన్ని సాధిస్తుంది.
- గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌ల మధ్య ఆర్థిక వనరుల పంపిణీ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాలు ఇస్తుంది.
- స్థానిక సంస్థల నిర్వహణకు సంబంధించిన గణాంక సమాచారాన్ని స్వీకరించి ప్రచురిస్తుంది.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక నిధులను మండల పరిషత్‌ల మధ్య పంపిణీ చేస్తుంది.
- రోడ్లు, రవాణా సదుపాయాలు కల్పించడం, వంతెనల నిర్మాణం, ప్రజలకు, పశువులకు ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు.
- పాఠశాలల నిర్మాణం, వృత్తి విద్య, పారిశ్రామిక పాఠశాలల నిర్వహణ, రక్షిత మంచినీటి సరఫరా.

జిల్లా పరిషత్ ఆదాయాలు

- రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే రాబడులు, సహాయ నిధులు, రుణాలు బదిలీ అయ్యే పన్నుల్లో భాగం.
- రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాల అమలుకు, నిర్వహణ కుగాను ప్రత్యేకంగా మంజూరు చేసే రాబడులు.
- కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాల అమలుకు, నిర్వహణకు జారీ చేసిన సహాయక నిధులు.
- లాభసాటి సంస్థల ద్వారా వచ్చే ఆదాయం.
- చిన్న, కుటీర, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి, అఖిల భారత సంస్థలు అందించే ఆర్థిక నిధులు.
- యూజర్ చార్జీలు.

## జిల్లా ప్రజా పరిషత్ వ్యయాలు

- జిల్లా ప్రజా పరిషత్తులు తమ ఆదాయంలో అధిక భాగాన్ని సిబ్బంది జీత భత్యాల చెల్లింపు కోసం వినియోగిస్తాయి.
- నూతన పంచాయతీరాజ్ చట్టం కింద ఏ విధినైనా రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశం మేరకు నిర్వహించేందుకు అయ్యే వ్యయాన్ని జిల్లా పరిషత్ భరిస్తుంది.

## చట్టంలోని లోపాలు

- దేశవ్యాప్తంగా పంచాయతీరాజ్ సంస్థల్లో గ్రామసభలు ఉన్నా అవి సక్రమంగా పనిచేయడం లేదు.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, గ్రామ రాజకీయాల ప్రాబల్యంతో గ్రామసభలు తమ విధులను నిర్వర్తించ లేకపోతున్నాయి.
- పంచాయతీరాజ్ సంస్థల్లో అవినీతి విపరీతంగా పెరిగి ఈ సంస్థలకు కేటాయించిన నిధులు దుర్వినియోగం అవుతున్నాయి.
- పంచాయతీరాజ్ సంస్థల పతనానికి రాజకీయ అవినీతి బలమైన కారణమని చెప్పవచ్చు.
- ఈ సంస్థలకు ప్రాతినిధ్యం వహించే ప్రతినిధులకు దశలవారీగా శిక్షణ తరగతులను నిర్వహించడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమవుతోంది.

## స్థానిక సంస్థల రాబడులను పెంచడానికి కొన్ని సూచనలు

- కాటా రుసుము వంటి తప్పనిసరి పన్నుల వసూలుకు అధిక సిబ్బందిని నియమించాలి.
- పరిశ్రమలకు అవసరమయ్యే వ్యవసాయ సంబంధ ముడి పదార్థాల అమ్మకంపై కాటా రుసుం విధించడం.
- ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రస్తుతం పెరిగిన అన్ని రకాల ప్రకటనలపై పన్నులు విధించడం.
- పచ్చిక బయళ్లు, చేపల చెరువుల అభివృద్ధి, మార్కెట్ యార్డుల నిర్మాణం మొదలైన వాటిపై ప్రమాణ పత్రాల ను జారీ చేసేటప్పుడు కొంత రుసుమును విధించడం.
- పరిశ్రమలపై కాలుష్య పన్ను విధించడం.
- ప్రజా స్థలాల్లో పొగతాగడం, మత్తు పదార్థాల సేవనంపై జరిమానా విధించడం.

- భూగర్భ జలాలను నీటి వనరులుగా ఉపయోగించుకునే పరిశ్రమలపై నీటి పన్ను విధించడం.
- గ్రామీణ ప్రాంతాల కేబుల్ ఆపరేటర్లపై పన్ను విధించడం.

## రాష్ట్ర ఆర్థిక సంఘం

- 73వ రాజ్యాంగ సవరణ చట్టం, రాజ్యాంగంలోని 243 అధికరణ ప్రకారం రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని నియమించాల్సి ఉంటుంది.
- రాష్ట్ర ఆర్థిక సంఘం కాలపరిమితి మూడేళ్లు
- ఇది ప్రతి ఐదేళ్లకోసారి పంచాయతీరాజ్ సంస్థల ఆర్థికస్థితిని పరిశీలించి గవర్నర్‌కు నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది.

## అధికరణం 243-B: మున్సిపాలిటీల వ్యవస్థ

1. దీని ప్రకారం ప్రతి రాష్ట్రంలో మున్సిపాలిటీ వ్యవస్థ కింది విధంగా ఉండాలి.

ఎ. గ్రామీణ స్థాయి నుంచి పట్టణ ప్రాంతంగా పరివర్తన చెందుతున్న ప్రాంతంలో నగర పంచాయతీని ఏర్పాటు చేయాలి.

బి. చిన్న పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలి.

సి. బాగా విస్తరించిన పట్టణ ప్రాంతాలకు మున్సిపల్ కార్పొరేషన్లు ఉండాలి. అయితే, కొన్ని పారిశ్రామిక నగరాల విషయంలో మున్సిపాలిటీల ఏర్పాటుతో పనిలేకుండా మినహాయిస్తూ గవర్నర్ నోటిఫికేషన్ జారీ చేయవచ్చు.

2. ఈ అధికరణానికి సంబంధించి పరివర్తన ప్రదేశం, చిన్న పట్టణ ప్రాంతం, బాగా విస్తరించిన పట్టణ కేంద్రం అనే వాటిని గవర్నర్ గుర్తించి, వర్గీకరించి నోటిఫై చేస్తారు. ఆ క్రమంలో స్థానిక జనాభా, జనసాంద్రత, స్థానిక పరిపాలనకు అవసరమైన రెవెన్యూ వచ్చేందుకు అవకాశాలు, వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి అవకాశాలు, ఆర్థిక ప్రాధాన్యత, ఇతర అంశాలను గవర్నర్ పరిగణనలోకి తీసుకోవాలి.

## అధికరణం 243-R మున్సిపాలిటీల నిర్మాణం

1. సబ్ క్లాజ్ (2)లోని నిబంధనలకు లోబడి మున్సిపల్ స్థానాలకు ప్రతినిధుల ఎంపిక ప్రత్యక్ష ఎన్నికల ద్వారా జరుగుతుంది. ఇందుకోసం మున్సిపాలిటీలను చిన్న చిన్న విభాగాలుగా విభజిస్తారు. ఆ విభాగాలను వార్డులు అంటారు. ఆయా వార్డుల్లోని ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు.

2. అదే సందర్భంలో కింది అంశాలకు సంబంధించి రాష్ట్ర శాసనసభలు శాసనాలను చేయవచ్చు.

ఎ) మున్సిపాలిటీల్లో కింది వ్యక్తులకు ప్రాతినిధ్యం కల్పించడం.

I. మున్సిపాలిటీల పరిపాలన, నిర్వహణలో అనుభవం గలవారు.

II. సంబంధిత మున్సిపల్ ఏరియాకు ప్రాతినిధ్యం వహించే శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు.

III. రాజ్యసభ, శాసనమండలి సభ్యులు (వారు సంబంధిత మున్సిపాలిటీలో ఓటరుగా నమోదై ఉండాలి).

## అధికరణం 243-S: వార్డు కమిటీల ఏర్పాటు

1. మూడు లక్షలు లేదా అంతకన్నా ఎక్కువ జనాభా కలిగిన మున్సిపాలిటీల్లో ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ వార్డులను కలిపి వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలి.
2. వార్డు కమిటీలకు సంబంధించి శాసనసభ కింది అంశాలపై శాసనం చేయవచ్చు.
   ఎ. వార్డు కమిటీల ఏర్పాటు, వాటి ప్రాదేశిక పరిధి.
   బి. వార్డు కమిటీల్లోని స్థానాలను భర్తీ చేసే విధానం.
3. ఒక వార్డు కమిటీ పరిధిలోని వార్డు ప్రతినిధి (సభ్యుడు) ఆ వార్డు కమిటీలో సభ్యుడుగా ఉండాలి.
4. **ఎ.** ఒక వార్డుకే కమిటీ ఏర్పడినప్పుడు ఆ వార్డు ప్రతినిధినే ఆ కమిటీకి అధ్యక్షుడిగా నియమించాలి.
   **బి.** రెండు లేదా అంతకన్నా ఎక్కువ వార్డులను కలిపి వార్డు కమిటీని ఏర్పాటు చేసినప్పుడు, ఆ వార్డుల ప్రతినిధులు తమలో ఒకరిని వార్డు కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకుంటారు.
5. వార్డు కమిటీలతో పాటు ఇతర కమిటీలను ఏర్పాటు చేసేలా శాసనసభ చట్టాన్ని చేయొచ్చు.

## అధికరణం 243-T: సీట్ల రిజర్వేషన్

1. మున్సిపల్ ఏరియాల్లోని మొత్తం జనాభాలో జనాభా దామాషా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, తెగలకు సీట్ల రిజర్వేషన్ ఉండాలి. వార్డుల రిజర్వేషన్‌లో రొటేషన్ పద్ధతి అమలు చేయాలి.
2. క్లాజ్ (1) కింద రిజర్వ్ అయిన స్థానాల్లో కనీసం 1/3 వంతు షెడ్యూల్డ్ కులాలు లేదా తెగలకు చెందిన మహిళలకు తప్పనిసరిగా కేటాయించాలి.
3. మొత్తం స్థానాల్లో కనీసం 1/3వ వంతు మహిళలకు (షెడ్యూల్డ్ కులాలు, తెగల మహిళలకు కేటాయించిన సీట్లను కలుపుకొని) కేటాయించాలి. ఆ స్థానాల రిజర్వేషన్ కూడా రొటేషన్ పద్ధతిపై జరగాలి.
4. మున్సిపాలిటీ అధ్యక్ష పదవుల్లో కొన్నింటిని షెడ్యూల్డ్ కులాలు, తెగలు, మహిళలకు కేటాయించే విధంగా శాసనసభ చట్టాన్ని చేయాలి.
5. మున్సిపల్ ఎన్నికల్లో, మున్సిపల్ అధ్యక్ష స్థానాల్లో కొన్ని స్థానాలను వెనుకబడిన తరగతులకు రిజర్వ్ చేస్తూ శాసనసభ తీర్మానం చేయొచ్చు.

## అధికరణం 243-U: మున్సిపాలిటీల కాలపరిమితి

1. ప్రథమ సమావేశం జరిగిన తేదీ నుంచి ఐదేళ్ల పాటు మున్సిపాలిటీ కొనసాగుతుంది. ఈ లోపుగానే మున్సిపాలిటీ రద్దు అయితే ఈ క్లాజు వర్తించదు. అయితే మున్సిపాలిటీని రద్దు చేయాలని సంకల్పించినప్పుడు ముందుగా సదరు మున్సిపాలిటీ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలి.
2. ప్రస్తుతం అమల్లో ఉన్న ఏదైనా శాసనం సవరించినా అప్పటికి కొనసాగుతున్న మున్సిపాలిటీలు ఆ సవరణ

ద్వారా రద్దు కావు.

3. నూతన మున్సిపాలిటీకి ఎన్నికలు ఈ కింది విధంగా ఉండాలి.

ఎ. క్లాజ్ 91 లో ఉదహరించిన వ్యవధి పూర్తికాకముందే ఎన్నిక ప్రక్రియ పూర్తవ్వాలి.

బి. రద్దు అయిన మున్సిపాలిటీలకు ఆరుమాసాల లోపు ఎన్నికలు జరగాలి. ఒకవేళ మళ్లీ ఎన్నికలకు ఆరు మాసాల కన్నా తక్కువ వ్యవధి ఉంటే ఎలక్షన్ అవసరం లేదు.

4. రద్దయి నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ అప్పటి నుంచి ఐదేళ్లు కొనసాగదు. ముందుగా నిర్దేశించిన ప్రకారం ఎన్నికలకు ఎంత గడువు ఉంటుందో అప్పటి వరకే అది పనిచేస్తుంది.

## అధికరణం 243–W: మున్సిపాలిటీల అధికారాలు, హక్కులు, బాధ్యతలు

రాజ్యాంగానికి లోబడి మున్సిపాలిటీల అధికారాలు, హక్కులను నిర్ధారిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శాసనాలను రూపొందించాలి. ఆ క్రమంలో ఈ కింది అంశాలకు సంబంధించి కొన్ని షరతులను విధించవచ్చు అవి...

ఎ. ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయానికి సంబంధించిన పథకాలను రూపొందించడం.

బి. 12వ షెడ్యూల్ ద్వారా మున్సిపాలిటీలకు సంక్రమించిన అంశాలతో సహా మున్సిపాలిటీలకు అప్పగించిన ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయానికి సంబంధించిన పథకాలను అమలు చేయడం.

## అధికరణం 243 Z & E : మెట్రోపాలిటన్ ప్రణాళికా సంఘం

10 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న మెట్రోపాలిటన్ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటుచేయాలి. ఈ ప్రణాళికా సంఘానికి సంబంధించిన నిర్మాణాన్ని, విధులను రాష్ట్ర శాసనసభ ఒక చట్టం ద్వారా నిర్ణయిస్తుంది. నగర మేయర్ ఈ కమిటీకి చైర్మన్‌గా, మున్సిపల్ కమిషనర్ మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తారు. మున్సిపల్ పాలనలో అనుభవం ఉన్న నలుగురు సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. మొత్తం సభ్యుల్లో 2/3 వంతు మందిని గ్రామ పంచాయతీ అధ్యక్షుడు, మున్సిపాల్టీ, కార్పొరేషన్ ప్రతినిధులు ఎన్నుకుంటారు.

## అధికరణం 243-Z&D: జిల్లా ప్రణాళికా సంఘం

1. ప్రతి జిల్లాలోనూ జిల్లాస్థాయి ప్రణాళికా సంఘం ఒకటి ఉండాలి. పంచాయతీలు, మున్సిపాలిటీల పథకాలను క్రోడీకరించి మొత్తం జిల్లా సమగ్రాభివృద్ధికి అవసరమైన అభివృద్ధి పథకం ముసాయిదాను జిల్లా ప్రణాళికా సంఘం రూపొందిస్తుంది.

2. జిల్లా ప్రణాళికా సంఘాలకు సంబంధించి ఈ దిగువ అంశాలపై శాసనసభ శాసనాన్ని చేయవచ్చు.

ఎ. జిల్లా ప్రణాళికా సంఘ నిర్మాణం.

బి. జిల్లా ప్రణాళికా సంఘంలోని స్థానాలను భర్తీ చేసే విధానం. అయితే మొత్తం సభ్యుల్లో 4/5వ వంతు సభ్యులు జిల్లా పంచాయతీ సభ్యులు, మున్సిపాలిటీల సభ్యులై ఉండాలి. జిల్లా పంచాయతీ సభ్యులు, మున్సిపాలిటీల

సభ్యులు వారిని ఎన్నుకుంటారు. అలా ఎన్నుకొన్న వారిలో మున్సిపాలిటీలు, జిల్లా పంచాయితీలకు చెందిన వారు ఎంతమంది ఉండాలనేది ఆ జిల్లాల్లో గ్రామీణ ప్రాంత జనాభా, అర్బన్ ఏరియాలోని జనాభా నిష్పత్తిపై ఆధారపడి ఉంటుంది.

సి. జిల్లా ప్రణాళికా సంఘం బాధ్యతలు, విధులు.

డి. జిల్లా ప్రణాళికా సంఘ అధ్యక్షులను ఎంపిక చేసే విధానం.

**గమనిక:** అభివృద్ధి పథకం ముసాయిదాను రూపొందించడంలో జిల్లా ప్రణాళికా సంఘం ఈ కింది అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి.

ఎ. 1. పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ఉమ్మడిగా లాభదాయక అంశాలు (వీటి పంపకం, స్పేషియల్ ప్లానింగ్, ఇతర భౌతిక, సహజ వనరులతో సహా), పర్యావరణ పరిరక్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి.

2. అందుబాటులో ఉన్న ఆర్థిక, ఇతర వనరులు.

బి. గవర్నర్ సూచించిన సంస్థలు, ఆర్గనైజేషన్‌లతో చర్చించడం.

4. జిల్లా ప్రణాళికా సంఘం రూపొందించిన పథకాన్ని సంఘ అధ్యక్షుడు రాష్ట్ర గవర్నర్‌కు పంపాలి.

## వివిధ రాష్ట్రాల్లో స్థానిక సంస్థలను వేరు వేరు పేర్లతో పిలుస్తారు.

| రాష్ట్రం | స్థానిక సంస్థ పేరు |
|---|---|
| ఆంధ్రప్రదేశ్ | గ్రామ పంచాయతీ |
| గుజరాత్ | నగర పంచాయతీ |
| తమిళనాడు | టౌన్ పంచాయతీ |
| బీహార్ | కార్యకారి సమితి |

| రాష్ట్రం | మండల పంచాయతీ పేరు |
|---|---|
| మధ్యప్రదేశ్ | జనపథ్ పంచాయతీ |
| తమిళనాడు | పంచాయతీ సంఘ్ |
| అరుణాచల్ ప్రదేశ్ | ఆంచల్ కమిటీ |
| ఆంధ్రప్రదేశ్ | మండల పరిషత్ |

# జనాభా (2011)

| | | |
|---|---|---|
| **భారతదేశం మొత్తం జనాభా** | **:** | **121,056,95,73 (2011 జనాభా లెక్కల ప్రకారం)** |
| పురుషులు | : | 62,31,21,843 |
| స్త్రీలు | : | 58,74,47,730 |
| 2001-2011 మధ్య పెరిగిన జనాభా | : | 181.96 మిలియన్లు |
| ప్రపంచ జనాభాలో భారతదేశ జనాభా శాతం | : | 17.5% |
| భారతదేశ జనసాంద్రత | : | 382 |
| భారతదేశ జనాభా పెరుగుదల రేటు | : | 17.7% (2001-2011) |
| జాతీయ అక్షరాస్యత | : | 73% |
| పురుషుల అక్షరాస్యత | : | 80.89% |
| స్త్రీల అక్షరాస్యత | : | 64.64% |
| అక్షరాస్యత ఎక్కువగా గల రాష్ట్రం | : | కేరళ (93.91%) |
| అక్షరాస్యత తక్కువగా గల రాష్ట్రం | : | బీహార్ (61.8%) |
| అత్యధిక జనాభా గల రాష్ట్రం | : | ఉత్తరప్రదేశ్ (19,95,81,477) |
| అత్యల్ప జనాభా గల రాష్ట్రం | : | సిక్కిం (6,07,688) |
| అత్యధిక జనాభా గల కేంద్రపాలిత ప్రాంతం | : | ఢిల్లీ (1,67,53, 235) |
| అత్యల్ప జనాభా గల కేంద్రపాలిత ప్రాంతం | : | లక్షదీవులు (64,429) |
| అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రం | : | బీహార్ (1106) |
| అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం | : | అరుణాచల్ ప్రదేశ్ (17) |
| అత్యధిక జన సాంద్రత గల కేంద్రపాలిత ప్రాంతం | : | న్యూఢిల్లీ (11,297) |
| అత్యల్ప జన సాంద్రత గల కేంద్రపాలిత ప్రాంతం | : | అండమాన్, నికోబార్ దీవులు (46) |
| లింగనిష్పత్తి – పురుషులు :స్త్రీలు | : | 1000 : 940 |
| అత్యధిక స్త్రీ, పురుష నిష్పత్తి గల రాష్ట్రం | : | కేరళ (1000 మంది పురుషులు:1084 మంది స్త్రీలు) |
| అత్యల్ప స్త్రీ, పురుష నిష్పత్తి గల రాష్ట్రం | : | హర్యానా (1000 మంది పురుషులు:877 మంది స్త్రీలు) |
| జనాభా పెరుగుదల రేటు ఎక్కువగా గల రాష్ట్రం | : | నాగాలాండ్ |
| జనాభా పెరుగుదల రేటు తక్కువగా గల రాష్ట్రం | : | కేరళ |
| ఆంధ్రప్రదేశ్ జనాభా | : | 8,45,80,77 కోట్లు |
| ఆంధ్రప్రదేశ్ జనాభా పెరుగుదల రేటు | : | 11.10% |
| ఆంధ్రప్రదేశ్ జనసాంద్రత | : | 308 |
| ఆంధ్రప్రదేశ్ లింగ నిష్పత్తి | : | 1000: 992 |
| ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత | : | 67.02% |
| స్త్రీ అక్షరాస్యత | : | 59.15% |
| పురుషుల అక్షరాస్యత | : | 74.88% |
| నగరీకరణ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ స్థానం | : | ఐదోది |
| నగర జనాభా అత్యధికంగా గల రాష్ట్రం | : | మహారాష్ట్ర |
| భారతదేశంలో గ్రామీణ జనాభా | : | 83.36 కోట్లు |
| భారతదేశంలో పట్టణ జనాభా | : | 37.71 కోట్లు |
| 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో అధిక జనాభా ఉన్న జిల్లా | : | థానే (మహారాష్ట్ర) |
| జనాభా పరంగా ప్రపంచంలో భారతదేశం | : | రెండోది |
| రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న జిల్లా | : | రంగారెడ్డి |
| అత్యల్ప జనాభా ఉన్న జిల్లా | : | విజయనగరం |
| నేషనల్ కమిషన్ ఆన్ పాపులేషన్ అధ్యక్షుడు | : | ప్రధానమంత్రి |

# మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ

పంచాయితీ రాజ్ వ్యవస్థను 1960-1980 మధ్య మూడు భాగాలుగా విభజించవచ్చు...

1. 1960-1977 వరకు పంచాయితీ రాజ్ వ్యవస్థ
2. అశోక్‌మెహతా కమిటీ సిఫారస్సులు (1977-78)
3. 1978-1990 సంవత్సరాల మధ్య పంచాయితీ రాజ్ వ్యవస్థ

### 1.1960-1977 కాలం

ఈ కాలంలో పంచాయిత్ రాజ్ వ్యవస్థను పటిష్టం చేయడానికి కొన్ని కమిటీలు ఏర్పడ్డాయి. ఆ కమిటీలు, వాటి అధ్యక్షులు..

### 2. అశోక్‌మెహతా కమిటీ (1977-78)

పంచాయితీ రాజ్ వ్యవస్థను అభివృద్ధి పరచడానికి ఈ కమిటీ ఏర్పడింది

- జనతా ప్రభుత్వం డిసెంబర్ 1977న ఈ కమిటీని నియమించింది
- కమిటీకి అధ్యక్షుడు అశోక్‌మెహతా, 30 మంది సభ్యులు
- నివేదికను 132 సిఫార్సులతో ఆగస్టు, 1978న కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు

### సిఫార్సులు

- రెండంచెల పద్ధతిని ఏర్పాటు చేయాలి. మండల స్థాయిలో మండల పంచాయితీ, జిల్లాస్థాయిలో జిల్లా పంచాయితీలను ఏర్పాటు చేయాలి
- జిల్లాను మొట్టమొదటి ప్రాతిపదికగా తీసుకోవాలి
- జిల్లా పంచాయితీ, పంచాయితీ వ్యవస్థలో కార్యనిర్వాహక సంస్థగా ఉండాలి
- రాజకీయ పార్టీలలో అధికారులు పాల్గొనవచ్చు
- పంచాయితీ సంస్థలలో ఆడిట్ తప్పనిసరి
- ప్రభుత్వం పంచాయితీ రాజ్ సంస్థలను రద్దు చేయరాదు
- న్యాయ పంచాయితీలను పంచాయితీ రాజ్ సంస్థల నుంచి వేరు చేయాలి
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పంచాయితీ రాజ్ ఎన్నికలను నిర్వహించాలి
- అభివృద్ధి కార్యక్రమాలను, విధులను జిల్లా పంచాయితీకి బదిలీ చేయాలి
- స్వచ్ఛంద సేవాసంస్థలు ప్రజలను చైతన్యపరచడంలో తగు పాత్రను పోషించాలి
- పంచాయితీ రాజ్ వ్యవస్థలను మెరుగుపరచడానికి రాష్ట్రంలో మంత్రిని నియమించాలి
- జనాభా ప్రాతిపదికన పంచాయితీ వ్యవస్థలలో షెడ్యూల్డ్ కులాలు, తరగతులకు సీట్లు కేటాయించాలి
- జనతా ప్రభుత్వం పడిపోవడం, కాలయాపన తదితర కారణాల వల్ల ఈ కమిటీ సిఫార్సులు అమలుపరచలేదు.

### ప్రాక్టీస్ ప్రశ్నలు..

**1. న్యాయ పంచాయితీల అధ్యయన కమిటీకి అధ్యక్షుడు?**

ఎ) జి.ఆర్. రాజగోపాల్ బి) సి. రామగోపాల్
సి) డి. హరగోపాల్ డి) దయా చౌబె

**2. పంచాయిత్ రాజ్ శిక్షణ కేంద్రాల కమిటీ ఏ సంవత్సరంలో ఏర్పడింది?**

ఎ) 1967 బి) 1966 సి) 1968 డి) 1969

**3. కమ్యూనిటీ డెవలప్‌మెంట్, పంచాయిత్ రాజ్ కమిటీకి అధ్యక్షులు?**

ఎ) సంతానం బి) మిశ్రా
సి) దయా చౌబె డి) ఖన్నా

**4. 64వ సవరణ బిల్లును లోక్‌సభ ఎప్పుడు ఆమోదించింది?**

ఎ) సెప్టెంబర్, 1989 బి) ఆగస్టు, 1989
సి) సెప్టెంబర్ 1988 డి) ఆగస్టు 1988

**5. సరైన సమాధానాన్ని గుర్తించండి?**

ఎ) సి.నర్సింహం కమిటీ అధికారులకు పాలనలో తగిన పాత్ర కల్పించాలి
బి) విఠల్‌రావు కమిటీ మండల స్థాయికి ప్రాముఖ్యత కల్పించింది
సి) ఆంధ్రప్రదేశ్ మొట్టమొదట మూడంచెల పద్ధతిని మెదక్‌లో ఏర్పాటు చేశారు
డి) పంచాయితీరాజ్ వ్యవస్థను అశోక్‌మెహతా కమిటీ పునరుద్ధరించింది

**6. రాజకీయపార్టీల సమవేశాల్లో అధికారులు పాల్గొనవచ్చని ఈ కమిటీ సిఫారస్సు చేసింది?**

ఎ) సింఘ్వీ కమిటీ బి) రావు కమిటీ
సి) మిశ్రా కమిటీ డి)అశోక్‌మెహతా కమిటీ

**7. కింది వాటిలో జి.వి.కె. రావు ప్రతిపాదించిన సిఫార్సు కానిది?**

ఎ) జిల్లా స్థాయికి ప్రాముఖ్యత
బి) జిల్లా అభివృద్ధి అధికారి పోస్టును ఏర్పాటు చేయాలి
సి) ఎన్నికలు క్రమంగా జరపడం
డి) రెండంచెల పద్ధతిని ఏర్పాటు చేయడం

**8. పంచాయితీ సంస్థలను రాజ్యాంగ బద్ధంగా చేయాలని సూచించిన కమిటీ?**

ఎ) జి.వి.కె. రావు కమిటీ

SAKSHI

బి) పి.వి. నర్సింహరావు కమిటీ

సి) ఎల్‌.కె. సింఘ్వీ కమిటీ

డి) వి.పి. సింగ్ కమిటీ

**9.74వ సవరణ బిల్లును ఎవరి కాలంలో ప్రవేశపెట్టారు?**

ఎ) వి.పి. సింగ్ బి) నర్సింహరావు

సి) రాజీవ్‌గాంధీ డి) వాజ్‌పేయి

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | A | B | C | B | B | D | D | C | A |

SAKSHI

| ఆంధ్రప్రదేశ్‌లో కమిటీలు – పంచాయిత్ రాజ్ వ్యవస్థలు | | |
|---|---|---|
| కమిటీ | సిఫార్సు | సంవత్సరం |
| ఎం.పి. పాయ్ కమిటీ | బ్లాకు స్థాయిని తగ్గించాలి | 1965 |
| రామచంద్రారెడ్డి | ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలి | 1965 |
| ఎం.టి. రాజు కమిటీ | రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ | 1968 |
| జె. వెంగళరావు కమిటీ | జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్‌కు ముఖ్య కార్యనిర్వాహకుడిగా ఉండాలి | 1969 |
| సి. నర్సింహం కమిటీ | పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు పంచాయితీరాజ్ సంస్థలకు దూరంగా ఉండాలి | 1969 |
| సి. నర్సింహం కమిటీ | మహారాష్ట్ర పద్ధతిని పాటించాలి | 1981 |
| విఠలరావు కమిటీ | మండల్ ప్రజాపరిషత్‌ను నెలకొల్పాలి | 1993 |

| కమిటీ | సంవత్సరం | అధ్యక్షుడు |
|---|---|---|
| పంచాయిత్ గణాంకాల కమిటీ | 1960 | వి.ఆర్. రావు |
| పంచాయితీలు, పరపతుల గ్రూపుల పనితీరు కమిటీ | 1961 | ఎస్‌.డి. మిశ్రా |
| పంచాయిత్ రాజ్ పాలన స్టడీ టీం | 1961 | వి. ఈశ్వరన్ |
| న్యాయ పంచాయిత్‌ల స్టడీ టీం | 1962 | జి.ఆర్. గోపాల్ |
| పంచాయిత్ రాజ్ వ్యవస్థలలో బడ్జెట్, అకౌంటింగ్ విధాన స్టడీ గ్రూప్ | 1963 | రామకృష్ణయ్య |
| పంచాయిత్ రాజ్ ఆర్థిక స్టడీ టీం | 1963 | కె. సంతానం |
| పంచాయిత్ రాజ్ ఎన్నికల కమిటీ | 1965 | కె. సంతానం |
| పంచాయిత్ రాజ్ వ్యవస్థలపై ఆడిట్, అకౌంట్స్ స్టడీ టీం | 1965 | ఆర్‌.కె. ఖన్నా |
| పంచాయిత్ రాజ్ శిక్షణ కేంద్రాలు | 1966 | జి. రామచంద్ర |
| భూ సంస్కరణలను అమలు చేయడంలో సమాజ వికాస్ ఏజెన్సీలు పంచాయిత్ రాజ్ వ్యవస్థల అధ్యయన కమిటీ | 1969 | వి. రామనాధన్ |
| సమాజ వికాస్, పంచాయిత్ రాజ్‌లపై 5వ పంచవర్ష ప్రణాళిక వర్కింగ్ గ్రూప్ కమిటీ | 1972 | ఎన్.రామచంద్రయ్య |
| సమాజ్ వికాస ప్రయోగం, పంచాయితీ రాజ్ | 1976 | దయాచౌబె |

## 1978 నుంచి 1990 వరకు పంచాయితీ రాజ్ వ్యవస్థ

పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడానికి ఈ కాలంలో జి.వి.కె. రావు కమిటీ, ఎల్.కె.సింఘ్వీ కమిటీలను ఏర్పాటు చేశారు. 64వ సవరణ బిల్లు, వి.పి.సింగ్, పి.వి.నరసింహారావు ప్రభుత్వాలు పంచాయితీ రాజ్ వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి సమావేశాలు నిర్వహించాయి.

**జి.వి.కె. రావు కమిటీ**: గ్రామాభివృద్ధిని పెంపొందించడానికి, పేదరికాన్ని నిర్మూలించడానికి జి.వి. కె.రావు కమిటీని ఏర్పాటు చేశారు. 1985లో ప్లానింగ్ కమిషన్, జి.వి.కె రావును ఈ కమిటీకి అధ్యక్షుడిగా నియమించింది.

### సిఫార్సులు

- జిల్లా స్థాయి వ్యవస్థకు ప్రాధాన్యం కల్పించాలి
- పంచాయితీ రాజ్ వ్యవస్థలోని జిల్లా పరిషత్, గ్రామ పంచాయితీ వ్యవస్థలకు గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో, ప్రణాళికల అమలు, నిర్వహణలో తగిన అధికారాలు కల్పించాలి
- అధికార వికేంద్రీకరణ కోసం కొన్ని ప్రణాళిక విధులను జిల్లా స్థాయి ప్రణాళిక విభాగాలకు బదిలీ చేయాలి
- జిల్లా అభివృద్ధి అధికారి పోస్టును ఏర్పాటు చేయాలి
- పంచాయితీ రాజ్ వ్యవస్థలో క్రమం తప్పకుండా ఎన్నికలు జరపాలి

## ఎల్.కె. సింఘ్వీ కమిటీ (1986)

రాజీవ్‌గాంధీ ప్రభుత్వ కాలంలో పంచాయితీ వ్యవస్థను పునరుద్ధరించాలనే ఉద్దేశంతో 1986లో సింఘ్వీ కమిటీ ఏర్పాటైంది. ఎల్. ఎం. సింఘ్వీ ఈ కమిటీకి అధ్యక్షుడు.

### సిఫార్సులు

- పంచాయితీ రాజ్ సంస్థలు రాజ్యాంగ బద్ధంగా ఉండాలి
- న్యాయ పంచాయితీలను ఏర్పాటు చేయాలి
- గ్రామాలను పునరుద్ధరించాలి
- గ్రామ పంచాయితీలకు ఆర్థిక వనరులను కేటాయించాలి
- జ్యుడీషియల్ ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయాలి

## 64వ సవరణ బిల్లు (1989)

- సింఘ్వీ సిఫార్సుల ఆధారంగా రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 1989 జూలైలో పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టింది
- లోక్‌సభ 1989 ఆగస్టులో బిల్లును ఆమోదించింది
- రాజ్యసభ ఆమోదం పొందలేదు

## వి.పి. సింగ్ ప్రభుత్వం (1990)

- 1990 జూన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రుల సమావేశంలో పంచాయితీ రాజ్ బిల్లును ప్రవేశపెట్టడానికి ఆమోదించారు
- లోక్‌సభలో 1990 సెప్టెంబర్‌లో 74వ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు
- నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పడిపోవడం, కాలయాపన వల్ల బిల్లు ఆమోదం పొందలేదు.

## పి.వి. నరసింహారావు ప్రభుత్వం (1992)

- ప్రధానమంత్రి నరసింహారావు 1991 సెప్టెంబర్‌లో లోక్‌సభలో 72వ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు
- లోక్‌సభ ఆ బిల్లును 1992, డిసెంబర్ 22న ఆమోదించింది
- రాజ్యసభ కూడా ఆ బిల్లును 1992, డిసెంబర్ 23న ఆమోదించింది
- 17 రాష్ట్రాలు కూడా బిల్లును ఆమోదించాయి
- రాష్ట్రపతి 1993, ఏప్రిల్ 20న ఆమోదముద్ర వేశారు
- 73వ సవరణ బిల్లుగా 1993, 24 ఏప్రిల్‌న అమలులోకి వచ్చింది

## ప్రాక్టీస్ ప్రశ్నలు..

**1. 73వ సవరణకు రాష్ట్రపతి ఎప్పుడు ఆమోద ముద్ర వేశారు?**

ఎ) 22 ఏప్రిల్ 1993 బి) 20 ఏప్రిల్ 1993

సి) 23 ఏప్రిల్ 1993 డి) 24 ఏప్రిల్ 1993

**2. జతపరచండి?**

| | |
|---|---|
| ఎ. పంచాయితీ గణాంకాల కమిటీ | 1. 1965–66 |
| బి. పంచాయిత్ రాజ్ ఎన్నికల కమిటీ | 2. 1960 |
| సి. పంచాయిత్ రాజ్ ఆర్థిక అధ్యయన కమిటీ | 3. 1961 |
| డి.పంచాయిత్ రాజ్ పాలన అధ్యయన కమిటీ | 4. 1963 |

| | ఎ | బి | సి | డి |
|---|---|---|---|---|
| ఎ) | 4 | 3 | 1 | 2 |
| బి) | 3 | 4 | 2 | 1 |
| సి) | 1 | 2 | 3 | 4 |
| డి) | 2 | 1 | 4 | 3 |

**3. అశోక్‌మెహతా కమిటీ ముఖ్యమైన సిఫార్సు?**

ఎ) న్యాయ పంచాయిత్‌లను పంచాయితీరాజ్ సంస్థల నుంచి వేరు చేయాలి

బి) గ్రామస్థాయిని ప్రాతిపదికగా తీసుకోవాలి

సి) షెడ్యూల్డ్ కులాలు, తరగతులకు కొంత శాతం సీట్లను కేటాయించాలి

SAKSHI

డి) గ్రామ పంచాయితీలకు ప్రణాళికలలో స్థానం కల్పించాలి

**4. జ్యుడీషియల్ ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసిన కమిటీ?**

ఎ) కె. సంతానం బి) ఎ.ఆర్. రావు

సి) ఎల్.కె. సింఘ్వీ డి) వి.పి. సింగ్

**5. పంచాయితీ సమితులు ఏర్పాటు చేయడానికి కావలసిన జనాభా?**

ఎ) 10,000 నుంచి 15,000 వరకు

బి) 5,000 నుంచి 10,000 వరకు

సి) 15,000 నుంచి 20,000 వరకు

డి) 20,000 నుంచి 30,000 వరకు

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|---|
| | B | D | A | C | C |

SAKSHI



గ్రామ పంచాయతి సముదాయ భవనం

పంచాయతీ రాజ్ లో గ్రామ స్థాయి పరిపాలనా వ్యవస్థ **గ్రామ పంచాయతీ** [1][2].పంచాయితీరాజ్ వ్యవస్థలో గ్రామ స్థాయిలో పరిపాలన సాగించే విభాగమే గ్రామ పంచాయితీ. ప్రతి గ్రామానికి ఒక గ్రామ పంచాయితీ ఒకటి వుంటుంది. స్థానిక స్వపరిపాలన విధానములో ఇదే మొదటి మెట్టు. తర్వాతిది మండల పరిషత్తు. తర్వాతిది జిల్లా పరిషత్తు, పట్టణ స్వపరిపాలన సంస్థలు, పురపాలక సంఘాలు. దీనిలో ముఖ్యమైన విభాగాలు లేక పదవులు : గ్రామ సభ,పంచాయతీ సభ్యులు, సర్పంచ్, ఉప సర్పంచ్. గ్రామ రెవిన్యూ అధికారి, గ్రామ కార్యదర్శి. ఎన్నికైన వారి పదవీకాలం 5 సంవత్సరాలు. ఎన్నికలలో రాజకీయ పార్టీ అభ్యర్థులు వుండరు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఎన్నికలు నిర్వహిస్తుంది. ఇటీవలి ఎన్నికలు ఆగష్టు 2006లో జరిగాయి. ఏక గ్రీవ ఎన్నికలను ప్రోత్సహించటానికి, ప్రభుత్వం పంచాయతీకి నగదు బహుమానం ఇస్తుంది.

## ఆంధ్రప్రదేశ్ లో గ్రామ పాలన

కరణం మునసబు పటేల్ పట్వారీ లను 1985 లో తీసేసి గ్రామపాలనాధికారుల్ని (వి.ఏ.వో ) ప్రవేశపెట్టారు. పంచాయతీల నుంచి రెవెన్యూ వ్యవస్థను వేరు చేసిన నేపథ్యంలో 2007 ఫిబ్రవరి నుంచి వీఆర్వోల విధానం అమలులోకి వచ్చింది. 5000 జనాభా ఉంటే ఒకరు, 5 వేల నుంచి 10,000 మంది వరకు ఉంటే ఇద్దరు, పది వేల నుంచి పదిహేను వేల మంది ఉంటే ముగ్గురు చొప్పున గ్రామ రెవిన్యూ అధికారి వీ.ఆర్.వో లు ఉండడానికి అనుమతి ఇచ్చారు. కొన్ని గ్రామాలను కలిపి ఒక సమూహం (క్లస్టర్)గా ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో 12,397 క్లస్టర్లు ఉండగా 17,008 వీఆర్వోలు అవసరం. ప్రస్తుతం సుమారు 14,800 మంది వీఆర్వోలే ఉన్నారు. రాష్ట్రంలోని 21,943 గ్రామ పంచాయతీలను పరిపాలనా సౌలభ్యం కోసం 12,397 క్లస్టర్లుగా ఏర్పాటు చేసింది. 5 వేల జనాభా ఉన్న ఒకటి లేదా రెండు మూడు పంచాయతీలను కలిపి ఒక క్లస్టరుగా గుర్తించారు. ప్రతి క్లస్టర్‌కు ఒక కార్యదర్శి ఉండాలి. ప్రతి పంచాయతీ క్లస్టర్ 5 కిలోమీటర్ల పరిధిలో ఉండాలి. ఒక కార్యదర్శికి ఒక పెద్ద పంచాయతీ లేదా ఏడు చిన్న పంచాయతీల బాధ్యతలను అప్పగించారు. మన రాష్ట్రంలో 1127 రెవిన్యూ మండలాలు, 1094 మండలపరిషత్తులు, 21943 గ్రామపంచాయితీలు, 28124 రెవిన్యూ గ్రామాలు, 26614 నివాసితగ్రామాలు, 1510 నివాసులులేనిగ్రామాలు ఉన్నాయి.

### నేరుగా నిధులు

పంచాయతీలకు తమ గ్రామ పరిధిలో చేపట్టదలచిన అభివృద్ధి పనులకు గాను తాము రూపొందించిన ప్రతిపాదనల ఆధారంగా నిధులు మంజూరు కానున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా గ్రామాల్లో ఆయా పాలకవర్గాలు ప్రతిపాదించిన పనులకు గాను నేరుగా పంచాయతీల ఖాతాలకే లక్షల్లో నిధులు చేరనున్నాయి. గతంలో ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ కమిటీలు, శాసన సభ్యులు స్థాయి ప్రజాప్రతినిధి రూపొందించిన పనుల ప్రణాళిక కాదని పాలకవర్గాల అభీష్టం మేరకు నిధులు మంజూరు కానున్నాయి. ఒక్కొక్క గ్రామ పంచాయతీకి రూ. 5.5 లక్షల నుంచి 6 లక్షల రూపాయల వరకు ఉపాధి హామీ నిధులు పంచాయతీ ఖాతాలకు చేరతాయి. మొత్తం రాష్ట్రంలోని 21 వేల పంచాయతీలకు ఈ మొత్తం అందించనున్నారు. గ్రామ పాలకవర్గం అభీష్టం మేరకు లింకు రోడ్డు, పక్కా డ్రెయిన్లు, ప్రధాన రహదారుల నిర్మాణానికి ఈ నిధులు వెచ్చించుకోవచ్చు.12వ ఆర్థిక సంఘం నిధులు మినహా ప్రభుత్వం నుంచి పంచాయతీలకు మరే ఇతర గ్రాంట్లు అందలేదు. ఈ నిధులను కేవలం మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య పనులకు మాత్రమే వినియోగించాలనే నిబంధన వల్ల చాలా గ్రామాల్లో రహదారులు, డ్రెయిన్ల నిర్మాణం నిలిచిపోయింది. గతంలో మార్కెటింగ్ నిధులతో రహదారులు నిర్మించినా గడచిన 8 ఏళ్లుగా ఆ పనులకు ప్రభుత్వం అంగీకారంలేదు. మరోపక్క స్థానిక నిధులతో సిబ్బంది జీతభత్యాలు, విద్యుత్తు సామగ్రి తదితర అవసరాలు మాత్రం తీరుతున్నాయి. ఈ దశలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. నిధులను నేరుగా పంచాయతీలకు అందించాలని ప్రభుత్వం సంకల్పించింది.(ఈనాడు 20.2.2010)

## గ్రామ సభ

గ్రామసభ లో గ్రామంలో వయోజనులు(ఓటు హక్కు కల వారు). ప్రతి సంవత్సరము, కనీసం రెండు సార్లు సమావేశము అవుతుంది. దీనిలో ఈ అంశాలు చర్చిస్తారు.

- సంవత్సర ఆదాయ వ్యయాయ లెక్కలు.
- గత కాలపు పరిపాలన నివేదిక
- వచ్చే కాలానికి చేపట్టే పనులు
- పన్నుల మార్పుల ప్రతి పాదనలు
- కొత్త కార్యక్రమాల లబ్ధి దారుల ఎంపిక

## పంచాయతీ సభ్యులు

పంచాయితీ సభ్యులు అన్ని గ్రామాలకు ఒకే విధంగా వుండరు. గ్రామంలోని ఓటర్ల సంఖ్యను బట్టి వీరి సంఖ్య వుంటుండి. అలా వీరు 5 నుండి 21 వరకు వుంటుండి. గ్రామంలోని ప్రతి వార్డు నుండి ఒక సభ్యున్ని రహస్య ఓటింగు పద్దతిని ఎన్ను కుంటారు. వీరి పదవీ కాలము 5 సంవత్సరములు.గ్రామాన్ని వార్డులుగా విభజించి, వార్డుకి ఒకరు చొప్పున సభ్యులను రహస్య ఓటింగు పద్ధతిలో ఎన్నుకుంటారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, స్త్రీలకు సీట్లు కేటాయింపు వుంది.

## సర్పంచ్, ఉప సర్పంచ్

ప్రతి గ్రామానికి ఒక సర్పంచ్, ఒక ఉపసర్పంచ్ ఉంటారు. సర్పంచ్ ను గ్రామంలో ఓటర్లంద్రు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. పంచాయితీ సభ్యులందరు కలసి ఒకరిని ఉప సర్పంచ్ గా ఎన్నుకుంటారు. వీరి పదవీ కాలము 5 సంవత్సరములు. ప్రత్యక్షంగా ఎన్నికైన సర్పంచ్ ని అవిశ్వాస తీర్మానము ద్వారా తొలిగించ డానికి పంచయితీ సభ్యులకు హక్కు వుంటుంది.సర్పంచ్ గ్రామ పంచాయతీ ముఖ్యఅధికారి. ఓటరులచే ప్రత్యక్షపద్ధతి లో ఎన్నుకోబడతారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, స్త్రీలకు సీట్లు కేటాయింపు వుంది. ఇవి రొటేషన్ పద్ధతిలో వుంటుంది. వీరిని అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించలేరు. అధికార దుర్వినియోగం చేసినట్లయితే కమీషనర్ తొలగించవచ్చు. ఖాళీ ఏర్పడితే మరల ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలి. ఉప సర్పంచ్ ని పంచాయతీ సభ్యులు మొదటి సమావేశంలో ఎన్నుకుంటారు.

## సర్పంచ్ అధికారాలు

1. ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ
2. గ్రామ పంచాయతి సమావేశాలకు అధ్యక్షత
3. గ్రామ పంచాయతి నిర్ణయాల అమలు
4. గ్రామ కార్యనిర్వహణాధికారి/ కార్యదర్శి పని పర్యవేక్షణ
5. గ్రామాభివృద్ధి అధికారి నుండి కావలసిన సమాచారం సేకరణ
6. సభ్యుల అనర్హతను,ఖాళీలను జిల్లా పరిషత్ అధికారులకు తెలియచేయుట

## గ్రామ రెవిన్యూ అధికారి

పంచాయతీల నుంచి రెవెన్యూ వ్యవస్థను వేరు చేసిన నేపథ్యంలో 2007 ఫిబ్రవరి నుంచి గ్రామ రెవిన్యూ అధికారి (వీఆర్వో) విధానం అమలులోకి వచ్చింది. వీరు తహసీల్దారు (ఎంఆర్ఓ) అజమాయిషీలో పని చేస్తారు.

## గ్రామ కార్యదర్శి

ప్రతి గ్రామానికి ఆదాయాన్నిబట్టి, గ్రామ కార్యదర్శిని నియమించుతారు. గ్రామ పంచాయతీ సమావేశాల్లో పాల్గొనటం, బడ్జెట్ తయారు చేయటం గ్రామ కార్యదర్శి ముఖ్య విధులు.

## గ్రామ పంచాయతి విధులు

1. గ్రామంలో రోడ్లు, వంతెనలు,పంచాయతీ భవనాలు నిర్మించడం లేక బాగుచేయడం
2. వీధి దీపాల ఏర్పాటు,నిర్వహణ
3. మురుగు కాల్వల ఏర్పాటు, నిర్వహణ
4. పాడుపడ్డ బావులను, కుంటలను పూడ్చటం
5. ప్రజా మరుగుదొడ్ల ఏర్పాటు, నిర్వహణ
6. శ్మశానాల నిర్వహణ, దిక్కులేని శవాలు,పశువుల కళేబరాలను పూడ్చటం
7. అంటు వ్యాధుల నివారణ చర్యలు
8. త్రాగు నీరు సరఫరా
9. జనన, మరణాల నమోదు
10. పశు శాలల నిర్వహణ
11. ఆరోగ్యము, పరిశుభ్రత, మంచి నీటి సదుపాయము,
12. అంటు వ్యాదుల నివారణ,
13. గ్రంధాలయాల ఏర్పాటు, వాటి నిర్వహణ మొదలగు నవి

## గ్రామ ఆర్థిక వనరులు

1. పన్నులు, సెస్సులు
2. అస్తులు పై రాబడి
3. గ్రామ పంచాయతి నిధులపెట్టిబడిపై వడ్డీ
4. ప్రభుత్వ గ్రాంటులు
5. విరాళాలు

పంచాయతీ నిధులన్నీ పంచాయతీ తీర్మానాల ప్రకారం మాత్రమే సర్పంచ్ ఖర్చు

చేయాలి. సర్పంచ్ కి చెక్ రాసే హక్కు వుంటుంది. నిధుల దుర్వినియోగం జరిగితే చెక్ పవర్ తొలగిస్తారు. ==పంచాయితీలు ర పంచాయితీలను వాటి జనాబాను బట్టి, వార్షిక ఆదాయాన్ని బట్టి మూడు రకాలుగా విభజించారు. 1. మేజర్ పంచాయితీలు. 2.మైనర్ పంచాయితీలు.3. స్పెషల్ గ్రేడ్ ప్ంచాయితీలు గ్రామము కుస్నూర్ మందలము రైకొడ్ జిల్లా మెదక్ తెలంగణ కుస్నూర్ గ్రమ సర్పంచ్ పి. సతిష్ కుమర్ ఇయన అనెక పనులు చెపడుతున్నడు మందలము నుంచి నిదులు రకున్న గని కుస్నూర్ గ్రమనికి అనెక పనులు చెపడుతున్నడు కుస్నూర్ యొక్క గ్రమ అబివృద్ధి కొరకు చల ష్రద్ధ తిసుకుంటునరు

దస్త్రం:కుస్నూర్ సర్పంచ్

యము సంగమెష్వర్

## మేజర్ పంచాయతి

5000 - 20000 మధ్య జనాభా, రు 10000 ఆ పై వార్షిక ఆదాయం వుంటే వాటిని *మేజర్ పంచాయితీ*

## స్పెషల్ గ్రేడ్ పంచాయతి

20,000 జనాభా కంటే తక్కువగా వున్న ఉనిసిపాలిటీలన్నింటిని స్పెషల్ గ్రేడు పంచాయితీలుగా చేశారు.

# ఇవీ చూడండి

- పంచాయితీ
- Gram Panchayat Financial Management Manual(గ్రామ పంచాయతీ ఆర్థికనిర్వహణ పుస్తకం)
- గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల కరదీపిక
- గ్రామ సచివాలయ నిర్వహణ పుస్తకం-1 (గ్రామ పంచాయతీ పాలన)
- గ్రామ సచివాలయ నిర్వహణ పుస్తకం-2 ( రెవిన్యూ పాలన)
- గ్రామ సచివాలయ నిర్వహణ పుస్తకం-3 (గ్రామీణాభివృద్ధి)
- వార్డు సభ్యుల శిక్షణ పుస్తకం

# మూలాలు

1. ↑ గ్రామ పంచాయతి కరదీపిక
2. ↑ గ్రామ పంచాయతి సమాచార దర్శిని

# స్థానిక స్వపరిపాలన - గ్రామ పంచాయతీ

- ప్రజాస్వామ్యంలో స్థానిక స్వపరిపాలనకు విశేష ప్రాధాన్యం ఉంది.
- ప్రజాస్వామ్య ప్రయోజనాలను ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు స్థానిక ప్రభుత్వాలు తోడ్పడతాయి.
- జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయపడినట్లు గ్రామాల్లోని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడందే మన స్వాతంత్ర్యానికి అర్థం లేదు.
- అట్టడుగు స్థాయిలో ప్రజాస్వామ్య విధానాలను అమలుపరిచేందుకు ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం ప్రణాళికల ద్వారా తన ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచుకోవాలని, సమీకృత ప్రాంతీయాభివృద్ధిని సాధించాలని భావించింది. అందులో భాగంగానే అనేక గ్రామీణాభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టారు.
- జిల్లా, మండల సమితి, గ్రామ స్థాయిలో స్థానిక ప్రభుత్వాలు ఏర్పడతాయి.
- వీటిలో ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులుంటారు.
- స్థానిక ప్రభుత్వాలు మారుమూల ప్రాంతాల్లో అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని పెంపొందిస్తాయి. స్థానిక ప్రజల అవసరాలను తీర్చడంలో ఇవి ప్రధాన పాత్ర పోషిస్తాయి.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధనాన్ని, కాలాన్ని, ఆదా చేస్తాయి.
- స్థానిక సమస్యల సత్వర పరిష్కారానికి స్థానిక ప్రభుత్వా లు మార్గదర్శకంగా నిలుస్తాయి. స్థానిక ప్రజల్లో విద్యను, వివేకాన్ని, విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి.
- కేంద్ర ప్రభుత్వం స్థానిక సంస్థలను పటిష్టం చేయడానికి పంచాయతీరాజ్, నగరపాలక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించింది.
- దీనికోసం 73, 74 రాజ్యాంగ సవరణలు తెచ్చారు.

## చారిత్రక పరిణామాలు

- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేర్కొన్న ప్రకారం బౌద్ధం విలసిల్లిన కాలంలోనే మన దేశంలో స్థానిక సంస్థలుండేవి.
- కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో గ్రామిక, గ్రామకుట లాంటి గ్రామాధికారుల గురించి ప్రస్తావించాడు.
- గ్రామాధికారిని 'గ్రామణి' అని పది గ్రామాలకు అధిపతిని దశ గ్రామణి అని పిలిచేవారు.
- మెగస్తనీస్ తన గ్రంథం 'ఇండికా'లో పాటలీపుత్ర నగరంలోని మున్సిపాలిటీ గురించి వివరించారు.
- చోళుల కాలంలో కూడా స్థానిక స్వపరిపాలన ఉందని తెలిపే శాసనాలున్నాయి. (తమిళనాడులోని ఉత్తర మేరూర్‌లో లభించిన చోళ శాసనం)
- ఢిల్లీ సుల్తానుల కాలంలో పాలన మొత్తం కేంద్రీకృతమై ఉన్నా గ్రామస్థాయిలో మాత్రం పంచాయతీలు పనిచేసేవి.
- షేర్‌షా సూరీ కాలంలో స్థానిక సంస్థలున్నాయి.

- మొగలుల కాలంలో 'కొత్వాల్' అనే అధికారి గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడేవారు. దీని బట్టి ఆనాడే గ్రామ స్థాయి పాలనపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది.
- మొగలుల కాలంలో మాత్రం గ్రామస్థాయిలో పలు అభివృద్ధి పథకాల నిర్వహణ, శాంతిభద్రతలు కాపాడటం వంటివి పంచాయతీ పరిధిలో ఉండేవి.
- కేవలం బ్రిటిష్ వారి వల్ల స్థానిక సంస్థలు అభివృద్ధి చెందాయి అనడం వాస్తవ దూరం.

### పంచాయతీరాజ్ వ్యవస్థ - పరిణామ క్రమం

| | | | |
|---|---|---|---|
| జిల్లాస్థాయి | జిల్లా పరిషత్ | జిల్లా ప్రజాపరిషత్ | జిల్లా పరిషత్ |
| ↑ | ↑ | ↑ | ↑ |
| బ్లాకుస్థాయి | పంచాయతీ సమితి | మండల ప్రజాపరిషత్ | మండల పరిషత్ |
| ↑ | ↑ | ↑ | ↑ |
| గ్రామస్థాయి | గ్రామ పంచాయతీ, గ్రామసభ | గ్రామ పంచాయతీ | గ్రామ పంచాయతీ, గ్రామసభ |
| 1952–59 | 1959–85 | 1986–93 | 1994 |

## స్థానిక ప్రభుత్వాల లక్షణాలు

1. చట్టబద్ధమైన హోదా కలిగి ఉండాలి.
2. ఈ ప్రభుత్వాలు శాసనసభ రూపొందించిన ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పడతాయి.
3. నిర్ణీత భౌగోళిక పరిధిలోనే పన్నులు వసూలు చేస్తాయి.
4. ఇవి పరిమిత అధికారాలను కలిగి ఉంటాయి.
5. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కంటే తక్కువ హోదాలో ఉంటాయి.
6. ప్రజలు, సంస్థలపై దావా వేయడానికి వీటికి అధికారం ఉండదు.

## ఆధునిక భారతంలో స్థానిక ప్రభుత్వాలు

- బ్రిటిష్ వారు స్థానిక ప్రభుత్వాలను ఆదరించకపోయినా తర్వాతి కాలంలో పాలనా సౌలభ్యం కోసం తప్పనిసరి పరిస్థితుల్లో స్థానిక ప్రభుత్వాలను పునరుద్ధరించారు.
- 1870లో బ్రిటిష్ వైశ్రాయ్ లార్డ్‌మేయో ఆర్థిక వికేంద్రీకరణలో భాగంగా స్థానిక ప్రభుత్వాలను భారత్‌లో తొలిసారిగా ప్రవేశపెట్టాడు.
- 1882, 1884లో లార్డ్ రిప్పన్ స్థానిక ప్రభుత్వ చట్టాల ద్వారా భారత్‌లో స్థానిక ప్రభుత్వాలను అభివృద్ధి చేశాడు.
- భారతదేశంలో స్థానిక ప్రభుత్వాల కోసం విశేష కృషి చేసినందుకు లార్డ్ రిప్పన్‌ను స్థానిక సంస్థల పితామహుడిగా పేర్కొంటున్నారు.
- 1882 స్థానిక ప్రభుత్వ చట్టాన్ని మాగ్నా కార్టా చట్టంగా అభివర్ణిస్తారు.

www.sakshieducation.com

## ఈ చట్టాన్ని అనుసరించి

1. కింది స్థాయిలో.. అంటే గ్రామీణ స్థాయిలో గ్రామపంచాయతీ
2. మధ్యస్థాయిలో తాలుకా, పంచాయతీల్లో తాలుకా బోర్డులు
3. పై స్థాయిలో జిల్లా సముదాయంలో జిల్లా బోర్డులు ఉంటాయి.

## రాయల్ కమిషన్

- 1906లో భారత్‌లో స్థానిక ప్రభుత్వాల పనితీరును సమీక్షించడానికి బ్రిటిష్ ప్రభుత్వం సర్ చార్లెస్ రాయల్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. దీన్నే రాయల్ కమిషన్ అంటారు.
- ఈ కమిషన్ తన నివేదికను బ్రిటిష్ ప్రభుత్వానికి 1907లో సమర్పించింది.
- గ్రామాల పంచాయతీలకు ప్రత్యేక ఎన్నికలను ఈ కమిషన్ సూచించింది.
- రాయల్ కమిషన్ సిఫార్సును అనుసరించి తొలిసారి స్థానిక ప్రభుత్వాలకు ఎన్నికలు నిర్వహించారు.
- 1919 నాటికి భారతదేశంలో జిల్లా బోర్డుల సంఖ్య 207
- 1919 నాటికి దేశంలో తాలుకా బోర్డుల సంఖ్య 584
- 1934లో తాలుకా బోర్డులు రద్దయి జిల్లా బోర్డులు మిగిలాయి.
- దేశంలో మూడంచెల పంచాయతీ వ్యవస్థను మొదట ఏర్పాటు చేసిన రాష్ట్రం రాజస్థాన్
- రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో 1959 అక్టోబర్ 2న జవహర్‌లాల్ నెహ్రూ దీన్ని ప్రారంభించారు.
- మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్
- 1959 నవంబర్ ఒకటిన అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో ప్రారంభించారు.
- దీన్ని ప్రవేశపెట్టిన రెండో జిల్లా శ్రీకాకుళం

## బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ

- బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ మొదటి వికేంద్రీకరణ కమిటీ.
- 1957 జనవరి 16న జాతీయాభివృద్ధి మండలి (ఎన్‌డీసీ) ఈ కమిటీని నియమించింది.
- ఈ కమిటీ తన నివేదికను ఎన్‌డీసీకి 1957 నవంబర్ 26న సమర్పించింది.
- కమిటీ సిఫారసులను ఎన్‌డీసీ 1958 జనవరిలో ఆమోదించింది.
- ఈ కమిటీ సిఫారసుల ప్రకారం దేశవ్యాప్తంగా మొదటిసారి మూడంచెల పంచాయతీ వ్యవస్థను ఏర్పాటు చేశారు.

  అవి. 1. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ
  2. సమితి స్థాయిలో మండల పంచాయతీ
  3. జిల్లా స్థాయిలో జిల్లా పంచాయతీలు
- గ్రామ స్థాయిలో ప్రజలు ఎన్నుకున్న గ్రామ పంచాయతీ సమితుల మధ్య సమన్వయ ఒప్పంద పర్యవేక్షణ జరిపే

పరిస్థితిని కల్పించాలి.

- గ్రామ పంచాయతీలో మహిళలు, షెడ్యూల్డ్ కులాలు, తెగల్లో ఒక్కొక్కరిని కో-ఆప్ట్ చేసుకోవాలి.
- గ్రామ పంచాయతీలకు నిజమైన అధికారాల బదిలీ జరగాలి.
- ఈ సంస్థలు సక్రమంగా పనిచేయడానికి తగిన ఆర్థిక వనరులను సమకూర్చాలి.
- ప్రభుత్వం చేపట్టే అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఈ సంస్థ ద్వారా చేపట్టాలి.
- 1935లో స్థానిక ప్రభుత్వాలకు తొలిసారిగా స్వతంత్ర ప్రతిపత్తి కల్పించారు.

## అశోక్ మెహతా కమిటీ

- రెండో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ కమిటీ ఇది.
- కేంద్రంలో జనతా పార్టీ నియమించింది.
- అశోక్ మెహతా అధ్యక్షతన 1977 డిసెంబర్‌లో 18 మంది సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటైంది.
- 1978లో ఈ కమిటీ తన సిఫారసులను సమర్పించింది.
- రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ఇది సిఫారసు చేసింది.

  1. కింది స్థాయిలో.. అంటే మండల స్థాయిలో మండల పరిషత్
  2. పై స్థాయిలో.. అంటే జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ఏర్పాటు

- మండల పరిషత్‌ను మొట్ట మొదట ప్రవేశపెట్టిన రాష్ట్రం కర్ణాటక
- అప్పటి కర్ణాటక ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే దీన్ని ప్రారంభించారు.
- మండల పరిషత్ వ్యవస్థను ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.
- 1986 జనవరి 13న ఎన్టీఆర్ ప్రభుత్వం దీన్ని ప్రారంభించింది. అయితే 1985లోనే ఏపీలో రెవెన్యూ మండలాలు ప్రారంభమయ్యాయి.
- విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, కుటీర పరిశ్రమలు, నీటి పారుదల, గృహ నిర్మాణం, సాంఘిక సంక్షేమం మొదలైన రంగాల్లో ప్రగతిని సాధించడానికి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (సీడీపీ) పథకాన్ని ప్రవేశపెట్టారు.

## స్వాతంత్ర్యం అనంతరం స్థానిక ప్రభుత్వాల అభివృద్ధి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్:

- ప్రణాళికా సంఘం మొదటి పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను రూపొందిస్తూ దేశంలో బాగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.
- ప్రణాళికా సంఘం సూచన మేరకు 1952 అక్టోబర్ 2న దేశంలో 55 పాంతాల్లో ప్రయోగాత్మకంగా సీడీపీని ప్రారంభించారు.
- విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, కుటీర పరిశ్రమలు, నీటి పారుదల, గృహ నిర్మాణం, సాంఘిక సంక్షేమం మొదలైన రంగాల్లో ప్రగతిని సాధించడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు.
- దేశాన్ని బ్లాక్‌లుగా సీడీపీ విభజించింది.

www.sakshieducation.com

- ఒక్కో బ్లాక్‌లో 100 గ్రామాలను చేర్చారు.
- సీడీపీ పథకానికి అమెరికా ఫోర్డు ఫౌండేషన్ సహకారం అందించింది.
- సీడీపీని తర్వాత 5011 బ్లాక్‌లకు విస్తరించారు.

## జాతీయ విస్తరణ సేవా పథకం (ఎన్ఈఎస్ఎస్):

- దీన్ని సీడీపీకి అనుసంధానంగా 1953 అక్టోబర్ 2న ప్రవేశపెట్టారు.
- దీని ద్వారా విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, గ్రామీణ పరిశ్రమలు మొదలైన రంగాల్లో విస్తరణ, సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

## దంత్‌వాలా కమిటీ (1977-78)

- బ్లాక్ స్థాయిలో ప్రణాళికీకరణపై ఒక నివేదికను సమర్పించడానికి దీన్ని ఏర్పాటు చేశారు.
- జిల్లా ప్రణాళిక వికేంద్రీకరణలో జిల్లా కలెక్టర్ ప్రధాన పాత్ర పోషిస్తారు.
- జిల్లా స్థాయి ప్రణాళిక వికేంద్రీకరణ జరగాలని సూచించారు.

## సీహెచ్ హనుమంతరావు కమిటీ (1984)

- జిల్లా ప్రణాళికపై ఒక నివేదికను సమర్పించడానికి 1984లో సీహెచ్ హనుమంతరావు అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు.
- సిఫారసు: ప్రత్యేకంగా జిల్లా ప్రణాళికా సంఘాన్ని జిల్లా కలెక్టర్/జిల్లా మంత్రి అధ్యక్షతన ఏర్పాటు చేయాలి.
- జిల్లా స్థాయిలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ సమన్వయకర్తగా ఉండాలి.

## జీవీకే రావు కమిటీ

- గ్రామాభివృద్ధి, పాలనాపరమైన ఏర్పాట్ల విషయమై ప్రణాళికాసంఘం జీవీకే రావు అధ్యక్షతన 1985లో ఒక కమిటీని ఏర్పాటు చేసింది.
- ఈ కమిటీ సిఫారసు ప్రకారం ప్రణాళికా రూపకల్పన అమలులో జిల్లాను యూనిట్‌గా తీసుకోవాలి.
- బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (బీడీవో)ను రద్దు చేయాలి.
- డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీడీవో)ను ఏర్పాటు చేయాలి.
- గడువులోగా ఎన్నికలు నిర్వహించాలి.

## ఎల్ఎం సింఘ్వీ కమిటీ (1986)

- పంచాయతీరాజ్ వ్యవస్థలను పునఃసమీక్షించడం కోసం రాజీవ్‌గాంధీ ప్రభుత్వం దీన్ని నియమించింది.
- సిఫారసులు: పంచాయతీ వ్యవస్థకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించాలి.
- గ్రామసభలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

- పంచాయతీరాజ్ ఎన్నికల వివాదాలు, సంస్థల రద్దు, పనితీరు తదితరాలను విచారించడానికి ఒక జ్యుడీషియల్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలి.

## 73వ రాజ్యాంగ సవరణ చట్టం

- పంచాయతీరాజ్ సంస్థలకు స్వయం పోషకత్వం కల్పించే ఉద్దేశంతో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం పీకే తుంగల్ అధ్యక్షతన ఒక పార్లమెంటరీ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది.
- రాజీవ్‌గాంధీ ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించాలని 64వ రాజ్యాంగ సవరణ బిల్లును 1989 మే 15న ప్రవేశపెట్టింది.
- రాజీవ్‌గాంధీ 1989 ఎన్నికల్లో ఓడిపోవడంతో ఈ సవరణ పార్లమెంట్ ఆమోదం పొందలేదు.
- తర్వాత అధికారంలోకి వచ్చిన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఆ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి విఫలమైంది.
- పీవీ నరసింహారావు ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ బిల్లును 1991 సెప్టెంబర్ 16న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది.
- 1992 డిసెంబర్ 22న పార్లమెంట్ దాన్ని ఆమోదించింది.
- 1993 ఏప్రిల్ 24 నుంచి అది అమల్లోకి వచ్చింది.
- 73వ రాజ్యాంగ సవరణకు 1993 ద్వారా 11వ షెడ్యూల్‌ను చేర్చి 9వ భాగంలో 29 అధికారాలను కట్టబెడుతూ అమలులోకి తెచ్చారు.

## స్థానిక ప్రభుత్వాలు రాజ్యాంగంలో వాటి స్థానాలు

- రాజ్యాంగంలోని నాలుగో భాగంలో 40వ ఆర్టికల్ గ్రామ పంచాయతీల గురించి పేర్కొంటోంది.
- ఏడో షెడ్యూల్‌లోని రాష్ట్ర జాబితాలో స్థానిక ప్రభుత్వాలు అనే అంశాన్ని చేర్చారు.
- అంటే పంచాయతీరాజ్ వ్యవస్థ కార్యనిర్వహణ బాధ్యత రాష్ట్రాలదే.
- 73వ రాజ్యాంగ సవరణకు చట్టం ద్వారా రాజ్యాంగంలోని 9వ భాగంలో 243, 243 (ఎ) నుంచి 243(ఒ) వరకు మొత్తం 16 నిబంధనలతో పంచాయతీరాజ్ వ్యవస్థను పేర్కొన్నారు.

స్థానిక ప్రభుత్వాల వల్ల ప్రయోజనాలు

1. స్థానిక ప్రజల అవసరాలు తీర్చడం
2. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భారం తగ్గడం
3. ప్రజల్లో రాజకీయ చైతన్యం
4. సన్నిహిత సంబంధం
5. మితవ్యయం

www.sakshieducation.com

## పంచాయతీ రాజ్ వ్యవస్థ

- మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ అమల్లోకి వచ్చి, అందులో భాగంగా గ్రామ పంచాయతీ, మండల వ్యవస్థ, జిల్లా పరిషత్ అనే మూడంచెల వ్యవస్థ ఏర్పడింది.
- గ్రామస్థాయిలో గ్రామసభ ఏర్పడి అందులో గ్రామంలోని ఓటర్లందరూ సభ్యులుగా ఉంటారు.
- 20 లక్షలకు పైగా జనాభా ఉన్న కేంద్ర పాలిత ప్రాంతంలో ఈ పద్ధతిని ప్రవేశపెట్టారు.
- మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రాదేశిక నియోజకవర్గాల ప్రతినిధిగా ఎన్నికైన ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.
- సభ్యులందరికీ (ఎన్నికైనవారు, నామినేటెడ్ సభ్యులు) పంచాయతీ సమావేశాల్లో ఓటు హక్కు ఇచ్చారు.
- షెడ్యూల్డ్ కులాలు/తెగల జనాభాకు తగినన్ని సీట్లు పంచాయతీరాజ్ వ్యవస్థలో రిజర్వ్ చేశారు.
- అన్ని గ్రామ పంచాయతీల్లో మహిళలకు మూడో వంతు సీట్లు కేటాయించారు.
- పంచాయతీరాజ్ సంస్థలన్నీ ఐదేళ్ల వరకు కొనసాగుతాయి.
- పంచాయతీరాజ్ సంస్థలకు నిర్ణీత పద్ధతిలో ఎన్నికలను నిర్వహించడానికి ఒక ఎన్నికల సంఘాన్ని ప్రతి రాష్ట్రంలో ఏర్పాటు చేశారు.
- పంచాయతీరాజ్ సంస్థల ఆర్థికపరమైన అవసరాలు/ వ్యవహారాలను ఎప్పటికప్పుడు బేరీజు వేసుకునేందుకు ఒక ఆర్థిక సంఘాన్ని ప్రతి రాష్ట్రంలో ఏర్పాటు చేయాలి.
- పంచాయతీరాజ్ వ్యవస్థలో సభ్యులు కావడానికి కనీసం 21 సంవత్సరాల వయసు నిండి ఉండాలి.

## గ్రామసభ

**బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సిఫారసు ఆధారంగా దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ రూపొందింది.**

- బల్వంత్‌రాయ్ నివేదికలో గ్రామసభ గురించి ప్రస్తావించలేదు.
- అయితే చాలా రాష్ట్రాల్లో ఒక శాసనం ద్వారా ఏర్పడిన వ్యవస్థగా గ్రామసభ నెలకొంది.
- గ్రామసభలో సభ్యుల సంఖ్య సాధారణంగా 250 నుంచి 500 వరకు ఉంటుంది.
- అధికరణ 243(ఎ) ప్రకారం ప్రతి గ్రామంలో ఓటుహక్కు ఉన్న వయోజనులతో గ్రామసభ ఏర్పడుతుంది.
- గ్రామసభ సంవత్సరానికి తప్పక రెండుసార్లు సమావేశం కావాలి. లేకపోతే సర్పంచ్ పదవి పోతుంది.
- గ్రామసభ తమ సభ్యుల ద్వారా ఒక అధ్యక్షుణ్ని, ఉపాధ్యక్షుణ్ని ఎన్నుకుంటుంది.
- అధ్యక్షుడు లేదా సర్పంచ్ పంచాయతీకి సంబంధించిన అన్ని కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు.
- గ్రామసభ సమావేశం కావడానికి 1/10 మేరకు కోరం ఉండాలి. ఈ సమావేశానికి సర్పంచ్ అధ్యక్షత వహిస్తారు.
- గ్రామ పంచాయతీకి సంబంధించిన బడ్జెట్‌ను గ్రామసభ రూపొందిస్తుంది.
- గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామసభలో చర్చించి అవసరమైతే సర్పంచ్ నుంచి వివరణ కోరవచ్చు.
- వివిధ గ్రామీణ అభివృద్ధి పథకాల అమల్లో గ్రామసభ గ్రామ పంచాయతీకి సహాయంగా ఉంటుంది.

## గ్రామ పంచాయతీ

- పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రాథమిక స్థాయిలో స్థానిక అవసరాలు తీర్చేది గ్రామ పంచాయతీ.
- గ్రామ పంచాయతీ గ్రామ కార్య నిర్వాహక కమిటీ.
- 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థకు గ్రామ పంచాయతీ ప్రతీక. గ్రామ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఇది పరిరక్షిస్తుంది.
- 1964 గ్రామ పంచాయతీ చట్టం ప్రకారం రెండు గ్రామ పంచాయతీలున్నాయి. అవి..
  1. **నోటిఫైడ్ గ్రామ పంచాయతీ:** గ్రామ పంచాయతీ వార్షిక ఆదాయం 60,000 కన్నా ఎక్కువగా ఉంటే నోటిఫైడ్ గ్రామ పంచాయతీ అంటారు.
  2. **నాన్ నోటిఫైడ్ పంచాయతీ:** గ్రామ పంచాయతీ వార్షిక ఆదాయం 60,000 కన్నా తక్కువగా ఉంటే నాన్ నోటిఫైడ్ గ్రామ పంచాయతీ అంటారు.
- ప్రతి నోటిఫైడ్ ఏరియాకు ఒక కార్యనిర్వహణ అధికారి ఉంటారు. నాన్ నోటిఫైడ్ గ్రామ పంచాయతీలను సర్పంచ్ నిర్వహిస్తారు.
- సాధారణంగా 2000 మంది జనాభా ఉండే గ్రామానికి ఒక గ్రామ పంచాయతీ ఉంటుంది.
- గ్రామ పంచాయతీ సభ్యులను వివిధ రాష్ట్రాల్లో పలు పేర్లతో పిలుస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో వార్డు మెంబర్లు అంటారు.
- ఎన్నికైన సభ్యులు ఐదేళ్లు పదవిలో ఉంటారు.
- నూతన పంచాయతీ చట్టం ప్రకారం సర్పంచ్‌ను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకుంటారు.
- గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవుల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాలకు, తెగలకు, వెనుకబడిన తరగతులకు, మహిళలకు కేటాయించారు.
- ఉప సర్పంచ్‌గా సభ్యుల్లో ఒకరిని ఎన్నుకుంటారు. సర్పంచ్ లేనప్పుడు వీరు విధులు నిర్వహిస్తారు.
- ప్రతి గ్రామ పంచాయతీలో ఇద్దరు నామినేటెడ్ సభ్యులుంటారు. అలాగే కొందరు శాశ్వత ఆహ్వానితులుంటారు. వారు..
  1. జిల్లా పరిషత్ ప్రధానాధికారి
  2. రాష్ట్ర విద్యుత్ బోర్డు డివిజనల్ ఇంజనీర్
  3. పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్
  4. డివిజన్‌కు చెందిన వైద్యాధికారి
- గ్రామ సర్పంచ్‌లందరికీ రూ.600 గౌరవ వేతనం దక్కుతుంది.( మేజర్ గ్రామ పంచాయతీలో రూ. వెయ్యి గౌరవ వేతనం లభిస్తుంది)

www.sakshieducation.com

## సర్పంచ్ అధికారాలు - విధులు

- గ్రామ పంచాయతీ నిర్వహణ, ఉపసర్పంచ్ ఎన్నిక కోసం ఏర్పాట్లు చేస్తాడు.
- గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేసే అధికారం ఉంటుంది.
- గ్రామ పంచాయతీ తీర్మానాల అమలు విషయంలో కార్యనిర్వహణ అధికారిపై పాలనాపరమైన అధికారం ఉంటుంది.
- గ్రామ పంచాయతీ సభ్యుడెవరైనా అనర్హతకు గురైతే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఆ విషయాన్ని జిల్లా పంచాయతీ అధికారికి తెలియజేయాలి.
- గ్రామ పంచాయతీ పరిధిలో ఏ అధికారి నుంచైనా ఏ సమాచారాన్ని అయినా సర్పంచ్ కోరవచ్చు.
- గ్రామ పంచాయతీని నెలకోసారి, గ్రామ సభను కనీసం 6 మాసాలకోసారి సమావేశపర్చాల్సిన బాధ్యత సర్పంచ్‌పై ఉంటుంది.

## గ్రామపంచాయతీ అధికారాలు - విధులు

- పంచాయతీరాజ్ చట్టం 1994లోని రెండో అధ్యాయం గ్రామ పంచాయతీ అధికారాలు, విధులను పేర్కొంటోంది.
- ఈ చట్టం ప్రకారం ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, రోడ్లు, ప్రసారాలు మొదలైన వాటితోపాటు నీటి సరఫరా, కుటుంబ నియంత్రణ, ప్రాథమిక విద్యకోసం గ్రామ పంచాయతీలో విద్యుక్త సంఘాలను ఏర్పాటు చేయాలి.
- ఈ చట్టంలో వ్యవసాయ భూముల మార్పిడిని, గ్రామంలోని అటవీ ప్రాంతాలను పంచాయతీ పరిధిలోకి తేవాలని సూచించారు.
- 11వ షెడ్యూల్‌లో గ్రామ పంచాయతీ 29 రకాల విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. అవి.

1. వ్యవసాయం, వ్యవసాయ విస్తరణ
2. భూసారాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం, భూ సంస్కరణల అమలు
3. చిన్ననీటి పారుదల, నీటి నిర్వహణ
4. జంతువుల సంరక్షణ, పాడి, కోళ్ల పెంపకం
5. చేపల పెంపకం
6. ఖాదీ, గ్రామీణ, కుటీర పరిశ్రమల అభివృద్ధి
7. గ్రామీణ ఇళ్ల నిర్మాణం
8. తాగునీటి సరఫరా
9. చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి
10. అడవులు, వాటి ఉత్పత్తుల అభివృద్ధి
11. సామాజిక అడవుల నిర్మాణం
12. ఇంధనం
13. రోడ్ల వంతెనలు, ఇతర ప్రసారమార్గాల ఏర్పాటు

www.sakshieducation.com

14. గ్రామీణ విద్యుత్, విద్యుత్ పంపిణీ
15. సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి
16. పేదరిక నిర్మూలనా పథకం
17. ప్రాథమిక, సెకండరీ విద్య
18. సాంకేతిక శిక్షణ, వృత్తిపరమైన విద్య
19. అనియత విద్య
20. గ్రంథాలయాలు
21. సాంస్కృతిక కార్యక్రమాలు
22. మార్కెట్లు, సంతల నిర్వహణ
23. ఆరోగ్యం, పారిశుద్ధ్యం, వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ
24. కుటుంబ సంక్షేమం
25. స్త్రీ, శిశు సంక్షేమం
26. సాంఘిక సంక్షేమం, వికలాంగుల సంక్షేమం
27. బలహీన వర్గాల సంక్షేమం (ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు)
28. ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వహణ
29. సామాజిక ఆస్తుల రక్షణ

- గ్రామ ప్రజల భద్రత, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, ప్రజాపంపిణీ, సాంఘిక అభివృద్ధి కోసం జవహర్ రోజ్‌గార్ యోజన ద్వారా పంచాయతీలకు నిధులు అందుతున్నాయి.
- జేఆర్‌వై పనుల వల్ల భారీస్థాయిలో గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి.
- అడవుల సంరక్షణ, బంజరు భూముల అభివృద్ధి, చిన్న పిల్లల సంక్షేమానికి కేంద్రాలను ఏర్పాటుచేయడం వంటి విధులను అదనంగా పంచాయతీలకు అప్పగించారు.

## గ్రామ పంచాయతీలకు నిర్దేశించిన వనరులు, రాబడులు

**స్థానిక పన్నులు:** స్థానిక సంస్థలు విధించి వసూలు చేసే పన్నులను స్థానిక పన్నులు అంటారు.

1. **తప్పనిసరి పన్ను:** ఈ రకమైన పన్నుల విధింపులో, వసూలులో స్థానిక సంస్థలకు ఎలాంటి అధికారం ఉండదు. అయితే చట్టానికి లోబడి ఈ పన్నులో కనిష్ట, గరిష్ట పరిమితులను విధించే అధికారం స్థానిక సంస్థలకు ఉంటుంది.

- ఈ పన్నులను గ్రామ పంచాయతీలు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశం మేరకే విధించాలి. ఇవి రెండు రకాలు.

**ఎ. ఇంటిపన్ను:** ఇంటి విలువను బట్టి ఇంటి ద్వారా వచ్చే అద్దెను బట్టి విధించే పన్ను.

**బి. కాటారుసుం:** గ్రామ పంచాయతీ పరిధిలో అమ్మకం, కొనుగోలు చేసే ఏ ఉత్పత్తి మీదనైనా దాని తూకపు బరువు, పరిమాణం, సంఖ్యను అనుసరించి ఈ పన్ను విధిస్తారు.

- అమ్మకందారు నుంచి ధాన్యం, పప్పుదినుసులు, నూనె గింజలు, వేరుశనగ, పత్తి, ఎండుకొబ్బరి మొదలైన వాటిపై ఈ రుసుం విధిస్తారు.

## ఇచ్ఛానుసారం విధించే పన్నులు

1. వాహనాలపై
2. ప్రకటనలపై
3. యాత్రికులపై
4. ఇళ్లపై
5. లైబ్రరీ సెస్సు
6. టోల్ ట్యాక్స్

- **వాహనాలపై పన్ను:** మోటారు వాహనాలు తప్ప, ఒక గ్రామంలోని రహదారులపై తిరిగే వాహనాలపై విధించే పన్ను.
- **టోల్‌ట్యాక్స్:** ఒక గ్రామం నుంచి సంతకు గానీ వేరొక గ్రామ పంచాయతీ పరిధిలోకి వచ్చే వాహనాలపై విధించేది.
- **యాత్రికులపై పన్ను:** ఉత్సవాలు, సంతలకు ఒక గ్రామం నుంచి మరో గ్రామ పంచాయతీ పరిధిలోకి ప్రవేశించినప్పుడు వేసే పన్ను.
- **లైబ్రరీ సెస్సు:** ఇంటిపై విధించిన పన్నును బట్టి దానిపై సర్‌చార్జీగా విధించేది.
- **ప్రకటనలపై పన్ను:** ఒక గ్రామంలో ప్రజల దృష్టిని ఆకర్షించడానికి ప్రదర్శించిన ప్రకటనలపై వేసే పన్ను.
- **రాష్ట్ర ప్రభుత్వం విధించి బదిలీ చేసే పన్నులు:**

  రాష్ట్ర ప్రభుత్వం కొన్ని పన్నులను విధించి, వసూలు చేసి ఆ రాబడిని పంచాయతీకి అందిస్తుంది. అవి...

  1. వృత్తి పన్ను 2. వినోదపు పన్ను 3. స్టాంపు డ్యూటీపై విధించే సర్‌చార్జీ 4. భూమి శిస్తుపై విధించే సెస్సు మొదలైనవి.

---

### వృత్తిపన్ను

- 1987 వరకు వృత్తిపన్ను తప్పనిసరి పన్నుల్లో ఒకటిగా ఉండేది.
- రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వృత్తులపై పన్ను విధించి వసూలు చేసి ఆ మొత్తాన్ని జిల్లా కలెక్టర్‌కు అందిస్తుంది. ఆ రాబడిని జిల్లా పంచాయతీ అధికారి సహాయంతో కలెక్టర్ అన్ని పంచాయతీలకు పంపిణీ చేస్తారు.

---

### వినోదపు పన్ను

- సినిమా హాళ్లు, ఆటస్థలాలు తదితరాల్లో వినోదాన్ని పొందేందుకు చెల్లించే ప్రవేశ రుసుముపై విధించే పన్నును వినోదపు పన్ను అంటారు.
- ఈ పన్ను ద్వారా లభించే రాబడిలో 95 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు బదిలీ చేసి మిగతా 5 శాతాన్ని తీసుకుంటుంది.

### స్టాంపు డ్యూటీ, సర్‌చార్జీ

- స్టాంపు డ్యూటీ, భూమిశిస్తు ఈ రెండు పన్నుల ద్వారా వచ్చే ఆదాయం రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలోకి చేరతాయి.

- ఇవి పన్నులపై విధించే పన్నులు కాబట్టి సర్‌చార్జీ అంటారు.
- సర్‌చార్జీ ద్వారా వచ్చే ఆదాయాన్ని స్థానిక సంస్థలు తమ ఇష్టం వచ్చినట్లు వ్యయం చేసుకోవొచ్చు.
- సెస్సుల వల్ల వచ్చిన రాబడిని ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి కార్యక్రమాలకే వినియోగించాలి.

## పన్నేతర ఆదాయం

1. సహాయ నిధులు
2. రుసుములు
3. జరిమానాలు

- **సహాయక నిధులతో స్థానిక సంస్థలు కింది విధులు నిర్వహిస్తాయి**

1. స్థానిక సిబ్బంది వేతనాలు, అలవెన్సుల చెల్లింపు
2. రహదారులు, బ్రిడ్జిలు, కల్వర్టుల నిర్మాణం
3. ప్రజారోగ్యం, వైద్యసేవ
4. ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల ఏర్పాటు, నిర్వహణ
5. చిన్న నీటి పారుదల సౌకర్యాల ఏర్పాటు, నిర్వహణ
6. సమాజ సంక్షేమ పథకాలు, మాతా శిశు సంక్షేమ నిర్వహణ
7. గిరిజన అభివృద్ధి పథకాలు
8. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలు

- **రుసుములు:** లైసెన్సులు పొందినందుకు, వాణిజ్యం, వ్యాపారాలు కొనసాగించినందుకు పౌరులు గ్రామ పంచాయతీలకు రుసుములు చెల్లిస్తారు.
- **జరిమానాలు:** శాసనాన్ని ధిక్కరించినందుకు విధిస్తారు.

గ్రామ పంచాయతీ వ్యయాలు:

1. పాలనా వ్యయాలు
2. గ్రామీణ అధికార వ్యవస్థకు చెల్లించాల్సిన జీతభత్యాలు
3. బోనస్‌లు
4. ప్రజారోగ్య సిబ్బందికి ఇవ్వాల్సిన వేతనాలు
5. అలవెన్సులు మొదలైనవి.

## గ్రామ పంచాయతీ ప్రజారోగ్య వ్యయం

- పారిశుద్ధ్య నిర్వహణ
- అంటువ్యాధుల నివారణ
- ఆరోగ్య శిబిరాల ఏర్పాటు మొదలైనవి.

**గ్రామ పంచాయతీ తప్పనిసరిగా భరించే వ్యయాలు**

www.sakshieducation.com

- రోడ్ల నిర్మాణం, నిర్వహణ
- ఆనకట్టలు, కల్వర్టుల నిర్మాణం
- ప్రజాస్థలాల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు
- మంచినీటి సరఫరా కోసం ఓవర్ హెడ్ ట్యాంక్‌ల నిర్మాణం, పైప్‌లైన్ల విస్తరణ మొదలైనవి. ఇందుకోసం పంచాయతీలు తమ రాబడిలో ఎక్కువ భాగం ఖర్చు చేస్తాయి.
- చెరువుల తవ్వకం, చేపల చెరువుల నిర్వహణ, మార్కెట్‌యార్డు నిర్మాణం, పచ్చిక బయళ్ల పెంపకం వంటి లాభసాటి పనుల కోసం పంచాయతీలు తమ ఆదాయంలో కొంత ఖర్చు చేస్తాయి.

### గ్రామ పంచాయతీ వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలు

- పంచాయతీ సంస్థలు ఉద్యోగస్వామ్య అధిపత్యానికి లోనై ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయలేకపోతున్నాయి.
- ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ రకాల సమీకృత పథకాలు పంచాయతీ పరిధిలోకి రావడంలేదు.
  **ఉదాహరణకు:** సమీకృత గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం, జవహర్ రోజ్‌గార్ యోజన, జాతీయ ఉపాధి హామీ పథకం.
- పంచాయతీ సమావేశాలు నామమాత్రంగా జరుగుతున్నాయి.
- ఇప్పటికీ ఈ సంస్థల్లో బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం లభించడం లేదు. కొన్ని సీట్లు రిజర్వ్ చేసినా రాజకీ యంగా బలవంతులు ఆధిపత్యం చెలాయిస్తున్నారు.
- పంచాయతీరాజ్ సంస్థలు, చైర్మన్లపట్ల శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు ప్రభుత్వ భావాన్ని చూపుతు న్నారు. రాజకీయంగా పంచాయతీరాజ్ సంస్థలు తమకు అడ్డుగా నిలుస్తాయని భావించి శాసనసభ్యులు నామ మాత్రంగా పంచాయతీరాజ్ సభల్లో పాల్గొంటున్నారు.
- పంచాయతీ రాజ్ సంస్థలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య నిధుల కొరత. వీటికి పన్నుల ద్వారా ఆదాయం ఉన్నా ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలిచ్చే గ్రాంట్లపైనే ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నాయి.

- స్థానిక సమస్యల సత్వర పరిష్కారానికి స్థానిక ప్రభుత్వాలు మార్గదర్శకంగా నిలుస్తాయి. స్థానిక ప్రజల్లో విద్యను, వివేకాన్ని, విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి.
- విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, కుటీర పరిశ్రమలు, నీటి పారుదల, గృహ నిర్మాణం, సాంఘిక సంక్షేమం మొదలైన రంగాల్లో ప్రగతిని సాధించడానికి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (సీడీపీ) పథకాన్ని ప్రవేశపెట్టారు.
- 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగంలోని 9వ భాగంలో 243, 243 (ఎ) నుంచి 243(ఒ) వరకు మొత్తం 16 నిబంధనలతో పంచాయతీరాజ్ వ్యవస్థను పేర్కొన్నారు.
- మొత్తం ఎన్నికైన సభ్యుల్లో 34శాతం వెనుకబడిన వర్గాల వారికి, 1/3వ వంతు షెడ్యూల్ కులాలు, తెగలకు సంబంధించిన వారికి, మొత్తంమీద 1/3వ వంతు మహిళలకు (గ్రామ పంచాయతీలో 50 శాతం) కేటాయిస్తారు.

## అధికరణం 243: నిర్వచనాలు

**ఈ విభాగానికి సంబంధించి సాధారణ పరిస్థితుల్లో కొన్ని పదాలకు అర్థం కింది విధంగా ఉంటుంది.**

1. **జిల్లా:** రాష్ట్రంలోని జిల్లా అని అర్థం.
2. **గ్రామసభ:** పంచాయతీ పరిధిలోని ఒక గ్రామంలో ఓటర్ల జాబితాలో నమోదైన సభ్యుల సమూహం.
3. **మాధ్యమిక స్థాయి:** జిల్లా స్థాయికి, గ్రామ స్థాయికి మధ్య ఉండే స్థాయి ఇది. ఈ విభాగానికి సంబంధించి దేనిని మాధ్యమిక స్థాయిగా పరిగణిస్తారో పబ్లిక్ నోటిఫికేషన్ ద్వారా గవర్నర్ నోటిఫై చేస్తారు.
4. **పంచాయతీ:** గ్రామీణ ప్రాంతాల్లో 243B అధికరణం కింద ఏర్పాటైన స్థానిక స్వపరిపాలనా సంస్థ.
5. **పంచాయత్ ఏరియా:** ఒక పంచాయతీ హద్దుల మధ్య ఉన్న ప్రాంతం.
6. **జనాభా:** తాజా లెక్కల ప్రకారం జాబితాలో నమోదైన జన సంఖ్య.
7. **గ్రామం:** గవర్నర్ గ్రామంగా నోటిఫై చేసిన ప్రాంతం. అనేక గ్రామాలను కలిపి కూడా ఒక గ్రామంగా నోటిఫై చెయ్యొచ్చు.

## అధికరణం 243-A: గ్రామసభ అధికారాలు

దీని ప్రకారం గ్రామస్థాయిలో గ్రామసభ అధికారాలు, బాధ్యతలు శాసన సభ నిర్దేశించిన విధంగా ఉంటాయి.

## అధికరణం 243-B:

1. దీని ప్రకారం ప్రతి రాష్ట్రంలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడాలి.
2. 20 లక్షల జనాభా దాటని రాష్ట్రంలో మాధ్యమిక స్థాయిలో పంచాయతీలను తప్పనిసరిగా ఏర్పాటు చేయనవసరం లేదు.

## అధికరణం 243-C : పంచాయతీ నిర్మాణం

1. దీని ప్రకారం పంచాయతీల నిర్మాణం గురించి శాసనసభ తగు నిబంధనలను రూపొందించాలి. అయితే పంచాయతీ పరిధిలో జనాభా, ఆ పంచాయతీలో ఎన్నిక ద్వారా భర్తీ కావాల్సిన సీట్ల మధ్య నిష్పత్తి వీలైనంత వరకు రాష్ట్రమంతా ఒకేవిధంగా ఉండాలి.
2. పంచాయతీ స్థానాల నుంచి సభ్యుల ఎంపిక ప్రత్యక్ష ఎన్నిక ద్వారా జరుగుతుంది. ఈ ప్రక్రియ కోసం ప్రతి పంచాయతీని ప్రాదేశిక నియోజకవర్గాలుగా విభజించాలి. ప్రతి నియోజకవర్గంలోని జనాభాకు, సీట్లకు మధ్యగల నిష్పత్తి కూడా వీలైనంత వరకు ఒకే విధంగా ఉండాలి.
3. పంచాయతీలో ప్రాతినిధ్యానికి సంబంధించి శాసన సభ దిగువ సూచించిన విధంగా శాసనాలు చేయొచ్చు.

ఎ) గ్రామ పంచాయతీల అధ్యక్షులకు(చైర్‌పర్సన్) మాధ్యమిక పంచాయతీల్లో ప్రాతినిధ్యం కల్పించడం, మాధ్యమిక పంచాయతీలు లేని రాష్ట్రాల విషయంలో గ్రామ పంచాయతీల అధ్యక్షులకు జిల్లా పంచాయతీల్లో ప్రాతినిధ్యం కల్పించడం.

బి) మాధ్యమిక పంచాయతీల అధ్యక్షులకు జిల్లా పంచాయతీల్లో ప్రాతినిధ్యం కల్పించడం.

సి) లోక్‌సభ సభ్యులు, రాష్ట్ర శాసనసభ్యులకు తమ నియోజకవర్గాల పరిధిలోని మాధ్యమిక పంచాయతీ, జిల్లా పంచాయతీల్లో ప్రాతినిధ్యం కల్పించడం.

డి) రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర శాసన మండలి సభ్యుల విషయంలో వారు ఓటరుగా ఎక్కడ నమోదయ్యారన్న అంశం ఆధారంగా మాధ్యమిక పంచాయతీలో గానీ లేదా జిల్లా పంచాయతీలో గానీ ప్రాతినిధ్యం కల్పించాలి.

## అధికరణం 243-D: సీట్ల రిజర్వేషన్

1. దీని ప్రకారం ప్రతి పంచాయతీలో జనాభా దామాషా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి సీట్లు రిజర్వ్ చేయాలి. రిజర్వేషన్ స్థానాల కేటాయింపు రొటేషన్ పద్ధతిపై జరుగుతుంది.
2. ఉప నిబంధన (1) కింద రిజర్వ్ అయిన సీట్లలో కనీసం 1/3వ వంతు షెడూల్డ్ కులాలు, తెగలకు చెందిన స్త్రీలకు రిజర్వ్ చేయాలి.
3. ప్రత్యక్ష ఎన్నిక ద్వారా భర్తీ అయ్యే సీట్లలో కనీసం 1/3వ వంతు (షెడ్యూల్డ్ కులాలు, తెగల మహిళలకు కేటాయించే సీట్లతో కలిపి) మహిళలకు కేటాయించాలి. ఆ కేటాయింపు రొటేషన్ పద్ధతిలో జరుగుతుంది.
4. గ్రామ పంచాయతీ (సర్పంచ్), మాధ్యమిక పంచాయతీ, జిల్లా స్థాయి పంచాయతీ అధ్యక్ష పదవుల్లో షెడ్యూల్డ్ కులాలు, తెగలు, మహిళలకు కేటాయించాల్సిన సీట్లను శాసనసభ నిర్ధారించాలి.
5. ఈ అధికరణంలోని క్లాజ్ (1), (2) కింద జరిగే రిజర్వేషన్లు, క్లాజ్ (4) కింద వివిధ పంచాయతీల అధ్యక్షులకు ఉన్న రిజర్వేషన్లు (స్త్రీల రిజర్వేషన్లు మినహాయించి) కూడా 334వ అధికరణంలో నిర్దేశించినంత కాలం కొనసాగుతాయి.
6. ఈ విభాగంలో... వెనుకబడిన తరగతుల వారికి పంచాయతీలోనూ, గ్రామ పంచాయతీ అధ్యక్షుల మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుల విషయంలోనూ కొన్ని స్థానాలను శాసనసభ రిజర్వ్ చేయవచ్చు.

## అధికరణం 243-E: పంచాయతీల కాల పరిమితి

1. దీని ప్రకారం ప్రథమ సమావేశం ప్రారంభమైన తేదీ నుంచి  పంచాయతీ కాల పరిమితి 5 సంవత్సరాలు. అయితే మరేదైనా శాసనం కింద కాలపరిమితి ముగియకముందే పంచాయతీ రద్దు అయితే ఈ సబ్ రూలు వర్తించదు.
2. ఏదైనా చట్ట సవరణ ద్వారా పంచాయతీ రద్దుకు అవకాశం ఉన్నప్పుడు 5 సంవత్సరాల కాల పరిమితి ముగిసే వరకు ఆ సవరణ అమల్లోకి రాదు.
3. ఎ) క్లాజ్ (1)లో ఉదహరించిన 5 సంవత్సరాల కాలపరిమితి ముగియక ముందే ఎన్నికలు జరిగి నూతన పంచాయతీ తప్పనిసరిగా ఏర్పడాలి.

   బి) ఒకవేళ పంచాయతీ రద్దు అయితే, రద్దు అయిన ఆరు నెలల్లో నూతన పంచాయతీ ఎన్నికలు పూర్తి కావాలి. పంచాయతీ కాలపరిమితి ముగిసేందుకు ఆరు నెలల కన్నా తక్కువ వ్యవధి ఉన్నప్పుడు ఒక పంచాయతీ రద్దు అయితే, దాని కోసం ప్రత్యేకంగా ఎన్నిక జరపాల్సిన అవసరం లేదు.
4. ఐదేళ్ల కాలపరిమితి ముగియడానికి ముందే ఒక పంచాయతీ రద్దయి, నూతన పంచాయతీ ఏర్పడినప్పుడు, ఐదు

సంవత్సరాల కాల పరిమితిలో మిగిలి ఉన్న వ్యవధి వరకు మాత్రమే ఆ నూతన పంచాయతీ కొనసాగుతుంది.

## అధికరణం 243-F: సభ్యత్వానికి అనర్హత

1. ఈ కింది అనర్హతలున్న వ్యక్తికి పంచాయతీ సభ్యుడిగా పోటీ చేసే హక్కు, పంచాయతీ సభ్యుడిగా కొనసాగే అర్హత ఉండవు.

   ఎ) ఏదైనా చట్టం కింద శాసనసభ ఎన్నికలకు సంబంధించి అనర్హులుగా ప్రకటించిన వ్యక్తులు. అయితే 25 ఏళ్ల పూర్తి కాలేదనే కారణంపై ఒక వ్యక్తిని అనర్హుడిగా ప్రకటించ కూడదు. ఆ వ్యక్తికి 21 సంవత్సరాలు నిండి ఉంటే చాలు.

2. శాసనసభ రూపొందించే శాసనం కింద పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అనర్హులుగా ప్రకటించిన వ్యక్తులు.
3. ఒక పంచాయతీ సభ్యుడు ఉప నిబంధన (1) కింద ఆ పదవిలో కొనసాగేందుకు అర్హుడా, కాదా అన్న అంశం వివాదమైనప్పుడు, ఆ అంశాన్ని శాసనసభ ఏర్పాటు చేసిన అథారిటీ నిర్ణయానికి పంపాలి.

**గమనిక: అధికరణం 243-V ప్రకారం ఇవే నిబంధనలు మున్సిపాలిటీ సభ్యుడిగా పోటీ చేసే, కొనసాగే వ్యక్తికీ వర్తిస్తాయి.**

## అధికరణం 243-G: పంచాయతీల అధికారాలు, హక్కులు, బాధ్యతలు

రాజ్యాంగానికి లోబడి పంచాయతీల అధికారాలు, హక్కుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శాసనాలను రూపొందించాలి. స్థానిక స్వపరిపాలనా సంస్థలుగా పంచాయతీలు మనుగడ సాగించేందుకు అవసరమైన అధికారాలను వాటికి రాష్ట్ర ప్రభుత్వాలు సంక్రమింప జేయాలి. అయితే, ఆ క్రమంలో ఈ కింది అంశాలకు సంబంధించి కొన్ని షరతులను విధించవచ్చు. అవి...

1. ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయానికి సంబంధించిన పథకాలను రూపొందించడం.
2. 11వ షెడ్యూలు ద్వారా పంచాయతీలకు సంక్రమింపజేసిన అంశాలతో సహా పంచాయతీలకు అప్పగించిన ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయానికి సంబంధించిన పథకాలను అమలు చేయడం.

## అధికరణం 243-H: పన్నులు, విధులు

1. దీని ప్రకారం కొన్ని అంశాలకు సంబంధించి పన్నులు విధించి వసూలు చేసే అధికారాన్ని పంచాయతీలకు శాసనసభ సంక్రమింపజేయవచ్చు.
2. రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసిన కొన్ని పన్నులను పంచాయతీలకు జమ చేయవచ్చు.
3. రాష్ట్ర ప్రభుత్వ సంచిత నిధి నుంచి కొంత భాగాన్ని గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో పంచాయతీలకు ఇవ్వవచ్చు.
4. పంచాయతీలకు సంబంధించి నిధులను జమ చేయడానికి, ఆ సొమ్మును ఖర్చు చేయడానికి ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయవచ్చు.

**గమనిక: అధికరణం 243-X ప్రకారం మున్సిపాలిటీలకూ ఇవే నిబంధనలు వర్తిస్తాయి.**

## అధికరణం 243-I: పంచాయతీల ఆర్థిక స్థితిపై సమీక్ష కోసం ఆర్థిక కమిషన్

రాష్ట్ర గవర్నర్లు ఆయా రాష్ట్ర పంచాయతీలకు సంబంధించి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయాలి. ఆ సంఘం కింది అంశాలపై గవర్నర్‌కు సలహాలను ఇవ్వాలి. అవి.

ఎ)

1. రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసిన పన్నులు, ఫీజులు, ఇతర సుంకాల ద్వారా వసూలైన నికర మొత్తాన్ని రాష్ట్రానికి, పంచాయతీలకు మధ్య పంపకం చేయడంలో దృష్టిలో పెట్టుకోవాల్సిన సూత్రాలు.
2. పంచాయతీలు వసూలు చేసుకొనేందుకు అధికారం ఉన్న పన్నులు, డ్యూటీలు, సుంకాల నిర్ధారణ.
3. రాష్ట్ర ప్రభుత్వ సంచిత నిధి నుంచి పంచాయతీలకు నిధులు విడుదల చేసేందుకు మార్గదర్శక సూత్రాల రూప కల్పన.

బి)

1. పంచాయతీ ఆర్థిక పరిపుష్టికి సంబంధించి గవర్నర్ సూచించిన అంశాలపై తగిన సలహాలను ఇవ్వడం. ఆర్థిక సంఘం నిర్మాణం, సంఘ సభ్యుల నియామకం, వారి అర్హతలు మొదలైన వాటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ శాసనం చేయవచ్చు.
2. తమ పని విధానానికి సంబంధించిన నియమాలను కమిషన్ రూపొందించుకుంటుంది. కమిషన్ విధుల నిర్వహ ణకు అవసరమైన అధికారాలను శాసనసభ చట్టపూర్వకంగా సంక్రమింపజేస్తుంది.
3. కమిషన్ సూచనలను, వాటిపై ప్రభుత్వం తీసుకునే చర్యలతో కూడిన రిపోర్ట్‌ను గవర్నర్ శాసనభకు సమర్పిం చాలి.

**గమనిక: అధికరణం 243 వై ప్రకారం మున్సిపాలిటీ ఆర్థిక స్థితిగతులపై కమిషన్ ఏర్పాటుకు కూడా ఇవే నిబంధనలు వర్తిస్తాయి.**

## అధికరణం 243-J: ఆడిటింగ్

దీని ప్రకారం పంచాయతీల ఖర్చులను రికార్డు చేయడం, వాటి ఆడిటింగ్ సంబంధించిన శాసనాన్ని శాసనసభ రూపొందించాలి.

## అధికరణం 243-K: పంచాయతీ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం బాధ్యత

1. పంచాయతీలకు చెందిన ఓటర్ల జాబితాను తయారు చేయడం, ఎన్నికల నిర్వహణ, నియంత్రణ, పర్యవేక్షణ మొదలైన అధికారాలను రాష్ట్ర ఎన్నికల సంఘం కలిగి ఉంటుంది. ఆ ఎన్నికల సంఘానికి కమిషనర్‌ను గవర్నర్ నియమిస్తారు.
2. రాష్ట్ర ఎన్నికల సంఘ కమిషనర్ కాల పరిమితి, ఉద్యోగ నిబంధనలను గవర్నర్ నిర్ధారిస్తారు. హైకోర్టు న్యాయ మూర్తులను తొలగించేందుకు ఎటువంటి కారణాలుంటాయో, ఏ విధంగా తొలగిస్తారో, అవే కారణాలపై, అదే విధంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను తొలగించవచ్చు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఉద్యోగ నిబంధనలు గతంలో

ఆయన పని చేసిన శాఖలోని ఉద్యోగ నిబంధనల కన్నా తక్కువగా ఉండకూడదు.

3. ఓటర్ల జాబితాను తయారు చేసేందుకు, ఎన్నికల నిర్వహణ, పర్యవేక్షణకు అవసరమైన ఉద్యోగులను కమిషన్ కోరిన విధంగా సమకూర్చడం గవర్నర్ బాధ్యత.

4. ఈ రాజ్యాంగ నిబంధనలకు లోబడి పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర శాసనసభ తగిన చట్టాలను చేయ వచ్చు.

**గమనిక: అధికరణం 243 జే ప్రకారం మున్సిపాలిటీల ఆడిటింగ్, అధికరణం 243 కే ప్రకారం మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి ఇవే నిబంధనలు వర్తిస్తాయి.**

## అధికరణం 243-M: పంచాయతీ విభాగం వర్తించని ప్రాంతాలు

1. 244 అధికరణంలోని క్లాజు(1)లో ఉదహరించిన షెడ్యూల్డ్ ప్రాంతాలు, ఆదివాసీ ప్రాంతాలకు ఈ విభాగం వర్తిం చదు.

2. ఎ. నాగాలాండ్, మిజోరాం, మేఘాలయ రాష్ట్రాలు

   బి. మణిపూర్‌లోని కొండ ప్రాంతం. వీటికి ప్రత్యేక జిల్లా కౌన్సిల్ ఉంది.

3. ఎ. పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ జిల్లాలోని కొండ ప్రాంతాలకు పంచాయతీ నిబంధనలు వర్తించవు. అక్కడ ప్రత్యేక డార్జిలింగ్ గూర్ఖాహిల్ కౌన్సిల్ అధికారాలను గానీ, విధులను గానీ ఇవి ప్రభావితం చేయవు.

   షెడ్యూల్డ్ కులాలకు సీట్ల రిజర్వేషన్‌కు సంబంధించి 243డి అధికరణంలోని నిబంధనలు అరుణాచల్‌ప్రదేశ్‌కి వర్తించవు. (73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ క్లాజు చేర్చారు)

బి. క్లాజ్ (1)లో ఉదహరించిన షెడ్యూల్డ్ ప్రాంతాలు, ఆదివాసీ ప్రాంతాలకు కూడా ఈ విభాగాన్ని వర్తింప చేసే అధి కారం పార్లమెంట్‌కు ఉంది.

## అధికరణం 243-O: న్యాయస్థానాల జోక్యంపై పరిమితులు

రాజ్యాంగంలో పేర్కొనకపోయినా

ఎ) 243-K అధికరణం కింద నియోజకవర్గాల ఏర్పాటు, నియోజకవర్గాల్లో సీట్ల కేటాయింపునకు సంబంధించిన శాసనాల ఔచిత్యాన్ని న్యాయ స్థానంలో ప్రశ్నించకూడదు.

బి) పంచాయతీ ఎన్నికలను ప్రశ్నిస్తూ ఎటువంటి దావాను న్యాయస్థానంలో దాఖలు చేయకూడదు. అయితే, ఎన్నికల వివాదాల విచారణ నిమిత్తం శాసనసభ ప్రత్యేకంగా ఏర్పాటు చేసే అథారిటీ ముందు పిటిషన్‌ను దాఖలు చేసు కోవచ్చు.

**గమనిక: ఆర్టికల్ 243 జెడ్-జి ప్రకారం మున్సిపాలిటీల విషయంలో కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది.**

## అధికరణం 243-P: నిర్వచనాలు

**ఈ విభాగానికి సంబంధించి సాధారణ పరిస్థితుల్లో కొన్ని పదాలకు అర్థం కింది విధంగా ఉంటుంది.**

1. కమిటీ అంటే, 243-S అధికరణం కింద ఏర్పాటైన కమిటీ.
2. 'మెట్రోపాలిటన్ ప్రాంతం' అంటే పది లక్షలు, అంతకన్నా ఎక్కువ జనాభా కలిగిన ప్రాంతం. ఆ ప్రాంతం ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ జిల్లాలకు విస్తరించి ఉండవచ్చు. ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ మున్సిపాలిటీలు లేదా పంచాయతీలు లేదా మరేదైనా ప్రాంతాలను కలపడం వల్ల ఏర్పడవచ్చు. ఏదైనా ఒక ప్రాంతం మెట్రోపాలిటన్ ప్రాంతంగా ఏర్పడినప్పుడు అందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను గవర్నర్ జారీ చేయాలి.
4. 'మున్సిపాలిటీ ప్రాంతం' అంటే మున్సిపాలిటీగా గవర్నర్ నోటిఫై చేసిన ఒక ప్రదేశం.
5. మున్సిపాలిటీ అంటే 243-Q అధికరణం కింద ఏర్పాటు చేసిన స్థానిక స్వపరిపాలనా యూనిట్.
6. 'పంచాయతీ' అంటే 243-B అధికరణం కింద పంచాయతీగా గుర్తించిన ప్రాంతం.

www.sakshieducation.com

# పంచాయతీరాజ్ సంస్థలు - సహకార వ్యవస్థ

**సమాజాభివృద్ధి కార్యక్రమం, జాతీయ విస్తరణ సేవల పనితీరును సమీక్షించి ఆయా కార్యక్రమాల సక్రమ అమలుకు తగిన చర్యలు సూచించాల్సిందిగా జాతీయ అభివృద్ధి మండలి (ఎన్‌డీసీ) జనవరి 1957న 'బల్వంత్‌రాయ్ మెహతా' కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సిఫార్సులను జనవరి 1958న జాతీయ అభివృద్ధి మండలి ఆమోదించింది. తద్వారా దేశవ్యాప్తంగా పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ప్రజాస్వామ్య వికేంద్రీకరణను ఈ కమిటీ సిఫార్సు చేసింది. ప్రస్తుతం మనం దీన్ని పంచాయతీరాజ్‌గా పిలుస్తున్నాం.**

**గ్రామ పంచాయతీ:** మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థలో భాగంగా గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీలు, బ్లాక్ స్థాయిలో పంచాయతీ సమితి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్‌లు కార్యకలాపాలు నిర్వహిస్తాయి. 1950, 1960వ దశకాల్లో ఈ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయి. అనేక రాష్ట్రాల్లో పంచాయతీల ఏర్పాటుకు చట్టాలు చేశారు. భారత రాజ్యాంగంలో 1992లో రాజ్యాంగ చట్టం (73వ సవరణ) ద్వారా ఆర్థికాభివృద్ధి ప్రణాళికలు, సాంఘిక న్యాయ సాధనకు సంబంధించిన కార్యక్రమాల రూపకల్పనలో పంచాయతీల అధికారాలు, బాధ్యతలు పొందుపర్చారు. రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లో పొందుపర్చిన 29 అంశాల అమలును కూడా ఈ సవరణలో పేర్కొన్నారు. పంచాయతీలు మూడు మార్గాల ద్వారా నిధులను సమీకరించుకుంటాయి.

ఎ. కేంద్ర ఫైనాన్స్ కమిషన్ సిఫార్సు మేరకు స్థానిక సంస్థలకు గ్రాంట్లు

బి. కేంద్ర ప్రభుత్వ స్పాన్సర్డ్ పథకాల అమలుకు సంబంధించి

సి. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సూచన మేరకు నిధులు

**బ్లాక్ పంచాయతీ:** బ్లాక్ పంచాయతీ (పంచాయతీ సమితి).. తహసీల్, తాలూకా స్థాయిలో స్థానిక ప్రభుత్వ విభాగంగా కార్యకలాపాలు నిర్వహిస్తుంది. గ్రామ పంచాయతీ, జిల్లా పరిపాలన (డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్)కు మధ్య అనుసంధానకర్తగా బ్లాక్ పంచాయతీ వ్యవహరిస్తుంది. అనేక రాష్ట్రాల్లో బ్లాక్ పంచాయతీ ఏర్పాటులో తేడాలున్నాయి. దీన్ని ఆంధ్రప్రదేశ్‌లో మండల ప్రజాపరిషత్‌గా, గుజరాత్‌లో తాలూకా పంచాయతీ, కర్ణాటకలో మండల్ పంచాయతీ, మహారాష్ట్రలో పంచాయతీ సమితిగా వ్యవహరిస్తారు.

రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు, రుణాలు వీటికి ప్రధాన ఆదాయ వనరులు.

**ఇవి నిర్వహించే విధులు...**

ఎ. వ్యవసాయరంగ అభివృద్ధికి పథకాల అమలు

బి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు

సి. తాగునీరు సప్లయ్, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణం

డి. కుటీర, చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి, సహకార సంఘాల ఏర్పాటు

ఇ. యూత్ ఆర్గనైజేషన్స్ ఏర్పాటు

www.sakshieducation.com

**జిల్లా పరిషత్:** పంచాయతీరాజ్ వ్యవస్థలో జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్‌లు కార్యకలాపాలు నిర్వహిస్తాయి. వీటి విధులను కింది విధంగా పేర్కొనవచ్చు.

ఎ. గ్రామీణ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, అత్యవసర సేవల కల్పన

బి. రైతులకు మేలు రకమైన విత్తనాల పంపిణీ

సి. నూతన వ్యవసాయ విధానాల పట్ల రైతుల్లో అవగాహన పెంపు

డి. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, గ్రంథాలయాల ఏర్పాటు

ఇ. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల ఏర్పాటు

ఎఫ్. షెడ్యూల్డ్ కులాలు, తెగల అభివృద్ధికి ప్రణాళికల అమలు

జి. చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటులో ఔత్సాహికులను ప్రోత్సహించడం, గ్రామీణ ఉపాధి పథకాల అమలు

హెచ్. రోడ్లు, వంతెనలు, ఇతర సౌకర్యాల కల్పన, వాటి నిర్వహణ.

భూమి శిస్తుకు అనుపాతంగా రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఫిక్స్‌డ్ గ్రాంట్లు, నీటిపన్ను, మార్కెట్లపై పన్ను, జిల్లా పరిషత్‌కు కేటాయించిన పథకాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మొత్తం జిల్లా పరిషత్‌కు ప్రధాన ఆదాయ వనరులుగా ఉంటాయి.

**వివిధ కమిటీలు:** 1977లో అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థల పటిష్టానికి అవసరమైన చర్యలు సూచించాల్సిందిగా అశోక్ మోహతా అధ్యక్షతన హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. పంచాయతీరాజ్ సంస్థల అభివృద్ధికి ఒక సమర్థవంతమైన వికేంద్రీకరణ విధానం రూపొందిం చాల్సిన ఆవశ్యకతను గుర్తించింది. పంచాయతీరాజ్ సంస్థలకు సంబంధించి అనేక అంశాలను పరిశీలించడానికి 1985 జీవీకే రావు కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రజాసమస్యల పరిష్కారంలో పంచాయతీరాజ్ సంస్థలు కీలకపాత్ర పోషించాలని కమిటీ అభిప్రాయపడింది. 1986లో ఏర్పాటైన ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ పంచాయతీరాజ్ సంస్థల పనితీరును సమీక్షించింది. ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు గ్రామస భలను ఒక పునాది(బేస్)గా కమిటీ గుర్తించింది. స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగపరమైన గుర్తింపు తప్పని సరిగా ఉండాలని, పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల జోక్యం ఉండరాదని కమిటీ సిఫార్సు చేసింది.

**సహకార వ్యవస్థ**

భారతీయ సంస్కృతిలో సహకార వ్యవస్థను అంతర్భా గంగా పేర్కొనవచ్చు. దేశంలో మొత్తం పంచదార ఉత్పత్తిలో షుగర్ కో-ఆపరేటివ్స్ వాటా 50 శాతంగా ఉంది. 60 శాతంపైగా ఎరువుల పంపిణీని సహకార సంఘాలు నిర్వహిస్తున్నాయి. సహకార సంఘాలు కింది అంశాల్లో ప్రధాన పాత్ర వహిస్తున్నాయి.

1. వ్యవసాయ పరపతి
2. అగ్రికల్చర్ సప్లయ్స్
3. వ్యవసాయ మార్కెటింగ్
4. వ్యవసాయ ప్రాసెసింగ్

5. పారిశ్రామిక సహకార సంఘాలు
6. వినియోగదారుల సహకార సంఘాలు
7. పట్టణ పరపతి సహకార సంఘాలు
8. హౌసింగ్ కో-ఆపరేటివ్స్

1919 మాంటెగ్-ఛేమ్స్‌ఫర్డ్ చట్టం ద్వారా సహకార రంగాన్ని రాష్ట్రాలకు బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సహకార సంఘాల వ్యవస్థీకరణ మూడు అంచెల్లో ఉంది.

- వ్యవసాయ పరపతికి సంబంధించి ప్రాథమిక స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, జిల్లా స్థాయిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, రాష్ట్రస్థాయిలో రాష్ట్ర సహకార బ్యాంకు ఉంటుంది.
- వ్యవసాయ పరపతిలో ప్రారంభమైన సహకార వ్యవస్థ 1912 తర్వాత పరపతేతర సంఘాలకు విస్తరించింది.
- 1987లో సహకార వ్యవస్థలో ఏకగవాక్ష పద్ధతి ప్రవేశపెట్టిన తర్వాత ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో సభ్యుల సంఖ్య పెరిగింది.
- 2012-13లో (2012 అక్టోబర్ వరకు) రాష్ట్ర సహకార బ్యాంక్... ప్రాథమిక, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల ద్వారా రూ. 5523.76 కోట్ల ప్రొడక్షన్ క్రెడిట్ (ఉత్పత్తి పరపతి)ని రైతులకు అందించింది.
- సహకార విద్య, శిక్షణ రంగంలో శిఖరాగ్ర సంస్థగా ఏపీ స్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్ ఏర్పాటైంది.
- 2011-12లో మార్క్‌ఫెడ్ వ్యాపార టర్నోవర్ రూ. 1374.66 కోట్లుగా ఉంది.
- విద్యుత్‌ను దగ్గరలోని డిస్కమ్‌ల నుంచి కొనుగోలు చేసి, డొమెస్టిక్, పారిశ్రామిక, వ్యవసాయ వినియోగదారులకు సప్లయ్ చేయడానికి 'రూరల్ ఎలక్ట్రిసిటీ సప్లయ్ కో-ఆపరేటివ్ సొసైటీస్' ఏర్పాటైంది.

## మాదిరి ప్రశ్నలు

- ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తులకు ఆదాయం ఎక్కువగా దేని ద్వారా లభిస్తుంది? - ***గ్రాంట్లు***
- మండల పరిషత్తులు తమ గ్రాంట్లలో 15 శాతాన్ని ఎవరికి బదలాయించాలి? - ***రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్***
- గ్రామ పంచాయతీలు విధించే పన్నులు? - ***ఇంటి పన్ను, వాహనాల పన్ను, భూమిశిస్తు, స్టాంప్ డ్యూటీపై సర్‌ఛార్జి, సీనరీ రుసుంపై సర్‌ఛార్జి***
- పంచాయతీరాజ్ సంస్థల ఆదాయంలో సొంత వనరుల ద్వారా లభించే ఆదాయం మొత్తం ఆదాయంలో ఎంతశాతం ఉంటుంది? - ***10 శాతం***
- ఆంధ్రప్రదేశ్ మొదటి ఆర్థిక సంఘం అధ్యక్షుడు? - ***ఎం.వి.లక్ష్మణస్వామి***
- జిల్లా పరిషత్తులు మొత్తం నిధుల్లో ఎంత శాతం నిధులను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కార్పొరేషన్‌కు తప్పనిసరిగా బదిలీ చేయాలి? - ***6 శాతం***
- గ్రామసభ సంవత్సరంలో ఎన్నిసార్లు సమావేశ మవ్వాలి? - ***రెండు సార్లు***
- గ్రామసభలో సభ్యులు? - ***గ్రామ పంచాయతీ పరిధిలోని ఓటర్లందరూ***
- గ్రూప్-1 పరిధిలోకి వచ్చే పంచాయతీల వార్షికాదాయం ఎంత ఉండాలి? - ***రూ. 60,000లకుపైగా***
- గ్రూప్-2 పరిధిలోకి వచ్చే పంచాయతీల వార్షికాదాయం ఎంత ఉండాలి? - ***రూ. 40,000 నుంచి రూ. 60,000***

- నోటిఫైడ్ పంచాయతీల్లో సిబ్బందికి వేతనాలు ఎవరు చెల్లిస్తారు? – ***ప్రభుత్వం***
- నాన్–నోటిఫైడ్ పంచాయతీల్లో సిబ్బందికి వేతనాలు ఎవరు చెల్లిస్తారు? – ***ప్రభుత్వం***
- జిల్లా పరిషత్ పాలనా వ్యవహారాలను ఎవరు పర్యవేక్షిస్తారు? – ***చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్***
- చట్ట ప్రకారం జిల్లా పరిషత్తులో ఎన్ని స్టాండింగ్ కమిటీలు ఉంటాయి? – ***ఆరు***
- గ్రామ పంచాయతీలు నేరుగా ఎవరి పర్యవేక్షణలో ఉంటాయి? – ***జిల్లా పంచాయతీ అధికారి***
- గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి ఎవరి నేతృత్వంలో పనిచేస్తారు? – ***డివిజనల్ పంచాయతీ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి***
- సక్రమంగా విధులు నిర్వహించని జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు అధ్యక్షులను సస్పెండ్ చేసే అధికారం ఎవరికి ఉంది? – ***జిల్లా కలెక్టర్***
- ఏ సెక్షన్ ప్రకారం ఎన్నికైన స్థానిక ప్రభుత్వాలను సస్పెండ్ చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంది? – ***సెక్షన్ 249***
- అసమర్థత, అవినీతి కారణంగా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన స్థానిక ప్రభుత్వాలను రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది? – ***రాష్ట్ర ప్రభుత్వం***
- ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన స్థానిక ప్రభుత్వాల్ని రాష్ట్ర ప్రభుత్వం ఏ సెక్షన్ ప్రకారం రద్దుచేస్తుంది? – ***సెక్షన్ 250***
- ఆంధ్రప్రదేశ్‌లో జన్మభూమి కార్యక్రమం ప్రారంభమైన సంవత్సరం? – ***1997 జనవరి***
- జన్మభూమి కార్యక్రమం ప్రధాన లక్ష్యం? – ***ప్రభుత్వ పథకాల అమల్లో కాంట్రాక్టర్ల పాత్ర తొలగించడం***
- 73వ రాజ్యాంగ సవరణకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని ఏ సంవత్సరంలో తీసుకువచ్చారు? – ***1994***
- ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం–1994 గ్రామ పంచాయతీ స్థాయిలో ఎన్ని స్టాండింగ్ కమిటీల ఏర్పాటుకు వీలు కల్పించింది? – ***ఆరు***
- రాయల్ కమిషన్ ఆన్ డీసెంట్రలైజేషన్ –1907 అధ్యక్షులు? – ***సీఈసీ. హోబ్‌హౌస్***
- గ్రామస్థాయిలో పంచాయతీల ప్రాధాన్యతను గుర్తించిన కమిటీ? – ***రాయల్ కమిషన్ ఆన్ డీ సెంట్రలైజేషన్***
- పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు ఆమోదించింది? – ***27 ఆగస్ట్ 2009న***
- పంచాయతీరాజ్ సంస్థలు బలహీనపడడానికి కారణం? – ***నిధులను అనేక ప్రత్యేక పథకాలకు మళ్లించడం***
- జిల్లా పరిషత్తులో సభ్యులు
  1. ప్రాదేశిక నియోజకవర్గాలు అంటే మండలాల నుంచి ఎన్నికైనవారు
  2. ఆ జిల్లాకు సంబంధించి ఎన్నికైన శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు
  3. ఆ జిల్లాలో ఓటరుగా నమోదు చేసుకున్న రాజ్యసభ సభ్యులు
  4. ఎన్నికైన జిల్లా పరిషత్ సభ్యులతో కో–ఆప్ట్ చేసుకున్న ఇద్దరు మైనారిటీలు
- ఏపీలో సహకార పరపతి వ్యవస్థకు శిఖరాగ్ర సంస్థ? – ***రాష్ట్ర సహకార బ్యాంక్***
- అఖిల భారత సహకార వారోత్సవాలు జరుపుకొనే వారం? – ***నవంబర్ 14 నుంచి 20 వరకు***

www.sakshieducation.com

- రాష్ట్రంలో సింగిల్ విండో వ్యవస్థను సూచించిన కమిటీ? *– మోహన్‌కందా*
- గ్రామీణ పరపతికి అనుసంధాన కర్తగా ఉండేది? *– నాబార్డ్*
- ఒక గ్రామం, ఒక సహకార సంఘం అనే నినాదాన్ని ఇచ్చింది? *– మాక్లాగాన్ కమిటీ*
- ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సంఖ్య? *– 2949*
- రైతుమిత్ర గ్రూప్‌లో సభ్యులుగా ఉండేవారు? *– చిన్నరైతులు, ఉపాంత రైతులు, కౌలురైతులు*
- రాష్ట్రంలో సింగిల్ విండో వ్యవస్థ (ఏకగవాక్ష పద్ధతి) ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది? *– 1987లో*
- వైకుంఠలాల్ మెహతా కమిటీ సిఫార్సు మేరకు స్థాపించిన సంస్థ? *– జాతీయ సహకార అభివృద్ధి సంస్థ*
- ఆంధ్రప్రదేశ్ సహకార పితామహులు? *– వేమవరపు రామదాసు పంతులు*
- 'సహకార రంగం విఫలమైతే గ్రామీణ భారతదేశ గొప్ప ఆశయం విఫలమవుతుంది' అని వ్యాఖ్యానించింది? *– రాయల్ కమిషన్*
- ఆంధ్రప్రదేశ్‌లో సహకార సంఘాల వ్యవస్థీకరణ ఎన్ని అంచెల్లో జరిగింది? *– మూడు*
- రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఉద్దేశించిన చట్టం? *– 1964 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం*
- మద్రాస్ సహకార సంఘాల చట్టం ఎప్పుడు ఏర్పాటైంది? *– 1932లో*
- హైదరాబాద్ సహకార సంఘాల చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది? *– 1952లో*
- హైదరాబాద్ సహకార సంఘాల చట్టం–1932ని రద్దు చేసి దాని స్థానంలో 1952లో తీసుకువచ్చిన చట్టం ఏ ప్రాంతానికి వర్తిస్తుంది? *– తెలంగాణాకు*
- సహకార రంగాన్ని రాష్ట్రాలకు బదిలీ చేయబడానికి ఉద్దేశించిన చట్టం? *– 1919 మాంటెగ్–ఛేమ్స్‌ఫర్డ్ చట్టం*
- హైదరాబాద్ అగ్రికల్చరల్ కో–ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్ ఏర్పాటైన సంవత్సరం? *– 1949*
- మద్రాసు భూమి తనఖా బ్యాంకుల చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది? *– 1934*
- సహకార సంఘాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని పేర్కొన్న కమిటీ? *– చౌదరి బ్రహ్మప్రకాష్ కమిటీ*
- సహకార సంఘాలు స్వయం ప్రతిపత్తిని కోల్పోయాయని భావించిన కమిటీ? *– వైద్యనాథన్ కమిటీ*
- ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార పరపతి సంస్థ ఏర్పాటైన సంవత్సరం? *– 1956*
- ఆంధ్రప్రదేశ్ సహకార విజ్ఞాన సమితి లిమిటెడ్ ఏర్పాటైన సంవత్సరం? *– 1964*
- సహకార సంస్థల యాజమాన్యాలతో ప్రజాస్వామ్యానికి, వృత్తి నైపుణ్యానికి ప్రాధాన్యతనివ్వాలని సిఫార్సు చేసిన కమిటీ? *– అర్ధనారీశ్వరన్ కమిటీ*
- ఆంధ్రప్రదేశ్ అవతరణ సమయంలో సంస్థాపరమైన పరపతిలో ఎవరి వాటా ఎక్కువ? *– సహకార సంఘాలు*
- ప్రస్తుతం రాష్ట్ర వ్యవసాయ పరపతిలో సహకార పరపతి సంస్థల వాటా? *– గణనీయంగా తగ్గింది*
- బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టాన్ని ఎప్పుడు తీసుకువచ్చారు? *– 1984లో*
- సహకార సంఘాలపై జాతీయ విధానాన్ని జాతీయ అభివృద్ధి మండలి ఎప్పుడు సిఫార్సు చేసింది? *– 1958లో*
- ఆల్ ఇండియా రూరల్ క్రెడిట్ సర్వే కమిటీ అధ్యక్షుడు? *– గోర్వాల*
- నేషనల్ కో–ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన సంవత్సరం? *– 1963*

- సహకార సంఘాల ప్రగతి అధికంగా ఉన్న రాష్ట్రాలు? – ***మహారాష్ట్ర, గుజరాత్***
- నేషనల్ కో–ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది? – ***యూనియన్ మినిస్ట్రీ ఆఫ్ సివిల్ సప్లయ్స్ అండ్ కో–ఆపరేషన్***
- దేశంలో సహకార ఉద్యమం తొలుత ఏ రంగంలో ప్రారంభమైంది? – ***వ్యవసాయ పరపతి***
- ప్రపంచ సహకార పితామహులు? – ***రాబర్ట్ ఓవెన్***
- రాష్ట్ర సహకార బ్యాంకు ఎక్కడి నుంచి రుణాలు పొందుతుంది? – ***నాబార్డ్***
- నాబార్డ్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది? – ***ముంబై***
- నాబార్డ్ ప్రధాన విధి? – ***రీ ఫైనాన్సింగ్ సౌకర్యం***
- భారత సహకార పితామహులు? – ***నికల్సన్***
- వ్యవసాయ ఉత్పాదకాలు, మార్కెటింగ్, వ్యవసాయ ధరలకు సంబంధించి రైతులకు సహకరించే లక్ష్యంతో రాష్ట్రంలో ఏర్పాటైన సంస్థ? – ***ఏపీ–మార్క్‌ఫెడ్***
- ఏపీ–మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసిన కాలం? – ***1957***
- కిసాన్ క్రెడిట్ పథకాన్ని ప్రకటించిన ఆర్థికమంత్రి? – ***యశ్వంత్ సిన్హా***
- మోడల్ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని నాబార్డ్ ఎవరి సిఫార్సుపై రూపొందించింది? – ***ఆర్‌వీ గుప్తా కమిటీ***
- రాష్ట్రంలో సహకార విద్య, శిక్షణ రంగంలో శిఖరాగ్ర సంస్థ? – ***ఏపీ స్టేట్ కో–ఆపరేటివ్ యూనియన్***
- వ్యవసాయ రంగంలో బోరుబావుల తవ్వకం, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, చెక్‌డ్యామ్‌ల నిర్మాణ నిమిత్తం ఏర్పాటైన సంస్థ? – ***ఏపీ స్టేట్ కో–ఆపరేటివ్ రూరల్ ఇరిగేషన్ కార్పొరేషన్ లిమిటెడ్***
- సహకార మార్కెటింగ్ సొసైటీలకు శిఖరాగ్ర సంస్థ? – ***ఏపీ మార్క్‌ఫెడ్***
- రాష్ట్రంలోని మొత్తం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీల సంఖ్య? – ***22***
- పంచాయతీరాజ్ సంస్థల సంస్కరణలను పొందుప –ర్చేందుకు అదనంగా చేర్చిన షెడ్యూల్? – ***11***
- పంచాయతీరాజ్ సంస్థల సంస్కరణలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ? – ***73***
- గ్రామసభలను తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని సూచించిన రాజ్యాంగ నిబంధన? – ***243 ఎ***
- స్థానిక సంస్థల అభివృద్ధి ఎవరి పాలనలో గడ్డు పరిస్థితులను ఎదుర్కొంది? – ***ఆంగ్లేయులు***
- జిల్లా పరిషత్‌లో పదవిరీత్యా సభ్యుడు? – ***ఎమ్మెల్యే***
- నగర పాలక సంస్థ ప్రథమ పౌరుడు? – ***మేయర్***
- ప్రస్తుతం మన రాష్ట్రంలో అమల్లో ఉన్న స్థానిక స్వపరిపాలన వ్యవస్థ? – ***గ్రామపంచాయతీ, మండల పంచాయతీ, జిల్లా పరిషత్***
- పంచాయతీరాజ్ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ ఏ సంవత్సరంలో అమలుచేసింది? – ***1959***
- గ్రామ పంచాయతీల ఏర్పాటు ఆవశ్యకతను తెలిపే ఆదేశ సూత్రాల్లోని అధికరణ? – ***40వ అధికరణ***
- అర్థశాస్త్ర గ్రంథకర్త? – ***కౌటిల్యుడు/చాణుక్యుడు***
- మన రాష్ట్రంలో స్థానిక స్వపరిపాలనా వ్యవస్థ అమల్లోకి వచ్చిన సంవత్సరం? – ***1959***
- గ్రామ పంచాయతీ సభ్యుల సంఖ్య దేనిపై ఆధారపడి ఉంటుంది? – ***గ్రామ జనాభా***

www.sakshieducation.com

- చిన్న పట్టణాల్లో పాలన సంస్థలు? – ***మునిసిపాలిటీలు***
- కార్పొరేషన్ కార్యకలాపాల కోసం ఎన్ని సంస్థలుంటాయి? – ***3***
- గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేయాలని చెప్పిన వ్యక్తి? – ***మహాత్మాగాంధీ***
- రాష్ట్ర ప్రభుత్వం మండల పరిషత్ చట్టాన్ని రూపొందించిన సంవత్సరం? – ***1986***
- పంచాయతీరాజ్ సంస్థను తొలుత ప్రవేశపెట్టింది? – ***రాజస్థాన్***
- గ్రామపంచాయతీలో సభ్యత్వానికి వయోఃపరిమితి? – ***21 ఏళ్లు***
- గ్రామసభ ఏడాదికి ఎన్ని సార్లు సమావేశమవుతుంది? – ***2***
- ప్రస్తుతం సర్పంచ్‌ను ఎలా ఎన్నుకుంటున్నారు? – ***ప్రత్యక్ష ఎన్నికల ద్వారా***
- ప్రస్తుతం మండల పరిషత్ అధ్యక్షుణ్ని ఎలా ఎన్నుకుంటున్నారు? – ***పరిషత్ సభ్యులందరూ కలిసి***
- మన రాష్ట్రంలో పురాతన మునిసిపాలిటీ? –***రాజమండ్రి***
- స్థానిక సంస్థల్లో ప్రస్తుతం మహిళా రిజర్వేషన్? – ***50 శాతం***
- 74 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్? – ***1/3 (33.3 శాతం)***
- రాజ్యాంగంలోని 244 నిబంధన వర్తించని రాష్ట్రాలు? – ***నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం***
- మన రాష్ట్రంలో మొత్తం జడ్పీటీసీ మెంబర్లు? – ***1093***
- ఇండికా గ్రంథంలో ఏ నగర పాలనను పేర్కొన్నారు? – ***పాటలీపుత్రం***
- స్థానిక ప్రభుత్వాల వల్ల ప్రయోజనమేంటి? – ***ప్రజాస్వామ్యంలో అట్టడుగు స్థాయి ప్రజల్లో చైతన్యం***
- జడ్పీటీసీ దేనికి అధ్యక్షత వహిస్తారు? – ***జిల్లా పరిషత్ సమావేశాలకు***
- రాజ్యాంగంలోని ఏ భాగం గ్రామపంచాయతీల ఏర్పాటును తెలియజేస్తోంది? – ***4వ భాగం***
- గ్రామపంచాయతీల ఏర్పాటు, వాటి అభివృద్ధి గురించి పేర్కొన్న దేశ నాయకుడు? – ***గాంధీజీ***
- 'బౌద్ధం విలసిల్లిన నాడే మన దేశంలో గ్రామ పంచాయతీలు వెలిశాయి' అని పేర్కొన్న జాతీయ నాయకుడు? – ***డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్***
- మన దేశంలో గ్రామాలు సంవృద్ధిగా అభివృద్ధి చెంది ఉండేవని పేర్కొన్నది? – ***రాయల్ కమిషన్***
- గ్రామపంచాయతీకి సకాలంలో ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నది? – ***రాయల్ కమిషన్***
- 73వ రాజ్యాంగ సవరణ అమల్లోకొచ్చిన తర్వాత తొలిసారి పంచాయతీరాజ్ సంస్థలకు అన్ని స్థాయిల్లో ఎన్నికలను నిర్వహించిన రాష్ట్రం? – ***మహారాష్ట్ర***
- రాజ్యాంగంలోని ఏ అధికరణ ప్రకారం వెనకబడిన తరగతుల కమిషన్‌ను నియమించారు? – ***340***
- మూడంచెల పంచాయతీరాజ్ స్థానంలో రెండంచెల వ్యవస్థను సూచించిన కమిటీ? – ***అశోక్ మెహతా***
- వెనకబడిన తరగతుల కమిషన్ తొలి అధ్యక్షుడు? – ***కాకా సాహేబ్ కాలేల్కర్***
- 1996లో లోక్‌పాల్ బిల్లుపై నియమించిన కమిటీ? – ***నొంపాల్ కమిటీ***
- అశోక్ మెహతా కమిటీని ఏర్పాటు చేసింది? – ***జనతా ప్రభుత్వం***
- స్థానిక సంస్థల్లో పార్టీ ఫిరాయింపును రద్దు చేసిన రాష్ట్రం? – ***కేరళ***
- లోకాయుక్త ప్రస్తుతం ఎన్ని రాష్ట్రాల్లో ఉంది? – ***15***

- పంచాయతీరాజ్ వ్యవస్థను ఎప్పుడు ఏర్పాటుచేశారు? **– 2 అక్టోబర్ 1959**
- ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థను ఎప్పుడు ఏర్పాటుచేశారు? **– 1 నవంబర్ 1959**
- పంచాయతీరాజ్ సంస్థలకు చట్టబద్ధత కల్పించాలని సూచించిన కమిటీ? **– ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ**
- సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటుచేశారు? **– 1997**
- 10 లక్షలు అంతకన్నా ఎక్కువ జనాభా గల ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు? **– మెట్రోపాలిటన్ సిటీ**
- అధికార వికేంద్రీకరణ గురించి లార్డ్ మేయో తీర్మానం చేసిన సంవత్సరం? **– 1870**
- పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి రాజ్యాంగంలో ఎక్కడ పేర్కొన్నారు? **– ఆదేశ సూత్రాల్లో**
- గ్రామసభలో సభ్యులుగా ఎవరు ఉంటారు? **– గ్రామంలోని ఓటర్లందరూ**
- మున్సిపాలిటీల అంశాన్ని రాజ్యాంగంలోని ఏ భాగంలో చేర్చారు? **– 9 ఎ భాగంలో**
- మున్సిపల్ సంస్థ పదవీ కాలం? **– 5 సంవత్సరాలు**
- పట్టణ స్థానిక సంస్థలను ఏ షెడ్యూల్‌లో చేర్చారు? **– 12వ షెడ్యూల్**
- స్థానిక సంస్థల పితామహుడు? **– రిప్పన్**
- జాతీయ విస్తరణ సేవా పథకాన్ని ఎప్పుడు ప్రకటించారు?**– 1953 అక్టోబర్ 2**
- సమాజాభివృద్ధి పథకానికి సహకారం అందించిన సంస్థ? **– అమెరికాలోని ఫోర్డ్ ఫౌండేషన్**
- సామాజాభివృద్ధి కోసం దేశాన్ని ఏవిధంగా విభజించారు? **– బ్లాక్‌లుగా**
- సమాజాభివృద్ధి పథకం విఫలం కావడాన్ని పరిశీలించి కొత్త సిఫార్సులకై నియమించిన కమిటీ?**– బల్వంత్ రాయ్ మెహతా కమిటీ**
- ఆర్టికల్ 243 (డి) దేన్ని గురించి తెలుపుతుంది? **– పంచాయతీల్లో రిజర్వేషన్లు**
- 1919 నాటికి దేశంలో ఎన్ని తాలూకా బోర్డులను ఏర్పాటుచేశారు? **– 584**
- ప్రాచీన భారతదేశంలో స్థానిక సంస్థలను ఏమని పిలిచేవారు? **– శ్రేణులని**
- ఫిర్కా అభివృద్ధి పథకాన్ని ప్రారంభించినవారు? **– టంగుటూరి ప్రకాశం పంతులు**
- బ్లాక్ స్థాయిలో కార్యనిర్వాహణాధికారిని ఏమంటారు? **– బీడీవో (బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్)**
- బల్వంత్‌రాయ్ మెహతా కమిటీని ఎవరు నియమించారు? **– జాతీయాభివృద్ధి మండలి (ఎన్‌డీసీ)**
- కేవలం గ్రామ పంచాయతీ మాత్రమే అమల్లో ఉండే రాష్ట్రాలు ఏవి?**– జమ్మూకాశ్మీర్, కేరళ, మణిపూర్, త్రిపుర, సిక్కిం**
- జిల్లా స్థాయిలో గ్రామీణాభివృద్ధి పథకాలను అమలు చేయడానికి స్థాపించిన సంస్థ?**– డీఆర్‌డీఏ (డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్‌మెంట్ అథారిటీ)**
- అంత్యోదయ పథకం ముఖ్య ఉద్దేశం? **– నిరుపేదలను అభివృద్ధి చేయడం**
- ఎంత జనాభాకు ఒక మండల పంచాయతీని అశోక్‌మెహతా కమిటీ సిఫార్స్ చేసింది?**– 15 వేల నుంచి 20 వేల జనాభాకు**
- నగర కార్పొరేషన్ అధిపతి? **– మేయర్**
- మున్సిపాలిటీకి ఎన్నికలను ఎవరు నిర్వహిస్తారు? **– రాష్ట్ర ఎన్నికల కమిషన్**

- ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మొత్తం మండలాల సంఖ్య? *– 1,128*
- మండల పరిషత్ బిల్లును ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడు ఆమోదించారు? *– 1986 జనవరి 1*
- ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా 73వ రాజ్యాంగ సవరణ తర్వాత ఎన్నికలను ఎప్పుడు నిర్వహించారు? *– 1995*
- పంచాయతీరాజ్ ఏ జాబితాలో ఉంది? *– రాష్ట్ర జాబితా*
- నగర పంచాయతీ అంటే ఏమిటి? *– గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణ ప్రాంతంగా పరివర్తన చెందుతున్న ప్రాంతం.*
- పంచాయతీరాజ్ నిబంధనలను ఉల్లంఘించిన మొదటి రాష్ట్రం? *– ఒడిశా*
- రాష్ట్ర స్థాయి ఎన్నికల సంఘాన్ని ఎవరు ఏర్పాటు చేస్తారు? *– గవర్నర్*
- 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న 29 అంశాలను పంచాయతీరాజ్ సంస్థలకు అప్పగించాలంటే ఎవరి అనుమతి కావాలి? *– శాసనసభ*
- పంచాయతీల్లో ప్రస్తుతం మహిళలకు కల్పించిన రిజర్వేషన్? *– 50 శాతం*
- మున్సిపాలిటీలకు ఆర్థిక వనరుల పంపిణీకి సిఫార్సులు చేసే అధికారం ఎవరికి ఉంటుంది? *– రాష్ట్ర ఆర్థిక సంఘం*
- ఎంపీటీసీల్లో మైనారిటీ వర్గానికి చెందిన ఎంత మందిని కో-ఆప్ట్ చేసుకుంటారు? *– ఒకరిని*
- ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం గ్రామాల సంఖ్య? *– 28,123*
- జిల్లా పరిషత్ సమావేశాలకు ఎవరు అధ్యక్షత వహిస్తారు? *– జడ్పీ చైర్మన్*
- కార్పొరేషన్ ప్రధాన కార్యనిర్వహణాధికారి? *– కమిషనర్*
- ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని గ్రామ పంచాయతీలున్నాయి? *– 21,914*
- జిల్లా పరిషత్తుల్లో స్థాయీ సంఘాల సంఖ్య? *– ఏడు*
- స్థాయీ సంఘాలకు ఎవరు అధ్యక్షత వహిస్తారు? *– స్థాయీ సంఘాల అధ్యక్షుడు*
- జిల్లా పరిషత్ సమావేశాలు ఏడాదిలో ఎన్ని సార్లు జరగాలి? *– నాలుగు*
- మండల పరిషత్ కనీసం ఎన్ని రోజులకు ఒకసారి సమావేశం అవుతుంది? *– 60 రోజులకు*
- గ్రామాల్లో రాజకీయాధికారిని ఏమంటారు? *– సర్పంచ్*
- దేశంలో మొట్టమొదట ఏర్పాటు చేసిన కార్పొరేషన్? *– మద్రాస్*
- మండల పరిషత్ కార్యనిర్వహణాధికారి? *– ఎంపీడీవో*
- పంచాయతీ సమితి ప్రస్తుత పేరు? *– మండల పరిషత్*
- పంచాయతీల స్థానిక ప్రణాళికకు ప్రాధాన్యతనిచ్చిన కమిటీ? *– జీవీకే రావు కమిటీ*
- పంచాయతీరాజ్ వ్యవస్థలో సభ్యుల రిజర్వేషన్లను నిర్ణయించింది? *– పార్లమెంట్*
- పోర్ట్‌ట్రస్ట్ ఏ ప్రాంతాల్లో ఉంటుంది? *– సీ పోర్ట్ నగరాలు*
- మహిళలకు పంచాయతీల్లో 50 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తొలి రాష్ట్రం? *– బీహార్*
- పంచాయతీల పునరుద్ధరణకు అశోక్ మెహతా కమిటీ ఎన్ని సూచనలు చేసింది? *– 132*
- నోటిఫైడ్ ఏరియా కమిటీ సభ్యులు? *– అందరూ నామినేట్ అయినవారే*
- కర్ణాటక, హర్యానా, పంజాబ్, బీహార్, ఒడిశా రాష్ట్రాల్లో ఎలాంటి ఉద్యోగ బృందం ఉంది? *– సమీకృత ఉద్యోగ*

www.sakshieducation.com

బృందం

- ఆలిండియా లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఎప్పుడు ఏర్పాటైంది? – *1927*
- పట్టణీకరణ జాతీయ కమిషన్ అధ్యక్షుడు? – *సీఎల్ కరీయా*
- కంటోన్మెంట్ చట్టాన్ని ఎప్పుడు చేశారు? – *1924.*
- రాజ్యాంగంలోని ఏ నిబంధనలో ఉన్న గిరిజన, షెడ్యూల్ ప్రాంతాలకు 73, 74 సవరణలు వర్తించవు? – *244*
- పంచాయతీల అకౌంట్ల ఆడిటింగ్‌కు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించేది? – *శాసన సభ*
- గ్రాస్ విత్‌అవుట్ రూట్స్ అనే ప్రతిపాదన ఎవరిది? – *జీవీకే రావు*
- టౌన్ ఏరియా కమిటీలను పంచాయతీల్లో కలపాలని సూచించింది? – *ఏపీ జైన్*
- 1999ని ఏ సంవత్సరంగా భావిస్తున్నారు? – *గ్రామసభ సంవత్సరంగా*
- పంచాయతీరాజ్ ఎన్నికలను సూచించే కమిటీ? – *సంతానం*
- గ్రామాల్లో కాటా రుసుమును ఎవరి నుంచి వసూలు చేస్తారు? – *అమ్మకందారు నుంచి*
- తప్పనిసరి పన్నులను విధించేది? – *రాష్ట్ర ప్రభుత్వం*
- మన గ్రామ సభను పోలినది ఎక్కడ ఉంది?– *స్విట్జర్లాండ్‌లో లాండ్స్‌జెండ్*
- గ్రామసభ సమావేశం కావడానికి కనీస కోరం?– *1/10*
- ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను గుర్తించేది? – *గ్రామసభ*
- ఎంత జనాభా ఉన్న కేంద్ర పాలిత ప్రాంతంలో పంచాయతీరాజ్‌ను ఏర్పాటుచేస్తారు? – *20 లక్షలు*
- గ్రామ పంచాయతీని జనపదీయ పంచాయతీ అని ఎక్కడ పిలుస్తారు? – *అసోంలో*
- ఆంధ్రప్రదేశ్‌లో మండల పరిషత్‌ను ఏర్పాటుచేశారు? – *1986*
- ఏ చట్టం ద్వారా గ్రామపంచాయతీని రెండుగా విభజించారు? – *1964 గ్రామపంచాయతీ చట్టం*
- ఇంటి పన్నును బట్టి దానిపై సర్‌చార్జీగా విధించే పన్ను?– *లైబ్రరీ పన్ను*
- వికేంద్రీకరణ పాలనా ప్రణాళిక రూపకల్పన అమల్లో దేన్ని యూనిట్‌గా తీసుకుంటారు? – *జిల్లా*
- పీ.కె. తుంగల్ అధ్యక్షతన పార్లమెంటరీ కమిటీని నియమించింది? – *రాజీవ్‌గాంధీ*
- వీగిపోయిన 64వ రాజ్యాంగ సవరణ ఉద్దేశం?– *స్థానిక పంచాయతీలకు స్వతంత్ర ప్రతిపత్తి*
- 73వ రాజ్యాంగ సవరణను పార్లమెంట్ ఎప్పుడు ఆమోదించింది? – *1992 డిసెంబర్ 22*
- పంచాయతీరాజ్ వ్యవస్థల ఎన్నిక వివాదాల పరిష్కారానికి జ్యుడీషియల్ ట్రిబ్యునల్‌ను సూచించిన కమిటీ? – *ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ*
- రెండో వికేంద్రీకరణ కమిటీ? – *అశోక్ మెహతా*
- సీహెచ్ హనుమంతరావు కమిటీని ఎప్పుడు నియమించారు? – *1984*
- సీడీపీ అంటే? – *కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్*
- స్థానిక ప్రభుత్వాలకు స్వర్ణయుగంగా భావించే కాలం?– *చోళుల యుగం*
- 1906 బ్రిటిష్ ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలపై నియమించిన కమిటీ?– *రాయల్ కమిషన్*
- 1919 నాటికి దేశంలో తాలూకా బోర్డులు? – *584*

- ఆంధ్రప్రదేశ్‌లో మూడంచెల పంచాయతీరాజ్‌ను ప్రారంభించింది? – *నీలం సంజీవరెడ్డి*
- నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి సర్పంచ్ ఎన్నిక విధానం? – *ప్రత్యక్షంగా జరగాలి*
- తప్పనిసరి పన్నుల జాబితాలో వృత్తి పన్ను ఎప్పటివరకు ఉంది? – *1987*
- ఏ పన్ను ద్వారా లభించే రాబడిలో 95 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు బదిలీ చేస్తుంది?
  – *వినోదపు పన్ను*
- రాష్ట్ర ప్రభుత్వం విధించి బదిలీ చేసే పన్ను? – *వృత్తి*
- శాసనాన్ని, చట్టాన్ని ధిక్కరించినందుకు పంచాయతీలు విధించేది? – *జరిమానా*
- మండల పరిషత్ బడ్జెట్‌ను ఎవరు రూపొందిస్తారు? – *ఎంపీడీవో*
- ఏ ఆర్టికల్ ద్వారా జిల్లా ప్రణాళికా మండలిని ఏర్పాటుచేశారు? – *213 ఆర్టికల్*
- గ్రామసభ గురించి తెలిపే ఆర్టికల్? – *243 (ఎ)*
- రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటును తెలిపే ఆర్టికల్? – *243 (కె)*
- దేశంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి? – *6,38,596*

**వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరుకు సంబంధించి నేషనల్ రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది.**

| పథకం పేరు | వివరాలు |
|---|---|
| 1. వెనుకబడిన ప్రాంతాల గ్రాంటు నిధి | దేశంలో అభివృద్ధి లోటును తగ్గించడానికి వెనుకబడిన (బీఆర్‌జీఎఫ్) ప్రాంతాల్లోని పంచాయతీలకు గ్రాంట్లు మంజూరు చేస్తారు. గ్రామసభల జోక్యంతో గ్రాంట్లు ఎలా ఉపయోగించుకోవాలనే విషయానికి సంబంధించి జిల్లా ప్రణాళిక రూపొందించడం అవసరం. |
| 2. రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ యోజన | పంచాయతీరాజ్ సంస్థల్లో ఎన్నుకున్న ప్రజాప్రతినిధులకు శిక్షణ వారి సామర్థ్యం పెంపు, వెనుకబడిన ప్రాంతాల గ్రాంటు నిధి పరిధిలోకిరాని ప్రాంతాలకు నిధులను కేంద్రం.. రాష్ట్రాలకు మంజూరు చేస్తుంది |
| 3. రూరల్ బిజినెస్ హబ్స్ (ఆర్‌బీహెచ్) | గ్రామీణ శ్రామిక ఉత్పాదకత పెంపునకు పంచాయతీలకు ఆర్థిక సహాయం. ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా సాంకేతికపరమైన సహాయం అందిస్తారు. |
| 4. పంచాయత్ మహిళా ఎవమ్ యువశక్తి అభియాన్ | మహిళా పంచాయతీలీడర్, యువ పంచాయతీ నాయకులు తమ సమస్యలను పరిష్కరించుకొనేలా వారిని తీర్చిదిద్దడం, |
| 5. ఈ–పంచాయతీ | గ్రామ పంచాయతీల పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడానికి ఆయా పంచాయతీల అకౌంట్స్ కంప్యూటరీకరణ |
| 6. పంచాయతీ ఎంపవర్‌మెంట్ అండ్ అకౌంటబిలిటీ ప్రోత్సాహక పథకం | పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించుకున్న పంచాయతీల సామర్థ్యాన్ని గుర్తించి ఆయా పంచాయతీలకు ప్రోత్సాహకాలివ్వడం |

# పంచాయతీరాజ్ వ్యవస్థ

**'స్వాతంత్ర్యం అట్టడుగున ప్రారంభమవ్వాలి. ప్రతి గ్రామం పూర్తి అధికారాలతో ఒక గణతంత్ర వ్యవస్థ లేదా పంచాయత్ కావాలి'**

**-మహాత్మాగాంధీ**

పంచాయతీరాజ్ వ్యవస్థ భారతదేశంలో అతి ప్రాచీనమైన వ్యవస్థ. చరిత్ర ప్రారంభమైనప్పటి నుంచి భారతదేశంలోని గ్రామాలకు ఇది వెన్నెముకగా పని చేస్తోంది. నేటికీ 72 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతంలోనే నివసిస్తున్న నేపథ్యంలో.. వారి భవితను తీర్చిదిద్దే బాధ్యత పంచాయతీరాజ్ వ్యవస్థపైనే ఉంది. 30 లక్షల మంది ప్రజా ప్రతినిధులతో నడుస్తున్న ఈ వ్యవస్థ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రయోగశాల. దేశవ్యాప్తంగా 537 జిల్లా పంచాయతీలు, 6097 మండల పంచాయతీలు, 2,34,676 గ్రామ పంచాయతీలు పని చేస్తున్నాయి. జిల్లా పంచాయతీ(పరిషత్) స్థాయిలో 11,825 మంది ప్రతినిధులు.. మండల పంచాయతీ స్థాయిలో 1,10,070 మంది ప్రతినిధులు.. గ్రామ పంచాయతీ స్థాయిలో 20,73,715 మంది ప్రతినిధులు.. ఓటర్ల ద్వారా ఎన్నికయ్యారు. వీరిలో జిల్లా పంచాయతీ స్థాయిలో 41శాతం మహిళలు, 18 శాతం షెడ్యూల్డ్ కులాలు, 11శాతం షెడ్యూల్డ్ తెగలు; మండల పంచాయతీ స్థాయిలో 43శాతం మహిళలు, 22శాతం షెడ్యూల్డ్ కులాలు, 13 శాతం షెడ్యూల్డ్ తెగలు; గ్రామ పంచాయతీ స్థాయిలో 40 శాతం మహిళలు, 16 శాతం షెడ్యూల్డ్ కులాలు, 11 శాతం షెడ్యూల్డ్ తెగలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రతి 340 మందికి (70 కుటుంబాలు) ఒక ప్రజా ప్రతినిధి చొప్పున పనిచేస్తూ... ప్రపంచంలోనే అతిచురుకైన ప్రజాస్వామ్య వ్యవస్థగా భారత్ పరిణామం చెందింది.

ఇంత చైతన్యవంతమైన వ్యవస్థ వెనుక ఎంతో చరిత్ర ఉంది. ప్రాచీనకాలం నుంచి గ్రామ పంచాయతీలు పని చేస్తున్నప్పటికీ.. అవి ప్రస్తుత ప్రజాస్వామ్య భావాల నేపథ్యంలో పరిశీలిస్తే... నిజమైన ప్రజాప్రతినిధి సంస్థలు కావు. గ్రామీణ ప్రాంతంలో అప్పట్లో కొనసాగుతున్న ఐదు ప్రధాన వృత్తుల ప్రతినిధులతో కూడినదే పంచాయతీ. తరచుగా విదేశీ దురాక్రమణకు గురవుతున్న పరిస్థితులలో సహజంగానే ప్రజాస్వామ్య బద్ధమైన వ్యవస్థలు అణచివేతకు గురయ్యేవి. బ్రిటిష్ పాలన ప్రారంభ కాలంలో అంతగా ఆదరణకు నోచుకోకపోయినప్పటికీ... 19వ శతాబ్దం రెండో భాగంలో గవర్నర్ జనరల్ రిప్పన్ వంటి ఉదార భావాలున్న వారి ప్రోత్సాహంతో... స్థానిక స్వపరిపాలనా సంస్థలు పునరుజ్జీవనం పొందాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంతమేరకు వీటిని బలోపేతం చేశాయి.

గ్రామీణ ప్రాంతాన్ని బలోపేతం చేయడం ద్వారా.. గాంధీజీ కలలు కన్న రామరాజ్యం గురించి రాజ్యాంగంలో ప్రత్యేక ప్రస్తావన ఏమీ లేదు. 40వ ప్రకరణ (ఆదేశసూత్రాలు).. 'గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడానికి రాజ్యం చొరవ తీసుకొని.. అవి స్వయం ప్రతిపత్తితో వ్యవహరించడానికి తగిన అధికారాలు' ఇవ్వాలని మాత్రమే పేర్కొంది. మొదటి పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో గ్రామీణాభివృద్ధి ఆవశ్యకతను ప్రస్తావించారు. ఆ మేరకు కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగాత్మక ప్రాతిపదికగా.. 'సమాజ వికాసాభివృద్ధి కార్యక్రమం' 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారానే దేశంలో బాగా వెనుకబడిన గ్రామీణ ప్రాంతంలో... 1. వ్యవసాయం 2. విద్య 3. ఆరోగ్యం 4. కుటీర పరిశ్రమలు 5. రవాణా వార్తా సౌకర్యాలు.. అనే ఐదు రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు. 1953లో ఈ పథకాన్ని 'జాతీయ విస్తరణ సేవా పథకం'గా దేశమంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి ప్రణాళికా సంఘం... బల్వంత్‌రాయ్ మెహతా అధ్యక్షతన 'ప్రజాస్వామ్య వికేంద్రీకరణ' అనే నిపుణుల కమిటీని 1956లో నియమించింది. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫార్సులే పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటుకు మూలాధారం.

### బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సిఫార్సులు:

1. సమాజ వికాసాభివృద్ధి కార్యక్రమ నిర్వహణలో... ప్రజల భాగస్వామ్యం లేదు కాబట్టి, దాని స్థానంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.
2. అట్టడుగున గ్రామ పంచాయతీ, బ్లాకు (తాలుకా) స్థాయిలో పంచాయతీ సమితి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ఏర్పాటు చేయాలి. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రత్యక్ష ఎన్నికలు, మిగతా రెండు స్థాయిల్లో పరోక్ష ఎన్నికలు జరగాలి.
3. అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రధానంగా పంచాయతీ సమితి స్థాయిలో జరిగితే.. వీటిని పర్యవేక్షించే బాధ్యత జిల్లా పరిషత్‌లది. గ్రామ పంచాయతీ కేవలం స్థానిక విధులకు పరిమితం.
4. ఎన్నికలు ప్రతి ఐదేళ్లకోసారి పార్టీ రహిత విధానంలో జరగాలి.
5. వీటి స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడేందుకు అవసరమైన ఆర్థిక వనరుల బదిలీతోపాటు పాలనాపరమైన మద్దతునివ్వాలి.

   పై సూచనలను జాతీయాభివృద్ధి మండలి సమీక్షించి, వాటి అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు పంపింది. 'స్థానిక ప్రభుత్వాలు' రాష్ట్ర జాబితాలోని అంశం. అందువల్ల వాటిపై నిర్ణయం తీసుకునే అధికారం రాష్ట్రాలకు మాత్రమే ఉంది.

2.10.1959న రాజస్థాన్, పంచాయతీరాజ్ వ్యవస్థను లాంఛనంగా ప్రారంభిస్తే... 1.11.1959న ఆంధ్రప్రదేశ్ ప్రారంభించింది. క్రమేణా అన్ని రాష్ట్రాలు స్వల్ప మార్పులతో పంచాయతీరాజ్ వ్యవ

SAKSHI

స్థను ప్రారంభించాయి. ఈ వ్యవస్థ గ్రామీణ ప్రజలను చైతన్యవంతులను చేయడంలో.. ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని వృద్ధి చేయడంలో.. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, జీవనోపాధిని కల్పించడంలో... విజయవంతమైంది. అయితే, క్రమేణా అలసత్వపు ఛాయలు మొదలయ్యాయి. రాష్ట్ర, జాతీయ స్థాయిలోని రాజకీయ నాయకులకు.. స్థానిక నాయకులు ప్రత్యర్థులుగా తయారవుతున్నారనే భయం పట్టుకుంది. ఉద్యోగస్వామ్యం మొదటి నుంచి స్థానిక సంస్థల పట్ల ఉదాసీనంగానే వ్యవహరించేది. తమ ఆధిపత్యానికి భంగం కలుగుతుందనే భయం కూడా వారి నిర్లిప్త వైఖరికి కారణం. అశోక్ మెహతా లాంటి మేధావులు అభిప్రాయపడినట్లు... 'పంచాయతీరాజ్ వ్యవస్థలు గ్రామీణ ప్రాంతంలోని సంపన్న వర్గాలకు రాజకీయ ఆధిపత్యాన్ని కట్టబెట్టడానికి దోహదం చేశాయి'. ప్రజలలో కూడా ప్రారంభ దశలో కనిపించిన ఉత్సాహం క్రమేణా తగ్గడం మొదలైంది. మొత్తం మీద 1970 నాటికల్లా ఈ వ్యవస్థ క్షీణదశ ప్రారంభమైందేమోననిపించింది. పైగా కాంగ్రెసేతర రాజకీయ పార్టీల దృష్టిలో... ఈ వ్యవస్థ కేవలం అధికార పార్టీ(కాంగ్రెస్)కి 'ఓటు బ్యాంకు'గా మారింది. అన్నివిధాలా అభాసుపాలైన ఈ వ్యవస్థకు ప్రక్షాళన అవసరమైంది.

### అశోక్ మెహతా కమిటీ సిఫార్సులు:

జనతా ప్రభుత్వం చొరవతో.. 1977లో ప్రణాళికా సంఘం.. పంచాయతీరాజ్ వ్యవస్థ పనితీరును సమీక్షించడానికి సుప్రసిద్ధ ఆర్థికవేత్త, ప్రముఖ సోషలిస్టు నాయకుడైన డాక్టర్ అశోక్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీని నియమించింది. ఇది తన సిఫార్సులను 1978లో సమర్పించింది.

అవి...

1) ప్రస్తుతం కొనసాగుతున్న మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ స్థానంలో... మండల పంచాయతీ, జిల్లా పంచాయతీ లతో రెండంచెల వ్యవస్థ ఏర్పాటు చేయాలి. గ్రామ పంచాయతీ నిర్వహణ ఆర్థికంగా పెనుభారమైనందున దానిని రద్దుచేయడం మంచిది.

2) ప్రజాస్వామ్య వికేంద్రీకరణ అర్థవంతం కావాలంటే... పాలనను ప్రజల ముంగిటికి తీసుకెళ్లాలి. కొనసాగుతున్న పంచాయతీ సమితి స్థానంలో.. వైశాల్యంలో, జనాభాలో చిన్నదైన మండల పంచాయతీని ఏర్పాటు చేయాలి. అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, అమలు బాధ్యత మండల, జిల్లా పంచాయతీల మధ్య విభజించాలి.

3) ఎన్నికల్లో రాజకీయ పక్షాలను అధికారయుతంగా పోటీ చేయనివ్వాలి. అప్పుడే వాటిలో జవాబుదారీతనాన్ని పెంచడానికి, ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించడానికి వీలవుతుంది.

4) పదవీకాలాన్ని ఐదేళ్ల నుంచి నాలుగేళ్లకు తగ్గించాలి. తద్వారా ప్రజాప్రతినిధుల్లో నిర్లిప్తతా భావాన్ని తొలగించవచ్చు.

5) పంచాయతీరాజ్ వ్యవస్థలను స్థానిక ప్రభుత్వాలుగా బలోపేతం చేయాలంటే... వాటికి ఇతోధిక పాలన, ఆర్థిక స్వాధీనత కలిగించాలి. రాష్ట్ర ప్రభుత్వ జోక్యం పరిమితంగా ఉండాలి.

6) పదవీకాలం ముగిసినా, లేక రద్దయినా ఆరు నెలల్లో ఎన్నికలు జరపాలి.

పై సిఫార్సులను జాతీయాభివృద్ధి మండలి పరిశీలించి, రాష్ట్రాలకు పంపింది. ఈ మధ్యలో కేంద్రంలో సంభవించిన రాజకీయ పరిణామాల దృష్ట్యా... వీటిని అమలు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపించలేదు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాలు మాత్రమే ఈ సిఫార్సులను పాక్షికంగానైనా అమలు చేశాయి. రాజకీయ చిత్తశుద్ధి లోపించినప్పుడు, సిఫార్సులు ఎంత సమయోచితమైనప్పటికీ.. ప్రయోజనం ఏముంది? 1980లో కేంద్ర ప్రభుత్వం అనేక నిపుణుల కమిటీలను నియమించింది. 1984లో నియమించిన హనుమంత్‌రావ్ కమిటీ.. జిల్లా స్థాయిలో ప్రత్యేక ప్రణాళికా కమిటీని ఏర్పాటు చేయాలని.. కలెక్టర్ లేక ఒక మంత్రి అధ్యక్షతన ఇది ఏర్పడాలని సూచించింది. జి.వి.కె.రావ్ కమిటీ(1985) గ్రామీణాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో... స్థానిక స్వపరిపాలన సంస్థలకు చురుకైన పాత్ర కల్పించాలని.. పంచాయతీరాజ్ వ్యవస్థలకు క్రమంగా ఎన్నిక జరపాలని.. సీనియర్ ఐఏఎస్ అధికారిని జిల్లా అభివృద్ధి అధికారిగా నియమించాలని సిఫార్సు చేసింది. ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ (1986) పంచాయతీరాజ్ వ్యవస్థలకు రాజ్యాంగపర హోదాను కల్పించాలని.. గ్రామసభలను పునరుజ్జీవింపజేయాలని.. న్యాయ పంచాయత్‌లను ఏర్పాటు చేయాలని.. సిఫార్సు చేసింది. పైన వివరించిన నిపుణుల కమిటీల సూచనలను దృష్టిలో పెట్టుకొని.. 1989లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 64వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. దీనిలోని కొన్ని అంశాలు రాష్ట్రాల అధికారాలను దెబ్బతీసేవిగా.. స్థానిక సంస్థల్లో కేంద్ర జోక్యానికి దారితీసేవిగా ఉండటంతో పార్లమెంటు తిరస్కరించింది. అవసరమైన మార్పులతో పి.వి.నరసింహారావు ప్రభుత్వం 1991లో కొత్త బిల్లును ప్రవేశపెట్టింది. పార్లమెంటు ఆమోదం తర్వాత, రాష్ట్ర శాసన సభల (సగానికి పైగా) ఆమోదంతో, రాష్ట్రపతి 73వ రాజ్యాంగ సవరణ చట్టంగా అనుమతినిచ్చారు. ఇది 24.4.1993 నుంచి అమలులోకి వచ్చింది!!

73వ రాజ్యాంగ సవరణ చట్టం (243 ఏ నుంచి 243ఓ ప్రకరణలు)... భారత సమాఖ్య వ్యవస్థను... రెండంచెల నుంచి మూడంచెల(కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు)కు మార్చింది. ఇది స్థానిక పరిపాలన చరిత్రలో ఒక ముఖ్య ఘట్టం. ప్రపంచంలో మొదటిసారిగా స్థానిక సంస్థలకు రాజ్యాంగ హోదాను కల్పించి, వాటిని ప్రభుత్వాలుగా మార్చిన ఘనత మనకు దక్కుతుంది.

### ఈ రాజ్యాంగ సవరణ చట్ట ప్రధాన లక్షణాలు:

1) గ్రామీణ స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగపరమైన హోదాను కల్పించటం వల్ల... రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక వ్యవస్థల దైనిక పాలనా కార్యకలాపాలలో జోక్యం చేసుకోవడానికి... ఏదో ఒక నెపంతో వాటిని రద్దు చేయటానికి వీలుండదు.

2) గ్రామసభను పునరుజ్జీవింపచేయటంతో... అట్టడుగు స్థాయిలో

SAKSHI

ప్రత్యక్ష ప్రజాస్వామ్యాన్ని అమలు చేయటానికి, జవాబుదారీ తనాన్ని పెంచటానికి వీలవుతుంది.

3) దేశవ్యాప్తంగా మూడంచెల స్థాయి వ్యవస్థను నెలకొల్పడం ద్వారా... గ్రామీణ స్థానిక ప్రభుత్వాలలో ఏకరూపత సాధించటానికి వీలవుతుంది.

4) స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాష్ట్ర ఎన్నికల సంఘం ద్వారా.. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరపటానికి వీలవుతుంది.

5) రాష్ట్ర ఆర్థిక సంఘ సిఫార్సుల ద్వారా.. స్థానిక ప్రభుత్వాలకు సరిపడ వనరులు బదిలీ కావటానికి వీలవుతుంది. తద్వారా వాటి స్వాధీనత పెరుగుతుంది.

6) 1/3 వంతు స్థానాలు మహిళలకు రిజర్వు చేయటం.. మహిళా సాధికారతకు దోహదం చేస్తుంది. అలాగే షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తెగలకు.. వారి జనాభా ప్రాతిపదికన కొన్ని స్థానాలు రిజర్వు చేయటం... అణగారిన వర్గాల రాజకీయ చైతన్యానికి తోడ్పడుతుంది.

### వ్యవస్థీకరణ.. గ్రామపంచాయత్:

ఒకటి లేక అంతకంటే ఎక్కువ గ్రామాలకు కలిపి పంచాయత్ ఏర్పాటు చేయవచ్చు. ఎన్నికల కోసం పంచాయత్‌ను కొన్ని వార్డులుగా విభజించి...ఒక్కొక్క వార్డు నుంచి ఒక్కొక్క ప్రతినిధి ఐదేళ్ల పదవీ కాలానికి.. ఆ వార్డులోని ఓటర్లతో ఎన్నికవుతారు. మహిళలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు కొన్ని స్థానాలు రిజర్వు చేస్తారు. వార్డుల సంఖ్య 5 నుంచి 14 వరకు ఉండొచ్చు. కాని రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా పరిమితిని పెంచవచ్చు. గ్రామ పంచాయత్ అధ్యక్షుడి (సర్పంచ్)ని ప్రత్యక్షంగా/ పరోక్షంగా ఎన్నుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో గ్రామ సర్పంచ్‌ను ప్రత్యక్షంగా ఎన్నుకొంటారు. గ్రామ పంచా యత్‌లోని ఓటర్లంతా కలిసి గ్రామసభగా ఏర్పడతారు. కనీసం సంవత్సరంలో రెండు సార్లయినా గ్రామసభ సమావేశం కావాలి. దీనికి గ్రామ పంచాయత్ పరిధిలోకి వచ్చే అన్ని విషయాలను చర్చించటానికి, తీర్మానాలు చేయడానికి అధికారం ఉంటుంది. గ్రామ పంచాయత్ స్థాయిలో.. ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ కార్యక్రమాల లబ్ధిదారులను ఎంపిక చేస్తుంది.

### గ్రామ పంచాయత్ ప్రధాన విధులు:

1) ఆర్థిక అభివృద్ధి, సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రణాళికల రూపకల్పన.

2) వాటిని అమలు చేసేటప్పుడు 11వ షెడ్యూలులో పేర్కొన్న 29 అంశాలకు ప్రాధాన్యతనివ్వడం. సాధారణంగా గ్రామపంచాయత్... నీటి సరఫరా, వీధి దీపాలు, రోడ్ల నిర్మాణం, పారిశుధ్యం, ప్రాథమిక విద్య.. మొదలైన కార్యకలాపాలు నిర్వహిస్తుంది.

### ప్రధాన ఆదాయ మార్గాలు:

1) రాష్ట్ర శాసనసభ ఆమోదం మేరకు కొన్ని అంశాల మీద పన్నులు విధించి, వసూలు చేయటం ద్వారా లభించే ఆదాయం.

2) రాష్ట్ర ఆర్థిక సంఘ సిఫార్సుల మేరకు.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో కొంత వాటా.

3) రాష్ట్ర సంఘటిత నిధి నుంచి రాష్ట్ర ఆర్థిక సంఘ సిఫార్సుల మేరకు కొంత ధన సహాయం.

4) అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ధన సహాయం.

5) స్వచ్ఛంద సేవాసంస్థల నుంచి విరాళం.

### మండల పంచాయత్:

ఇది మధ్యస్థ స్థాయి. 20 లక్షల జనాభా కంటే తక్కువగా ఉన్న రాష్ట్రాలలో (ఉదాహరణకు గోవా, సిక్కిం)... ఈ స్థాయి పంచాయత్ ఏర్పాటవదు. మండల పంచాయత్‌కు ప్రతినిధులు ప్రాదేశిక నియోజక వర్గాల నుంచి ఓటర్ల ద్వారా ఎన్నికవుతారు(MPTC). సాధారణంగా 10-15 గ్రామ పంచాయత్‌లకు ఒక మండల పరిషత్ ఏర్పాటవుతుంది. అధ్యక్షుడిని పరిషత్ సభ్యులు ఎన్నుకుంటారు. ప్రతినిధులు, అధ్యక్షుడి ఎన్నిక విషయంలో రిజర్వేషన్ సూత్రం వర్తిస్తుంది. మండల పరిషత్‌లో ప్రాదేశిక ప్రాతిపదికన ఎన్నికైన ప్రతినిధులతోపాటు ఆ ప్రాంతం నుంచి ఎన్నికైన ఎంఎల్ఏ, ఎంఎల్సి, ఎంపి(లోక్‌సభ, రాజ్యసభ)లకు పదవీరీత్యా సభ్యత్వం లభిస్తుంది. కాని వీరు ఏదో ఒక పరిషత్‌లో మాత్రమే ఓటుహక్కు కలిగి ఉంటారు. అధ్యక్షులు పరోక్షంగా ఎన్నికవుతారు. మండల పరిషత్ అధికారాలు, విధులు గ్రామ పంచాయత్‌ను పోలి ఉంటాయి. కాకపోతే కాస్త పెద్దస్థాయిలో ఈ విధులు నిర్వహిస్తారు. ఆదాయ మార్గాలు గ్రామ పంచాయత్‌ను పోలి ఉంటాయి. అయితే, మండల పరిషత్‌కు ప్రత్యక్షంగా పన్నులు విధించే అధికారం లేదు.

### జిల్లా పంచాయత్ (పరిషత్):

ఎన్నికల కోసం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాన్ని కొన్ని ప్రాదేశిక నియోజక వర్గాలుగా విభజిస్తారు. ఒక్కొక్క నియోజకవర్గం నుంచి ఒక్కొక్క ప్రతినిధి... ఆ నియోజకవర్గం ఓటర్లతో ఐదేళ్ల పదవీ కాలానికి ఎన్నికవుతారు. అధ్యక్ష/చైర్మన్ ఎన్నిక పరోక్ష పద్ధతిలో జరుగుతుంది. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల నుంచి ఎన్నికైన ఎంఎల్ఏ, ఎంఎల్సి, ఎంపిలు.. పరిషత్ సర్వసాధారణ సభలో పదవీరీత్యా సభ్యత్వాన్ని పొందుతారు. ఆదాయ మార్గాలు, విధులు మండల పరిషత్‌ను పోలి ఉంటాయి. కాక పోతే, కాస్త ఎక్కువస్థాయిలో ఉంటాయి. పరిషత్ చైర్మన్ పరోక్ష పద్ధతిలో ఎన్నికవుతారు. ఆంధ్రప్రదేశ్‌లో 1994 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం... గ్రామీణ స్థానిక ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. మండల పరిషత్ అధ్యక్షుడిని, జిల్లా పరిషత్ చైర్మన్‌ను అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించవచ్చు. అయితే, వీరి పదవి కాలంలో ఒకటి కంటె ఎక్కువసార్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టకూడదు. ఎన్నికైన రెండేళ్లలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టకూడదు. భాషా, మతపరమైన అల్ప సంఖ్యాక వర్గాలకు కో

SAKSHI

ఆప్షన్ పద్ధతి ద్వారా... మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్‌లలో ప్రాతినిధ్యం కల్పిస్తారు. రాజకీయ పక్షాలు మండల, జిల్లా పరిషత్ స్థాయిలో... అధికారయుతంగా ఎన్నికలలో పాల్గొనవచ్చు.

## 73వ రాజ్యాంగ సవరణ చట్టంలోని పరిమితులు:

1. 11వ షెడ్యూలులో ప్రస్తావించిన 29 అంశాలను.. రాష్ట్రప్రభుత్వాలు తమ విచక్షణను ఉపయోగించి పంచాయతీరాజ్ సంస్థలకు బదిలీ చేస్తాయి. కేరళ, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాలు మినహా ఎక్కువ రాష్ట్రాలు, ఆ అంశాలను పూర్తిగా బదిలీ చేయలేదు.
2. 29 అంశాలలో వీటిని గ్రామ, మండల, జిల్లా పంచాయత్‌ల మధ్య పంచాలనే విషయంలో స్పష్టత లేదు.
3. ఎంఎల్ఏ, ఎంపీలకు స్థానిక సంస్థలలో సభ్యత్వాన్ని ఇవ్వడం వల్ల ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల ప్రాధ్యానత తగ్గింది.
4. స్థానిక సమస్యలను పరిష్కరించడానికి న్యాయ పంచాయత్ వ్యవస్థలకు.. ఈ చట్టంలో చోటు కల్పించకపోవడం దురదృష్టకరం. గత పదిహేనేళ్లుగా వీటి పనితీరు ఆశించినంతగా లేదు. మానవ, ఆర్థిక వనరుల కొరత వీటిని వేధిస్తోంది. రాష్ట్రస్థాయిలోని ఉద్యోగిస్వామ్య నకారాత్మక వైఖరి మారలేదు. మహిళల, అణగారిన వర్గాల ప్రతినిధులు తమ బాధ్యతలను ప్రభావవంతంగా నిర్వహించలేకపోతున్నారు.

## రెండో పాలనా సంస్కరణల సంఘం సిఫార్సులు:

1) 234 జి ప్రకరణను సవరించి.. 11వ షెడ్యూల్డ్‌లో అంశాలన్నింటినీ పంచాయతీరాజ్ సంస్థలకు బదిలీ చేయాలి.
2) ప్రతి రాష్ట్రానికి విధాన పరిషత్ ఏర్పాటుచేసి.. స్థానిక ప్రభుత్వ సంస్థలకు వాటిలో ప్రాతినిధ్యమివ్వాలి.
3) ఎంఎల్ఏలకు, ఎంపీలకు స్థానిక ప్రభుత్వ సంస్థలలో ప్రాతినిధ్యమివ్వకూడదు.
4) ముఖ్యమంత్రి అధ్యక్షుడిగా, విధాన సభ స్పీకర్, ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా ఉన్న కమిటీ సిఫార్సుల మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నియామకం జరగాలి.
5) రిజర్వుచేసిన నియోజక వర్గాలు... కనీసం పదేళ్లపాటైనా కొనసాగాలి. ప్రస్తుతం అమల్లో ఉన్న ఏకసభ్య నియోజక వర్గం స్థానంలో.. బహుసభ్య నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలి. దీనివల్ల ఆవర్తన పద్ధతి అవసరం ఉండదు.
6) గ్రామ, మండల, జిల్లా పరిషత్‌ల మధ్య స్పష్టమైన పని విభజన జరగాలి.
7) స్థానిక ప్రభుత్వాలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించేందుకు ప్రాంతాల వారిగా ఆంబుడ్స్‌మెన్ వ్యవస్థ ఏర్పాటుచేయాలి.
8) మేజర్ పంచాయితీల్లో వార్డు సభ్యులను ఏర్పాటు చేయాలి.
9) స్థానిక ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు రద్దుచేసే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు తొలగించాలి. వివాదాస్పద నిర్ణయాలను ఆంబుడ్స్‌మెన్ పరిశీలనకు పంపాలి.
10) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు షరతులు లేని గ్రాంట్లు విడుదల చేయాలి. అప్పుడు స్థానిక ప్రభుత్వాలు, వాటి అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవడానికి వీలవుతుంది.
11) జిల్లా స్థాయిలో తనిఖీ కమిటీ ఏర్పాటు చేయడం ద్వారా పారదర్శకతను పెంపొందించవచ్చు!!

## నమూనా ప్రశ్నలు:

1.స్థానిక ప్రభుత్వాల గురించి ఏ జాబితాలో ప్రస్తావించారు.?
ఎ) యూనియన్ బి) రాష్ట్రం సి) ఉమ్మడి డి) అవశేష

2. దేశంలో మూడంచెల పంచాయతీ వ్యవస్థను ప్రవేశపెట్టిన తొలి రెండు రాష్ట్రాలు?
ఎ) రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ బి) రాజస్థాన్, ఒరిస్సా సి) ఆంధ్రప్రదేశ్, గుజరాత్ డి) పంజాబ్, హర్యానా

3. గ్రామపంచాయతీలకు రాజ్యాంగపర హోదా కల్పించాలని సిఫార్సు చేసింది?
ఎ) బల్వంతరాయ్ మెహతాకమిటీ
బి) అశోక్ మెహతా కమిటీ
సి) హనుమంత రావు కమిటీ
డి) ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ

4.స్థానిక ప్రభుత్వ ఎన్నికల్లో రాజకీయ పార్టీలను అధికార యుతంగా పాల్గొననివ్వాలని సిఫార్సు చేసిన కమిటీ?
ఎ) స్వర్ణసింగ్ కమిటీ
బి) రంగరాజన్ కమిటీ
సి) జీవీకే రావు కమిటీ
డి) అశోక్ మెహతా కమిటీ

5.సామాజిక వికాసాభివృద్ధి కార్యక్రమం స్థానంలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసిన వారు?
ఎ) తుంగన్ బి) రణధవే
సి) బల్వంత్‌రాయ్ మెహతా డి) అశోక్ మెహతా

6.73వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఈ కింది రాష్ట్రంలో రెండంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ కొనసాగుతోంది?
ఎ) పంజాబ్ బి) సిక్కిం
సి) హర్యానా డి) హిమాచల్‌ప్రదేశ్

7. స్థానిక ప్రభుత్వాలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులను పునరాయనం (recal) చేసే అవకాశం ఉన్న రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) ఛత్తీస్‌గఢ్
సి) జార్ఖండ్ డి) నాగాలాండ్

8. ఏ రాజ్యాంగ ప్రకరణ కింద పన్నులు విధించే అధికారం స్థానిక ప్రభుత్వాలకు సంక్రమించింది?
ఎ) 243 ఎ బి) 233 డి

SAKSHI

సి) 243 జి డి) 243 హెచ్

9. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను తొలగించే ప్రక్రియ?

ఎ) గవర్నర్ నిర్ణయిస్తారు

బి) రాష్ట్రపతి నిర్ణయిస్తారు

సి) సుప్రీంకోర్టు సిఫార్సు మేరకు రాష్ట్రపతి నిర్ణయిస్తారు

డి) హైకోర్టు న్యాయమూర్తిని తొలగించడానికి అనుసరించే ప్రక్రియను పోలి ఉంటుంది.

## Answers :

1) b 2) a 3) d 4) d 5) c 6) b 7) a 8) c 9) d

SAKSHI

# భారతదేశం.. స్థానిక స్వపరిపాలన సంస్థలు

చార్లెస్ మెట్‌కాఫ్ భారత గ్రామీణ స్థానిక స్వపరిపాలన సంస్థలను లిటిల్ రిపబ్లిక్స్‌గా వర్ణించాడు.

ప్రాచీన కాలం నుంచే మన దేశంలో స్థానిక స్వపరిపాలన సంస్థలు పనిచేసినట్లు మెగస్థనీస్ తన 'ఇండికా' గ్రంథంలో పేర్కొన్నాడు. గ్రామపరిపాలన కోసం గ్రామణి అనే అధికారి ఉండేవారని కౌటిల్యుడి అర్థశాస్త్రం చెబుతోంది.

శుక్రాచార్యుడు తన నీతిశాస్త్రంలో గ్రామాల కామన్‌వెల్త్ ఉన్నట్లుగా పేర్కొన్నాడు. రామాయణంలో జనపదం అనే పేరును అనేక గ్రామాల సమాఖ్యగా వర్ణించారు. గ్రామ సంఘాలు అనే పేరుతో పరిపాలన సాగించినట్లు మహాభారతంలోని శాంతి పర్వం పేర్కొంది.

మధ్యయుగాల్లో స్థానిక స్వపరిపాలన నిర్లక్ష్యానికి గురైంది. నిర్మాణాత్మక సంస్థలను ఏర్పాటు చేసి వాటిద్వారా స్థానిక ప్రజల అవసరాలు తీర్చడానికి ఎలాంటి కృషి చేయలేదు. మొగలుల కాలంలో ఏర్పాటు చేసిన కొత్వాల్ వ్యవస్థ శిస్తు వసూలు, శాంతి భద్రతల పరిరక్షణపై తప్ప అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించలేదు.

ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే పరిపాలన వికేంద్రీకరణ అవసరం అని పేర్కొనే బ్రిటిష్ వారు కూడా ప్రారంభంలో జిల్లా కలెక్టర్ పదవిని ఏర్పాటుచేసి శిస్తు వసూలుపైనే కేంద్రీకరించారు. స్థానిక సంస్థల అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదు. 1870లో లార్డ్ మేయో కాలంలో ప్రవేశపెట్టిన తీర్మానం బ్రిటిష్ వారి దృక్పథంలో మార్పును తెలియచేస్తుంది.

## మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ

1882లో లార్డ్ రిప్పన్ స్థానిక సంస్థల కోసం ప్రవేశపెట్టిన తీర్మానం మన దేశంలో స్థానిక స్వపరిపాలనకు మాగ్నాకార్టా వంటిదిగా పేర్కొంటారు. అందువల్ల లార్డ్‌రిప్పన్‌ను భారతదేశ స్థానిక స్వపరిపాలన పితామహుడిగా అభివర్ణిస్తారు. రిప్పన్ నిర్మాణాత్మక, వ్యవస్థీకృతమైన మార్పులకు శ్రీకారం చుట్టాడు. లార్డ్ రిప్పన్ నమూనాయే తదనంతర కాలంలో మన దేశంలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్మాణానికి బ్లూప్రింట్‌గా పని చేసింది. దేశమంతటా స్థానిక బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొన్న రిప్పన్ స్థానిక సంస్థల్లో అధికారుల కంటే అనధికారులు ఎక్కువగా ఉండాలని, వారంతా ప్రజాప్రతినిధులుగా ఉండాలని, వారిని ప్రజలే ఎన్నుకోవాలని ప్రతిపాదించాడు.

## రాయల్ కమిషన్

1907లో బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన రాయల్ కమిషన్ స్థానిక సంస్థలను అధ్యయనం చేసి వాటిని పటిష్టపరచడంపై నివేదికను సమర్పించింది. 1909 చట్టంలో స్థానిక పాలనపై ప్రత్యేకంగా ఎలాంటి స్థిర ప్రతిపాదనలనూ చేయలేదు. చార్లెస్ హాబ్ హౌజ్ నాయకత్వంలోని ఈ కమిషన్ పలు ముఖ్యమైన సూచనలు చేసింది. అవి...

- స్థానిక సంస్థలన్నీటి పునరుద్ధరణ
- పరిపాలన వికేంద్రీకరణ
- జనాభా ఆధారంగా మున్సిపల్ సంస్థల ఏర్పాటు

పై అంశాల ఆచరణలో బ్రిటిష్ ప్రభుత్వం ఎలాంటి ప్రాధాన్యాన్ని ఇవ్వలేదు.

1918లో బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టం స్థానిక సంస్థలకు పన్నులు విధించే అధికారాన్ని కల్పించాలని, స్థానిక సంస్థల అధిపతులను ప్రజలే ఎన్నుకోవాలని, వారికి తగిన అధికారాలను కల్పించాలని పేర్కొంది. 1919లో ప్రవేశపెట్టిన మాంటేగ్ – ఛేమ్స్‌ఫర్డ్ సంస్కరణల చట్టం దేశ పరిపాలన అధికారాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య స్థూలంగా విభజించింది.

1919 కౌన్సిల్ చట్టాన్ని అనుసరించి స్థానిక స్వపరిపాలన రాష్ట్ర జాబితాలో ఉంది. అదేవిధంగా రాష్ట్ర పాలనాధికారాలను రెండు జాబితాలుగా విభజించి భారతీయ మంత్రులకు అధికారాన్ని కల్పించిన ట్రాన్స్‌ఫర్డ్ జాబితాలో స్థానిక స్వపరిపాలనను చేర్చారు. మొదటిసారి భారతీయులకు పరిపాలనపై అధికారం కల్పించడంవల్ల వారు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడంతో కొంత అభివృద్ధి జరిగిందని చెప్పొచ్చు.

## రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి

1935 భారత ప్రభుత్వ చట్టం రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తిని కల్పించింది. అందువల్ల మనవాళ్లు స్థానిక పరిపాలన సంస్థలను పటిష్టపరచడానికి కొంతమేర కృషి చేశారు. 1937లో రాష్ట్రాలకు స్వయం శాసన సభలకు ఎన్నికలు జరిగి ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. 1939లో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం, రాష్ట్ర ప్రభుత్వాలు రాజీనామా చేయడంతో స్థానిక సంస్థల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

1947లో స్వాతంత్ర్యానంతరం దేశ పరిపాలనకు అవసరమైన రాజ్యాంగ రచన సందర్భంగా శ్రీమన్నారాయణ్ అగర్వాల్ రాజ్యాంగ పరిషత్‌లో గ్రామస్థాయి మొదలుకొని దేశస్థాయి వరకు పంచాయతీ వ్యవస్థ ఏర్పాటు గురించి తెలిపే గాంధీ ప్లాన్‌ను ప్రతిపాదించారు.

రాజ్యాంగం 4వ భాగంలోని ఆదేశిక సూత్రాలలో 40వ అధికరణం ద్వారా పంచాయతీ రాజ్‌వ్యవస్థతో స్థానిక స్వపరిపాలనా సంస్థలను ఏర్పాటుచేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించారు. 7వ షెడ్యూల్‌లోని ప్రభుత్వ అధికారాల జాబితాల్లో స్థానిక పరిపాలన అనే అంశం రాష్ట్ర జాబితాలో ఉంది. 9వ భాగంలో స్థానిక పాలన అంశాలను పేర్కొన్నారు. స్థానిక పరిపాలన ఆదేశిక సూత్రాలలో ఉన్నందువల్ల

SAKSHI

రాష్ట్ర ప్రభుత్వాల ఇష్టాయిష్టాలపై మాత్రమే ఈ అంశం ఆధారపడింది.

## బల్వంతరాయ్ మెహతా కమిటీ

1951లో ప్రవేశపెట్టిన మొదటి ప్రణాళిక, 1952లో ప్రవేశపెట్టిన సామాజిక అభివృద్ధి పథకం, 1953లో ప్రారంభించిన జాతీయ విస్తరణ సేవాపథకాల అమలు తీరునుపర్య వేక్షించుకోవాల్సిన ఆవశ్యకతను జాతీయాభివృద్ధి మండలి, ప్రణాళికా సంఘం గుర్తించాయి. ఇందుకోసం 1957లో కేంద్ర ప్రభుత్వం బల్వంత్‌రాయ్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ 1957 చివరిలో తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. పంచాయతీరాజ్ వ్యవస్థను వెంటనే స్థాపించాలని 1954లో కేంద్ర ప్రభుత్వం నియమించిన ఒక ఉన్నత స్థాయి కమిటీ చేసిన సూచననే బల్వంతరాయ్ కమిటీ కూడా ప్రతిపాదించింది.

1952లో ప్రవేశపెట్టిన పథకంతో సహా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే సాధ్యమవుతుందని, ప్రజాస్వామ్య వికేంద్రీకరణ, పరిపాలన వికేంద్రీకరణ జరగాలని ఇందుకు పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పడమే ఏకైక పరిష్కారమని సూచించింది.

బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచనలను కేంద్ర ప్రభుత్వం, జాతీయాభివృద్ధి మండలి ఆమోదించడంతో మన దేశంలో స్థానిక స్వపరిపాలన సంస్థల ఏర్పాటుకు సరైన దృక్పథంతో పునాదులు వేశారు. 1959 అక్టోబర్ 2న రాజస్థాన్‌లోని నాగోర్ జిల్లాలో అప్పటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మొదటిసారిగా పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించారు. పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959 నవంబర్ 1న రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో ఆనాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి మన రాష్ట్రంలో పంచాయతీ రాజ్ సంస్థలకు శ్రీకారం చుట్టారు. ఈ వ్యవస్థను అమలు చేసిన రెండో జిల్లా శ్రీకాకుళం.

## గత పరీక్షల్లో వచ్చినవి, అడగబడే ప్రశ్నలు

1. గ్రామపంచాయితీల స్థాపనకు రాజ్యాంగం చర్యలు తీసుకోవాలని భారత రాజ్యాంగంలో ఏ అధికరణం తెలుపుతోంది? (గ్రూప్-2, 2008)
   ఎ) 73 బి) 40 సి) 74 డి) 64
2. స్థానిక సంస్థల పితామహుడని ఎవరిని పిలుస్తారు? (గ్రూప్ - 2, 2008)
   ఎ) లార్డ్ రిప్పన్ బి) లార్డ్ కానింగ్
   సి) లార్డ్ మింటో డి) లార్డ్ మౌంట్ బాటెన్
3. ఏ అధికారిని గ్రామణి అంటారు?
   ఎ) క్రిమినల్ న్యాయస్థాన బి) సివిల్ న్యాయస్థాన
   సి) గ్రామీణ న్యాయ పాలన డి) గ్రామీణ పరిపాలన
4. పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టిన సంవత్సరం? (APRO's 2008)
   ఎ) 1948 బి) 1959 సి) 1951 డి) 1952
5. సమాజ వికాస కార్యక్రమం ప్రారంభించిన సంవత్సరం? (ARO's 2008)
   ఎ) 1951 బి) 1952 సి) 1953 డి) 1954
6. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిహామీ అమలు పథకాన్ని మొదటిసారి ఎక్కడ ప్రారంభించారు? (సివిల్స్ - 1993)
   ఎ) పశ్చిమ బెంగాల్ బి) పంజాబ్
   సి) కేరళ డి) మహారాష్ట్ర
7. పరిపాలన వికేంద్రీకరణను సూచించినవారు?
   ఎ) చార్లెస్ మెట్‌కాఫ్ బి) చార్లెస్ హాబ్ హౌజ్
   సి) లార్డ్ కర్జన్ డి) లార్డ్ బెంటింక్
8. 1919 చట్టం ద్వారా స్థానిక స్వపరిపాలనను ఏ జాబితాలో చేర్చారు?
   ఎ) కేంద్ర బి) ఉమ్మడి
   సి) రిజర్వ్‌డ్ డి) ట్రాన్స్‌ఫర్డ్
9. స్థానిక స్వపరిపాలనను, గాంధీ ఆలోచనా విధానాన్ని కలిపి గాంధీ ప్లాన్‌గా రాజ్యాంగ పరిషత్‌లో ప్రవేశపెట్టింది?
   ఎ) ఆచార్య వినోభాబావే
   బి) లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్
   సి) మహావీర్ త్యాగి డి) శ్రీమన్నారాయణ అగర్వాల్
10. గ్రామీణ వ్యవస్థ అభివృద్ధికి 1953లో ప్రవేశపెట్టిన పథకం?
    ఎ) సామాజిక అభివృద్ధి బి) జాతీయ విస్తరణ సేవ
    సి) జాతీయ ఉపాధి హామీ డి) పనికి ఆహారం

**సమాధానాలు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | బి | 2 | ఎ | 3 | డి | 4 | బి | 5 | బి |
| 6 | బి | 7 | డి | 8 | డి | 9 | డి | 10 | బి |

SAKSHI

# పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి..

పరిపాలన, ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు ప్రాతిపదికలు స్థానిక స్వపరిపాలనా సంస్థలు. భారత రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాల్లోని 40వ అధికరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన విషయాలు పేర్కొన్నారు. స్థానికపరిపాలన అనే అంశం రాష్ట్ర జాబితాలో ఉండటంతో వీటి ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఆధారపడి ఉండేది. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచనలను అనుసరించి 1959లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మన దేశంలో పంచాయతీ రాజ్ సంస్థలకు శ్రీకారం చుట్టారు. 1959 నుంచి 1964 వరకు ప్రారంభ స్ఫూర్తితో అనేక రాష్ట్రాలు వీటిని ఏర్పాటు చేసినప్పటికీ క్రమబద్ధంగా ఎన్నికలు నిర్వహించకపోవడంతో స్థానిక స్వపరిపాలన కుంటుపడింది. జనతా ప్రభుత్వ కాలంలో నియమించిన అశోక్ మెహతా కమిటీ సూచనల అమలుతో స్థానిక స్వపరిపాలన పునరుజ్జీవన దశ ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా స్థానిక సంస్థల నిర్మాణం ఒకేవిధంగా లేకపోవడం, నియమబద్ధంగా ఎన్నికలు నిర్వహించకపోవడం, నిర్మాణ నిర్వహణలో మార్పులు, చేర్పుల కోసం వివిధ కమిషన్‌లు అనేక సూచనలు చేశాయి. సి.హెచ్. హనుమంతరావు కమిటి జిల్లా ప్రణాళిక బోర్డుల ఏర్పాటుపై సూచనలు చేసింది. ప్రణాళిక వికేంద్రీకరణలో జిల్లా కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ లేదా రాష్ట్రమంత్రి చైర్మన్‌గా వ్యవహరించాలని సూచించింది.

అభివృద్ధి విషయంలో కలెక్టర్ కీలకపాత్ర పోషించాలని 1985లో ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన జి.వి.కె.రావు కమిటి సూచించింది. బి.డి.ఓ. పోస్టులను రద్దు చేయాలని కలెక్టర్ అధికారాల్లో కొన్నింటిని డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ అధికారికి బదిలీ చేయాలని తెలిపింది. స్థానిక సంస్థలకు నియమబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. 1986లో రాజీవ్‌గాంధి ప్రభుత్వం నియమించిన ఎల్.ఎం.సింఘ్వి కమిటి, ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయడానికి ప్రణాళికల లక్ష్యాల సాధనలో స్థానిక సంస్థల ప్రాధాన్యత అనే అంశంపై అధ్యయనం చేసి 73వ రాజ్యాంగ సవరణకు అవసరమైన అనేక సూచనలు అందించింది.

- స్థానిక స్వపరిపాలనా సంస్థలకు రాజ్యాంగ బద్ధత కల్పించాలి.
- గ్రామీణ పరిపాలనలో గ్రామసభలకు ప్రాధాన్యమివ్వాలి.
- స్థానిక సంస్థలకు నియమబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి. న్యాయపంచాయతీలను ఏర్పాటుచేసి సాధారణ పరిపాలన నుంచి వేరు చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన వివాదాల పరిష్కారం కోసం ట్రిబ్యునళ్లు ఏర్పాటు చేయాలి.
- 1959లో పంచాయతీరాజ్ సంస్థలను మనదేశంలో ఏర్పాటు చేశారు.
- జిల్లా ప్రణాళికా బోర్డ్ చైర్మన్‌గా రాష్ట్ర మంత్రి లేదా కలెక్టర్ వ్యవహరిస్తారు.
- 1991లో పి.వి. నరసింహారావు ప్రభుత్వం 73, 74వ రాజ్యాంగ సవరణలు చేసింది.
- 74వ రాజ్యాంగ సవరణ ద్వారా పట్టణ, నగర పాలక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు.

సింఘ్వి కమిటి చేసిన సూచనలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించడం కోసం నాటి కేంద్రమంత్రి పి.కె.తుంగన్ నాయకత్వంలో 1987లో ఒక కమిటి నియమించారు. ఈ కమిటీల సూచనల ప్రకారం స్థానిక స్వపరిపాలనా సంస్థలకు రాజ్యాంగ బద్ధత కల్పించడం కోసం 64, 65 రాజ్యాంగ సవరణ బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. లోక్‌సభ 64వ సవరణ బిల్లును ఆమోదించగా రాజ్యసభ తిరస్కరించింది. 65వ సవరణ బిల్లు లోక్‌సభలో చర్చకొచ్చే సమయంలోనే ఆ సభ రద్దు కావడంతో ఆ బిల్లు కూడా రద్దయింది. 1990లో వి.పి.సింగ్ ప్రభుత్వం 74వ రాజ్యాంగ సవరణ బిల్లుగా స్థానిక సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వడానికి ప్రయత్నించినప్పటికీ ఆ ప్రభుత్వం మధ్యలోనే అధికారాన్ని కోల్పోవడంతో గతంలో మాదిరిగానే బిల్లు ఆచరణకు నోచుకోలేకపో యింది.

1991లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన పి.వి.నర్సింహారావు ప్రభుత్వం రాజీవ్‌గాంధి కాలంలో ప్రవేశపెట్టిన బిల్లుల్లో అనేక మార్పులను చేస్తూ గ్రామీణ పరిపాలన సంస్థలైన పంచాయతీ రాజ్ సంస్థలకు 73వ రాజ్యాంగసవరణ ద్వారా రాజ్యాంగబద్ధతను కల్పించారు. 74వ రాజ్యాంగ సవరణ ద్వారా పట్టణ, నగరపాలక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించారు. 1992లో పార్లమెంట్ ఈ బిల్లులను ఆమోదించగా 17 రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సవరణలకు తమ ఆమోదాన్ని తెలిపాయి.

73వ సవరణ ద్వారా షెడ్యూల్ 11, 74వ సవరణ ద్వారా షెడ్యూల్ 12ను రాజ్యాంగంలో చేర్చారు. షెడ్యూల్ 11 ద్వారా పంచాయతీరాజ్ సంస్థలకు 29 అంశాలపై అధికారాలను బదిలీ చేస్తే షెడ్యూల్ 12 ద్వారా పట్టణ, నగరపాలక సంస్థలకు 18 విషయాలపై అధికారాల బదిలీ జరిగింది. 1992లో ఆమోదించిన చట్టాలు 1993 నుంచి అమల్లోకి వచ్చాయి.

### 73వ రాజ్యాంగ సవరణ ముఖ్యాంశాలు

243వ అధికరణ నిర్వచనాలను తెలుపుతుంది. జిల్లా, గ్రామం, గ్రామసభ, పంచాయతీ, జనాభా, మాధ్యమిక స్థాయి మొదలైన అంశాలకు చెందిన నిర్వచనాలను గవర్నర్ నోటిఫికేషన్ ద్వారా తెలుపుతారు.

**243-ఎ:** గ్రామసభ గురించి తెలుపుతుంది. రాష్ట్ర శాసనసభ శాసనం

SAKSHI

ద్వారా నిబంధనల ప్రకారం వచ్చిన అధికారాలు, విధులను నిర్వర్తించవచ్చు. ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి నమూనాగా పేర్కొనే గ్రామసభ గ్రామపంచాయతీకి శాసనశాఖ వంటిదిగా పేర్కొనవచ్చు. గ్రామ ప్రజలైన ఓటర్లు అందరికీ ప్రాతినిధ్యం వహించే సంస్థ. గ్రామ పరిపాలనా ప్రాధాన్యాలను నిర్ణయించడంలో గ్రామసభ కీలకమైంది.

**243-బి:** స్థానిక సంస్థల వ్యవస్థాపనలో మూడంచెల విధానం ఉండాలని పేర్కొంటుంది.

ఎ) గ్రామపంచాయతీ

బి) బ్లాక్/ పంచాయతీ సమితి/ మండలవ్యవస్థ (మాధ్యమిక స్థాయి వ్యవస్థ)

సి) జిల్లా పరిషత్

- పైన పేర్కొన్న వ్యవస్థల్లో మౌలిక వ్యవస్థకు భంగం కలగకుండా మార్పులు చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుంది.
- 20 లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాల్లో మాధ్యమిక వ్యవస్థల ఏర్పాటు విషయంలో మినహాయింపు ఉంది.

**243-సి:** పంచాయతీరాజ్ సంస్థల నిర్మాణం గురించి తెలుపుతుంది. గ్రామపంచాయతీ ప్రెసిడెంటు, సభ్యులు, మాధ్యమిక స్థాయి అంటే మండల పరిషత్ సభ్యులు, జిల్లా పరిషత్ సభ్యులను ఓటర్లు ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకొంటారు. జిల్లా పరిషత్ చైర్మన్, మాధ్యమిక స్థాయి చైర్‌పర్సన్‌లను పరోక్ష పద్ధతి ద్వారా ఎన్నుకుంటారు.

- మూడు స్థాయిల్లోని సంస్థల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు సభ్యులుగా ఉంటారు.
- పై సంస్థల్లో మార్పులు రాష్ట్రాల శాసనసభలు శాసనాల ద్వారా చేసుకోవచ్చు.

**243-డి:** పంచాయతీరాజ్ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, స్త్రీలకు కల్పించిన రిజర్వేషన్‌ల గురించి పేర్కొంటుంది. ఆయా పంచాయతీల ప్రాంతాల్లోని జనాభా శాతం అనుసరించి రిజర్వేషన్లు కేటాయించాలి. వెనకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించడం ఆయా రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలను ఆధారం చేసుకొని ఉంటుంది. మన రాష్ట్రంలో బీసీలకు మొత్తం స్థానాల్లో 34% రిజర్వు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వ్ చేసిన స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లో కూడా అంటే మొత్తం స్థానాల్లో 1/3 వంతు స్థానాలను మహిళలకు రిజర్వ్ చేయాలని ఈ అధికరణ పేర్కొంటుంది.

## మాదిరి ప్రశ్నలు

**1. స్థానిక స్వపరిపాలనా సంస్థలకు, వాటికి సంబంధించిన 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాలు అన్వయించని రాష్ట్రాలు?** (గ్రూప్-1, 2004)

ఎ) గోవా, జమ్మూ-కాశ్మీర్, పాండిచ్చేరి

బి) ఢిల్లీ, గోవా, మిజోరాం, మేఘాలయ

సి) మేఘాలయ, ఢిల్లీ, నాగాలాండ్

డి) సిక్కిం, అస్సాం, మిజోరాం

**2. రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఎవరు నియమిస్తారు?** (గ్రూప్-1, 1999)

ఎ) కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ బి) ప్రధానమంత్రి

సి) రాష్ట్ర ప్రభుత్వం డి) భారత ఆర్థిక సంఘం

**3. కింది వాటిలో 73వ రాజ్యాంగ సవరణ చట్టంలోని పంచాయతీ రాజ్ లక్షణం కానిది?** (సివిల్స్-1997)

ఎ) 20 లక్షలకు పైగా జనాభా ఉన్న రాష్ట్రాలకు మూడంచెల వ్యవస్థ

బి) ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వారి జనాభాకు సమానంగా రిజర్వేషన్లు

సి)స్థానిక సంస్థలకు ఆర్థిక వనరులను ఒక కమిషన్ కేటాయిస్తుంది.

డి)స్థానిక సంస్థలకు ఎన్నికలను ఒక కమిషన్ నిర్ధారిస్తుంది.

**4. పంచాయతీరాజ్‌కు సంబంధించి కింది వాటిలో 73వ రాజ్యాంగ సవరణ ప్రతిపాదించనిది** (సివిల్స్ - 1997)

ఎ) వీటిలో 30 శాతం సీట్లు మహిళా అభ్యర్థులకు కేటాయించాలి

బి) వీటికి వనరుల కోసం రాష్ట్రాలు ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తాయి.

సి) ఈ సంస్థలకు ఎన్నికైనవారికి ఇద్దరికన్నా ఎక్కువ మంది పిల్లలుంటే పదవులు కోల్పోతారు.

డి) రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థను రద్దుచేస్తే 6 నెలల్లోగా ఎన్నికలు జరపాలి.

**5. ప్రజాస్వామ్యం, అభివృద్ధిపై పంచాయతీరాజ్ సంస్థల పునరుజ్జీవనానికి 1986లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం నియమించిన సంఘానికి అధ్యక్షుడు ఎవరు?** (గ్రూప్-2-2008)

ఎ) సర్కారియా బి) రాజమన్నార్

సి) జి.వి.కె.రావు డి) ఎల్.ఎం.సింఘ్వి

**6. 1992లో చేసిన 73వ రాజ్యాంగ సవరణ చట్ట లక్షణం కానిది?** (గ్రూప్-2, 2008)

ఎ) గ్రామసభ బి) రెండంచెల వ్యవస్థ

సి) రాష్ట్ర ఎన్నికల సంఘం

డి) స్త్రీలకు సీట్లను రిజర్వు చేయడం

**7. 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులో ఉన్న రాష్ట్రం?** (గ్రూప్-2, 2008)

ఎ) నాగాలాండ్ బి) ఒరిస్సా

సి) మేఘాలయ డి) మిజోరాం

**8. బ్లాక్‌స్థాయి అభివృద్ధి అధికారి (BDO) పోస్టును రద్దు చేయాలని సూచించిన కమిటి?**

ఎ) దంత్‌వాలా బి) హనుమంతరావు

సి) జి.వి.కె.రావు డి) ఎల్.ఎం.సింఘ్వి

**9. పంచాయతీరాజ్ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, స్త్రీలకు రిజర్వేషన్లు కల్పించే అధికరణ?**

SAKSHI

ఎ) 243 (d) బి) 243 (e)

సి) 243 (a) డి) 243 (f)

**సమాధానాలు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | సి | 2 | సి | 3 | బి | 4 | సి | 5 | డి |
| 6 | బి | 7 | బి | 8 | సి | | | | |

SAKSHI

# స్థానిక స్వపరిపాలన సంస్థలు

ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన స్థానిక స్వపరిపాలన సంస్థల అభివృద్ధి పరిణామ క్రమం నిర్మాణాత్మకంగా జరగలేదు. 1959లో ఏర్పాటు చేసిన పంచాయితీరాజ్ సంస్థల ప్రారంభ స్ఫూర్తితో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల ప్రాముఖ్యాన్ని గుర్తించాయే కానీ తగినన్ని నిధులు కేటాయించలేదు. అధికారాల బదిలీ జరగనందున స్థానిక సంస్థలు కేవలం అలంకారప్రాయంగా మారి పతనావస్థకు చేరుకున్నాయి. 1977లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం అశోక్ మెహతా అధ్యక్షతన ఓ కమిటీని నియమించి పంచాయితీరాజ్ సంస్థల అభివృద్ధి కోసం తగిన సూచనలు చేయాలని కోరింది. ఈ కమిటీ 1978, ఆగస్టులో 132 సూచనలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అంతేకాకుండా వీటి వల్ల కలిగిన ప్రయోజనాలను కూడా ఈ కమిటీ తెలిపింది.

### స్థానిక స్వపరిపాలనా సంస్థలు – ప్రయోజనాలు:

- రాజకీయంగా భారతదేశంలో ప్రజాస్వామ్య బీజాలు బలంగా నాటుకునేలా చేశాయి.
- సామాజికంగా, సాంస్కృతికంగా నూతన నాయకత్వాన్ని అందించడంలో విజయవం తమయ్యాయి.
- పరిపాలనా పరంగా ప్రజలకు భాగస్వామ్యాన్ని కల్పించాయి. అధికారులకు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేశాయి.
- అభివృద్ధిపై ప్రజల దృష్టిని కేంద్రీకరించడానికి తోడ్పడ్డాయి.
- పరిపాలన వికేంద్రీకరణ, రాజకీయ చైతన్యాన్ని ప్రజల్లో కల్పించడంలో స్థానిక స్వపరిపాలన సంస్థలు విజయం సాధించాయి.

స్థానిక స్వపరిపాలన సంస్థలు సఫలంకావాలంటే వాటికి తగిన అధికారాలు, తగినన్ని నిధులు కేటాయించాలని అశోక్ మెహతా కమిటీ పేర్కొంది. 1969 తర్వాత పతనావస్థకు చేరుకున్న పంచాయితీ రాజ్ వ్యవస్థ, 1978లో ఈ కమిటీ సూచనల అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవడంతో స్థానిక సంస్థల పునరుజ్జీవనం ప్రారంభమైందని చెప్పవచ్చు. స్థానిక సంస్థల్లో అనేక వ్యవస్థాగత మార్పులకు ఈ కమిటీ శ్రీకారం చుట్టింది.

### అశోక్ మెహతా కమిటీ సూచనలు:

- పంచాయితీ రాజ్ వ్యవస్థలో మూడంచెలకు బదులుగా రెండంచెల వ్యవస్థ ఏర్పాటు
- జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే జిల్లా పరిషత్ మొదటి యూనిట్‌గా పనిచేస్తుంది.
- మండల పరిషత్‌ల ఏర్పాటు. పంచాయితీ సమితులు రద్దుచేసి, వాటి స్థానంలో 15,000 నుంచి 20,000 జనాభా ఉన్న ప్రాంతాలను మండలాలుగా ఏర్పాటు.
- గ్రామ పంచాయితీలకు ప్రాధాన్యం లేకుండా వాటిని మండల వ్యవస్థలో సబ్ యూనిట్‌గా పరిగణించాలి.
- స్థానిక సంస్థల పదవీకాలాన్ని 5 నుంచి 4 ఏళ్లకు తగ్గింపు.
- అభివృద్ధి విషయంలో జిల్లాను యూనిట్‌గా పరిగణించి ప్రణాళిక వికేంద్రీకరణ చేస్తూ జిల్లా స్థాయిలో ప్రణాళికను నిర్మించాలి.
- స్థానిక సంస్థల్లో జరిగే ఎన్నికలు పార్టీ ప్రాతిపదికపై అంటే రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో జరగాలి. పార్టీ గుర్తులపైనే ఎన్నికలు నిర్వహించాలి.
- పంచాయితీరాజ్ సంస్థల నిర్వహణకు కావాల్సిన నిధులు, వనరుల లభ్యతకు వీలుగా పన్నులు విధించే అధికారాన్ని స్థానిక సంస్థలకు ఇవ్వాలి.
- సామాజిక, ఆర్థికాభివృద్ధి కోసం కేటాయించిన నిధులను ఖర్చు చేసిన విధానంపై సామాజిక తనిఖీ జరగాలి. శాసనసభ్యులతో కూడిన కమిటీ కూడా తనిఖీ చేయాలి.
- పంచాయితీరాజ్ సంస్థల పదవీకాలాన్ని తగ్గించడం గాని లేదా మధ్యలోనే రద్దు చేయడం కానీ చేయకూడదు.
- గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటుచేసే న్యాయపంచాయితీలను, పరిపాలన సంస్థల అభివృద్ధి సంస్థల నుంచి వేరుగా ఏర్పాటు చేయాలి.
- అన్నిరకాల అభివృద్ధి కార్యక్రమాలు జిల్లా పరిషత్‌ల ద్వారా నిర్వహించాలి.
- నియమబద్ధంగా ఎన్నికలు జరిపించాలి. ప్రజాప్రతినిధులకు పరిపాలనలో శిక్షణ ఇవ్వాలి.

అశోక్ మెహతా కమిటీ సూచనలను అనుసరించి జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని రూపొందించలేకపోయారు. అందుకు కారణం జనతా ప్రభుత్వం పతనం కావడం. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ

**ముఖ్యాంశాలు**

- 1959లో పంచాయితీ రాజ్ సంస్థలను ఏర్పాటు చేశారు.
- పంచాయితీ రాజ్ సంస్థల అభివృద్ధి కోసం తగిన సూచనలు చేయడానికి 1977లో అశోక్ మెహతా కమిటీ ఏర్పడింది.
- పంచాయితీ రాజ్ సంస్థల వలన ఒనగూడిన ప్రయోజనాలను అశోక్ మెహతా కమిటీ వివరించింది.
- 1978లో అశోక్ మెహతా కమిటీ సూచనల అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవడంతో స్థానిక సంస్థల పునరుజ్జీవనం ప్రారంభమైందని చెప్పవచ్చు.
- 1985లో ఏర్పాటుచేసిన జీవీకే రావు కమిటీ జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ కీలక పాత్ర పోషించాలని సూచించింది.
- జలగం వెంగళరావు కమిటీ జిల్లా స్థాయిలో సామాజిక న్యాయ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించింది.

SAKSHI

బెంగాల్ వంటి రాష్ట్రాలు మాత్రం ఈ కమిటీ సూచనల నేపథ్యంలో పంచాయితీరాజ్ వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టాయి.

1978లో ఏర్పాటు చేసిన దంత్‌వాలా కమిటీ బ్లాక్ స్థాయి ప్రణాళికల అభివృద్ధిపై నివేదిక సమర్పిస్తూ, ప్రణాళిక వికేంద్రీకరణ జరగాలని బ్లాక్ స్థాయిలో ప్రణాళికా రచన, అమలు, పునఃసమీక్ష చేసే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచించింది. భూ సంస్కరణల అమలుకు సమాజ వికాస ఏజెన్సీలు, పంచాయితీరాజ్ వ్యవస్థల అధ్యయన కమిటీ, పంచాయితీరాజ్ పంచవర్ష ప్రణాళిక వర్కింగ్ గ్రూప్ కమిటీలు సూచనలు చేశాయి. ఈ సూచనలే తర్వాత 1984లో సీహెచ్ హనుమంతరావు కమిటీ ఏర్పాటుకు కారణమయ్యాయి. ఈ కమిటీ ప్రభుత్వ పథకాల రచనలో జిల్లా ప్రణాళికా బోర్డ్ ఏర్పాటు చేసి దానికి కలెక్టర్ లేదా రాష్ట్ర మంత్రిని చైర్మన్‌గా నియమించాలని సూచించింది. ప్రణాళికా రచనలో జిల్లా స్థాయిని యూనిట్‌గా వికేంద్రీకరించాలని చేసిన సూచన మన రాష్ట్రంలో జిల్లా రివ్యూ కమిటీల ఏర్పాటుకు దారితీసిందని పేర్కొనవచ్చు.

1985లో ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన జీవీకే రావు కమిటీ జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ కీలకపాత్ర పోషించాలని సూచించింది. బ్లాక్ వ్యవస్థలో బీడీఓ (బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) పోస్టులు రద్దు చేయాలని, కలెక్టర్ అధికారాల్లో కొన్నింటిని జిల్లా అభివృద్ధి అధికారికి బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. స్థానిక సంస్థలకు నియమబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని పేర్కొంది. జలగం వెంగళరావు కమిటీ జిల్లా పరిషత్‌ల్లో సామాజిక న్యాయ కమిటీలను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. విధాన నిర్ణయాల్లో భాగస్వామ్యం, పరిపాలనలో భాగస్వామ్యం పెంపొందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థలు మన దేశంలో ఎన్నో విజయాలను సాధించాయి. 1978 నుంచి మన దేశంలో స్థానిక సంస్థలకు నియమబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్న రాష్ట్రం పశ్చిమబెంగాల్. స్థానిక సంస్థల్లో పనిచేసే ప్రతినిధులు తమ విధులను సక్రమంగా నిర్వహించని సందర్భంలో వారిని రీకాల్ అంటే మధ్యలోనే పదవి నుంచి తొలగించే పద్ధతిని ప్రవేశపెట్టాలని మహాత్మాగాంధీ సూచించారు. స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని ఇస్తేనే వాటి నిర్వహణ సక్రమంగా ఉంటుందని మేధావుల భావన.

## మాదిరి ప్రశ్నలు

1. పంచాయితీరాజ్‌పై అశోక్ మెహతా కమిటీని నియమించినపుడు భారత ప్రధానమంత్రి ఎవరు? (గ్రూప్-2, 2008)
   - ఎ) ఇందిరాగాంధీ
   - బి) మొరార్జీ దేశాయ్
   - సి) చరణ్‌సింగ్
   - డి) వీపీ సింగ్
2. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక స్వపరిపాలన సంస్థలు ఏ కమిటీ సూచనలను అనుసరించి ఏర్పాటు చేశారు? (గ్రూప్-2, 1991)
   - ఎ) అశోక్ మెహతా
   - బి) నరసింహం
   - సి) బల్వంత్‌రాయ్ మెహతా
   - డి) బీపీఆర్ విఠల్
3. ఆదేశ సూత్రాల్లో పంచాయితీరాజ్ వ్యవస్థ గురించి తెలిపే నిబంధన? (గ్రూప్-2,1987)
   - ఎ) 40
   - బి) 42
   - సి) 44
   - డి) 45
4. జిల్లా పరిషత్‌లో సామాజిక న్యాయ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించిన కమిటీ?
   - ఎ) వెంగళరావు
   - బి) నరసింహం
   - సి) బీపీఆర్ విఠల్
   - డి) డీకే సమరసింహారెడ్డి
5. అశోక్ మెహతా కమిటీ స్థానిక సంస్థల పదవీకాలాన్ని ఎన్ని ఏళ్లుగా ఉండాలని పేర్కొంది?
   - ఎ) 5
   - బి) 4
   - సి) 3
   - డి) 6
6. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ ప్రాతిపదికపై నిర్వహించాలని సూచించిన కమిటీ?
   - ఎ) బల్వంత్‌రాయ్ మెహతా
   - బి) అశోక్ మెహతా
   - సి) జీవీకే రావు
   - డి) ఎల్ఎం సింఘ్వి
7. ఒక కాలేజీ విద్యార్థి మున్సిపల్ కౌన్సిల్‌కు పోటీ చేయాలంటే ఏది అత్యంత ఆవశ్యకమైన అర్హత? (సివిల్స్ ప్రిలిమ్స్, 2000)
   - ఎ) కళాశాల ప్రిన్సిపల్ నుంచి అనుమతి
   - బి) రాజకీయ పార్టీలో సభ్యుడై ఉండాలి
   - సి) అతని పేరు ఓటర్ల జాబితాలో తప్పనిసరి
   - డి) రాజ్యాంగం పట్ల గౌరవంతోఉంటానని ప్రమాణం చేయాలి
8. అశోక్ మెహతా కమిటీ సిఫార్సుల్లో ముఖ్యమైనవి?
   - ఎ)న్యాయ పంచాయితీలను అభివృద్ధి సంస్థల నుంచి వేరు చేయాలి
   - బి)గ్రామ పంచాయితీలను అభివృద్ధిలో ప్రాతిపదికగా తీసుకోవాలి
   - సి) ఎస్సీ, ఎస్టీలకు కొన్ని సీట్లు రిజర్వ్ చేయాలి
   - డి) ప్రణాళికల్లో గ్రామ పంచాయితీలకు స్థానం కల్పించాలి
9. భారతదేశంలో గ్రామ పరిపాలన విషయంలో సరికానిది? (సివిల్స్-1995)
   - ఎ) భారత రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలు అనేవి మన సమాఖ్య వ్యవస్థలో స్వతంత్రమైనవి కావు
   - బి) స్థానిక సంస్థల్లో 30 శాతం స్థానాలు స్త్రీలకు కేటాయించారు
   - సి) స్థానిక సంస్థలకు నిధులను ఒక కమిషన్ అందిస్తుంది
   - డి) స్థానిక సంస్థల ఎన్నికలను కమిషన్ నిర్ణయిస్తుంది

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1 బి | 2 సి | 3 ఎ | 4 ఎ | 5 బి |
| 6 బి | 7 సి | 8 ఎ | 9 బి | |

SAKSHI

# పట్టణ స్థానిక స్వపరిపాలనా ప్రభుత్వం

**ఆధునికీకరణ, పారిశ్రామికీకరణలు భారతదేశాన్ని పూర్తిస్థాయిలో పట్టణీకరణ దిశగా తీసుకెళ్లలేదు. 19వ శతాబ్దం ప్రారంభంలో కేవలం మూడు శాతం ప్రజలే పట్టణ వాసులు. అది 20వ శతాబ్దం ప్రారంభానికి 10% చేరుకుంది. 2001 జనాభా లెక్కల ప్రకారం 27.78% (285.4 మిలియన్లు) మాత్రమే పట్టణాల్లో నివసిస్తున్నారు. దేశవ్యాప్తంగా 4 వేలకు పైగా నగరాలు, పట్టణాలలో ప్రజలు నివసిస్తున్నారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయత్‌లు, కంటోన్మెంట్ బోర్డులు, పారిశ్రామిక పట్టణాలు** (Townships) **పట్టణ వాసుల స్థానికావసరాలను తీరుస్తున్నాయి.**

ఆధునిక పట్టణ స్థానిక సంస్థలు బ్రిటిషర్ల సృష్టి అని చెప్పవచ్చు. 1687లో ఈస్టిండియా కంపెనీ మద్రాసు పట్టణానికి భారతదేశ చరిత్రలో మొదటిసారిగా కార్పొరేషన్ హోదా కల్పించింది. పన్నుల భారం భయంతో స్థానికులు వ్యతిరేకించడంతో 'ఆ హోదా'ను రద్దు చేశారు. 1793 చార్టరు చట్టం పురపాలనకు చట్టబద్ధత కల్పించింది. 1870 మేయో తీర్మానం, 1882 రిప్పన్ తీర్మానం, 1909 రాయల్ కమిషన్, 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు స్థానిక స్వపరిపాలన పురోభివృద్ధికి దోహదం చేశాయి. స్వాతంత్ర్యానంతరం కింద పేర్కొన్న నిపుణుల కమిటీలను కేంద్ర ప్రభుత్వం నియమించింది.

- లోకల్ ఫైనాన్స్ ఎంక్వైరీ కమిటీ (1951)
- టాక్సేషన్ ఎంక్వైరీ కమిషన్ (1954)
- రూరల్-అర్బన్ రిలేషన్‌షిప్ కమిటీ (1966)
- నేషనల్ కమిషన్ ఆన్ అర్బనైజేషన్ (1985)

## 74వ రాజ్యాంగ సవరణ చట్టం

ఈ చట్టం 1-6-1993 నుంచి అమల్లోకి వచ్చింది. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఈ రాజ్యాంగ సవరణ చట్టానికనుగుణంగా చట్టాలను రూపొందించుకున్నాయి. 243పి నుంచి 243జడ్‌జి వరకు ఉన్న ప్రకరణలు పట్టణ స్థానిక ప్రభుత్వాలకు సంబంధించినవి.

## నగర పంచాయత్

దేశవ్యాప్తంగా 5,000-20,000 జనాభా కలిగిన ప్రాంతాలలో నగర పంచాయత్ ఏర్పాటు చేయవచ్చు. ఎన్నికల కోసం నగర పంచాయత్‌ను కొన్ని వార్డులుగా విభజించి, ఒక్కొక్క వార్డు నుంచి ఒక అభ్యర్థిని ఆ వార్డులో నివసించే ఓటర్లు ఐదేళ్ల పదవీ కాలానికి ఎన్నుకుంటారు. అధ్యక్షుని ఎన్నిక సంబంధిత రాష్ట్ర/కేంద్రపాలిత శాసనసభ చట్టం ద్వారా జరుగుతుంది. 33 శాతం స్థానాలు మహిళలకు, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పిస్తారు. చట్టం రూపొందించినట్లయితే వెనుకబడిన తరగతులకు కూడా కొన్ని స్థానాలు కేటాయిస్తారు.

### నగర పంచాయత్ ప్రధాన ఆదాయ మార్గాలు

- చట్టపరిధిలో విధించి, వసూలు చేసే పన్నులు
- వాణిజ్య కార్యకలాపాల ద్వారా లభించే ఆదాయం
- రాష్ట్ర ఆర్థిక సంఘ సిఫార్సు మేరకు రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసిన పన్నుల్లో వాటా
- రాష్ట్ర ఆర్థిక సంఘ సిఫార్సు మేరకు రాష్ట్ర సంఘటిత నిధి నుంచి గ్రాంట్స్-ఇన్-ఎయిడ్
- ఇతర ఆదాయ మార్గాలు

### ముఖ్య విధులు

- ఆర్థిక ప్రగతి, సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక రూపకల్పన
- 12వ షెడ్యూలులో పొందుపరచిన 18 అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికల అమలు.

  సాధారణంగా నగర పంచాయత్‌లు - పారిశుధ్యం, నీటి సరఫరా, జనన, మరణాల లెక్కల నిర్వహణ, మార్కెట్ల నిర్వహణ, ప్రాథమిక విద్య, శ్మశాన వాటికల నిర్వహణ, రోడ్లు, వీధి దీపాల ఏర్పాటు మొదలైన విధులను నిర్వహిస్తాయి.

## మున్సిపల్ కౌన్సిల్

20,001-3,00,000 జనాభా కలిగిన ప్రాంతాలలో మున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటు చేయవచ్చు. వివిధ వార్డుల నుంచి ఎన్నికైన సభ్యులతో పాటు, ఆ ప్రాంతం నుంచి ఎన్నికైన లేదా ఓటర్లుగా నమోదైన ఎంఎల్ఏ, ఎంఎల్‌సి, ఎంపీలు పదవీరీత్యా సభ్యత్వాన్ని పొందుతారు. నగర పాలనలో అనుభవమున్నవారిని (ఆల్డర్‌మన్) కో-ఆప్ట్ చేసుకోవచ్చు. మహిళలకు, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రిజర్వేషన్ ద్వారా ప్రాతినిధ్యం లభిస్తుంది. వెనుకబడిన తరగతుల కోసం చట్టాన్ని రూపొందిస్తే.. వారికి కూడా రిజర్వేషన్ లభిస్తుంది. అధ్యక్షుని ఎన్నిక సంబంధింత రాష్ట్ర లేదా కేంద్రపాలిత శాసనసభ చేసిన చట్టం మేరకు జరుగుతుంది. దీని ఆదాయ మార్గాలు, విధులు నగర పంచాయత్‌ను పోలి ఉంటాయి. అయితే జనాభాను బట్టి ఆదాయం కూడా పెరుగుతుంది. అందువల్ల భారీ ఎత్తున ఖర్చు, విధుల నిర్వహణ జరుగుతుంది.

SAKSHI

## మున్సిపల్ కార్పొరేషన్

3,00,000 లకు పైగా జనాభా ఉన్న నగర ప్రాంతాలకు కార్పొరేషన్ హోదా లభిస్తుంది. ఇందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి అవసరం. ఎన్నికల కోసం.. నగరాన్ని కొన్ని వార్డులుగా విభజించి, ఒక్కొక్క వార్డు నుంచి ఒక కార్పొరేటర్‌ను ఆయా వార్డుల్లోని ఓటర్లు ఎన్నుకుంటారు. రిజర్వేషన్ సూత్రం వర్తిస్తుంది. ఎన్నికైన వారితో పాటు, ఆ ప్రాంతం నుంచి ఎన్నికైన లేదా ఓటర్లుగా నమోదైన ఎంఎల్ఏ, ఎంఎల్‌సి, ఎంపీలు పదవీరీత్యా సభ్యత్వాన్ని పొందుతారు. నగరపాలనలో అనుభవ మున్నవారిని కో-ఆప్ట్ చేసుకోవచ్చు. మేయర్ ఎన్నిక శాసనసభ రూపొందించిన చట్టం మేరకు జరుగుతుంది. మూడు లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాలలో వార్డ్ కమిటీలు ఏర్పాటు చేయవచ్చు. ఒకటి లేక అంతకంటే ఎక్కువ వార్డులకు కలిపి ఈ కమిటీ ఏర్పాటవుతుంది. వార్డుల కార్పొరేటర్లు లేదా ప్రతినిధులు దీనిలో సభ్యులు. వీరిలో ఒకరు అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. ఈ కమిటీలు ఏర్పాటు చేయడంలో ముఖ్య ఉద్దేశం నగర పాలనను వికేంద్రీకరించడమే.

కార్పొరేషన్ ఆదాయ మార్గాలు, విధులు మున్సిపల్ కౌన్సిళ్లను పోలి ఉంటాయి. అయితే ఇవి భారీ ఎత్తున ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, కేంద్ర ప్రభుత్వ పట్టణ మంత్రిత్వ శాఖ కూడా వనరులను సమకూరుస్తుంది. మెట్రోపాలిటన్ పట్టణాలైన ముంబయి, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై లాంటి వాటికి అంతర్జాతీయ సంస్థల నుంచి కూడా నిధులు లభిస్తాయి. పట్టణ స్థానిక ప్రభుత్వాల ఎన్నికల బాధ్యత రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ది. ఆర్థిక వనరుల బదలాయింపు రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో అయిదు నగర పంచాయత్‌లు, 117 మున్సిపాల్టీలు, 14 మున్సిపల్ కార్పొరేషన్‌లున్నాయి. 2007లో గ్రేటర్ హైదరాబాద్ సంస్థ ఏర్పాటైంది. 1994 ఆంధ్రప్రదేశ్ మున్సిపాల్టీల చట్టం రాష్ట్రవ్యాప్తంగా పట్టణ స్థానిక ప్రభుత్వాలకు వర్తిస్తుంది. గ్రేటర్ హైదరాబాద్‌కు ఈ చట్టం వర్తించదు.

## కంటోన్మెంట్ బోర్డులు

జాతీయ భద్రత దృష్ట్యా సైనిక బలగాలను దేశంలో వివిధ ప్రాంతాలలో ఉంచుతారు. వీటికి మున్సిపల్ సేవలనందించడానికి ఏర్పాటైన వ్యవస్థ కంటోన్మెంట్ బోర్డు. 1924 కంటోన్మెంట్ బోర్డు చట్టం ప్రకారం ఇవి ఏర్పడ్డాయి. ప్రస్తుతం 61 కంటోన్మెంట్ బోర్డులు పనిచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సికింద్రాబాద్‌లో 'ఏ' తరగతి హోదా కలిగిన కంటోన్మెంట్ బోర్డు ఉంది. ఇందులో సభ్యుల్లో సగంమందిని ఆ ప్రాంత ఓటర్లు ఎన్నుకుంటారు. మిగిలిన వారిని ఆ సైనిక స్థావర ప్రధానాధికారి నామినేట్ చేస్తారు. ఆ అధికారి పదవీరీత్యా అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. ఎన్నికైన ప్రతినిధుల నుంచి ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. రక్షణశాఖకు చెందిన అధికారి కమిషనర్‌గా వ్యవహరిస్తారు. పన్నుల రూపంలో వచ్చే ఆదాయంతో పాటు, టోల్ టాక్స్, రక్షణశాఖ అందించే ధన సహాయం ఇతర ఆదాయ మార్గాలు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ధన సహాయముండదు. పాలనాపరంగా రక్షణశాఖ నియంత్రణలో పనిచేస్తాయి.

## రెండవ పాలనా సంస్కరణల సంఘం సిఫార్సులు

1) 234 డబ్ల్యు ప్రకరణను అనుసరించి 12వ షెడ్యూలులో ప్రస్తావించిన 18 అంశాలను పట్టణ స్థానిక ప్రభుత్వాలకు బదిలీ చేయాలి.
2) ప్రతి రాష్ట్రానికి స్థానిక ప్రభుత్వాల ప్రతినిధులతో కూడిన విధాన పరిషత్ ఏర్పాటు చేయాలి.
3) ఎంఎల్ఏ, ఎంఎల్‌సీ, ఎంపీలకు స్థానిక ప్రభుత్వాలలో సభ్యత్వం రద్దుచేయాలి.
4) రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షుడుగా, విధానసభ స్పీకర్, ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా ఉన్న కమిటీ సిఫార్సుల మేరకు ఎన్నికల కమిషనర్‌ను నియమించాలి.

5) **రిజర్వేషన్ పద్ధతి ద్వారా ఆశించిన ఫలితాలు చేకూరాలంటే:**

ఎ) ఏకసభ్య నియోజక వర్గాలను కనీసం రెండు పర్యాయాలు రిజర్వేషన్ కొనసాగించాలి. లేదా బహుసభ్య నియోజక వర్గాలు ఏర్పాటు చేయాలి. వీటిలో కొన్నిటిని రిజర్వు చేయాలి.

6) 12వ షెడ్యూలులో:
   - ఎ) పాఠశాల స్థాయి విద్య
   - బి) ప్రజారోగ్యం
   - సి) ట్రాఫిక్, శాంతి భద్రతల నిర్వహణ
   - డి) పట్టణ పరిసరాల యాజమాన్యం
   - ఇ) భూమి, దాని రిజిస్ట్రేషన్ అనే ఐదు అంశాలు చేర్చాలి.
7) పారదర్శకత కోసం జిల్లాస్థాయిలో తనిఖీ కమిటీలు ఏర్పాటు చేయాలి.
8) రాష్ట్ర శాసనసభలో స్థానిక ప్రభుత్వాల విషయాలు పరిశీలించడానికి ప్రత్యేక స్థాయీ సంఘం ఏర్పాటు చేయాలి.
9) కొన్ని జిల్లాలను కలిపి అంబుడ్స్‌మెన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. మెట్రోపాలిటన్ పట్టణాలకు ప్రత్యేక అంబుడ్స్ మెన్‌ను నియమించాలి.
10) రాష్ట్ర ప్రభుత్వాలకు స్థానిక ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను రద్దుచేసే అధికారం ఉండకూడదు. అలాగే స్థానిక ప్రభుత్వ ప్రతినిధుల మీద చర్యతీసుకునే అధికారాన్ని రద్దు చేయాలి. స్థానిక అంబుడ్స్‌మెన్‌కు ఫిర్యాదు చేస్తే, దానిని లోకాయుక్త ద్వారా గవర్నర్‌కు నివేదించాలి.
11) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే గ్రాంటులకు ఎలాంటి షరతులు విధించకూడదు.
12) మున్సిపల్, కౌన్సిల్, మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో.. కౌన్సిల్ లేదా కార్పొరేషన్, వార్డు కమిటీ, ప్రాంతీయ కమిటీ అనే మూడంచెల పద్ధతిని ప్రవేశపెట్టాలి.
13) మేయర్ లేదా ఛైర్మన్‌ను ప్రత్యక్షంగా ఎన్నుకోవాలి.

SAKSHI

14)నగరాలలో మెట్రోపాలిటన్ పోలీస్ అథారిటీ ఏర్పాటు చేయాలి.

## నమూనా ప్రశ్నలు

1. భారతదేశంలో ఆధునిక కాలంలో మొదటిసారిగా కార్పొరేషన్ హోదా పొందిన పట్టణం
   ఎ) మద్రాసు బి) కలకత్తా
   సి) ముంబయి డి) ఢిల్లీ
2. 1906-1909 వికేంద్రీకరణకు సంబంధించి ఏర్పాటు చేసిన రాయల్ కమిషన్ సిఫార్సులలో ఒకటి
   ఎ) పట్టణ కమిటీల ఏర్పాటు
   బి) మున్సిపాలిటీలకు పన్నులు విధించే అధికారం
   సి) కలకత్తా పట్టణానికి కార్పొరేషన్ హోదా
   డి) జిల్లా బోర్డుల ఏర్పాటు
3. నేషనల్ కమిషన్ ఆన్ అర్బనైజేషన్ అధ్యక్షులు
   ఎ) ఎ.పి.జైన్ బి) పి.కె.వాటల్
   సి) జాన్‌మత్తై డి) చార్లెస్ కొరియా
4. ఏ రాజ్యాంగ ప్రకరణ మేరకు స్థానిక ప్రభుత్వాల కేంద్రమండలి ఏర్పాటైంది?
   ఎ) 163 బి) 164 సి) 263 డి) 264
5. వార్డు కమిటీలను ఏ రాజ్యాంగ ప్రకరణ మేరకు ఏర్పాటు చేయవచ్చు?
   ఎ) 243పి బి) 243క్యూ
   సి) 243ఆర్ డి) 243ఎస్
6. 74వ రాజ్యాంగ సవరణ చట్టం ఏ ప్రకరణ ప్రకారం కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తిస్తుంది?
   ఎ) 243జడ్‌బి బి) 243జడ్‌సి
   సి) 243జడ్‌డి డి) 243జడ్‌ఇ
7. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి మున్సిపాలిటీ?
   ఎ) భీమునిపట్నం బి) సూరత్
   సి) విశాఖపట్టణం డి) కడప
8. హైదరాబాద్ పట్టణం ఎప్పుడు ఏర్పాటైంది?
   ఎ) 1920 బి) 1942 సి) 1934 డి) 1589
9. మున్సిపల్ పాలనకు మొదటి సారిగా చట్టపరమైన హోదా ఎప్పుడు కల్పించారు.
   ఎ) 1687 బి) 1793 సి) 1870 డి) 1882
10. భారతదేశంలోమొట్టమొదటి పట్టణ అభివృద్ధి సంస్థ (Urban Development Authority)
    ఎ) ముంబయి బి) చెన్నై
    సి) ఢిల్లీ డి) కోల్‌కత్తా

## సమాధానాలు

1) ఎ 2) బి 3) డి 4) సి 5) డి 6) ఎ
7) ఎ 8) డి 9) బి 10) సి

SAKSHI

# సమాజ వికాస్ ప్రయోగం

స్థానిక ప్రభుత్వాలు రెండు విధాలు - 1. గ్రామీణ స్థానిక ప్రభుత్వం, 2. పట్టణ స్థానిక ప్రభుత్వం. గ్రామీణ స్థానిక ప్రభుత్వాన్ని రెండు భాగాలుగా విభజించవచ్చు. 1. స్వాతంత్ర్య పూర్వపు స్థానిక ప్రభుత్వం, 2. స్వాతంత్ర్యం తర్వాత స్థానిక ప్రభుత్వం. స్వాతంత్ర్య పూర్వం స్థానిక ప్రభుత్వాన్ని మూడు విధాలుగా చెప్పొచ్చు - 1. ప్రాచీన యుగం, 2. మధ్య యుగం, 3. ఆధునిక యుగం.

ప్రాచీన యుగంలో గ్రామవ్యవస్థ పంచాయత్‌తో అభివృద్ధి చెందింది. పంచాయత్ అనేది పాంచ్, ఆయత్ అనే రెండు పదాల కలయిక. పాంచ్ అంటే ఐదుగురు ఆయత్ అంటే ప్రజలు. ఐదుగురితో పాలించడం అని అర్థం. వేదకాలంలో గ్రామవ్యవస్థ రెండు భాగాలుగా ఉండేది. అవి ఘోష, గ్రామ. గ్రామం కంటే చిన్న వ్యవస్థ ఘోష. అధికారులు, పంచాయత్ సభ్యుల ద్వారా పాలన జరిగేది. గ్రామీణి (కరణం) అనే అధికారిని రాజు నియమించేవాడు. మౌర్యుల కాలంలో గ్రామ వృద్ధను రాజు నియమించేవాడు.

మధ్యయుగం కాలంలో భారతదేశాన్ని ముస్లిం రాజులు, మహారాష్ట్రులు పాలించారు. ముస్లిం కాలంలో పంచాయత్ వ్యవస్థ అభివృద్ధి చెందలేదు. మహారాష్ట్రుల కాలంలో శివాజీ పంచాయత్ వ్యవస్థను పునరుద్ధరించారు. ఆధునిక కాలంలో కొంతమేర గ్రామంలో పంచాయిత్ వ్యవస్థ మెరుగుపడింది. 1870 సంవత్సరంలో లార్డ్ మేయో స్థానిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాడు. అందువల్లనే ఆయన స్థానిక ప్రభుత్వ పితామహుడుగా పేరొందాడు.

## మేయో సిఫార్సులు

- ఆరోగ్యం, విద్య, జైలు, రిజిస్ట్రేషన్, పోలీస్, రోడ్లు మొదలైనవి కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలి.
- రాష్ట్రాలకు గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ ఇవ్వాలి.
- అధికారులు-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం ఉండాలి. పాలనలో మంచి అభివృద్ధిని పెంపొందించాలి.
- స్థానికుల ప్రోత్సాహం, పర్యవేక్షణ, జాగరూకత ఉండాలి.
- విద్య, ఆరోగ్యం స్థానిక పనులను నిర్వహించటంలో నిధులు అవసరం.

ఈ తీర్మానం వల్ల సెంట్రల్ ప్రావిన్స్‌లోను, నార్త్ వెస్ట్ ఫ్రాంటీరీయన్ ప్రావిన్స్‌లోను ఎన్నికలు జరిగాయి. పన్నులను విధించటం, వసూలు చేయటం కష్టతరమైంది. బొంబాయిలో లోకల్ ఫండ్ చట్టం ఏర్పాటైంది.

## రిప్పన్ సిఫార్సులు..

లార్డ్ రిప్పన్ 1882, మే 18న స్వపరిపాలనను అభివృద్ధి చేయడానికి కొన్ని సిఫార్సులు చేశాడు.

- స్థానిక బోర్డులను దేశమంతటా విస్తరించాలి. బోర్డుల పరిధి చిన్నదిగా ఉండాలి.
- అనధికారుల సంఖ్య ఎక్కువగా ఉండాలి. అధికారులు 1/3 వంతు కంటే ఎక్కువగా ఉండరాదు.
- స్థానిక బోర్డు సభ్యులకు ఎన్నికలు జరపాలి.
- బోర్డులకు వనరుల నిర్వహణలో ప్రాధాన్యం కల్పించాలి.
- స్థానిక పనులను పర్యవేక్షించడానికి, బిల్డింగ్‌లను నిర్మించడానికి, నిర్వహించడానికి జిల్లా ఇంజినీర్ ఉండాలి.
- చైర్మన్ అధ్యక్షుడిగా ఉండాలి.
- అనధికారులకు పత్రాలుండాలి.
- స్థానిక సంస్థలపై పర్యవేక్షణ, నియంత్రణ ఉండాలి.
- స్థానిక సంస్థలలో ఎన్నిక విధానం ఉండాలి.

స్థానిక వ్యవస్థలు 1882-1905 మధ్యకాలంలో పెద్దగా అభివృద్ధికి నోచుకోలేదు. స్థానిక బోర్డులు జిల్లా అధికారుల నియంత్రణలో ఉండటం, అనధికారుల ప్రోత్సాహం అంతగా లేకపోవటం, ఆర్థిక సమస్యలను ఎదుర్కోవటంలో సమస్యలు ఏర్పడటం మొదలైన కారణాల వల్ల అభివృద్ధి చెందలేదు.

## అధికార వికేంద్రీకరణ..

1907లో బ్రిటిష్ ప్రభుత్వం లార్డ్ హార్డింగ్ కాలంలో గ్రామ వ్యవస్థను అభివృద్ధిపరచటానికి రాయల్ కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్‌కు అధ్యక్షుడు చార్లెస్ హాబ్ హౌజ్. ఈ కమిషన్ 1909లో తన నివేదికను సమర్పించింది. జనాభాను బట్టి మున్సిపాలిటీల ఏర్పాటు, అధికార వికేంద్రీకరణ ఇందులోని ప్రధాన అంశాలు. ఈ కాలంలోనూ పంచాయత్ సంస్థలు అంతగా మెరుగుపడలేదు. 1915లో భారత ప్రభుత్వ తీర్మానం ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచటానికి సిఫార్సులు చేసింది. కానీ వాటివల్ల కూడా అంతగా ఫలితం లేకపోయింది. 1918లో గ్రామాభివృద్ధి కోసం మరొక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఆ తీర్మానం సిఫార్సులు...

- పంచాయితీలను పునరుద్ధరించాలి.
- స్థానిక సంస్థలలో ఎన్నికైన అనధికారులకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించాలి.
- ప్రెసిడెంట్‌ను ప్రజలే ఎన్నుకోవాలి.
- స్థానిక సంస్థలకు పన్నులను విధించే అధికారముండాలి.
- రాజకీయ విద్యా విధానాలను అభివృద్ధి చేయాలి
- ప్రజల్లో గ్రామవ్యవస్థ పట్ల ఉత్సాహాన్ని నింపాలి
- ముఖ్య కార్యనిర్వహణాధికారి కార్యాలయాన్ని నియంత్రించాలి.

SAKSHI

1919 చట్టం ప్రకారం స్థానిక సంస్థలు బదిలీ అంశంగా ఏర్పాటైంది. 1935 చట్టం స్థానిక సంస్థలను కొంతవరకు అభివృద్ధి చేసింది. రెండో ప్రపంచ యుద్ధం వల్ల స్థానిక సంస్థలు అభివృద్ధికి నోచుకోలేదు. బ్రిటిష్, రిటైర్డ్ ఆంగ్ల అధికారులైన హెన్రీ మెట్‌కాఫ్, హెన్రీ మైన్ వంటి వారు గ్రామ వ్యవస్థ ఏర్పాటుకు కృషిచేశారు. 1946లో టంగుటూరి ప్రకాశం పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు దగ్గరలోని గోపన్నపాలెంలో ఫిర్కా అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టారు.

స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగంలోని 40వ ప్రకరణలో.. ప్రతి గ్రామంలో పంచాయత్ వ్యవస్థను ఏర్పాటుచేయాలని పొందుపరిచారు. 246 ప్రకరణ ప్రకారం రాష్ట్ర శాసనసభలకు వీటిపై చట్టాన్ని తయారుచేసే అధికారమిచ్చారు. ఫోర్డ్ ఫౌండేషన్ (1948), సమాజ వికాస్ ప్రయోగం (1952), జాతీయ విస్తరణ సర్వీసు (1953)వంటి వివిధ కమిటీల ద్వారా గ్రామాభివృద్ధికి కార్యక్రమాలను చేపట్టారు.

## సమాజ్ వికాస్ ప్రయోగం (1952):

ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచటానికి, పేదరికాన్ని నిర్మూలించటానికి, సామాజిక పరిస్థితులను మెరుగుపరచటానికి, భారత ప్రభుత్వం మొదటి పంచవర్ష ప్రణాళికలో అంతర్భాగంగా సమాజ్ వికాస్ ప్రయోగాన్ని అక్టోబర్ 2, 1952న ఏర్పాటు చేసింది. గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటం దీని ముఖ్యోద్దేశం.

**నిర్మాణం:** ఈ ప్రయోగంలో మానవ వనరుల పరస్పర సహకారం ద్వారా అభివృద్ధిని సాధించటానికి గ్రామాన్ని ప్రాతిపదికగా తీసుకున్నారు. కొన్ని గ్రామాలను కలిపి బ్లాకులుగా విభజించారు. దీనిని బట్టి మూడు స్థాయిల్లో-గ్రామ, బ్లాకు, జిల్లాలుగా అభివృద్ధి కార్యక్రమాల కోసం యంత్రాంగమే ర్పడింది. దేశంలో మొత్తం 5011 సమాజ్ వికాస్ బ్లాకులను ఏర్పరచారు. ప్రతి బ్లాకులోను సమాజ్ వికాస్ ప్రాజెక్టును చేపట్టారు.

బ్లాక్ నియంత్రణకు బ్లాకు డెవలప్‌మెంట్ అధికారిని నియమించారు. ఈ అధికారికి సాయపడటానికి వ్యవసాయం, పశుగణాభివృద్ధి, పరిశ్రమలు, సామాజిక విద్య, సహకారం, ప్రభుత్వ పనులకు విస్తరణాధికారులుంటారు.

**విధులు :**

- గ్రామాల్లో బావులను తవ్వించటం
- గ్రామాల్లో చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేయటం
- ప్రాథమిక పాఠశాలలను నిర్మించటం, నిర్వహించటం
- భూసార పరిరక్షణను పెంపొందించటం
- కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి చేయటం
- గ్రామంలో శ్రమదానాన్ని ఏర్పాటుచేసి అందరిని భాగస్వాములుగా చేయటం

ఈ ప్రయోగం సిటిజన్-పాలన కలయిక వల్ల అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామస్థాయిలో అవినీతి పెరగటం, అధికార దుర్వినియోగం, రాజకీయ పార్టీల జోక్యం పెరగటం, ప్రజలు కార్యక్రమాల అమలుకు దూరంగా ఉండటం ఇందుకు ప్రధాన కారణాలు.

1953లో గ్రామ వ్యవస్థను అభివృద్ధి పరచాలనే ఉద్దేశంతో జాతీయ విస్తరణ పథకాన్ని ప్రవేశపెట్టారు.

## ప్రాక్టీస్ ప్రశ్నలు...

1. గ్రామీణి అంటే?
   ఎ) ఎర్ర బస్సు  బి) పచ్చ బస్సు
   సి) అధికారి  డి) అనధికారి
2. ఏ కాలంలో గ్రామ వ్యవస్థ మరింతగా అభివృద్ధి చెందింది?
   ఎ) ఆధునిక యుగం  బి) మధ్యయుగం
   సి) ప్రాచీన యుగం  డి) చేర కాలం
3. మధ్యయుగంలో ఎవరి కాలంలో పంచాయత్ వ్యవస్థను పునరుద్ధరించారు?
   ఎ) మొగలుల కాలం  బి) ముస్లిం కాలం
   సి) చోళుల కాలం  డి) మహారాష్ట్రుల కాలం
4. స్థానిక ప్రభుత్వ పితామహుడు?
   ఎ) లార్డ్ కర్జన్  బి) లార్డ్ మేయో
   సి) లార్డ్ రిప్పన్  డి) లార్డ్ కానింగ్
5. స్థానిక స్వపరిపాలన పితామహుడుగా పేరొందిన వ్యక్తి?
   ఎ) లార్డ్ మేయో  బి) లార్డ్ రిప్పన్
   సి) లార్డ్ కర్జన్  డి) లార్డ్ కానింగ్
6. రాయల్ కమిషన్ అధ్యక్షుడు?
   ఎ) హెన్రీ మైనీ  బి) హెన్రీ మెట్‌కాఫ్
   సి) హెన్రీ చార్లెస్  డి) చార్లెస్ హాబ్ హౌజ్
7. ఏ చట్టం ప్రకారం 'స్థానిక సంస్థలు' బదిలీ అంశంగా ఏర్పాటైంది?
   ఎ) 1909 చట్టం  బి) 1919 చట్టం
   సి) 1935 చట్టం  డి) 1892 చట్టం
8. సమాజ్ వికాస్ ప్రయోగం ఎప్పుడు ప్రారంభమైంది?
   ఎ) 1953  బి) 1952
   సి) 1948  డి) 1954
9. వికేంద్రీకరణ పితామహుడు?
   ఎ) చార్లెస్ హాబ్ హౌజ్  బి)చార్లెస్ మెక్ కాఫ్
   సి) చార్లెస్ జాన్  డి) చార్లెస్ జేమ్స్

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | C | C | D | B | B | D | B | B | A |

SAKSHI

# పంచాయతీ రాజ్ వ్యవస్థపై కమిటీలు

RAMAKRISHNA

## బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ

» జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్‌రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1952, అక్టోబరు 2న ప్రవేశపెట్టిన సమాజ అభివృద్ధి కారక్రమం (CDP - Community Development Programme), 1953, అక్టోబరు, 2న ప్రవేశపెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం (NESS - National Extension Service Scheme) పథకాలు ఎంతవరకు విజయవంతమయ్యాయో సమీక్షిస్తుంది. అంతేకాకుండా గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సూచిస్తుంది.

» బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ - ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫారసు చేస్తూ, తన నివేదికను 1957, నవంబరు 24న జాతీయాభివృద్ధి మండలికి సమర్పించింది.

» కమిటీ నివేదికను జాతీయాభివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు కోసం వివిధ రాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటుకు ప్రయత్నించాయి.

» మనదేశంలో 1959, అక్టోబరు 2న మూడు అంచెల పంచాయతీరాజ్ విధానాన్ని ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం - రాజస్థాన్.

SmartPrep

» రాజస్థాన్‌లోని, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానాన్ని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ, కింది విధంగా పేర్కొన్నారు.

» "నేడు ప్రారంభమవుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి".

» మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం - ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్‌లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు.

### ముఖ్యమైన సిఫార్సులు

» దేశంలో 3 అంచెల పంచాయతీరాజ్ విధానం ఏర్పాటు చేయాలి.

1) జిల్లా స్థాయిలో - జిల్లా పరిషత్

2) బ్లాకు స్థాయిలో - పంచాయతీ సమితి

3) గ్రామ స్థాయిలో - గ్రామ పంచాయతీ

» ప్రభుత్వ అభివృద్ధి పథకాలను సమర్థంగా అమలు చేయాలంటే అభివృద్ధిలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించాలి.

» ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి.

» గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నికలను నిర్వహించాలి.

» ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి.

» స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమబద్ధంగా ఎన్నికలు జరపాలి.

» స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి.

» పంచాయతీ సమితికి కార్యనిర్వాహక అధికారాలను, జిల్లా పరిషత్‌కు సలహా పర్యవేక్షణ అధికారాలను కల్పించాలి.

» భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానిక సంస్థల ద్వారానే నిర్వహించాలి.

» స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి.

» కింది స్థాయిలో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయుల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి.

## అశోక్ మెహతా కమిటీ

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 1977లో అధికారం కోల్పోయింది. కొత్తగా మొరార్జీ దేశాయ్ నాయకత్వంలో జనతా ప్రభుత్వం పాలనా అధికారాలు చేపట్టింది. ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో భాగంగా 1977, డిసెంబరులో 18 మంది సభ్యులతో అశోక్ మెహతా కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 132 సిఫార్సులతో ఉన్న తన నివేదికను 1978, ఆగస్టులో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది.

## ముఖ్యమైన సిఫార్సులు

» పంచాయతీరాజ్ వ్యవస్థలో మూడంచెల విధానానికి బదులుగా రెండంచెల విధానాన్ని ప్రవేశపెట్టాలి.

అవి: 1) కింది స్థాయిలో - మండల పరిషత్

2) ఉన్నత స్థాయిలో - జిల్లా పరిషత్

పైన పేర్కొన్న రెండు అంచెల్లో అతి ప్రధానమైంది - మండల పరిషత్

» అర్హుడైన న్యాయాధికారి అధ్యక్షతన న్యాయ పంచాయతీ సంస్థను ప్రత్యేక వ్యవస్థగా ఏర్పాటు చేయాలి.

» పంచాయతీరాజ్ సంస్థల వ్యవహారాల పర్యవేక్షణ కోసం పంచాయతీరాజ్ మంత్రిని నియమించాలి.

» ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి.

» పంచాయతీరాజ్ సంస్థలోని అన్ని పదవులకు కాల వ్యవధిని 4 సంవత్సరాలుగా నిర్ణయించాలి.

» పంచయతీరాజ్ సంస్థలు ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా పన్నులు విధించి స్వతంత్రంగా నిధులు సమకూర్చుకోవాలి.

» 15000 - 20,000 జనాభా ఉండే గ్రామాలను ఒక మండలంగా ఏర్పాటు చేయాలి.

SmartPrep

» సామాజిక, ఆర్థికాభివృద్ధి కోసం కేటాయించిన నిధులను ఖర్చు చేసే విధానంపై సామాజిక తనిఖీ జరగాలి.

» స్థానిక సంస్థలకు స్వతంత్ర ప్రాతిపదికపై కాకుండా పార్టీ ప్రాతిపదికపై ఎన్నికలు జరపాలి.

» పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయరాదు. ఒకవేళ రద్దు చేస్తే 6 నెలల్లోగా ఎన్నికలను నిర్వహించాలి.

» జిల్లా పరిషత్ అధ్యక్షుడు పరోక్షంగా ఎన్నిక కావాలి. పంచాయతీ సమితి/ మండల పరిషత్ అధ్యక్షుడిని ప్రత్యక్షంగా/పరోక్షంగా ఎన్నుకోవచ్చు.

» స్థానిక సంస్థలకు తగిన అధికారాలను బదిలీ చేయాలి.

» అశోక్ మెహతా కమిటీ సిఫార్సులను 1979లో జరిగిన రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించి, కొన్ని మార్పులతో ఆమోదించారు.

» అశోక్ మెహతా కమిటీ సూచించిన మండల పరిషత్ వ్యవస్థను ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం - కర్ణాటక

» 1985, అక్టోబరు 2న రామకృష్ణ హెగ్డే కర్ణాటకలో మండల పరిషత్‌ను ప్రవేశపెట్టారు.

» మండల పరిషత్ వ్యవస్థను ప్రవేశపెట్టిన రెండో రాష్ట్రం - ఆంధ్రప్రదేశ్. 1986, జనవరి 13న ఎన్.టి. రామారావు ఆంధ్రప్రదేశ్‌లో మండల పరిషత్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. అయితే రెవెన్యూ మండలాలను మాత్రం 1985లోనే ఆయన ప్రవేశపెట్టారు.

» బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచనల ద్వారా ఏర్పాటైన పంచాయతీ వ్యవస్థలను మొదటితరం పంచాయతీలని పేర్కొంటారు.



SmartPrep

» అశోక్ మెహతా కమిటీ సిఫార్సుల ఆధారంగా ఏర్పాటైన పంచాయతీ వ్యవస్థలను రెండోతరం పంచాయతీలని పేర్కొంటారు.

## దంత్‌వాలా కమిటీ (1978)

» బ్లాకు స్థాయీ ప్రణాళికీకరణపై అధ్యయనం చేయడానికి దంత్‌వాలా కమిటీని ఏర్పాటు చేశారు.

### ముఖ్యమైన - సిఫార్సులు

» బ్లాకుస్థాయి (మధ్యస్థ వ్యవస్థ)కి ప్రాధాన్యాన్ని ఇవ్వాలి.

» గ్రామ పంచాయతీ సర్పంచ్‌లను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలి.

» బ్లాకును ఒక యూనిట్‌గా తీసుకుని ప్రణాళికలు రూపొందించాలి.

» జిల్లా ప్రణాళికలో కలెక్టరు కీలక పాత్రను పోషించాలి.

## సి.హెచ్. హనుమంతరావు కమిటీ (1984)

» జిల్లా ప్రణాళికా బోర్డులను ఏర్పాటు చేయాలి.

» జిల్లా పరిషత్ అభివృద్ధిలో కలెక్టరు కీలకపాత్రను పోషించాలి.

» బ్లాకు అభివృద్ధి అధికారి పోస్ట్‌ను రద్దుచేయాలి.

SmartPrep

## జి.వి.కె. రావు కమిటీ

» గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలనా పరిపాలనా ఏర్పాట్లు అనే అంశాన్ని పరిశీలించడానికి జి.వి.కె. రావు అధ్యక్షతన ప్రణాళికా సంఘం 1985లో ఒక కమిటీని నియమించింది.

» భారత్‌లో పరిపాలనాస్ఫూర్తి క్రమంగా బలహీనపడి ఉద్యోగస్వామ్యంగా మారిందని, ఇది పంచాయతీరాజ్ వ్యవస్థను బలహీన పరుస్తుందని, దీని ఫలితంగా ప్రజాస్వామ్యం వేర్లులేని వ్యవస్థగా మారిందని విమర్శించింది.

## ముఖ్యమైన సిఫార్సులు

» జిల్లా పరిషత్‌లను పటిష్టపరచాలి.

» బ్లాకు వ్యవస్థను రద్దు చేయాలి.

» జిల్లా పరిషత్‌కు కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరించాలి.

» క్రమం తప్పకుండా పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలను నిర్వహించాలి.

» జిల్లాస్థాయి యూనిట్‌లకు ప్రణాళికా విధులను బదలాయించాలి.

» జిల్లా అభివృద్ధి అధికారి పేరుతో ఒక పదవిని ఏర్పాటు చేసి, అతడికి జిల్లా పరిషత్‌కు సంబంధించిన అతిముఖ్య కార్యనిర్వాహక బాధ్యతలను అప్పగించాలి.

» కలెక్టర్‌కు పనిభారం ఎక్కువైతే CEO (Chief Executive Officer), DDO (District Development Officer)ను అదనంగా నియమించాలి.

SmartPrep

## ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ (1986)

» ప్రజాస్వామ్యం, ఆర్థికాభివృద్ధిలో పంచాయతీరాజ్ సంస్థల పాత్ర అనే అంశంపై అధ్యయనానికి రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 1986లో ఎల్.ఎం. సింఘ్వి కమిటీని నియమించింది

### ముఖ్యమైన సిఫార్సులు

» స్థానిక స్వపరిపాలనా సంస్థలకు రాజ్యాంగ బద్ధతను కల్పించాలి.

» స్థానిక సంస్థలకు క్రమం తప్పకుండా ఎన్నికలను నిర్వహించాలి.

» గ్రామీణ న్యాయ పంచాయతీలను ఏర్పాటు చేయాలి.

» గ్రామీణ పాలనలో గ్రామసభల ప్రాధాన్యాన్ని పెంపొందించాలి.

» స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తలెత్తే వివాదాలను పరిష్కరించడానికి ప్రత్యేక ట్రిబ్యునల్‌స్‌ను ఏర్పాటు చేయాలి.

» రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని, రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయాలి.

» రాజ్యాంగబద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలను బదిలీ చేయాలి.

**రంజిత్‌సింగ్ సర్కారియా కమిషన్ - సిఫార్సులు (1988)**

» పంచాయతీరాజ్‌కు సంబంధించిన అధికారాలను రాష్ట్రాలకు అప్పగించాలి.

» దేశమంతటికీ అవసరమయ్యే పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించాలి

» స్థానిక సంస్థలను ఆర్థికంగా, విధుల పరంగా పటిష్టపరచాలి.

» స్థానిక సంస్థలను రద్దుచేయడానికి సంబంధించి, అన్ని రాష్ట్రాల్లోనూ ఒకే రకమైన చట్టాన్ని అమలు చేయాలి.

పి.కె. తుంగన్ కమిటీ (1988)

» 1988లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి పి.కె. తుంగన్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది.

**ముఖ్యమైన - సిఫార్సులు**

» స్థానిక సంస్థలకు రాజ్యాంగబద్ధతను కల్పించాలి.

» జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్ ప్రణాళికను అభివృద్ధి ఏజెన్సీగా పరిగణించాలి.

# ఇండియన్ పాలిటీ
# RAMAKRISHNA

## 73వ, 74వ రాజ్యాంగ సవరణలు

పంచాయతీరాజ్ వ్యవస్థకు 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ద్వారా రాజ్యాంగ హోదా లభించింది. పట్టణ ప్రాంత స్థానిక ప్రభుత్వాలను 74వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 ద్వారా రాజ్యాంగం గుర్తించింది.

**స్వాతంత్ర్యానంతరం సమాజ వికాస ప్రయోగాలు**

స్వాతంత్ర్యానంతరం దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ముఖ్యంగా గ్రామీణ సమాజ వికాసం కోసం కొన్ని పథకాలను అమలుచేశారు. అందులో ముఖ్యంగా పేర్కొనదగినవి: 1) సమాజ అభివృద్ధి పథకం 2) జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం.

**సమాజ అభివృద్ధి పథకం (Community Development Programme) – 1952:** ఈ పథకాన్ని టి.టి. కృష్ణమాచారి కమిటీ సిఫారసుల మేరకు దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 55 సమితుల్లో (Blocks) 1952 అక్టోబరు 2న ప్రారంభించారు. ఈ పథకానికి అమెరికాకు చెందిన ఫోర్డ్ ఫౌండేషన్ సహకారం అందించింది. దేశ సర్వతోముఖాభివృద్ధిలో గ్రామీణ ప్రజలందరినీ భాగస్వాములు చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.

**జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం (National Extension Services) 1953:** సమాజాభివృద్ధి కార్యక్రమానికి కొనసాగింపుగా దేశంలోని మిగతా ప్రాంతాల్లో 1953 అక్టోబరు 2న ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ రెండు పథకాల లక్ష్యం ఒక్కటే. "సుశిక్షితుడైన తోటమాలి నిర్వహించే చక్కని ఉద్యానవనం" ఈ పథకమని ఎస్.కె. డే పేర్కొన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ఈ పథకాన్ని "నిశ్శబ్ద విప్లవం"గా అభివర్ణించారు.

## పరిణామ క్రమం

రాజ్యాంగంలోని IV A భాగంలోని 40వ ఆర్టికల్ 73వ, 74వ రాజ్యాంగ సవరణ బిల్లులకు ప్రేరణ. 1989లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 64వ, 65వ రాజ్యాంగ సవరణ బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. 1989 ఆగస్టులో లోక్‌సభ వీటికి ఆమోదం తెలిపింది. కానీ రాజ్యసభ వ్యతిరేకించింది. 1990లో వి.పి. సింగ్ నేతృత్వంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం నూతన రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే ప్రభుత్వం పడిపోయినందువల్ల బిల్లు రద్దయ్యింది.

★ 1991లో పి.వి. నరసింహారావు ప్రభుత్వం నూతన రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. 1992 డిసెంబరు 22న లోక్‌సభలో రెండు బిల్లులు ఆమోద ముద్ర పొందాయి. డిసెంబరు 23న రాజ్యసభ కూడా అంగీకార ముద్ర వేసింది. 1993 ఏప్రిల్ 20న రాష్ట్రపతి శంకర్‌దయాళ్ శర్మ బిల్లులపై సంతకం చేశారు.

SmartPrep

| పంచాయతీరాజ్ వ్యవస్థపై కమిటీలు - సిఫారసులు | | |
|---|---|---|
| **కమిటీ పేరు** | **పరిశీలనాంశం** | **ముఖ్య సిఫారసులు** |
| 1. బల్వంత్‌రాయ్ గోపాల్ మెహతా | సమాజాభివృద్ధి, జాతీయ విస్తరణా కార్యక్రమాల అమలుపై నియమించారు. 1957 జనవరి 16న ఏర్పాటైంది. 1957 నవంబరు 24న నివేదిక సమర్పించింది. | 1) మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ 2) ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు 3) పార్టీల ప్రాతిపదికన కాకుండా స్వతంత్ర ప్రాతిపదికన ఎన్నికలు 4) గ్రామ పంచాయతీలకు ప్రత్యక్ష ఎన్నికలు 5) పంచాయతీ సమితి, జిల్లా పరిషత్ అధ్యక్షుల పరోక్ష ఎన్నిక 6) పంచాయతీ సమితి కార్యనిర్వహణ 7) జిల్లా పరిషత్ సలహా సమన్వయం, పర్యవేక్షణ 8) జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ ఛైర్మన్ |
| 2. అశోక్ మెహతా కమిటీ (అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్) | పంచాయతీరాజ్ వ్యవస్థల పటిష్టతపై 1977 డిసెంబరులో ఏర్పాటు చేశారు. 1978 ఆగస్టులో నివేదిక ఇచ్చింది. | 1) రెండంచెల పంచాయతీరాజ్ (మండల పరిషత్, జిల్లా పరిషత్) 2) మండల పంచాయతీ (1500 నుంచి 2000 జనాభా ఉన్న గ్రామాల సముదాయం) 3) జిల్లా ప్రధాన వికేంద్రీకరణ కేంద్రం 4) ఎన్నికల్లో రాజకీయ పార్టీల ప్రత్యక్ష పోటీ 5) జిల్లా స్థాయి సంస్థ ద్వారా సామాజిక తనిఖీ 6) రద్దయిన 6 మాసాల్లోపు ఎన్నికలు 7) న్యాయ పంచాయతీల ఏర్పాటు 8) జిల్లా పరిషత్‌కు అభివృద్ధి నిధులు 9) రాష్ట్రమంత్రివర్గంలో పంచాయతీరాజ్‌కు ఒక మంత్రి 10) ఎస్సీ, ఎస్టీలకు జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లు 11) పంచాయతీరాజ్ వ్యవస్థలకు రాజ్యాంగ గుర్తింపు (మొత్తం సిఫారసులు 132). |
| 3. దంత్‌వాలా కమిటీ (అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్) | బ్లాక్ స్థాయి ప్రణాళికీకరణపై అధ్యయనం కోసం నియమించారు. 1978లో ఏర్పాటైంది. నివేదిక కూడా 1978 లోనే సమర్పించింది. | 1) ప్రత్యక్ష పద్ధతిలో సర్పంచ్ ఎన్నిక 2) బ్లాక్‌ను యూనిట్‌గా తీసుకుని ప్రణాళికలు |
| 4. సీహెచ్. హనుమంతరావు కమిటీ (శ్రీమతి ఇందిరాగాంధీ) | జిల్లా స్థాయి ప్రణాళికపై వేసిన కమిటీ ఇది. దీన్ని 1983లో ఏర్పాటు చేశారు. 1984 మేలో నివేదిక అందించింది. | 1) మంత్రి లేదా కలెక్టర్ అధ్యక్షతన పని చేసే జిల్లా ప్రణాళికా సంఘం. |
| 5. జి.వి.కె. రావ్ (అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ) | గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలనా పథకాల పాలనా ఏర్పాట్లపై నియమించారు. 1985 మార్చిలో ఏర్పాటైంది. 1985 సెప్టెంబరులో నివేదిక ఇచ్చింది. | 1) జిల్లా పరిషత్‌కు ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో ముఖ్యస్థానం 2) జిల్లా అభివృద్ధి కమిషన్ పదవి ఏర్పాటు 3) క్రమబద్ధంగా ఎన్నికలు 4) జిల్లా పరిషత్‌కు ఛైర్మన్‌గా కలెక్టర్ 5) బ్లాక్ వ్యవస్థ రద్దు 6) ప్రణాళికాభివృద్ధికి జిల్లా యూనిట్ |
| 6. ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ (ప్రధాని రాజీవ్ గాంధీ) | ప్రజాస్వామ్యం అభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ పునరుత్తేజం కోసం ఏర్పాటైంది. 1986లో నియమించారు. నవంబరులో నివేదిక ఇచ్చింది. | 1) స్థానిక సంస్థలకు రాజ్యాంగ హోదా, రాజ్యాంగంలో ఒక కొత్త అధ్యాయాన్ని జతచేయాలి 2) కొన్ని గ్రామాల సముదాయానికి న్యాయ పంచాయతీ 3) గ్రామసభలు ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి పునాదులు 4) క్రమం తప్పకుండా ఎన్నికలు 5) ఎన్నికల వివాదాలను పరిష్కరించడానికి జ్యుడీషియల్ ట్రైబ్యునల్ |
| 7. పి.కె. తుంగన్ (ప్రధాని – రాజీవ్ గాంధీ) | పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించే అంశంపై 1988లో ఏర్పాటు చేశారు. | 1) స్థానిక సంస్థలకు రాజ్యాంగబద్ధత |
| 8. వి.ఎన్. గాడ్గిల్ (ప్రధాని – రాజీవ్ గాంధీ) | విధానం, పథకాలపై (Policy and Programmes) 1989లో ఈ కమిటీని నియమించారు. | 1) మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు 2) 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు 3) ఎస్సీ, ఎస్టీ, మహిళలకు రిజర్వేషన్లు 4) రాష్ట్ర ఆర్థిక సంఘానికి రాజ్యాంగ హో |

★ బల్వంత్‌రాయ్ మెహతా సిఫారసులకు అనుగుణంగా రాజస్థాన్ రాష్ట్రంలోని నాగౌర్ జిల్లాలో 1959 అక్టోబరు 2న పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. తర్వాత 1959 అక్టోబరు 11న మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్‌లో నెహ్రూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దీన్ని ప్రారంభించారు. అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి. అశోక్ మెహతా సిఫారసులను దృష్టిలో ఉంచుకుని కర్ణాటక, పశ్చిమ్ బంగ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కొన్ని చర్యలు తీసుకున్నాయి. బల్వంత్‌రాయ్ మెహతా సూచనల ఆధారంగా ఏర్పడిన పంచాయతీలను మొదటితరం పంచాయతీలు, అశోక్ మెహతా సూచనల ఆధారంగా ఏర్పడిన పంచాయతీలను రెండోతరం పంచాయతీలు అని అంటారు.

## 73వ రాజ్యాంగ సవరణ

1993 ఏప్రిల్ 24న 73వ రాజ్యాంగ సవరణ చట్టం (ది పంచాయత్స్) అమల్లోకి వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1994 మే 30న ఈ చట్టం అమలు ప్రారంభమైంది.

★ 73వ రాజ్యాంగ సవరణను రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లో చేర్చారు. దీని కింద 29 విధులను పేర్కొన్నారు. (దీని విధులకు సంబంధించి 243 నుంచి 243 O వరకు మొత్తం 16 ప్రకరణలను చేర్చారు.)

## 74వ రాజ్యాంగ సవరణ

1993 జూన్ 1 నుంచి 74వ రాజ్యాంగ సవరణ చట్టం (ది మున్సిపాలిటీస్) అమల్లోకి వచ్చింది. దీన్ని రాజ్యాంగంలోని 12వ షెడ్యూల్‌లో చేర్చారు. దీని కింద పేర్కొన్న విధుల సంఖ్య 18. దీనికి సంబంధించిన ప్రవేశిక 243 W. ఇందులో మొత్తం 19 ప్రకరణలు (243 P నుంచి 243 ZG వరకు) చేర్చారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1994 మే 30 నుంచి అమల్లోకి వచ్చింది.

SmartPrep

## 73వ, 74వ రాజ్యాంగ సవరణ చట్టాల వివరణ

| 73వ రాజ్యాంగ సవరణ చట్టం — వివరణ | 74వ సవరణ - వివరణ |
|---|---|
| 1. **నిర్వచనాలు:** 243 – పంచాయతీ అంటే గ్రామీణ ప్రాంత స్వప్రభుత్వం. గ్రామం అంటే గ్రామసభ ఆమోదంతో ప్రకటించిన ప్రదేశం. ఇందులో ప్రత్యేకించిన అన్ని గ్రామాల సముదాయం ఉండొచ్చు. మాధ్యమికస్థాయి అంటే గ్రామం, జిల్లాస్థాయిల మధ్య గవర్నర్ నోటిఫై చేసిన వ్యవస్థ. జిల్లా అంటే ఒక రాష్ట్రంలోని జిల్లా అని అర్థం. | 243P కమిటీ అంటే 243S ప్రకరణ కింద ఏర్పడింది. మున్సిపాలిటీ అంటే 243Q కింద ఏర్పడిన స్థానిక స్వపరిపాలనా సంస్థ. |
| 2. **గ్రామసభ:** 243A – పంచాయతీరాజ్ వ్యవస్థకు గ్రామసభ పునాదిరాయి అని ఈ చట్టం పేర్కొంది. ఒక గ్రామ భౌగోళిక పరిధిలో ఎన్నికల జాబితాలో పేరు నమోదు చేసుకున్న మొత్తం జనాభాతో కూడుకుని ఉంటుంది. గ్రామసభ అనేది సంబంధిత గ్రామ ప్రజలతో కూడుకున్న సభ మాత్రమే. రాష్ట్ర శాసనసభ నిర్దేశించిన విధులను గ్రామసభ నిర్వహిస్తుంది. | గ్రామసభ ఉండదు. |
| 3. **ఏర్పాటు:** మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ 243B గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ, మధ్యస్థాయిలో మాధ్యమిక పంచాయతీ, జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్ ఉంటాయి. దేశవ్యాప్తంగా ఏకరూపత తెచ్చారు. కానీ రాష్ట్ర జనాభా 20 లక్షల కంటే తక్కువ ఉన్నప్పుడు ఆ రాష్ట్రాలు మధ్యస్థాయి (మండలం/ బ్లాక్) పంచాయతీ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు. | 3 రకాల మున్సిపాలిటీలు – 243Q గ్రామీణ స్వరూపం నుంచి పట్టణ స్వరూపంగా పరివర్తన చెందుతున్న ప్రాంతం – నగర పంచాయతీ, చిన్న పట్టణ ప్రాంతం – ఒక మున్సిపల్ కౌన్సిల్, పెద్ద నగరానికి – మున్సిపల్ కార్పొరేషన్. |
| 4. **నిర్మాణం:** పంచాయతీల నిర్మాణం 243C గ్రామ, మండల, జిల్లాస్థాయి వ్యక్తుల ప్రత్యక్ష ఎన్నిక. మాధ్యమిక, జిల్లా పంచాయతీ అధ్యక్షులు ఆయా పంచాయతీలకు ఎన్నికైన సభ్యుల నుంచి పరోక్ష పద్ధతిలో ఎన్నికవుతారు. గ్రామపంచాయతీ అధ్యక్షుడి ఎన్నికకు శాసనసభ నిబంధనలను రూపొందిస్తుంది. | మున్సిపాలిటీల నిర్మాణం 243R మున్సిపాలిటీ సభ్యుల ప్రత్యక్ష ఎన్నిక: ప్రతి మున్సిపాలిటీని వార్డులుగా విభజించాలి. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక విధానాన్ని రాష్ట్ర శాసనసభ నిర్ణయిస్తుంది. |
| 5. **సీట్ల రిజర్వేషన్:** పంచాయతీలకు సీట్ల రిజర్వేషన్లు 243D — ప్రతిస్థాయి పంచాయతీల్లో ఆ ప్రాంత జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు కొన్ని స్థానాలను కేటాయించాలి (రొటేషన్). రిజర్వ్ చేసిన స్థానాల్లో కనీసం 1/3 వ వంతు ఎస్సీ, ఎస్టీ వర్గాల స్త్రీలకు కేటాయించాలి. ప్రత్యక్ష ఎన్నిక ద్వారా భర్తీ అయ్యే సీట్లలో కనీసం 1/3వ వంతు మహిళలకు కేటాయించాలి (ఎస్సీ, ఎస్టీ మహిళలకు కేటాయించిన సీట్లతో కలుపుకుని). మూడు స్థాయిల పంచాయతీ అధ్యక్షుల పదవుల్లో ఎస్సీ, ఎస్టీ మహిళలకు కేటాయించిన స్థానాలను శాసనసభ నిర్ధారించాలి. మొత్తం అన్నిస్థాయిల అధ్యక్ష స్థానాల్లో మహిళలకు 1/3వ వంతు తప్పనిసరిగా కేటాయించాలి. ఈ చట్టం రాష్ట్ర శాసనసభకు వెనుకబడిన వర్గాల వారికి పంచాయతీరాజ్ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించే అధికారం ఇచ్చింది. | మున్సిపాలిటీలకు సీట్ల రిజర్వేషన్లు 243T<br>73వ రాజ్యాంగ సవరణలోని అంశాలను మున్సిపాలిటీలకు కూడా అన్వయించుకోవాలి. |
| 6. **కాలపరిమితి:** పంచాయతీల కాలపరిమితి 243E — ప్రతిస్థాయి పదవీకాలం 5 సంవత్సరాలు. పదవీకాలం ముగియకముందే రద్దు కూడా చేయొచ్చు. 5 సంవత్సరాల కాలపరిమితి ముగియకముందే ఎన్నికలు జరపాలి. పంచాయితీ కాలపరిమితి ముగియడానికి 6 మాసాల కంటే తక్కువ వ్యవధి ఉన్నప్పుడు రద్దయితే ఆ పంచాయతీలకు ప్రత్యేకంగా ఎన్నికలు నిర్వహించాల్సిన పనిలేదు. 5 సంవత్సరాల కాలపరిమితి ముగియడానికి ముందే ఒక పంచాయతీ రద్దయి, నూతన పంచాయతీ ఏర్పడినప్పుడు, 5 సంవత్సరాల కాలపరిమితిలో మిగిలి ఉన్న వ్యవధి వరకు మాత్రమే నూతన పంచాయతీ కొనసాగుతుంది. | మున్సిపాలిటీల కాలపరిమితి – 243U<br>73వ రాజ్యాంగ సవరణలోని అంశాలను మున్సిపాలిటీలకు కూడా అన్వయించుకోవాలి. |

SmartPrep

| 73వ రాజ్యాంగ సవరణ చట్టం — వివరణ | 74వ సవరణ - వివరణ |
|---|---|
| 7. **సభ్యుల అనర్హతలు:** పంచాయతీ సభ్యుల అనర్హతలు 243F - సంబంధిత రాష్ట్ర శాసనసభ ఎన్నికలనుద్దేశించి ఆ కాలంలో అమల్లో ఉన్న చట్టం, సంబంధిత రాష్ట్ర శాసనసభ ఏదైనా చట్టం ద్వారా అనర్హుడిగా నిర్ణయించినప్పుడు పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసే వారికి ఆ అనర్హత వర్తిస్తుంది. కానీ 25 సంవత్సరాల్లోపు వయసు కలిగి ఉన్నాడనే కారణంతో అనర్హుడిగా ప్రకటించకూడదు. 21 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హుడే.<br>★ శాసనసభకు పోటీ చేయడానికి వయోపరిమితి 25 సంవత్సరాలు. పంచాయతీలకు 21 సంవత్సరాలు. పంచాయతీ సభ్యుల అనర్హతను విచారించే అధికారం మున్సిఫ్ కోర్టులకు ఉంది.<br>★ 1995 తర్వాత ఇద్దరు కంటే ఎక్కువ సంతానం కలిగి ఉంటే పోటీకి అనర్హులుగా నిర్ణయించారు. | 243V – మున్సిపాలిటీ సభ్యుల అనర్హతలు.<br>73వ రాజ్యాంగ సవరణలోని అంశాలు మున్సిపాలిటీలకు కూడా వర్తిస్తాయి. |
| 8. **అధికారాలు – బాధ్యతలు:** పంచాయతీల అధికారాలు, బాధ్యతలు 243G — రాష్ట్ర శాసనసభ పంచాయతీలకు కావాల్సిన అధికారాలను, విధులను కల్పించవచ్చు. అవి (ఎ) ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయడం. (బి) ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయానికి సంబంధించిన పథకాల అమలు. వీటిలో 11వ షెడ్యూల్‌లో పొందుపరిచిన 29 అంశాలు కూడా ఉంటాయి. | 243W – మున్సిపాలిటీల అధికారాలు, బాధ్యతలు.<br>73వ రాజ్యాంగ సవరణలోని అంశాలు వర్తిస్తాయి. అయితే ఇక్కడ 12వ షెడ్యూల్‌లోని 18 అంశాలు ఉంటాయి. |
| 9. **ఆదాయ వనరులు (పన్నులు, నిధులు):** పంచాయతీల ఆదాయ వనరులు 243H – రాష్ట్ర శాసనసభ పంచాయతీలకు పన్నులు, డ్యూటీలు, ఫీజులను విధించి, వసూలు చేసుకునే అధికారం కల్పించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వమే విధించి, వసూలు చేసి పంచాయతీలకు అప్పజెప్పవచ్చు. రాష్ట్ర సంఘటిత నిధి నుంచి నిధులను పంచాయతీలకు చేకూర్చవచ్చు. పంచాయతీలకు సమకూరే నిధులను జమ చేయడానికి ఒక నిధిని ఏర్పాటు చేయొచ్చు. | 243X – మున్సిపాలిటీల ఆదాయ వనరులు<br>73వ రాజ్యాంగ సవరణలోని అంశాలను మున్సిపాలిటీలకు కూడా అన్వయించుకోవాలి. |
| 10. **రాష్ట్ర ఆర్థిక సంఘం:** 243I — రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక పరిస్థితిని సమీక్షించడానికి గవర్నర్ ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఒక ఆర్థిక సంఘాన్ని నియమిస్తారు. కొన్ని అంశాలపై గవర్నర్‌కు సలహా ఇస్తుంది. దీని నిర్మాణం, తదితర అంశాలను రాష్ట్ర శాసనసభ నిర్ధారిస్తుంది. నివేదికను గవర్నర్‌కు సమర్పిస్తుంది. ఆర్థిక సంఘం పేర్కొన్న సిఫారసులు, వాటిపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలను గవర్నర్ శాసనసభకు సమర్పిస్తారు.<br>**గమనిక:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ఆర్థిక సంఘం 1994లో ఏర్పడింది. మొదటి ఆర్థిక సంఘం ఛైర్మన్ ప్రొఫెసర్ లక్ష్మణస్వామి. (ప్రస్తుత ఛైర్మన్ ఎం.ఎల్. కాంతారావు) | 243Y – రాష్ట్ర ఆర్థిక సంఘం<br>పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ఒకే ఆర్థిక సంఘం ఉంటుంది.<br>73వ రాజ్యాంగ సవరణలోని అంశాలను మున్సిపాలిటీలకు కూడా అన్వయించుకోవాలి. |
| 11. **ఖాతాల ఆడిట్:** పంచాయతీల ఖాతాల ఆడిట్ 243J – ఖాతాల నిర్వహణ, ఆడిట్‌కు సంబంధించి రాష్ట్ర శాసనసభ నియమ నిబంధనలను రూపొందిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఖాతాల ఆడిట్‌ను రాష్ట్ర ఆడిట్ సంచాలకులు (Director of State Audit) నిర్వహించేవారు. | 243Z – మున్సిపాలిటీల ఖాతాల ఆడిట్. 73వ రాజ్యాంగ సవరణలోని అంశాలను మున్సిపాలిటీలకు కూడా అన్వయించుకోవాలి. |


SmartPrep

| 73వ రాజ్యాంగ సవరణ చట్టం – వివరణ | 74వ సవరణ - వివరణ |
|---|---|
| **12. ఎన్నికలు:** పంచాయతీలకు ఎన్నికల సంఘం 243K – పంచాయతీరాజ్ వ్యవస్థల ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేయాలి. ఎన్నికల సంఘం కమిషనర్‌ను రాష్ట్ర గవర్నర్ నియమిస్తారు. పదవీకాలం, జీతభత్యాలు మొదలైన అంశాలను రాష్ట్ర గవర్నర్ నిర్ధారిస్తారు. రాష్ట్ర హైకోర్ట్ న్యాయమూర్తిని పదవి నుంచి తొలగించడానికి పాటించే నియమ నిబంధనలు కమిషనర్‌ని పదవి నుంచి తొలగించే విషయంలోనూ వర్తిస్తాయి. (హైకోర్ట్ న్యాయమూర్తిని పార్లమెంట్ రాష్ట్రపతి అనుమతి పొందిన తర్వాత పదవి నుంచి తొలగించవచ్చు అంటే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గవర్నర్ ద్వారా నియమితుడైనప్పటికీ అతడిని పదవి నుంచి తొలగించే అధికారం గవర్నర్‌కు లేదు.)<br>★ పంచాయతీ ఎన్నికల కోసం నియమ నిబంధనలను రాష్ట్ర శాసనసభ రూపొందిస్తుంది.<br>★ గమనిక: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని 1994 సెప్టెంబరులో ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషనర్ పదవీకాలం 5 సంవత్సరాలు. మొదటి ఎన్నికల కమిషనర్ కాశీపాండ్యన్. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషనర్ డాక్టర్ ఎన్. రమేష్‌కుమార్, తెలంగాణ కమిషనర్ వి. నాగిరెడ్డి. | 243ZA – మున్సిపాలిటీల ఎన్నికల సంఘం<br>పంచాయతీ, మున్సిపాలిటీలకు ఒకే ఎన్నికల సంఘం ఉంటుంది.<br>73వ రాజ్యాంగ సవరణలోని అంశాలను మున్సిపాలిటీలకు కూడా అన్వయించుకోవాలి. |
| **13. కేంద్రపాలిత ప్రాంతాలకు అన్వయింపు:** 243L – కేంద్రపాలిత ప్రాంతాలకు లేదా ఆ ప్రాంతంలో కొంత భాగానికి ఈ సవరణ చట్టాన్ని వర్తింపజేయాలని రాష్ట్రపతి ఆదేశించవచ్చు. దానికి అవసరమైన మార్పులు, చేర్పులు కూడా చేయొచ్చు. | 243ZB – కేంద్రపాలిత ప్రాంతాలకు అన్వయింపు. 73 వ రాజ్యాంగ సవరణ లోని అంశాలను మున్సిపాలిటీలకు కూడా అన్వయించుకోవాలి. |
| **14. కొన్ని ప్రాంతాలకు మినహాయింపు:** 243M – ప్రకరణం 244లో పేర్కొన్న షెడ్యూల్డ్ ప్రాంతాలు, ఆదివాసి ప్రాంతాలకు ఈ భాగం వర్తించదు. పశ్చిమ్ బంగలోని డార్జిలింగ్ జిల్లా గూర్ఖా హిల్ కౌన్సిళ్లకు వర్తించదు. మణిపూర్‌లోని కొండ ప్రాంతాలకు, జమ్మూ కశ్మీర్, నాగాలాండ్, మిజోరం రాష్ట్రాలకు వర్తించదు. అయితే పార్లమెంట్ ఈ చట్టంలో తను భావించిన మార్పులు, చేర్పులతో నిబంధనలను షెడ్యూల్డ్ ప్రాంతాలకు విస్తరింపజేయొచ్చు. ఈ నిబంధనకు అనుగుణంగా పార్లమెంట్ పంచాయతీ నిబంధనల చట్టం (షెడ్యూల్డ్ ప్రాంతాలకు విస్తరణ) 1996ను (PESA – Panchayats Extension to Scheduled Areas) ను రూపొందించింది. | 243ZC – కొన్ని ప్రాంతాలకు మినహాయింపు<br>షెడ్యూల్డ్ ప్రాంతాలు, ఆదివాసి ప్రాంతాలకు ఈ భాగం వర్తించదు. పశ్చిమ్ బంగలోని డార్జిలింగ్ జిల్లా గూర్ఖా హిల్ కౌన్సిళ్లకు వర్తించదు. |
| **15. అమల్లో ఉన్న చట్టాల కొనసాగింపు:** 243N – 73వ సవరణ చట్టం అమల్లోకి వచ్చిన తేదీ నుంచి సరిగ్గా ఒక్క సంవత్సరం వరకు అంతకు ముందున్న రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టాలు కొనసాగుతాయి. కానీ ఈ చట్టం అమల్లోకి రాక పూర్వం ఏర్పాటైన సంస్థలు వాటి పదవీకాలం పూర్తయ్యేవరకు కొనసాగుతాయి. రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలనుకుంటే తప్ప రద్దు కావు. | 243ZF అమల్లో ఉన్న చట్టాల కొనసాగింపు.<br>73వ రాజ్యాంగ సవరణలోని అంశాలను మున్సిపాలిటీలకు కూడా అన్వయించుకోవాలి |
| **16. ఎన్నికల వ్యవహారాల్లో న్యాయస్థానాల జోక్యం నివారణ:** 243 O – పంచాయతీరాజ్ ఎన్నికల వ్యవహారాల్లో కోర్టు జోక్యాన్ని నిషేధిస్తుంది. అయితే ఎన్నికల వివాదాల నిమిత్తం రాష్ట్ర శాసనసభ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అథారిటీ ముందు పిటిషన్‌ను దాఖలు చేయొచ్చు. | 243ZG – ఎన్నికల వ్యవహారాల్లో న్యాయస్థానాల జోక్యం నివారణ. 73వ రాజ్యాంగ సవరణలోని అంశాలను మున్సిపాలిటీలకు అన్వయించుకోవాలి. |

GRK

# పంచాయతీ రాజ్ వ్యవస్థ

పంచాయతీ రాజ్ వ్యవస్థను అధ్యయనం చేయడం అంటే గ్రామీణ ప్రాంతాలపై అవగాహన ఏర్పరుచుకోవడమే.

1984లో నియమించిన హనుమంతరావ్ కమిటీ జిల్లా స్థాయిలో ప్రత్యేక ప్రణాళికా కమిటీని ఏర్పాటు చేయాలని, కలెక్టర్ లేదా ఒక మంత్రి అధ్యక్షతన ఇది ఏర్పడాలని సూచించింది. జి.వి.కె. రావు కమిటీ (1985) గ్రామీణాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలకు చురుకైన పాత్ర కల్పించాలని, పంచాయతీరాజ్ వ్యవస్థకు సక్రమంగా ఎన్నికలు జరపాలని, సీనియర్ ఐఎఎస్ అధికారిని జిల్లా అభివృద్ధి అధికారిగా నియమించాలని సిఫారసు చేసింది. ఎల్.ఎమ్. సింఘ్వి కమిటీ(1986) పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ హోదా కల్పించాలని, న్యాయ పంచాయతీలను ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది.

భారతదేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్. చరిత్ర ప్రారంభం అయినప్పటి నుంచి భారత్‌లోని గ్రామాలకు ఇది వెన్నెముకగా పనిచేస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం నేటికి సుమారు 72 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత పంచాయతీరాజ్ వ్యవస్థపైనే ఉంది. 30 లక్షల మంది ప్రజాప్రతినిధులతో నడుస్తున్న ఈ వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రయోగశాల. దేశవ్యాప్తంగా 537 జిల్లా పంచాయతీలు, 6,097 మండల పంచాయతీలు, 11,825 మంది ప్రతినిధులు, మండల స్థాయిలో 1,10,070 మంది ప్రతినిధులు, గ్రామ పంచాయతీ స్థాయిలో 20,73,715 మంది ప్రతినిధులు ఓటర్ల ద్వారా ఎన్నికయ్యారు. వీరిలో జిల్లా పంచాయతీ స్థాయిలో 41 శాతం మంది మహిళలు, 18 శాతం ఎస్సీలు, 11 శాతం ఎస్టీలు, మండల స్థాయిలో 43 శాతం మంది మహిళలు, 22 శాతం ఎస్సీలు, 13

శాతం ఎస్సీలు, గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రతి 340 మందికి (70 కుటుంబాలకు) ఒక ప్రజాప్రతినిధి చొప్పున పనిచేస్తే, ప్రపంచంలోనే అతి చురుకైన ప్రజాస్వామ్య వ్యవస్థగా భారత్ పరిణామం చెందింది.

ఇంత చైతన్యవంతమైన వ్యవస్థ వెనుక ఎంతో చరిత్ర ఉంది. ప్రాచీన కాలం నుంచి గ్రామపంచాయతీలు పనిచేస్తున్నప్పటికీ, ప్రస్తుత ప్రజాస్వామ్య భావాల నేపథ్యంలో పరిశీలిస్తే అవి నిజమైన ప్రజాప్రతినిధి సంస్థలు కావు. గ్రామీణప్రాంతాల్లో అప్పట్లో కొనసాగుతున్న ఐదు ప్రధాన వృత్తుల ప్రతినిధులతో కూడినదే పంచాయతీ. దేశం తరచుగా విదేశీ దురాక్రమణాలకు గురవుతున్న అప్పటి పరిస్థితుల్లో సహజంగానే ప్రజాస్వామ్యబద్ధ వ్యవస్థలు అణచివేతకు గురయ్యేవి. బ్రిటిష్ పాలన ప్రారంభ కాలంలో అంతగా ఆదరణకు నోచుకోనప్పటికీ, 19వ శతాబ్దం రెండో భాగంలో గవర్నర్ జనరల్ రిప్పన్ వంటి ఉదార భావాలున్న వారి ప్రోత్సాహంతో స్థానిక స్వపరిపాలన సంస్థలు పునరుజ్జీవనం పొందాయి. 1919, 1935

భారత ప్రభుత్వ చట్టాలు వీటిని కొంతమేరకు బలోపేతం చేశాయి.

గ్రామీణ ప్రాంతాలను బలోపేతం చేయడం ద్వారా గాంధీజీ కలలు కన్న రామరాజ్యం గురించి రాజ్యాంగంలో ప్రత్యేక ప్రస్తావన లేదు. 40వ ప్రకరణ(ఆదేశిక సూత్రాలు) - గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయడానికి రాజ్యం(ప్రభుత్వాలు) చొరవ తీసుకుని, అవి స్వయం ప్రతిపత్తితో వ్యవహరించడానికి తగిన అధికారాలు ఇవ్వాలని మాత్రమే పేర్కొంది. మొదటి పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో గ్రామీణాభివృద్ధి ఆవశ్యకతను ప్రస్తావించారు.

విద్యావిజ్ఞాన సర్వస్వం

ఆ మేరకు కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగాత్మక ప్రాతిపదికగా, సమాజ వికాసాభివృద్ధి కార్యక్రమం(కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యాలు,

కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశమంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీని 1956లో నియమించారు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయ్యాయి.

## బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సిఫారసులు

1. సమాజ వికాసాభివృద్ధి కార్యక్రమ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం లేదు కాబట్టి దాని స్థానంలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.
2. అట్టడుగున గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు(తాలూకా) స్థాయిలో పంచాయతీ సమితి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ఏర్పాటు చేయాలి. గ్రామ

పంచాయతీ స్థాయిలో ప్రత్యక్ష ఎన్నికలు, మిగతా రెండు స్థాయుల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి.

3. అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రధానంగా పంచాయతీ సమితి స్థాయిలో జరిగితే, వీటి పర్యవేక్షణ బాధ్యత జిల్లా పరిషత్‌లది. గ్రామ పంచాయతీలు కేవలం స్థానిక విధులకు పరిమితం.

4. ఎన్నికలు ప్రతి ఐదేళ్లకు ఒకసారి పార్టీ రహిత విధానంలో జరగాలి.

5. వీటి స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడేందుకు అవసరమైన ఆర్థిక వనరుల బదిలీతోపాటు పాలనపరమైన మద్దతును ఇవ్వాలి.

పై సూచనలను జాతీయాభివృద్ధి మండలి సమీక్షించి వాటి అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు పంపింది. "స్థానిక ప్రభుత్వాలు" రాష్ట్ర జాబితాలోని అంశం. అందువల్ల వాటిపై నిర్ణయం తీసుకునే అధికారం రాష్ట్రాలకు మాత్రమే ఉంటుంది.

1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచనంగా ప్రారంభించారు. అదే సంవత్సరం నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ కూడా ప్రారంభించింది. క్రమంగా అన్నిరాష్ట్రాలు స్వల్ప మార్పులతో ఈ వ్యవస్థను ప్రారంభించాయి. గ్రామీణ ప్రజలను చైతన్య వంతం చేయడంలో, ద్వితీయ శ్రేణి నాయకత్వం వృద్ధి చేయడంలో, మౌలిక సదుపాయాల కల్పనతోపాటు జీవనోపాధిని కల్పించడంలో ఈ వ్యవస్థ విజయవంతమైంది. అయితే క్రమేణా అలసత్వపు ఛాయలు మొదలయ్యాయి. రాష్ట్ర, జాతీయ స్థాయిలోని రాజకీయ నాయకులకు స్థానిక నాయకులు ప్రత్యర్థులుగా తయారవుతున్నారనే భయం పట్టుకుంది.

ఉద్యోగస్వామ్యం మొదటి నుంచి స్థానిక సంస్థల పట్ల ఉదాసీనంగా వ్యవహరించేది. తమ ఆధిపత్యానికి భంగం కలుగుతుందనే భయం కూడా వారి నిర్లిప్త వైఖరికి కారణం. అశోక్ మెహతా వంటి మేధావులు

అభిప్రాయపడినట్లు.. "పంచాయతీరాజ్ వ్యవస్థలు గ్రామీణ ప్రాంతంలోని సంపన్న వర్గాలకు రాజకీయ ఆధిపత్యానికి కట్టబెట్టడానికి దోహదం చేశాయి." ప్రజల్లో ప్రారంభంలో కనిపించిన ఉత్సాహం క్రమేణా తగ్గడం మొదలైంది.

మొత్తమ్మీద 1970 నాటికి ఈ వ్యవస్థ క్షీణదశ ప్రారంభమైనట్లు అనిపించింది. పైగా కాంగ్రెసేతర రాజకీయ పార్టీల్లో ఈ వ్యవస్థ అధికార పార్టీ ఓటు బ్యాంకుగా మారిందనే భావన నెలకొంది. అన్ని విధాలుగా అభాసుపాలైన ఈ వ్యవస్థకు ప్రక్షాళన అవసరమైంది.

జనతా ప్రభుత్వం చొరవతో 1977లో ప్రణాళికా సంఘం పంచాయతీరాజ్ వ్యవస్థ పనితీరును సమీక్షించడానికి సుప్రసిద్ధ ఆర్థికవేత్త, ప్రముఖ సోషలిస్టు నాయకుడైన డాక్టర్ అశోక్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీని నియమించింది. అది తన సిఫారసులను 1978లో సమర్పించింది.

# అశోక్ మెహతా కమిటీ సిఫారసులు

1. ప్రస్తుతం కొనసాగుతున్న మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ స్థానంలో మండల పంచాయతీ, జిల్లా పంచాయతీ అనే రెండంచెల వ్యవస్థ ఏర్పాటు చేయాలి. గ్రామ పంచాయతీ నిర్వహణ ఆర్థికంగా పెనుభారం అయినందున దాన్ని రద్దు చేయడం మంచిది.
2. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ అర్థవంతం కావాలంటే పాలనను ప్రజల ముంగిటకి తీసుకువెళ్లాలి. కొనసాగుతున్న పంచాయతీ సమితి స్థానంలో, వైశాల్యం, జనాభాలో చిన్నదైన మండల పంచాయతీని ఏర్పాటు చేయాలి. అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, అమలు బాధ్యత మండల, జిల్లా పంచాయతీల మధ్య విభజించాలి.
3. ఎన్నికల్లో రాజకీయ పక్షాలను అధికారికంగా పోటీ చేయనివ్వాలి. అప్పుడే వాటిలో జవాబుదారీతనాన్ని పెంచడానికి, ప్రజల్లో రాజకీయ చైతన్యం

కలిగించడానికి వీలవుతుంది.

4. పదవీ కాలాన్ని ఐదేళ్ల నుంచి నాలుగేళ్లకు తగ్గించాలి. తద్వారా ప్రజాప్రతినిధుల్లో నిర్లిప్త భావాన్ని తొలగించవచ్చు.

5. పంచాయతీరాజ్ వ్యవస్థలను స్థానిక ప్రభుత్వాలుగా బలోపేతం చేయాలంటే వాటికి ఇతోధిక పాలన, ఆర్థిక స్వాధీనత కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వ జోక్యం పరిమితంగా ఉండాలి.

6. పదవీ కాలం ముగిసిన లేక రద్దయినా ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి.

పై సిఫారసులను జాతీయాభివృద్ధిమండలి పరిశీలించి రాష్ట్రాలకు పంపించింది. అయితే ఆ మధ్య కాలంలో కేంద్రంలో సంభవించిన రాజకీయ పరిణామాల దృష్ట్యా వీటి అమలుపై రాష్ట్రాలు తగినంత శ్రద్ధ చూపించలేదు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, జమ్ము కాశ్మీర్ వంటి రాష్ట్రాలు మాత్రమే ఈ సిఫారసులను పాక్షికంగానైనా అమలు చేశాయి.

రాజకీయ చిత్తశుద్ధి లోపించినప్పుడు సిఫారసులు ఎంత సముచితమైనప్పటికీ ప్రయోజనం ఏముంది.

1980లో కేంద్ర ప్రభుత్వం అనేక నిపుణులు కమిటీలను నియమించింది. 1984లో నియమించిన హనుమంతరావ్ కమిటీ జిల్లా స్థాయిలో ప్రత్యేక ప్రణాళికా కమిటీని ఏర్పాటు చేయాలని, కలెక్టర్ లేదా ఒక మంత్రి అధ్యక్షతన ఇది ఏర్పడాలని సూచించింది. జి.వి.కె. రావు కమిటీ (1985) గ్రామీణాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో స్థానిక స్వపరిపాలన సంస్థలకు చురుకైన పాత్ర కల్పించాలని, పంచాయతీరాజ్ వ్యవస్థకు సక్రమంగా ఎన్నికలు జరపాలని, సీనియర్ ఐఎఎస్ అధికారిని జిల్లా అభివృద్ధి అధికారిగా నియమించాలని సిఫారసు చేసింది. ఎల్.ఎమ్. సింఘ్వి కమిటీ(1986) పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ హోదా కల్పించాలని, న్యాయపంచాయతీలను ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది.

విద్యా విజ్ఞాన సౌరభాలు

పైన వివరించిన నిపుణుల కమిటీల సిఫారసులను దృష్టిలో పెట్టుకొని 1989లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 64వరాజ్యాంగ సవరణ బిల్లుగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. దీనిలోని కొన్ని అంశాలు రాష్ట్రాల అధికారాలను దెబ్బతీసేవిగా, స్థానిక సంస్థల్లో కేంద్రం జోక్యానికి దారితీసేవిగా ఉండటంతో పార్లమెంట్ తిరస్కరించింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన పి.వి. నరసింహారావు ప్రభుత్వం ఈ బిల్లులో అవసరమైన మార్పులు చేసి 1991లో కొత్త బిల్లును ప్రవేశపెట్టింది. పార్లమెంట్ ఆమోదం తర్వాత రాష్ట్ర శాసనసభలు(సగానికి పైగా) ఆమోదంతో రాష్ట్రపతి 73వ రాజ్యాంగసవరణ చట్టంగా అనుమతినిచ్చారు. ఇది 1993 ఏప్రిల్ 24 నుంచి అమలులోకి వచ్చింది.

# సివిక్స్(పంచాయతీరాజ్ వ్యవస్థ)

## పరిచయం

భారత దేశంలోని క్షేత్రస్థాయి స్థానిక ప్రభుత్వ విభాగాలను బలోపేతం చేయడానికి 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాలు (1992) ఎంతో దోహద పడుతున్నాయి. 73వ రాజ్యాంగ సవరణ చట్టం గ్రామీణ స్థానిక ప్రభుత్వాల గురించి (అంటే పంచాయతీ రాజ్ సంస్థల గురించి) వివరిస్తుంది. 74వ రాజ్యాంగ సవరణ చట్టం పట్టణ స్థానిక ప్రభుత్వాల గురించి (అంటే పురపాలక, నగర పాలక సంస్థల గురించి) వివరిస్తుంది. ఈ రెండు సవరణ చట్టాలు 1993లో అమలులోకి వచ్చాయి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఈ రెండు రాజ్యాంగ సవరణ చట్టాలను మైలురాళ్ళని చెప్పవచ్చు.

**చారిత్రక నేపథ్యం** : చక్కని పరిపాలనా వికేంద్రీకరణ, గ్రామ స్వరాజ్యం భారతదేశానికి ఎంతో అవసరమని

గాంధీజీ ఏనాడో ఉద్బోధించారు. మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్య ఆశయాన్ని భారత రాజ్యాంగంలోని ఆదేశక సూత్రాలలో 40వ ప్రకరణలో వారు పొందు పరిచారు. ఈ ప్రకరణ ప్రకారం రాజ్యం పంచాయతీ రాజ్ సంస్థలను నిర్వహించి, అది స్వయం పాలనా సంస్థలుగా ఏర్పడటానికి తగిన అధికారాలు ఇవ్వాలి. సామాన్య ప్రజానీకానికి పరిపాలనలో భాగస్వామ్యం, ప్రాతినిధ్యం కల్పించడానికి స్థానిక ప్రభుత్వాలు ఎంతో అవసరం. ఈ సంస్థలు ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదుల్లాంటివి.

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత 1952లో సమాజాభివృద్ధి పథకం (Community Develo pment Programme) అమలు కోసం తగిన చర్యలు తీసుకుంది.

1953లో కేంద్ర ప్రభుత్వం(National extention service scheme - NESS) జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

1957లో బల్వంత్ రారుమెహతా ఆధ్వర్యంలో ఒక పరిశీలన సంఘాన్ని నియమించింది. సమాజాభివృద్ధి పథకాల వైఫల్యానికి దారి తీసిన పరిస్థితుల గురించి విచారణ చేపట్టాల్సిందిగా ఈ సంఘాన్ని ప్రభుత్వం కోరింది.

బల్వంత్‌రారు కమిటీ అనేక సిఫార్సులు చేసింది వాటిలో ప్రధానమైనవి గ్రామ పంచాయతీ, పంచాయతీ సమితి, జిల్లా పరిషత్ వంటి మూడు అంచెల ప్రాతినిధ్య సంస్థలను ప్రవేశపెట్టింది.

అశోక్ మెహతా కమిటీ – 1978

జి.వి.కె.రావ్ కమిటీ – 1985

ఎల్.ఎం. సింఘ్వి కమిటీ - 1986లో మొదలైంది

ఈ కమిటీలు అనేక రకాల సూచనలు ఇచ్చాయి. ఈ సూచనలు వాస్తవానికి 73, 74 రాజ్యాంగ సవరణలకు మార్గదర్శకత్వం వహించాయి. వీటిలో ఎల్.ఎం. సింఘ్వి కమిటీ ఎంతో ప్రధానమైనది. పంచాయతీ సంస్థలకు రాజ్యాంగ పరమైన గుర్తింపుకు ఇచ్చి వాటి ఔన్నత్యాన్ని సమగ్రతని కాపాడాలని, సింఘ్వి కమిటీ సూచించింది.

**<u>గ్రామీణ, పంచాయతీరాజ్ సంస్థలు 73వ రాజ్యాంగ సవరణ చట్టం అంటే ఏంటి?</u>**

పరిచయం : రాజ్యాంగం (73వ సవరణ) చట్టం 1992 (The Constitution(73rd amendmeny) act 1992) ఏప్రిల్ 24 1993న అమలులోకి వచ్చింది. పంచాయతీలు The Panchaya అనే ఒక ప్రధాన శీర్షికతో (243, 243-ఎ నుంచి 243-O అనే ప్రకరణలతో) ఈ రాజ్యాంగ సవరణ చట్టం భారత రాజ్యాంగంలో 9వ భాగాన్ని చేర్చింది.

## <u>రాజ్యాంగం (73వ సవరణ) చట్టం 1992 ప్రధానాంశాలు</u>

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో 73వ రాజ్యాంగ సవరణ చట్టం ఎంతో ముఖ్యమైంది. గ్రామస్థాయిలో, మాధ్య మిక స్థాయిలో, జిల్లా స్థాయిలో ఉన్న మూడంచెల పాలనగల పంచాయతీరాజ్ సంస్థలను ఈ చట్టం వ్యవస్థీకరించింది.

## <u>చట్టం ప్రధానాంశాలు</u>

## నిర్వచనాలు (243వ ప్రకరణ)

గ్రామసభ పంచాయతీలో జిల్లా మొదలైన అనేక పదాలను ఈ చట్టంలో వివిధ సందర్భాల్లో వాడారు. ఈ పదాల నిర్వచనాలు 243వ ప్రకరణలో ఉన్నాయి.

- **గ్రామసభ (243 - ఎ)** : ఈ చట్టం ప్రకారం గ్రామ స్థాయిలో ఒక గ్రామసభ ఉంటుంది. ఇది తన అధికారా లను శాసనసభ నిర్దేశించిన విధంగా చలాయిస్తుంది.
- **పంచాయతీ వ్యవస్థ (243 - బి)** : ఈ చట్టం మూడు అంచెల ఏకరూప వ్యవస్థను నిర్దేశించింది. అవి 1.గ్రామ స్థాయి, 2.(మాధ్యమిక) మండల స్థాయి 3.జిల్లా స్థాయి

- **పంచాయతీ నిర్మాణం (243 - సి)** : పంచాయతీల

నిర్మాణం గురించి శాసనసభ తగు నిబంధన నలు రూపొందించాలని ఈ చట్టం పేర్కొంది. ప్రాదేశిక నియోజక వర్గాల ప్రాతిపదికపై పంచాయతీలకు ప్రత్యక్ష ఎన్నికలు ఉండాలని ఈ చట్టం పేర్కొంది.

**- సీట్ల రిజర్వేషన్లు (243 - డి)** : షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ప్రజాప్రతినిధులకు పంచాయతీలలో వారి జనాభాను బట్టి సీట్ల రిజర్వేషన్లు ఉండాలని ఈ చట్టం పేర్కొంటోంది. అలాగే 1/3 వంతుకు మించకుండా మహిళలకు రిజర్వేషన్లు కేటాయించాలని చట్టం పేర్కొంటోంది.

**- పంచాయతీల కాలపరిమితి (243 - ఇ)** : ఈ చట్టం ప్రకారం పంచాయతీలకు కాలపరిమితి ఐదేండ్లు. కాలపరిమితికి ముందే ఒక వేళ అవి రద్దయితే వాటికి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.

**- అర్హతలు, అనర్హతలు (243 - ఎఫ్)** : 11వ షెడ్యూల్ ద్వారా 29 అంశాలతో పంచాయతీలో కార్యకలాపాలను ఈ చట్టం నిర్ధారించింది.

**- ఆదాయ వనరులు (243 - హెచ్)** : పంచాయతీ సంస్థలకు గల వివిధ ఆదాయ వనరుల గురించిమ ఈ చట్టం పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్లు, పన్నుల ద్వారా ఆదాయం, భవనాల అద్దె మొదలైన వాటి ద్వారా ఈ సంస్థలు ఆదాయ వనరులను పొందుతాయి.

**- ఆర్థిక సంఘం (243 - ఐ)** : పంచాయతీల ఆర్థిక స్థితి సమీక్షకు ఒక ఆర్థిక సంఘాన్ని చట్టం ఏర్పరిచి, తగిన విధివిధానాలను పేర్కొంటోంది.

**- లెక్కల తనిఖీ ఖాతాలు (243 - జె)** : పంచాయతీల పద్దులు, వ్యయాలపై ఆడిటింగ్ చేయడానికి రాష్ట్ర ప్రభు త్వానికి తగిన అధికారం ఉంటుందని చట్టం పేర్కొంటోంది.

**- రాష్ట్ర ఎన్నికల సంఘం(243 - కె)** : పంచాయతీ సంస్థల ఎన్నికల నిర్వహణ, నియంత్రణ, పర్యవేక్షణ మొదలైన అధికారాలను రాష్ట్ర ఎన్నికల సంఘం కలిగి ఉంటుందని ఈ చట్టం పేర్కొంటోంది.

**- కేంద్రపాలిత ప్రాంతాలలో పంచాయతీలు ( 243 - ఎల్) :**

ఈ చట్టం ప్రకారం కేంద్ర పాలిత ప్రాంతాలలో పంచాయతీల ఏర్పాటు రద్దులకు సంబంధించిన వ్యవహారాలు మొదలైనవి రాష్ట్రపతి ఆదేశాల ప్రకారం ఉంటాయి.

**- కొన్ని ప్రాంతాల మినహాయింపు (243 - ఎం) :** షెడ్యూ ల్ ప్రాంతాల పరిపాలక మండళ్ళు ఉన్న రాష్ట్రాలలో పంచా యతీ రాజ్ సంస్థల ఏర్పాటుకు కొన్ని మినహాయింపులు ఉంటాయని ఈ చట్టంలో పొర్కొన్నారు.

**- కొన్ని చట్టాల కొనసాగింపు (243 - ఎన్) :** ఈ చట్టం ప్రకారం అమలులోకి రాకముందు వాడుకలో ఉన్న చట్టాలన్నీ శాసనసభ ప్రత్యేకంగా రద్దు చేయక పోతే అవి కొనసాగుతాయని ఇందులో పేర్కొన్నారు.

**- న్యాయస్థానాల జోక్యం లేదు (243 - ఒ) :** పంచాయ తీకి సం బంధించిన శాసనాల ఔచిత్యం

ఎన్నికల వ్యవ హారాలు మొదలైనవి ప్రశ్నిస్తూ ఎలాంటి దావాలను కూడా న్యాయస్థానంలో దాఖలు చేయవద్దని చట్టం పేర్కొంది.

**పంచాయతీల అధికారాలు, హక్కులు, బాధ్యతలు**

73వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 రాజ్యాంగంలో 243-జి ప్రకరణ ద్వారా 11వ షెడ్యూల్‌ను చేర్చింది. ఇందులో పంచాయతీ సంస్థల ప్రధాన విధులు, హక్కులు, అధికారాలు 29 ఉన్నాయి. అవి..

- వ్యవసాయం, వ్యవసాయ విస్తరణ
- భూసారాన్ని పెంపొందించడానికి చర్యలు తీసుకోవడం, భూ సంస్కరణలు అమలు
- చిన్ననీటి పారుదల, నీటి నిర్వహణ
- జంతువుల సంరక్షణ, కోళ్ళ పెంపకం, పశు సంరక్షణ

- ఉపాధి కోసం చేపల పెంపకం
- సామాజిక అడవుల నిర్వహణ
- అటవీ ఉత్పత్తులు
- చిన్న తరహా పరిశ్రమలు
- ఖాదీ, గ్రామీణ, కుటీర పరిశ్రమలు
- గ్రామీణ ఇండ్ల నిర్మాణం
- గ్రామీణ ప్రజలకు చక్కటి తాగునీటి సరఫరా
- ఇంధనం, పశుగ్రాసం
- రోడ్ల వంతెనలు, ఇతర ప్రసార మార్గాలు
- గ్రామీణ విద్యుత్, విద్యుత్ పంపిణీ
- సాంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి
- పేదరిక నిర్మూలన పథకం
- ప్రాథమిక సెకండరీ స్థాయి విద్య
- సాంకేతిక శిక్షణ, వృత్తి విద్య
- అనియత విద్య
- గ్రంథాలయాలు
- సాంస్కృతిక కార్యక్రమాలు

- మార్కెట్ సంఘాల నిర్వహణ

- ఆరోగ్యం, పారిశుధ్యం, వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాల నిర్వహణాబాధ్యత

- కుటుంబ సంక్షేమం త స్త్రీ శిశు సంక్షేమం

- సాంఘిక సంక్షేమం, వికలాంగుల సంక్షేమం

- బలహీన వర్గాల సంక్షేమం, అందులోనే ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి సంక్షేమం

- ప్రజాపంపిణీ వ్యవస్థ నిర్వహణ

- సామాజిక ఆస్తుల నిర్వహణ

- విధంగా 73వ రాజ్యాంగ చట్టం చక్కని పరిపాలనా వికేంద్రీకరణకు ఆదర్శపరమైన మైలురాయి అని చెప్పవచ్చు. అయితే ఈ వ్యవస్థ ఏ విధంగా ఆచరణలో ఉన్నది లేనిది పరిశీలించడం అవసరం.

## గ్రామీణ, పంచాయతీ రాజ్ సంస్థలు, ఒక పరిశీలన

73వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఏర్పడిన

పంచాయతీరాజ్ సంస్థలలో మూడు అంచెలు ఉంటాయి. వీటి నిర్మాణా నికి, నిర్వహణకు కావాల్సిన శాసనాలను రాష్ట్ర శాసనసభ చేస్తుంది. 73వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని అనుసరించి రాష్ట్రాలలో మూడంచెల ప్రభుత్వాలు ఉంటాయి.

**అవి.. 1. గ్రామ పంచాయతీ**

2. మండల పరిషత్ (మాధ్యమిక స్థాయి వ్యవస్థ)

3. జిల్లా పరిషత్

**గ్రామ పంచాయతీ** : పంచాయతీ రాజ్ సంస్థలలో గ్రామ పంచాయతీ మూల స్థంభం వంటిది.

సాధారణంగా ఒక గ్రామం లేదా కొన్ని చిన్న గ్రామాలు కలిసి గ్రామ పంచాయతీగా ఏర్పడతాయి. ప్రధానంగా గ్రామ పంచాయతీలో నాలుగు ప్రధానాంశాలు ఉంటాయి. అవి.. 1. పంచాయతీ 2. సర్పంచ్ 3. గ్రామసభ 4. సెక్రటరీ

పంచాయతీ అనేది గ్రామస్థాయిలో గ్రామ అనుబంధ

విషయాలపై చర్చా వేదికగా వ్యవహరిస్తుంది. సర్పంచ్, వార్డు సభ్యులు, దీనిలో ఉంటారు. వీరిని గ్రామంలోని రిజిస్టర్ ఓటర్లు ప్రతి ఐదేండ్లకొకసారి ఎన్నుకుంటారు. సర్పంచ్ గ్రామపంచాయతీ రాజకీయ కార్యనిర్వాహక అధిపతి. ఇతను పంచాయతీ ఆమోదించిన తీర్మానా లను పర్యవేక్షిస్తాడు. గ్రామ పంచాయతీలోని గ్రామ సభలో గ్రామంలోని రిజిస్టర్ ఓటర్లు సభ్యులుగా ఉం టారు. వీరు గ్రామానికి సంబంధించిన నివేదికనలను పరిశీలిస్తారు.

**ప్రధాన విధులు** : తాగునీరు, వ్యవసాయ విస్తరణ, నీటి పారుదల, పారిశుధ్యం వంటి ప్రజాప్రయోజన వ్యవహా రాలను నిర్వహించే బాధ్యత గ్రామపంచాయ తీలకు ఉంది. రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లో గ్రామ పంచాయతీలకు గల అధికారాలు, విధులు ప్రస్తావనలో ఉన్నాయి. సాధా రణంగా ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ విధులను

నిర్వహించే బాధ్యత గ్రామ పంచాయతీలకు ఉంటుంది.

**మండల పరిషత్ (మాధ్యమిక స్థాయి వ్యవస్థ)**

పంచాయతీ రాజ్ వ్యవస్థలో రెండవది మండల పరిషత్. దీనికి వివిధ రాష్ట్రాలలో వివిధ రకాల పేర్లు న్నాయి. కొన్ని పంచాయతీలను కలిపి మండల పరిషత్ ని ఏర్పాటు చేస్తారు. ఈ వ్యవస్థ చిన్న రాష్ట్రాలలో ఉండక పోవచ్చు. ఈ వ్యవస్థలోని ప్రధానాంశాలు మూడు..

1. మండల పరిషత్ (ఇది శాసన బద్దమైన సంస్థ)
2. మండల పరిషత్ అధ్యక్షుడు (ఇతడు పరిషత్‌కు రాజకీయ అధిపతి)
3. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఇతడు పరిషత్ కు పరిపాలనా అధిపతి)

గ్రామ పంచాయతీ నిర్వహించే వివిధ కార్యకలాపాలను సమన్వయం చేసే ప్రధానమైన అధికారాలు మండల పరిషత్‌కు ఉంటాయి.

# పంచాయతీరాజ్ వ్యవస్థ- మున్సిపాలిటీలు

♦ భారతదేశంలో పంచాయతీరాజ్ అనే మాట గ్రామీణ ప్రాంతాలలో స్థానిక స్వపరిపాలనకు సంబంధించినది.

♦ ఆధునిక కాలంలో బ్రిటీష్ వారు భారతదేశానికి వచ్చిన తరువాత జిల్లాను ఒక పరిపాలనా యూనిట్‌గా తీసుకుని 1772ల కలెక్టర్ అనే పదవిని ప్రవేశపెట్టారు.

♦ 1726లో బొంబాయి, కలకత్తా నగరాలలో మేయర్ బోర్డులను ఏర్పాటు చేశారు.

♦ 1793లో మద్రాస్, బొంబాయి, కలకత్తా నగరాలలో వేర్వేరుగా మున్సిపల్ పరిపాలనను ప్రారంభించారు.

♦ 1870లో లార్డ్ మేయో ఆర్థిక వికేంద్రీకరణ తీర్మానం ప్రవేశపెట్టాడు.

♦ 1882లో లార్డ్ రిప్పన్ కాలంలో పనిచేసిన తీర్మానాలను స్థానిక స్వపరిపాలన సంస్థలపట్ల 'మాగ్నాకార్టా'గా అభివర్ణిస్తారు. లార్డ్ రిప్పన్‌ను 'స్థానిక సంస్థల పితామహుడు'గా పేర్కొంటుంటారు.

♦ రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లోని రాష్ట్ర జాబితాలో ఐదవ అంశం స్థానిక స్వపరిపాలన.

♦ స్థానిక ప్రభుత్వాలు అనే అంశాన్ని రాజ్యాంగంలోని 4వ భాగంలో 40వ నిబంధనలో చేర్చారు.

♦ 1952లో కేంద్రప్రభుత్వం సామాజికాభివృద్ధి కార్యక్రమం, 1953లో జాతీయ విస్తరణ సేవా పథకం ప్రారంభించింది.

♦ ఈ పథకాల అమలును పర్యవేక్షించి సూచనలు చేయడం కోసం

కేంద్రప్రభుత్వం బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

♦ బల్వంతరాయ్ మెహతా కమిటీని ప్రభుత్వం 1957, జనవరిలో నియమించింది. ఈ కమిటీ తన నివేదికను 1957 నవంబర్‌లో సమర్పించింది.

♦ బల్వంతరాయ్ మెహతా కమిటీ 'ప్రజాస్వామ్య వికేంద్రీ కరణ'ను లేదా పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫార్సు చేసింది.

♦ మూడంచెల విధానంలో ఉన్నత స్థాయిలో జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్, మధ్యస్థాయిలో పంచాయతీ సమితి, గ్రామ స్థాయిలో పంచాయతీరాజ్ ఉంటాయి.

♦ 1802లో రూపొందించిన రెగ్యులేషన్ చట్టం నెం.29 ప్రవేశంతో పంచాయతీ విధానం ప్రారంభమైంది.

♦ 1884లో స్థానిక బోర్డుల చట్టంలోని అంశాలను తగ్గించేందుకు మొదటిసారిగా 1915లో మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది.

♦ 1920లో మద్రాసు పంచాయతీల చట్టం రూపొందించింది.

♦ 1930లో అమలులోకి వచ్చిన మద్రాసు స్థానికల బోర్డు చట్టం వల్ల 1920లో ఏర్పడ్డ మద్రాసు పంచాయతీ చట్టం రద్దయింది.

♦ 1935లో జిల్లా పంచాయతీ అధికారులు, అసిస్టెంట్ పంచాయతీ అధికారులు నియమితులయ్యారు.

♦ 1946 మద్రాసు పంచాయతీ చట్టం రూపొందించిన వెంటనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.

♦ రాజ్యాంగం అమలులోకి వచ్చాక రాజ్యాంగంలో నిర్దేశిక నియమాలలో నిబంధన 40లో గ్రామ పంచాయతీల గురించి

పేర్కొన్నారు.

## బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫార్సులు

♦ 1952లో ప్రవేశపెట్టిన సమాజ అభివృద్ధి పథకం, 1953లో ప్రవేశపెట్టిన సమాజ విస్తరణ పథకాల అమలు తీరును పరిశీలించేందుకు బల్వంతరాయ్ మెహతా కమిటీని ఏర్పాటు చేశారు.

♦ 1958లో జాతీయ అభివృద్ధి మండలి నివేదికను ఆమోదించింది.

♦ దేశంలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

♦ పంచాయతీరాజ్ సంస్థలకు, ప్రణాళిక, అభివృద్ధికి సంబంధించిన అన్ని కార్యకలాపాలు అప్పగించాలి.

♦ ఈ సిఫార్సులకు అనుగుణంగా పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం రాజస్థాన్.

♦ రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో 1959 అక్టోబర్ 2న ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రారంభించారు.

♦ 1959 నవంబర్ 1న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రారంభించింది.

♦ పంచాయతీరాజ్ వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించి బలోపేతం చేయడానికి జనతా ప్రభుత్వం 1977లో మరో కమిటీని అశోక్ మెహతా అధ్యక్షతన ఏర్పాటు చేసింది.

## అశోక్ మెహతా కమిటీ సిఫార్సులు

♦ 1977 డిసెంబర్‌లో అశోక్ మెహతా అధ్యక్షతన 14 మంది సభ్యులతో కమిటీ నియమితమైంది.

♦ స్థానిక సంస్థల పనితీరును పరిశీలించి, లోపాలను గుర్తించి, సంస్కరించేందుకు సూచనలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

♦ 1978లో అశోక్ మెహతా కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది.

♦ అశోక్ మెహతా కమిటీ తన నివేదికలో మొత్తం 132 సిఫార్సులు చేసింది.

♦ మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ స్థానంలో రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫార్సు చేసింది.

♦ జిల్లాస్థాయిలో అధికార వికేంద్రీకరణ జరగాలని సిఫార్సు చేసింది.

♦ పంచాయతీ ఎన్నికలల రాజకీయ పార్టీలను పోటీచేయడానికి అనుమతించాలని సిఫార్సు చేసింది.

♦ పంచాయతీరాజ్ సంస్థలకు తనకు కావాల్సిన నిధుల కోసం పన్నులను వేసి, వసూలు చేసుకునే అధికారం ఉండాలి.

♦ ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా మేరకు రిజర్వేషన్లు కల్పించాలి.

♦ అశోక్ మెహతా సూచనల అనంతరం దేశంలో అనేక రాష్ట్రాలు స్థానిక సంస్థలను పటిష్టపరిచేందుకు చర్యలు చేపట్టాయి. అందువల్ల 1978 తరువాత దశను పునరుజ్జీవ దశ లేదా రెండవ తరం పంచాయతీలని పేర్కొంటారు.

♦ 1959-78ని ప్రారంభ లేదా మొదటితరం పంచాయతీ వ్యవస్థ అని పేర్కొంటారు.

## జి.వి.కె.రావు కమిటీ – సిఫార్సులు

♦ ప్రణాళికా సంఘం 1985లో జి.వి.కె.రావు అధ్యక్షతన పంచాయతీ పరిపాలనాభివృద్ధికి, దారిద్ర్య నివారణకు సూచనలు

చేయడానికి ఒక కమిటీని నియమించింది. రాష్ట్రస్థాయిలో కొన్ని ప్రణాళిక బాధ్యతలను జిల్లా ప్రణాళికా బోర్డుకు అప్పగించాలి.

♦ క్రమం తప్పక గడువు కాలం లోపల పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి.

♦ ఈ కమిటీ అభివృద్ధి కార్యకలాపాలలో క్రమంగా కలెక్టర్ పాత్రను తగ్గించాలని సిఫార్సు చేసింది.

ఎల్.ఎం.సింఘ్వి కమిటీ సిఫార్సులు

♦ 1986లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం పంచాయతీరాజ్ సంస్థల సంస్కరణలకు ఎల్.ఎం.సింఘ్వి అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది.

♦ పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగబద్ధ హోదా కల్పించాలని సిఫార్సు చేసింది. దీనికోసం రాజ్యాంగానికి సవరణ చేయాలని సూచించింది.

♦ పంచాయతీరాజ్ సంస్థలు ఎన్నికలు, రద్దు మొదలైన మొదలైన తీర్పునిచ్చేందుకు జ్యుడీషియల్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని సూచించింది.

♦ రాజ్యాంగ బిల్లును 1991, సెప్టెంబర్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టింది.

♦ పంచాయతీలపై రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభ 1992 డిసెంబర్ 22న, రాజ్యసభ 1992 డిసెంబర్ 23న ఆమోదించాయి.

♦ 17 రాష్ట్రాలు ఈ బిల్లును ఆమోదించడంతో రాష్ట్రపతి 1993 ఏప్రిల్ 20న బిల్లుపై సంతకం చేశారు.

# మండల పరిషత్ సమాచార దర్శిని

సంకలనం, రూపకల్పన

**ఎ.ఎం.ఆర్. - అపార్డ్ మరియు ప్రియ, ఎ.పి.**

**శ్రీ సి. ఉమామహేశ్వరరావు**, ఐ.ఎ.ఎస్.,
కమీషనర్

**ఎ.యం.ఆర్.-ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్**
(గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్)
**రాజేంద్రనగర్, హైదరాబాద్-500 030, ఎ.పి.**
ఫోన్ : (040) – 24014027, 24015959, 24015337
ఫ్యాక్స్ : (040) – 24018656

# ముందుమాట

గ్రామాలు బాగు పడాలి, గ్రామీణ వ్యవస్థ బల పడాలి, స్వయం సమృద్ధి కావాలి. 73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తితో పంచాయితీరాజ్ సంస్థలు ఈ లక్ష్యాన్ని సాధించాలి. అందుకోసం ప్రజాప్రతినిధులు, ప్రజలు స్థానిక స్వపరిపాలనలో భాగస్వాములు కావాలి. ప్రజా స్వామ్యాన్ని, ప్రజా సంస్థలను రక్షించుకోవలసినారు, సంరక్షించుకోవలసిన వారు అంతిమంగా ప్రజలు, ప్రజాప్రతినిధులే.

ఈ బాధ్యత నెరవేరాలంటే ప్రజాప్రతినిధులకు, ప్రజలకు పంచాయితీ రాజ్ వ్యవస్థ పట్ల అవగాహన కలిగి వుండటం అవసరం అనే ఉద్దేశ్యంతో పంచాయితీరాజ్ వ్యవస్థలోని గ్రామ పంచాయితీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు విడివిడిగా సమాచార మార్గదర్శినులను రూపొందించడం జరిగింది.

పంచాయితీ రాజ్ వ్యవస్థను పరిపుష్టం చేయడం కోసం నిరంతరం కృషి చేస్తున్న **ప్రియ - ఆంధ్రప్రదేశ్ శాఖ** తో కలిసి ఎ.యం.ఆర్. ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమీ (అపార్డు) ఈ సంకలనాలను రూపొందించింది. పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్టం చేయడానికి, ప్రజలలో అవగాహన పెంచడానికి ప్రియా లాంటి స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో 'అపార్డు' ఇలాంటి ప్రయత్నాలను భవిష్యత్తులో కూడా కొనసాగించుతుంది.

ఈ సంకలనాల రూపకల్పనా ప్రాజెక్టు సమన్వయ కర్త శ్రీ కె. వెంకటకృష్ణ, ఫ్యాకల్టీ మెంబర్, అపార్డు మరియు సంకలన కర్తలు శ్రీ వై. రామారావు, అడిషనల్ కమీషనర్, సిపిఆర్&ఆర్ఇ (రిటైర్డ్), శ్రీ ఎ. గవర్రాజు, ఫ్యాకల్టీ మెంబర్, ఇ.టి.సి., రాజేంద్రనగర్ గార్లకు అభినందనలు. అలాగే ఈ సంకలనాలను రూపొందించడంలో తగు సూచనలను, సలహాలను అందించిన ప్రియా సిబ్బంది మరియు ఇతర నిపుణులకు కృతజ్ఞతలు.

పంచాయితీ రాజ్ వ్యవస్థలోని వివిధ సంస్థల, ప్రజా ప్రతినిధుల, అధికారుల విధులు బాధ్యతలను ఈ 'సంకలనం'లో సమగ్రంగా పొందుపరచడం జరిగింది. ప్రభుత్వ శాసనాలు, ఉత్తర్వులు, మార్గదర్శకాలు, సంబంధిత శాఖలు రూపొందించిన విధి విధానాల ఆధారంగా 'సంకలనం' ను రూపొందించడం జరిగింది.

పంచాయితీ రాజ్ వ్యవస్థకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఒక చోటకు చేర్చి రూపొందించబడిన యీ 'సంకలనం' ప్రజాప్రతినిధులకు, ప్రజలకు చక్కగా ఉపయోగపడాలని, తద్వారా పంచాయితీరాజ్ వ్యవస్థ బలపడాలన్నది మా ఆకాంక్ష. ఈ సంకలనాలపై మీ సలహాలను, సూచనలను తెలియజేస్తే తదుపరి ప్రచురణలో తగు మార్పులు చేయడం జరుగుతుంది.

అభినందనలతో.....

మీ
**(సి. ఉమామహేశ్వరరావు)** ఐ.ఎ.ఎస్.
కమీషనర్.

# కృతజ్ఞతలు

ప్రజాసంస్థలు సక్రమంగా పనిచేయడానికి అవి చేయాల్సిన విధులు, బాధ్యతల మీద స్పష్టత అవసరం. పంచాయితీ రాజ్ సంస్థల విధులు, బాధ్యతలు పంచాయితీ రాజ్ చట్టం 1994లో పొందు పరచబడినవి. ఆ చట్టం ఆధారంగా అనేక ప్రభుత్వ ఆదేశాలు, మార్గదర్శకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఈ సంస్థలకు పాత్ర కల్పిస్తు వివిధ శాఖలు జారీ చేసిన ఉత్తర్వుల ఆధారంగా ఈ 'సంకలనాన్ని' రూపొందించడం జరిగింది.

పౌర సమాజ సంస్థలను, ప్రజలను చైతన్యం చేయడం ద్వారా పంచాయితీ రాజ్ వ్యవస్థను పరిపుష్టం చేయడం కోసం నిరంతరం కృషి చేస్తున్న 'ప్రియ – ఆంధ్రప్రదేశ్ శాఖ' మరియు 'అపార్డు' సంయుక్తంగా ఈ సంకలనాలను తయారు చేయడం జరిగింది.

ముఖ్యంగా ఈ సంకలనాల రూపకల్పనలో పూర్తి సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించిన అపార్డు కమీషనర్ శ్రీ సి. ఉమామహేశ్వరరావు ఐ.ఎ.ఎస్, శ్రీ కె. తిరుపతయ్య, ఐ.ఎఫ్.ఎస్. గార్లకు కృతజ్ఞతలు.

ఈ సంకలనాలను తయారు చేయడంలో అన్ని విధాలుగా సహకరించిన ప్రియ సంస్థ కో–ఆర్డినేటర్స్ శ్రీమతి జె. లక్ష్మి, శ్రీ కె. పవన్‌కుమార్, శ్రీ శ్రీరామ్‌గార్లకు కృతజ్ఞతలు.

అదే విధంగా ఈ సంకలనాలపై తమ అమూల్యమైన సూచనలను చేసిన ప్రొఫెసర్ ఎల్.ఎస్.యన్. మూర్తి, శ్రీ శేషా చార్యులు, శ్రీ సయ్యద్ అహ్మద్, శ్రీ మహ్మద్ తక్విద్దీన్, సి.ఎ.ఓ., సి.పి.ఆర్. గార్లకు కృతజ్ఞతలు.

ఈ సంకలనాలను పరిశీలించి తమ సూచనలను అందచేసిన అపార్డు సభ్యులు శ్రీ సి. శంకర్ రెడ్డి జాయింట్ డైరెక్టరు, శ్రీ కె. వీరారెడ్డి జాయింట్ డైరెక్టరు, శ్రీ వి.యస్. ఆర్. ఆచారి, డిప్యుటీ డైరెక్టరు,

శ్రీ వెంకటేశ్వర రావు, కన్సల్టెంట్ గార్లకు కృతజ్ఞతలు.

ఈ సంకలనాలను రూపొందించటంలో అహోరాత్రులు శ్రమించిన శ్రీ రామారావు, శ్రీ గవర్రాజు గార్లకు కృతజ్ఞతలు.

ఈ సంకలనం రూపకల్పనలో సహకరించిన వివిధ శాఖల అధికారులందరికి ధన్యవాదాలు.

తేది : 01-02-2005

**కె. వెంకటకృష్ణ**

ప్రాజెక్టు సమన్వయ కర్త

# విషయసూచిక


| క్ర.సం. | | పేజి. నెం. |
|---|---|---|
| 1. | ప్రజాస్వామ్య వికేంద్రీకరణ – పంచాయతీరాజ్ వ్యవస్థ | 7 |
| 2. | మండల పరిషత్తు నిర్మాణము | 20 |
| 3. | మండల పరిషత్తు విధులు – అధికారాలు | 23 |
| 4. | యం.పి.పి. అధికారాలు – బాధ్యతలు | 25 |
| 5. | యం.పి.టి.సి. సభ్యుల విధులు – అధికారాలు | 27 |
| 6. | యం.పి.డి.ఓ. అధికారాలు – బాధ్యతలు | 29 |
| 7. | ఇ.ఓ.పి.ఆర్.&ఆర్.డి. విధులు – బాధ్యతలు | 32 |
| 8. | మండల పరిషత్తు సూపరింటెండెంటు బాధ్యతలు | 35 |
| 9. | మండల విద్యాశాఖాధికారి విధులు – బాధ్యతలు | 37 |
| 10. | మండల ఇంజనీరింగు అధికారి విధులు – బాధ్యతలు | 41 |
| 11. | వర్కు ఇన్స్పెక్టర్ విధులు – బాధ్యతలు | 43 |
| 12. | గ్యాంగ్‌మేన్ బాధ్యతలు | 44 |
| 13. | మండల పరిషత్తు కార్యాలయ నిర్వహణ పద్ధతులు | 45 |
| 14. | మండల పరిషత్తు సమావేశములు | 49 |
| 15. | మండలపరిషత్తు అధ్యక్షుడు/ఉపాధ్యక్షుడిపై అవిశ్వాసం–రాజీనామ తీర్మానం | 55 |
| 16. | మండల పరిషత్తు ఆదాయ వనరులు | 56 |
| 17. | మండల పరిషత్ వ్యయాలకు సంబంధించిన నియమాలు | 59 |
| 18. | ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ | 63 |
| 19. | రిజిష్టర్ల నిర్వహణ | 65 |
| 20. | మండల పరిషత్ బడ్జెట్టు | 68 |
| 21. | మండల పరిషత్తు ఆడిట్ | 69 |
| 22. | మండల పరిషత్తు వార్షిక పరిపాలన నివేదిక | 70 |
| 23. | పోయిన రికార్డులను పునఃనిర్మాణం చేయుట | 71 |
| 24. | మండల ప్రణాళిక | 73 |

| | | |
|---|---|---|
| 25. | అనుబంధం-1 (73వ రాజ్యాంగ సవరణ) | 75 |
| 26. | అనుబంధం-2 (గిరిజన ప్రాంతాలలో పంచాయితీ విస్తరణ చట్టం-1998) | 84 |
| 27. | అనుబంధం-3 (మండల పరిషత్ నిర్వహించవలసిన రిజిష్టర్లు) | 87 |
| 28. | అనుబంధం-4 (సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన) | 94 |
| 29. | అనుబంధం-5 (తాగు నీరు, పారిశుద్ధ్యం - పం.రాజ్ సంస్థల పాత్ర) | 97 |
| 30. | అనుబంధం-6 (ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి మరియు వృక్షముల చట్టం) | 103 |
| 31. | అనుబంధం-7 (పం.రాజ్ సంస్థల ప్రజాప్రతినిధులకు శిక్షణ) | 106 |
| 32. | అనుబంధం-8 (ప్రజా అంచనాలు) | 108 |
| 33. | అనుబంధం-9 (రిజర్వేషన్లు) | 110 |
| 34. | అనుబంధం-9 (ఆంధ్రప్రదేశ్ అమలవుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు) | 115 |
| 35. | అనుబంధం-10 (జి.ఓ.లు) | 128 |

# 1. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ - పంచాయితీరాజ్ వ్యవస్థ

**ఉపోద్ఘాతం**

ప్రజాస్వామ్య పరిపాలన అంటే, అధికారంలో ప్రజలందరూ పాలు పంచుకోవడమే. జాతి నిర్మాణములో ప్రజలందరూ తమ అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకొని పరిపాలనలో భాగస్వాములుగా ఉండే జీవన విధానం. దేశంలో ప్రజలందరూ భాగస్వాములు కావడం అంటే కొంతమంది ప్రతినిధులను ఎన్నుకొని చట్టాలు చేసుకొని, ఆ చట్టాల కనుగుణంగా వ్యవస్థలను ఏర్పాటు చేసుకొని పరిపాలన చేసుకోవడమే.

అందువలననే పరిపాలనా సౌలభ్యం కోసం, ఎక్కువ సంఖ్యలో ప్రజలు పాల్గొనేందుకు వీలుగా మన రాజ్యాంగం కేంద్రంలో పార్లమెంటు, రాష్ట్ర స్థాయిలో శాసన సభలు, జిల్లాల స్థాయిలో స్థానిక పరిపాలనను ఏర్పరచింది. మన రాజ్యాంగం ఆదేశ సూత్రాలలోని 40వ ఆర్టికల్‌లో స్థానిక స్వపరిపాలన యొక్క ప్రాముఖ్యతను గురించి చెప్పబడింది.

స్థానిక సంస్థలను బలోపేతం చేయడానికి బల్వంతరాయ్ మెహతా ఆధ్వర్యంలో కమిటీని వేసింది. ఆ కమిటీ సిఫార్సుల ఆధారముగా 1959వ సం॥లో పంచాయితీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. మనరాష్ట్రం, మరియు రాజస్థాన్ మొట్టమొదటగా పంచాయితీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాయి. అందుకోసం 1959సం॥ పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్ చట్టాలు ఏర్పాటుతో మూడంచెల వ్యవస్థకు శ్రీకారం జరిగింది.

**అప్పటి నుండి స్థానిక పరిపాలన కోసం**

| | | |
|---|---|---|
| గ్రామస్థాయిలో | - | పంచాయితీలు |
| మధ్యస్థాయిలో | - | పంచాయితీ సమితులు |
| జిల్లాస్థాయిలో | - | జిల్లా పరిషత్‌లు ఏర్పాటయినాయి. |

తరువాత కాలంలో మనరాష్ట్రంలో పంచాయితీల పాలనకోసం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ వలన, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలో అమలవుతున్న రెండు చట్టాలను (మద్రాసు పంచాయితీల చట్టం - 1950, హైదరాబాద్ గ్రామ పంచాయితీల చట్టం - 1956)లను రద్దు పరచి 1964లో ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీల చట్టం ఏర్పాటు చేసుకున్నాము.

పరిపాలనలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అశోక్ మెహతా కమిటీ 1978 సిఫార్సుల ఆధారముగా 330 పంచాయితీ సమితుల స్థానంలో 1096 మండల పరిషత్తులను ఏర్పాటు చేయటం, అందుకోసం 1986లో మండల, జిల్లా పరిషత్ చట్టాలను చేయడం జరిగింది. ఎన్నిచట్టాలు చేసినా వివిధ కారణాల వలన పంచాయితీరాజ్ సంస్థలు అనుకున్నంతగా గ్రామాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించ లేక పోయాయి. ఆకారణాలేమిటో క్రింద చూద్దాం.

## పంచాయితీరాజ్ సంస్థలు బలహీన పడటానికి కారణాలు :

1. ఎన్ని సంస్కరణలు చేసినా, ఈ సంస్థలకు ఇంతకాలం రాజ్యాంగ ప్రతిపత్తి లేకపోవటం వల్ల నిర్లక్ష్యానికి గురైనాయి.
2. దేశ జనాభాలోని అత్యధిక సంఖ్యాకులైన షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతులు మరియు స్త్రీలకు ఈ సంస్థలలో సరియైన ప్రాతినిధ్యం లేకపోవటం
3. ఈ సంస్థలకు సక్రమంగా ఎన్నికలు జరిపించకపోవటం.
4. ఈ సంస్థలు చేయాల్సిన విధులేమిటో స్పష్టంగా నిర్దేశించక పోవటం.
5. బాధ్యతల్ని నిర్వర్తించటానికి కావాల్సిన నిధుల్ని, అధికారాల్ని యివ్వకపోవటం.
6. ఈ సంస్థల పట్ల ప్రజలకు సరైన చైతన్యాన్ని, స్పృహను కల్పించక పోవటం.
7. పై స్థాయిలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ ఆధిపత్యానికి పంచాయితీ రాజ్ సంస్థల ఎదుగుదల గండి కొడుతుందని భావించటం.
8. ఈ సంస్థల్ని సమర్థవంతంగా నడిపించేందుకు స్థానిక నాయకత్వానికి సరైన శిక్షణ లేకపోవటం.

రాష్ట్రస్థాయిలో ఎన్నిచట్టాలు చేసినాకూడా, రాజ్యాంగ ప్రతిపత్తి లేకపోవడం వలన సరైన సమయంలో ఎన్నికలు జరపకపోవడం, రాష్ట్రాలు స్థానిక సంస్థలను, ప్రతినిధులను చిన్నచూపు చూడటంతో కేంద్ర ప్రభుత్వం పంచాయితీరాజ్ వ్యవస్థను అభివృద్ధి పరచి, దేశమంతా ఒకేరకమైన వ్యవస్థ ఏర్పాటుకోసం 1992వ సం॥లో 73వ రాజ్యాంగ సవరణ పార్లమెంట్ ఆమోదం పొందింది. దీనిప్రకారం రాష్ట్రాలు, అక్కడి పరిస్థితులకు అనుకూలంగా చిన్న చిన్న మార్పులతో చట్టాలు చేశాయి. (73వ రాజ్యాంగ సరవణ చట్టం నిజ ప్రతిని అనుబంధం-9 లో చూపబడింది.)

## వివిధ రాష్ట్రాలలో పంచాయితీ రాజ్ సంస్థలు - వాటి తీరు తెన్నులు

73వ రాజ్యాంగ సవరణ తర్వాత అన్ని రాష్ట్ర ప్రభుత్వాలూ తప్పనిసరిగా చేయాల్సిన అంశాలను తమ పంచాయితీ రాజ్ చట్టాలలో పొందు పరచి అమలు చేశాయి. అయితే పంచాయితీ రాజ్ సంస్థలు స్థానిక స్వపరిపాలనా వ్యవస్థలుగా సాధికారత సాధించాలంటే క్రింది అంశాలలో స్వయం నిర్ణయాధికారం చాలా అవసరం.

- వివిధ స్థాయిలో చేపట్టాల్సి 'విధులు' నిర్ధిష్టంగా పేర్కొని బదిలీ చేయటం.
- విధులను సక్రమంగా నిర్వహించటానికి కావలసిన 'నిధులను' సమకూర్చుకునే వాతావరణం కలగజేయటం.
- విధుల నిర్వహణకు అవసరమైన 'అధికార యంత్రాంగాన్ని' ఈ సంస్థలకు అధీనం చేయటం.
- స్వయం నిర్ణయాల్ని చేసుకొని అమలుచేసే 'స్వేచ్ఛను' ఈ సంస్థలకు యివ్వటం.

పై విషయాలలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చాలా చొరవ తీసుకుని ముందుకు పోతున్నాయి. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా చర్యలు చేపట్టాల్సి ఉంది.

మన దేశంలో బాగా చొరవ తీసుకొని పంచాయితీ రాజ్ సంస్థలను బలోపేతం చేసిన కొన్ని రాష్ట్రాలను ఇప్పుడు పరిశీలిద్దాం.

## కేరళ :

పంచాయితీ రాజ్ సంస్థలను బలోపేతం చేయటంలో ఈ రాష్ట్రం చాలా ముందుంది.

1. లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలోనే జరుగుతుంది. నియమ నిబంధనల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేసి, చర్చ ద్వారా గ్రామ సభలో ఎంపిక చేసిన లబ్దిదారుల జాబితాను మార్చే అధికారం ఎవరికీ లేదు. ప్రజావసరాలను గ్రామ సభలో చర్చించి తయారు చేసిన ప్రణాళికను తూచా తప్పకుండా అమలు చేస్తారు.
2. రాష్ట్ర ప్రణాళికా బడ్జెట్‌లో పంచాయితీ సంస్థలకు 35% నుండి 40% నిధులు కేటాయించి వాటిని ఎలా ఖర్చు పెట్టాలో ఆ సంస్థల స్వయం నిర్ణయానికే వదలి పెట్టటం జరిగింది.
3. పంచాయితీ రాజ్ ప్రజా ప్రతినిధుల మీదవచ్చిన అభియోగాలపై "అంబుడ్స్ మెన్" అనే స్వతంత్ర సంస్థ విచారణ జరిపి తీర్పు నిస్తుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ జోక్యం ఉండదు.
4. స్వయం సహాయక సంఘాలన్నీ పంచాయితీ రాజ్ సంస్థల అధీనంలో ఉంచి, ఆ కమిటీలకు ఈ సంస్థల ద్వారానే నిధులు విడుదల చేయబడతాయి.
5. వ్యవసాయం, పశుగణాభివృద్ధి, ఆరోగ్యం, చేపలు, చిన్న తరహా పరిశ్రమలు ఇతర సంక్షేమ శాఖల అధికారులందరినీ పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీ చేసి వాటి అధీనంలో ఉంచారు.
6. ప్రజలు ఈ సంస్థల కార్యాలయపు రిజిష్టర్లు పరిశీలించవచ్చును, నకలునూ పొందవచ్చును.

## మధ్యప్రదేశ్ :

1. గ్రామ సభకు సభ్యులలో 1/5 వంతు మంది 'కోరంగా' నిర్ణయించారు. హాజరైన వారిలో కనీసం 1/3 మంది దళిత, మహిళ వర్గాలుండాలి. 'కోరం' లేని గ్రామ సభ నిర్ణయాలకు విలువ లేదు.
2. గ్రామ సభ చర్చల్లో భేదాభిప్రాయాలు వస్తే రహస్య బ్యాలెట్ ద్వారా నిర్ణయించాలి.
3. లబ్ధిదారుల సంఘాలన్నీ గ్రామసభలోనే ఎన్నుకోబడాలి. ఈ సంఘాలు పంచాయితీల పర్యవేక్షణలో పనిచేస్తాయి.
4. గ్రామ స్థాయిలోని పాఠశాల భవనాలు, చేతి పంపులు, ఇతర ప్రభుత్వ ఆస్తుల్ని గ్రామ పంచాయితీల పరం చేయబడ్డాయి.
5. కనీసం 20 నుండి 25 మంది విద్యార్థులున్న చోట ప్రజలు ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా ఏర్పాటు చేసుకున్న పాఠశాలకు ప్రభుత్వం తనవంతు సాయం చేస్తుంది.
6. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలు జిల్లా పరిషత్తులో విలీనం చేయబడినాయి.
7. రాష్ట్ర ఆర్థిక సంఘం చేసే సిఫార్సులను తప్పనిసరిగా ఆమోదించాలి.

**కర్ణాటక :**

1. పరిపాలనా సౌలభ్యం కోసం గ్రామ పంచాయితీలను కుదించారు.
2. గ్రామ స్థాయిలో ఉత్పత్తి కమిటీ, సాంఘిక న్యాయం కమిటీ, సౌకర్యాల కల్పన కమిటీ అనే మూడు స్థాయీ సంఘాలను ఏర్పాటు చేశారు.
3. రాజ్యాంగం 11వ షెడ్యూలులో చెప్పిన 29 అంశాలను పంచాయితీ రాజ్ సంస్థలకు బదిలీ చేశారు.
4. గ్రామ స్థాయిలో జల నిధిని ఏర్పాటు చేసి గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య కార్యక్రమాన్ని గ్రామ పంచాయితీలకు యివ్వటం జరిగింది.
5. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థను జిల్లా పరిషత్తులో పూర్తిగా విలీనం చేసి, గ్రామీణాభివృద్ధి అధికారులందరినీ ఈ సంస్థల పరిధిలోనికి తీసుకురావటం జరిగింది.
6. రెవెన్యూ శాఖలో 'జమాబంది' నిర్వహించినట్లు గానే పంచాయితీ రాజ్ సంస్థలలో కూడా వసూళ్ళు, లెక్కలు ఇతర అంశాల మీద 'జమాబంది' నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనటానికి అవకాశం కల్పించబడింది.

**పశ్చిమ బెంగాల్ :**

1978 నుండీ పంచాయితీ రాజ్ సంస్థలకు నిరాటంకంగా ఎన్నికలు జరుపుతున్న ఏకైక రాష్ట్రం పశ్చిమ బెంగాల్.

1. గ్రామ పంచాయితీలకు 'భూసంస్కరణల అమలు' బాధ్యతను అప్పజెప్పి విజయం సాధించింది.
2. గ్రామీణ పారిశుద్ధ్యాన్ని గ్రామ పంచాయితీలకు అప్పజెప్పి నూరు శాతం విజయం సాధించింది. (ఉదా: మిడ్నాపూర్ గ్రామ పంచాయితీ)
3. పంచాయితీ రాజ్ సంస్థలలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు తరచూ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి సామర్థ్యాన్ని పెంచే కృషి చేయటం జరుగుతున్నది.
4. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలను జిల్లా పరిషత్‌లో విలీనం చేయటం జరిగింది.

**మహారాష్ట్ర :**

1. జిల్లా స్థాయిలో అభివృద్ధి శాఖలను, రెవెన్యూ శాఖలను వేరు చేసి రెవెన్యూ పాలనకు అధిపతిగా కలెక్టరు, అభివృద్ధి శాఖలకు అధిపతిగా జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి సారధ్యం వహిస్తారు. ఇద్దరూ సమాన హోదా కల ఐ.ఎ.ఎస్. అధికారులు.
2. వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య, చిన్న తరహా పరిశ్రమలు, గృహ నిర్మాణం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మొదలయిన శాఖలన్నీ జిల్లా పరిషత్ ఆధీనంలో పనిచేస్తాయి.
3. గ్రామ పంచాయితీ స్థాయిలో "గ్రామ అభివృద్ధి కమిటీ"లకు ఏర్పాటు చేసి వివిధ శాఖల కార్యక్రమాలను

సమన్వయ పరుస్తున్నారు.

4. గ్రామ సభలలో మహిళా ప్రాధాన్యాన్ని, ప్రభావాన్ని చూపేందుకు ముందు మహిళా గ్రామసభ, తర్వాత సాధారణ గ్రామ సభ నిర్వహిస్తారు.

5. పంచాయితీ రాజ్ సంస్థల స్వయం ప్రతిపత్తిని కాపాడటానికి శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులకు ఈ సంస్థలలో పదవిరీత్యా సభ్యులుగా చేర్చలేదు. ఈ సంస్థల సాధారణ సమావేశాలకు వీరు హాజరు కారు.

## ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టం 1994

**ఈ చట్టంలో మొత్తం 278 విభాగాలున్నాయి.**

ఈ చట్టం మొత్తాన్ని 8 అధ్యాయాలుగా విభజించారు. 278 సెక్షన్లు ఉన్నాయి.

- 1 మరియు 2 సెక్షన్లు, చట్టం గురించి వివరణ, పరిధిని చెబుతాయి.
- 3 నుండి 147, మరియు 263 సెక్షన్లు గ్రామ పంచాయితీలకు వర్తిస్థాయి.
- 147 నుండి 199 సెక్షన్లు మరియు 243, 244 సెక్షన్లు మండల పరిషత్, జిల్లా పరిషత్తులకు వర్తిస్తాయి.
- 200 నుండి 242-1 సెక్షన్లు షెడ్యూలు ఏరియాలోని పంచాయితీలు, మండల, జిల్లా పరిషత్‌లకు వర్తిస్తాయి.
- 245 నుండి 262, 264 నుండి 278 సెక్షన్ల వరకు పంచాయితీరాజ్ సంస్థలన్నింటికి వర్తిస్థాయి.
- 268వ సెక్షను రాష్ట్ర ప్రభుత్వానికి ఈ చట్టానికి సంబంధించిన విషయంలో నియమాలు చేయడానికి అవకాశం కల్పిస్తోంది.

## ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం 1994 లోని ముఖ్యంశాలు

- మూడంచెల పద్ధతి ఏర్పాటు
  1) గ్రామ పంచాయితీ (సె. 4)
  2) మండల పరిషత్తు (సె. 148)
  3) జిల్లా పరిషత్తు (సె. 177)
- గ్రామ సభకు ప్రాధాన్యత (సె. 6)
- రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు (సె. 200)
- రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు (సె. 235)
- షెడ్యూలు కులాలు, తెగలు వెనుకబడిన తరగతులు, స్త్రీలకు రిజర్వేషన్లు (సె. 9)
- షెడ్యూలు ప్రాంతాల పంచాయితీ రాజ్ సంస్థలకై ప్రత్యేక నిబంధనలు – (సె. 242 ఏ నుండి సె. 242ఐ)

- మండల, జిల్లా పరిషత్తులలో ప్రాదేశిక నియోజక వర్గాల ఏర్పాటు (సె. 150 మరియు సె. 178) (యం.పి.టి.సి. జడ్.పి.టి.సి)
- చట్ట ప్రయోజనం కొరకు నియమాలు చేయుటకు అధికారములు (సె. 268)

పై ఏర్పాటు ప్రకారం గ్రామ పంచాయితీ, మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ అనే 3 అంచెల విధానం ప్రస్తుతం అమలులోకి వచ్చింది.

**మూడంచెల మధ్య సంబంధం :-**

1. అన్ని అంచెలలోని ప్రజాప్రతినిధులను నేరుగా ఎన్నుకుంటారు.
2. మండల, జిల్లా పరిషత్ అధ్యక్షులు మాత్రం పరోక్షంగా ఎన్నుకోబడతారు.
3. పంచాయితీ సర్పంచులు, మండల పరిషత్‌లోను, మండల పరిషత్ అధ్యక్షులు జిల్లా పరిషత్‌లోను శాశ్వత ఆహ్వానం కల్గి ఉంటారు.
4. మండల ప్రాదేశిక సభ్యులు, జిల్లా ప్రాదేశిక సభ్యులు గ్రామ పంచాయితీ సమావేశాలలో పాల్గొనవచ్చు.

ఈ రకంగా ప్రతి అంచెలలోనూ, ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు, ప్రజల సమస్యలను అన్ని అంచెలలోను లేవనెత్తి పరిష్కరించకునే అవకాశం కల్పించబడింది.

**ఎన్నికలు - విధానము, నియమములు (అనుబంధం-9లో చూపబడింది)**

## రాష్ట్ర ఆర్థిక సంఘము

రాజ్యాంగ 73వ సవరణలోని ముఖ్యమైన అంశములలో ప్రతి రాష్ట్రంలోను పంచాయితీ రాజ్ సంస్థలకు ఆర్థిక పరిపుష్టికలిగించుటకు ఆర్థిక సంఘము ఏర్పాటు చేయబడినది. ఎన్నికల సంఘం ఎన్నికలు జరిపించి, ఏర్పరచిన పంచాయితీ రాజ్ సంస్థలు ఎలా మనుగడ సాగించాలో, తమ విధుల నిర్వహణలో భాగమైన నిధులను ప్రభుత్వం నుండి ఏమేరకు పొందవచ్చునో రాష్ట్ర ఆర్థిక సంఘం సూచిస్తుంది. అనగా పంచాయితీ రాజ్ సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఏర్పాటు చేయబడినది రాష్ట్ర ఆర్థిక సంఘం

**1.** ఆర్థిక సంఘములో చైర్మను, మెంబరు, సెక్రటరీ మరియు నిర్ణీత సభ్యులు ఉంటారు. వారి కాలపరిమితి 5 సంవత్సరాలుంటుంది. ప్రతి 5 సంవత్సరాలకొక ఆర్థిక సంఘాన్ని మరలా ఏర్పాటుచేస్తారు.

### 2. ఆర్థిక సంఘం చేయు పనులు :

అ) పంచాయితీ రాజ్ సంస్థల ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేయుట.

ఆ) రాష్ట్ర ప్రభుత్వం విధించు పన్నులు, సుంకములు, రుసుముల ద్వారా వచ్చు ప్రభుత్వ ప్రభుత్వ నికరాదాయమును రాష్ట్ర ప్రభుత్వము, పంచాయితీ రాజ్ సంస్థల మధ్య పంపిణీ మరియు కేటాయింపులు చేయు విధానాన్ని రూపొందించి ప్రభుత్వానికి నివేదించుట.

ఇ) రాష్ట్ర సంచిత నిధి నుండి పంచాయితీ రాజ్ సంస్థలకు గ్రాంటు మంజూరి చేయుట, వాటి వినియోగము కొరకు మార్గదర్శకములు సూచించుట.

ఈ) పంచాయితీ రాజ్ సంస్థల స్వంత ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచుటకు మార్గములు సూచించుట.

ఉ) పంచాయితీ రాజ్ సంస్థల సుస్థిరతకు, ఆర్థిక పరిపుష్ఠికి సంఘ పరిశీలనకు పంపిన ఇతర విషయాలు పరిశీలించుట.

రాష్ట్రంలో వలెనే కేంద్రంలో కూడా ఒక ఆర్థిక సంఘం ఏర్పాటు చేయబడుతుంది. ఆ సంఘం చేసిన సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం యధాతథంగా ఆమోదిస్తూ వస్తుంది. రాష్ట్రంలోనూ అదే రకంగా జరుగుటకై ఏర్పరచిన మొదటి రాష్ట్ర ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులలో కొన్నిటిని మాత్రమే ఆమోదించి, కొన్ని సిఫార్సులను కొద్ది మార్పులతో ప్రభుత్వం ఆమోదించింది.

రెండవ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన 82 సిఫార్సుల్లో చాల వరకు అమలుచేయబడలేదు. మూడవ ఆర్థిక సంఘం నివేదిక ఇవ్వవలసి ఉన్నది.

మన రాష్ట్రంలో ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులు, పైన చెప్పిన విధంగా ప్రభుత్వం ఆ సంఘ సిఫార్సులను ఆమలు చేసిన తీరు, పరిశీలిస్తే, పంచాయితీరాజ్ సంస్థలకు ఆర్థిక పరిపుష్ఠినికలిగించి అవి స్థానికంగా ఉన్న ప్రజలకు ఇంకా ఏమైనా సేవలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఉదారంగా వ్యవహరించవలసిన అవసరం ఎంతో ఉందని తేలికగానే అవగతమవుతుంది.

రాజ్యాంగ ప్రతిపత్తిగల రాష్ట్ర, ఆర్థిక సంఘం పంచాయితీరాజ్ సంస్థలకు ఆర్థిక పరిపుష్టి కల్గించి అవి సమర్థవంతంగా పని చేసి ప్రజలకు ఇతోధిక సేవలు అందించే ఏకైక లక్ష్యంతో ఏర్పాటు చేయబడినది కావున ఆ సంఘం సమర్పించిన సిఫార్సులతో కూడిన నివేదికను, ప్రభుత్వము శాసన సభలో కూలంకషంగా చర్చించి, సాధ్యమైనంతలో వాటిని యధాతథంగా ఆమోదించి, అమలు చేస్తేనే ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేసిన లక్ష్యం నెరవేరుతుంది. పంచాయితీరాజ్ సంస్థలను బలోపేతం చేయాలని అనేక దశాబ్దాలుగా వివిధ ప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలు సాఫల్యం అవుతాయి. అట్లు చేయనిచో 73వ రాజ్యాంగ సవరణకు సార్థకత చేకూరినట్లు భావించలేము.

## పంచాయితీ రాజ్ సంస్థలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల బదలాయించిన అధికారాలు

(73వ రాజ్యాంగ సవరణ చట్టాన్ననుసరించి )

1. **వ్యవసాయం, వ్యవసాయ విస్తరణ :** (జి.ఓ.యం.యస్.నెం.127, వ్యవసాయం, సహకార (ఎఫ్.సి. -2) శాఖ, తేది : 01.05.1999 మరియు జి.ఓ.యం.యస్.నెం.399 తేది : 27.9.2002)

(ఎ) సబ్సిడీపై స్ప్రింక్లర్ల సరఫరా, వ్యవసాయ పనిముట్లు సరఫరా మొదలైన వాటికై లబ్దిదారుల ఎంపిక.

(బి) జాతీయ విపత్తు సంభవించినప్పుడు జరిగిన నష్టాన్ని అంచనా వేయుట.

(సి) ఖరీఫ్, రబీ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుట.

(డి) మండల జిల్లా పరిషత్ సమావేశాలకు వ్యవసాయాధికారులు హాజరవుట.

(ఇ) రైతు శిక్షణా కేంద్రాలలో శిక్షణకు వ్యవసాయ దారులను ఎంపిక చేయుట మొదలగునవి.

(ఎఫ్) వ్యవసాయ శాఖ చేపట్టు అభివృద్ధి కార్యక్రమాలను పంచాయితీ రాజ్ సంస్థలు అమలు చేస్తాయి. దీనికి సంబంధించిన నిధులు కూడా ఈ సంస్థలకు విడుదల చేయబడతాయి.

2. **భూమి అభివృద్ధి, భూసార రక్షణ :** (జి.ఓ.యం.యస్.నెం. 508, పం.రా. తేదీ, 22.10.1999)

(ఎ) అనుత్పాదక భూముల యజమానుల అభ్యర్థనలను ఆర్థిక సహాయం కొరకు గ్రామ పంచాయితీలు సిఫారసు చేయుట.

(బి) నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూములను ఇతర భూములను అభివృద్ధి పరచు కృషిలో గ్రామ పంచాయితీలు పాల్గొనాలి.

(సి) గ్రామములోని ప్రభుత్వ భూములను ఉపయోగించుకొని పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమం క్రింద గ్రామ పంచాయితీ వనరులను అభివృద్ధి చేసుకొనవచ్చును. (జి.ఓ.యం.యస్.నెం. 265 రెవెన్యూ తేది:30.3.1999)

(డి) గ్రామములోని ప్రభుత్వ పోరంబోకు భూములు దురాక్రమణ కాకుండా గ్రామ పంచాయతీ చర్యలు తీసుకోవడం. (జి.ఓ.యం.యస్.నెం. 266 రెవెన్యూ తేది:30.3.1999)

3. **చిన్న తరహా నీటి పారుదల, నీటి నిర్వహణ, నీటి వాలు అభివృద్ధి :**

(ఎ) చిన్న తరహా చెరువుల నిర్వహణ మండల పరిషత్తులకు బదిలీ చేయబడింది (జి.ఓ.యయం.యస్.నెం. 341 ప్రోగ్రాం -1 పంచాయితీరాజ్ తేది : 13.8.1996)

(బి) వాటర్ షెడ్ కార్యక్రమాలను జిల్లా పరిషత్‌లో సమీక్షించవచ్చును. (జి.ఓ.యం.యస్.నెం. 421 పంచాయితీరాజ్ తేది : 21.11.2002)

4. **పశు సంవర్థన, పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ :** (జి.ఓ.యం.యస్.నెం. 10 ఎ.హెచ్ తేది : 27.2.2004)

(ఎ) జిల్లా స్థాయిలో ఉండే పశు సంవర్థక శాఖాధికారులు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారికి బాధ్యత వహించాలి. వాళ్ళ ఆంతరంగిక నివేదికలు సి.ఇ.ఓ. వ్రాస్తారు.

(బి) జిల్లా మండల పరిషత్ సమావేశాలకు ఆ శాఖ అధికారులు హాజరు కావాలి.

5. **మత్స్య పరిశ్రమ :** (జి.ఓ.యం.యస్.నెం. 10 ఎ.హెచ్ తేది : 27.2.2004)

(ఎ) సంబంధిత జిల్లా అధికారాలు జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. గార్కి బాధ్యత వహించాలి.

(బి) జిల్లా, మండల పరిషత్ సమావేశాలకు హాజరు కావాలి.

(సి) చేపల పెంపకంలో గ్రామంలో ఉండే చెరువులపై గ్రామ పంచాయితీకి హక్కులు వుంటాయి.

6. **సామాజిక అడవుల పెంపకం :** (జి.ఓ.యం.యస్.నెం.81, (ఎఫ్ఓఆర్ -ఆర్ఆర్)శాఖ తేదీ 30.3.1999 మరియు జి.ఓ.యం.యస్.నెం.266 రెవెన్యూ (ఎఎస్ఎస్-1), తేది 30.3.1999.)

(ఎ) నిరుపయోగ భూములు, పంచాయితీ భూములు, గ్రామ సాముదాయక భూములు, రోడ్ల ప్రక్కన, కాలువ గట్లపై, రైల్వేలైన్ల ప్రక్కనగల భూములలో వ్యవసాయక అడవుల పెంపకం, నర్సరీల మరియు ప్లాంటేషన్ల పెంపకం ఇక నుండి పంచాయతీ రాజ్ సంస్థలు నిర్వహిస్తాయి.

(బి) వంట చెరుకు, పశుగ్రాసానికి సంబంధించిన ప్లాన్‌టేషన్లను నోటిఫైడు అడవుల వెలుపల ఇకనుండి పంచాయితీరాజ్ సంస్థలు చేపడతాయి.

(సి) పై కార్యక్రమాలపైన బడ్జెటు కేటాయింపులను ఎస్‌జిఆర్‌వై క్రింద జిల్లా కలెక్టరు జిల్లా పరిషత్‌కు నేరుగా విడుదల చేయడం జరుగుతుంది.

(డి) పై కార్యక్రమాలకు అవసరమైన సిబ్బందిపై నిర్ణయం తీసుకొనేంత వరకు, జిల్లా పరిషత్ అటవీశాఖ సిబ్బంది సహాయాన్ని తీసుకోవచ్చు.

(ఇ) నోటిఫైడ్ అడవుల వెలుపల గల వంట చెరకు, పశుగ్రాసానికి సంబంధించిన ఆస్తులను జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయితీలకు స్వాధీనం చేయబడతాయి.

**7. చిన్న తరహా పరిశ్రమలు :** (జి.ఓ.యం.యస్.నెం.362 I&C (Text) Dept. Dt.20.12.2003)

– చిన్న తరహా పరిశ్రమల గురించి జిల్లా పారిశ్రామిక కేంద్రం డిప్యూటీ డైరెక్టర్, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. గారికి నివేదిక సమర్పించవలెను.

**8. ఖాదీ, గ్రామ, కుటీర పరిశ్రమలు :** (జి.ఓ.యం.యస్.నెం.97, పరిశ్రమలు, వాణిజ్యం (టెక్స్ శాఖ), తేది : 31.31999)

(ఎ) ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు పథకం క్రింద లబ్దిదారులను గ్రామసభ ఎంపిక చేయాలి.

(బి) పథకం యొక్క సక్రమ అమలును గురించి గ్రామ సర్పంచ్ ధృవీకరించిన తరువాతనే సబ్సిడీ / మార్జిన్ సొమ్ము విడుదల చేయబడుతుంది.

(సి) ఈ బోర్డు యొక్క జిల్లా స్థాయి కమిటీకి జిల్లా పరిషత్ ఛైర్మన్ అధ్యక్షుడవుతాడు.

(డి) కె.వి.ఐ.బి. డెవలప్‌మెంట్ ఆఫీసర్లు మరియు అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్‌లూమ్సు & టెక్స్‌టైల్స్ సి.ఇ.ఓ. జిల్లా పరిషత్‌కు నివేదిక సమర్పించవలెను.

**9. త్రాగు నీరు :** (జి.ఓ.యం.యస్ నెం.421, పి.ఆర్.&ఆర్.డి. (RWS I)తేది : 21.11.2002)

– పి.డబ్ల్యు.యస్ స్కీమ్సు మరియు హ్యాండ్ పంపులు అన్నియు గ్రామ పంచాయితీ ఆధీనములో ఉండును. (ఈ ఉత్తర్వులు సవరించబడ్డాయి)

– ఆర్.డబ్ల్యు.యస్. స్కీముల ప్రణాళికలు అన్నియు జిల్లా పరిషత్ స్థాయిలో జరుగును.

**10. ఇంధనం, పశుగ్రాసం :** (జి.ఓ.యం.యస్‌నెం.51, పర్యావరణ శాఖ తేది : 30-3-1999)

1. ప్రత్యేకించబడిన ప్రాంతము కాకుండా ఇతర అటవీ ప్రాంతమందు, గడ్డి మరియు వంట చెఱకు పెంపకము మరియు యాజమాన్యము.

2. గడ్డి మొక్కలు మరియు వంట చెఱకు, మొక్కలను నాటడము.

**11.** **రోడ్లు, కల్వర్టులు, వంతెనలు, ఫెర్రిలు మొదలగునవి :** (జి.ఓ.యం.యస్.నెం.174, రవాణా, రోడ్లు భవనాల (ఆర్-7) శాఖ తేదీ 21.10.1998 మరియు జి.ఓ.యం.యస్.నెం. 235 తేది:9.12.2003)

1. రాష్ట్రంలో గల 18 రేవులను రోడ్లు భవనాల శాఖ ఆధీనం నుండి పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీ చేశారు.

2. రోడ్లు, భవనాల పర్యవేక్షణ ఇంజనీరు వారి శాఖ యొక్క ప్రగతి గురించి జిల్లా పరిషత్ సమావేశంలో వివరిస్తారు.

**12.** **సాంప్రదాయేతర ఇందనవనరులు :** (జి.ఓ.యం.యస్.నెం. 80 ఎనర్జీ (ఆర్.ఐ.ఎస్) శాఖ, తేదీ 04.09.1990 మరియు జి.ఓ.యం.యస్.నెం. 112 తేది : 17.9.2002)

– సాంప్రదాయేతర వనరులైన బయోగ్యాస్, పొగరాని పొయ్యిలు మొదలగు వాటి ప్రణాళికా రచన అమలు, పర్యవేక్షణ విధులను జిల్లా పరిషత్‌లకు బదిలీ చేయడం జరిగింది.

**13.** **పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు :** (జి.ఓ.యం.యస్.నెం. 398 పి.ఆర్ & ఆర్.డి. (RDIII) డిపార్టుమెంటు తేది:11-12-2003 మరియు జి.ఓ.యం.యస్.నెం.412 తేది :12.11.2002, మెమో 32166/ఆర్‌డిIII తేది:10.12.2002)

– డి.ఆర్.డి.ఎ. పాలక మండలికి జిల్లా పరిషత్ చైర్మన్, చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

– జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా ఎంప్లాయిమెంట్ జనరేషన్ మరియు పావర్టీ ఎరాడికేషన్ మిషన్‌కు చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

– వాటర్ షెడ్ కార్యక్రమాలను జిల్లా పరిషత్ సమీక్షించును.

**14.** **విద్య :** (జి.ఓ.యం.యస్.నెం. 120 విద్యా శాఖ తేది : 31.3.1999)

– ప్రాథమిక విద్య మండల పరిషత్తు ఆధీనంలోను, ప్రాధమికోన్నత విద్య జిల్లా పరిషత్తు ఆధీనంలో ఉన్నాయి.

– సర్పంచ్ అధ్యక్షతన గల పంచాయితీ విద్యా కమిటీలు గ్రామ పంచాయితీలలో గల పాఠశాలలు సమర్ధవంతంగా పని చేసేటట్లు చూడవలసి వుంది. కాబట్టి ఈ విషయంలో ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయనవసరం లేదు.

15. సాంకేతిక విద్య, వృత్తి విద్య : (జి.ఓ.యం.యస్.నెం.57, LET & F Department Dt.:11.12.2003)

– డిస్ట్రిక్టు పోస్టులు అయినటువంటి లైబ్రరేయన్, ఫార్మాసిస్టు ॥ , డ్రస్సర్, జూనియర్ అసిస్టెంట్ జడ్.పి. ఆధీనములోనికి తెచ్చారు.

– జిల్లా పరిషత్ ప్రజా ప్రతినిధులు ఐ.టి.ఐ.లను సందర్శించి సంస్థల అభివృద్ధికి తగు సూచనలు,

సలహాలు ఇవ్వవచ్చును.

- పాఠశాలలోని వృత్తి విద్యా కార్యక్రమాలకు సంబంధించిన 1998 ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా చట్టం క్రింద పాఠశాలల కమిటీలకు అధికారాలను ఇంతకుముందే అప్పగించడం జరిగింది.

16. **వయోజన, అనియత విద్య :** (జి.ఓ.యం.యస్. నెం. 120 విద్యాశాఖ తేదీ 31.31999) మరియు

17. **గ్రంథాలయాలు**

- ప్రణాళికా రచన, అమలు జరుపుట, మానిటరింగ్ కొరకు ఈ క్రింది పథకాలను గ్రామ పంచాయితీలకు బదిలీ చేశారు.
- వయోజన విద్య, అనియత విద్య, గ్రంథాలయాలు.

ఈ అంశాలకు సంబంధించి నిధులు, కార్యవిధానం మొదలైన వాటికి సంబంధించిన ఉత్తర్వులు ప్రత్యేకంగా జారీ చేయబడతాయి.

18. **సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు :** (జి.ఓ.నెం. 26 YAT C తేది: 30.3.1999, జి.ఓ.నెం. 161 YAT & C (CA II) Dept Dt.1.12.2003, జి.ఓ.ఆర్టీ. నెం.1593 ఖజుఊ ఇ్ప్రా (ఐచీళిజీశిరీ) ఈశి.1.12.2003.)

- జిల్లా సాంస్కృతిక కౌన్సిల్‌లోని రూ.25000/-లు జిల్లా పరిషత్ ఆధీనములో ఉండును.
- జిల్లా స్పోర్ట్సు అథారిటికి జిల్లా పరిషత్ చైర్మన్, చైర్మన్‌గా వ్యవహరించును.
- మండల స్పోర్ట్సు అథారిటీ కార్యక్రమాలన్నీ మండల పరిషత్ సమన్వయించును.- మండల స్పోర్ట్సు అథారిటికి మండల అధ్యక్షులు, ప్రెసిడెంట్‌గా ఉంటారు.

19. **మార్కెట్లు, సంతలు :** (జి.ఓ.యం.యస్.నెం.394 A&C (Mktg. -III), Dept. Dt.15.12.2003)

- మార్కెటింగ్ శాఖ యొక్క ఆఫీసర్లు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. గారికి బాధ్యత వహించవలసి యుంటుంది..

20. **ఆరోగ్యం, పారిశుద్ధ్యం, ఆరోగ్య కేంద్రాల నిర్వహణ :** (జి.ఓ.యం.యస్‌నెం.445, ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ, (ఎఫ్-1) తేది: 23-11-2000)

(ఎ) మండల జిల్లా పరిషత్తులు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించాలి.

(బి) వైద్య సంస్థల నిర్వహణను, పరిసరాల పరిశుభ్రతను సమీక్షించాలి.

(సి) వైద్య, ఆరోగ్య సంస్థల నిర్మాణాన్ని, నిర్వహణను సమీక్షించాలి.

21. **సాంఘీక సంక్షేమం, వికలాంగుల సంక్షేమం :** (జి.ఓ.యం.యస్.నెం. 26 మహిళాభ్యుదయం (జి.డబ్ల్యు) తేది : 17.04.1999 మరియు జి.ఓ.యం.యస్.నెం.2 మహిళాభ్యుదయం తేది : 20.1.2004 మరియు జి.ఓ.యం.యస్.నెం.25 సాంఘిక సంక్షేమం (ఓడి-ఎ1) శాఖ, తేది: 31.3.1999)

(ఎ) 1995 వికలాంగుల చట్టపు నిబంధనల అమలును పర్యవేక్షించడం.

(బి) రాష్ట్రంలో గల వికలాంగుల సర్వేను నిర్వహించుట.

(సి) వికలాంగుల పెన్షన్ మంజూరు

(డి) వికలాంగుల నిరుద్యోగ భృతి మంజూరు

(ఇ) వికలాంగుల కదలికలకు అనువుగా వుండే పరికరాలను సరఫరా చేయడం.

**సాంఘిక సంక్షేమం :**

కుట్టుపని శిక్షణా కేంద్రాలు, గార్మెంటు ఉత్పత్తి కేంద్రాలు, గ్రంధాలయాలు, కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం, పంచాయితీరాజ్ సంస్థలకు అప్పగించడం జరిగింది. కానీ స్థలాల ఎంపిక, మంజూరు, నిధులకు సంబంధించిన అధికారాలు ప్రభుత్వం వద్దనే ఉన్నాయి.

**22. బలహీన వర్గాల సంక్షేమం :** (జి.ఓ.యం.యస్‌నెం.11, బి.సి. వెల్ఫేర్ డిపార్టుమెంటు, తేది: )

– బి.సి. సంక్షేమ హాస్టళ్ళలో, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో హాస్టల్ బోర్డర్సు ఎంపిక జిల్లా పరిషత్ ఆధీనములో ఉండును.

**23. ప్రజా పంపిణీ వ్యవస్థ :** (జి.ఓ.యం.యస్ నెం.77, ఆహారం తేది : 6-8-98)

జిల్లా పరిషత్

(ఎ) జిల్లాలోని ప్రజా పంపిణీ వ్యవస్థ పని తీరును సర్వ సభ్య సమావేశాలలో సమీక్షించుట.

(బి) జిల్లా ఆహార సలహా కమిటీ సభ్యుడైన జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ప్రజా పంపిణీ వ్యవస్థలోని లోటు పాట్లను జిల్లా కలెక్టరు దృష్టికి తెచ్చి వాటిని సరిదిద్దుటకు తగు సూచనలు చేయుట.

(సి) మండల ఆహార కమిటీ సభ్యులైన జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు ప్రజా పంపిణీ వ్యవస్థలోని లోటు పాట్లను మండల ఆహార సలహా కమిటీ దృష్టికి తెచ్చి, వాటిని సరిదిద్దుటకు తగు సూచనలు చేయుట.

**మండల పరిషత్ :**

(ఎ) మండల పరిషత్ సమావేశాలలో పౌరసరఫరాకు సంబంధించిన అంశాలు సమీక్షించుట.

(బి) మండల ఆహార సలహా కమిటీ సభ్యుడైన మండల పరిషత్ అధ్యక్షుడు వ్యవస్థలో ఏవైన లోటుపాట్లు ఉంటే వాటిని కమిటీ ఛైర్మన్ దృష్టికి తెచ్చి, వ్యవస్థను మెరుగు పరిచేందుకు సూచనలు జారీచేయుట.

(సి) చౌక డిపో స్థాయి ఆహార సలహా కమిటీ సభ్యునిగా మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు పంపిణీ వ్యవస్థలో ఏవైనా లోటుపాట్లు ఉంటే వాటిని వెల్లడించి, వ్యవస్థను మెరుగుపరిచేందుకు సూచనలు చేయుట.

## గ్రామ పంచాయితీ :

(ఎ) చౌక డిపో ఆహార సలహా కమిటీ ఛైర్మన్ అయిన సర్పంచ్, ఆయా కమిటీ సమావేశాలను ప్రతినెల మొదటి తేదీన ఏర్పాటు చేసి, నిర్వహించుట. ఏదైనా గ్రామ పంచాయితీలో మూడు కన్న ఎక్కువ చౌక డిపోలు ఉన్న సందర్భములో, సగం చౌక డిపోల సమావేశాలను నెలలోని మొదటి తేదీన, మిగిలిన చౌక డిపోల సమావేశాలను నెలలోని రెండవ రోజున నిర్వహించి, సమావేశాల వివరాలను మండల రెవెన్యూ అధికారికి పంపించాలి.

(బి) చౌక డిపోల ఖాళీలు, చౌక డిపోలకు కేటాయించిన అత్యవసర వస్తువుల ధరలు, చౌక డిపోలకు సంబంధించిన కార్డులు, ధరల వివరాలు మొదలైన వాటికి సంబంధించిన నోటిఫికేషన్లను, ఉత్తర్వులను గ్రామ పంచాయితీ నోటీస్ బోర్డులపై ప్రదర్శించుట.

## సాధారణ విషయాలు :

(ఎ) గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రజా పంపిణీ వ్యవస్థకు గ్రామ పంచాయితీ నిఘా సంస్థగా వ్యవహరిస్తుంది.

(బి) కలెక్టర్లు, వివిధ మండలాలకు అత్యవసర వస్తువులు కేటాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను జిల్లా పరిషత్ ఛైర్మన్లకు, మండల అధ్యక్షులకు పంపించాలి.

(సి) మండల రెవెన్యూ అధికారులు చౌక డిపోలకు వస్తువులు కేటాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల యొక్క రెండు ప్రతులను గ్రామ పంచాయితీ సర్పంచులకు పంపించాలి.

(డి) ప్రతి డిపోకు అనుబంధించిన కార్డుల జాబితాను మండల రెవెన్యూ అధికారి సర్పంచ్‌కు పంపించాలి.

(ఇ) ధరల వివరాలు, ప్రతి కార్డుకు జారీ చేయు అత్యవసర వస్తువుల వివరాలు మండల రెవెన్యూ అధికారి సర్పంచ్‌కు పంపించాలి.

(ఎఫ్) ప్రతి డిపోకు అనుబంధించిన కార్డుల జాబితా వివరాలను గ్రామ పంచాయితీ ప్రచారం చేయాలి.

# 2. మండల పరిషత్తు నిర్మాణము

ప్రభుత్వము నోటిఫికేషను ద్వారా, ఒక నిర్ణీత తేదీ నుండి ప్రతి మండలమునకు ఒక మండల పరిషత్తును ఏర్పాటు చేస్తుంది. ఏ తేదీ నుండి ఆ మండల పరిషత్తు అమలులోనికి వచ్చునో ఆ వివరములు, తరువాత పంచాయితీలు ఎవైనా మునిసిపాలిటీలలో విలీనము చేయుట వలన వచ్చు మార్పులు మొదలైనవి ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వ నోటిఫికేషనులో తెలియజేయబడును.

1974 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ జిల్లాల వ్యవస్థాపన చట్టములోని 3వ సెక్షను ప్రకారం ఒక మండలాన్ని విభజించినా లేదా కొత్త మండలాన్ని ఏర్పాటు చేసినా లేదా ఇతరత్రా చేసిన మార్పుల గూర్చి ప్రభుత్వం తన కొత్త నోటిఫికేషన్‌లో వివరిస్తుంది. కొత్త నోటిఫికేషను వివరాలు అమల్లోకి రాగానే అంతకు ముందున్న పాతవి రద్దుఅవుతాయి.

**ప్రతి మండల పరిషత్తు ఈ క్రింది ప్రత్యేకతలను కలిగి వుండును**

1. ప్రత్యేక, న్యాయబద్ధమైన సంస్థగా (కార్పొరేట్ బాడీ) వారసత్వపు హక్కు కలిగి సామాన్య ముద్ర కలిగి వుంటుంది.
2. తన పేరుతో ఆస్తులు సమకూర్చుకొనుటకునూ, అమ్ముకొనుటకునూ అధికారం గల కార్పొరేట్ సంస్థగా ఉంటుంది.
3. మండల పరిషత్ పేరున కాంట్రాక్టులు కుదుర్చుకొనవచ్చును. కోర్టులో వ్యాజ్యము వేయవచ్చును. బయటి వారు ఆమండల పరిషత్‌పై కోర్టులో వ్యాజ్యము వేయవచ్చును.
4. తనకు సంక్రమించిన అధికారాలతో తాను నిర్వర్తించవలసిన కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించుటకు 'బైలాను' తయారు చేసుకొను అధికారం కలిగి ఉంటుంది. (సెక్షన్ 259 మరియు జి.ఓ.యం.యస్. నెం. 434 పి.ఆర్. తేది:15/7/95)

   ప్రభుత్వం వారు మండలము యొక్క పరిధి, విధులు అధికారాలు మొదలుగా గల అంశములలో మార్పులు చేర్పులు, సవరణలు చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చే అధికారం ప్రభుత్వానికి వుంటుంది.

**మండల పరిషత్తు సభ్యులు : సెక్షన్ :149**

మూడంచెల పంచాయితీ రాజ్ సంస్థలలో, మండల పరిషత్తు మధ్య స్థాయిలో వుంటుంది. మండల స్థాయిలో నిర్వహించవలసిన అభివృద్ధి పనులు గూర్చి సరియైన నిర్ణయాలు తీసికొనుటకు, ప్రతినిధులను ఆయా నియోజక వర్గములనుండి ఎన్నుకొందురు. మండల పరిషత్తులో ఈ క్రింది వారు సభ్యులుగా ఉందురు.

1. ఈ చట్టములోని, సెక్షను 151 ప్రకారం, ప్రాంతీయ నియోజక వర్గముల నుండి ఎన్నుకోబడిన యం.పి.టి.సి. సభ్యులు :
2. పూర్తిగా, లేదా పాక్షికంగా మండలానికి చెందినట్టి నియోజక వర్గం నుండి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికై ప్రాతినిధ్యం వహించుచున్న ఎం.ఎల్.ఎ.

3. పూర్తిగా, లేదా పాక్షికంగా, మండలానికి చెందిన నియోజక వర్గమునుండి ఎన్నికై, లోక్ సభకు ప్రాతినిధ్యము వహించుచున్న సభ్యుడు.

4. మండలానికి సంబంధించిన ఓటర్ల జాబితాలో రిజిష్టర్డు ఓటరై, రాజ్యసభకు, ప్రాతినిధ్యము వహించుచున్న సభ్యుడు.

5. మండలానికి సంబంధించిన ఓటర్ల జాబితాలో రిజిష్టర్డు ఓటరు అయివుండి, 21 సంవత్సరాలకు తక్కువ కాని వయస్సుండి, సభ్యులచే కో ఆప్ట్ చేసుకోబడిన, మైనారిటీ వర్గమునకు చెందిన ఒక సభ్యుడు.

పైన పేర్కొనిన ఎం.ఎల్.ఏ., లోక్‌సభ సభ్యుడు, రాజ్య సభ సభ్యుడు కూడా వారు ఆయా సభలలో ప్రాతినిధ్యం వహించునంతకాలము మాత్రమే, మండల పరిషత్తుకు ఎక్స్ ఆఫిషియో సభ్యులుగా ఉంటారు. ఈ సభ్యులకు (ఎం.ఎల్.ఏ., ఎం.పీ.లు) యం.పి.టి.సి. సభ్యులకు ఉండు అధికారాలన్ని ఉంటాయి. కాని మండల పరిషత్తు అధ్యక్షుని, ఉపాధ్యక్షుని ఎన్నికలోను మరియు అవిశ్వాస తీర్మానంపైన ఓటు చేయు అధికారం లేదు.

అల్ప సంఖ్యాక వర్గముల వారి నుండి ఎంపిక చేసుకొన్న సభ్యుడు 5 సంవత్సరాలు పదవిలో వుంటాడు. ఇట్టి సభ్యునికి యం.పి.టి.సి. సభ్యులకు గల అన్ని హక్కులు, అధికారాలు ఉంటాయి. మం.ప. అధ్యక్షుని, ఉపాధ్యక్షున్ని ఎన్నికలోనూ, అవిశ్వాస తీర్మానంపైన ఓటు చేయు అధికారంలేదు.

## మండలాన్ని ప్రాదేశిక నియోజక వర్గములుగా విభజించుట (సెక్షన్ : 149, 150)

సభ్యుల ఎన్నిక నిమిత్తం చేయబడిన రూల్సు ప్రకారం, పంచాయితీ రాజ్ కమీషనరు నోటిఫికేషన్ ద్వారా సెక్షన్ 149 ననుసరించి మండల పరిషత్తు ఏరియాను నిర్ణీత జనాభా ప్రాతిపదికన నియోజక వర్గములుగా విభజిస్తారు. ఒక్కొక్క ప్రాంతీయ నియోజక వర్గము యొక్క జనాభా ఇంచుమించు 3,4 వేల మధ్య ఉండునట్లు చూస్తారు. అట్లు విభజించుటలో, మొత్తం మండల పరిషత్తులోని అన్ని నియోజక వర్గములలోని జనాభా సంఖ్య ఇంచు మించు సమంగా ఉండునట్లు చూస్తారు.

## నియోజక వర్గ సీట్లకు రిజర్వేషన్లు

73వ రాజ్యాంగ సవరణననుసరించి, మండలంలోని మొత్తం సీట్ల సంఖ్యలో వారి జనాభా శాతపు దామాషా నిష్పత్తి ప్రకారం షెడ్యూల్డు కులముల వారికి, షెడ్యూల్డు తెగల వారికి మరియు 34 శాతం తగ్గకుండా వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు కల్పించాలి. ఆయా కేటగిరీలకు రిజర్వు చేయబడు మొత్తం స్థానాల్లో, 1/3వ వంతు, ఆ కేటగిరీకే చెందిన మహిళలకు కేటాయించాలి.

### రిజర్వేషన్లలో రొటేషను :

ఒక సారి రిజర్వు చేయబడిన అన్ని కేటగిరీలకు సంబంధించిన స్థానాలను తదుపరి ఎన్నికల్లో రొటేషన్ పద్ధతిలో రిజర్వుచేయాలి.

### రిజర్వుడు స్థానాల్లో వేరే వారు పోటీ చేయరాదు :

మహిళలకు గాని, షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులకు గాని రిజర్వు

చేయబడిన స్థానాలలో ఆయా కేటగిరికి చెందిన వారే పోటీ చేయాలి. రిజర్వు చేయబడని జనరల్ కేటగిరీ స్థానాలకు ఎవరైననూ పోటీ చేయవచ్చును.

**మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల (ఎంపిటిసి) ఎన్నికకు అర్హతలు**

మండల పరిషత్తు సభ్యులుగా పోటీ చేయుటకు చట్ట ప్రకారము ఈ క్రింది అర్హతలు ఉండాలి.

1. మండల పరిషత్తు ఓటర్ల జాబితాలో తన పేరు నమోదు అయివుండాలి. (సెక్షన్ 155)
2. అభ్యర్థికి 21 సంవత్సరాలు వయస్సు పూర్తి అయి వుండాలి. (సెక్షన్ 155)

**అనర్హతలు :**

ఈ క్రింది వారు ఎన్నికకు అనర్హులు.

- పంచాయితీ రాజ్ సంస్థలైన గ్రామ పంచాయితీ, మండల పరిషత్తు జిల్లా పరిషత్తులకు బకాయి పడినవారు.
- కాంట్రాక్టు వ్యవహారాలు : పంచాయితీ సంస్థలలో ప్రస్తుతము జరుగుతున్న కాంట్రాక్టు పనులతో సంబంధం ఉన్నవారు.

ఈ క్రింద నుదహరించినవారు అనర్హులు కారు :

- ఏదైనా కంపెనీకి డైరెక్టరుగా కాకుండా షేరు హోల్డరే అయితే.
- ఏవైనా స్థిరాస్తి వ్యవహారాల్లో అభ్యర్థి కౌలుదారుడు మాత్రమే అయితే, ఆస్తి క్రయం పొందితే లేక విక్రయిస్తే.
- అప్పుతీసి కొన్న వారికి, అగ్రిమెంటు వ్రాసిన వారికి హామిగా మాత్రమే ఉంటే.
- జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు విషయమై ప్రకటనలు యిచ్చిన పత్రికలతో సంబంధం ఉంటే
- పంచాయితీ రాజ్ చట్టము 1994 లోని సెక్షన్లు 18,19,20,21 మరియు 22లలో వివరించిన అనర్హతలుంటే.

**అనర్హతలను ఎవరు నిర్ణయిస్తారు:**

సభ్యుల అనర్హతలకు సంబంధించిన వివాదాలను సంబంధిత జిల్లా మున్సిఫ్ పరిశీలించి, సభ్యుల అనర్హతలను నిర్ణయిస్తారు. జిల్లా మున్సిఫ్ నిర్ణయించేవరకు వివాదస్పద సభ్యుడు, అర్హుడైన సభ్యులుగానే కొనసాగుతారు.

సె.20(బి) ద్వారా అనర్హులైన సభ్యులు, అధ్యక్షులు గాని, ఉపాధ్యక్షులు గాని అయితే వారు అట్టి పదవిని కూడా కోల్పోతారు. కాని తిరిగి వారు సభ్యత్వమును పొందిన వెంటనే వారి అధ్యక్ష / ఉపాధ్యక్ష పదవులను కూడా పొందినట్లే.

**రాజీనామాలు :**

మండల పరిషత్తు అధ్యక్షుడు / ఉపాధ్యక్షుడు / సభ్యులు / కో –ఆప్టెడ్ సభ్యుల రాజీనామాలు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణ అధికారికి వ్రాతపూర్వకంగా నోటీసు ఇచ్చి రాజీనామా చేయవచ్చును. రాజీనామా చేసే సభ్యుడు స్వయంగా నోటీసు సమర్పించక పోతే, ముఖ్య కార్యనిర్వాహణాధికారి సంబంధిత అభ్యర్థి నుంచి రాజీనామా యదార్థతను రూఢి పరచుకోవాలి. నోటీసు అందిన రోజు నుండి రాజీనామా అమలులోకి వస్తుంది.

# 3. మండల పరిషత్తు విధులు - అధికారాలు

ప్రజల్లో స్వశక్తితో స్వయంగా తమ కాళ్ళ మీద నిలబడుటకు, అందుబాటులోగల వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, ఆర్థికంగా బలోపేతమై, జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకొని, పిల్లలను చదివించుకొంటూ, సామాజిక న్యాయంకోసం పయనించే శక్తిని, ఆసక్తిని పెంపొందించడం మండల పరిషత్ ప్రధాన కర్తవ్యం. ఇందుకోసం పంచాయితీ రాజ్ చట్టం ద్వారా మండల పరిషత్‌కు సంక్రమించిన వివిధ కార్యక్రమాల అమలుకు కృషి సల్పి, ఆ మండలంలోని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చుటకు, వారిలో నిరుద్యోగతను తగ్గించి స్వయం సహాయక ప్రవృత్తిని పెంపొందించుటకు, మండల పరిషత్తు చర్యలు తీసుకోవాలి. ఆ దిశగా పనిచేయుటకు మండల పరిషత్తు ఈ క్రింది అధికారాలు కలిగి వుంటుంది.

## 1. పాలనాసంబంధిత అధికారాలు :

- యం.పి.డి.ఓ. పైన మరియు సిబ్బందిపైనా, తమ ఆధీనంలో పనిచేయు విద్యాసంస్థలపైనా పరిపాలనా నియంత్రణాధికారం కలిగివుండుట.
- చట్ట ప్రకారం మండల పరిషత్తుకు నిర్దేశించబడిన ఏ కార్యక్రమమైననూ చేయమని యం.పి.డి.ఓ.ను ఆదేశించు అధికారం కలిగి ఉండుట.
- యం.పి.డి.ఓ.ను అతని ఆధీనంలో గల ఏ రికార్డునైననూ, తమకు అందజేయమని కోరే అధికారం కలిగి ఉండుట.
- మండల పరిషత్ చేసిన తీర్మానాల అమలుతీరును సమీక్షించు అధికారం కలిగి ఉండుట.

## 2. ఆర్థిక వనరుల సమీకరణ :

- చట్టప్రకారం ప్రభుత్వం నుండి మండల పరిషత్తుకు రావలసిన గ్రాంట్లను, ఇతర రాబడులను రాబట్టుకొను అధికారంగలదు.
- జిల్లా పరిషత్తు యొక్క పూర్వ అనుమతితో, మండలములోని గ్రామ పంచాయితీల నుండి కొంత నిధిని వసూలు చేయు అధికారం గలదు.
- ప్రభుత్వ అనుమతి పొంది, నిర్ణయించిన మేరకు పంచాయితీలు విధించిన పన్నులపై సర్చార్జి విధించవచ్చును. – (సెక్షన్ 161)
- ప్రభుత్వం ముందు అనుమతితో నిర్ణీత షరతులకు లోబడి, చట్టపరమైన విధుల నిర్వహణకు అవసరమైన సొమ్మును అప్పుగా పొందవచ్చును.

## 3. ఆర్థిక వ్యవహారాల నిర్వహణ :

- వార్షిక బడ్జెట్ ఆమోదించుట, ఖర్చులను నియంత్రించుట, కొనుగోళ్ళకు సంబంధించి స్టేషనరీ, ఫర్నీచర్ మొదలగు కొనుగోళ్ళు రూ. 5000/– మించి ఖరీదు చేయవలసినపుడు సంబంధిత టెండర్లను

ఆమోదించు అధికారం మండల పరిషత్తుకు గలదు.

- గ్రామీణ ప్రజలలో, స్వయం సహాయక ప్రవృత్తిని పాదుకొల్పి, స్థానికంగా లభ్యమయ్యే సహజవనరులను సమర్థవంతంగా వినియోగించుకొని, వారి జీవన ప్రమాణాలను పెంపొందించుకొనునట్లు మండల పరిషత్తు కృషి చేయాలి.
- యం.పి.డి.ఓ. తయారు చేసిన వార్షిక లెక్కలను సమీక్షించి ఆమోదిస్తుంది.
- ఆడిటరు ఆడిట్ చేసిన తరువాత సమర్పించిన ఆడిట్ రిపోర్టును సమీక్షిస్తుంది. అభ్యంతరాలపై తయారు చేసిన సమాధానాలు ఆమోదిస్తుంది.

**4. బైలాలు తయారు చేయు అధికారం :**

ప్రభుత్వ నిబంధనలకు లోబడి జిల్లా పరిషత్ ఆమోదముతో మండల పరిషత్ బైలాలు తయారు చేసుకొనవచ్చును. (జి.ఓ.యం.యస్.నెం. 434 తేది : 15.7.1994)

**5. జాయింటు కమిటీలను ఏర్పాటు చేయు అధికారం (సెక్షన్ 175):**

ప్రభుత్వ సూచనమేరకు ఒకటికంటె ఎక్కువ స్థానిక సంస్థలలో ఉమ్మడి ప్రయోజనాల సాధనకు జాయింటు కమిటీని ఏర్పాటు చేసుకొనవచ్చును. ఉ॥ ఒక గ్రామపంచాయితీ కంటే ఎక్కువ గ్రామపంచాయితీలలోని ప్రజలను లబ్ధిచేకూరే త్రాగునీటి పథకాలు, వంతెనల నిర్మాణం చేయుట, చెరువుల నిర్వహణ మొదలగు పథకాల అమలు, నిర్వహణ కొరకు జాయింట్ కమిటీలను ఏర్పాటు చేసుకొనవచ్చును.

**6. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల సమీక్ష :**

పంచాయితీ రాజ్ చట్టంలోని సెక్షన్ 161, షెడ్యూలు 2 ప్రకారం ఈ క్రింది అంశముల పర్యవేక్షణ మరియు సమీక్షచేయు అధికారం గలదు.

- సమాజాభివృద్ధి
- వ్యవసాయం
- పశుసంవర్ధన -మత్స్య పరిశ్రమ
- ఆరోగ్యము - గ్రామీణ పారిశుద్ధ్యము
- విద్య - సాంఘిక విద్య
- కమ్యూనికేషన్లు
- కుటీర పరిశ్రమలు
- మహిళా సంక్షేమము
- సాంఘిక సంక్షేమము
- అత్యవసర సహాయము
- గణాంకాల సేకరణ
- స్వయం సహాయ కార్యక్రమాలు
- ట్రస్టుల నిర్వహణ

## 4. మండల పరిషత్ అధ్యక్షుని (ఎంపిపి) విధులు - బాధ్యతలు (సె. 165)

మండల పరిషత్తు నిర్వహించవలసిన అన్ని కార్యక్రమాలను సక్రమంగా నిర్వర్తించడానికి మండల పరిషత్తు అధ్యక్షుడు నాయకత్వం వహించి ప్రజలకు జవాబు దారీగా ఉంటాడు. ఆ బాధ్యతలను నిర్వహించడానికి ఆయన ఈ క్రింది అధికారాలను కలిగి వుంటాడు.

**పాలనకు సంబంధించిన అధికారాలు :**

- మండల పరిషత్తు ఆమోదించిన తీర్మానాలను అమలు చేయుటకొరకు యం.పి.డి.ఓ.పై పరిపాలనా నియంత్రణాధికారం.
- మండల పరిషత్తులో నిర్వహించు అన్ని రికార్డులను పరిశీలించు అధికారం.
- మండల పరిషత్తు యావత్తు సిబ్బందిపై ప్రభుత్వ నిబంధనల మేరకు నియంత్రణాధికారం.
- యం.పి.డి.ఓ. క్యాజువల్ శలవు మంజూరు చేయు అధికారం.
- జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి కార్యాలయాలకు పంపు ముఖ్యమైన ప్రతిపాదనలు ఆమోదించు అధికారం (జి.ఓ.యం.యస్.నెం.40 తేది :23.1.90)

**అత్యవసర పరిస్థితులలో నిర్ణయాలు తీసుకొను అధికారం :**

అత్యవసర పరిస్థితుల్లో యం.పి.పి. గారు, యం.పి.డి.ఓ.ను సంప్రదించి ప్రజలకు రక్షణ మరియు భద్రత కల్పించుటకు అవసరమైన ఏ నిర్మాణ పనినైనా వెంటనే చేయవలసినదిగా ఆదేశించవచ్చును. అయితే, తదుపరి జరుగు మండల పరిషత్తు సమావేశములో ఆ పనిని చేపట్టుటకు గల కారణములను తెలియపర్చాలి.

ఉదా : మంచినీటి పైపులు పగిలి నీరు వృధా అయినపుడు దానిని వెంటనే రిపేరు చేయుట.

ప్రభుత్వ ఉత్తర్వులకు భిన్నమైన ఏ పనినైనా చేయమని యం.పి.పి. ఆదేశించరాదు.

**మండల పరిషత్తు మీటింగుల ఏర్పాటు నిర్వహణ యం.పి.పి. అధికారాలు :**

- మండల పరిషత్తు సమావేశాలకు తేదీని, సమయాన్ని నిర్ణయించు అధికారం, అజెండా అంశములను అమోదించు అధికారం.
- మండల సమావేశంలో ఏదేని ముఖ్యమైన అంశం విషయమై సలహా సంప్రదింపుల కొరకు విషయ పరిజ్ఞానం గల వ్యక్తిని ఆహ్వానించవచ్చును. ఆవ్యక్తి ఏ రాజకీయ పార్టీకి చెందిన వాడు కారాదు.
- మండల పరిషత్తు నిర్వహించు అన్ని సమావేశాలకు అధ్యక్షత వహించును.
- మండల పరిషత్ సమావేశాలు సక్రమంగా నిర్వహించు బాధ్యతగల వ్యక్తిగా, క్రమ శిక్షణ పాటించని సభ్యుని తదుపరి జరుగు 4 సమావేశాల్లో పాల్గొనకుండా సస్పెండు చేయు అధికారం కలిగి యుండును.

**విద్యాఅభివృద్ధిలో పాత్ర :**

- మండల పరిషత్తు అధ్యక్షులు, మండల విద్యా కమిటీ ఛైర్మన్ హోదాలో పాఠశాల విద్యా కమిటీల పనితీరును సమీక్షించి తగు సూచనలిచ్చుట.
- మండల స్థాయి ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ కమిటీకి అధ్యక్షులుగా వ్యవహరించుట.
- మండల పరిషత్ పాఠశాలలను సందర్శించి, విద్యాప్రమాణాలు మెరుగు పర్చుటకు, వసతుల కల్పనకు కృషి చేయుట.

**అభివృద్ధి కార్యక్రమాలలో పాత్ర :**

- మండల పరిషత్తు యొక్క నిధులతోనూ, ప్రభుత్వ నిధులతోనూ చేయు అభివృద్ధి పనులను పర్యవేక్షించి వాటి అమలును, నాణ్యతను సమీక్షించుట, లోపాలుంటే సంబంధిత ఇంజనీరింగు అధికారి దృష్టికి తెచ్చుట.
- ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సలహా కమిటీ చైర్మన్‌గా మండలంలో ఆరోగ్య కార్యక్రమాలను సరిగా అమలు జరుగుటకు కృషి చేయుట.
- మండల స్థాయి బ్యాంకర్సు కన్సల్టేటివ్ కమిటీ సభ్యునిగా పేదలకు మరింత ఋణ సదుపాయం కల్పించి సహకరించుట.
- జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశాల్లో శాశ్వత ఆహ్వానితుడుగా పాల్గొని మండలంలో అవసరమైన అన్ని కార్యక్రమాల గూర్చి చర్చించుట.
- భూమి అసైన్‌మెంటు కమిటీ మెంబరుగా పేదలకు భూమి పంపిణీ సరిగా జరుగుటకు తోడ్పడుట.
- సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు, అంగన్‌వాడీ కేంద్రాలను, మహిళా మండళ్ళను సందర్శించి మెరుగైన వసతుల కల్పనకు తద్వారా పేద విద్యార్థుల్లో విద్యాభివృద్ధికి కృషి చేయుట.
- ఉపాధి కల్పన పనులలో పనిచేయు వారికి కనీస వేతనాల చెల్లింపు అమలును సమీక్షించుట.
- మండలంలో గల చిన్న నీటి వనరులు అభివృద్ధి పరచుటకు కృషిచేసి, తద్వారా సాగు, త్రాగు నీటి సక్రమ వినియోగానికి సహకరించుట.

## 5. మండల పరిషత్ సభ్యుల (ఎంపిటీసి) విధులు - బాధ్యతలు

పంచాయితీరాజ్ వ్యవస్థలో, మధ్యస్థాయిలోనున్న మండల పరిషత్తు, తనకు పంచాయితీరాజ్ చట్టం ద్వారా సంక్రమించిన బాధ్యతల నిర్వహణలోనూ, అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలను, ప్రజలకు అందించుటలోనూ, మండల పరిషత్తు యొక్క సభ్యులు ప్రముఖ పాత్ర వహిస్తారు. మండల పరిషత్తు చేసే ప్రతి కార్యక్రమం సభ్యుల సమిష్టి నిర్ణయం మేరకే జరుగుతుంది. కనుక మండల పరిషత్ వ్యవహారములలో మండలి సభ్యుల భాగస్వామ్యం అతి ముఖ్యం.

### 1. మండల పరిషత్తు సమావేశాల్లో పాల్గొను అధికారం :

- మండల పరిషత్తు నిర్వహించు సమావేశాలన్నింటిల్లోనూ పాల్గొని సమస్యలపై చర్చించుటకు అధికారం కలదు.
- మండల పరిషత్తు వివిధ అంశాలపై తీసుకొను విధాన నిర్ణయాలను ప్రభావితం చేయు అధికారం కలదు.
- మండల పరిషత్ సమావేశాల అజెండాలో ముఖ్యమైన సమస్యలపై చర్చించుటకు ప్రతిపాదనలను పంపి అజెండాలో చేర్పించే అధికారం కలదు.
- సమావేశమునకు 15 రోజుల ముందు నోటీసుతో ప్రశ్నను పంపి, సమావేశంలో చర్చించుట ద్వారా సంస్థలో జవాబు దారీ తనాన్ని తీసుకొనివచ్చు అధికారం కలదు.
- 8 రోజుల వ్యవధితో తీర్మానాలను ప్రతిపాదించు అధికారం కలదు.
- ముందుగ నోటీసు యిచ్చి మండల రికార్డులను పరిశీలించు అధికారం కలదు.
- మండల పరిషత్, ఆదాయ వ్యయాలను మదింపుచేసి, వాటితో అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొను నిర్ణయాలలో భాగస్వామిగా ఉండు అధికారం.
- మండల పరిషత్ బడ్జెట్ ఆమోదించు అధికారం కలిగిఉండును.
- మండల పరిషత్తు యొక్క ఆదాయ వ్యయాలను ఆడిట్టు చేసి లోకలు ఫండు ఆడిటరు సమర్పించిన నివేదికను పరిశీలించి లోపాలను, అభ్యంతరాలను గుర్తించి, అటువంటివి తిరిగి పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు మండల పరిషత్తు తీసుకొనేలా చూచు అధికారం కలదు.

  మండల పరిధిలోని ప్రజలకు స్నేహపాత్రునిగా ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కలిగించి, చైతన్యవంతులుగా చేసి, అభివృద్ధి కార్యక్రమములలో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ తనతో అందిరినీ కలుపుకొని పోవాలి.

### 2. వివిధ కమిటీలలో మెంబరుగా విధులు :

వికేంద్రీకరణలో భాగంగా ప్రభుత్వం అనేక ప్రత్యేక విషయాలను లోతుగా పరిశీలించుటకు కార్యాచరణ కమిటీలను, అభివృద్ధి కమిటీలను వేసి అందు యం.పి.టి.సి.లు పాల్గొను అవకాశం కల్పిస్తుంది.

- గ్రామ పంచాయితీల కార్యాచరణ కమిటీలలో సభ్యుడుగా, అభివృద్ధి కార్యక్రమాల గ్రామ పంచాయితీలకు, మండలానికి మధ్య సమన్వయాన్ని సాధించుట. (జి.ఓ.యం.యస్.నెం. 174 పం.రా. తేది : 3.7.2002)
- మండల నీటి వినియోగ పరిరక్షణ కమిటీ సభ్యునిగా నీటి పరిరక్షణకు కృషి చేయుట. (జి.ఓ.యం.యస్.నెం. 311 పం.రా. తేది : 16.08.2002)
- యం.పి.టి.సి. సభ్యుడు తన నియోజక వర్గ పరిధిలోని గ్రామ పంచాయితీల సమావేశాలలో శాశ్వత ఆహ్వానితుని హోదాలో పాల్గొని ఆయా గ్రామాల సమస్యలను, అవసరాలను తీర్చుటకు కృషి చేయుట మున్నగు విధులు నిర్వహించును.

## 3. అభివృద్ధి కార్యక్రమాలలో పాత్ర :

- మండల పరిధిలో జరుగు అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించి, అవి సక్రమంగాను, పటిష్టంగాను జరుగునట్లు చూడవచ్చును. అక్రమాలు, దుబారా జరుగుతున్నట్లు గమనిస్తే అది సంబంధింత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి, తగు విధంగా అరికట్టుటకు కృషి చేయవచ్చును. (సెక్షన్ 166)
- బడుగు, బలహీన వర్గముల వారికొరకు, వృద్ధులు, వితంతువులు, యువకులు, మహిళలు, శిశువులు, శిశు సంక్షేమం కొరకు అమలు చేయబడు ప్రభుత్వ కార్యక్రమాల ఫలాలు సరియైన లబ్ధిదారులకు లభించే విధంగా కృషి చేయవచ్చును.

## 4. మండల పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నుకొను అధికారం :

మండల పరిషత్తు అధ్యక్షుని, ఉపాధ్యక్షుని తన ఓటు ద్వారా యోగ్యులైన వారిని ఎన్నుకొను బాధ్యతాయుత అధికారము కలిగి ఉండును. అలాగే తను ఎన్నుకొనిన అధ్యక్ష, ఉపాధ్యక్షులు మండల పరిపాలన సక్రమంగా నిర్వహించుట లేదని భావించినపుడు, సభ విశ్వాసాన్ని కోల్పోయినట్లుగా, గమనిస్తే యం.పి.టి.సి. సభ్యులు, నిబంధనల మేరకు అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టి, అసమర్థులను తొలగించి సమర్థులను ఎంపిక చేసుకొను అధికారం కలిగి యుండును.

## 5. మండల పరిషత్ అభ్యర్థన సమావేశం ఏర్పాటు చేయుట :

ఒక ప్రత్యేక అంశంపై చర్చించి, తీర్మానం చేయాలని భావిస్తే 1/3 వంతు మండల పరిషత్తు సభ్యుల సహకారం పొంది, అభ్యర్థన సమావేశాన్ని ఏర్పాటు చేయమని, అధ్యక్షునికి నోటీసు యిచ్చి, అట్లు ఆయన సమావేశం ఏర్పాటు చేయని యెడల, సభ్యులే నిర్ణీత పద్ధతి ప్రకారం సమావేశం ఏర్పాటు చేసుకొని, నిర్ణయం చేయవచ్చును. ఆ నిర్ణయానికి చట్టబద్ధత ఉంటుంది.

# 6. యం.పి.డి.ఓ. అధికారాలు - బాధ్యతలు

ప్రతి మండల పరిషత్‌కు ప్రభుత్వంచే నియమింపబడిన ఒక కార్యనిర్వహణ అధికారి ఉంటారు. ఆయన నిర్వర్తించవలసిన విధులు బాధ్యతలు ప్రభుత్వం నిర్దేశిస్తుంది. మండల పరిషత్తు యొక్క దైనందిన వ్యవహారాలన్నింటిని ఆయన చట్టబద్ధంగా నిర్వహించాలి. చట్టము నందలి సెక్షన్ 167 ప్రకారం ఈ క్రింది అధికారాలు, మరియు బాధ్యతలు కలిగి ఉంటారు.

**1. చట్టపరమైన అధికారాలు :**

- మండల పరిషత్తు సమావేశంలో చేసిన తీర్మానాలను అమలు పరచుట ఆయన ప్రధాన బాధ్యత. మండల పరిషత్తు చేసిన తీర్మానాలు పద్ధతి ప్రకారం కార్యరూపందాల్చునట్లు, వాటి ఫలితాలు ప్రజలకు చేకూరునట్లు చూడాలి.
- అధ్యక్షుని అనుమతితో, నెలకొక మండల పరిషత్ సమావేశం జరిపించు ఏర్పాట్లు చేయాలి. అట్లుగాకున్నను, గత సమావేశపు తేదీ నుండి 90 రోజుల్లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయుటకు అధ్యక్షుని అనుమతిలేకుంటే, తానే సమావేశం ఏర్పాటు చేసి అధ్యక్షునికి తెలియజేయాలి.
- మండల పరిషత్తు సమావేశంలోను వాటి చర్చల్లోను పాల్గొనవచ్చు. తీర్మానం ప్రతిపాదించుటకు, ఓటు చేయుటకు అధికారంలేదు.
- గత సమావేశపు తీర్మానాలపై తీసుకొన్న చర్యల నివేదికను ప్రతి సమావేశంలోను వ్రాత పూర్వకంగా సభ్యులకు అందించాలి.
- మండల పరిషత్తు బడ్జెట్టును ప్రతి సంవత్సరం నవంబరు 30వ తేదీలోపు తయారు చేసి సభ ఆమోదం పొందాలి. జనవరి 15లోపున జిల్లా పరిషత్తు ఆమోదం కొరకు పంపాలి . (సెక్షన్ 174, పంచాయితీ రాజ్ చట్టం 1994 మరియు జి.ఓ.యం.యస్‌నెం. 15 పి.ఆర్. & ఆర్.డి. తేది : 10.1.1995)
- మండల పరిషత్ యొక్క సాంవత్సరిక లెక్కలు తయారు చేసి మండల పరిషత్తు ఆమోదంతో ఏప్రిల్ 30వ తేదీలోపు లోకల్‌ఫండు ఆడిటకు మరియు జిల్లా పరిషత్తుకూ పంపించాలి.
- మండల పరిషత్ పరిపాలనా నివేదికను మే నెల 30వ తేదీలోగా జిల్లా పరిషత్తుకు పంపాలి. (సెక్షన్ 253 పంచాయితీ రాజ్ చట్టం మరియు జి.ఓ.యం.యస్‌నెం. 28 పంచాయితీరాజ్ తేది : 16.1.98)

**2. పరిపాలనా సంబంధిత అధికారాలు :**

- మండల పరిషత్తు నందు పనిచేయు సిబ్బంది అందరునూ యం.పి.డి.ఓ. అధికార పరిధిలోనే ఉంటారు మరియు ప్రభుత్వంచే మండలానికి బదిలీ చేయబడిన స్కీముల, సంస్థలలో పనిచేయు వారందరూ ఆయన పర్యవేక్షణ, నియంత్రణలోనే వుండాలి.
- మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ సెక్రటరీలు యం.పి.డి.ఓ. నియంత్రణలో ఉంటారు.

- యం.పి.డి.ఓ. తన విధుల నిర్వహణలో భాగంగా నెలలో 16 రోజులు పర్యటన, రెండు రాత్రులు గ్రామాల్లో బస తప్పక చేయాలి. రాత్రి బస సమయంలో అక్కడి గ్రామ పెద్దలతో వారికి గల వసతులు, ఇబ్బందులు గూర్చి చర్చించాలి. విద్యా విషయమై చర్చించి ప్రోత్సహించాలి.
- **హాస్టళ్ళ తనిఖీ :** తన పర్యటనలో యం.పి.డి.ఓ. ఎస్.టి., యస్.సి., బి.సి. హాస్టళ్ళను తనిఖీ చేసి లోపాలను సంబంధిత మండల, జిల్లా స్థాయి అధికార్లకు నివేదించి, పరిష్కరించుటకు కృషి చేయాలి.
- మండల పరిషత్తు నిర్వహించు రికార్డులన్నిటికి యం.పి.డి.ఓ. కస్టోడియన్‌గా ఉండాలి.
- ప్రభుత్వ నియమనిబంధనలకు గాని పంచాయితీ రాజ్ చట్ట నిబంధనలకుగాని వ్యతిరేకమైన తీర్మానాలను మండల పరిషత్తు ఆమోదించినచో, వాటిని జిల్లా కలెక్టరు / ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళాలి. అట్టి తీర్మానాలు అమలు చేయుటవల్ల సమాజానికి నష్టం కలుగకుండ, ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా రద్దుచేయమని కోరాలి (సెక్షన్ 243)

## 3. విద్యకు సంబంధించిన అధికారాలు :

- యం.పి.డి.ఓ. మండల ఆధీనంలోని పాఠశాలలకు సెక్రటరీ మరియు కరెస్పాండెంటుగా వ్యవహరిస్తారు.
- మండల విద్యా కమిటీకి వైస్ ఛైర్మన్‌గా ఉంటారు.
- ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ కమిటీ మెంబరుగా వ్యవహరిస్తారు.
- మండల పరిధిలోని ఏ పాఠశాలనైనను సందర్శించి, విద్యా ప్రమాణాలు మెరుగు పరుచుటకు, విద్యార్థుల, ఉపాధ్యాయుల ఇబ్బందులను పరిష్కరించుటకు తోడ్పడతారు.

## 4. ఆర్థిక పరమైన అధికారాలు :

- అధ్యక్షుని సంప్రదించి రూ. 500/- వరకు ఖర్చులు మంజూరు చేయవచ్చును, రూ.500/- వరకు మండలంలోని పరికరములను విక్రయించు అధికారం కలిగి ఉంటారు.
- మండల పరిషత్తు తీర్మానం చేసిన ప్రతిపనికి తన పరిధిలోని నిబంధనలకు లోబడి పరిపాలనామోదం మంజూరుచేసే అధికారం కలిగి ఉంటారు.

## 5. గ్రామ పంచాయితీల తనిఖీ అధికారము :

- యం.పి.డి.ఓ. గ్రామ పంచాయితీలు నిర్వహించు అన్ని రికార్డులను డాక్యుమెంట్లను తనిఖీ చేయవచ్చును.
- పంచాయితీ నిధులతోనూ ప్రభుత్వ నిధులు, గ్రాంట్లతోను చేపట్టిన పనులను తనిఖీ చేయవచ్చును. లోపములున్నచో మండల ఇంజనీరు, గ్రామ సర్పంచుల దృష్టికి తెచ్చి సరిచేయించుటకు చర్యలు తీసుకుంటారు.
- యం.పి.డి.ఓ. ప్రతి నెల మండలంలోని 3 గ్రామ పంచాయితీలను తనిఖీ చేసి, తనిఖీ నివేదికలను జిల్లా పంచాయితీ అధికారికి సమర్పించాలి. (సర్క్యులర్ నెం. 15/సి.పిఆర్/తేది:15.10.2001)

## 6. అభివృద్ధి కార్యక్రమాల అమలు బాధ్యత :

- మండల పరిధిలో యస్.జి.ఆర్.వై. నిధులతో జరుగుచున్న పనులపై పూర్తి నియంత్రణ కలిగి యుండి నెలసరి ప్రోగ్రెస్ రిపోర్టులు, ఆడిట్ నివేదికలు జిల్లా పరిషత్‌కు పంపాలి. పథకంలో భాగంగా రిలీజు కాబడిన ఆహార ధాన్యాలు సక్రమంగా వారమునకొకసారి కూలీలకు అందునట్లు చూడాలి.
- మండల పరిధిలో డ్వాక్రా, స్వయం సహాయక సంఘాలు, యువ శక్తి సంఘాలు, పేదరిక నిర్మూలనకు జరుగు సంక్షేమ కార్యక్రమాలు యం.పి.డి.ఓ. పర్యవేక్షించాలి. లోపాలు దృష్టికి వస్తే సంబంధిత అధికార్లకు నివేదించాలి.
- మండలంలో వివిధ పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు బ్యాంకర్లతో కలిసి చేయు ఎంపిక కమిటీకి యం.పి.డి.ఓ. కన్వీనరుగా ఉంటారు.
- పంచాయితీ రాజ్ చట్ట ప్రకారం మండల పరిషత్తుకు రావలసిన సొమ్మును బకాయి దారునకు నోటీసు ఇచ్చి, ఆస్తి జప్తు చేసి, వేలం వేసి వసూలు చేయదగు లిస్టు తయారు చేసి కలెక్టరుకు నివేదించవచ్చును. అవి భూమి శిస్తు బకాయివలె వసూలు చేయవలెను. (సెక్షను 254)
- ప్రతి గ్రామ పంచాయితీలో సర్పంచులు గ్రామసభ జరపడానికి ప్రోత్సహించాలి. ఈ గ్రామ సభలలో మహిళలు, దళితులు, వెనుకబడిన కులాలవారి భాగస్వామ్యాన్ని కల్పించి సర్పంచులు ప్రోత్సహించేలాగా చూడాలి.

# 7. పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి విస్తరణాధికారి (ఇ.ఓ.పి.ఆర్.& ఆర్.డి)

ప్రతి మండల పరిషత్తులోనూ గ్రామ పంచాయితీల యొక్క పరిపాలననూ, మరియు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణనూ చూచుటకు ఇ.ఓ.పి.ఆర్. &ఆర్.డి.ని నియమించటం జరిగింది.

**ఆయన క్రింది విధులను నిర్వహించాలి**

**ఎ) పరిపాలనా సంబంధమైనవి :**

1. మండల పరిధిలోగల అన్ని గ్రామపంచాయితీల సెక్రటరీల డైరీని పరిశీలించును.
2. మండల పరిషత్ పరిధిలో నెలకు 20 రోజుల పర్యటించాలి. తన పర్యటన డైరీని యం.పి.డి.వో. యొక్క పరిశీలనకు సమర్పించాలి.
3. యం.పి.డి.వో. లేని సమయంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. గారి ఉత్తర్వుల మేరకు ఇంచార్జి యం.పి.డి.ఓ.గా బాధ్యతలు నిర్వహించాలి.
4. పంచాయితీ సెక్రటరీల పని సామర్థ్యం అంచనావేసి, యం.పి.డి.ఓ.కు నివేదికలు సమర్పించాలి.
5. తన ఏరియాలోని గ్రామపంచాయితీలన్నింటిపై పర్యవేక్షణాధికారం కలిగి, వారికి కావలసిన సూచనలను, సలహాలను అందించాలి.
6. అన్ని అప్రకటిత గ్రామపంచాయితీలను 6 నెలలకొకసారి తనిఖీ చేయాలి. తనిఖీలోనూ, ఇతర తనిఖీ అధికారులు లోపాలను లేవనెత్తిన సందర్భాలలోనూ ఆయా పంచాయితీలు రెండు నెలల వ్యవధిలో సరిదిద్దుకొనునట్లు చర్యలు తీసుకోవాలి.
7. అన్ని గ్రామపంచాయితీలను 3 నెలలకొకసారి దర్శించును. ఒకసారి పంచాయితీని తనిఖీ చేయుటకు, మరియొకసారి లోపాల సవరణకొరకు కూడా విజిటు చేయును.
8. అప్రకటిత పంచాయితీలపై వచ్చు ఫిర్యాదులను విచారణ చేసి, విచారణ నివేదికను పై అధికారులకు సమర్పించును.
9. గ్రామపంచాయితీల పనుల పురోగతిని, ఉపాధి కల్పన పథక పనులు, ఆర్థిక సంఘ నిధుల పనుల పురోగతిని సమీక్షించును. వాటికి సంబంధించి నిర్వహించు రికార్డులను, లెక్కలను పరిశీలించును.
10. గ్రామపంచాయితీల పాలనకు సంబంధించి పై అధికారుల నుండి జారీచేయబడు ఉత్తర్వులను, మార్గదర్శకములను అమలు చేయు బాధ్యత కలిగి యుండును.
11. తన అధికార పరిధిలో పదవులు కోల్పోయిన సర్పంచులు, సభ్యుల వివరములగూర్చి యం.పి.డి.ఓ.కు తెలియచేయును.
12. గ్రామపంచాయితీలలో ఏర్పడు కేజువల్ ఖాళీల జాబితాను గ్రామ సర్పంచులకు, సభ్యులకు వేరుగా తయారుచేసి, యం.పి.డి.ఓ.కు సమర్పించాలి.

13. ప్రతినెలా, రూల్సు ప్రకారం ప్రకటిత గ్రామపంచాయితీలలో కర్సరీ తనిఖీ చేసి, నివేదికలు ఇచ్చును.

14. గ్రామపంచాయితీల సెక్రటరీలకు కాజువల్ సెలవు మంజూరుచేయు అధికారం కలిగి ఉండును.

**బి) ఆర్థిక పరమైన అధికారాలు :**

1. పంచాయితీ సెక్రటరీలు పంపిన, వివిధ ప్రతిపాదనలను, నిశితంగా పరిశీలించిన తర్వాత, యం.పి.డి.ఓ.కు పంపించును.

2. పంచాయితీ సెక్రటరీ పంపించిన ప్రతి ప్రతిపాదననూ ఇఓపిఆర్&ఆర్‌డి సర్టిఫై చేసి, ఆమోదించుటకు లేదా తిరస్కరించుటకు సిఫార్సుచేయును.

3. అభివృద్ధి పథకములను ప్రారంభించుటకు నిర్దేశించిన నిధులను బ్యాంకుల్లో నుండి తీయుటకు యం.పి.డి.ఓ.తో కలిసి చెక్కుపై జాయింట్ సంతకముచేయు అధికారము కలిగి యండును.

4. అప్పులను వసూలు చేయు పనిలో, బ్యాంకు అధికార్లకు సహకరించును. మండల స్థాయి బ్యాంకర్ల సంయుక్త సమావేశంలో పాల్గొనవచ్చును.

5. మండల పరిషత్ ద్వారా అమలుచేయు, ఏ పథకముయొక్క నిధులైనా దుర్వినియోగమైనచో అది యం.పి.డి.ఓ. దృష్టికి తీసుకొని రావలసిన బాధ్యత ఇ.ఓ.పి.ఆర్. & ఆర్.డి.పై కలదు.

6. గ్రామపంచాయితీల సాలుసరి బడ్జెట్లు తయారుచేయుటలోను, పరిపాలనా నివేదికలు, పీరియాడికల్‌గా రికవరీ రిపోర్టులు, ప్రోగ్రెస్ రిపోర్టులు సమర్పించుటకు సహకరించును. మరియు ఆడిట్ అభ్యంతరాలకు సమాధానములు తయారు చేయుటలో, పనుల నిర్వహణలోనూ గ్రామపంచాయితీ సర్పంచులకు, అధికార్లకు సహకరించాలి.

7. గ్రామపంచాయితీలు, పన్నులు, ఫీజులు మరియు ఇతర బాకీలు వసూలు చేయుటలోనూ అవసరమైనచో వారికి సహాయం అందించాలి.

8. పంచాయితీలు వాటియొక్క సంతలు, చెట్ల ఫలసాయాలు, చెరువులు మొదలగునవి వేలం వేయునపుడు, హాజరై పద్ధతిప్రకారం వేలంవేసి, వేలం సొమ్మును ధృవీకరించాలి.

9. గ్రామపంచాయితీలు వాటి ఆదాయ వనరులను పెంపొందించుకొనుటకునూ, ఆర్థిక పరిపుష్టిని సమకూర్చుకొనుటకునూ మార్గములను చూపాలి.

10. సర్పంచుల ప్రయాణ భత్య బిల్లులపైనా, పంచాయితీ సెక్రటరీలు మరియు పంచాయితీ సిబ్బంది ప్రయాణ భత్య బిల్లులపైనా కౌంటరు సంతకం చేయాలి.

**సి) శిక్షణ :**

1. జిల్లాస్థాయిలో నిర్వహించు అన్ని శిక్షణా కార్యక్రమాలకు, యం.పి.డి.ఓ.తో కలిసి హాజరుకావాలి.

2. మండల పరిధిలోగల అన్ని గ్రామాలలోనూ, పేదరిక నిర్మూలనకై అమలుచేయు పథకాల గూర్చి, లబ్ధిదారులకు కలుగు లాభాల గూర్చి ప్రచారము చేయు బాధ్యతలు తీసుకోవాలి. మరియు

వాటికొరకు అవసరమైన శిక్షణా తరగతులను నిర్వహించాలి.

3. ప్రభుత్వం అమలుచేయు స్కీములను గూర్చిన సరికొత్త విషయాలను, సాంకేతిక విజ్ఞానాన్ని అందరు సర్పంచులకు, యం.పి.టి.సి. సభ్యులకు తెలియపర్చాలి. వాటిపై సర్పంచుల అభిప్రాయాలను, సలహాలను తీసుకొని యం.పి.డి.ఓ.కు తెలియజేయాలి.

4. మండల కేంద్రాల్లో, రెండు నెలల కొకసారి, సర్పంచులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలి. దానికి యం.పి.డి.ఓ. సహకారంతో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, యస్.సి., బి.సి., యస్.టి. కార్పొరేషను, గృహనిర్మాణ సంస్థల అధికార్లను పిలిపించి, వారిచే అయా స్కీముల అమలు గూర్చి చెప్పించాలి.

5. జిల్లా మరియు డివిజన్ స్థాయిల్లో ఏర్పాటు చేయు శిక్షణా కార్యక్రమాలకు పంచాయితీ సెక్రటరీలను పంపించాలి.

6. ప్రభుత్వ కార్యక్రమాలన్నింటికి సర్వేలు నిర్వహించి ప్లానులు తయారు చేయాలి.

7. గ్రామీణ మహిళలను ప్రేరేపించి వారిని స్వయం సహాయక బృందాలుగా ఏర్పడునట్లు చేయాలి.

8. గ్రామీణ మహిళలు, పిల్లలు వివేకవంతులు అగుటకు తగు పథకాలు అన్వేషించి, అచ్చట లభించు వివిధ సరకులకు మార్కెట్లను కల్పించాలి.

**డి) సమన్వయం :**

1. వివిధ ప్రభుత్వ స్కీములను, విజయవంతంగా చేయుటకు, యం.పి.డి.ఓ.తోనూ ఇతర శాఖల ప్రభుత్వాధికారులతోనూ హార్ధిక సంబంధాలను అమలు కలిగి ఉండాలి.

2. మండల ఏరియాలో నుండు బ్యాంకర్లతో నిరంతరం కలుస్తూ, సత్సంబంధాలను కలిగి ఉండాలి.

3. ఇటు యం.పి.డి.ఓ అటు సర్పంచుల మధ్య ఇ.ఓ.పి.ఆర్. &ఆర్.డి. సంధానకర్తగా వ్యవహరించాలి.

**ఇ) జనరల్ :**

మండల పరిషత్ ద్వారా అమలు చేయబడు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, మండల పరిషత్ కార్యక్రమాలకు విశేష ప్రచారం కల్పించడంలోను, వాటిని విజయవంతంగా అమలు చేయుటలోనూ ప్రముఖ పాత్ర నిర్వహిస్తూ, ప్రభుత్వాధికారులకు, ఎన్నికైన ప్రజాప్రతినిధులకు మధ్య కో ఆర్డినేటర్‌గా ఇ.ఓ.పి.ఆర్. &ఆర్.డి. బహుముఖ పాత్ర నిర్వహించాలి.

# 8. మండల పరిషత్తు సూపరింటెండెంటు విధులు

ప్రతి మండల పరిషత్తు కార్యాలయంలోను ఒక సూపరింటెండెంటు పోస్టుకలదు. ఆయన ఈ క్రింది కార్యక్రలాపాలు నిర్వహించాలి. (సర్క్యులర్ మెమోనెం. 34109/సిపిఆర్ ఇ2/99 సిపిఆర్&ఆర్ఇ తేది: 7.3.2000)

1. నగదుకు సంబంధించిన అకౌంట్లు చూడాలి, నిర్వహించాలి. సిబ్బంది జీతాలను బట్వాడా చేయాలి.

2. యం.పి.డి.ఓ. ఆమోదం కొరకు పంపించు బిల్లులన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించాలి.

3. మండల పరిషత్తు పరిధిలో పనిచేయు ఉపాధ్యాయుల బిల్లులను మం.ప. విద్యాశాఖాధికారి తయారు చేస్తారు. ఆ బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించి, యం.పి.డి.ఓ. ఆమోదానికి పంపాలి.

4. ప్రభుత్వంనుండి జిల్లా పరిషత్తు లేదా ఇతర ఏజెన్సీల నుండి మండల పరిషత్తుకువచ్చు అన్ని గ్రాంట్లు సక్రమంగా జమకాబడునట్లు చూడాలి. మరియు ఆయా సంస్థలకు, సొమ్ముకు జమ ఖర్చులు పంపించుటకు సూపరిటెండెంటు బాధ్యత వహించాలి.

5. మండల పరిషత్తుయొక్క "పరిపాలనా నివేదికను" మరియు "సాంవత్సరిక లెక్కల"ను, "బడ్జెట్టు"ను తయారుచేయాలి.

6. మండల పరిషత్తు నిర్వహించవలసిన అన్ని నిర్ణీత రిజిష్టర్లు నిబంధనల ప్రకారం నిర్వహించాలి. జిల్లా పరిషత్తు, కమిషనరు, ప్రభుత్వము వారినుండి వచ్చు ఉత్తర ప్రత్యుత్తరాలు సక్రమంగా జరుగుచున్నదీ, లేనిదీ గమనించుటకు, ప్రత్యేక రిజిస్టరును నిర్వహించాలి.

7. రొటీనుగా పై కార్యాలయాలకు పంపవలసిన నియతకాలికములు (పిరియాడికల్స్) సకాలములో పంపించుటకు చర్య తీసుకోవాలి.

8. కార్యాలయ ఉత్తర్వులు (ఆఫీస్ ఆర్డర్) రిజిస్టరు, పీరియాడికల్ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు నిర్వహించాలి.

9. ప్రభుత్వానికి, అకౌంటెంటు జనరల్‌కి, ప్రభుత్వ విభాగాధికారులకు, జిల్లా అధికార్లకు పంపు శుద్ధ ప్రతులపై తప్ప, మిగిలిన శుద్ధ ప్రతులన్నిటిపై సంతకం చేయవచ్చును.

10. పత్రాలప్రాసెసింగ్‌లో ఆలస్యాన్ని తగ్గించడానికి అసిస్టెంట్లు నిర్వహించు వ్యక్తిగత రిజిష్టర్లు, పీరియాడికల్ రిజిష్టర్లు మరియు ఇతర రిజిష్టర్లు తరుచు తనిఖీ చేయాలి.

11. ఆఫీసులో క్రమశిక్షణ అమలు చేయుటకు, అందునా యం.పి.డి.ఓ. కేంద్ర స్థానంలో లేనపుడు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి.

12. మూడు నెలలకొకసారి, కార్యాలయంలో గల స్టేషనరీ, వివిధ ఫారములు మరియు ఇతర విలువైన కార్యాలయ పరికరాలను తనిఖీ చేసి స్టాకు ఎంట్రీతో సరిచూచుకోవాలి.

13. సెక్షనులో అందరూ క్రమశిక్షణ పాటించునట్లు చూస్తూ, సెక్షను సిబ్బందికీ పై అధికార్లుకు మధ్య

వారధిగా వ్యవహరించాలి.

14. కార్యాలయం సమర్థవంతంగా పనిచేయుటలో ఉన్నతాధికారులకు సహకరిస్తూ, తగు సూచనలు, సలహాలివ్వడం, క్రింది ఉద్యోగులకు మార్గ దర్శకునిగా ఉండి సహకారాన్ని అందించుటకు సూపరింటెండెంట్ కృషి చేయాలి.

15. మండల పరిషత్ సమావేశాల నోటీసులను యంపిటిసి సభ్యులకు, సంబంధిత అధికార్లకు, సిబ్బందికి సత్వరం పంపించు బాధ్యత గలదు.

16. పర్మినెంటు అడ్వాన్సుబుక్కు "పెట్టీక్యాషు పుస్తకము" నిర్వహించి లెక్కలు సరిచూస్తుండాలి.

17. యం.పి.డి.ఓ. లేనపుడు ఆయన తరపున నగదు అందుకొని అధికారిక రశీదులు ఈయవచ్చును.

18. యం.పి.డి.ఓ. పేరున రిజిస్టర్డు పోస్టులో వచ్చు లేఖలను, యంపిడిఓ తరుపున తీసుకోవచ్చు. అయితే ప్రభుత్వం నుండి యంపిడిఓ పేరున వచ్చు వ్యక్తిగత (డి.ఓ.) లెటర్లను అందుకొని దానిని తెరవకుండా అలాగే ఆయనకు అందించాలి.

19. లోకల్ ఫండ్ వారికి ఎ.జి. ఆడిట్ వారికి, రికార్డులు సరఫరా చేసి ఆడిట్ చేయించాలి.

20. ఆడిట్ అభ్యంతరాల రిజిస్టరును నిర్వహించాలి. అభ్యంతరాలకు సమాధానాలు వ్రాసి సరిచేసిన నివేదికను (రెక్టిఫికేషన్) తయారుచేయాలి.

21. జిల్లా పరిషత్ అకౌంట్స్ అధికారి, ముఖ్య కార్యనిర్వాహణాధికారి మండల పరిషత్ తనిఖీలో లేవనెత్తిన లోపాలకు, సమాధానాలు తయారుచేయాలి.

22. యంపిడిఓ మరియు ప్రభుత్వ సిబ్బందిగా మార్పు చేయబడిన సిబ్బంది యొక్క జీతాలకు సబంధించిన నెంబరు స్టేట్‌మెంట్లు, బడ్జెట్ ఎస్టిమేట్లు తయారు చేయాలి.

23. నెలసరి ఖర్చులు మరియు ట్రెజరీ నుండి తీసుకున్న జీతాల, ఖర్చుల స్టేట్‌మెంట్లు తయారుచేయాలి. బ్యాంకు, ట్రెజరీలలోని పద్దులను పాస్‌బుక్కులో సరిచూడాలి.

# 9. మండల విద్యా(శాఖా)ధికారి (ఎంఇఓ) విధులు - బాధ్యతలు

ప్రతి మండల పరిషత్‌లోను ఒక మండల విద్యాధికారి ఉంటారు. అందున యం.పి.డి.ఓ. పరిపాలనా నియంత్రణాధికారంలో ఉంటారు. మండల పరిషత్ పరిధిలో గల విద్యా సంస్థలన్ని ఆయన పర్యవేక్షణలో పని చేయాలి.

స్కూలు ఎడ్యుకేషను డైరెక్టరు, హైదరాబాద్ వారు జారీచేసిన సర్క్యులర్ ఆర్.సి.నెం. 19981/ సి/తేది 23.7.96లో నిర్ధేశించిన ఉత్తర్వుల ప్రకారము, మండల విద్యాధికారి ఈ క్రింది విధులను, బాధ్యతలను, నిర్వహిస్తారు.

- ప్రతిదినం, టూరు వెళితే తప్ప, మండల పరిషత్తు నిర్వహించు హాజరు పట్టీలో యం.ఈ.ఓ. సంతకం చేయాలి. మామూలు సమయంలో మండల కార్యాలయంలోనే అందుబాటులో ఉండాలి.

**తనిఖీలు, సందర్శనలు :**

- ప్రతి విద్యా సంవత్సరానికి, తన పరిధిలోనున్న, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల తనిఖీ మరియు సందర్శన చేయు ప్రోగ్రామును ముందు సంవత్సరం ఏప్రిల్ 30లోగా తయారు చేసి, డి.ఇ.ఓ. గారి అనుమతి పొందాలి.
- ప్రతి ప్రాథమిక పాఠశాలను, ప్రాథమికోన్నత పాఠశాలనూ, తనిఖీ చేయుటకొకసారి, తనిఖీలో కనుగొన్న లోపాల సవరణ జరుగుచున్నదీ లేనిదే పరిశీలించుటకు ఇంకొకసారి వెళ్ళాలి. ఒక ఆకస్మిక తనిఖీ చేయాలి.
- ప్రతి నెలా మండలంలో గల మొత్తం నాన్ ఫార్మల్ విద్యా కేంద్రాల్లో, 50 శాతం కేంద్రాలను యం.ఈ.ఓ. సందర్శించాలి.
- ప్రతి నెలా, కనీసం రెండు వయోజన విద్యా కేంద్రాలను సందర్శించాలి.
- ప్రతి నెలా 5వ తేదీకి, యం.ఈ.ఓ. తానుచేసిన తనిఖీలు మరియు సందర్శనలు నివేదికలను ఉప విద్యాశాఖాధికారికి సమర్పించాలి.
- యం.ఈ.ఓ. తనిఖీ చేయుటకు చార్టులను తయారు చేయాలి.
- హాస్టళ్ళను తనిఖీలు చేయాలి, సందర్శనలు కూడా చేయాలి.

**సమావేశాలు, సెమినార్లు, వర్కు షాపులు నిర్వహణకు సహకారం :**

- డి.ఈ.ఓ. డిప్యూటీ డి.ఇ.ఓ. మరియు ఇతర విద్యా సంబంధిత ఏజెన్సీలు నిర్వహించు విద్యా సంబంధిత సమావేశాలకు, సెమినార్లకు, వర్కుషాపులకు సహకారం అందించాలి.
- ప్రతినెల స్కూలు కాంప్లెక్సుల ప్రోగ్రాములను నిర్వహించాలి.
- ప్రతినెలా యం.ఈ.ఓ. ఉపాధ్యాయ సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి, విద్య మరియు పరిపాలనా

సంబంధిత విషయాలలో వారి అవగాహన పెంపొందించుటకు కృషి చేయాలి.

**3. విద్యాభివృద్ధికి పరిశీలనాత్మక పథకములు :**

- విద్యాబోధన, క్రొత్త క్రొత్త విధానాలు, పద్ధతుల ద్వారా చేయుటకు, సమర్థులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ప్రయోగాత్మకంగా చెప్పి చూపించాలి.
- కొన్ని 'సి' కేటగిరీ పాఠశాలలను యం.ఈ.ఓ. దత్తత చేసికొని, వాటిని తరచు తనిఖీలు, సందర్శనలు చేస్తూ మోడల్ పాఠశాలలుగా తయారు చేయాలి.
- పాఠశాలలను, వాటి పని విధానాన్ని, అవి చేపట్టు కార్యక్రమాలను బట్టి అంచనాలు వేసి, కేటగిరీలుగా విభజించాలి.
- పరిశోధనా ప్రాజెక్టుల ద్వారా, విద్యనభ్యసించుటలో క్రొత్త విధానాలు అనుసరించి ప్రోగ్రాములు చేపట్టు ఉపాధ్యాయులను, యం.ఈ.ఓ. ప్రోత్సహించాలి.

**4. పరిపాలనా సంబంధిత విధులు :**

- పాఠశాల లేని ఏరియాల్లో, క్రొత్త ప్రాథమిక పాఠశాలలు నెలకొల్పుటకు, డి.ఈ.ఓ.కు ప్రతిపాదనలు పంపుట, ఉన్న ప్రాథమిక పాఠశాలలు స్థాయి పెంచుటకు ప్రతిపాదనలు పంపుట యం.ఇ.ఓ. బాధ్యత.
- ప్రభుత్వానికి ఆర్థిక భారమే తప్ప, ప్రజలకు ఉపయోగకరము కానట్టి పాఠశాలలను, మూసి వేయుటకు లేదా వేరొచోటకు మార్చుటకు సిఫార్సు చేయుట యం.ఇ.ఓ. విధి.
- ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు తాత్కాలిక గుర్తింపును శాశ్వత గుర్తింపును ఇచ్చుటకు డి.ఇ.ఓ.కు ప్రతిపాదనలు పంపుట;
- ప్రభుత్వేతర పాఠశాలలకు, గుర్తింపు నిచ్చుటకు, గ్రాంట్ ఇన్.ఎయిడ్ లేదా అడ్‌హాక్ గ్రాంట్లు మంజూరికి, వచ్చు దరఖాస్తులను పరిశీలించి పంపుట.

**5. విద్యార్థులను స్కూళ్లలో చేర్పించుట :**

- బడి ఈడు వచ్చిన వారికి 0-11 మరియు 11-13 వయసు గ్రూపులుగా చేసి, బడిలో చేర్పించుట, బడి మాని వేసిన విద్యార్థులను లెక్కించి బడిలో చేర్పించుటకు చర్యలు చేపట్టుట.
- ప్రైమరి, అప్పర్ ప్రైమరి పాఠశాలలను ఎ, బి, సి లుగా విద్యార్థుల సంఖ్యను బట్టి విభజించుట, అధికంగా విద్యార్థులను చేర్చుకొనుటకు ఉపాధ్యాయులకు లక్ష్యములు (టార్గెట్) నిర్ణయించుట.
- ప్రాథమిక పాఠశాలల్లో ఎక్కువ మందిని చేర్పించుటకు హాజరు మెరుగు పరుచుటకు కృషి చేసినవారికి ప్రోత్సాహ  కాలను తయారు చేయుట.
- బడిలో చేర్పించిన విద్యార్థుల, జాబితాలు ప్రతి నెల పంపించుట. విద్యా సంబంధిత గణాంకాలను

తెప్పించుకొని విశ్లేషించుట.

- ఉపాధ్యాయుల జీతభత్యాలకు ఖచ్చితమైన నెంబరు స్టేట్‌మెంట్లు, బడ్జెట్ ఎస్టిమేట్లు, రివైజుడు ఎస్టిమేట్లు, డి.ఈ.ఓ.కు పంపుట. నెలసరి ఖర్చులను (ప్లాన్ స్కీములకు సంబంధించి) ప్రతినెల 5వ తేదీకి పంపించుట.
- మండల పరిధిలో పనిచేయు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేయు ఉపాధ్యాయులకు, (జి.ఓ.యం.యస్.నెం. 474 పి.ఆర్. అండ్ ఆర్.డి. తేది 11.11.98) ఈ క్రింది విధంగా.

  1. అన్ని రకాల శలవు, (అశక్తత శలవుతప్ప)
  2. ఇంక్రిమెంట్లు;
  3. పే ఫిక్సేషను, మంజూరి చేయును, మరియు
  4. సర్వీసు రిజిస్టర్లు నిర్వహించును.

- ఆడిట్ అధికారి పంపే "లెటర్ ఆఫ్ ఆథారిటీ" ప్రకారం ఉపాధ్యాయుల జీతాల బిల్లులను 20వ తేదీకి తయారు చేసి చెల్లించుట.
- ఉపాధ్యాయుల ప్రయాణ భత్యాల బిల్లులను మంజూరి చేయును.
- ప్రాథమిక విద్యాశాఖకు సంబంధించిన ఆడిట్ అభ్యంతరాలకు సమాధానాలు వ్రాసి, పరిష్కరించును, కంటింజెంట్లు, గ్రాంట్లు పంపిణీ చేయుట, యు.సీ.లు పంపించుట, నెలసరి లెక్కలను సరిచూచుట; ఖర్చు చేయగా మిగిలిన నిధులను తిరిగి చెల్లించుట కూడ, యం.ఈ.ఓ. చేయును.

**6. నోటు పుస్తకములు, టెక్ట్సు పుస్తకముల పంపిణీ :**

విద్యార్థులకు అవసరమైన యూనిఫారములు, నోటుబుక్కులు, టెక్ట్సు బుక్కులు ముందుగా అంచనా వేసి రప్పించి తన ఏరియాలోని విద్యార్థులకు సరఫరా చేయుట; సోషల్ వెల్‌ఫేర్ వారికి రిపోర్టు పంపుట.

**7. తన పరిధిలోని పాఠశాలలకు కావలసిన ఉపాధ్యాయుల ఖాళీలను, బదిలీలను, వారి పెన్షన్లు పందునూ అంచనా వేసి, ప్రతిపాదనలు జిల్లా విద్యాశాఖాధికారికి పంపుట :**

**8. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన ఏర్పాట్లు, సంబంధించిన రిజిష్టర్లు, లెక్కలు చూచుట, నెలసరి నివేదికలను ఐ.సి.డి.యస్ అధికార్లకు, జిల్లా పరిషత్తుకు పంపుట.**

- అన్ని పాఠశాలలకు ఆయా ఉపాధ్యాయులు సంస్థాగత ప్లానులు, బోధన పద్ధతుల (సిలబస్) ప్లానులు విద్యా సంవత్సర ప్రారంభానికి ముందుగా తయారు చేసుకొనునట్లుగా నిర్ధారణ చేసుకోవాలి.
- జిల్లా విద్యాశాఖాధికారికి, ప్రతిసంవత్సరం పరీక్షలు నిర్వహించుటలోనూ, సైన్సుఫేర్లు, ఆటల పోటీలు, స్కౌట్స్, విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించుటకు సహకరించాలి.
- జాతీయ పండుగలు, ఉపాధ్యాయ దినోత్సవాలు, విద్యావార్షికోత్సవాలు జరుపుటలోనూ, తోడ్పడాలి.

- ఉపాధ్యాయులపై వచ్చు ఆరోపణలపై విచారణ జరిపి రిపోర్టు ఇవ్వాలి.
- పాఠశాలల నిర్వహణ, బోధనా సామాగ్రి, ఫర్నిచరు, సుద్దముక్కలు, స్టేషనరీ సరఫరా మొదలగునవి యం.ఇ.ఓ. చూడాలి.
- జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ, మరియు మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశాలకు, రివ్యూ సమావేశాలకు హాజరై, తగిన సమాచారం ఇవ్వాలి.
- యం.ఈ.ఓ. ఎన్ని రోజులు టూరు చేసినది, రాత్రి మకాంలు చేసినదీ, ఎన్ని స్కూళ్ళు తనిఖీ చేసినదీ, మరియు వాటిని సందర్శించిన వివరాలు, స్కూలు భవనాల పరిస్థితి, బోధనా పరికారాలు ఉన్నవా, ఉపాధ్యాయులు పనిచేయుచోట మకాం ఉంటున్నారా? మొదలగు వివరాలు యం.పి.డి.ఓ.కు నిర్ణీత ఫారంలో ప్రతినెలా సమర్పించాలి.
- ఉపాధ్యాయుల బదిలీలు, కౌన్సిలింగుకు కావలసిన వివరాలు మార్గదర్శకాల ప్రకారం యం.పి.డి.ఓ. మండల పరిషత్ అధ్యక్షుల సమక్షంలోనే యం.ఇ.ఓ. తయారు చేసి సమర్పించాలి.
- ఉపాధ్యాయులందరు లెసన్ ప్లానులు తయారు చేసి, రాష్ట్ర ఎడ్యుకేషన్ కౌన్సిలు రిసెర్చ్ వారు ఇచ్చిన సిలబస్ ప్రకారం బోధన చేస్తున్నదీ లేనిదీ, యం.ఈ.ఓ. చూడాలి.
- విద్యాశాఖ నుండి వచ్చు అధికార్లకు కావలసిన, సంబంధిత రికార్డులను, యం.పి.డి.ఓ. అనుమతితో వారి పరిశీలనకు చూపించాలి.
- యం.ఇ.ఓ. గారు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టరు గారితో సంప్రదిస్తూ, అందరి విద్యార్థులకు 'హెల్త్ చెక్' చేయునట్లు, హెల్త్ కార్డులు జారీ చేయునట్లు చూడాలి. యం.పి.డి.ఓ. నెలసరి రివ్యూలోను, స్టాఫ్ మీటింగుల్లోనూ అవిచూపాలి.
- అర్హులైన యస్.సి., యస్.టి. విద్యార్థులందరికి స్కాలర్‌షిప్పులు మంజూరు అగునట్లు చూడాలి.
- స్కూలు ఎడ్యుకేషన్ కమిటీలను ఏర్పాటు చేయించి, హెడ్మాస్టరు, సభ్యులందరికీ నోటీసులిచ్చి, మీటింగులు జరుపునట్లు చూడాలి.
- యం.ఇ.ఓ. మండల ఎడ్యుకేషన్ కమిటీ యొక్క కన్వీనరుగా మొదటి మీటింగును ఏర్పాటు చేసి, సెక్షన్ 9, ఎ.పి.ఎస్.ఐ. 1998 ప్రకారం ఛైర్మన్‌నూ, కోఆప్టెడ్ సభ్యుల ఎన్నిక జరిపించాలి.
- తన మండల పరిధిలోని అన్ని స్కూళ్ళలో గల ఫర్నీచరు, బోధనా పరికరాలు, భవన వివరాలు, కరెంటు వసతి మున్నగు వివరాలు రికార్డు చేసి భద్రంగా ఉంచాలి.

# 10. మండల ఇంజనీరింగు అధికారి విధులు-బాధ్యతలు

ప్రతి మండలంలోను చేపట్టు పనులకు అంచనాలు తయారు చేయుటకు పర్యవేక్షించి పూర్తిచేయుటకు ఇంజనీరింగు అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది.

- మండల ఇంజనీరింగు అధికారి, (ఎం.ఇ.ఇ.) యం.డి.ఓ. యొక్క పాలనా నియంత్రణలోను, (అడ్మినిస్ట్రేటీవ్ కంట్రోల్) ఉపకార్యనిర్వాహక ఇంజనీరు (డి.ఇ.) యొక్క సాంకేతిక నియంత్రణలోను పనిచేయాలి.
- వర్కు ఇన్‌స్పెక్టర్లు, గ్యాంగ్ మజ్‌దూరులు ఎ.ఇ.ఇ., అజమాయిషిలో ఉంటారు.
- మండల పరిషత్తు తీర్మానం ద్వారా నిర్ణయించి, మంజూరుచేసిన అన్ని పనులకు అంచనాలు తయారుచేసి, క్రమపద్ధతిలో పనులుచేపట్టి, నాణ్యతలో లోపాలు లేకుండా పర్యవేక్షించాలి. సకాలంలో పూర్తిచేయించు బాధ్యత వహించాలి.

**యం.ఇ.ఓ. ఈక్రింది విధముల పనులు చేయాలి**

ఎ) ప్రపంచబ్యాంకు, నాబార్డు సహాయంతో చేయు పనులను ప్రత్యేక ఆర్.ఆర్.ఎం.(రూరల్ రోడ్డు మెయిన్ టెనెన్స్ పనులు) వాటి నిర్వహణ.

బి) ఉపాధికల్పన పథకముల పనులు, అనగా యస్.జి.ఆర్.వై. వంటి పథక పనులు.

సి) చిన్న నీటి వనరులు (యం.ఇ.ఓ. సోర్సెస్) ఏర్పాటు, నిర్వహణ పనులు వాటర్‌షెడ్ పనులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రములు, మండల పరిషత్ కార్యాలయ భవనములు, మహిళా మండలి భవనాలు, గ్రామపంచాయితీ భవనములు మొదలగువాటి నిర్మాణ పనులు, నిర్వహించుట.

డి) గ్రామీణ పారిశుద్ధ్యమునకు సంబంధించిన, మురుగు కాల్వలు, కల్వర్టులు నిర్మించుట, వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణములో లబ్దిదారులకు సాంకేతిక సలహాలు, సహకారం అందించుట.

<u>**సమాచార సేకరణ :**</u> పర్యవేక్షక ఇంజనీరు (యస్.ఈ.) కార్యనిర్వాహక ఇంజనీరు (ఇ.ఇ.) ఉపకార్యనిర్వాహక ఇంజనీరు (డి.ఇ.) కోరిన సమాచారమును సేకరించి, సమీకరించి నివేదించుట.

- పనిని అగ్రిమెంటు షరతుల ప్రకారం జరిపించవలసిన బాధ్యత ఎ.ఇ.ఇ.పై నుండును.
- చేసిన పని విలువ ఎంతవున్నదీ, మరియు పని ప్రామాణికత నాణ్యత ఎట్లున్నదీ నిర్ధారించి, మెజరుమెంటు, చెక్కు మెజరుమెంటు చేసి, చేసిన పనికి విలువ కట్టి, ఆ సొమ్ము చెల్లించుటకు యం.పి.డి.ఓ.కు సిఫార్సు చేయాలి.
- పనికి సంబంధించిన రికార్డులు, మరియు ఓచర్లు భద్రంగా వుంచి లోకల్ ఫండు వారి చేత అడిట్ చేయించు బాధ్యత, అకౌంటెంటు జనరలు వారి ఆడిట్‌కు రికార్డులు సమర్పించుట అకౌంటెంటు జనరల్ వారి అభ్యంతరాలకు, పబ్లిక్ అకౌంట్సు కమిటీ వారి పేరాలకు సమాధానాలు ఇచ్చు

బాధ్యత ఎ.ఇ.ఇ. వహించాలి.

- పనులు జరుగు విధానాన్ని పరిశీలించి, పనిలో సమయపాలన పాటించునట్లు, అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలి. పథక పనులలో తాత్సారం చేయుట గాని, అగ్రిమెంటు ప్రకారం జరుగుటలేదని గాని తను గమనిస్తే, ఆ విషయాన్ని యం.పి.డి.ఓ.కు మరియు ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ల దృష్టికి తీసుకురావాలి.
- పనులకు సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్టులను మరియు పై అధికార్లు కోరు ఇతర సమాచారమును సరఫరాచేయు బాధ్యత కలదు.
- ప్రభుత్వ నిబంధనలమేరకు ఉపాధి, కల్పన పథక పనులకు సంబంధించిన, మస్టర్ రోల్సు తయారుచేయు బాధ్యత వహించాలి. కొలతల బుక్కులు నిర్వహించు, భద్రపరచు బాధ్యత ఎ.ఇ.కు కలదు.
- టూల్స్ అండ్ ప్లాంటు రిజిస్టరులో పనులకు సంబంధించిన అన్ని పరికరాలను నమోదుచేసి, ఆ పనిముట్లు వాడకంకు సంబంధించిన అన్ని ప్రాథమిక రికార్డులను నిర్వహించు బాధ్యత కలదు.
- మండల పరిషత్తు, మరియు గ్రామపంచాయితీల అధికారులకు, సర్పంచులకు తగిన సహాయ సహకారాలను అందించాలి.

# 11. వర్కు ఇన్‌స్పెక్టర్ విధులు

పంచాయితీరాజ్ ఇంజనీరింగు విభాగములో చేయు పనులను, దగ్గర ఉండి చేయించుటకు గాను నాణ్యతను చూచుటకు, మెటీరియల్స్ కాపాడుటకు వర్కు ఇన్‌స్పెక్టర్లు ఉంటారు. వర్కు ఇన్‌స్పెక్టరు అసిస్టెంటు కార్యనిర్వాహక ఇంజనీరు (ఎ.ఇ.ఇ.) ఆధ్వర్యంలో పనిచేయుచూ పనికి సంబంధించి ఆయన ఇచ్చు ఆదేశములను తప్పనిసరిగా పాటిస్తాడు.

**ఈక్రింద పేర్కొనబడినవి వర్కుఇన్‌స్పెక్టరు యొక్క ముఖ్య విధులు :**

1. ఆయన పరిధిలో పనిచేయు, గ్యాంగ్ మెన్‌లు చేయవలసిన పనులను నిర్దేశించే, చార్టులను తయారు చేయాలి. ప్రతివారములో గ్యాంగ్‌మన్‌లు చేయవలసిన పనిని చార్టులో రూపొందించి ఆమోదించుటకై ఎ.ఇ.ఇ.కి సమర్పిస్తారు.
2. పనిచేసిన మేరకే రికార్డు చేసి ఆ మేరకే గ్యాంగ్‌మన్ జీతము చెల్లించుటకు సిఫార్సు చేస్తారు. తద్వారా ప్రభుత్వానికి నష్టము వాటిల్లకుండా ఉండుటకు బాధ్యత వహిస్తారు.
3. అసిస్టెంట్లు ఎక్సిక్యూటివ్ ఇంజనీరు యొక్క ఆదేశముల మేరకు నిర్దేశించిన ప్రమాణాకముల ప్రకారం పనులు జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకొనును. ముఖ్యంగా పనులలో నాణ్యత లోపాలు లేకుండా చూచు బాధ్యత వహించును.
4. వర్కు ఇన్‌స్పెక్టరు యొక్క వారాంతపు టూరు డైరీని, విపులంగా వ్రాసి, ఎ.ఇ.ఇ. గారి రివ్యూకు సమర్పించాలి. ఎ.ఇ.ఇ. ఆదేశాల ప్రకారమే టూరు చేయాలి. తనకు నిర్దేశించిన పనులను చేస్తూ, ఎ.ఇ.ఇ.కి కార్యాలయ విధుల నిర్వహణలో కూడా సహాయపడాలి.
5. వర్కుఇన్‌స్పెక్టరు, మెజరుమెంటు బుక్కులలో, కొలతలు రికార్డుచేయుట నిషేధించబడును.
6. తన పరిధిలో జరుగుచున్న పనులకు సంబంధించిన, పని స్థలములో వేసిన వస్తువులు, మెటీరియల్స్ కాపాడాలి. ఏ విధమైన తరుగు లేదా నష్టము జరిగితే వెంటనే అది ఎ.ఇ.ఇ. గారి దృష్టికి తీసుకురావాలి.
7. పంచాయితీరాజ్ రోడ్డు మార్జినులో ఆక్రమణలు జరుగకుండా నిరోధించాలి. ఏవైనా అట్లాంటివి జరిగితే ఎ.ఇ. గారి దృష్టికి తీసుకెళ్ళాలి.

# 12. గ్యాంగ్‌మన్ విధులు

1. గ్యాంగ్‌మన్ అసిస్టెంటు ఎక్సిక్యూటివ్ ఇంజనీరు యొక్క ప్రత్యక్ష పర్యవేక్షణలో తన విధులను నిర్వహిస్తాడు. ప్రతిరోజు నిర్వహించు విధులను వర్కు ఇన్‌స్పెక్టరు పురమాయిస్తాడు.
2. గ్యాంగ్‌మన్ తనకు కేటాయించిన రోడ్లను అవసరమైన చిన్నచిన్న రిపేర్లను చేసి వాటిపై రాకపోకలకు ఇబ్బంది లేనివిధంగా చూస్తాడు.
3. ప్రతిరోజు తాను చేయవలసిన పనులను వర్కు ఇన్‌స్పెక్టరు నుండి తెలుసుకొని, దానికి పూర్తిగా కట్టుపడతాడు. ఆయా పనుల రికార్డును నిర్వహిస్తాడు.
4. ఒకనెలలో తాను చేసిన మొత్తం పనిని, ఆ పని యొక్క విలువను బట్టి గ్యాంగ్‌మెన్ యొక్క పనితనాన్ని అంచనా వేయబడును.
5. తనకు అప్పగించిన పనిముట్ల భద్రతకు, సద్వినియోగమునకు ఆయనే బాధ్యత వహించాలి. ప్రతినిత్యము పనిముట్లను లెక్కించుకొని భద్రపరచాలి.
6. పంచాయితీరాజ్ సంస్థ ఆస్థులకు, రోడ్లకు ఏ విఘాతము ఏర్పడిననూ, వెంటనే అసిస్టెంటు ఎక్సిక్యూటీవ్ ఇంజనీరు వారికి తెల్పాలి.
7. పనులలో ఉపయోగించు పరికరాలను మెటీరియల్స్‌కు కాపలాదారుగా ఉండాలి.
8. పంచాయితీరాజ్ రోడ్ల మార్జినులో గల చెట్లు వగైరాలకు నెంబర్లు వేయాలి. వాటిని పరిరక్షించు బాధ్యత తీసుకోవాలి.
9. పంచాయితీరాజ్ రోడ్ల మార్జినులలో ఆక్రమణలు జరిగితే అసిస్టెంటు ఎక్సిక్యూటివ్ ఇంజనీరుకు తెల్పవలసిన బాధ్యత గ్యాంగ్‌మన్‌దే అయివున్నది.

# 13. మండల పరిషత్తు కార్యాలయ నిర్వహణ పద్ధతులు

1. మండల పరిషత్తు కార్యాలయ ఉద్యోగులకు యం.పి.డి.ఓ. అధిపతిగా వ్యవహరిస్తారు. మండల ఇంజనీరింగు అధికారి మండల విద్యాధికారి, పంచాయితీ విస్తరణ మరియు గ్రామీణభివృద్ధి అధికారి మొదలయిన అధికారులు మండలంలో విస్తరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

2. కార్యాలయంలో ఈ క్రింది ఉద్యోగులు పనిచేయుదురు.

1. సూపరింటెండెంట్లు
2. ఒక సీనియర్ అసిస్టెంటు
3. ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు
4. టైపిస్టు, మరియు
5. నలుగురు అటెండర్లు

పైన తెలిపిన ఉద్యోగులందరు యం.పి.డి.ఓ. యొక్క పరిపాలనా నియంత్రణాధికారంలో పనిచేయుదురు. ఉద్యోగులకు సబంధించిన ఈక్రింది రిజస్టర్లు నిర్వహించబడాలి.

3. **1. ఉద్యోగుల హాజరు రిజిస్టరు :** వచ్చిన సమయంవేసి సంతకాలు చేయాలి.

**2. లేటు అటెండెన్సు రిజిస్టరు :** ఆలస్యంగా వస్తే లేటు మార్కుపై టైము వెయ్యాలి.

**3. క్యాజువల్ శలవు రిజిస్టరు :** శలవు దరఖాస్తులు చూసి హాజరులో నమోదు చేయాలి.

**4. కదలిక రిజిస్టరు :** కార్యాలయానికి వచ్చి, బయటకు పనిమీద వెళితే వివరాలు వ్రాయాలి.

**5. హాజరుమీద రన్ ఆన్ నోటు రిజిస్టరు :** ఎందరు శలవు, ఎందరు హాజరైనారు మొదలైన వివరాలు వ్రాయాలి.

పై 5 రిజిస్టర్లు, ఉద్యోగుల ఎస్టాబ్లిష్‌మెంటు వ్యవహారాలు నిర్వహించు అసిస్టెంటు ఆయా రిజిస్టర్లలో ఏరోజుకారోజు వివరాలు నమోదు చేసి యం.పి.డి.ఓ.కు సమర్పిస్తారు.

- ఒక ఉద్యోగి ఒక నెలలో 3 సార్లు ఆలస్యంగా కార్యాలయానికి హాజరైతే, ఒక ఆకస్మిక శలవు అతని ఖాతా నుండి తగ్గించాలి.
- ఏ ఉద్యోగి కూడా ముందుగా అనుమతి తీసుకోకుండా గైర్హాజరు కారాదు. క్యాజువల్ లీవు పెట్టరాదు.
- ఎస్టాబ్లిష్‌మెంటు అసిస్టెంటు, ఈ క్రింది రిజిస్టర్లు నిర్వహించాలి.

1. పే బిల్లు రిజిస్టరు
2. ప్రయాణ భత్యాల రిజిస్టరు
3. ఇంక్రిమెంట్ల మంజూరు రిజిస్టరు
4. ఆఖరు జీతపు సర్టిఫికేట్ రిజిస్టరు

5. అడ్వాన్సుల రికవరీ రిజిస్టరు

6. ప్రావిడెంట్ ఫండు చెల్లింపు, జీవితభీమా, ఎ.పి.జి.ఎల్.ఐ. రికవరీ చెల్లింపులు

7. ఎస్టాబ్లిష్‌మెంటు ఆడిట్ రిజిస్టరు

1. అనుమతి లేకుండా గైర్హాజరైన వారికి జీతములు చెల్లించరాదు.

2. ఎస్టాబ్లిష్‌మెంటు చూచు అసిస్టెంటు జీతపు బిల్లులను నిర్ణీతఫారంలో తయారుచేసి, ప్రభుత్వం నిర్ణయించు తేదీకి ట్రెజరీకి సమర్పించాలి.

3. ప్రయాణభత్య బిల్లులపై కౌంటర్ సంతకం చేయు అధికారం గల అధికారి సంతకంతోనే (నిర్ణీత ఫారంలో) పాస్ చెయ్యాలి.

4. ప్రయాణపు ఆఖరు తేది నుండి 3 నెలలలోపులోనే ప్రయాణభత్యపు చెల్లింపు కొరకు బిల్లులు సమర్పించాలి.

5. అరియర్ జీతపు బిల్లులను కూడా సాధారణ జీతాల బిల్లుల మాదిరిగానే తయారు చేసి ట్రెజరీకి సమర్పించాలి.

6. మండల పరిషత్ పాఠశాలలో పనిచేయు బోధన మరియు బోధనేతర సిబ్బంది యొక్క జీతపు బిల్లులు, మొదలైనవి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుండి రప్పించి సబ్ ట్రెజరీకి పంపించాలి.

**అకౌంట్స్ సెక్షను :**

అకౌంట్స్ విభాగములో పనిచేయు సీనియర్ అసిస్టెంటు ఈక్రింది రికార్డులను నిర్వహించు బాధ్యత వహించాలి.

1. నగదు (కేష్) పుస్తకము
2. పోస్టింగ్స్ రిజిస్టరు
3. గ్రాంట్లు రాబడుల రిజిస్టరు
4. చట్టరీత్యా వచ్చు రెవెన్యూ జమల రిజిస్టరు
5. పెట్టీ నగదు రిజిస్టరు
6. ఎస్టాబ్లిష్‌మెంట్ ఆడిట్ రిజిస్టరు
7. పర్మినెంటు అడ్వాన్సుల రిజిస్టరు
8. చెల్లింపులకై పాస్ చేయు బిల్సు రిజిస్టరు
9. డిపాజిట్టుల రిజిస్టరు
10. అక్విటెన్సు రిజిస్టరు

11. పే బిల్సు రిజిస్టరు

12. చెక్కులు, బ్యాంకు డ్రాఫ్టులు ఇచ్చు రిజిస్టరు, ట్రెజరీ పాస్ పుస్తకం

13. విరాళముల రిజిస్టరు

14. అగంతక రాబడుల రిజిస్టరు

15. కంటింజెంటు చార్జీల రిజిస్టరు

16. అప్పుల రిజిస్టరు

**టపా తెరుచుట - పంపిణీ చేయు విధానము :**

- మండలపరిషత్ కార్యాలయానికి వచ్చిన పత్రములు యం.పి.డి.ఓ. సమక్షంలో తెరవాలి.
- ప్రభుత్వ శాఖాధిపతుల నుండి, జిల్లా పరిషత్తు నుండి వచ్చు (పేపర్లు) ఉత్తర ప్రత్యుత్తరాలు విషయమై జి.ఓ.యం.యస్.నెం.43 పి.ఆర్.&ఆర్.డి. తేది 13.1.90 ద్వారా ఇచ్చిన ఉత్తర్వులను పాటించాలి.
- మండలాధ్యక్షుడు ముఖ్యస్థానంలో లేనపుడు, మండల సిబ్బంది టపాల్సు తీసి సమాధానాల వ్రాయుట వగైరా పనులు పూర్తి చేసి, అధ్యక్షుడు వచ్చిన తర్వాత ఆయన దృష్టికి తేవాలి.
- కార్యాలయానికి వచ్చిన అన్ని పత్రములకు మెషీనుతో నెంబర్లు వేసి, పంపిణీ రిజిస్టరులో నమోదుచేసి సంబంధిత అసిస్టెంట్లకు పంపిణీచేసి సంతకాలు తీసుకోవాలి. ఇందుకు ఆఫీసు మాన్యువల్‌లోని ప్రొసీజరు పాటించాలి.
- ప్రతి అసిస్టెంటు, తనకు వచ్చిన పత్రాలనన్నింటిని, వ్యక్తి గత రిజిస్టరులో నమోదు చేయాలి.
- యం.పి.డి.ఓ. కార్యాలయ అసిస్టెంటుకు పనిని కేటాయించాలి. ఆ పనిని వారు సమర్థవంతంగా చేయుటకు తగిన శిక్షణను కూడా ఇప్పించాలి.

**<u>మండలపరిషత్ సమావేశాలు :</u>** మండలపరిషత్తు నిర్వహణలో సమావేశాలు చాల ప్రముఖమైనవి. యం.పి.డి.ఓ. మరియు సమావేశాల పని కేటాయించబడిన అసిస్టెంటు, సమావేశాల ఏర్పాటుకు సంబంధించిన అన్ని విషయముల గూర్చి, పాటించవలసిన పద్ధతులను గూర్చి క్షుణ్ణంగా తెలుసుకోవాలి. అప్పుడే వారు మండలపరిషత్ అధ్యక్షునికి, యంపిటిసి సభ్యులకు సమయానుకూలంగా సరియగు సూచనలను, సలహాలను ఇవ్వగలరు.

సమావేశాలు చూచు అసిస్టెంటు ఈ క్రింది రిజిస్టర్లు నిర్వహించాలి.

ఎ) అజెండా రిజిస్టరు

బి) మెంబర్ల హాజరు రిజిస్టరు

సి) మెంబర్ల వివిధ రకాల అనర్హతలను గూర్చిన రిజిస్టర్లు

డి) మెంబర్లు చేసిన తీర్మానాలను అమలు పర్చు రిజిస్టర్లు.

ఇ) మినిట్స్ పుస్తకము

- మండలపరిషత్తు సమావేశాలకు రెండు మినిట్స్ పస్తకాలను నిర్వహించాలి.
- సమావేశానికి అధ్యక్షత వహించిన వ్యక్తిమాత్రమే మినిట్స్ బుక్కులో సంతకం చేయాలి. సమావేశాన్ని ప్రారంభించిన, ముగించిన సమయాలను మినిట్స్ పుస్తకంలో నమోదు చేయాలి.
- ఒక సభ్యుడు ఆలస్యంగా వచ్చినా, లేదా సమావేశం నుండి సమావేశం ముగియకముందే వెళ్ళిపోయినా, ఆ వివరాలు మినిట్స్ బుక్కులో రికార్డు చేయాలి.
- తీర్మానానికి వ్యతిరేకంగా గాని, అనుకూలంగాను ఓటువేసిన సభ్యులపేర్లు మినిట్స్ పుస్తకంలో రికార్డు చేయాలి.

మండలపరిషత్తులో ఆర్థిక సంబంధమైన రిజిస్టర్లు వ్రాయు బాధ్యత అనుభవజ్ఞుడైన సీనియర్ అసిస్టెంటుకు అప్పగించాలి. పేమెంట్ చెక్కులను జారీ చేయునపుడు కొన్ని ఇతర వివరాలు పొందుపరుచు రిజిస్టర్లు కూడా నిర్వహించాలి. ఆర్థికపరమైన రికార్డుల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో వెంటనే జిల్లాపరిషత్తులో గల అకౌంట్సు అధికారిని లేదా లోకల్ ఫండు అసిస్టెంటు ఆడిట్ ఆఫీసరును సంప్రదించాలి.

# 14. మండల పరిషత్తు సమావేశములు

(జి.ఓ.యం.యస్.నెం. 218 పంచాయితీరాజ్ రిలీఫ్ తేది : 31.3.1995)

మండల పరిషత్, తన విధుల నిర్వహణలో పలు సమస్యలపై నిర్ణయాలు తీసుకొనుటకు, ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టుటకు, తగు ప్రాధాన్యాల పరిగణనకు, సమావేశాలు ఏర్పాటు చేసి చర్చిస్తుంది. మెజారిటీ సభ్యుల ఆమోదంతో, తీర్మానాలు చేస్తుంది. ఆ తీర్మానాల అమలు ద్వారానే, ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయి. అంతటి ప్రాముఖ్యతగల నిర్ణయాలు తీసుకొనుటకు గానూ, సమావేశాలను ఈ క్రింది పద్ధతులు పాటిస్తూ ఏర్పాటు చేయాలి. మండల పరిషత్ సమావేశాలన్నీ మండల కార్యాలయ ప్రాంగణంలోనే జరపాలి.

**1. మండల పరిషత్ నిర్వహించు ప్రతి సమావేశానికి తన సభ్యులను, శాశ్వత ఆహ్వానితులను అవసరమైన సందర్భాలలో ప్రత్యేక ఆహ్వానితులను ఆహ్వానించాలి.**

**2. మండల పరిషత్ సభ్యులు :**

- సెక్షన్ 151 ప్రకారం ఎన్నిక కాబడిన యం.పి.టి.సి. సభ్యులు
- ఆ మండల పరిధిలోని శాసన సభ్యులు.
- ఆ మండల పరిధిలోని లోక్ సభ సభ్యుడు.
- ఆ మండల పరిధిలో ఓటరుగా నమోదైన రాజ్యసభ సభ్యుడు
- ఆ మండలంలోని ఓటర్ల జాబితాలో పేరుండి, కో-ఆప్ట్ చేసుకోబడిన సభ్యుడు

**3. శాశ్వత ఆహ్వానితులు (సెక్షను 158):**

- జిల్లా కలెక్టరు.
- మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల సర్పంచులు,
- జడ్.పి.టి.సి. సభ్యుడు.
- జిల్లా పరిషత్ ఛైర్మన్,
- వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్

శాశ్వత ఆహ్వానితులకు సమావేశపు చర్చల్లో పాల్గొను హక్కేగాని ఓటు హక్కు ఉండదు.

**4. ప్రత్యేక ఆహ్వానితులు : (సెక్షన్ 159)**

మండల పరిషత్తు, సమావేశంలో ఏదైనా ప్రత్యేక విషయమై చర్చించు సందర్భములలో, ఆ విషయముపై ప్రత్యేక అనుభవము, విషయ పరిజ్ఞానము గల ఒక వ్యక్తిని సలహా సంప్రదింపులకు సమావేశపు అధ్యక్షుడు ఆహ్వానించవచ్చును, జి.ఓ. నెం. 161, తేది : 18.03.1995లో నిర్ణయించిన విధంగా అలవెన్సులు చెల్లింపవచ్చును. ఆ ప్రత్యేక ఆహ్వానితుడైన వ్యక్తి, ఏ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి చెందిన వాడు కాకూడదు.

## 5. సమావేశమునకు ముందు చేయవలసిన పనులు - ఏర్పాట్లు :

ఎ) మండల పరిషత్తు అధ్యక్షునితో సంప్రదించి, యం.పి.డి.ఓ. అజెండాను సభ్యులకు పంపు సమావేశపు నోటీసును తయారు చేయాలి. అజెండాను తెలుగులోనే వ్రాయాలి. ప్రభుత్వమునుండి, పై అధికారుల నుండి తీర్మానము చేసి పంపించమని కోరిన అంశాలను ప్రభుత్వం నుండి ఇతరుల పై అధికారుల నుండి మండల తీర్మానం కోరమనిన అంశములను అజెండాలో చేర్చవచ్చును. సభ్యులెవరైన కోరిన అంశములను అధ్యక్షుని దృష్టికి తెచ్చి అజెండాలో చేర్చవచ్చును. అధ్యక్షుడు అజెండాలో చేర్చమని ఆదేశించిన అంశాలను అజెండాలో చేర్చవచ్చును.

బి) సమావేశపు తేదీని, సమయాన్ని అధ్యక్షుని సంప్రదించి, నిర్ణయించాలి.

సి) గత సమావేశం నుండి 90 రోజులు మించిపోవు సందర్భంలో తప్ప, అసెంబ్లీ, పార్లమెంటు సమావేశాలు జరుగు తేదీల్లో మండల సమావేశం నిర్వహించరాదు. 90 రోజులు మించి పోవునపుడు, చట్ట సభలు జరుగుచున్ననూ, శలవు దినాల్లో సమావేశం నిర్వహించుకోవచ్చు.

డి) సభ్యలందరికి, శాశ్వత ఆహ్వానితులకు, నోటీసులు మరియు అజెండాను సకాలంలో పంపించాలి.

## 6. సమావేశపు నోటీసు ఇచ్చు విధానము (జి.ఓ.యం.యస్.నెం. 506 తేది : 6/8/94)

- మండలము ముఖ్య స్థానంలో నివసించు సభ్యులకు, సాధారణ సమావేశానికి ముందు 6 స్పష్టమైన దినములందునట్లును, అత్యవసర సమావేశానికి 2 స్పష్టమైన దినములందునట్లు అందించాలి.
- సభ్యులు ఇంటిలో లేని యెడల, కుటుంబములోని పెద్దలకు, వారు కూడా లేని యెడల సేవకులకు ఇవ్వవచ్చును. ఇంటిలో ఎవరూ లేనిచో, ఇంటి ఆవరణలో సరిగా కన్పించునట్లు అతికించి, ఇరువురి సాక్షి సంతకాలు తీసుకోవాలి.
- మండల ముఖ్య స్థానంలో నివాసముండని సభ్యులకు, సాధారణ సమావేశానికి మరియు ప్రత్యేక మరియు అభ్యర్థన సమావేశానికి కనీసం 10 రోజుల ముందు, అత్యవసర సమావేశానికి కనీసం 6 రోజుల ముందు, సభ్యుల అడ్రసుకు, సర్టిఫికేట్ ఆఫ్ పోస్టింగ్ ద్వారా పంపించాలి.

## 7. సమావేశములు మూడు రకములు :

### అ) సాధారణ సమావేశాలు :

- సాధారణ సమావేశం నెలకు ఒకటి జరగాలి. ఏ పరిస్థితులలోనైనా నెలకొక సమావేశము జరగనిచో గత సమావేశపు తేదీ నుండి 90 రోజులు మించకుండునట్టి వ్యవధిలో మరుసటి సమావేశం జరగాలి.
- నియమ బద్ధంగా ఏర్పాటు చేసిన సమావేశమును కనీసం సగం మంది సభ్యులు వ్రాత పూర్వకంగా కోరితే తప్ప వాయిదా వేయరాదు.

**ఆ) అత్యవసర సమావేశాలు :** ఏవైనా అత్యవసరమైన విషయాలను సభ్యుల దృష్టికి తెచ్చి అత్యవసరంగా నిర్ణయాలు తీసుకోవాలని అధ్యక్షుడు భావించినపుడు తక్కువ వ్యవధి నోటీసుతో అనగా 2 రోజుల

వ్యవధిలో అత్యవసర సమావేశాలు ఏర్పాటు చేయవచ్చును.

**ఇ) ప్రత్యేక మరియు అభ్యర్థన సమావేశములు:**

- అభ్యర్థన సమావేశాన్ని ఏర్పాటు చేయగోరు సభ్యులు అప్పటికి మండలంలో గల మొత్తం సభ్యుల్లో, కనీసం మూడవ వంతు సభ్యులు, లిఖిత పూర్వకంగా, తాము ప్రతిపాదించు తీర్మానం ప్రతిని జతపరచి, అధ్యక్షున్ని సమావేశము ఏర్పాటు చేయమని అభ్యర్థన నోటీసు అందించాలి. అట్లు నోటీసు ఇచ్చిన 3 రోజుల్లో, అధ్యక్షుడు సమావేశాన్ని ఏర్పాటు చేయని ఎడల, కనీసం 7 రోజుల వ్యవధితో సభ్యులందరికి అందించి, సమావేశాన్ని సభ్యులే ఏర్పాటు చేయవచ్చును. ఆ సమావేశపు నోటీసులను, యం.పి.డి.ఓ. ధృవీకరించాలి. ఆ సమావేశంలో చేసిన తీర్మానానికి చట్టబద్ధత ఉంటుంది.

**8. సమావేశాలకు అధ్యక్షత :**

- మండల పరిషత్తు ఏర్పాటు చేయు ప్రతి సమావేశానికి, అధ్యక్షుడే అధ్యక్షత వహిస్తారు. అధ్యక్షుడు లేని సమయంలో ఉపాధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు కూడా హాజరు కాకుంటే, హాజరైన సభ్యుల నుండి ఒకరిని సభాధ్యక్షునిగా సభ్యులే ఎన్నుకోవచ్చును.
- అధ్యక్షుడు సభ జరుగుతున్నప్పుడు తాత్కాలికంగా సభ నుంచి వెళ్ళ వలసి వచ్చిననూ, ఉపాధ్యక్షుని గాని, వేరొక సభ్యుని గాని, సభకు అధ్యక్షత వహించమని కోరాలి.

**9. కోరం : (Quorum)**

కోరం, అనగా సమావేశ కార్యక్రమాలను ప్రారంభించుటకు కావలసిన కనీస సభ్యుల హాజరు సంఖ్య. కోరం కొరకు శాశ్వత ఆహ్వానితులను లెక్కించరాదు.

- కోరం లేకుండా సభలో ఏ కార్యక్రమాలు చేపట్టకూడదు.
- అప్పటికి మండల పరిషత్తులో గల సభ్యుల్లో 1/3 వంతు హాజరుతో కోరం అవుతుంది.
- సమావేశానికి నిర్ణయించిన సమయం తరువాత 30 నిమిషములలో కోరం కావాలి.

**10. సమావేశంలో సభ్యులు పాటించవలసిన నియమాలు :**

సమావేశాలు సక్రమంగా జరుగుటకు సభ్యులు ఈ క్రింది పద్ధతులు పాటించాలి.

- అధ్యక్షుని ముందస్తు అనుమతితోనే మాట్లాడాలి. వారి స్థానాల నుండే మాట్లాడాలి.
- ఎవరిపైనా, వ్యక్తిగత విమర్శలు చేయరాదు. పరువునష్టం కలిగించు పదజాలం ఉపయోగించరాదు.
- కోర్టులలో పరిష్కారము కొరకు నిలిచివున్న విషయాలపై మాట్లాడరాదు.
- అసెంబ్లీ లేదా పార్లమెంటు చేసిన నిర్ణయాలను కించపరుస్తూ మాట్లాడరాదు.
- జిల్లా పరిషత్తు లేదా మండల పరిషత్తు యొక్క , వ్యవహారాలకు భంగం కలిగించు లేదా ఆటంకపరచు విధంగా మాట్లాడరాదు.

- ఒక సభ్యుడు 5 నిమిషాలు మించి మాట్లాడరాదు. అయితే తీర్మానాన్ని ప్రవేశపెట్టునపుడు, ఆ అంశంపై పది నిమిషాలు సభ్యుడు మాట్లాడవచ్చును.
- ఒక సభ్యునికి ఆర్థిక లాభం చేకూరు ఏ విషయమైనా సభలో చర్చించునపుడు, ఆ సభ్యుని సభ నుండి వెళ్ళమని అధ్యక్షుడు కోరవచ్చును.
- సభను ఆర్డరులో పెట్టుటకు సభాధ్యక్షుడు లేచి నిలబడితే సభ్యులంతా తమ తమ సీట్లలో కూర్చోవాలి.

## 11. మినిట్స్ (సమావేశపు ప్రొసీడింగ్సు) వ్రాయు విధానము.

- మినిట్సు (సమావేశపు ప్రొసీడింగ్సు)ను ప్రేత్యేకముగా తెరచిన ఒక బైండు పుస్తకములో వ్రాయాలి.
- తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తే తప్ప, ఇతర తీర్మానాలకు అనుకూలంగాను ప్రతికూలంగానూ ఓట్లు వేసిన, సభ్యుల పేర్లు, విడివిడిగా నమోదు చేయాలి.
- సమావేశానికి ఆలస్యంగా వచ్చిన సభ్యుల పేర్లు, ఆ సమయానికి సభలో చర్చ జరుగుతూ ఉన్న అంశము నమోదు చేయాలి.
- ఒక అంశముపై చర్చ జరుగు సమయంలో బయటకు వెళ్ళిపోయిన సభ్యుల పేర్లు, వారికోరిక మేరకు నమోదు చేయాలి.
- ఏ అంశము పైన అయినా సభ్యుల డిస్సెంటు (అసమ్మతి) తెలిపితే ఆ సభ్యుల పేర్లు వ్రాయాలి.
- ఒక అంశమును గూర్చి చర్చ తర్వాత ఓటింగుకు పెట్టినపుడు ఆ అంశమునకు అనుకూలంగాను, వ్యతిరేకంగాను ఓట్లు సరిసమానంగా వచ్చి ప్రతిష్టంభన ఏర్పడితే అధ్యక్షుడు విధాన నిర్ణాయక ఓటు వేస్తే, ఆ వివరాలు నమోదు చేయాలి.
- సమావేశము ముగిసిన 7 రోజుల్లోగా, సమావేశపు ప్రొసీడింగ్స్‌ను జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వ హణాధికారికి, మరియు పంచాయితీరాజ్ కమీషనర్‌కు పంపాలి.
- సమావేశాలకు సంబంధించిన రికార్డులన్నీ యం.పి.డి.ఓ అధీనంలో వుండాలి.

**సమావేశంలో కార్యక్రమాలు నిర్వహించు క్రమము :**

కోరం అయిన వెంటనే ఈ క్రింది అంశములను ఒకటి తర్వాత ఒకటి వరుసగా చేపట్టాలి.

ఎ) ప్రశ్నలు, సమాధానాలు,

బి) మొదటిసారి మండల పరిషత్తు ముందు ఉంచవలసిన అధికారిక పత్రాలు

సి) అధ్యక్షుడు ప్రతిపాదించే అత్యవసర అధికారిక విషయాలు.

డి) సమావేశ నిర్వహణక్రమంలో మార్పుకు సంబంధించిన ప్రతిపాదన.

ఇ) తీర్మానములు.

ఎఫ్) ఇతర అధికారిక విషయాలు.

## ఎ. ప్రశ్నలు :

- ప్రశ్నలు- సమాధానాల కొరకు సాధారణ సమావేశంలోనూ మొదటి 30 నిమిషాలు కేటాయించబడుతుంది.
- మండల పరిషత్తుకు సంబంధించిన ఏదేని సమాచారాన్ని లిఖిత పూర్వకంగా పొందు ఉద్దేశ్యంతోనే ప్రశ్నలు అడుగుతారు.
- ప్రశ్నను అడుగు సభ్యుడు ప్రశ్న యొక్క ప్రతిని జతపర్చి సమావేశానికి 15రోజులు ముందుగానే నోటీసు యివ్వాలి.
- ప్రశ్న సూటిగాను క్లుప్తంగాను ఉండాలి. సుదీర్ఘమైనదిగా ఉండరాదు.
- ప్రశ్న వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించి అడుగకూడదు.
- సభ్యులను గాని, అధికారులను గాని కించపరిచేవిధంగా ప్రశ్న ఉండరాదు.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించే విధంగా ప్రశ్నలు ఉండరాదు.
- ఒకసారి పూర్తి సమాధానం ఇచ్చిన ప్రశ్నను మరలా అడగరాదు.
- ప్రశ్నలపై కూడా ఓటింగుచేపట్టవచ్చును. ప్రశ్న అడిగిన సభ్యుడు సభలో లేకుంటే సమాధానం ఇవ్వనక్కరలేదు.
- రూల్సుకు విరుద్ధమని అధ్యక్షులు భావించే ప్రశ్నను తిరస్కరించవచ్చును.
- ప్రశ్న వేసిన సభ్యుడు హాజరు కాకుంటే దానిని తొలగించాలి.

## బి) మొదటిసారి మండల పరిషత్తుముందుంచవలసిన పత్రాలు :

- సమావేశం తర్వాత ప్రస్తుతం జరుగుసమావేశానికి మధ్యకాలంలో ప్రభుత్వం నుండి అధికారిక మైన సభ్యుల దృష్టికి తీసుకురావలసియున్న, పేపర్లన్నీ సభ ముందుంచాలి. సభ్యులు వారి నియోజకవర్గ పరిధిలో చేయు కార్యక్రమాలను వీలున్నచో వారు వినియోగించుకొనవచ్చు.
- అధ్యక్షుడు ప్రతిపాదించు అత్యవసర అధికారిక విషయాలు:
- అత్యవసరంగా సభ్యుల దృష్టికి తీసుకొని వచ్చి వారి ఆమోదం తక్షణమే పొందాలి. అను అత్యవసర విషయాలను అధ్యక్షుడు అప్పటికప్పుడు ప్రతిపాదించి, ఆమోదము పొంది, దానిపై తగుచర్య తీసుకొనవచ్చును.
- అజెండా అంశములను ప్రాధాన్యతా క్రమంలో నుంచుట (ఆర్డర్ ఆఫ్ ది డే) ఎన్నో అజెండా అంశము ఆ సమావేశములో చర్చకు పెట్టాలో లిస్టు తయారుచేసినపుడు, అన్నిటిపైనా, చర్చించి నిర్ణయాలు చేయుటకు వ్యవధి చాలక, కొన్ని మిగిలిపోవచ్చును. అందుచేత ముఖ్యమైన వాటిని కొన్నింటిని ముందుగా వరుసగా ఏర్పాటు చేసి చర్చించి వాటిపై తీర్మానాలు చేయుదురు.

### సి) తీర్మానాలు :

- ప్రజలకవసరమగు పనులు చేయుటకై ఆయా విషయాలపై సభ్యులు చర్చించి తీసుకొను నిర్ణయాలే తీర్మానములు మండల పరిషత్తు సభ్యులెవరైనా, తీర్మానాన్ని ప్రతిపాదించవచ్చును.
- తీర్మానము చట్టబద్ధముగా నుండాలి. సంక్షిప్తముగాను, స్పష్టముగాను వుండాలి.
- తాను ప్రతిపాదించబోవు తీర్మానం ప్రతిని జతచేసి, 8 రోజుల వ్యవధి ఉండునట్లు ఆసభ్యుడు నోటీసు ఇవ్వాలి. తక్కువ వ్యవధితో వచ్చిన ప్రతిపాదనలను, అధ్యక్షుడు అనుమతించవచ్చు.
- తీర్మానపు నోటీసు వ్రాతపూర్వకంగా ప్రతిపాదించు సభ్యుని సంతకంతో ఉండాలి.
- ఒక సభ్యుడు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఇంకొక సభ్యుడు బలపరచాలి. లేనిచో అది చర్చించబడదు.
- తీర్మానాన్ని ప్రతిపాదించిన సభ్యుడు, సమయానికి సభలో లేకుంటే దానిని వెనుకకు తీసుకున్నట్లు భావించాలి.
- ఒకసారి ఆమోదించిన తీర్మానాన్ని 3 నెలలలోపు మార్పుగాని రద్దుగాని చేయరాదు.

## 11. సమావేశాలకు సంబంధించిన రిజిష్టర్లు:

సమావేశములకు సంబంధించిన ఈ క్రింది రిజిష్టర్లను పోషించాలి.

- అజెండా రిజిష్టరు : సమావేశములో చర్చించవలసిన అంశములను సమావేశపు తేదీని, సమయాన్ని నమోదు చేయాలి.
- సభ్యుల హాజరు : ఈ రిజిష్టరులో ప్రతి సమావేశమునకు హాజరైన సభ్యుల పేర్లు వ్రాయాలి. హాజరు కాని సభ్యుల వివరాలు నమోదు చేయాలి. సభ్యుల అనర్హతను దీనిని బట్టి గుర్తించవచ్చును.
- మినిట్స్ రిజిష్టరు : మండల పరిషత్తు యొక్క సభా కార్యక్రమాలన్నీ ప్రారంభంనుండి ఈ రిజిష్టరులో వివరంగా నమోదు చేయాలి.

# 15. మండల పరిషత్తు అధ్యక్షుడు/ఉపాధ్యక్షులపై అవిశ్వాసము-రాజీనామాలు

మండల పరిషత్ సభ్యులు తాము ఎన్నుకొన్న అధ్యక్షుడు, ఉపాధ్యక్షులపై నమ్మకాన్ని కోల్పోతే ఆయనను పదవి నుండి అవిశ్వాస తీర్మానం ద్వారా ఈ క్రింది విధముగా తొలగించవచ్చును. (జి.ఓ.యం ఎస్. నెం. 200 పి.ఆర్ మరియు ఆర్ డి (మండల్-1) తేది 28-4-1998)

1. అవిశ్వాసము ప్రతిపాదించుటకు, అప్పటికి మండల పరిషత్తులో ఉన్న ఓటుహక్కు కలిగిన సగం మంది (50%) సభ్యులు ప్రతిపాదన పై సంతకాలు చెయ్యాలి.
2. ప్రతిపాదనలో సంతకం చేసిన ఇద్దరు సభ్యులు అట్టి ప్రతిపాదనను స్వయంగా అందజేయాలి. అది నిర్ణీత ఫారం -1లోనే అందించాలి. ఎన్నికై పదవీ బాధ్యతలు తీసికొన్న రెండు సంవత్సరాల లోపు గల అవిశ్వాసము ప్రతిపాదించరాదు.
3. అట్టి ప్రతిపాదన అందుకొన్న 15రోజుల్లో జిల్లా కలెక్టరు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, అధ్యక్ష ఉపాధ్యక్షులను ఎన్నుకొనుటకు ఓటుహక్కు గల సభ్యులందరికి, సస్పెన్షనులోఉన్నవారితో కలిపి నోటీసులు అందజేయాలి. ఆ నోటీసుతో సభ్యులు ప్రతిపాదించిన మోషను ప్రతిని కూడా జతపరిచి పంపాలి.
4. కలెక్టరు ఏర్పాటు చేసిన ఆ సమావేశములో 2/3వ వంతు సభ్యులు ప్రతిపాదనను సమర్థించిన యెడల తీర్మానము నెగ్గును. కలెక్టరు ఆ విషయాన్ని ప్రభుత్వము వారికి తెలియపర్చిన తర్వాత నోటిఫికేషను జారీ చేయుట ద్వారా అధ్యక్షుని లేదా ఉపాధ్యక్షుని పదవినుండి తొలగించును.
5. ఆ ఖాళీని కేజువల్ ఖాళీగా భావించి పూరింపబడును.
6. అధ్యక్ష - ఉపాధ్యక్షుల మొత్తం పదవీకాలం 5 సంవత్సరాలలో ఒకసారి మాత్రమే అవిశ్వాసమును ప్రతిపాదించాలి.

   (సెక్షన్ - 245)

## రాజీనామాలు - ఎవరు ఎవరికి సమర్పించాలి

తన పదవికి రాజీనామా చేయ దలచిన వ్యక్తి ఈక్రింది విధంగా నిర్ధేశించిన అధికారికి వ్రాత పూర్వకంగా లేఖను అందజేయాలి. ఆ అధికారి, ఆ లేఖ యొక్క నిజా నిజాలను నిర్ధారణ చేసుకొని, విచారణ చేసి, తన ప్రొసీడింగ్స్ ద్వారా ఆమోదిస్తారు. ఆ ప్రొపీడింగ్స్ తేది నుండి ఆ రాజీనామా అమలులోకి వస్తుంది.

| **రాజీనామా చేయువారు** | **ఆమోదించు అధికారం గలవారు** |
|---|---|
| గ్రామపంచాయితీ వార్డుమెంబరు, ఉపసర్పంచి | యం.పి.డి.ఓ. |
| సర్పంచ్ | గ్రామపంచాయితీ / జి.ప. అధికారి |
| యం.పి.టి.సి. సభ్యులు, వైస్ ప్రెసిడెంటు మరియు ప్రెసిడెంటు, మండల పరిషత్తు | జి.ప.ము.కా.ని. అధికారి |
| జెడ్పిటిసి మెంబరు, వైస్ చైర్మన్ & చైర్మన్ జి.ప. | జిల్లా కలెక్టరు |

# 16. మండల పరిషత్తు ఆదాయవనరులు

మండల పరిషత్తు పరిధిలో నివసించు ప్రజలకు వసతుల కల్పనకు, చట్ట ప్రకారము నిర్వర్తించవలసిన కార్యక్రమాల అమలుకు నిధులు అవసరమౌతాయి. అందుకు ఈ క్రింది రకాల నిధులు ముఖ్యమైనవి. అవి చట్టములోని సెక్షన్ 172 ప్రకారము మండల పరిషత్తు నిధికి జమకాబడును.

- అసైన్ చేయబడునిధులు: ప్రత్యేక కేటాయింపులు)
- స్వంతంగా సమకూర్చుకొన్న నిధులు
- ప్రభుత్వమువారినుండి వచ్చే నిధులు (గ్రాంటులు)
- ఇతర విధముల రాబడు నిధులు.

రిజిస్ట్రేషన్ శాఖ నుండి

ఎ) అసైన్ చేయబడిన నిధులు, పంచాయిత్ రాజ్ చట్టములోని 69వ సెక్షను ప్రకారం, రిజిస్ట్రేషను శాఖవారినుండి వచ్చును. ఆస్తి మార్పిడి సమయంలో, ఆ శాఖ వసూలు చేయు సుంకము పై 5%వసూలు చేయు సర్‌చార్జి నుండి వచ్చు మొత్తాన్ని గ్రామ పంచాయితీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు 3:1:1 నిష్పత్తిలో పంపిణీ చేయుదురు. ఈ సర్ఛార్జిని ఆయా సబ్ రిజిస్ట్రార్‌లు మూడునెలలకొకసారి బదిలీ చేస్తారు.

సీనరేజి రుసుము: 1.ఆంధ్రప్రదేశ్ మినరల్ కన్సెషన్ రూల్సు 1966,ననుసరించి, ప్రభుత్వంవారు, లఘు ఖనిజాల వినియోగముపై, పన్ను వసూలు చేస్తారు. అట్లు వసూలు చేసిన దానిని గ్రామ పంచాయితీ, మండల పరిషత్ జిల్లా పరిషత్‌లకు 25:50:25 నిష్పత్తిలో కేటాయిస్తారు (జీ.వో.యం.యస్. 255 పంచాయితీ రాజ్ శాఖ తేదీ. 2/8/2001) ఏ మండల పరిషత్ ఏరియాలో వచ్చు రుసుములో భాగం, ఆ మండల పరిషత్తుకు జమ అగును.

2. ఇసుక వేలం ద్వారాకూడా ఆ మండల పరిషత్తు ఏరియాలో వచ్చు సీనరేజి కూడా పై నిష్పత్తి ప్రకారం మండలానికి వస్తుంది.

వినోదపు పన్ను:- ఆంధ్రప్రదేశ్ వినోదపన్ను చట్టము, 1939 ప్రకారము వాణిజ్య పన్నుల శాఖవారు, సినిమాలు, ఇతర వినోదముల ప్రదర్శనలనుండి వసూలు చేయు వినోదం పన్నును 60:40 నిష్పత్తిలో గ్రామ పంచాయితీకి, మండల పరిషత్తుకు ప్రతి మూడునెలలకొకసారి పంపిణీ చేస్తారు.

**బి) మండల పరిషత్ స్వంత వనరులు :**

1.మార్కెట్ల నుండి:- మండల పరిషత్ ఆధ్వర్యంలో సంతలు నిర్వహిస్తే దుకాణదారులనుండి వసూలుచేయబడు ఆ శీళ్ళ నుండి వచ్చు రాబడి.

2. వాణిజ్య సముదాయములు:- మండల పరిషత్తు దుకాణ సముదాయాల నుండి వచ్చు ఆదాయము.

3. మండల పరిషత్తుకు చెందిన పాఠశాలల ఆవరణలు, సంతలు ఇతర స్థలములలో నున్న ఫల

వృక్షములపై వచ్చు ఫలములు, కాయలు, ఆకుల అమ్మకం ద్వారా వచ్చు ఆదాయం.

4. కాలువలు, నదులు ఉండే మండలాలకు మనుషుల, సరకుల రవాణాకొరకు వేలం వేయు రేవుల నుండి వచ్చు ఆదాయం.

5. సిబ్బంది క్వార్టర్ల అద్దె నుండి వచ్చు ఆదాయం.

6. కాలం చెల్లిన ధరావత్తులు మొదలగునవి.

7. నిరుపయోగమైన వస్తువుల అమ్మకం ద్వారా వచ్చు ఆదాయం.

**సి. ప్రభుత్వం నుండి వచ్చు నిధులు :**

1. పంచాయితీరాజ్ చట్టములోని సెక్షన్ 172 ననుసరించి వచ్చు రూ. 8/-తలసరి గ్రాంటు. ఈ గ్రాంటు అందుబాటులోగల జనాభాలెక్కల ప్రకారం, మండల జనాభాలోని ఒక్కొక్కరికి రు. 8/- చొప్పున ప్రభుత్వంవారు ఇస్తారు.

2. కార్యాలయ సిబ్బంది, మరియు ఉపాధ్యాయుల సిబ్బంది యొక్క జీతాల గ్రాంటు.

3. ప్రజా ప్రతినిధుల, అధికార్ల రవాణా భత్యాల గ్రాంట్లు, గౌరవవేతనం గ్రాంటు మరియు కంటింజెంటు గ్రాంటు.

4. మండలంలోని పాఠశాలలో పనిచేయు కంటింజెంటు సిబ్బంది జీతాలకు మరియు అగంతక ఖర్చులకు, స్టేషనరీ కొనుగోలు మొదలైన వాటికొరకు ప్రభుత్వమునుండి జిల్లా విద్యాశాఖాధికారి ద్వారా వచ్చు గ్రాంటు.

**డి. ఇతర విధముల రాబడులు :**

1. మండల పరిధిలో ప్రత్యేక పధకాల అమలు కొరకు, కార్యక్రమాల నిర్వహణకొరకు డి.ఆర్.డి.ఎ, ఎస్.సి. కార్పోరేషన్, బి.సి. కార్పోరేషన్ మొదలగు సంస్థల నుండి వచ్చు గ్రాంట్లు.
2. పనుల కాంట్రాక్టర్ల నుండి వచ్చు ధరావత్తులు (ఇ.ఎమ్.డి)
3. ప్రభుత్వముందస్తు అనుమతితో గ్రామ పంచాయితీలు విధించు పన్నులపై వసూలు చేయు సర్‌ఛార్జి (ఇది సాధారణంగా చేయుటలేదు)
4. నిబంధనల ప్రకారం ప్రత్యేకమైన కార్యక్రమాల నిర్వహణకు తీసుకొను అప్పులు.
5. విరాళాలు : ముందస్తు ప్రభుత్వ అనుమతితో పంచాయితీలకు వచ్చు గ్రాంటులనుండి మండల పరిషత్ విరాళాలు పొందవచ్చును. (జీ.వో.యం.యస్.నెం. 479 పి.ఆర్. తే.23-7-1990)
6. ధర్మాదాయము: ధర్మసంస్థల నుండి మండల పరిషత్‌కు బదిలీచేయబడు ఆదాయం. ఆదాయాన్ని ఆయా ధర్మసంస్థల నుండి మండల పరిషత్‌కు బదిలీ చేయబడు ఆదాయం. ఆ ఆదాయాన్ని ఆయా ధర్మ సంస్థల కార్యకలాపాలకే వినియోగించాలి.

**మండల పరిషత్ సాధారణ నిధి: (ఎంపీ జనరల్ ఫండ్)**

మండల పరిషత్తు యొక్క స్వంత నిధులు ప్రత్యేక కేటాయింపులు (స్టాంపు డ్యూటీపై సర్చార్జి, సీనరేజు, వినోదపు పన్ను) మరియు తలసరి గ్రాంటు రూ॥ 8/– అన్నీ కలిపి మండల పరిషత్ సాధారణ నిధి అనబడును.

మండల పరిషత్ నిధులను ట్రెజరీ కార్యాలయంలో, యం.పి.డి.వో. అధికార హోదా పేరున గల ఖాతాలో జమచెయ్యాలి. సాధారణనిధి ఖాతాతో పాటు ప్రతి మండల పరిషత్తు, మహిళా శిశుసంక్షేమనిధి, విద్యానిధి ఖాతాలు కూడా విడిగా తెరవాలి.

మండల పరిషత్ నుండి, మహిళా సంక్షేమానికి కేటాయించిన 15 శాతం నిధులను, జిల్లా పరిషత్ నుండి వచ్చిన ఈ శాఖ నిధులను ఇందు జమచేసి, ఆ నిధులతో మహిళలకై కార్యక్రమాలు రూపొందించి నిర్ణీత నిబంధనలమేరకు ఖర్చు చేయాలి.

విద్యానిధిలో మండల ప్రాధమిక పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యాయుల జీత భత్యాల గ్రాంట్లు, కంటింజంటు నిధులు జమచేసి ఆయా నిర్దేశించిన కార్యక్రమాలకు ఖర్చు చేయాలి. కేష్ బుక్కులు విడివిడిగా తెరిచి జమా ఖర్చులు వ్రాసి ఆడిట్ చేయించాలి.

# 17. మండల పరిషత్ వ్యయాలకు సంబంధించిన నియమాలు

**ఉపోద్ఘాతము :**

మండల పరిషత్తుకు వచ్చిన నిధులు ఏ విధంగా ఖర్చు పెడుతున్నారో ఎందుకు ఖర్చు పెడుతున్నారో తెలుసుకోవలసిన బాధ్యత యం.పి.టి.సి. సభ్యులకు ఉన్నది. ఆయా పద్దుల క్రింద వచ్చిన నిధులు మండల పరిషత్ ఆమోదముతో నిర్దేశింపబడినవాటికే, నియమాలమేరకే ఖర్చు పెడుతున్నారా లేదా తెలుసుకొనుటకు మండల పరిషత్ ఆర్థిక వ్యవహారాల నిర్వహణపై యం.పి.టి.సిలకు అవగాహన అవసరము.

మండల పరిషత్ సాధారణ నిధులను ఈ క్రింది విధంగా కేటాయింపులు జరిపి ఖర్చు చేయవలసి యుంటుంది.

**మండల పరిషత్తు సాధారణ నిధులతో చేపట్టవలసిన పనులు :**

(జి.వో.ఎం.ఎస్. నెం. 447, పంచాయితీరాజ్ & గ్రామీణాభివృద్ధి (ప్రోగ్ -III), శాఖ తేది : 29/10/98)

| | | | |
|---|---|---|---|
| 1. | మండల పరిషత్‌కు సంబంధించిన ఆస్తుల నిర్వహణ వాటి స్థాయిని పెంచడం, వాటి పునరుద్దరణ, చిన్న తరహా చెరువుల నిర్వహణకు | | 35% |
| **2.** | **సంక్షేమము** | | |
| | ఎ) | షెడ్యూల్డు కులాల సంక్షేమము | 15% |
| | బి) | షెడ్యూల్డు తెగల సంక్షేమము | 6% |
| | సి) | మహిళాశిశు సంక్షేమము | 15% |
| 3. | అత్యవసర పరిస్థితుల్లో త్రాగునీటి సరఫరా | | 9% |
| 4. | కార్యాలయ నిర్వహణ, కార్యాలయ ఉపకరణాల సిబ్బంది ఖర్చులు | | 16% |
| 5. | ఆగంతక ఖర్చులు (ఉదా: క్రీడోత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ విరాళము) | | 4 % |
| | | **మొత్తము** | **100 %** |

పై కేటాయింపులకు సంబంధించి రంగాలకు ఖర్చు చేయునప్పుడు ఈ క్రింది విధానాలు పాటించవలెను.

**షెడ్యూల్డు కులాల సంక్షేమము :**

i. 15% శాతం ప్రత్యేకించిన నిధుల్లో నుంచి, 1/3 వంతు మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సంస్థ హైదరాబాద్ వారికి, ఆయా మండల పరిషత్‌లోని షెడ్యూల్డు కులాల ఆర్థికోన్నత పథకాలపై ఖర్చు చేయుటకు వీలుగా పంపవలెను (జి.వో.ఎం.ఎస్.నెం. 457, పి.ఆర్. & ఆర్.డి. (ప్రోగ్స్ - III) శాఖ తేది : 17/9/1986)

ii. మిగిలిన 2/3 వంతు నిధిని ఆయా మండల పరిషత్ పరిధిలోని షెడ్యూల్డు కులాల వారికి లబ్ధి చేకూర్చుటకు గానూ ప్రభుత్వ నియమావళి మేరకు ఖర్చు పెట్టవలెను.

iii. ఒక వేళ ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి పైన పేర్కొన్నట్లుగా ఖర్చు చేయని ఎడల, ఆ మొత్తాన్ని హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సంస్థ వారికి పంపవలెను.

**iv. మండలంలో షెడ్యూల్డు కులాల వారికోసం చేయదగిన పనులు :(2/3 వంతు నిధులతో)**

(జి.వో.యం.ఎస్.నెం.457, పంచాయితీరాజ్ & గ్రామీణభివృద్ధి శాఖ, తేది:17/9/86)

ఎ) షెడ్యూల్డు కులాల వసతిగృహాలు, సామాజిక భవనాలు, యువజన కేంద్రాలు, వారి ప్రాంతంలోని ఇతర ప్రభుత్వ సంస్థలు, భవనాలను నిర్వహించుట, అక్కడి పాఠశాలలో సౌకర్యాలను మెరుగుపరచుట.

బి) భూమిని చదును చేసి, గృహనిర్మాణం కొరకు ప్లాట్లుగా అభివృద్ధి చేయుట, అంతర్గత రహదారులు, కాలిబాటలు, మురుగు నీటి కాలువల నిర్మాణం చేపట్టుట

సి) మరుగుదొడ్లు నిర్మించుట

డి) గ్రామంలోని ప్రధాన రహదారులను కలిపే లింకురోడ్ల నిర్మాణం చేపట్టుట.

ఇ) సఫాయి కర్మచారులకు పునరావాసం కల్పించుట.

**v. షెడ్యూల్డు తెగల సంక్షేమం : (6%)**

i. 6% ప్రత్యేకించిన నిధులలో 1/3వ వంతు మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు తెగల సహకార సంస్థ, హైదరాబాద్ వారికి, ఆయా మండల పరిషత్‌లోని షెడ్యూల్డు తెగల వారికి ఆర్థికోన్నత పథకాలపై ఖర్చు చేయు నిమిత్తమై పంపవలెను.

ii. మిగిలిన 2/3వ వంతు నిధిని ఆయామండల పరిషత్ పరిధిలోని షెడ్యూల్డు తెగల వారికి ప్రయోజనం చేకూర్చుటకు గాను, ప్రభుత్వ నియమావళి మేరకు ఖర్చు పెట్టవలెను.

iii. ఒక వేళ, ఆర్థిక సంవత్సరాంతము నాటికి, పైన పేర్కొనబడినట్లుగా ఖర్చు చేయని ఎడల, ఆ మొత్తాన్ని, హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు తెగల సహకార ఆర్థిక సంస్థ వారికి పంపవలెను.

iv. ఆయా కార్పొరేషన్లకు నిధులు పంపిన తర్వాత, అవి ఎలా ఖర్చయ్యాయి, ఎక్కడ ఖర్చయ్యాయి అని తెలుసుకోగలగాలి.

**v. షెడ్యూల్డు తెగల సంక్షేమం కోసం చేయదగిన పనులు.**

(జివో.యం.యస్.నెం.3351 పంచాయితీరాజ్ & గ్రామీణాభివృద్ధి తేది: 6.4.78)

ఎ) సామాజిక నీటి పారుదల పనులు

బి) పాఠశాలలు/ఆశ్రమ పాఠశాలల నిర్మాణము మరియు మరమ్మత్తులు

సి) దీర్ఘ కాలిక రోగ పీడితులకు వైద్య సహాయము

డి) వరదల, కరువు బాధితులకు ఆర్థిక సహాయము

ఇ) షెడ్యూల్డు తెగల కాలనీల నిర్మాణము మరియు మరమ్మత్తు.

ఎఫ్) గిరిజన కాలనీకి కాలిబాటల నిర్మాణము

జి) త్రాగు నీటి బావుల నిర్మాణము మరియు మరమ్మత్తు

హెచ్) గిరిజనుల నివాస ప్రాంతాలకు విద్యుదీకరణ

ఐ) గిరిజనుల ఇండ్ల నిర్మాణము మరియు మరమ్మత్తు

VI **మహిళా సంక్షేమము (15 శాతం ప్రత్యేక కేటాయింపులు)**

ఇటీవల పై ఉత్తర్వులను (జి.ఓ.ఎం.ఎస్. నెం. 38, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ మరియు వికలాంగ సంక్షేమ శాఖ, తేది: 29-05-1998 కు సవరణలు) సవరిస్తూ జి.ఓ.ఎం.ఎస్. నెం. 27, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ మరియు వికలాంగ సంక్షేమ శాఖ, తేది: 20-06-2003 ద్వారా ఈ క్రింది పనులను చేయుటకు వీలు కల్పించబడింది.

**(ఎ.) జిల్లా పరిషత్ చేయతగు పనులు:**

1) జిల్లాలో వున్న మహిళా శిశు సంక్షేమానికి సంబంధించిన సంస్థల నిర్వహణ మరియు మరమ్మత్తులతో పాటు, విద్యుత్తు మరమ్మత్తుల, బోరు బావుల మజూరీ మరియు నీటి సరఫరా.

2) మహిళా శిశు సంక్షేమానికి చెందిన సంస్థలలో అదనపు గదుల నిర్మాణం, ప్రహరీ గోడ నిర్మాణము, నీటి ట్యాంకు నిర్మాణాలు, మరియు గ్యాసు కనెక్షన్లు, వినోద సౌకర్యాల కల్పన.

3) మహిళా శిశు సంక్షేమానికి సంబంధించిన సదనాలలో (Homes) శిక్షణా సదుపాయముల కల్పన.

4) చిల్డ్రన్స్ హోమ్ మరియు కాలేజ్ హోమ్ లోని ప్రతిభావంతులైన విద్యార్థినులకు, ఉపాధ్యాయులకు ప్రోత్సాహక అవార్డుల ప్రదానం.

5) అవసరాన్ని బట్టి కొత్త సదనాల స్థాపన (బాల సదనాలు, సేవా సదనాలు, వృద్ధాశ్రమాలు, ఉద్యోగినుల వసతి గృహాలు, రాష్ట్ర సదనాలు).

6) శాఖాపరమైన నిధుల కొరత వున్నచో, బాలికా-శిశు సంరక్షణా పధకానికి సహాయం.

7) అనుబంధ పోషకాహార సరఫరాలో అవాంతరాలున్నప్పుడు సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రామ్‌కు సహకారం.

**(బి.) మండల పరిషత్తులు చేయతగు పనులు:**

1) అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణము.

2) ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్ సెంటర్లుగా స్థాయి పెంచబడిన అంగన్‌వాడీ కేంద్రాలకు, అదనపు గదుల నిర్మాణం.

3) అంగన్‌వాడీ కేంద్రాలలో బోరు బావుల మంజూరీ.

4) అత్యాచార బాధితులకు సత్వర ఆర్థిక సహాయముగా నెలకు రూ. 1000/- మించకుండా సహాయము.

5) ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్ సెంటర్లుగా స్థాయి పెంచబడిన అంగన్‌వాడీ కేంద్రాల అంగన్‌వాడీ వర్కర్లకు మరియు సహాయకులకు అదనపు గౌరవ వేతనము.

6) మహిళలకు అవగాహనా సదస్సులు మరియు గ్రామీణ ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధి కార్యక్రమాలు.

7) స్వయం సహాయ సంఘాలు చేపట్టు సృజనాత్మక కార్యక్రమాలకు నిధుల సహాయము.

8) అంగన్‌వాడీ కేంద్రాలకు గ్యాసు కనెక్షన్ల మంజూరీ.

9) అంగన్‌వాడీ కేంద్రాలకు క్రీడా సామాగ్రి మంజూరీ.

## మండలపరిషత్ నిర్వహించు ట్రెజరీ అకౌంట్లు

మండలపరిషత్తునకు వచ్చు వివిధ రాబడులను వివిధ పద్ధతులలో ట్రెజరీ కార్యాలయంలోనే జమ చేయాలి. ఈక్రింది పి.డి. అకౌంట్లను మేజర్‌హెడ్ 109 పంచాయితీ ఫండు, యస్.హెచ్.సి.02 మండల పరిషత్ ఫండ్సు, 8448 రాబడులు కింద వేయాలి.

001 – సాధారణ నిధి

002 – విద్యానిధి

003 – మహిళా, శిశు సంక్షేమ నిధి

004 – ప్రాథమిక వైద్యకే కేంద్రాల నిధి

005 – ప్రత్యేక అభివృద్ధి నిధి (జి.ఓ.యం.యస్.నెం.1, పి.ఆర్. తేది 2.1.87)

006 – ప్రత్యేక అభివృద్ధి పథకం నిధి

007 – స్పెషల్ రూరల్ రోడ్ మెయిన్‌టెనెన్స్

008 – రూరల్ వాటర్ సప్లై

009 – రూరల్ సానిటేషన్ (పారిశుద్ధ్యం)

010 – మైనర్ ఇరిగేషన్ (చిన్న నీటి వనరులు)

011 – రూరల్ వాటర్ సప్లై (పదవ ఆర్థిక సంఘ నిధులు)
(జి.ఓ.నెం. 125 ఆర్థిక ప్రణాళిక తేది 7.8.97)

పై పద్ధతుల నిధులన్నింటికి కేష్ బుక్కులను వేరువేరుగా నిర్వహించాలి. ఒకదానిలో ఇంకొకటి కలపరాదు. మార్పుచేయరాదు.

# 18. ఆర్థిక వివరణపట్టిక (ఫైనాన్సియల్ స్టేట్‌మెంట్)

**(జి.ఓ.యం.యస్.నెం.870, ప్లానింగ్ తేది. 26.12.1967)**

ప్రతి మూడు నెలలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పరిషత్ సాధారణ సమావేశం జరుగుటకు ముందు ఆర్థిక వివరణ పట్టిక తయారుచేసి మండల పరిషత్‌కు సమర్పించవలెను. అందు ఈ క్రింది వివరాలు పొందుపర్చవలెను.

ఎ) ప్రతి ఖాతాక్రింద ఉన్న నిల్వ

బి) ప్రతి ఖాతా క్రింద చెల్లించవలసినయున్న బిల్లులు, చెల్లించిన బిల్లుల మొత్తం.

సి) వసూలు చేయబడని ప్రధానమైన పన్నుల బకాయిలు మరియు ఇతర ఆదాయ వనరులు.

డి) ప్రతి ఖాతా క్రింద, ఆ సంవత్సరంలో మిగిలియున్న నెలలకు ఖర్చు చేయుటకు మిగిలిన అంచనా వ్యయంలోని మొత్తము.

ఇ) సంవత్సరాంతములో ప్రతి ఖాతా క్రింద మిగిలివున్న అంతిమ విలువ.

2. పై 'బి', 'సి', 'ఇ'లపై ప్రత్యేక పట్టికలు తయారుచేసి, మండల పరిషత్తుకు మరియు సి.ఈ.ఓ.కు యం.పి.డి.ఓ. సమర్పించాలి.

3. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి, జిల్లాలోని అన్ని మండలాల ఆర్థిక వివరణ పట్టికలను క్రోడీకరించి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ మరియు జనవరి నెలలో 25వ తేదీ నాటికి ప్రభుత్వానికి సమర్పించాలి.

4. ప్రభుత్వ మెమొ నెం. 45643/అకౌంట్సు-1 డి/91-1. పం.రా. తేది 25/7/91 ప్రకారం ఆర్థిక వివరణ పట్టిక ఈ క్రింది విధంగా వుండాలి.

| క్ర.సం. | నిధుల వి॥ | ప్రారంభ నిల్వ | ఆ నెలలో అందిన జమలు | మొత్తం రూ॥ | ముందునెల వరకు చేసిన ఖర్చు | ఆ నెలలో చేసిన ఖర్చు | మొత్తం ఖర్చు | నిల్వ | విశేషాంశములు (రిమార్కులు) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| | | | | | | | | | |
| | | | | | | | | | |

5. పై పట్టికలోని రెండవ గడి వివరాలు

ఎ) సాధారణ నిధులు, తలసరి గ్రాంటు మినహా

బి) రూ॥ 8/- తలసరి గ్రాంటు

సి) మం.ప. సిబ్బంది జీత భత్యాల నిధి

డి) మం.ప. సిబ్బంది జీతభత్యాలు మరియు అగంతక నిధి

ఇ) ఎన్నికైన ప్రజాప్రతినిధుల రవాణాభత్యములు మరియు దినసరి భత్యములు.

ఎఫ్) షెడ్యూలు, కులములకు కేటాయించబడిన 15% ప్రత్యేక నిధులు.

జి) షెడ్యూల్డు తెగల కొరకు కేటాయించిన ప్రత్యేక నిధులు 6%

హెచ్) మహిళా శిశు సంక్షేమానికి కేటాయించిన 15% ప్రత్యేక నిధులు.

ఐ) ప్రాథమిక పాఠశాలల నిర్మాణానికి జమకాబడిన నిధులు.

జె) లోకల్ ఫండు వారు విడుదల చేసిన ఉపాధ్యాయుల జీతం గ్రాంట్లు.

కె) జిల్లా విద్యాశాఖాధికారి విడుదల చేసిన ఉపాధ్యాయుల జీతాల గ్రాంటు.

ఎల్) పాఠశాలల భవన నిర్మాణంకొరకు విడుదలైన ఆర్థిక సంఘ గ్రాంటు.

ఎమ్) 2% విద్యా అగంతక నిధి.

**ఎన్) ఇతర గ్రాంటు**

- ఎస్.జి.ఆర్.వై. గ్రాంటు
- వ్యక్తిగత మరుగుదొడ్ల కొరకు గ్రాంటు
- ప్రసూతి సహాయ పథకం
- జాతీయ వృద్ధాప్య పింఛను పథకం
- ఇతర పథకములు
- ధరావత్తులు
- అడ్వాన్సులు
- ఇతర వనరులు

# 19. మండల పరిషత్తులో రిజిష్టర్ల నిర్వహణ

(జి.ఓ.ఎం.ఎస్.నెం. 559, పి.ఆర్. & ఆర్.డి, తేది 5/9/94)

**ఉపోద్ఘాతము :**

మండల పరిషత్‌లో జరిగే ఆర్థిక వ్యవహారాలన్ని సంబంధిత రిజిష్టర్లలో నమోదు అవుతుంటాయి. మండల పరిషత్ ఆమోదాల మేరకు జరిగిన ఖర్చులను, చేసిన చెల్లింపులను మొదలగునవి ఆయా రిజిష్టర్లలో సక్రమంగా, సకాలంలో నమోదు చేయాల్సి వుంటుంది. మండల పరిషత్ ఏవైనా రికార్డులను, రిజిష్టర్లను తనిఖీ చేయాలనుకున్నప్పుడు, వాటిని అందజేయవలసినదిగా యం.పి.డి.ఓను కోరి పొందవచ్చును. (సెక్షన్ 163, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టం 1994).

1. ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టము, 1994లోని సెక్షన్ 208 ఉప సెక్షన్ (1) మరియు సెక్షన్ 266 ప్రకారం మండలపరిషత్తులో రిజిష్టర్లను సక్రమముగా, ఎప్పటికప్పుడు నిర్వహించాలి.
2. అకౌంట్ల నిర్వహణ, రిజిష్టర్ల నిర్వహణ బాధ్యత అంతా సిబ్బందిదే అయినప్పటికీ, వాటిని ఎప్పటికప్పుడు సక్రమముగా, ఖచ్చితముగా వ్రాస్తున్నారా లేదా, లావాదేవీలు సక్రమంగా నమోదు అయ్యాయా లేదా అని చూసుకోవడానికై ఎం.పీ.డీ.వో అక్కౌంట్లను, రిజిష్టర్లను తనిఖీ చేస్తూ వుండాలి.
3. అక్కౌంట్లు మరియు రిజిష్టర్లన్నీ తెలుగులోనే వ్రాయాలి
4. అక్కౌంట్లలో ఏమైనా తప్పులను సరిదిద్దినప్పుడు, లేదా మార్పులు చేర్పులు చేసినప్పుడు, వాటిని ఎం.పి.డి.వో. ఎర్రసిరాతోనే చేసి, సంతకం చేయాలి.
5. చట్టము ద్వారా, ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా నిర్దేశింపబడిన నమూనాలలోనే అక్కౌంట్ల నిర్వహణ, రిజిష్టర్ల నిర్వహణ చేయాలి.

**మండలపరిషత్తు నిర్వహించాల్సిన రిజిస్టర్లు :**

**రాబడులు :**

1. గ్రాంట్లు రిజిస్టరు
2. మిస్ లేని యస్ డిమాండు రిజిస్టరు
3. చందాల వసూళ్ళ రిజిస్టరు
4. వసూళ్ళ రిజిస్టరు
5. మనియార్డర్ల రిజిస్టరు
6. చెక్కుల – బ్యాంక్ డ్రాఫ్టుల రిజిస్టరు ట్రెజరీ పాస్ బుక్కు

**ఖర్చులు :**

7. నగదు పుస్తకము

8. పెట్టీ నగదు పుస్తకము
9. ఎస్టాబ్లిష్‌మెంట్ ఆడిట్ రిజిస్టరు
10. పర్మినెంటు అడ్వాన్సుల రిజిస్టరు
11. ట్రాన్స్ఫర్ ఎంట్రీ రిజిస్టరు
12. బిల్స్ పాస్ డీ ఫర్ పేమెంటు
13. డిపాజిట్ల రిజిస్టరు
14. అడ్వాన్సుల రికవరీ రిజిస్టరు
15. అక్విటెన్స్ (జీతభత్యాల బట్వాడా) రిజిస్టరు
16. కంటింజెంట్ చార్జీల రిజిస్టరు
17. ప్రయాణ భత్యాల (టి.ఎ.) చెల్లింపు రిజిస్టరు
18. గ్రాంటుల అప్రాప్రియేషన్ రిజిస్టరు

**ఇతర చిల్లర రిజిస్టర్లు :**

19. తపాలా బిళ్ళల అకౌంటు రిజిస్టరు
20. స్టోర్సు, స్టేషనరీ, ఫర్నీచరు, ముద్రణ ఫారములు, బుక్కుల స్టాకు రిజిస్టర్లు
21. టూల్స్ అండ్ ప్లాంట్ (పనిముట్లు) రిజిస్టరు
22. సెక్యూరిటీల రిజిస్టరు
23. సిబ్బంది సర్వీసు రిజిస్టర్ల రిజిస్టరు
24. లాగ్ బుక్కుల రిజిస్టరు
25. ఎల్.పి.సి. రిజిస్టరు
26. ఇంక్రిమెంట్ల మంజూరి రిజిస్టరు
27. సభ్యుల హాజరు రిజిస్టరు
28. రా మెటీరియల్స్ స్టాకు రిజిస్టరు
29. పూర్తి చేయబడిన వస్తువుల రిజిస్టరు
30. సూట్ల రిజిస్టరు
31. పెట్టుబడుల రిజిస్టరు

**ఇచ్చిన అప్పుల కొరకు నిర్వహించు రిజిస్టరు ఈక్రింద పేర్కొనబడినవి**

32. అప్పుల రిజిస్టరు

33. అప్పుల లెక్కలు

పనుల నిర్వహణకు సంబంధించిన ఈక్రింది రిజిస్టర్లను మండల పరిషత్ కార్యాలయంలో అసిస్టెంటు ఇంజనీరు / వర్కు ఇన్‌స్పెక్టరు నిర్వహించాలి.

34. కొలతల రిజిస్టర్లు (యం. బుక్స్)

35. పనుల రిజిస్టరు

36. ఎస్టిమెంట్లు, అలాట్‌మెంట్ల రిజిస్టరు

37. యం. బుక్కుల స్టాకు రిజిస్టరు

38. స్థిరాస్థుల, భవనాల రిజిస్టరు

39. కాంట్రాక్టర్ల లెడ్జరు

40. ఆడిట్ అభ్యంతరాల రిజిస్టరు

41. కాంట్రాక్టర్ల రిజిస్టరు

42. టెండర్ల రిజిస్టరు

# 20. మండల పరిషత్ బడ్జెట్టు

గత సంవత్సరపు ఆదాయ, వ్యయాలను బట్టీ రాబోవు ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ తయారు చేస్తారు. మండల పరిషత్‌కు ఆ సంవత్సరంలో వివిధ పద్దుల ద్వారా జమ కాబడిన ఆదాయమును, మరియు అదే సంవత్సరంలో వివిధ పద్దుల క్రింద అయిన ఖర్చునూ, పరిగణనలోనికి తీసుకొని, రాబోవు ఆర్థిక సంవత్సరానికి జమ కాబోవు ఆదాయాన్నీ, దాని కనుగుణంగా చేయబోవు ఖర్చునూ, అంచనా వేసి తయారు చేసేదే బడ్జెట్. బడ్జెట్‌లో కేటాయింపులేని అంశంపై ఖర్చు చేయరాదు. ప్రభుత్వం చేసిన సూచనలునూ, నియమనిబంధనలనూ ఖచ్చితంగా బడ్జెట్ తయారీలో పాటించాలి.

**బడ్జెట్ తయారుచేయుటలో పాటించవలసిన నియమాలు**

ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టంలోని సెక్షన్ 174ను మరియు జి.ఓ.యం.యస్. నెం. 15 పంచాయితీరాజ్ మరియు గ్రామ అభివృద్ధి శాఖ తే. 10-1-1995 లో నిర్దేశించబడిన ఈ క్రింది నియమాలను బడ్జెట్ తయారీలో పాటించాలి.

1. మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ప్రతి సంవత్సరం, నవంబరు నెల 30వ తేదీలోపు వచ్చే ఆర్థిక సంవత్సరానికి, మండల పరిషత్‌కు జమకాబడు ఆదాయాన్ని మరియు ఖర్చులను తెలిపే బడ్జెట్‌ను తయారుచేసి మండల పరిషత్ సమావేశం ముందుంచాలి. మండల పరిషత్తు సభ్యులు, దానిని పరిశీలించి, అవసరమైన సవరణలు చేసి ఆమోదించాలి.
2. ఖర్చులు, అంచనా రాబడులకంటే 2.5% తక్కువ కాకుండా వుండేలా చూచుకోవాలి.
3. మంజూరు కాని పథకాలకు వ్యయం చూపకూడదు.
4. మండల సాధారణ నిధులను ఈ క్రింది విధంగా బడ్జెట్‌లో కేటాయించాలి.
   - ఆస్తులు నిర్వహణ, పునరుద్ధరణ, మరియు వాటి స్థాయి పెంపు కొరకు ...........35%
   - షెడ్యూల్డు కులాల సంక్షేమానికి ..........15%
   - షెడ్యూల్డు తెగల సంక్షేమానికి ........... 6%
   - మహిళా శిశు సంక్షేమానికి ...........15%
   - అత్యవసరమైనపుడు త్రాగునీటి సరఫరాకు ..............9%
   - అగంతక ఖర్చులకు ............ 4%
   - కార్యాలయ నిర్వహణ మరియు ఉపకరణాల ఖర్చులకు ...........16%

6. బడ్జెట్‌ను మండల పరిషత్ ఆమోదంతో, జనవరి 15వ తేదీలోపున జిల్లా పరిషత్‌కు సమర్పించాలి.
7. బడ్జెట్ ప్రతిని యం.పి.డి.ఓ లోకల్ ఫండ్ ఆడిటర్‌కు పంపించాలి. సెక్షన్ 174 క్రింద అవసరార్థం ఏమైనా మార్పులు, చేర్పులు చేస్తే అవి కూడా ఆడిటర్‌కు తెలియచేయాలి.

# 21. మండల పరిషత్ - ఆడిట్

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోను జరుపు కార్యక్రమాలు, ఆర్థిక లావాదేవీల, గూర్చి అంతర్గత తనిఖీలు ఆయా అధికార్లు చేస్తారు. మరియు స్వతంత్ర ప్రతిపత్తి కల వేరొక సంస్థ చేత కూడా తనిఖీ చేయిస్తారు. మరియు స్వతంత్ర ప్రతిపత్తి కల వేరొక సంస్థ చేత కూడా తనిఖీ చేయిస్తారు. మండల పరిషత్‌యొక్క ఆడిట్‌ను లోకల్ ఫండు డైరెక్టరు గారు చేస్తారు. (జి.ఓ.యం.ఎస్.నెం.130 ఆర్థిక, ప్రణాళిక శాఖ తేది 8.9.2000 మరియు పం.రా.చట్టంలోని సెక్షన్ 266)

మండల పరిషత్ యొక్క కార్యక్రమాలు, తీర్మానాలు, ఆర్థిక లావాదేవీలు, ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడినవా, లేదా? అని సరిచూచుటయే ఆడిట్టు, అట్లు నియమ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన వాటిపై అభ్యంతరాలు లేవనెత్తి సమాధానాలు రాబట్టి జరిగిన నష్టాన్ని భర్తీ చేయు ప్రక్రియ ఆడిట్ ద్వారా జరుగుతుంది.

- ఆడిట్ అభ్యంతరాలకు సమాధానాలు యం.పి.డి.ఓ. తయారుచేసి మండలపరిషత్ ఆమోదంపొంది ఆడిటర్‌కి పంపాలి.
- మండలపరిషత్‌ను ఆడిట్ చేసిన తేదీనుండి, రెండునెలల్లో ఆడిటర్ తన ఆడిట్ నివేదికను మండల పరిషత్‌కు పంపాలి.
- గత సంవత్సరం ఆడిట్ చేయించనిచో, ప్రస్తుత సంవత్సరం నాల్గవ త్రైమాసికం నుండి ప్రభుత్వం నుండి రావలసిన నిధులు విడుదలకావు. (జి.ఓ.యం.యస్.నెం. 507 ఆర్థిక శాఖ)
- వ్యక్తుల నిర్లక్ష్యం వల్ల దుర్వినియోగమైన నిధులకు బాధ్యుల్ని గుర్తించి, సంబంధిత అధికార్లు లేదా ప్రజాప్రతినిధులపై ఆడిటరు సర్‌ఛార్జి, సర్టిఫికెట్లు జారీచేసి యం.పి.డి.ఓ. ద్వారా రాబడతారు.
- సర్‌ఛార్జి ధృవపత్రం జారీ కాబడిన, 60 రోజుల్లో అందలి మొత్తమును ఆయా వ్యక్తులు చెల్లించాలి. లేనియెడల రివెన్యూ రికవరీ చట్టం 1958 నందలి సెక్షన్ 3ననుసరించి ఆస్తులు జప్తుచేసి సొమ్ము రాబట్టి మండలపరిషత్ నిధులకు జమచేస్తారు. (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ చట్టం, 1958, సెక్షన్ 10)
- కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్, పవర్స్ & డ్యూటీస్ చట్టం 1971 అనుసరించి రాష్ట్రంలో అకౌంటెంట్ జనరల్ కూడా మండల పరిషత్ జమా ఖర్చులను ఆడిట్ చేయవచ్చును. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు కూడా మండలపరిషత్ ఖర్చు పెడుతుంది కనుక అకౌటెంట్ జనరల్ ఆడిట్ చేస్తారు.

# 22. మండల పరిషత్తు సాంవత్సరిక పరిపాలన నివేదిక

**(సెక్షన్ 268 జి.ఓ.యం.యస్.నెం. 28, పం.రా. శాఖ తేది 16.1.1998)**

గత ఆర్థిక సంవత్సరంలో మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన, పరిపాలనకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను తెలిపే నివేదికను, సాంవత్సరిక పరిపాలానా నివేదిక అంటారు. ఈ పరిపాలనా నివేదికను యంపిడిఓ ప్రతి సంవత్సరం మే నెల 30వ తేదీలోపు తయారుచేసి, మండల పరిషత్తుకు సమర్పించాలి. ఒక ప్రతిని జిల్లా పరిషత్తుకు పంపించాలి.

1. మండల పరిషత్ సాంవత్సరిక పరిపాలన నివేదికను నిర్ణీత ఫారంలో, ప్రత్యేకంగా రూపొందించిన నిబంధనల ప్రకారం తయారు చేయాలి.

2. మండల పరిషత్తులు సమర్పించిన నివేదికలన్నీ జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణాధికారి క్రోడీకరించి ఒక సమగ్ర నివేదికను రూపొందించి, పంచాయితీరాజ్ కమిషన్‌కు పంపిచాలి. మరియు ఒక ప్రతిని గవర్నమెంటు వారికి పంపాలి.

3. ఈ పరిపాలనా నివేదిక పార్టు-1, పార్టు-2 అను రెండు విభాగాలుగా తయారుచేయాలి. పార్టు-1లో మండల పరిపాలనకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను గూర్చి వివరణాత్మకంగా వ్రాయబడుతుంది. పార్టు-2 అనబడు భాగంలో కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన, గుణాంక వివరాలు పొందుపర్చబడతాయి. పార్టు-1 నందు మండల పరిషత్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, యంపిడిఓల వివరాలు, యంపిటిసి సభ్యుల ఖాళీలకు సంబంధించిన వివరాలు ఉంటాయి. ఆ సంవత్సరంలో మండల పరిషత్తు ఏర్పాటు చేసిన సమావేశాలు అనగా సాధారణ అత్యవసర, ప్రత్యేక సమావేశాలు, అందు చర్చించబడిన అంశాలు, చర్చలకు తీసుకొన్న వ్యవధి, సభ్యుల హాజరు వివరాలు అనగా జనరల్ కేటగిరీకి చెందిన, బలహీన వర్గాలకు చెందిన మహిళా సభ్యుల హాజరు; వారు ఆయా సమావేశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడుటకు తీసుకున్న నిర్ణయాలు; మహిళా సంక్షేమానికి, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల సంక్షేమానికి తీసుకొన్న అభివృద్ధి కార్యక్రమాలు మొదలైనవి వివరించాలి.

అలాగే క్రొత్తగా రోడ్ల నిర్మాణం కొరకు, చిన్నతరహా నీటి వనరులు (చెరువులు ఏర్పాటు నిర్వహణకు వ్యవసాయా భివృద్ధి, పశుపోషణ గూర్చి చేపట్టిన కార్యక్రమాలు, వ్యక్తిగత అభివృద్ధి పథకాలు, ప్రాంత అభివృద్ధి, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ప్రచారం కొరకు చేపట్టిన పనులు నివేదికలో పొందుపరచాలి.

ఇంకనూ, మండల పరిషత్తు పరిధిలో ఆరోగ్యానికి సంబంధించి వేయించిన వ్యాధినిరోధక టీకాలు, నిర్వహించిన పారిశుద్ధ్య మేళాలు మరియు పండుగలు పరిపాలనా నివేదికలో తెలియచేయాలి.

అలాగే మండల పరిషత్తు ఏరియాలో జరిగిన గృహ నిర్మాణం గూర్చి, సహకార పరపతి ఋణాల గూర్చి, ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలు నిర్వహించిన కార్యక్రమాలలో మండల పరిషత్ పోషించిన పాత్రను గూర్చి కూడా పరిపాలనా నివేదికలో యంపిడిఓ వివరించాలి.

పైన పేర్కొనిన అశాలనన్నింటిని, మరియు గణాంకాలను ప్రభుత్వం రూపొందించిన ఫారంలోనే తయారు చేయాలి.

# 23. పోయిన రికార్డులను పున: నిర్మాణం చేయుట

గ్రామపంచాయితీలలోనూ, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులలోనూ ప్రభుత్వ ఆదేశానుసారము వివిధ రికార్డులు రిజిష్టర్లు నిర్వహించబడతాయి. వాడుకలోనున్న రికార్డులను పాత రికార్డులను కూడా చాలా జాగ్రత్తగా భద్రపరచాలి. కార్యాలయాలకు రికార్డులే ప్రాణప్రదాలు.

కాని, ఒక్కోసారి, అగ్నిప్రమాదాలవల్ల, వరద ప్రమాదాలవల్ల లేదా దొంగలు ఎత్తుకెళ్ళుట వల్ల రికార్డులు పోయే లేదా చెడిపోయే ప్రమాదం సంభవిస్తూ ఉంటుంది. ఆ విధంగా రికార్డులు పోగొట్టుకోబడినపుడు, వాటిని ఈక్రిందివిధంగా పునర్నిర్మాణం చేసుకోవాలి.

1. పై కారణముల వల్ల రికార్డులు పోయిన వెంటనే 'పంచనామా' చేయించాలి. ఆ తర్వాత ఏ కారణంచేత రికార్డులు పోయినవో తెలుపుతూ, పోలీసు, రెవెన్యూ అధికార్లకు ఫిర్యాదు ద్వారా తెలియజేయాలి.

2. కొన్ని రికార్డులు తగులబడి, వరదల్లో కొట్టుకుపోయిననూ, అసంపూర్తిగా కొన్ని రికార్డులు మిగిలి వుంటే, వాటి ఆధారంగా మరలా క్రొత్త రికార్డులను నిర్మాణం చేసుకోవాలి.

ప్రభుత్వం తమ మెమో నెం. 68484/ఆడిట్టు-2/90 పిఆర్&ఆర్‌డి శాఖ తేది 9.10.90 ద్వారా, రికార్డులను తిరిగి నిర్మాణం చేయుటకు కొన్ని విధానాలను తెలియచేసింది.

3. కేషు (నగదు) పుస్తకం తయారుచేయుట : పోయిన కేష్ పుస్తకాన్ని తయారు చేయుటకు, ట్రెజరీ కార్యాలయంలో గల ట్రెజరీ పాస్ పుస్తకంలో వ్రాయబడిన, నిల్వలను, సర్దుబాట్లు చేయునవేమైనా ఉంటే, వాటి ఎంట్రీలు కూడా తీసుకోవాలి. అలాగే లోకల్ ఫండు ఆడిటరు వద్ద గల ఓచర్ల సహాయంతోనూ, జిల్లా పరిషత్‌కు ప్రతి నెలా సమర్పించు నెలసరి గణాంక స్టేట్‌మెంటు సహాయంతోనూ, కేష్ పుస్తకాన్ని తిరిగి నిర్మాణం చేయాలి.

4. ఉద్యోగుల సేవా పుస్తకములు తిరిగి నిర్మించుటకు ప్రభుత్వం ఈక్రింది ప్రభుత్వ ఉత్వర్వులను జారీచేసింది.

   1. జి.ఓ.యం.యస్.నెం. 239 ఆర్థిక, ప్రణాళిక శాఖ తేది 4.7.75
   2. జి.ఓ.యం.యస్.నెం. 125 "  "  " తేది 19.3.76
   3. జి.ఓ.యం.యస్.నెం. 202 "  "  " తేది 16.6.80

   పై విధంగా పునః నిర్మించిన రికార్డులను ఆడిట్టు చేయించుకోవాలి.

1. దొంగలించబడిన, చెడిపోయిన లేదా వరదలు, అగ్నిప్రమాదాలు సంభవించినందు వలన పాడైపోయిన గ్రామపంచాయితీల, మండలపరిషత్‌ల, జిల్లా పరిషత్‌లకు చెందిన రికార్డులను తిరిగి తయారు చేసుకోవాలి.

2. రికార్డులు పైన చెప్పబడిన కారణాల వల్ల పోయినపుడు, వెంటనే ఏ విధంగా రికార్డులు పోయినవో తెలుపుతూ, "పంచనామా" నిర్వహించాలి.

3. దొంగతనంవల్లనా, అగ్నిప్రమాదం వల్లనా లేక వరద నీటిలో కొట్టుకొని పోవడం వల్లనా, ఏ కారణం వల్ల రికార్డులు పోయినవో తెలియజేస్తూ, పోలీసు, రెవెన్యూ అధికార్లకు ఫిర్యాదు దాఖలు చేయాలి.

4. అగ్నికి ఆహూతి అయిన రికార్డులు సగం కాలగా మిగిలినవి ఉంటే వాటి సహాయంతోను, వరద నీటిలో కొట్టుకొని పోతే ఏమైనా మిగిలివున్న రికార్డుల సహాయంతోనూ, తిరిగి రికార్డులను నిర్మాణం చేయాలి.

రికార్డులను తిరగి నిర్మాణం చేయు విధానాలను ప్రభుత్వ మెమో నెం.68484/ఆడిట్టు-2/90 పిఆర్&ఆర్డి తేది 9.10.90లో తెలియపర్చబడినది.

5. కొత్త నగదు పుస్తకం తయారీ చేయుటకు ట్రజరీ కార్యాలయంలో గల ట్రెజరీ పాస్ పుస్తకంలో వున్న నిల్వలను, సర్దుబాటు చేయవలసినవి ఏమైనా ఉంటే వాటి ఎంట్రీలు వేసి, లెక్కలు వ్రాయాలి. అలాగే లోకల్ ఫండు ఆడిటరు వద్ద గల ఓచర్ల సహాయంతోనూ ఆడిట్‌కు సమర్పించిన నెలసరి గణాంకాల సహాయంతోనూ, నగదు పుస్తకాన్ని తిరిగి నిర్మాణం చేయాలి.

6. ఉద్యోగుల సేవా పుస్తకములు (Service Register) తెరుచుటకు ప్రభుత్వం జి.ఓ.యం.యస్.నెం. 239 తేది 19.3.76, జి.ఓ.యం.యస్.నెం. 202 ఫైనాన్స్ & ప్లానింగ్ తేది 11.6.80 ద్వారా వివరించింది.

# 24. మండల ప్రణాళిక

పంచాయితీరాజ్ సంస్థలు, 73వ రాజ్యాంగ సవరణ కనుగుణంగా, ఆయాస్థాయిల్లో ప్రణాళికలు రూపొందించుకొని వాటి అమలు ద్వారా, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచి వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి వారికి సాంఘిక న్యాయం, ఆర్థికాభివృద్ధి సాధించుటకు తగు కృషి చేయాలి. ఇటీవల ప్రభుత్వము, ఆర్డినెన్సు ద్వారా పంచాయితీ రాజ్ సంస్థలతోపాటు మండలపరిషత్ కూడా దానిస్థాయిలో ప్రతి ఆర్థిక సంవత్సర ప్రారంభానికి ముందు అభివృద్ధి ప్రణాళికను తయారు చేయాలి.

మండల ప్రణాళిక, జిల్లా మరియు గ్రామస్థాయి ప్రణాళికలకు మధ్యస్థాయిలో నుండి అనుసంధాన పాత్రను పోషిస్తుంది.

**<u>మండల ప్రణాళిక ముఖ్యఉద్దేశ్యం :</u>**

- క్షేత్రస్థాయిలో వనరులను గుర్తించి, వాటిని అధికంగా వినియోగించుకోవడం, తద్వారా ఉత్పత్తిని పెంచుకోవడంలో ప్రజలకు తోడ్పడటం.
- ఉపాధికల్పనకు మార్గాలను అన్వేషించి, బడుగు వర్గములవారి ఆదాయవనరులను పెంపుచేయడం.
- ప్రజల కనీస అవసరాలు తీర్చుటకు కార్యక్రమాలు చేపట్టి సాంఘిక సేవలు పెంచడం.
- అభివృద్ధి, సంక్షేమ పథకాలలో లబ్ధిదారులను భాగస్వాములను చేసి వారి జీవన ప్రమాణాలు పెంపొందించడం.

**<u>మండల ప్రణాళికలోని ముఖ్య అంశాలు :</u>**

రాష్ట్రం, మండల ప్రణాళికలో ఈక్రింది 13 రంగాలను, మండల సెక్టారులుగా గుర్తించింది.–

1. సామాజికాభివృద్ధి, 2. వ్యవసాయం, 3. పశుగణాభివృద్ధి, 4. మత్స్య సంపద, 5. ఆరోగ్యం, గ్రామీణ పారిశుద్ధ్యం, 6. విద్య, 7. సాంఘిక విద్య, 8. రవాణా, 9. సహకారం, 10. కుటీర పరిశ్రమలు, 11. సాంఘిక సంక్షేమం, 12. స్వయం సహాయక బృందాలు మరియు 13. విపత్కర పరిస్థితులలో సహాయం.

గ్రామ సూక్ష్మ ప్రణాళికలను క్రోడీకరించడం, తన ప్రాధాన్యతా రంగాలలో ప్రణాళికలను తయారు చేయడం మండలపరిషత్ యొక్క ముఖ్యమైన విధి.

**<u>మండల పరిధి వనరులు, సమస్యలు గుర్తింపు :</u>**

మండల ప్రణాళిక తయారు చేయునపుడు, ఆ ప్రాంతంలోని ప్రజల ఆకాంక్షలు, సమస్యలు, స్థానిక పరిస్థితులు గమనించాలి. స్థానిక వనరులు, మానవ వనరులు, సహజ వనరులు, ఆర్థిక వనరులు పరిశీలించాలి. సాంఘికముగా ఉన్న వసతుల్లో సమానతలను గుర్తించాలి. ప్రాధాన్యతలను బట్టి వెంటనే చేపట్టవలసిన మరియు దీర్ఘకాలంలో చేపట్టే చర్యలను అందుబాటులోనున్న వనరులను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు చేపట్టాలి.

**<u>వ్యవసాయాభివృద్ధి ప్రణాళికలోని ముఖ్య విషయాలు :</u>**

1. వ్యవసాయ భూమి వినియోగం, దాని ఉత్పాదకత.

2. కావలసిన విత్తనములు, ఎరువులు, పురుగుమందుల సరఫరా

3. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్లు, నిల్వ ఏర్పాట్లు

**వ్యవసాయాభివృద్ధి ప్రణాళిక తయారుచేయునపుడు ఈక్రింది పద్ధతి పాటించాలి :**

1. వ్యవసాయంలో ప్రస్తుత పరిస్థితులు సమీక్షించడం.
2. వ్యవసాయానికి పనికివచ్చు భూమిని అన్వేషించడం.
3. నీటిసౌకర్యం చూడటం.
4. భూములకు సరిపడు పంటలు ఎంపికచేసి పంటల మార్పిడి ప్రవేశపెట్టడం.
5. భూసారం పరీక్షించు పద్ధతులు పాటించడం
6. ఉత్పత్తి, వినియోగం, మిగులు, అంచనా వేయడం.
7. అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వగైరా అంచనావేయడం.
8. ఋణ సదుపాయం అందుబాటులో ఉంచడం
9. వ్యవసాయ ఉత్పత్తులను నిల్వచేయుటకు సదుపాయాలు, మరియు మార్కెట్టు ఏర్పాటు చేయుట.

ప్రతిసెక్టారులో పైవిధంగా ప్రణాళిక తయారుచేసి క్రోడీకరించాలి.

**అమల్లో ఉన్న కార్యక్రమాల సమీక్ష :**

మండల పరిధిలో అమలు జరుగుతున్న వివిధ కార్యక్రమాలను సంక్షిప్తంగా సమీక్షించి, వాటి వివరాలు, బడ్జెట్టు మొత్తాలు పరిశీలించి, లోపాలను అందుకు గల కారణాలను గుర్తించాలి. తదుపరి తయారు చేయు ప్రణాళికల్లో వాటిని పొందుపరచడానికి, లోపాలు దిద్దుబాటుకు వీలుకలుగుతుంది.

**ప్రాజెక్టుల తయారు :**

మండలంలో లభించు వనరులను దృష్టిలో ఉంచుకొని, ఎంపికచేసిన సెక్టారులలో ప్రాజెక్టు తయారు చేయాలి. ఆయా రంగాల అభివృద్ధికి అయ్యే ఖర్చు, లాభనష్టాలను బేరీజువేసుకోవాలి. ఎక్కువమందికి ప్రయోజనం కలిగే విధంగాను, బలహీన వర్గాల, స్త్రీల అభివృద్ధిని కాంక్షించునట్టి పథకాలను ఎంపిక చేయాలి.

**వనరులను సమకూర్చుకోవడం :**

మండలంలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు, కీలక రంగాల్లో అభివృద్ధి చేయుటకు ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాల నిధులు, ప్రజల విరాళాలు, సహకార సంస్థల నిధులు పనికొస్తాయి. వాటిని ఎలా సమకూర్చుకొని అనుసంధాన పర్చవచ్చునో ముందు చర్చించి, ప్రణాళికలో పొందుపర్చాలి.

**ప్రజల భాగస్వామ్యం :**

ఏ ప్రాంత ప్రజల అభివృద్ధి కాంక్షించి పథకాలు రూపకల్పన జరుగునో, ఆ ప్రాంతప్రజలు చురుకుగా పాల్గొన్నప్పుడే పథకాలు సత్ఫలితాలనిస్తాయి. కావున బలహీన వర్గాల ప్రజలను మహిళలను, దళితులను వెనుకబడిన కులాల వారిని, అల్ప సంఖ్యాకులని ప్రణాళిక రూపకల్పనలో పూర్తి భాగస్వాములుగ చేయాలి. వారు చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలి. అప్పుడు ఆ పథకం తమదిగా భావించి వారు కష్టపడి పనిచేస్తారు. మంచి ఫలితాలు సమకూరుతాయి.

## అనుబంధం - 1

# 73వ రాజ్యాంగ సవరణ చట్టం నిజ ప్రతి

(స్థానిక స్వపరిపాలన ప్రజాస్వామ్యానికి మూలము. గ్రామాలే దేశానికి వెన్నుముక. గ్రామ స్వరాజ్యం కోసం గాంధీజీ కలలుకనేవాడు. అందువలన, గ్రామాలలో స్థానిక స్వపరిపాలన బీజాలు నాటాలన్న మహత్తర ఆశయంతో రాజ్యాంగములోని 40వ అధికరణం పొందుపరచబడింది. స్థానిక స్వపరిపాలన యూనిట్లుగా గ్రామాలను తీర్చిదిద్దేందుకై గ్రామపంచాయితీల ఏర్పాటుకు, వాటికి తగిన అధికారాలను సంక్రమింపచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ఆ అధికరణంలో పేర్కొనబడింది. అయితే అది ఆచరణలో కొనసాగలేదు. పంచాయితీ ఎన్నికలు సక్రమంగా జరగకపోవటం, నిరంతరం వాయిదా పడటం, సెస్పెండ్ కావటం ఆనవాయితీగా మారింది.

కేంద్రప్రభుత్వము స్థానిక స్వపరిపాలనా వ్యవస్థకు రాజ్యాంగ బద్ధత కల్పించటానికి, 73,74వ రాజ్యాంగ సవరణలకు శ్రీకారం చుట్టింది. 73వ రాజ్యాంగ సవరణ ప్రవేశపెట్టినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు తమ అధికారాలు హరించుకుపోతాయి అంటూ అభ్యంతరం వ్యక్తం చేశాయి. అనేక అవరోధాలు దాటి, అనేక మార్పులతో 73వ రాజ్యాంగ సవరణ చట్టం చివరకు 24-4-93 నుండి అమలులోనికి వచ్చింది. మున్సిపాలిటీలకు సంబంధించి కూడా దాదాపు ఇదే రాజ్యాంగ సవరణ జరిగింది. పర్యవసానంగా రాజ్యాంగంలో 9, 9ఎ విభాగాలు అదనంగా చేర్చబడినాయి. పంచాయితీలకు చెందిన 9వ విభాగంలో మొత్తం 19 అధికరణాలున్నాయి. రాజ్యాంగంలో 11వ షెడ్యూలు కూడా అదనంగా చేర్చబడింది. 29 అంశాలు ఆ షెడ్యూలులో చేర్చబడినాయి. ఆ అంశాలపై పంచాయితీలకే అధికారం ఉంటుంది. ఇప్పుడు ఈ విభాగంలోని నిబంధనలు క్రింద వివరించటం జరిగింది.)

**అధికరణం : 243 : నిర్వచనములు :**

ఈ విభాగమునకు సంబంధించిన సాధారణ పరిస్థితులలో కొన్ని పదములకు అర్థం ఈ క్రింది విధముగా ఉంటుంది.

ఎ) 'జిల్లా' అనగా ఒక రాష్ట్రములోని జిల్లా అని అర్థము.

బి) 'గ్రామసభ' అనగా గ్రామస్థాయిలో పంచాయితీ పరిధిలోని ఒక గ్రామములో ఓటర్ల జాబితాలో రిజిస్టర్ కాబడిన సభ్యుల సమూహమే గ్రామసభ అనబడుతుంది. (a Grama Sabha means a body consisting of persons registeed with Electoal rolls relating to a village comprised with in the area of Panchayat at the illage level)

సి) మాధ్యమిక స్థాయి (Intermediate Level) : జిల్లాస్థాయికి, గ్రామస్థాయికి మధ్యగల స్థాయి మాధ్యమిక స్థాయి అనబడుతోంది. ఈ విభాగమునకు సంబంధించి ఏది మాధ్యమిక స్థాయిగా పరిగణింపబడుతుందో గవర్నరు పబ్లిక్ నోటిఫికేషన్ ద్వారా నోటిఫై చేస్తారు.

డి) పంచాయితీ అనగా గ్రామీణ ప్రాంతాలలో 243బి అధికరణం క్రింద ఏర్పాటు కాబడిన స్థానిక

స్వపరిపాలనా సంస్థ.

ఇ) పంచాయత్ ఏరియా : ఒక పంచాయితీ హద్దుల లోపలగల ప్రాంతము.

ఎఫ్) జనాభా : ఆఖరుసారిగా జనాభా లెక్కల సేకరణ జరిగి ప్రచురించబడిన జాబితాలో గల జనాభా అని అర్థము.

జి) గ్రామము : ఈ విభాగమునకు సంబంధించి గవర్నర్‌చేత గ్రామముగా నోటిఫై చేయబడిన ప్రాంతము. అనేక గ్రామములు కలిపి కూడా గ్రామముగా నోటిఫై చేయబడి ఉండవచ్చు.

**అధికరణం : 243-ఎ : గ్రామసభ అధికారములు :**

గ్రామస్థాయిలో గ్రామసభ అధికార బాధ్యతలు శాసనసభ నిర్దేశించిన విధంగా ఉంటాయి.

**అధికరణం : 243-బి : పంచాయితీల వ్యవస్థాపన** (Constitution of Panchayats) :

1) ఈ విభాగములోని నిబంధనలకు అనుగుణముగా ప్రతి రాష్ట్రములోను గ్రామ, మాధ్యమిక, జిల్లా స్థాయిలలో పంచాయితీలు ఏర్పడవలెను.

2) క్లాజు (1)లో ఏమి పేర్కొనబడినప్పటికీ, 20 లక్షల జనాభా దాటని రాష్ట్రములలో మాధ్యమిక స్థాయిలో పంచాయితీలను తప్పనిసరిగా ఏర్పాటుచేయనవసరములేదు.

అధికరణం : 243-సి : పంచాయితీల నిర్మాణము (Composition of Panchayats) :

1) ఈ విభాగములోని నిబంధనలకు లోబడి, పంచాయితీల నిర్మాణము గురించి శాసనసభ తగు నిబంధనలను రూపొందించవలెను.

అయితే, పంచాయితీ పరిధిలోని జనాభా, మరియు ఆ పంచాయితీల ఎన్నిక ద్వారా భర్తీ కావలసిన సీట్ల మధ్య నిష్పత్తి వీలయినంత వరకు రాష్ట్రమంతా ఒకే విధంగా ఉండాలి.

2) పంచాయితీ స్థానాల నుండి సభ్యుల ఎంపిక ప్రత్యక్ష ఎన్నికద్వారా జరుగుతుంది. ఇందుకొరకై ప్రతి పంచాయితీ ప్రాదేశిక నియోజక వర్గాలుగా విభజించబడుతుంది. ప్రతి నియోజకవర్గంలోని జనాభాకు, సీట్లకు మధ్యగల నిష్పత్తి కూడా వీలయినంత వరకు పంచాయితీ ఏరియా అంతటికీ ఒకేవిధంగా ఉండాలి.

3) పంచాయితీలో ప్రాతినిధ్యానికి సంబంధించి శాసనసభ ఈ దిగువ సూచించబడిన విధముగా శాసనములను చేయవచ్చును.

ఎ) గ్రామ పంచాయితీల అధ్యక్షులకు (ఛైర్‌పర్సన్) మాధ్యమిక పంచాయితీలలో ప్రాతినిధ్యం కల్పించుట. మాధ్యమిక పంచాయితీలు లేని రాష్ట్రముల విషయములో గ్రామపంచాయితీల అధ్యక్షులకు జిల్లా పంచాయితీలలో ప్రాతినిధ్యం కల్పించుట.

బి) మాధ్యమిక పంచాయితీల అధ్యక్షులకు జిల్లా పంచాయితీలలో ప్రాతినిధ్యం కల్పించుట.

సి) లోక్‌సభ సభ్యులు, రాష్ట్ర శాసన సభ్యులకు తమ నియోజక వర్గాల పరిధిలో గల మాధ్యమిక పంచాయితీ, జిల్లా పంచాయితీలలో ప్రాతినిధ్యం కల్పించుట.

డి) రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర శాసన మండలి సభ్యుల విషయంలో వారు ఓటరుగా ఎక్కడ నమోదయినారన్న అంశం ఆధారంగా మాధ్యమిక పంచాయితీలో గాని లేక జిల్లా పంచాయితీలోగాని ప్రాతినిధ్యం కల్పించబడుతుంది.

4) పంచాయితీ అధ్యక్షులు మరియు పంచాయితీ సభ్యులందరికీ (వారు ప్రత్యక్షంగా ఎన్నిక కాబడినారా లేదా అన్నదానితో నిమిత్తం లేకుండా) పంచాయితీ సమావేశాలలో ఓటింగ్‌లో పాల్గొనే హక్కు ఉంటుంది.

5) ఎ) గ్రామస్థాయిలో పంచాయితీ అధ్యక్షుని ఎంపికకు సంబంధించి శాసనసభ నిబంధనలు జారీ చేస్తుంది.

బి) మాధ్యమిక, జిల్లా పంచాయితీల అధ్యక్షులను ఆయా పంచాయితీల సభ్యులు ఎన్నుకుంటారు.

**అధికరణం : 243-డి : సీట్ల రిజర్వేషన్ :**

1) ప్రతి పంచాయితీలను

ఎ) షెడ్యూల్డు కులాల వారికి,

బి) షెడ్యూల్డు తెగల వారికి

సీట్ల రిజర్వేషను ఉంటుంది. మొత్తం జనాభాలో షెడ్యల్డు కులాల, తెగల వారి జనాభాను బట్టి సీట్ల రిజర్వేషన్ ఆధారపడి ఉంటుంది. రిజర్వేషన్ స్థానాల కేటాయింపు రొటేషన్ పద్ధతిపై జరుగుతుంటుంది.

2) ఉపనిబంధన (1) క్రింద రిజర్వు చేయబడిన సీట్లలో కనీసం 1/3 వంతు షెడ్యూల్డు కులముల లేక తెగలకు చెందిన స్త్రీలకు రిజర్వు చేయబడవలెను.

3) ప్రత్యక్ష ఎన్నిక ద్వారా భర్తీ కాబడే సీట్లలో కనీసం 1/3వంతు (షెడ్యూల్డు కులములు, తెగల మహిళలకు కేటాయించబడు సీట్లతో కలుపుకుని) మహిళలకు కేటాయించవలెను. ఆ కేటాయింపు రొటేషన్ పద్ధతిపై జరుగుతుంది.

4) గ్రామ పంచాయితీ (సర్పంచ్), మాధ్యమిక పంచాయితి, జిల్ల స్థాయి పంచాయితి అధ్యక్ష పదవులలో షెడ్యూల్డు కులముల, తెగలు, మహిళలకు కేటియించవలసిన సీట్లను శాసనసభ నిర్ధారించవలెను.

అయితే, ఆ విధముగా షెడ్యూల్డు తెగలు, కులముల వారికి కేటాయించవలసిన సీట్లు సదరు గ్రామ పంచాయితీ, మాధ్యమిక పంచాయితి, జిల్లా పంచాయితీలలో వారి జనాభాకు, రాష్ట్రంలో వారి జనాభాకు తగిన నిష్పత్తిలో ఉండవలెను.

అదే సందర్భములో సదరు మొత్తం అధ్యక్ష స్థానాలలో కనీసము 1/3వంతు మహిళలకు తప్పనిసరిగా కేటాయించి తీరవలెను. (గ్రామ పంచాయితి, మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్ స్థాయిలన్నింటిలో)

ఈ క్లాజు క్రింద మహిళలు, షెడ్యూల్డు తెగలు, కులముల వారికి స్థానాలు కేటాయింపు రొటేషన్ పద్ధతిపై జరగవలెను.

5) ఈ అధికరణములోని క్లాజు (1), (2) క్రింద జరుగు రిజర్వేషన్లు, క్లాజు (4) క్రింద వివిధ పంచాయితీల

అధ్యక్షులకు గల రిజర్వేషన్లు (స్త్రీల రిజర్వేషన్లు మినహాయించి) కూడా 334వ అధికరణములో నిర్దేశించినంతకాలం కొనసాగుతాయి.

6) ఈ విభాగములో ఏమి పేర్కొనబడినప్పటికీ, వెనుకబడిన తరగతులవారికి పంచాయితీలోను, గ్రామ పంచాయితీ అధ్యక్షుల, మండల పరిషత్, జిల్లా పరిషత్ అధ్యక్షుల విషయంలోను కొన్ని స్థానాలను శాసన సభ రిజర్వు చేయవచ్చును.

**అధికరణం : 243-ఇ : పంచాయితీల కాల పరిమితి :**

1) ప్రథమ సమావేశం ప్రారంభమైన తేదీ నుండి పంచాయితీ కాలపరిమితి 5 సంవత్సరములు. అయితే, మరేదయినా శాసనము క్రింద కాలపరిమితి ముగియకముందే పంచాయితీ రద్దు కాబడినట్లయితే ఈ సబ్ రూలు వర్తించదు.

2) ఏదైనా చట్ట సవరణ ద్వారా పంచాయితీ రద్దుకు అవకాశం ఉన్నప్పుడు, 5 సంవత్సరముల కాలపరిమతి ముగియు వరకు ఆ సవరణ అమలులోనికి రాదు.

3) (ఎ) క్లాజు (1) ఉదహరింపబడిన 5 సంవత్సరముల కాలపరిమతి ముగియుటకు పూర్వమే ఎన్నికలు జరిగి నూతన పంచాయితీ తప్పని సరిగా ఏర్పాటు కావలెను. (Elections shall be completed)

బి) ఒకవేళ పంచాయితీ రద్దు కాబడినట్లయితే, రద్దుకాబడిన ఆరు మాసముల లోపల నూతన పంచాయితీ ఎన్నికలు పూర్తి అయి తీరవలెను.

అయితే, పంచాయితీ కాలపరిమితి ముగియుటకు ఆరు మాసములకన్న తక్కువ వ్యవధి ఉన్నప్పుడు ఒక పంచాయితీ రద్దుకాబడినట్లయితే, ఆ పంచాయితీ కొరకు ప్రత్యేకముగా ఎన్నిక జరుపనవసరము లేదు.

4) 5 సంవత్సరముల కాలపరిమితి ముగియుటకు ముందే ఒక పంచాయితీ రద్దుకాబడిన, నూతన పంచాయితీ ఏర్పడినప్పుడు, అయిదు సంవత్సరముల కాలపరిమితిలో మిగిలియున్న వ్యవధి వరకు మాత్రమే ఆ నూతన పంచాయితీ కొనసాగుతుంది.

**అధికరణం : 243-ఎఫ్ : సభ్యత్వానికి అనర్హత :**

1) ఈ క్రింది అనర్హతలున్న వ్యక్తికి పంచాయితీ సభ్యునిగా పోటీచేసే హక్కుగాని, పంచాయితీ సభ్యునిగా కొనసాగే అర్హత గాని ఉండదు.

ఎ) ఏదైనా చట్టముక్రింద శాసనసభ ఎన్నికలకు సంబంధించి అనర్హులుగా ప్రకటింపబడిన వ్యక్తులు.

అయితే, 25 సంవత్సరాలు పూర్తి కాలేదనే కారణముపై ఒక వ్యక్తిని అనర్హుడిగా ప్రకటించరాదు. ఆ వ్యక్తికి 21 సంవత్సరాలు నిండి ఉంటే చాలు.

2) శాసనసభ రూపొందించే శాసనము క్రింద పంచాయితీకి ఎన్నికలకు సంబంధించి అనర్హులుగా ప్రకటింపబడిన వ్యక్తులు.

3) ఒక పంచాయితీ సభ్యుడు ఉపనిబంధన (1) క్రింద ఆ పదవిలో కొనసాగుటకు అర్హుడా, కాదా అన్న

అంశం వివాదగ్రస్థమైనప్పుడు, ఆ అంశమును శాసనసభ ఏర్పరచే అథారిటీ నిర్ణయానికి పంపవలెను.

**అధికరణం : 243-జి : పంచాయితీల అధికారములు, హక్కులు, బాధ్యతలు :**

రాజ్యాంగ పరిధికి లోబడి పంచాయితీల అధికారములు, హక్కులను నిర్ధారిస్తూ రాష్ట్ర ప్రభుత్వములు ప్రత్యేక శాసనములను రూపొందించవలెను. స్థానిక స్వపరిపాలనా సంస్థలుగా పంచాయితీలు మనుగడ సాగించుటకు అవసరమైన అధికారములను వాటికి రాష్ట్ర ప్రభుత్వములు సంక్రమింపచేయవలెను. అయితే, ఆ క్రమంలో ఈ క్రింది అంశములకు సంబంధించి కొన్ని షరతులను విధించవచ్చు. అవి ఏమనగా :-

ఎ) ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయానికి సంబంధించిన పథకములను రూపొందించుట.

బి) 11వ షెడ్యూలు ద్వారా పంచాయితీలకు సక్రమింపచేయబడిన అంశములతో సహా, పంచాయితీలకు అప్పగించబడిన ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయానికి సంబంధించిన పథకములను అమలు చేయుట.

**అధికరణం : 243-హెచ్ : పన్నులు, నిధులు :**

ఎ) కొన్ని అంశములకు సంబంధించి పన్నులు విధించి వసూలుచేయు అధికారమును పంచాయితీలకు శాసనసభ సంక్రమింపచేయవచ్చు.

బి) రాష్ట్ర ప్రభుత్వము వసూలు చేసిన కొన్ని పన్నులను పంచాయితీలకు జమ చేయవచ్చును.

సి) రాష్ట్ర ప్రభుత్వ సంచిత నిధినుండి కొంత భాగమును గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపములో పంచాయితీలకు ఇవ్వవచ్చు.

డి) పంచాయితీలకు సంబంధించిన నిధులను జమచేయటానికి, ఆ సొమ్మును ఖర్చుచేయటానికి ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయవచ్చును.

**అధికరణం : 243-ఐ : పంచాయితీల ఆర్థిక స్థితి సమీక్షకై ఆర్థిక కమిషన్ :**

1) 73వ రాజ్యాంగ సవరణ, (1992) అమలులోనికి వచ్చిన సంవత్సరము లోపల ఒకసారి, ఆ తర్వాత ప్రతి ఐదు సంవత్సరముల కొకసారి రాష్ట్ర గవర్నర్లు ఆయా రాష్ట్ర పంచాయితీలకు సంబంధించి ఆర్థిక సంఘమును ఏర్పాటు చేయవలెను. పంచాయితీల ఆర్థిక పరిస్థితిని ఆ సంఘము సమీక్షించవలెను. ఈ క్రింది అంశములపై గవర్నర్‌కు తగు సలహాలు ఇవ్వవలెను. అవి ఏవనగా –

ఎ) (i) రాష్ట్ర ప్రభుత్వము వసూలు చేసిన పన్నులు, ఫీజులు, ఇతర సుంకముల ద్వారా వసూలయిన నికర మొత్తమును రాష్ట్రమునకు, పంచాయితీలకు మధ్య పంపకము చేయుటకు దృష్టిలో ఉంచుకొనవలసిన సూత్రములు.

(ii) పంచాయితీలు వసూలు చేసుకొనుటకు అధికారమున్న పన్నులు, డ్యూటీలు, సుంకముల నిర్ధారణ.

(iii) రాష్ట్ర ప్రభుత్వ సంచిత నిధి నుండి పంచాయితీలకు నిధులను విడుదల చేయుటకు సంబంధించిన మార్గ దర్శక సూత్రములు.

బి) పంచాయితీ ఆర్థిక పరిస్థితి మెరుగు పరచుటకు తీసుకొనవలసిన చర్యలు.

సి) పంచాయితీల ఆర్థిక పరిపుష్టికి సంబంధించి గవర్నర్‌చే సూచించబడిన అంశములపై తగిన సలహాలను ఇచ్చుట.

2) ఆర్థిక సంఘము యొక్క నిర్మాణము, సంఘ సభ్యుల నియామకము, వారి అర్హతలు మొదలయిన వాటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వము శాసనము చేయవచ్చును.

3) తమ పని విధానమునకు సంబంధించిన నియమములను కమీషన్ రూపొందించుకుంటుంది. కమీషన్ విధుల నిర్వహణకు అవసరమైన అధికారాలను శాసన సభ చట్ట పూర్వకముగా సక్రమింపచేస్తుంది.

4) కమీషన్ యొక్క సూచనలు, వాటిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలతో కూడిన రిపోర్టును గవర్నర్ శాసనసభకు సమర్పించవలెను.

**అధికరణం : 243-జె : ఆడిటింగ్ :**

పంచాయితీల ఖర్చులను రికార్డు చేయుట, వాటి ఆడిటింగ్‌కు సంబంధించి తగిన శాసనమును శాసనసభ చేయవలెను.

**అధికరణం : 243-కె : పంచాయితీ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం బాధ్యత :**

1) పంచాయితీలకు చెందిన ఓటర్ల జాబితాను తయారుచేయుట, ఎన్నికల నిర్వహణ, నియంత్రణ, పర్యవేక్షణ మొదలయిన అధికారములను రాష్ట్ర ఎన్నికల సంఘం కలిగి ఉంటుంది. ఆ ఎన్నికల సంఘానికి కమీషనర్‌ను గవర్నరు నియమిస్తారు.

2) రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ యొక్క కాలపరిమితి, ఉద్యోగ నిబంధనలను గవర్నర్ నిర్ధారిస్తారు.

హైకోర్టు న్యాయమూర్తులను తొలగించుటకు ఎటువంటి కారణములుంటాయో, ఏ విధముగా తొలగించబడతారో, అవే కారణములపై, అదే విధముగా రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌ను తొలగించవచ్చు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ యొక్క ఉద్యోగ నిబంధనలు గతములో ఆయన పనిచేసిన శాఖలో గల ఉద్యోగ నిబంధనలకన్నా తక్కువగా ఉండరాదు.

3) ఓటర్ల జాబితాను తయారుచేయుటకు, ఎన్నికల నిర్వహణ, పర్యవేక్షణకు అవసరమైన ఉద్యోగులను కమీషన్ కోరిన విధముగా సమకూర్చుట గవర్నర్ బాధ్యత.

4) ఈ రాజ్యాంగ నిబంధనలకు లోబడి, పంచాయితీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర శాసనసభ తగిన చట్టములను చేయవచ్చును.

**అధికరణం : 243-ఎల్ : కేంద్రపాలిత ప్రాంతములకు ఈ విభాగము అన్వయించుట :**

ఈ విభాగములోని నిబంధనలు కేంద్రపాలిత ప్రాంతములకు కూడా వర్తిస్తాయి. ఆ క్రమంలో రాష్ట్ర గవర్నరు అనే పదాన్ని కేంద్రపాలిత ప్రాంత పరిపాలకుడు అని అన్వయించుకోవాలి. శాసనసభ, రాష్ట్ర శాసనసభ అనే పదాలకు కేంద్రపాలిత ప్రాంత శాసనసభ అని అన్వయించుకోవాలి (శాసనసభలను కలిగియున్న కేంద్రపాలిత ప్రాంతములకు సంబంధించి).

అయితే, ఈ విభాగాన్ని ఏదైనా కేంద్రపాలిత ప్రాంతం లేక ఆ ప్రాంతములో కొంత భాగానికి వర్తింపచేయుటలో కొన్ని సవరణలను చేస్తూ లేక మినహాయింపునిస్తూ రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీచేయవచ్చు.

**అధికరణం : 243-యం : ఈ విభాగము వర్తించని ప్రాంతములు :**

1) 244వ అధికరణములోని క్లాజు (1), క్లాజు (2)లో ఉదహరింపబడిన షెడ్యూల్డు ప్రాంతములు మరియు ఆదివాసీ ప్రాంతములకు (tribal areas) ఈ విభాగము వర్తించదు.

2) ఈ క్రింది ప్రాంతములకు కూడా ఈ విభాగము వర్తించదు. అవి ఏమనగా –

ఎ) నాగాలాండ్, మిజోరాం, మేఘాలయ రాష్ట్రములు.

బి) మణిపూర్ రాష్ట్రములోని కొండప్రదేశము. ఆ ప్రదేశమునకు ప్రత్యేక జిల్లా కౌన్సిల్ ఉన్నది.

3) (ఎ) పశ్చిమ బెంగాల్ రాష్ట్రములోని డార్జిలింగ్ జిల్లాలోని కొండ ప్రాంతములకు ఈ భాగములోని జిల్లా పంచాయితీలకు చెందిన నిబంధనలు వర్తించవు. ఆ ప్రదేశమునకు ప్రత్యేక డార్జిలింగ్ గూర్ఖాహిల్ కౌన్సిల్ ఉన్నది.

బి) ఈ విభాగములోని నిబంధనలు డార్జిలింగ్ హిల్‌కౌన్సిల్ అధికారములను గాని విధులను గాని ప్రభావితం చేయవు.

4) ఈ రాజ్యాంగములో ఏమి పేర్కొనబడినప్పటికీ.

ఎ) క్లాజు (2)లోని సబ్‌క్లాజు (ఎ)లో ఉదహరింపబడిన ఏదైనా రాష్ట్రము ఈ విభాగములోని నిబంధనలను క్లాజు (1)లో ఉదహరింబడిన ప్రాంతములన మినహాయించి మిగిలిన రాష్ట్రమునకు వర్తింపచేసుకొవచ్చును. ఇందుకు సంబంధించిన తీర్మానమును శాసనసభలో ప్రవేశపెట్టుటకు మొత్తం శాసనసభ్యులలో మెజారిటీ సభ్యుల ఆమోదము కావలెను. అంతేగాక, సభకు హాజరైన సభ్యులలో మూడింట రెండు వంతుల మంది ఆ తీర్మానమును ఆమోదించవలెను.

బి) క్లాజు (1)లో ఉదహరింపబడిన షెడ్యూల్డు ఏరియాలో మరియు ఆదివాసీ ప్రాంతములకు కూడా ఈ విభాగమును వర్తింపచేయు అధికారము పార్లమెంటుకు కలదు. అయితే, ఆక్రమంలో ఈ విభాగమునకు అసరమైన మార్పులు, చేర్పులను చేయవచ్చును. ఇందుకు సంబంధించి పార్లమెంటు ఆమోదించు శాసనము 368 అధికరణం పరిధిలో రాజ్యాంగ సవరణగా పరిగణింపబడదు.

**అధికరణం : 243-యన్ : పూర్వ శాసనముల కొనసాగింపు :**

ఈ విభాగములో ఏమి పేర్కొనబడినప్పటికీ, ఈ రాజ్యాంగ సవరణ అమలులోనికి రాకపూర్వమే అమలులోవున్న పంచాయితీలకు సంబంధించిన శాసనములు ఈ విభాగములోని నిబంధనలకు విరుద్ధముగా ఉండి ఉండవచ్చును. అయినప్పటికి ఈ రాజ్యాంగ సవరణ అమలులోనికి వచ్చిన ఒక సంవత్సరము కాలము వరకు మాత్రమే అవి అమలులో ఉంటాయి. (లేక) ఆ శాసనములను రాష్ట్ర శాసనసభగాని, లేక మరేదైనా అర్హత గల అథారిటీగాని సవరించువరకు లేక రద్దు చేయువరకు కొనసాగుతాయి. (పైన ఉదహరించిన సంవత్సర కాలం వరకు)

అయినప్పటికీ, ఈ రాజ్యాంగసవరణ అమలులోనికి వచ్చునాటికి పంచాయితీలు ఏర్పడినట్లయితే, వాటి కాలపరిమతి ముగియువరకు అవి కొనసాగుతాయి. అయితే, ఈ లోపుగానే ఆ రాష్ట్ర శాసనసభ సదరు పంచాయితీలను రద్దు చేయవచ్చును.

**అధికరణం : 243-ఓ : న్యాయస్థానముల జోక్యముపై పరిమితులు :**

ఈ రాజ్యాంగములో ఏమి పేర్కొనబడినప్పటికీ,

ఎ) 243-కె అధికరణము క్రింద నియోజక వర్గాల ఏర్పాటు, నియోజక వర్గాలలో సీట్ల కేటాయింపుకు సంబంధించిన శాసనముల ఔచిత్యాన్ని న్యాయస్థానములలో ప్రశ్నించరాదు.

బి) పంచాయితీ ఎన్నికలను ప్రశ్నిస్తూ ఎటువంటి దావాను న్యాయస్థానములో దాఖలు చేయరాదు. అయితే, ఎన్నికల వివాదముల విచారణ నిమిత్తము శాసనసభచే ప్రత్యేకంగా ఏర్పాటు కాబడే అథారిటీ ముందు పిటీషన్‌కు దాఖలు చేసుకొనవచ్చు.

## పంచాయితీ రాజ్ సంస్థలకు రాజ్యాంగంలోని 11వ షెడ్యూలు ప్రకారం క్రింది 29 రకాల కార్యక్రమాలను కేటాయించాలి

1. వ్యవసాయం - వ్యవసాయవిస్తరణ
2. భూమి అభివృద్ధి - భూసంస్కరణల అమలు, భూముల ఏకీకరణ, భూసార రక్షణ.
3. చిన్న తరహా నీటి పారుదల, నీటి నిర్వహణ, నీటి వాలు అభివృద్ధి.
4. పశుసంవర్ధన, పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ
5. మత్స్య పరిశ్రమ,
6. సామాజిక అడవులు, చేలల్లో చెట్లు పెంచుట.
7. చిల్లర అటవీ ఉత్పత్తులు
8. లఘు పరిశ్రమలు, ఆహార పదార్థాలను శుభ్రపరచుట.
9. ఖాదీ మరియు గ్రామీణ కుటీర పరిశ్రములు
10. గ్రామీణ గృహనిర్మాణం
11. మంచినీటి సరఫరా
12. ఇంధనము - పశు గ్రాసము
13. రోడ్లు, కల్వర్టులు, వంతెనలు, కాల్వలు, జలమార్గాలు మరియు ఇతర కమ్యూనికేషన్ విధానాలు.
14. గ్రామీణ విద్యుద్ధీకరణ - పంపిణీ
15. సంప్రదాయేతర ఇంధన వనరులు
16. దారిద్ర్య నిర్మూలనా కార్యక్రమాలు
17. విద్య - ప్రాథమిక, సెకండరీ పాఠశాలలతో సహా
18. సాంకేతిక శిక్షణ - వృత్తి పరమైన విద్య

19. వయోజన విద్య – అనియత విద్య
20. గ్రంథాలయాలు
21. సాంస్కృతిక కార్యక్రమాలు
22. మార్కెట్లు – సేవలు
23. ఆసుపత్రులు – ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, డెస్పెన్సరీలతో సహా ఆరోగ్యం, పారిశుద్ధ్యం
24. కుటుంబ సంక్షేమం
25. మహిళా – శిశు అభ్యుదయం
26. సాంఘిక సంక్షేమం
27. బలహీన వర్గాల సంక్షేమం – ముఖ్యంగా షెడ్యూలు కులాలు, తెగల సంక్షేమంతో సహా
28. ప్రజా పంపిణీ వ్యవస్థ
29. సామాజిక ఆస్తుల నిర్వహణ

# అనుబంధం - 2

## గిరిజన ప్రాంతాలలో పంచాయితీ విస్తరణ చట్టం - 1998

1994 పంచాయితీ రాజ్ చట్టం రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలకు వర్తించదని ఒక కేసును విచారణ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మార్చి 23, 1995లో తీర్పుచెప్పింది. దీని పర్యవసానంగా 73వ రాజ్యాంగ సవరణ చట్టంలో 243 యం. ప్రకారంగా ప్రత్యేక చట్టం తీసుకొని వచ్చుటకు తగు సూచనలు యిచ్చుటకు గానూ శ్రీ బి.యస్. భురియా అధ్యక్షతన పార్లమెంట్ సభ్యులతోనూ, నిపుణలతోనూ జూన్ 10, 1994 ఒక కమిటీ నియమించబడింది.

ఈ కమిటీ నివేదిక ఆధారంగా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టడం డిశంబర్ 19, 1996లో అది ఆమోదం పొందటం, డిశంబర్ 24, 1996న రాష్ట్రపతి ఆమోద ముద్రతో చట్టంగా రూపొందటం జరిగింది. దీనినే పంచాయతీరాజ్ చట్టాన్ని ట్రైబల్ ప్రాంతాలకు విస్తరింప చేసిన చట్టంగా (యాక్టు నెం. 40) అమలులోకి వచ్చింది. ఈ చట్టము 8 రాష్ట్రాలలోని షెడ్యూల్డ్ ప్రాంతాలలో అమలు అవుతుంది.

### చట్టంలోని ముఖ్యాంశములు

**గ్రామ నిర్వచనము :**

షెడ్యూల్డు ప్రాంతములోని ఆచార, సంప్రదాయాలను పాటిస్తున్న సమాజం నివసించే ఆవాస ప్రాంతము లేదా ఆవాస ప్రాంతముల సముదాయము లేదా శివారు ప్రాంతముల గ్రామము అనవచ్చు.

**గ్రామ సభ :**

- షెడ్యూల్డు ప్రాంతములో గ్రామ సభ అనగా గ్రామములోని ప్రజల సంప్రదాయములను, ఆచారములను, వారి సాంస్కృతిక విలక్షణతను, సామాజిక వనరులన కాపాడుటకు, సంరక్షించుటకు వారి ఆచారములను అనుసరించి వివాదములను పరిష్కరించుటకు సమర్థత కల్గియుండునది.
- గ్రామ స్థాయిలో సామాజిక ఆర్థికాభివృద్ధి కొరకు ప్రణాళికలు, కార్యక్రమములు, పథకములను చేపేట్టే అమలు పరుచుటకు ముందు అట్టి ప్రణాళికలు, కార్యక్రమములను, పథకములను ప్రతి గ్రామ సభ ఆమోదించవలెను.
- ప్రతి గ్రామ సభ దారిద్ర్య నిర్మూలన మరియు తదితర కార్యక్రమముల యందు లబ్దిదారులను గుర్తించు లేదా ఎంపిక చేయు బాధ్యత వహించవలెను.
- ప్రతి గ్రామ సభ తాను ఆమోదించిన ప్రణాళికలు, కార్యక్రమమలు ప్రాజెక్టుకుల కొరకు నిధుల వినియోగము గురించిన ధృవపత్రము పంచాయితీకి సమర్పించవలెను.

**గ్రామ పంచాయితీ ఏర్పాటు :** షెడ్యూలు ఏరియాలో గ్రామపంచాయతీ ఏర్పాటు.

- జనాభా ప్రాతిపదికన వివిధ సామాజిక వర్గాలకు కేటాయించే సీట్లు ఉండాలి. కాని ఏ పంచాయితీ లోనైనా కనీసం 50% షెడ్యూల్డు తెగలకు చెందాలి.

- షెడ్యూల్డు ప్రాంతములో అన్ని గ్రామ పంచాయితీలకు షెడ్యూల్డు తెగల వారే సర్పంచులుగా ఉండాలి.
- మండల పరిషత్, జిల్లా పరిషత్ మొదలయిన వాటిలో ప్రాతినిధ్యము వరకూ రాష్ట్ర ప్రభుత్వానికి నామినేట్ చేసే హక్కు ఉండాలి.

**గ్రామ సభ అధికారాలు :**

- గ్రామ పంచాయితీలో అమలు చేయటకు తయారు చేయబడిన సామాజిక అభివృద్ధి ప్రణాళికలు ఆమోదించే అధికారం గ్రామ సభకు ఉంది.
- దారిద్ర్య రేఖ దిగువున ఉన్నవారిని గుర్తించే అధికారం గ్రామ సభకు ఉంది.
- గ్రామంలో ఖర్చుపెట్టే ప్రతి దానికి ధృవపత్రము ఇచ్చే పరిస్థితి ఉంది.

**గ్రామ సభకు సంప్రదించవలసిన అంశములు :**

భూసేకరణ జరిగే సందర్భంలో మరియు పునరావసము కల్పించే సందర్భములో గ్రామసభను తప్పక సంప్రదించాలి.

**గ్రామ సభ సిఫారసు చేసే అంశములు :**

- చిన్న తరహా ఖనిజాలు, త్రవ్వకాలు మరియు లీజ్ కొరకు గ్రామ సభ సిఫారసు అవసరం.

పై అంశాలు పోగా రాజ్యాంగ సవరణ చట్టంలో సూచింపబడిన క్రింది అంశాలపై రాష్ట్రాలు తాను చేసిన చట్టాల ద్వారా స్వయం ప్రాతిపదికన నిర్వర్తించుటకు గ్రామ పంచాయితీలకు విధులు బదలాయించవలెను.

- గ్రామీణ ప్రాంతాలలో మద్యనిషేదం, మత్తుపానీయాలు, మద్యపాన అమ్మకాలపై ఆంక్షలను విధించే అధికారము.
- చిన్న తరహా అటవీ ఉత్పత్తులపై యాజమాన్యము, ఆధిపత్యము.
- అనుసూచిత ప్రాంతములో భూమి అన్యాక్రాంతము కాకుండా చూచుట, అన్యాక్రాంతమైన భూమిని తిరిగి ఇప్పించుట.
- గ్రామ సంతల నిర్వహణ అధికారం.
- షెడ్యూల్డు తెగలకు చెందిన వ్యక్తులకు ఇచ్చే రుణాలపై నియంత్రణ.
- సంస్థలు, వాటిని నిర్వహించే అధికారులపై నియంత్రణ.
- స్థానిక వనరులు – ప్రణాళికలు రూపొందించడం.

**ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ (సవరణ) చట్టము (1998లోని 7వ చట్టం) ప్రకారం పంచాయతీల అధికారాలు**

చట్టము నెం. 7 ద్వారా అనుసూచిత (షెడ్యూల్డు) ప్రాంతాలలో ఉన్న గ్రామ పంచాయితీలు, మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్‌లకు సంక్రమించిన అధికారాలు.

- ప్రాజెక్టుల అభివృద్ధి కొరకు భూసేకరణ
- చిన్న తరహా ఖనిజముల త్రవ్వకమునకు లైసెన్సు / లీజు.
- వేలము ద్వారా చిన్న తరహా ఖనిజాలు, త్రవ్వకాలకు రాయితీల మంజూరు.
- చిన్న నీటి వనరుల ప్రణాళిక, నిర్వహణ.
- మత్తు పదార్థముల అమ్మకము మరియు వినియోగము నిషేధించుట లేదా క్రమ బద్ధీకరించుట లేదా పరిమితము చేయుట.
- చిన్న తరహా అటవీ ఉత్పత్తులపై యాజమాన్య హక్కు.
- అనుసూచిత ప్రాంతమందలి భూముల అన్యాక్రాంతము నివారించుట మరియు చట్ట విరుద్ధంగా అన్యాక్రాంతము కాబడిన భూములను తిరిగి అప్పగించుట.
- గ్రామ సంతలు (మార్కెట్) నిర్వహణ.
- అప్పులు ఇచ్చుటపై నియంత్రణ.

# అనుబంధం - 3

## రిజిష్టర్ల నమూనాలు

### 1. నగదు (క్యాష్) పుస్తకము

నగదు లేనిదే ఏ కార్యక్రమము లేదు. ఏ కార్యాలయమూ నడవదు. ప్రతి మండల పరిషత్తు కార్యాలయంలోనూ దానికి వచ్చు రాబడులు మరియు వ్యయాలను తెలియపర్చు నగదు పుస్తకమును, ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతుల ననుసరించి నిర్వహించబడుతుంది.

1. నగదు పుస్తకమునకు రాబడులు ఒకవైపు, చెల్లింపులు, ఖర్చులు ఒకవైపు ప్రతిరోజు వ్రాయాలి.
2. సిబ్బంది జీతముల చెల్లింపు బిల్లుల నుండి రికవరీ చేసిన అడ్వాన్సులు, క్వార్టర్ల అద్దెలు మొదలైనవన్నీ నగదు పుస్తకంలో రాబడులు మరియు చెల్లింపులు, రెండు ప్రక్కలా చూపాలి.
3. చలాను ద్వారా మండల పరిషత్ నిధులకు ట్రెజరీలో జతచేయు నగదును, నగదు పుస్తకంలో, రాబడుల వైపు, కట్టిన వారి పేరు, నగదును ఎందుకొరకు ఏ తేదీన చెల్లించనదీ మొదలగు పూర్తి వివరాలతో నమోదు చేయాలి. అవసరమైన పూర్తి వివరాలు ట్రజరీ అధికారి నుండి సేకరించాలి.
4. ప్రతి నెలాఖరున నగదు పుస్తకంలో పద్దులను ముగింపు చేసి, ముగింపు నిల్వలను ఖరారు చేయాలి. ఆ నగదు పుస్తక నిల్వలను ట్రజరీ పాస్ పుస్తకంలోని అంకెలతో సరిచూచి యంపిడిఓ గారు సంతకం చేయాలి. ఒక నెలాఖరు యొక్క ముగింపు నిల్వ మరుసటి నెల ప్రారంభ నిల్వ అగును.
5. ట్రెజరరీ కన్సీలియేషన్‌లో తేడాలున్నచో, వాటి వివరాలు ట్రెజరీ నుండి సేకరించి, సరిచూచుకొను వరకూ వదలకూడదు.
6. నగదు పుస్తకంలోని మాసాంతపు నిల్వ/సంవత్సరాంతపు నిల్వలను, మాసాంతపు, సంవత్సరాంతపు నిల్వ అకౌంట్లతో సరిచూచుకోవాలి.

# 2. 200 - 200 సంవత్సరపు అగంతక రాబడుల డిమాండు రిజిష్టరు

ఈ రిజిష్టరును మండల పరిషత్తుకు వివిధ రకాలైన అనేక పద్దుల ద్వారా వచ్చురాబడులను కనిపెట్టి చూచుటకు నిర్వహించబడును. మండల పరిషత్తు స్వంత రాబడి వనరులైన సిబ్బంది నివాస గృహముల అద్దె, ఇతరత్రా ఏవైనా భవనాల అద్దె, రేవుల నుండి, సంతల నుండి ఫీజులు, లీజుల ద్వారా వచ్చు సొమ్ములు మొదలైనవి, స్టాంపు డ్యూటీల పై వచ్చు సర్చార్జి, వినోదపు పన్ను, సీనరేజ్ ఫీజులు మొదలైన అస్సైను చేయబడిన రాబడులు కూడా ఈ రిజిష్టరులో రికార్డు చేయాలి.

వివిధ పద్దుల ద్వారా మండల పరిషత్తుకు రావలసిన సొమ్ములను, ఈ రిజిష్టరు సక్రమంగా నిర్వహించుట ద్వారా, రాబట్టుకోవచ్చును.

1. గత సంవత్సరాలకు సంబంధించి రావలసియున్న బకాయిలను, ముందుకు తీసుకొని వచ్చి కొత్త ఎంట్రీలుగ తరువాతి సంవత్సరపు రిజిష్టరులోని 1 నుండి 6 గడులలోకి తేవాలి.



2. పాత బకాయిలపై అపరాధ రుసుము వసూలు చేస్తే అది చెల్లించబడిన కిస్తీ సొమ్ము దిగువన ఎర్ర సిరాతో నమోదు చేయాలి. 'పి' అని వ్రాయాలి.

| క్రమ సం. | వివరములు | ఎవరు చెల్లించాలి రూ॥ | డిపాజిట్టు చెల్లించబడినదా రూ॥ | చెల్లించవలసిన మొత్తము రూ॥ | చెల్లించవలసిన కిస్తీ మొత్తము రూ॥ | చెల్లించవలసిన తేది | నెలలో వసూళ్లు | | | | | | | | | | | | | మొత్తం సొమ్ము | | సంవత్సరాంతపు నిల్వసొమ్ము రూ॥ | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | ఏప్రిల్ | | మే | జూన్ | జూలై | ఆగస్టు | సెప్టెంబర్ | అక్టోబర్ | నవంబర్ | డిశంబర్ | జనవరి | ఫిబ్రవరి | మార్చి | అసలు వసూలు రూ॥ | అపరాద రుసుము వసూలు రూ॥ | | |
| | | | | | | | చెల్లించిన సొమ్ము రూ॥ | జమ అయిన తేది | | | | | | | | | | | | | | | |
| | | | | | | | | | | | | | | | | | | | | | | | |

## 3. గ్రాంటుల రిజిష్టరు

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుండి వచ్చు అన్ని గ్రాంటులను వివరంగా, పద్దువారీగా ఏ పనికోసం ఉద్దేశించి గ్రాంటు ఇవ్వబడినవో ఆ పనికోసమే ఆ సొమ్మును వినియోగించుకొన్న విధానాన్ని, ఎంత కాల వ్యవధిలో ఆ సొమ్ము ఖర్చుచేసుకోవచ్చునో మొదలైనవన్నీ ఈ రిజిస్టరు ద్వారా చూచుకొనుటకు ఉపకరిస్తుంది.

### గ్రాంటుల రిజిష్టరు

**ఈ రిజిష్టరును 5 సంవత్సరాల వరకు నిర్వహించాలి**

**వివిధ రకాలైన గ్రాంటులకు వేరువేరు పేజీలు కేటాయించాలి.**

| వరుస క్రమ సంఖ్య | వివరములు | ఎవరి నుండి వచ్చినది | రిఫరెన్సు మరియు తేదీ | మంజూరుకాబడిన సొమ్ము మొత్తము | జమకాబడిన సొమ్ము మొత్తము | జమకాబడిన సంఖ్య & తేది | మొత్తం వచ్చిన సొమ్ము | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| | | | | | | | | |

## 4. ప్రయాణ భత్యముల బిల్లుల రిజిష్టరు

కార్యాలయ పనిమీద మండల పరిధి దాటి ప్రయాణాలు చేసే సిబ్బంది అందరికి ప్రయాణ భత్యములు చెల్లిస్తారు. ఫిక్సెడ్ ప్రయాణ భత్యము పొందువారికి, నిర్ణీత ప్రయాణ భత్యం తగ్గించుకొని, మిగతా సొమ్మును చెల్లిస్తారు. ప్రయాణ భత్యముల చెల్లింపు రూల్సు 1966 ప్రకారము, బడ్జెట్టు ప్రొవిజనుకు లోబడి మాత్రమే ప్రయాణ భత్యములు చెల్లిస్తారు.

### సిబ్బంది ప్రయాణ భత్యముల రిజిష్టరు

(జి.ఓ.యం.యస్.నెం. 381, పం.రా.(అకౌంట్సు – 4) తేది 10.5.67)

| పేరు హోదా | 1. మూలవేతనం 2. ముఖ్యస్థానం | తేదీ గంటలలో ప్రయాణ సమయం మకాం చేసిన వివరాలు | | మార్గము | | ప్రయాణ ఆవశ్యకత | ఏ విధంగా ప్రయాణం చేశారు రోడ్డా, పడవ, స్టీమరు లేదా రైలు ఏ తరగతి లేదా ప్రభుత్వ వాహనం |
|---|---|---|---|---|---|---|---|
| | | నుండి | వరకు | నుండి | వరకు | | |

**కొనసాగింపు :**

| పయనించిన దూరం కిలోమీటర్లు | పయనించిన కి.మీ. దూరం రోడ్డు మార్గాన్నా, పడవా అయిన ఖర్చు | | దినసరి భత్యం | | | రైలు & స్టీమరు ఛార్జీలు | | | రోడ్డు, జల మార్గాల ద్వారా ప్రయాణము/ప్రభుత్వ ట్రాన్సుపోర్టు | | ప్రతి లైను యొక్క కూడిక మొత్తము | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | ఎంత రేటు | మొత్తం సొమ్ము | ఎన్ని రోజులు | రేటు | సొమ్ము మొత్తం | తరగతి ఛార్జీలు | సొమ్ము మొత్తం | | ఒక్కొక్క ఛార్జి పబ్లిక్ ట్రాన్సుపోర్టు అతి తక్కువ ఛార్జి | 3వ వంతు దినసరి అలవెన్సు | | |
| | | | | | | | | | | | | |

## 5. శాశ్వత అడ్వాన్సుల రిజిష్టరు

ముందుగా ఊహించని, అనుకోకుండా చేయు అత్యవసర ఖర్చుల నిమిత్తం, ప్రతి చిన్న దానికి చెక్కు వ్రాయకుండా ఉండుటకు గాను యం.పి.డి.ఓ. రెండు వందల రూపాయల వరకు ఎల్లప్పుడు తన వద్ద ఉంచుకొను దానిని శాశ్వత అడ్వాన్సు అంటారు. ఈ శాశ్వత అడ్వాన్సు మొత్తం నుండి చెల్లించు వివరాల నమోదుకు ఈ రిజిష్టరును నిర్వహిస్తారు. అందలి నిల్వ ఖర్చుకాగానే, ఆ మొత్తాన్ని మరలా సబ్ వోచరు జత పర్చి భర్తీ చేస్తారు. ఈ అడ్వాన్సును యం.పి.డి.ఓ.కు మండల పరిషత్తు మంజూరు చేస్తుంది.

### శాశ్వత అడ్వాన్సుల రిజిష్టరు

| మంజూరీ ఉత్తర్వులు | ఏ కార్యాలయ అధికారికి మంజూరు చేయబడినది | ఎంత సొమ్ము | ఏ తేదీని డ్రా చేశారు | తిరిగి చెల్లించిన తేదీ | 200 - 200 | | 200 - 200 | | 200 - 200 | | 200 - 200 | | 200 - 200 | | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | సొమ్ము మొత్తం | సొమ్ము ముట్టినట్లు సంతకము తేదీ | సొమ్ము మొత్తం | సొమ్ము ముట్టినట్లు సంతకము తేదీ | సొమ్ము మొత్తం | సొమ్ము ముట్టినట్లు సంతకము తేదీ | సొమ్ము మొత్తం | సొమ్ము ముట్టినట్లు సంతకము తేదీ | సొమ్ము మొత్తం | సొమ్ము ముట్టినట్లు సంతకము తేదీ | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |

## 6. పెట్టీ నగదు (కేష్) పుస్తకము

సెల్ఫ్ చెక్కు ద్వారా జీతములు మొదలైన చెల్లింపులు చేయుట కొరకు సొమ్మును ట్రెజరీ/బ్యాంకు నుండి తీసిన తర్వాత చెల్లింపులు పోగా, మిగులు సొమ్ము ఎంత ఉన్నదీ, ఎప్పటికప్పుడు తెలుసుకొనుటకై పెట్టీ కేషు పుస్తకమును నిర్వహిస్తారు. ప్రతి దినము, ఈ పుస్తకంలోని 15వ కాలములో, దినసరి ముగింపు నిల్వను వేసి పూర్తి చేయాలి. చెల్లింపులు పోగా మిగిలిన మొత్తం సొమ్మును లెక్కించి భద్రపరచుటకు ఆ అప్పగించబడిన వ్యక్తి బాధ్యత వహించాలి. ప్రతీ రోజు తీసుకొన్న సొమ్ము నుండి చెల్లింపులు పోనూ మిగిలిన సొమ్ము సరిగా ఉన్నట్లు ధృవీకరించాలి.

ఏ తేదీన సెల్ఫ్ చెక్కు ద్వారా ఎంత సొమ్ము తీసుకొన్నదీ, ఏ తేదీకి తీసుకొన్న మొత్తం సొమ్ము పూర్తిగా బట్వాడా చేయబడినదీ తెలుసుకొనుటకు, పెట్టీ కాష్ పుస్తకంలోని కాలమ్స్ 16 & 14లను పూరించాలి. తద్వారా చెల్లింపులలో ఏదైనా జాప్యం జరిగితే కనుగొనవచ్చును. సక్రమంగా చెల్లింపులు జరుపక, చేతి నిల్వ ఎక్కువ కాలం ఉంచుకొనినచో సొమ్మును స్వల్పకాలిక దుర్వినియోగ పరచినట్లు ధృవీకరించుటకు ఈ పెట్టీ కేష్ పుస్తకాన్ని సక్రమంగా నిర్వహించుట ద్వారా తెలుసుకొనవచ్చును. ఈ పుస్తక నిర్వహణ అప్పగించబడిన వ్యక్తియే దాని సక్రమ నిర్వహణ బాధ్యతను వహించవలసియుండును.

### చిల్లర జమల కేష్ పుస్తకము

| | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | ఓచరు నెం. | చెక్కు నెం. | వివరములు | సొమ్ము | చెల్లింపు వరుస నెం. | రిమార్కులు | సొమ్ము చెల్లించిన తేదీ | క్రమ వరుస సంఖ్య | డ్రా చేసిన ఓచరు, నెల | వివరములు | చెల్లించిన సొమ్ము మొత్తం | | | రోజు వారి ముగింపు నిల్వ | రిమార్కులు |
| | | | | | | | | | | | | సొమ్ము | మొదటి, ఆ తరువాత చెల్లంపుల వరుస నెం. | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| | | | | | | | | | | | | | | | |

## 7. చెల్లించు బిల్లుల మంజూరీ రిజిష్టరు

ఒక ఆర్థిక సంవత్సరంలో వివిధ పద్దుల క్రింద కేటాయింపబడిన బడ్జెట్, దాని నుండి చేయు ఖర్చులు, ఖర్చులు చేయగా మిగులు నిల్వ మొత్తములను చూచుకొనుటను కూడా చెల్లించు బిల్లులబడును. ఈ రిజిష్టరును, ప్రతి మండల కార్యాలయంలోను నిర్వహించబడును. ఈ రిజిష్టరులో ఖర్చుకు సంబంధించిన ప్రతి పద్దు క్రింద చేయు, ఖర్చుల నమోదు నిమిత్తం ఒక్కొక్క పద్దుకు కొన్ని పేజీలు కేటాయించాలి. వాటి వివరాలు చూపే విషయసూచికను వ్రాయాలి. ప్రతి ఖర్చుకు సంబంధింత పద్దు పై భాగాన, ఆ పద్దుక్రింద కేటాయించబడిన బడ్జెట్టు మొత్తం సొమ్మును నమోదు చేయాలి. ఖర్చు నిమిత్తం ఒక బిల్లురాగానే విషయసూచికలోని సంబంధిత పద్దు క్రింద దానిని వ్రాసి, బిల్లుకు నెంబరు ఇవ్వాలి. ఈ బిల్లు మొత్తాన్ని చెల్లించుటకు ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత, రిజిష్టరులో ఆ పద్దుకు కేటాయించిన సబంధిత పేజీలో నమోదు చేసి, బిల్లు నెంబరును ఓచరుపై ప్రస్ఫుటంగా కనబడునట్లు వేయాలి. ప్రతి నెలాఖరున, ప్రతి పద్దు క్రింద చెల్లింపు ఉత్తర్వులు ఒసంగిన మొత్తములను కలిపి, అప్పటిదాకా ఆయా పద్దులవారీ అయిన ఖర్చుల మోత్తాన్ని నెలసరి అకౌంటుతో సరిచూచుకోవాలి.

| నెం. | జమ యొక్క తేది | ఎవరి వద్ద నుండి ఎందుకొరకు వచ్చినది | పొందవలసిన కాలము | బిల్లు యొక్క మొత్తం సొమ్ము | నిల్వ ఉంచిన మొత్తము | చెల్లింపుకు పాసైన మొత్తము | వాస్తవముగా ఇచ్చిన మొత్తము | అధికరించి వచ్చుచుండు మొత్తము | కార్యాలయ ప్రధానాధికారి ఇనీషియల్స్ | షెరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| | | | | | | | | | | |

# అనుబంధం - 4

# సంపూర్ణ గ్రామీణ రోజ్ గార్ యోజన పథకం (యస్.జి.ఆర్.వై.)

1. **పథక ఉద్దేశ్యము :** గ్రామీణ ప్రాంతంలో నివసించు నిపుణతలేని పేదలకు అదనపు ఉద్యోగ అవకాశాలు, కూలి పని కల్పించడము తద్వారా ఆహార భద్రత, పోషక విలువలు వృద్ధి పరచడం మరియు గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం, ఇందులో చిన్న సన్నకారు రైతులకు బానిస పిల్లల తల్లిదండ్రులకు, అంగవైకల్యంగల పిల్లల తల్లిదండ్రులకు పనికల్పనలో ప్రాధాన్యత కలదు.

2. **నిధుల కేటాయింపు :** ఈ పథకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 దామాషాలో నిధులను కేటాయిస్తాయి. ఈ నిధులను స్థానిక సంస్థలకు ఈ క్రింది విధంగా పంపిణీ చేస్తారు.

   జిల్లా పరిషత్తుకి - 20%

   మండల పరిషత్తు కు - 30%

   గ్రామ పంచాయితీకి - 50%

   2003-2004 సంవత్సరము వరకు రెండు స్ట్రీములుగా నిర్వహించబడిన యస్.జి.ఆర్.వై. పథకము 2004-2005 సంవత్సరము నుండి ఒకే పథకముగా అమలు చేయబడుతుంది.

   నిధులు, తిండి గింజలు రెండు విడతలలో విడుదలచేయబడును.

**షరతులు :**

- మొదటి విడత నిధులు, తిండి గింజలు జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయితీ ఏ షరతులేకుండా ఇస్తారు.
- రెండవ విడత రిలీజుకు, మూడు స్థానిక సంస్థల్లో రిలీజు కాబడిన నిధులు, తిండి గింజలు కలిపి 60% వినియోగించుకొని, నిర్ణీత ఫారంలో సమన్వయ పరచి వినియోగ ధృవ పత్రము మరియు ఆడిట్ రిపోర్టు, బ్యాంక్ రికన్సలియేషన్ స్టేటు మెంటు 3 సంస్థల ఏకీకృత రిపోర్టు జత చేసి పంపాలి.
- విడుదల కాబడిన మొత్తంలో జిల్లా పరిషత్, మండల పరిషత్ 22.5% యస్.సి., యస్.టి వ్యక్తి గత లబ్ధి దారులకు గ్రామ పంచాయితీ 50% నిధులు ఆయా యస్.సి., యస్.టి.లు నివసించు ఏరియాలో అవసరమైన వసతుల ఏర్పాటుకు తప్పక ఖర్చు చేయాలి. ఈ నిధులు ఏ విధంగానూ మళ్ళించరాదు. మళ్ళిస్తే కేంద్ర నిధుల్లో కోత విధించబడును.
- జిల్లా పరిషత్తులు, మండల పరిషత్తులకు రిలీజు చేసిన నిధుల్లో, 2 శాతం స్కీము అమలు చిల్లర ఖర్చులకు వినియోగించవచ్చును. గ్రామ పంచాయితీ 7.5% లేదా రూ.7,500/- ఏది తక్కువ అయితే అది చిల్లర ఖర్చు చేయవచ్చును.

3. **వేతనం చెల్లింపు :**

- ఈ పథకం క్రింద పనిచేయు వారికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం చెల్లించాలి. కొంత నగదు, కొంత తిండి గింజల రూపంలోనూ చెల్లించాలి.
- నైపుణ్యంతో కూడిన అన్ని పనులకు స్త్రీ, పురుషులకు సమాన వేతనం చెల్లించాలి.
- ముగింపు నిల్వ సంవత్సరాంతమునకు 15% మించరాదు.

4. **నిధులను జాతీయ బ్యాంకుల్లో/పోస్టాఫీసుల్లో జమ చేయుట:**

- యస్.జి.ఆర్.వై. క్రింద వచ్చు కేంద్ర, రాష్ట్ర వాటా ధనాన్ని జాతీయ బ్యాంకుల్లోగాని, పోస్టాఫీసుల్లో గాని ప్రత్యేక ఖాతాలో జమ చేయాలి.
- డిపాజిట్లపై వచ్చు వడ్డీని పథకపు అదనపు వనరుగా పరిగణించి పథక నియమాలమేరకు ఖర్చు చేయాలి.

5. **కాంట్రాక్టు నిషేధం:**

ఈ పథకం పూర్తి ప్రయోజనం, పనిచేయు కూలీలకు మాత్రమే చెందాలి. శాఖా పరంగానే చేపట్టాలి. కాంట్రాక్టర్ల, మధ్య వర్తుల ప్రమేయం నిషేధించబడినది.

6. **మస్టర్ రోల్సు :** పథక పనులలో పని చేయు కూలీలతో పాటు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల స్త్రీల వివరాలు, వారికి చెల్లించు నగదు, తిండి గింజల వివరాలు హాజరులో పొందు పర్చాలి.

7. **రికార్డులు, బోర్డులు :** పనికి సంబంధించిన స్థలములలో బోర్డులు పెట్టాలి. పని వివరాలు ఎస్టిమేటు, పని వ్యయము, ప్రారంభించిన, పూర్తి చేసిన వివరాలు పని వార్ల వివరాలు బోర్డులపై వ్రాసి ఈ పథక నిధులతో ఏర్పాటు చేసిన ఆస్తుల వివరాల రికార్డులు వ్రాయాలి.

8. **పనుల ఫోటోలు :** పని మొదలు పెట్టక ముందు, పని జరుగు మధ్యలో, పని పూర్తయిన తర్వాత ఫోటోలు తీయాలి.

9. **ఆడిట్టు :** ఈ పథకం క్రింద చేపట్టు పనులకు భౌతిక ఆడిట్టు మరియు ఖర్చుల ఆర్థిక ఆడిట్టు కూడా చెయ్యాలి. రెండవ విడత నిధుల విడుదలకు ప్రపోజల్సుతో ఆడిట్ రిపోర్టు కూడా జత పర్చి పంపాలి.

**పరిపాలన మరియు సాంకేతిక ఆమోదములు :**

ఆయా రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంజూరు పొందాలి.

10. **వార్షిక కార్యాచరణ ప్రణాళిక :** ఆయా జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు, గ్రామ పంచాయితీలు, ఆర్థిక సంవత్సర ప్రారంభంలోనే వార్షిక ప్రణాళికలను తయారు చేసుకోవాలి.

- గత సంవత్సరం వాటికి విడుదల కాబడిన నిధులకు 125 శాతం నిధులతో తమ తమ వార్షిక ప్రణాళిక తయారు చేసుకొని ఫిబ్రవరి నాటికి ఆమోదం పొందాలి.

- పథకం ద్వారా చేపట్టు ఏ పనియైనను 2 సంవత్సరాలలో పూర్తి చేయదగినదిగా ఉండాలి.
- వార్షిక ప్రణాళికలో చోటులేని పనులను చేయరాదు.

**11. యస్.జి.ఆర్.వై. తో చేపట్టదగు పనులు :**

- ఈ పథక నిధులతో సమాజానికి ఉపయోగపడు పనులు చేపట్టాలి. వ్యవసాయ కార్యకలాపాలకు, విద్య, ఆరోగ్య కార్యక్రమాలకు ప్రోత్సాహమునిచ్చు పనులు మొదలైనవి చేపట్టాలి.
- ఉదా : పొలాలకు రహదార్లకు లింకు రోడ్డు, విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి వంట షెడ్లు, చెరువులలో పూడికతీత యంత్రంతో కాకుండా ఎక్కువ మందికి కూలి చెల్లింపుకు అవకాశం వున్న పనులు చేపట్టాలి.

**12. చేయకూడని పనులు :**

- దేవాలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చీలు వంటి మత సంబంధిత కట్టడములు.
- జ్ఞాపక చిహ్నలు, చెక్కడములు, ఆర్చిగేట్లు, స్వాగత ద్వారాలు.
- పెద్ద వంతెనలు, కళాశాల భవనాలు.

# అనుబంధం - 5

## తాగు నీరు, పారిశుద్ధ్యం - పంచాయితీరాజ్ సంస్థల పాత్ర

మానవులకే గాక, పశుపక్ష్యాదుల మనుగడకు కూడ పరిశుభ్రమైన మంచినీరు అతి ముఖ్యమైన వనరుల్లో మంచినీరు ఒకటి. ప్రకృతిలో లభ్యమయ్యే గాలి తర్వాత, మంచినీరు ఆరోగ్య రక్షణలో మానవునికి ప్రాణ ప్రధానమైది. రోజు ప్రతి వ్యక్తికి 40 లీటర్ల మంచినీరు కావలెను.

<u>నీరు ఎక్కడ ఎలా లభ్యమౌతుంది?</u>

ప్రకృతిసిద్ధమైన వర్షాధారము నుండియే మనకు నీరు లభించుచున్నది. వర్షంద్వారా నీరు భూమి పొరలలోనికి ఇంకి నిల్వ ఉండును. ఎక్కువగా పర్వత శ్రేణులలో మరియు వర్షము వల్లను, ఎత్తు కొండలలో ఏర్పడు మంచుకరిగి ప్రవేశించుట వల్లను, నీరు పల్లమువైపు ప్రవహించి సెలయేళ్ళుగా, కాలువలు, నదులుగా ఏర్పడి చివరకు సముద్రం చేరి, మేఘాలుగా ఏర్పడి, చల్లగాలికి తిరిగి వర్షిస్తుంది. చెరువులు, కుంటలు నింపుతుంది.

<u>నదులు, చెరువులు, కుంటల్లో నీరు – స్వచ్ఛత :</u>

అట్లు వర్షాదారమైన నీరు, నదులలోను, చెరువుల్లోను, కుంటలు, నూతుల్లో ఉండునీరు స్వచ్ఛమైనది కాదు. కొన్ని మానవులకు హానికలిగించు కొన్ని రసాయనాలు, లవణములు కూడ ఆ నీటిలో కరిగి ఉండుటవలన యదాతథంగా పై పేర్కొన్న నీటి వనరులలోని జలమును త్రాగరాదు.

<u>నీటి శుభ్రపరిచి సరఫరా చేయుట :</u>

వర్షపునీటిని, నదులలోను, చెరువులలోనూ, నూతులలోను నిల్వ ఉండు నీటినే పూర్వం త్రాగుటకు, ఇతర వినియోగానికి వాడుకునే అలవాటే గ్రామాల్లో ఉండేది. అలా వినియోగించుట వల్ల అనేక వ్యాధులు మనుషులను పీడిస్తూ, ఉండేవి. వాంతులు, విరేచనాలు, డయేరియా వంటి వ్యాధులతో బాధపడే వర్షాకాలంలో సరియైన పారిశుద్ధ్యం కూడా లేక ప్రజలు యిబ్బందులకు గురి అయ్యేవారు.

కాలక్రమేణా సైన్సు అభివృద్ధి చెంది విజ్ఞానం పెరగటం వల్ల నీటిలో గల సూక్ష్మజీవులు, రసాయనాలు, లవణాల వలన వ్యాధులు ప్రబలి అనారోగ్యం వస్తుందని తెలుసుకొనగలిగారు. నీటిని శుభ్రపరిచి త్రాగాలని నిర్ణయంచేసారు.

<u>క్లోరినేషన్ చేయుట :</u>

గ్రామాలలో, ముఖ్యమైన నీటి వనరులు నేలబావులు, చెరువులు, నదులు మొదలైనవి. వాటిలోని నీటిని తగు విధంగా క్లోరిన్ పొడరు కలుపుట, క్లోరిన్ బిళ్లలు కుండల్లో, బిందెల్లో కరిగించుట వల్ల నీరు పరిశుభ్ర పరిచి త్రాగేవారు. జనాభా పెరుగుదలతో ఆయా వనరులలో అన్ని కాలాల్లోను లభ్యం కానందున లేదా చాలనందున ఇతర మార్గాలలో త్రాగు నీటి కొరకు అన్వేషించవలసిన అవసరమేర్పడినది.

**గొట్టపు బావులు – బోర్లు :**

అవసరమే అన్వేషణకు మూలమైనది కావున, సాంప్రదాయ వనరులలోని నీరు చాలనందున భూగర్భంలో గల నీటిని పైకి తీయు ప్రయత్నంలో గొట్టపు బావులు, బోరు బావుల త్రవ్వకం ద్వారా అధిక నీటిని సమకూర్చుకొను ప్రయత్నం చేయవలసి వచ్చింది. వాటి నిర్వహణకు ప్రత్యేక నైపుణ్యంగల సిబ్బంది అవసరమైంది. ఒకచోట లభ్యమైన నీటిని విద్యుత్ వినియోగించి, గొట్టము ద్వారా అవసరమైన ప్రాంతాలకు మళ్ళించు పనిని ప్రత్యేక సిబ్బందిచే చేపట్టవలసి వచ్చినది.

**పంచాయితీరాజ్‌లో ఇంజనీరింగు విభాగం :**

పంచాయితీరాజ్‌లో పనులు చేయు ఇంజనీర్లే, నీటి సరఫరా పనులు కూడా చాలాకాలం చూసేవారు. రానురాను అవసరాన్నిబట్టి త్రాగునీటి సరఫరా కోసం ప్రత్యేకంగా ఒక విభాగం "రూరల్ వాటర్ సప్లయి" (ఆర్.డబ్ల్యూ.యస్) ఏర్పాటు చేయబడింది.

జిల్లా పరిషత్ స్థాయిలో కార్యనిర్వాహక ఇంజనీరు, డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, మండలాల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, లేదా ఎ.ఇ.లు అవసరంమేర నియమించబడినారు. వారిపై పర్యవేక్షణ కొరకు జిల్లాస్థాయిలో సూపరింటెండెంట్ ఇంజనీరు, సిబ్బంది ఉంటారు. వీరు ప్రత్యేకంగా త్రాగునీటి సరఫరా పనులనే చూస్తారు. ఫ్లోరైడు ఎక్కువగా ఉన్న జిల్లాలకు ఆ విభాగానికి, ఆరంభంలో ప్రత్యేక నిపుణత కలిగిన కార్య నిర్వాహక ఇంజనీరు, సహాయకులు ఉంటారు. రాష్ట్రస్థాయిలో ఈ విభాగాల ఇంజనీర్ల పనితీరును నిధులు సరఫరాను చూసే చీఫ్ ఇంజనీరు త్రాగునీటి సరఫరా విభాగంలో ఉంటారు.

ఫ్లోరైడ్ అంటే నీటిలో కరిగిఉండు ఒక రసాయన పదార్థము. చాలా లోతునుండి వెలికితీయు భూగర్భ జలాలలో ఈ ఫ్లోరిన్ ఉంటుంది. ఆ ఫ్లోరిన్ ఉన్ననీటిని త్రాగువారికి ఎముకలు బలహీనపడి వంగిపోవుట, తద్వారా యౌవన దశ దాటిన వెంటనే నడవలేక పోవుట, నడుము వంగి పోవుట, పళ్ళు పసుపుగా వికారంగా తయారగుట, అశక్తులవుట జరుగును.

గ్రామపంచాయితీలలో నూతులు, చెరువులలోని నీటి వినియోగమే ఎక్కువ. అందుచేత బ్లీచింగు పౌడరు లేదా క్లోరిన్ బిళ్ళలను కుండలలోని నీటిలో కలుపుట ద్వారా శుభ్రం చేస్తారు.

**నీటి పథకాలు :**

పంచాయితీ తమ స్వంత వనరులతోనూ, విరాళాలతోను మరియు ప్రభుత్వ సహాయంతోను చిన్న నీటి పథకాలు ఏర్పాటు చేసుకుంటాయి. గ్రామ జనాభాను బట్టి అవసరమగు పథకాలు రూపొందించుకొంటాయి. ఇందు ముఖ్యమైనవి : మినీ రక్షిత నీటి పథకం, రక్షిత నీటి సరఫరా పథకాలు.

**మినీ నీటి పథకం :** గ్రామంలోనే నీటి ఆధారాన్ని (సోర్సు) అన్వేషించుట కాని అవసరాన్నిబట్టి ఒకచోట, లేదా అంతకన్నా ఎక్కువ చోట్ల నీటిని కుళాయిల ద్వారా ప్రజలు మంచినీరు తీసుకుపోవు ఏర్పాటు చేస్తారు. దీనికి కావలసిన సాంకేతిక సహకారం పంచాయితీరాజ్ ఇంజనీరింగు సిబ్బంది ఇస్తారు.

## రక్షిత నీటి సరఫరా పథకాలు :

సోర్సు అన్వేషణ చేసి, ఎత్తుపై నిర్మించిన నీటి నిల్వట్యాంకు లోనికి మోటరు ద్వారా పంపుచేసి, దానినుండి అమర్చిన గొట్టముల ద్వారా గ్రామంలోని వివిధ పబ్లిక్ కుళాయిలకు సరఫరా చేస్తారు. హరిజన, గిరిజన ఆవాసాలకు తప్పక నీరు సరఫరా చెయ్యాలి. వాటికగు ఖర్చు గ్రామపంచాయితీ, ప్రభుత్వం కలిసి భరిస్తాయి. పథక నిర్వహణ ఆయా పంచాయితీలకు అప్పగిస్తారు.

సోర్సు దూరంగా ఉంటే, నీరు సరఫరా కావలసి ఉన్న సమయాల్లో అన్ని గ్రామాలకు కలిపి ఉమ్మడిగా కూడా నీటి సరఫరా పథకాలు మండల పరిషత్, జిల్లాపరిషత్‌లు తయారు చేస్తాయి. పథకం పూర్తిఅయిన తర్వాత కూడ వాటి నిర్వహణ ఉమ్మడిగా జరుగుతుంది.

## పారిశుద్ధ్యం :

పంచాయితీరాజ్ సంస్థలలో పారిశుద్ధ్యం పనిని ప్రధానంగా చేయునది గ్రామపంచాయితీయే, పెద్ద పట్టణాలలో అయితే పారిశుద్ధ్య పనిని మునిసిపాలిటీలు చేస్తాయి.

గ్రామాలలో వీధులలోని చెత్తా చెదారం తుడిచి తొలగించడం, కంపోస్టులు ఏర్పాటు చేయడం, మురుగు కాల్వలు శుభ్రం చేయడం మొదలైన పనులు గ్రామపంచాయితీలే చేస్తాయి. నీటివనరులు శుభ్రపరుచుట బ్లీచింగ్ కలుపుట మరియు మురికి నీటి నిల్వ ఉన్న ప్రదేశాలలో సున్నము, ఫినాయిల్, దోమల నివారణ మందులు స్ప్రే చేయుట కూడా గ్రామపంచాయితీలు మరియు వైద్య సిబ్బంది చేస్తారు. మృత కళేబరాల సంస్కరణ, స్మశాన నిర్వహణ పంచాయితీలే చేపట్టాలి.

జీవరాశుల మనుగడకు, గాలి తరువాత, నీరు చాలా ముఖ్యమైనది. మనుషులకు వచ్చే రోగాలలో, నూటికి 80 శాతం పరిశుభ్రమైన నీరులేకపోవుట వల్ల, అపరిశుభ్రమైన పరిసరాల వల్ల వస్తున్నాయని, వైద్యుల అభిప్రాయము. కలుషితమైన నీటిలో నుండు క్రిములు, శరీరంలో ప్రవేశించి, పిల్లలో అమ్మవారు, తట్టు, గజ్జి, తామర వంటి చర్మవ్యాధులు ప్రబలుతాయి. అతిసారము, బంక విరోచనములు, పచ్చకామెర్లు, నార కరుపు మొదలైన రోగాలు అపరిశుభ్ర వాతావరణము, పరిసరాలు, కలుషిత నీటి వాడకం వల్ల వస్తాయి.

గ్రామప్రాంతాలలో త్రాగునీటిని బావుల నుండి చెరువుల, కాలువల, వాగుల నుండి తెచ్చుకొని, అలాగే వాడుకొంటారు. నీరు పైకి శుభ్రముగా ఉన్నట్లు కనబడినప్పటికి అందు అనేక రకాల వ్యాధికారక సూక్ష్మక్రిములు ఉంటాయి. వాటిద్వారా వివిధ రోగాలు వస్తాయి. గ్రామపంచాయితీలు తగు శ్రద్ధ తీసుకొని, ఆయా నూతులలోని, చెరువులలోని నీటిలో కావలసినంత బ్లీచింగు కలుపుట ద్వారా లేదా మంచినీటి కుండలలో, బిందెలలో క్లోరిన్ బిళ్లలు కలుపుట ద్వారా, ఆ వ్యాధికారక క్రిములను తొలగించి, ప్రజలను వ్యాధుల బారిన పడకుండా చూడవచ్చును. అలాగే త్రాగునీటి బావులకు, చుట్టూ పళ్ళెములు కట్టి చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా నుండునట్లు చూడాలి. మురికి బట్టలు నూతులకు దగ్గరలో ఉతకకుండా కూడా చర్యలు తీసుకోవాలి. అలాగే మంచినీటి వనరులయొక్క పరిసరాల్లో వంటపాత్రలు కడుగుట, స్నానాలు చేయుట, జంతువులను కడుగుట, ఆ దగ్గరలో నీరు నిలువకుండా చూచుట మొదలైన చర్యలు నిరోధించు ప్రయత్నం చేయ్యాలి. నీరు ఇంకిపోవు గుంతలు ఏర్పాటు చేయాలి.

మురుగు లేదా వాన నీరు, నిల్వఉండు కుంటల్లో గ్రామపంచాయితీ, డి.డి.టి. వంటి క్రిమిసంహారక మందులు చల్లుట ద్వారా దోమలు, ఈగలు వ్యాపించకుండా చూడాలి.

గొట్టపు బావులు, బోరింగులు చేతిపంపులు, మరియు రక్షిత నీటిసరఫరా కుళాయిల ద్వారా నీరు సరఫరా చేస్తే కొంత వరకు వ్యాధులను నివారించవచ్చును.

చాలా గ్రామపంచాయితీలు, ఇప్పటికే ప్రభుత్వ ఆర్థిక సహాయంతో రక్షిత మంచినీటి పథకాలను ఏర్పాటు చేసి, కొంతమేర త్రాగునీటిని సరఫరా చేస్తున్నవి. కాని అదిచాలదు.

- పంచాయితీరాజ్ చట్టం 1994 సెక్షన్ 45, 80, 81వ సెక్షనుల ప్రకారం నీటి సరఫరా పథకాల నిర్వహణ, పారిశుద్ధ్యము, వ్యాధి నిరోధక చర్యలు మొదలైన పిఆర్ఐల బాధ్యతలు 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పి.ఆర్.ఐ.లకు బదలాయించిన అధికారాలలో మంచినీరు సరఫరా పారిశుద్ధ్య నిర్వహణ కూడా పి.ఆర్.ఐ.లకు ఈయబడినది. మేలు రకమైన సదుపాయాలకల్పన, అమలుకొరకు రాజ్యాంగ పరంగా ప్రభుత్వం నుండి సహాయ గ్రాంటు పొందు సదుపాయం. ఆర్థిక సంఘం కలిగిస్తుంది.
- పంచాయితీరాజ్ చట్టము 1994లోని 162వ సెక్షనులో తెల్పిన విధంగా మండల పరిషత్తులు, రెండుకంటే ఎక్కువ గ్రామపంచాయితీల ప్రజల అవసరార్థము, మరియు త్రాగుట కొరకు ఉమ్మడి రక్షిత మంచినీటి పథకాలను ఉమ్మడి వనరులతో నిర్మాణం చేసి నిర్వహించవచ్చును.
- జిల్లాపరిషత్తు స్థాయీ సంఘాలలో 4వ స్థాయి కమిటీ, నీటిసరఫరా పథకముల గూర్చి, ఆరోగ్య పరిరక్షణ గూర్చి విపులముగా చర్చించి, తగు నిర్ణయాలు, జిల్లా పరిషత్ జనరల్ బాడీకి సిఫార్సు చేస్తుంది. జిల్లా పరిషత్తు నీటి వనరుల ఏర్పాటుకు, జిల్లా పరిషత్ ఆర్.డబ్ల్యూ.యస్. ఇంజనీరింగు విభాగము వారి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తుంది. రూరల్ వాటర్ సరఫరా కోసం, ప్రత్యేక ఇంజనీరింగు విభాగాన్ని జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయబడింది.

**<u>త్రాగునీటి ఆర్థిక వనరులు బడ్జెట్ కేటాయింపు :</u>**

రక్షిత నీటి సరఫరా పథకాల నిర్మాణానికి అధికంగా త్రాగునీటి చేతిపంపులను త్రవ్వి మంచినీరు అందించుటకు గ్రామపంచాయితీల నిధులు, ప్రభుత్వ నిధులే గాక, జిల్లా పరిషత్తు, మండల పరిషత్తులు, తమ బడ్జెట్‌లలో 9వ శాతం నిధులు కేటాయించి అత్యవసర పరిస్థితిలో త్రాగునీటి అవసరాలకు వినియోగించుకొనుటకు అధికారికంగా ఉత్తర్వులు కలవు.

**<u>నీటి పథకాల, చేతిపంపుల నిర్వహణ :</u>**

రక్షితనీటి సరఫరా పథకాలు, ప్రణాళిక ప్రకారం, ఆర్.డబ్ల్యూ.యస్. అధికార్లు పూర్తిచేసిన తర్వాత, వాటి నిర్వహణను ఆయా గ్రామపంచాయితీలకు అప్పగిస్తారు. అలాగే చేతిపంపులు కూడా, అన్నివిధాల పూర్తి చేసి వాటిని ఉపయోగించుకొనుటకు, నిర్వహణ, అనగా రిపేర్లు వచ్చినచో (స్పేరు) విడి భాగాలు కొనుగోలు చేసి బాగు చేయించుకొనుట, లోతు చేయించుకొనుట మొదలగునవి చేసుకొనుటకై గ్రామపంచాయితీలకు అప్పగిస్తారు.

**కార్యాచరణ ప్రణాళిక :**

ప్రతి గ్రామపంచాయితీ వార్డులోను నీరు, పారిశుధ్యం గూర్చి అవసరమైన చర్యలు తీసుకొనుటకు 'వాటర్ & సానిటేషన్' కమిటీలను ఏర్పాటు చేయాలి. ఆ కమిటీలో ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యతనీయాలి. నీటిని పొదుపు చేయుటకు ఇంటి పరిసర ప్రాంతాలలోను నీటి వనరులుండు పరిసరాలలోను పారిశుధ్యం కాపాడుటలో మహిళలు ప్రముఖ పాత్ర వహిస్తారు. కార్యాచరణ ప్రణాళికలో మహిళలకు, గ్రామంలోని నిపుణులకు స్వచ్ఛంద సంస్థల వారికి స్థానం కల్పించాలి.

**నీటి మూలాధారాన్ని గుర్తించుట :**

స్థానికుల సహకారాన్ని తీసుకొని, భూగర్భ జలవనరుల శాఖ, వారిసాంకేతిక పరిజ్ఞానంతో మూలధారాన్ని గుర్తించాలి. ఆ నీటి నమూనాలను ప్రయోగశాలలో విశ్లేషణకు పంపించాలి. ఆరోగ్యానికి హానికలిగించు అధికమైన ఫ్లోరైడ్, లవణము, పాషాణాలు లేని నీరైతేనే త్రాగుటకు ఉపయోగించాలి.

**నీటివనరుల సక్రమ వాడకం :**

నీటి వృధా చేయకుండా చూచుటకు, నీటి వనరులు పాడుచేయకుండా పరికరాలు విరుగ గొట్టకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుటకు, మంచినీటిలో మురికినీరు కలవకుండా ఉండుటకు తగు జాగ్రత్తలు వహించు కమిటీల సభ్యులు బాధ్యత వహించాలి.

**పంచాయితీల ఇతర బాధ్యతలు :**

- గ్రామంలోని 5 సం॥లోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలి.
- గర్భవతులకు ధనుర్వాతం రాకుండా గ్రామంలో వ్యాధినిరోధక టీకాలు వేయించాలి.
- 15-44 సం॥ల మధ్య వయసు గల స్త్రీలందరికి ధనుర్వాత టీకాలు ఇప్పించాలి.
- గ్రామంలోని దాయిలకు, పుట్టిన పిల్లల బొడ్డుకోయుటకు శిక్షణనిప్పించి, డెలివరీ కిట్లు ఇప్పించాలి. లేదా పసిపిల్లల బొడ్డుకోయుటకు పరిశుభ్రమైన కత్తి వాడేలా పరికరాలు నీటిలో మరగ బెట్టి వాడేలా, చూడాలి. లేనిచో పిల్లలకు ధనుర్వాతం వస్తుంది.
- ప్రసవ సమయంలో ప్రమాదము నెదుర్కొనుటకు సమీపములోని పి.హెచ్.సి.కి గర్భిణీ స్త్రీలను తరలించుటకు వాహనాలను కనీసం ఎడ్ల బండ్లను అందుబాటులో ఉంచాలి.
- గ్రామంలో ఇద్దరు పిల్లలు పైబడిన తల్లి, దండ్రులను కుటుంబ నియంత్రణ పాటించేలా ప్రోత్సహించాలి.
- బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించుటకు కృషి చేసి, విద్య అన్ని వర్గాల వారికి అందించుటకు పాటుపడాలి.
- గృహములోనూ, గృహ సముదాయాల్లోనూ పరిశుభ్రంగా ఉంచుకొమ్మని, ప్రజలకు అవగాహన కలిగించాలి.
- వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇండ్ల దగ్గర నిర్మించుకొనుటకు, ప్రభుత్వమిచ్చు సహాయాన్ని పేదలకు అందించి ప్రోత్సహించాలి.

- స్వంతంగా కట్టుకొను స్తోమత కలిగిన వారినందరని తప్పక మరుగుదొడ్లు నిర్మించుకొనుటకు ప్రోత్సహించాలి.
- ఇల్లు కట్టుకొనువారి ఇండ్లప్లానులు గ్రామపంచాయితీ అమోదించునపుడు, తప్పక మరుగుదొడ్లు నిర్మించు కొనునట్లు ప్లానులోనే ఉండునట్లు చర్య తీసుకోవాలి.
- వీధులలో వరుసగా ఇండ్లు నిర్మించుకొనునట్లు ప్రణాళిక ముందు తయారు చేయాలి. మురుగు కాల్వలు, ఇంజనీరింగు వారి సాంకేతిక సహాయంతో నీరు దూరప్రాంతాలకు తరలిపోయేలా, వాలు ఉండేలా నిర్మించాలి. ప్రతిరోజు మురుగు కాల్వలను శుభ్రం చేయించాలి.
- మార్కెట్లలోనూ, వీధులలోనూ, కుండీలు ఏర్పాటు చేసి ఆ కుండీలలోనే చెత్త వేసేలా చర్యలు తీసుకొని, రోజూ చెత్తను తొలగించి, ఊరికి దూరంగా అనువైన చోట కంపోస్టు ఏర్పాటు చేయాలి.
- ప్రకృతి వైపరీత్యాలు జరుగునపుడు నీరు కలుషితం కాకుండా నీటిని మరగ కాచి, చల్లార్చి త్రాగుమని అన్ని వాసాలలోనూ దండోరా (చాటింపు) వేయించాలి.

# అనుబంధం - 6

## ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి మరియు వృక్షముల చట్టం - 2002

**(Andhra Pradesh Water, Land and Trees Act - WALT - Act - 2002)**

మన రాష్ట్రం సహజ సిద్ధమైన వనరులకు పుట్టిల్లు. కానీ అభివృద్ధిపేరిట మనం చేసే ఆకృత్యాల వల్ల ప్రకృతికి తీవ్రమైన నష్టం వాటిల్లుతున్నది. విచక్షణా రహితంగా వృక్షాలను నరికివేయటం, అనవసరంగా అధిక భూగర్భజలాల వాడకం వల్ల సారవంతమైన భూమి ఎంతో అయోగ్యమై పోతున్నది. ఈ విపరీత పోకడల వల్ల అధికంగా నష్టపోయి బలియవుతున్నది పల్లెవాసులే.

పై అవాంఛనీయ పరిస్థితులను నివారించేందుకు, సహజ వనరుల రక్షణ కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆం.ప్ర.వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ చట్టాన్ని (Andhra Pradesh Water, Land and Trees Act - 2002) తెచ్చింది.

నీటి నిల్వల పెంపుదల, వృక్షజాలాల వృద్ధి, ఉపరితల, భూగర్భజలాల వాడకాన్ని క్రమబద్ధీకరించటం మరియు నీటి వనరుల రక్షణ, భూమి ప్రకృతి సమతుల్యతల రక్షణ ఈ చట్టంయొక్క ముఖ్య ఉద్దేశ్యాలు.

ఈ చట్టం యొక్క ఉద్దేశ్యాలు నెరవేర్చేందుకు రాష్ట్రస్థాయిలో "రాష్ట్ర నీరు, భూమి మరియు వృక్షముల అథారిటీ'ని ఏర్పాటు చేయటం జరుగుతుంది. అదేవిధంగా జిల్లా, మండల స్థాయిలో అథారిటీలకు నిబంధనలు ఏర్పాటు చేయటం జరిగింది.

| | రాష్ట్రస్థాయి | జిల్లాస్థాయి | మండలస్థాయి |
|---|---|---|---|
| ఎ) ఎక్స్, అఫీషియో చైర్ పర్సన్ | పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖా మాత్యులు. | జిల్లా కలెక్టర్ | మండలరెవెన్యూ అధికారి |
| బి) -- | -- | -- | -- |
| సి) వైస్ చైర్‌పర్సన్ | ప్రభుత్వ ప్రధానకార్యదర్శి | ముగ్గురు యంపిపిలు మరియు ఇద్దరు జెడ్ పిటిసి సభ్యులను జిల్లా ఎక్స్ అఫీషియా చైర్మన్ నామినేట్ చేస్తారు. | మండల అభివృద్ధి అధికారి |
| డి) ఎక్స్ అఫీషియా సభ్యులు | ప్రభుత్వ వ్యవసాయ కార్యదర్శి | జాయింట్ డైరెక్టర్-వ్యవసాయం | సభ్యులు: 1. మండల కేంద్ర గ్రామపంచాయితీ సర్పంచు 2. మండల ఎక్స్ అఫీషియో చైర్మన్‌చే నామినేట్ చేయబడిన ఇద్దరు యంపిటిసిలు. |
| ఇ) " | ఇరిగేషన్ మరియు కమాండ్ ఏరియా అభివృద్ధి | సూపరింటెడెంట్ ఇంజనీర్ ఇరిగేషన్ | సహాయ ఇంజనీరు, ఇరిగేషన్ శాఖ |

| | | | |
|---|---|---|---|
| ఎఫ్) ” | ప్రభుత్వ కార్యదర్శి మున్సిపల్ పాలన | సూపరింటెండెంట్ గ్రామీణనీటి సరఫరా | భూగర్భజల శాఖ నుండి ఒక అధికారి |
| జి) ” | ప్రభుత్వ కార్యదర్శి గ్రామీణనీటి సరఫరా | డిప్యూటీ డైరెక్టర్, భూగర్భ జలవనరుల శాఖ | సహాయ డైరెక్టర్, వ్యవసాయ శాఖ |
| హెచ్) ” | ప్రభుత్వ కార్యదర్శి పంచాయితీరాజ్ | డిప్యూటీ డైరెక్టర్, గనులు ఖనిజాల శాఖ | సహాయ ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఎ. |
| ఐ) ” | ప్రభుత్వ కార్యదర్శి పర్యావరణ | కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డిప్యూటీ (ప్రణాళిక మరియు) విస్తరణ) లేదా ప్రాదేశిక డివిజనల్ అటవీ అధికారి | సమీపపు అటవీ శాఖ అధికారి జిల్లా ఎక్స్ అఫీషియా చైర్మన్ గారిచేత నామినేట్ చేయబడిన ఒక మహిళతో కలిసి ముగ్గురు ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు (WVA/VSS/ వాటర్ షెడ్ అసోసియేషన్ |
| జె) ” | వైస్ ఛాన్సలర్, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం | ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడి/ యంఎడిఎ/పిటిజి | |
| కె) సభ్యులు :- | 1) డా॥ కె.ఆంజనేయులు ప్రధానచార్యులు జెయన్‌టియు పర్యావరణ శాఖ | రీజినల్ అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి | |
| | 2) ప్రొ॥శ్రీధర్ మూర్తి ప్రధానాచార్యులు, జియాఫి జిక్స్ శాఖ, ఓ.యు. | ముఖ్యకార్యనిర్వహణాధికారి జిల్లా పరిషత్ హైదరాబాద్ మెట్రో పాలిటన్ వాటర్ మరియు సివరేజి బోర్డు నుండి ఒక అధికారి (రంగారెడ్డి) హైదరాబాద్ జిల్లాలకు) | |
| | 3) డా॥కె.వి.రావు ప్రొఫెసర్, కెమికల్ ఇంజనీరింగ్ శాఖ, ఆంధ్రయూనివర్సిటీ | మున్సిపల్ పాలనా శాఖ నుండి ఒక అధికారి | |
| ఎల్) సభ్యులు :- | 1) డా॥టి.హనుమంతరావు రిటైర్డు ఇంజనీరు, ఇన్-చీఫ్ మరియు వాటర్ కన్సర్వేషన్ మిషన్ సభ్యులు | జిల్లా ఎక్స్ అఫిషియో చైర్మన్‌గారి ఉద్దేశ్యంప్రకారం అయిదుగురు ప్రజాప్రతినిధులు, షెడ్యూల్డు కులాలు, తెగలు మరియు మహిళ ఒక్కొక్కరితో కలిపి మొత్తం అయిదుగురు | |
| | 2) శ్రీ ఎ.హెచ్.మూస్వి ప్రధాన అటవీ కన్సర్వేటర్ (రిటైర్డ్) | హైదరబాద్ జిల్లా అయితే హుడా నుండి డైరెక్టర్, అర్బన్ ఫారెస్ట్రీ | |

| | | | |
|---|---|---|---|
| | 3) డా॥జె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ సిఐజెడ్‌ఆర్ఐ, జోధ్‌పూర్(రిటైర్డ్) | | |
| యం) సభ్యులు :- | శ్రీవై వి.మల్లారెడ్డి గ్రామీణాభివృద్ధి ట్రస్టు (యన్‌జిఓ) అనంతపూర్ | ప్రాజెక్టు డైరెక్టర్, డిపిఎపి/జిల్లా | |
| ఎన్) ఎక్స్. అఫిషియో మెంటర్ సెక్రటరీ | ప్రభుత్వకార్యదర్శి, గ్రామీణాభివృద్ధి | జలనవరుల నిర్వహణ | సహాయ ఇంజనీర్ (ఆర్‌డబ్ల్యూఎస్) షెడ్యూలు పరియాలో అయితే ఒక షెడ్యూలు తెగ/జాతికి చెందినవ్యక్తిని సభ్యునిగా నామినేట్ చేయాలి. షెడ్యూలు కులాలు ఎక్కువగా నివసించే మండలంలో ఆ కులాల ప్రతినిధిని సభ్యునిగా నామినేట్ చేయాలి. |

# అనుబంధం - 7

## పంచాయితీరాజ్ సంస్థల ప్రజాప్రతినిధులకు శిక్షణ

73వ రాజ్యాంగ సవరణ పర్యవసానంగా పంచాయతీరాజ్ సంస్థలకు చట్టబద్ధత కల్పించబడింది. పరిపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలన్నా, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల్ని భాగస్వామ్యుల్ని చేయాలన్నా, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పంచాయతీరాజ్ సంస్థలు పనిచేయాలన్నా, ఈ సంస్థలకు సంస్థాగత ఏర్పాట్లు, విధులు, నిధులు, బాధ్యతలు ఇవ్వాలి. ఇంతేకాకుండా త్వరితంగా మారుతున్న సామాజిక, ఆర్థిక, మార్కెట్ పరిస్థితులలో, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రజల ఆకాంక్షలలోని పెరుగుదల పంచాయతీరాజ్ రాజ్ సంస్థల పనితీరును, బాధ్యతలను తీవ్రతరం చేస్తున్నది. అందుకే ఈ సంస్థలలో ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ప్రజల సమస్యలపట్ల అవగాహన, పరిష్కారం చేయటానికి తగిన పరిజ్ఞానం పెంపొందించి, శిక్షణ ఇచ్చి పరిపాలనలో వారి శక్తి సామర్థ్యాలను శక్తిమంతం చేయాల్సిన అవసరం ఉంది.

తరతరాలుగా వివిధ చేతి వృత్తులు, వ్యవసాయ సంబంధిత పనుల్లో మాత్రమే అనుభవం గడించిన వర్గాల ప్రతినిధులు మరియు గృహ సంబంధ వ్యాపకాలకే పరిమితమైన మహిళలు మొదలైనవారు 73వ రాజ్యాంగ చట్టం నిర్దేశాల పర్యవసానంగా మొట్టమొదటిసారిగా పరిపాలనా వ్యవస్థలోకి అడుగుపెట్టారు. వారికి తమ తమ విధులు, బాధ్యతలు, ప్రజా సమస్యలపట్ల అవగాహన చట్టాల అమలులోని అంశాలపట్ల పరిజ్ఞానం పెంచి, వ్యక్తిగత నైపుణ్యాల్ని పెంపొందించి, సంస్థాగత సామర్థ్యాల నైపుణ్యాన్ని అందించి మెరుగైన పరిపాలన అందించటానికి తగిన శిక్షణను ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది.

### ఆంధ్రప్రదేశ్‌లో శిక్షణా సంస్థలు

బలహీన వర్గాల నుండి పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇచ్చి ఈ వర్గాలకు పరిపాలనలో నైపుణ్యం పెంచటానికి, సంస్థాగత సామర్థ్యం పెంచే దిశగా వివిధ సివిల్ సొసైటీ సంఘాలు పనిచేస్తున్నాయి. వీటిలో ముఖ్యంగా ప్రియా, సిడబ్ల్యూఎస్ మొదలైన సంస్థల కృషి గణనీయమైనది.

### ఎ.ఎం.ఆర్. అపార్డ్

పై ఆశయాలను నెరవేర్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఎ.ఎం.ఆర్. ఎ.పి. గ్రామీణాభివృద్ధి అకాడమీ (అపార్డ్) పంచాయితీరాజ్ సంస్థలలో ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇవ్వడంలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది.

ఈ సంస్థ వివిధ స్థాయిల్లోని పంచాయతీరాజ్ సంస్థల విధులు, బాధ్యతలపై ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులతో అధ్యయన సదస్సులు (వర్కుషాపులు), సెమినార్లు జరిపి ఆయా సమస్యల పట్ల అవగాహనను, పరిష్కారం చూపే దిశగా ప్రయత్నాలను చేయటం జరిగింది. జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌లు, జెడ్‌పిటిసి సభ్యులు, జిల్లా పరిషత్ స్టాండింగు కమిటీ సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, వార్డు సభ్యులతో సహా దాదాపు అన్ని పంచాయతీరాజ్ సంస్థల ప్రతినిధులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

పై శిక్షణా కార్యక్రమాల్ని నిర్వహించేందుకు అపార్డుతోపాటు, అపార్డు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఐదు పంచాయతీ విస్తరణ శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. అవి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్, తూర్పు గోదావరి జిల్లాలోని సామర్లకోట, గుంటూరు జిల్లాలోని బాపట్ల, చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తి మరియు వరంగల్ జిల్లాలోని హసన్‌పర్తిలలో ఏర్పాటు చేయబడి ఉన్నాయి.

పై శిక్షణా సంస్థలు 1958లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన కమ్యూనిటీ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే దిశగా గ్రామీణాభివృద్ధి అధికారుల శిక్షణా కేంద్రాలు (వి.డి.ఓ. ట్రైనింగ్ సెంటర్స్)గా ప్రారంభించబడినాయి. ఈ కేంద్రాలలోకూడా పంచాయితీరాజ్ ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు, అనధికారులకు నిరంతరంగా శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. అపార్డులోను, ఇతర విస్తరణ శిక్షణా కేంద్రాలలోను సమయానుకూలంగా ఇచ్చే శిక్షణా కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఇంటర్‌నెట్‌లో (http://www.amr-apard.gov.in./index.htm) నుండి పొందవచ్చును. మరియు క్రింది అడ్రస్‌లలో కూడా సంప్రదించ వచ్చును.

1. కమీషనర్, ఎ.ఎం.ఆర్. ఎ.పి. గ్రామీణాభివృద్ధి అకాడమీ, రాజేంద్రనగర్, హైదరాబాద్ - 30
ఫోన్ నెం. : 040-24015337, 040-24015959

2. ప్రిన్సిపాల్, విస్తరణ శిక్షణా కేంద్రం, రాజేంద్రనగర్, హైదరాబాద్ - 30
ఫోన్ నెం. : 24015101, 24017763.

3. ప్రిన్సిపాల్, విస్తరణ శిక్షణా కేంద్రం, బాపట్ల, గుంటూరు జిల్లా.
ఫోన్ : 08643 - 224109.

4. ప్రిన్సిపాల్, విస్తరణ శిక్షణా కేంద్రం, సామర్లకోట, తూ॥గో॥ జిల్లా.
ఫోన్ : 0884 - 2327322.

5. ప్రిన్సిపాల్, విస్తరణ శిక్షణా కేంద్రం, శ్రీకాళహస్తి, చిత్తూరు జిల్లా.
ఫోన్ : 08578 - 222364.

6. ప్రిన్సిపాల్, విస్తరణ శిక్షణా కేంద్రం, హసన్‌పర్తి, వరంగల్ జిల్లా.

# అనుబంధం - 8

# ప్రజా అంచనాలు

(జి.ఓ.యం.యస్.నెం. 375 తేది : 15.12.2001)

ప్రభుత్వాలు గాని, పంచాయితీ రాజ్ సంస్థలు గాని, తమ పరిధిలో చేయునట్టి ఏ పని అయిననూ ప్రజలకు నాలుగు కాలాల పాటు ఉపయోగపడే విధంగా, పటిష్టంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే చేపడతారు. అట్టి పనులు ఇంజనీరింగ్ పరిజ్ఞానం గల ప్రభుత్వోద్యోగుల పర్యవేక్షణలో, కాంట్రాక్టర్ల ద్వారానే చేయిస్తారు. పర్యవేక్షణ లోపంవల్లనూ, మరియు కాంట్రాక్టర్ల అధిక లాభపేక్ష వల్లనూ కొన్ని సార్లు చేసిన పనులలో నాణ్యత లోపించి కొద్ది కాలానికే నిరుపయోగం అవుతాయి. అట్టి పనులలో ప్రజల ప్రమేయం ఉండదు గనుక , వారును అపనులను తమ భావంతో చూడరు.

అందు వల్ల పంచాయితీ రాజ్ సంస్థలలో చేపట్టు పనులు ప్రజల భాగస్వామ్యంతోనే చేపట్టి ప్రజలకు అర్థమయ్యే భాషలోనే అంచనాలు వారి చేతనే తయారు చేయించే విధానమే ప్రజా అంచనాల పనుల విధానము. అలా ప్రజలతో చేయించిన పనులకు తక్కువ ఖర్చుతోపాటు, వారి ఉపయోగార్థం. వారే ఆ పనులు చేసుకొంటారు గనుక, నాణ్యత లోపాలు లేకుండా పటిష్టంగా ఉంటాయి. అట్టి పనుల పరిరక్షణ కూడా ప్రజలే చేసుకుంటారు. ఈ పనుల నిర్వహణలో ఇంజనీర్లు సాంకేతిక సహాయం అందిస్తారు. పనులను ఈ క్రింది విధానం అనుసరించి చేపడతారు.

**అవగాహనా సదస్సులు :**

- పనులను గ్రామ సభలో గుర్తిస్తారు. పనులు ఏ ప్రదేశంలో చేపడతారో, ఆ ప్రదేశంలో నివాసముండే వారందరూ గ్రామ సభకు హాజరగునట్లు చూస్తారు.
- ప్రాధాన్యతననుసరించి ముందుగా పనిచేపట్టే ప్రదేశములోని ప్రజలతో అవగాహనా సదస్సులు నిర్వహిస్తారు. సదస్సుకు ప్రజా ప్రతినిధులు, ఇంజనీర్లు యం.పి.డి.ఓ. మొదలగు వారు హాజరు కావాలి.
- ఆ పనికి కావలసిన మెటీరియల్, కూలీలెందరు అవసరమవుతారూ, స్థానికంగా కూలీ రేట్లెలా వున్నాం, మెటీరియల్స్ ఏ రేటుకు ఎక్కడ లభిస్తాయి మొదలైనవి రేట్లకు దొరికేదీ సదస్సులోని ప్రజలతో చర్చజరుపుతారు.
- ఆ మెటీరియల్ రేట్లను ఎస్సెస్సార్ రేట్లతో పోల్చి ప్రజా అంచనాలను సరళమైన భాషలో ఇంజనీరు తయారు చేస్తారు. వాటినే ప్రజా అంచనాలు అంటారు.
- అట్లు తయారు చేసిన ప్రజా అంచనాల ప్రతులను హాజరైన వారికి పంచి అంచనాలలోని అన్ని విషయాలను వారికి అర్థమయ్యేటట్లు వివరిస్తారు.

## పనుల కమిటీకి పని పర్యవేక్షణ / విజిలెన్సు కమిటీ ఏర్పాటు చేయాలి:

- అవసరమైతే టెండర్లు పిలిచి కాంట్రాక్టర్ల ద్వారా లేదా శాఖా పరంగా పనులు చేయాలి.
- కాంట్రాక్టర్ల ద్వారా చేయిస్తే, వాడే మెటీరియల్ నాణ్యమైనదేనా, కావలసిన పరిమాణంలో వాడుతున్నారా అనే దానికి విజిలెన్సు కమిటీ బాధ్యత వహిస్తుంది.
- ఎస్.ఎస్.ఆర్. రేట్లను స్థానిక రేట్లతో సరి చూసి తక్కువ రేట్లకు పని పూర్తయ్యేటట్లు విజిలెన్సు కమిటీ శాఖా పరంగా పనిచేయు వారికి సహకరిస్తుంది.
- పనిని లబ్దిదారులే చేపడితే విజిలెన్సు కమిటీ పనిని పర్యవేక్షిస్తుంది.

## మధ్యంతర అవగాహన సదస్సు :

- పని మధ్యలో నూరు శాతం మెటీరియల్ తెచ్చారా? లేదా, అప్పటి వరకు జరిగిన పని పరిస్థితి (నాణ్యత) ఎలా వున్నదీ తెలుసుకోడానికి మధ్యంతర అవగాహన సదస్సు నిర్వహించాలి.

## అంతిమ అవగాహన సదస్సు :

- పని పూర్తి అయిన తర్వాత, అంతిమ అవగాహన సదస్సు నిర్వహించాలి. పనుల కమిటీ తయారు చేసిన రికార్డులు పరిశీలించడం, ఇంజనీర్లు తయారు చేసిన వర్కు రికార్డు ఆమోదించడం అంతిమ అవగాహనా సదస్సులు జరుగుతుంది.

## ఇతర అంశములు :

- పనులు చేయు ప్రదేశంలో ఆయా పనులకు సంబంధించిన వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి.
- విజిలెన్సు కమిటీ ఏర్పాటు చేయనిదే, ఏ ఆవాసంలోనూ పని ప్రారంభించరాదు.
- పని పూర్తి అయిన తర్వాత, సీలింగ్ పోగా మిగిలిన సొమ్ముతో అదనపు పనిని చేసుకోవచ్చును.
- మెజర్‌మెంట్లు, చెక్ మెజరుమెంట్లు ఇంజనీర్లు నిర్వహిస్తారు.
- ప్రజల భాగస్వామ్యంతో, వారి యొక్క అంచనాల రేట్లలోనూ, నాణ్యమైన మెటీరియల్ తోనూ చేస్తారు గనుక, పనిలో కాంట్రాక్టర్ల లాభాలు లేక పోవుట, ఉన్ననూ నామ మాత్రమే అయినందున పని తక్కువ ఖర్చుతోనే పూర్తి అవుతుంది, నాణ్యత కూడా బాగుంటుంది.
- ఆ పనిని వారి భాగ స్వామ్యంతో, అక్కడి వారితోనే చేయించినందున ఆ పనిని వారు తమ స్వంతది అనే భావనతో జాగ్రత్తగా ఉపయోగించుకుంటారు. ఎక్కువ కాలం మన్నికగా ఉంటుంది.

## అనుబంధం - ౨

# పంచాయితీరాజ్ సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు

పంచాయితీరాజ్ సంస్థలైన గ్రామపంచాయితీ, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తులలో అధ్యక్షుల సభ్యుల స్థానాలకు షెడ్యూల్డు కులముల, షెడ్యూల్డు తెగల, వెనుకబడిన తరగతులకు చెందిన వారికి మరియు మహిళలకు రిజర్వేషన్లు కల్పించబడినవి. అట్లు రిజర్వేషన్లు కేటాయించుటలో అనుసరించవలసిన రూల్సును ప్రభుత్వ జి.ఓ.యం.యస్.నెం. 140 పంచాయితీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంటు (ఎన్నికలు) తేదీ 20.4.2001 ద్వారా తెలుపబడినవి.

ఈ క్రింద తెల్పిన విధంగా వివిధ స్థానాలకు ప్రతి సాధారణ ఎన్నికలకు ముందు రిజర్వేషన్లు నిర్ణయించి గ్రామపంచాయితీకి సంబంధించి చేసిన రిజర్వేషన్ల వివరాలను జిల్లా గెజిటులోను, మండలపరిషత్తు, జిల్లా పరిషత్తులకు సంబంధించి చేసిన రిజర్వేషన్ల వివరాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గజిటులోను నోటిఫైచేసారు.

## 1. గ్రామపంచాయితీ సభ్యుల (వార్డు మెంబర్ల) రిజర్వేషన్లు :

ఎ) గ్రామపంచాయితీ సభ్యుల రిజర్వేషన్లను తన పరిధిలోని అన్ని గ్రామపంచాయితీలకు రెవెన్యూ డివిజనల్ అధికారి నిర్ణయిస్తారు. మొదట షెడ్యూలు తెగలకు, షెడ్యూలు కులములకు చెందిన సభ్యులకు వారి జనాభా ప్రాతిపదికన (మొత్తం గ్రామపంచాయితీలో వారివారి జనాభాకు సరిపడునట్లు) నిర్ణయిస్తారు. షెడ్యూలు ప్రాంతాలలో మాత్రం షెడ్యూలు తెగలవారికి ఆ గ్రామపంచాయితీలోని మొత్తం వార్డులలో సగానికి తగ్గకుండునట్లు వారికి కేటాయిస్తారు.

బి) అలాగే గ్రామపంచాయితీల్లో వెనుకబడిన తరగతులవారికి ప్రతి గ్రామపంచాయితీలోను ఎన్నివార్డులు కేటాయించాలనేది నిర్ణయించుటకు రెవెన్యూ డివిజనల్ అధికారి, మండలంలో వారి జనాభా దామాషా నిష్పత్తి శాతం ప్రకారం ఈక్రింద ఫార్ములా ననుసరించి కేటాయిస్తారు.

$$\text{Mandal Proportionate Percentage of B.C.s} = \frac{\text{Reservation of B.C.'s in the State (34\%)}}{\text{State Percentage of B.C.'s (38.8\%)}} \times \text{Mandal B.C.'s Percentage}$$

= 0.876 x Percentage of B.C.'s in the Mandal Parishad.

రాష్ట్రంలో వెనుకబడిన తరగతులవారి జనాభాను 38.8%గా, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతులవారి ఫైనాన్సు కార్పొరేషన్ వారు 1.3.1991లో సేకరించిన లెక్కల ఆధారంగా నిర్ణయించబడింది.

సి) మరియు ప్రతి గ్రామపంచాయితీలో షెడ్యూల్డు తరగతులకు, షెడ్యూల్డు కులములకు, వెనుకబడిన తరగతులకు మరియు రిజర్వుచేయబడని ఓపెన్ కేటగిరీ వార్డులలో, 1/3వ వంతు వార్డులను మహిళలకు రిజర్వుచేస్తారు.

పై విధంగా నిర్ణయించిన వివరములను ఆర్.డి.ఓ. గారు సంబంధిత యం.పి.డి.ఓ.కు పంపిస్తారు.

తదుపరి యం.పి.డి.ఓ. గారు ఆయా కేటగిరీలకు (యస్.టి., యస్.సి., బి.సి.లు) చెందిన వారి జనాభాను వార్డుల వారిగా హెచ్చు సంఖ్య నుండి క్రమంగా తక్కువ సంఖ్యలో ఉండునట్లు తయారుచేస్తారు. మొట్టమొదటి ఎక్కువ శాతం షెడ్యూల్డు తరగతుల ఓటర్లుగల వార్డులకు కేటాయిస్తారు.

అట్లు షెడ్యూల్డు తరగతులవారికి కేటాయించిన వార్డులను తొలగించి, గ్రామపంచాయితీలోని ఇతర వార్డులలో షెడ్యూల్డు కులముల వారికి అధిక శాతం ఓటర్లు గల వార్డులను (షెడ్యూల్డు తెగలవలెనే) కేటాయిస్తారు.

డి) పై విధంగా షెడ్యూల్డు తెగలవారికి, షెడ్యూల్డు కులములవారికి వారి జనాభా దామాషా శాతం ప్రకారం వార్డులను కేటాయించిన పిదప, మిగిలిన వార్డులలో వెనుకబడిన తరగతులకు చెందిన వారి జనభా హెచ్చుశాతం నుండి తక్కువ వరకు Dissending Order లో అమర్చి అందు వెనుకబడిన తరగతుల ఓటర్లు హెచ్చుశాతం గల వార్డులను వారికి కేటాయిస్తారు. వెనుకబడిన తరగతుల ఓటర్లులేని గ్రామపంచాయితీల్లో వారికి కేటాయింపు చేయరాదు.

ఇ) మహిళలకు వార్డులు కేటాయించునపుడు యం.పి.డి.ఓ.గారు ప్రతి కేటగిరీలోనూ (యస్.టి., యస్.సి., బి.సి.) మహిళా ఓటర్లు అధికంగా ఉన్న వార్డులనే 1/3వ వంతు కేటాయించాలి. షెడ్యూల్డు తరగతులకు, షెడ్యూల్డు కులములకు, వెనుకబడిన తరగతులను మరియు రిజర్వు చేయబడని (Open Category) స్థానాలలో 1/3వ వంతు స్థానాలను మహిళలకు ఆర్.డి.ఓ. కేటాయిస్తారు.

పైన పేర్కొన్నట్లు వివిధ కేటగిరీలకు చెందిన సభ్యుల స్థానాలను గ్రామస్థాయిలో వారివారి జనాభా శాతంనుబట్టి మొదటి షెడ్యూల్డు తెగలకు, తదుపరి షెడ్యూల్డు కులాలవారికి కేటాయించాలి. మహిళలకు కూడా హెచ్చు జనాభా ప్రాతిపదికన కేటాయించాలి. వెనుకబడిన తరగతుల స్థానాలను వారు అధిక శాతం ఓటర్లను బట్టి కేటాయించాలి.

**రొటేషన్ :** మొదటి జనరలు ఎన్నికలలో రిజర్వుచేసిన స్థానాలను మినహాయించి, తదుపరి ఎన్నికలలో తర్వాత అధిక జనాభా / ఓటర్లు గల స్థానాలకు రిజర్వుచేయాలి.

## 2. సర్పంచుల రిజర్వేషన్ :

ఒక మండల పరిషత్ ఏరియాలో షెడ్యూల్డు తెగలకు, షెడ్యూల్డు కులములకు మండల పరిషత్తులో వారి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వుచేయవలసిన సర్పంచుల స్థానాలను ఆర్.డి.ఓ.గారు నిర్ణయిస్తారు. షెడ్యూల్డు ఏరియాలో గ్రామపంచాయితీ సర్పంచుల స్థానాలనన్నింటినీ షెడ్యూల్డు తెగల వారికే కేటాయించాలి. వెనుకబడిన తరగతులకు చెందిన వారికి సర్పంచు స్థానాలను నిర్ణయించుటకు ఆర్.డీ.ఓ. గారు ఈ క్రింది ఫార్ములాననుసరిస్తారు.

$$\text{Mandal Proportionate Percentage of B.C.s} = \frac{\text{Reservation of B.C.'s in the State (34\%)}}{\text{State Percentage of B.C.'s (38.8\%)}} \times \text{Mandal B.C.'s Percentage}$$

$$= 0.876 \times \text{Mandal B.C.'s Percentage.}$$

## 3. మండల పరిషత్తుకు యం.పి.టి.సి. సభ్యుల రిజర్వేషన్లు :

1. జిల్లాలో గల ప్రతి మండలమునకు యం.పి.టి.సి. సభ్యుల సంఖ్యను మొదట జిల్లా కలెక్టరు నిర్ణయిస్తారు. మొదట షెడ్యూల్డు తెగలకు చెందిన వారికి, తర్వాత షెడ్యూల్డు కులాలకు చెందిన వారికి మండలంలో గల వారి వారి జనాభా శాతానికి సరిపడు దామాషా పద్ధతిన సీట్లు కేటాయించి, సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి పంపిస్తారు. షెడ్యూల్డు ఏరియాలో అయితే షెడ్యూల్డు తెగలవారికి మండలంలోని మొత్తం యం.పి.టి.సి. స్థానాల్లో సగానికి తగ్గకుండునట్లు కేటాయిస్తారు.

2. జిల్లాలో వెనుకబడిన తరగతుల వారికి ప్రతి మండలంలో యం.పి.టి.సి. స్థానాలను మండలంలో వారి యొక్క జనాభా శాతానికి సరిపడు పద్ధతిన మొత్తం సంఖ్యను జిల్లా కలెక్టరు నిర్ణయించి సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి పంపిస్తారు.

మండలంలో వెనుకబడిన తరగతుల దామాషా శాతాన్ని నిర్ణయించుటకు ఈక్రింది ఫార్ములా ననుసరిస్తారు.

$$\text{Mandal Proportionate Percentage of B.C.s} = \frac{\text{Reservation of B.C.'s in the State (34\%)}}{\text{State Percentage of B.C.'s (38.8\%)}} \times \text{Mandal B.C.'s Percentage}$$

$$= 0.876 \times \text{Mandal B.C.'s Percentage.}$$

జిల్లా కలెక్టరు వెనుకబడిన తరగతులకు సీట్లు కేటాయించునపుడు, మొదట షెడ్యూల్డు తెగలకు, షెడ్యూల్డు కులములకు స్థానాలను కేటాయించిన తర్వాత ఆయా మండలాల్లో వెనుకబడిన తరగతుల వారికి కేటాయించు యం.పి.టి.సి. స్థానాలను వారి జనాభా యొక్క శాతమునకు సరిపడు దామాషా పద్ధతిన నిర్ణయిస్తారు.

కలెక్టరు, షెడ్యూల్డు తెగలకు, షెడ్యూల్డు కులములకు వెనుకబడిన తరగతులవారికి మరియు రిజర్వు చేయబడని కేటగిరీలకు కేటాయించిన యం.పి.టి.సి. స్థానాలలో 1/3వ వంతు స్థానాలను ఆయా కేటగిరీలకు చెందిన మహిళలకు కేటాయించి సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి పంపిస్తారు.

కలెక్టరు నిర్ణయించి పంపిన స్థానాలను ఆర్.డి.ఓ. గారు తన పరిధిలోని ప్రతి మండలంలో మొదట వారి జనాభా దామాషా ప్రాతిపదికన షెడ్యూల్డు తెగల వారి జనాభాను హెచ్చుశాతం నుండి వరుస క్రమంలో తక్కువ వరకు అమర్చి, హెచ్చు శాతం జనాభా గల స్థానాలను నిర్ణయించిన సంఖ్య ప్రకారం కేటాయిస్తారు. ఆ ప్రకారంగానే షెడ్యూల్డు కులముల వారికి నిర్ణయించిన యం.పి.టి.సి. స్థానాలను కేటాయిస్తారు.

ఆర్.డి.ఓ. షెడ్యూల్డు తెగలవారికి, షెడ్యూల్డు కులముల వారికి స్థానాలను కేటాయించిన తర్వాత వాటిని తొలగించి మండలంలోని మిగిలిన స్థానాలను హెచ్చు అయిన ఓటర్ల నుండి తక్కువ శాతం ఓటర్ల క్రమంలో అమర్చి, వెనుకబడిన తరగతుల వారికి యం.పి.టి.సి. స్థానాలను కేటాయిస్తారు.

ఆ తరువాత పై మూడు కేటగిరీలకు కేటాయించబడిన యం.పి.టి.సి. స్థానాలలో 1/3వ వంతు

ఆయా కేటగిరీలకు చెందిన మహిళలకు ఆర్.డి.ఓ. కేటాయిస్తారు. అలాగే రిజర్వు చేయని ఓపెన్ కేటగిరీ స్థానాలలో 1/3వ వంతు ఆ కేటగిరీ మహిళలకు కేటాయిస్తారు.

తరువాత జరుపబడు ఎన్నికలలో ముందు కేటాయించిన రిజర్వుడు అన్ని స్థానాలను వదిలిపెట్టి ఆ తరువాత హెచ్చుశాతం జనాభా / ఓటర్లు గల యం.పి.టి.సి. స్థానాలను రొటేషను పద్ధతిపై రిజర్వు చేస్తారు.

## 4. మండల పరిషత్ అధ్యక్షుల రిజర్వేషన్ల విధానము :

జిల్లాలో మండల పరిషత్ అధ్యక్షుల స్థానాలకు, కమిషనరు పంచాయితీ రాజ్‌గారిచే రిజర్వేషను చేయబడుతుంది.

మొట్టమొదట షెడ్యూల్డు తెగలకు, తర్వాత షెడ్యూల్డు కులముల వారికి రిజర్వుచేస్తారు. అలా చేయుటలో రాష్ట్రంలోని మొత్తం స్థానాల్లో షెడ్యూల్డు తెగల వారికి 7.61% మరియు షెడ్యూల్డు కులముల వారికి 17.56% మండల పరిషత్ అధ్యక్ష స్థానాలను కేటాయించబడునట్లు చేస్తారు. ఆ జిల్లాలో వారివారి జనాభా ప్రాతిపదికన మండల పరిషత్ అధ్యక్ష స్థానాల సంఖ్యను నిర్ణయించి, సంబంధిత జిల్లా కలెక్టర్లకు కమిషనరు పంపిస్తారు.

పూర్తిగా షెడ్యూల్డు ఏరియాల్లో అయితే అచ్చట అన్ని స్థానాలను షెడ్యూల్డు తరగతుల వారికే కేటాయింపుచేస్తారు.

వెనుకబడిన తరగతులవారికి అధ్యక్ష స్థానాలను కమిషనరే రిజర్వుచేస్తారు. మొత్తం రాష్ట్రంలోని అధ్యక్ష స్థానాల్లో 34% స్థానాలు వారికి జిల్లాల్లో వారి జనాభా దామాషా శాతం ప్రకారం కేటాయించబడునట్లు ప్రతి జిల్లాకు కేటాయిస్తారు.

మహిళలకు, షెడ్యూల్డు తెగల, షెడ్యూల్డు కులముల, వెనుకబడిన తరగతుల వారికి మరియు రిజర్వు కాబడని ఓపెన్ కేటగిరీలకు కేటాయించబడిన మొత్తం సీట్లలో 1/3వ వంతు సీట్లు ఆయా కేటగిరీలకు చెందిన మహిళలకు కమిషనరు కేటాయిస్తారు. వాటిని జిల్లా కలెక్టర్లకు పంపెదరు.

జిల్లా కలెక్టరు పైన యం.పి.టి.సి.లకు చేసిన విధంగానే వివిధ కేటగిరీలకు చెందిన వారికి అధ్యక్ష స్థానాలను, మండలంలో వారి వారి జనాభా శాతం ప్రకారం వరుస క్రమంలో ఉంచి పై నుండి, నిర్ణయించిన సంఖ్య మేర నిర్ణయిస్తారు.

తదుపరి ఎన్నికలలో మండలంలో షెడ్యూల్డు తరగతులకు, షెడ్యూల్డు కులములకు కేటాయింపుచేసిన స్థానాలను తప్పించి, మిగిలిన స్థానాల్లో, వెనుకబడిన తరగతులవారికి కలెక్టరు వారి ఓటర్ల హెచ్చు సంఖ్య ప్రాతిపదికన క్రింది వరకు కమిషనరు నిర్ణయించిన మేరకు రిజర్వు చేస్తారు. అలా కేటాయింపు చేయబడిన మొత్తం స్థానాలలో 1/3వ వంతు స్థానాలను వెనుకబడిన తరగతుల మహిళలకు కలెక్టరు కేటాయిస్తారు. తదుపరి ఎన్నికల్లో రొటేషను పద్ధతిన సీట్లు కేటాయిస్తారు.

## 5. జెడ్.పి.టి.సి. సభ్యుల రిజర్వేషన్ల విధానం :

జెడ్.పి.టి.సి. సభ్యుల రిజర్వేషను జిల్లా కలెక్టరు చేస్తారు. జిల్లాలోని మొత్తం స్థానాలలో షెడ్యూల్డు తెగల వారికి, తర్వాత షెడ్యూల్డు కులములవారికి జిల్లాలో వారి వారి జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తారు.

వెనుకబడిన తరగతులవారికి జెడ్.పి.టి.సి. స్థానాలు వారి జనాభా యొక్క దామాషా శాతం ప్రాతిపదికన

జిల్లా కలెక్టరు స్థానాలు కేటాయిస్తారు. షెడ్యూల్డు తెగల వారికి, షెడ్యూల్డు కులముల వారికి స్థానాలను కేటాయించిన పిదప మిగిలిన స్థానాలకు జనాభా యొక్క దామాషా శాతం ముందు పేర్కొన్న ఫార్ములాను అనుసరిస్తారు.

జిల్లా కలెక్టరు, షెడ్యూల్డు తెగల, షెడ్యూల్డు కులాల, వెనుకడిన తరగతుల వారికి మరియు రిజర్వు చేయబడని ఓపెన్ కేటగిరీ వారికి, విడివిడిగా కేటాయించిన మొత్తం జెడ్.పి.టి.సి. స్థానాల్లో వరుసగా ఆయా కేటగిరీలకు చెందిన మహిళలకు కేటాయిస్తారు.

ఆయా స్థానాలలో వారికి ముందు కేటాయించు స్థానాలను వారి హెచ్చుశాతం జనాభానుసరించి చేస్తారు.

జిల్లా కలెక్టరు జెడ్.పి.టి.సి. సభ్యుల స్థానాలను ముందుగా కేటాయించి, ఆ తర్వాత మండల అధ్యక్షుల స్థానాలను కేటాయిస్తారు. ఈ రెండు స్థానాలు మండలం మొత్తంకు సంబంధించినవి. సాధారణంగా యస్.టి., యస్.సి., బి.సి.లకు మరియు మహిళలకు ముందు ఎన్నికలలో కేటాయింపు చేసిన స్థానాలను తరువాతి ఎన్నికల్లో అదే కేటగిరీ వారికి తిరిగి ఆ సైకిలు పూర్తి అగు వరకు కేటాయించకూడదు.

### 6. జిల్లా పరిషత్ చైర్మన్‌ల రిజర్వేషన్ విధానం :

**1.** రాష్ట్రంలో వివిధ జిల్లా పరిషత్‌ల అధ్యక్షుల స్థానాలకు రిజర్వేషను, కమిషనరు పంచాయితీరాజ్ వారు ఈ క్రింది విధంగా చేస్తారు. షెడ్యూల్డు తెగల, షెడ్యూల్డు తరగతుల అధ్యక్షస్థానాలను కేటాయించు స్థానాలు మొత్తం స్థానాల్లో,

ఎ) షెడ్యూల్డు తెగల వారికి 8 శాతం.

బి) షెడ్యూల్డు కులముల వారికి 18 శాతం.

సి) వెనుకబడిన తరగతులవారికి 34 శాతం కేటాయింపు చేస్తారు.

డి) మహిళలకు పైన పేర్కొన్న షెడ్యూలు తెగల, షెడ్యూలు కులములకు, వెనుకబడిన తరగతులకు కేటాయించిన మొత్తం స్థానాల్లోనూ మరియు రిజర్వు కాబడని ఓపెన్ కేటగిరీల మొత్తం స్థానాల్లో, 1/3వ వంతు స్థానాలను కమిషనరు కేటాయింపుచేస్తారు.

రిజర్వుడు స్థానాలకు కేటాయింపులు చేయునపుడు జిల్లాలో వారి జనాభా యొక్క దామాషా శాతం ప్రాతిపదికన మొట్టమొదట షెడ్యూల్డు తెగలకు తర్వాత షెడ్యూల్డు కులములవారికి వారి వారి జనాభా అత్యధికంగా నున్న శాతాన్నిబట్టి కేటాయింపు చేస్తారు.

అట్లు షెడ్యూలు తెగలకు, షెడ్యూలు కులములకు కేటాయించిన స్థానాలను మొత్తం స్థానాల నుండి తొలగించి మిగిలి వున్న చైర్మన్ స్థానాల్లో ఫార్ములా ప్రకారం 34% వెనుకబడిన తరగతుల వారికి కేటాయింపుచేస్తారు.

తదుపరి, కమిషనరు షెడ్యూల్డు తరగతులవారికి, షెడ్యూల్డు కులముల వారికి, వెనుకబడిన తరగతుల వారికి మరియు రిజర్వు కాబడని ఓపెన్ కేటగిరీకి చెందిన మొత్తం స్థానాలలో 1/3వ వంతు స్థానాలను, ఆయా కేటగిరీలకు చెందిన మహిళలకు కేటాయింపుచేస్తారు.

తదుపరి జరుగు ఎన్నికలలో మొదటి ఎన్నికల్లో రిజర్వు చేయబడిన స్థానాలను తప్పించి తదుపరి జనాభా శాతం ఎక్కువగల స్థానాలకు ఆయా కేటగిరీలకు సీట్లను (డిస్సెండింగ్) ఆర్డరులో కేటాయిస్తారు.

## అనుబంధం - 10

# ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు

| కార్యక్రమం | కార్యక్రమం అమలులో ప్రధానఅంశాలు | పథకంలోలక్ష్యంగా పెట్టుకున్న బృందాలు | బలహీనవర్గాలకు పథకంలో ప్రాధాన్యతలు | నిధులు/సబ్సిడీ సమకూర్చు విధానం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|
| **పి.యం.ఆర్. వై. (ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన) (కేంద్ర ప్రభుత్వ పథకము** | నిరుద్యోగులైన యువతీ, యువకులకు చిన్న చిన్న వ్యాపారాలు, చిన్న పరిశ్రమలు స్థాపించుటకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయము అందించుట, ఇద్దరు లేక ఎక్కువ మందితో కలిసి సంస్థను ఏర్పాటు చేసుకోవచ్చు. | ఎనిమిదవ తరగతి, ఉత్తీర్ణత, ఐ.టి.ఐ. ఉత్తీర్ణత, లేదా రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించిన సాంకేతిక తరగతులలో ఆరు నెలలు తగ్గకుండా శిక్షణ పొందిన వారు. | షె.కు/షె.తె 22.5 శాతం వెనుకబడిన తరగతులు 27 శాతం స్త్రీలకు $33^{1/2}$ శాతం మైనారిటీలకు 10 శాతం కేటాయింపులు ఉన్నాయి. | ధరఖాస్తు జిల్లా పరిశ్రమల కేంద్రము మేనేజరుగారికి పంపాలి. ఇంటర్వ్యూలో ఎన్నుకోబడిన లబ్ధిదారులకు బ్యాంకుల నుండి రుణసదుపాయం ఇవ్వబడుతుంది. ఒక్కొక్క వ్యక్తి ఒక లక్ష నుండి 2 లక్షలు మించకుండా రుణ సదుపాయం ఉంటుంది. గ్రూప్స(బృందాలుగా) ఏర్పాడివారికి 10 లక్షలు మించుండా ఆర్థిక సహాయం ఉంటుంది. | |
| **రాజీవ్ యువ శక్తి పథకము (రాష్ట్ర ప్రభుత్వ పథకము)** | | | | | |
| **ఇందిరప్రభ** PURA | | | | | |

# ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ప్రాజెక్టులు

| కార్యక్రమం | కార్యక్రమం అమలులో ప్రధానఅంశాలు | పథకంలోలక్ష్యంగా పెట్టుకున్న బృందాలు | బలహీనవర్గాలకు పథకంలో ప్రాధాన్యతలు | నిధులు/సబ్సిడి సమకూర్చు విధానం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|
| **వెలుగు** | నిరుపేదలకు దారిద్ర్యము నుండి విముక్తి చేయడము. నిరుపేదలకు స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పాటు చేసి వారిలో చైతన్యము కలిగించి వారిచే ఎన్నుకోబడిన పథకాలలో ఉపాధి కల్పించి వారి సాంఘిక ఆర్థిక పరిస్థితులు మెరుగు చేయడం. | పేదవారు | షె.కు/షె.తె/స్త్రీలకు పథకములో ప్రాధాన్యత | జిల్లా నందలి డి.పి.ఐ.పి. (వెలుగు ప్రాజెక్టు) వారి నుండి, బ్యాంకుల నుండి గ్రామముల నందలి గ్రూపులు గ్రామ సమాఖ్య ద్వారా ఆర్థిక సహాయాన్ని పొందుతాయి. | గ్రామంలోని గ్రూపులు కలిసి గ్రామ సమాఖ్య ఏర్పాటు చేసుకుంటాయి. బృందంలోని ప్రతి సభ్యుడు ఇంటి అవసరాల పెట్టుబడి ప్రణాళిక తయారు చేసుకుంటారు. అవసరమయ్యే పెట్టుబడి గ్రామ సమాఖ్య ద్వారా పొందుతారు. |

# ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు

| కార్యక్రమం | కార్యక్రమం అమలులో ప్రధానఅంశాలు | పథకంలోలక్ష్యంగా పెట్టుకున్న బృందాలు | బలహీనవర్గాలకు పథకంలో ప్రాధాన్యతలు | నిధులు/సబ్సిడి సమకూర్చు విధానం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|
| **జాతీయ వృద్ధాప్య పింఛను (యన్.ఓ.ఏ.పి) కేంద్ర ప్రభుత్వ పథకము** | లబ్ధిదారుని వయస్సు 65 సంవత్సరాలు దాటి, దారిద్ర్య రేఖకు దిగువ నుండి (అతిబీద) ఇతరుల ఆధారం లేని వారిని లబ్ధిదారులుగా ఎన్నుకోవాలి. దరఖాస్తులను గ్రామ పంచాయితీ నందు విచారణ జరిపి గ్రామ సభలో చర్చించి లబ్ధి దారులను గుర్తించాలి. ఈ పథకము ద్వారా నెలకు రు.75/- పింఛను ఇవ్వబడుతుంది. | వయస్సు 65సం॥ పైబడి ఎవరి ఆధారం లేని అతిబీద వ్యక్తిగా ఉన్నవారు | | గ్రామ సభలో లబ్ధిదారుల ఎన్నిక తరువాత మండల అభివృద్ధి అధికారి సిఫారసులతో రెవెన్యూ డివిజనల్ అధికారి లబ్ధిదారులకు పింఛను మంజూరు చేస్తారు. నిధులు మండల అభివృద్ధి అధికారి గ్రామ సభలో/సర్పంచ్ సమక్షంలో పింఛను దార్లకు చెల్లిస్తారు. | |
| **జాతీయ కుటుంబ ప్రయోజన పథకము (యన్.యఫ్.బి. యస్) కేంద్ర ప్రభుత్వ పథకము.** | కుటుంబంలో ప్రధాన సంపాదన పురుడైన పరుషుడుగానీ, స్త్రీ గాని సహజ మరణము లేదా ప్రమాదవశాత్తు మరణించిన యెడల రు.10,000నగదు సహాయం కుటుంబ సభ్యులకు అందజేయడము. | దారిద్రరేఖకు దిగువనున్న (అతిబీద కుటుంబం)లోని వ్యక్తులు చనిపోయిన వ్యక్తి 18సం॥ పూర్తి అయి 64సం॥లోపు వయసు ఉన్న వారు కుటుంబ సంవత్సర ఆదాయం రు.11,000/-లోపు ఉండాలి. | | చనిపోయిన వ్యక్తి కుటుంబంలోని తరువాత వ్యక్తి దరఖాస్తు గ్రామ పంచాయితి కార్యాలయంలో దాఖలు చేయాలి. గ్రామ పంచాయితీలో టీము విచారణ తరువాత దరఖాస్తు యం.ఆర్.ఓ.కు పంపబడుతుంది. తరువాత ఆర్.డి.ఓ. గారికి యం.ఆర్.ఓ. గారి సిఫారసులతో మంజూరుకు పంపబడుతుంది. యం.ఆర్.ఓ. గ్రామ సభ/ సర్పంచ్ సమక్షంలో చెల్లింపులు జరుపుతారు. | |

# ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు

| కార్యక్రమం | కార్యక్రమం అమలులో ప్రధానఅంశాలు | పథకంలోలక్ష్యంగా పెట్టుకున్న బృందాలు | బలహీనవర్గాలకు పథకంలో ప్రాధాన్యతలు | నిధులు/సబ్సిడి సమకూర్చు విధానం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|
| **జాతీయ ప్రసూతి ప్రయోజన పథకము (యన్.యమ్.బి.యస్) కేంద్ర ప్రభుత్వ పథకము** | ఈ పథకములో గర్భిణీ స్త్రీలకు ఆర్థిక సహాయం అందజేయడము.<br>దారిద్య రేఖకు దిగువ నున్న కుటుంబాల స్త్రీలు అర్హులు(అతిబీదవారు) అర్హులైన లబ్ధిదారులకు సహాయాన్ని రెండు దఫాలుగా చెల్లిస్తారు. | బీదవారిలో అతి బీద కుటుంబమునకు చెందిన గర్భిణీ స్త్రీలు | | లబ్ధిదారులు దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిజిష్టరు చేయించుకొని 6వ మాసం గర్భిణీసమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నుండి గ్రామ పంచాయితీకి విచారణకు పంపబడుతుంది. విచారణ తరువాత పి.హెచ్.సి. నందు నగదు పంపిణీ చేస్తారు. | ఆర్థిక సహాయము రు.500/-<br>లబ్ది దారురాలుకు రెండు దఫాలుగా అందచేయాలి. |
| **యస్.బి.యస్.వై స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తితో నిధులు ఖర్చు చేస్తున్నాయి.** | గ్రామీణ పేదల శక్తి, సామర్థ్యాలు దృష్టిలో ఉంచుకొని వారికి పనికివచ్చే చిన్న చిన్న పరిశ్రమలను స్థాపించడము.<br>లబ్ధిదారులను బృందాలుగా ఏర్పరచడము. కావలసిన రుణము, మార్కెట్‌లో ఇతర సదుపాయాలు కల్పించడము.<br>మండల ప్రాంతంలో లభ్యమయ్యే ముడిసరుకులు, నైపుణ్యం, మార్కెట్, గిరాకి దృష్టిలో ఉంచుకొని మండలములో, 4 నుండి 5 చిన్న పరిశ్రమల గుర్తించి కావలసిన సహాయాన్ని అందించడము. | గ్రామ సభ గుర్తించిన దారిద్ర్యరేఖకు దిగువనున్న (అతిపేదవారు) కుటుంబాల నుండి వ్యక్తిగత లబ్దిదారులు, లబ్దిదారులు స్వయం సహాయక | | బ్యాంకులు, ఆర్థిక సహాయాన్ని అందించి ఇతర సంస్థలు కలిసి చిన్న పరిశ్రమల ప్రాజెక్టు రిపోర్టు తయారుచేసి రుణ సదుపాయానికి బ్యాంకులకు, సబ్సిడీ కొరకు డి.ఆర్.డి.ఏ వారికి మండల పరిషత్ ద్వారా పంపాలి. పథకానికి అయ్యే ఖర్చులో 30 శాతం (రు.7500లోబడి) సబ్సిడీ. యస్.సి/ఎస్.టి. లబ్ధిదారులకు 50 శాతం (10,000/- మించకుండా సబ్సిడీ,స్వయం సహాయక బృందాలకు 50 శాతం సబ్సిడీ(రు.1.25 లక్షలకు లోబడి సబ్సిడీ ఉటుంది) | పంపిణీ చేయబడిన పశువులకు ఇతర జంతువులకు భీమా సౌకర్యం కలదు. |

# ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు

| కార్యక్రమం | కార్యక్రమం అమలులో ప్రధానఅంశాలు | పథకంలోలక్ష్యంగా పెట్టుకున్న బృందాలు | బలహీనవర్గాలకు పథకంలో ప్రాధాన్యతలు | నిధులు/సబ్సిడి సమకూర్చు విధానం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|
| **బాలిక శిశు సంరక్షణ పథకము (కేంద్ర ప్రభుత్వ పథకము)** | ఆడపిల్లలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇచ్చి సమాజములో ఆడపిల్లల పట్ల తక్కువ భావాన్ని పోగొట్టి విద్యావంతులుగా తీర్చి దిద్దడం.<br><br>ఆడపిల్లల పేరు మీద, ఒక దీర్ఘకాలిక డిపాజిట్ రూపంలో నేరుగా పెట్టుబడి పెట్టడము. | కుటుంబ సంవత్స రాదాయము రు.11000/-లకు తక్కువగా ఉన్నవారికి, కుటుంబంలో ఒకరు లేదా ఇద్దరు బాలికలున్న కుటుం బాలలో ఇద్దరు బాలికలున్న అట్టి కుటుంబంలో ఒకే బాలికకు, ఒక బాలిక మరియు ఒక బాలుడు ఉన్న కుటుంబాలలో ఒక బాలికకు. | షె.కు/షె.తె./వె.కులోని అతి బీదవారికి ప్రాధాన్యత. | గ్రామ సభలో ఎన్నుకొనబడిన లబ్ధిదారుల వివరాలు, ఫోటోలు సంబంధిత బ్యాంకునకు అందచేస్తారు. విద్యాసంస్థల నుండి సర్టిఫికేట్సును బ్యాంకు వారికి అందజేయాలి. జనన సర్టిఫికేటు కూడా బ్యాంకునకు అందజేయాలి. బ్యాంకులో ఖాతా ప్రారంభించి బ్యాంకుల నుంచి దఫాలుగా లబ్ధిదారులకు/ వారి తల్లిదండ్రులకు/ వారి సంరక్షకులకు సొమ్ము విడుదల చేయబడుతుంది. | |

# ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు

| కార్యక్రమం | కార్యక్రమం అమలులో ప్రధానఅంశాలు | పథకంలోలక్ష్యంగా పెట్టుకున్న బృందాలు | బలహీనవర్గాలకు పథకంలో ప్రాధాన్యతలు | నిధులు/సబ్సిడి సమకూర్చు విధానం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|
| **అన్నపూర్ణ పథకము (కేంద్ర ప్రభుత్వ పథకము)** | వయస్సు 65సం॥ దాటి వృద్ధాప్య పింఛను పొందలేక పోయిన పెద్దవారికి నెలకు 10 కిలోల చొప్పున ఆహార ధాన్యాలు ఉచితంగా పంపిణీ చేయడము. | అనాధలు, ఎలాంటి ఆదాయ వనరులు లేదా ఆదాయం లేనివారు. | | లబ్ధిదారులు, వారికి కేటాయించిన దుకాణాల నుండి ఆహార ధాన్యాలను పొందుతారు.<br>లబ్ధిదారులను గ్రామ పంచాయితీ గ్రామ సభలలో గుర్తిస్తారు. | |
| **ఆపద్బంధు పథకము (కేంద్ర ప్రభుత్వ పథకము)** | అల్పాదాయ కుటుంబములోని వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించినచో వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనుటకు ఉద్దేశించబడినది. | అతిబీద (బి.వి.యల్) కుటుంబంలోని వ్యక్తులు.<br><br>5 సంవత్సరముల నుండి 68 సంవత్సరముల వయస్సు మధ్య ఉన్నవారు | షె.కు./షె.తె వారి జనాభా నిష్పత్తి ప్రకారం స్త్రీలకు 30 శాతం వికలాంగులకు3 శాతం | లబ్ధిదారులకు రు.50,000 ఆర్థిక సహాయం.<br><br>కుటుంబంలో మరణించిన వారి వారసులు లేదా బంధువులు యం.ఆర్.ఓ.కు తెలియజేయాలి. యం.ఆర్.ఓ.గారు వారి విచారణతో జిల్లా కలెక్టరు గారికి మంజూరు కొరకు పంపుతారు. కలెక్టరుగారు నిధులు మంజూరు చేస్తారు. యం.ఆర్.ఓ. ద్వారా మంజూరయిన నిధులు పంపిణీ చేస్తారు. | |

# ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు

| కార్యక్రమం | కార్యక్రమం అమలులో ప్రధానఅంశాలు | పథకంలోలక్ష్యంగా పెట్టుకున్న బృందాలు | బలహీనవర్గాలకు పథకంలో ప్రాధాన్యతలు | నిధులు/సబ్సిడి సమకూర్చు విధానం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|
| **దీపం పథకము (కేంద్ర ప్రభుత్వ పథకము)** | తెల్ల రేషన్‌కార్డులు కలిగి, పొదుపు సంఘాలలో సభ్యులుగా ఉండి, రివాల్వింగ్‌ఫండ్ పొందిన మహిళా సభ్యురాండ్రకు దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్‌లు ఇవ్వడము. | ప్రభుత్వము తెలియజేసిన మార్గదర్శక సూత్రాల ప్రకారం నిర్వహించబడుతున్న గ్రూపులు, మండల పరిషత్ కార్యాలయానికి 10కిలో మీటర్ల దూరంలో నున్న గ్రూపులకు ప్రాధాన్యత. | | పూర్తి వివరాలతో ధరఖాస్తు మండల పరిషత్ కార్యాలయానికి అందజేస్తారు. దరఖాస్తుతో గ్రూపు తీర్మానం జతచేయాలి. చెల్లించవలసిన ధనము మండల పరిషత్ కార్యాలయానికి లబ్ధిదారులు చెల్లించాలి. తరువాత వారు గ్యాస్ కనెక్షన్ పొందుతారు. | గ్యాస్ కనెక్షన్ పొందిన వారికి కిరోసిన్ మినహాయిస్తారు. |
| **రాజరాజేశ్వరి మహిళా కళ్యాణ యోజన పథకము (కేంద్ర ప్రభుత్వ పథకము)** | మహిళలకై కేంద్ర ప్రభుత్వము ప్రవేశ పెట్టిన భీమా పథకము.<br>వ్యక్తులుగాని, సంస్థలు గానీ, డ్వాక్రా గ్రూపులు గాని, ఇతర సంక్షేమ సంఘాలవారు గానీ, పాలసీ తీసుకొనవచ్చు. భీమా సౌకర్యం రు.10,000 నుండి 1 లక్ష వరకు ఉంటుంది. ప్రీమియం సంవత్సరమునకు ఒకసారి కట్టాలి. ప్రమాదాలకు భీమా సౌకర్యం ఉంటుంది. పాము, తేలు, కుక్క, విషకీటకాల కాటు వేయుట. క్రూరజంతువుల వలన హాని, ఆరోగ్యసమస్యల వలన కలుగు మరణాలు లేదా అంగవైకల్యం కలిగినప్పుడు పాలసీ క్లెయిమ్ చేసికోవచ్చు. | 10 సంవత్సరాల నుండి 75 సంవత్సరాల వయస్సు అన్ని వర్గాల స్త్రీలకు. | | భీమా చేసిన వ్యక్తి<br>1)మరణిస్తే రు.25000<br>2)శాశ్వత అంగవైకల్యం 25000<br>3)రెండు కళ్ళు, రెండు చేతులు లేదా రెండు కాళ్ళు పోగొట్టుకున్న వారికి రు.12,500, ప్రమాదం జరిగిన వెంటనే లేదా కనీసం 30 రోజులలోపు సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీకి తెలియజయాలి. క్లైమ్‌ఫారమ్, పోస్టుమార్టం రిపోర్టు, డెత్ సర్టిఫికెట్, పంచనామా, ఎఫ్.ఐ.ఆర్. రిపోర్టు ఇన్సురెన్స్ కంపెనీకి పంపాలి. | ఈ పథకములో అదనపు సౌకర్యాలు కూడా ఉన్నాయి. |

# ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు

| కార్యక్రమం | కార్యక్రమం అమలులో ప్రధానఅంశాలు | పథకంలోలక్ష్యంగా పెట్టుకున్న బృందాలు | బలహీనవర్గాలకు పథకంలో ప్రాధాన్యతలు | నిధులు/సబ్సిడి సమకూర్చు విధానం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|
| **భాగ్యశ్రీ భీమా పథకము (కేంద్ర ప్రభుత్వ పథకము)** | కేంద్ర ప్రభుత్వము బాలికల సంక్షేమం కొరకు ఈ పథకాన్ని రూపొందించారు. వార్షిక ప్రీమియం రూ.15/- | బాలిక వయస్సు 18 సంవత్సరములలోపు ఉండాలి. తల్లి దండ్రుల వయస్సు 60 సంవతసరములలోపు. భీమా కుటుంబములో ఒక బాలికకు వర్తిస్తుంది. | | పాలసీ తీసుకున్న తేదీ నుండి వెంటనే లేదా ఆరు నెలలోపు తల్లి లేక తండ్రి లేదా ఇరువురు చనిపోయిన భీమా చేసిన బాలిక పేరు మీద రు.25,000 డిపాజిట్ చేస్తారు. ఈ మొత్తం విద్యా అవసరాలకు దఫాలుగా చెల్లిస్తారు. | ప్రమాదం జరిగిన వెంటనే సంబంధించిన ఇన్సూరెన్సు కంపెనీకి తెలుపుతూ, క్లైమ్‌ఫారములో మెడికల్ సర్టిఫికెట్ జత చేయాలి. మరణము సంభవిస్తే మరణ దృవీకరణ పత్రం జతచేయాలి. |

# ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు

| కార్యక్రమం | కార్యక్రమం అమలులో ప్రధానఅంశాలు | పథకంలోలక్ష్యంగా పెట్టుకున్న బృందాలు | బలహీనవర్గాలకు పథకంలో ప్రాధాన్యతలు | నిధులు/సబ్సిడి సమకూర్చు విధానం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|
| **వాటర్‌షెడ్ కార్యక్రమం (కేంద్ర ప్రభుత్వ పథకము)** | మానవుని మనుగడ, అభివృద్ధి భూమి, నీరు వృక్ష సంపదలను రక్షించుకొనడము.<br>భూమి కోత అరికట్టి, నీటిని నిలువరించడము.<br>భూసారపరిరక్షణ, నీటి విలువ సామర్థ్యము పెంచుట, చెట్లు, పశుగ్రాసము పెంచుట.<br>మెరుగైన వ్యవసాయ పద్ధతులు, అధిగ దిగుబడులు సాధించడము.<br>సామాజిక అంశాలపైన గ్రామ ప్రజలలో చైతన్యం కలిగించడము. | గ్రామ పంచాయితీ సభ్యులు, గ్రామ ప్రజలతో వాటర్ షెడ్ సంఘము ఏర్పాటు.<br>సంఘం ద్వారా వాటర్‌షెడ్ అభివృద్ధితోను, స్వయం సహాయక బృందాలు, వినియోగదార్ల బృందాలు ఏర్పడుతాయి. వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమాలు, బృందాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమం అమలు ఉంటుంది. | వాటర్‌షెడ్ టీంలో షె.కు/షె.తె., స్త్రీలకు సభ్యత్వము ఉంటుంది. పరివాహక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళిక తయారు, దాని అమలు స్త్రీలకు ప్రాధాన్యత. | ప్రభుత్వము నుండి డి.ఆర్.డి.ఏ. వారికి నిధులు అందుతాయి. తరువాత, డి.ఆర్.డి.ఎ. వారు వాటర్‌షెడ్ కమిటీలకు నిధులు విడుదల చేస్తారు. | వాటర్‌షెడ్‌సంఘమును సార్వజనిక సభ, గ్రామసభ అని పిలువబడుతాయి.<br>వాటర్‌షెడ్ అభివృద్ధి బృందం స్వయంసేవ బృందాలు, వినియోగదార్ల బృందాలు గ్రామపంచాయితీ సభ్యులు మరియు ప్రజలందరు కలిసి, ఏర్పడేదే వాటర్‌షెడ్ సంఘము.<br>ఈ సంఘము నిర్వహించే సమావేశాన్ని సర్వసభ్య సమావేశం. వాటర్‌షెడ్‌లో చేపట్టే అన్ని కార్యక్రమాలకు గ్రామ సభ ఆమోదముతో చేపట్టవలయును. |

# ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు

| కార్యక్రమం | కార్యక్రమం అమలులో ప్రధానఅంశాలు | పథకంలోలక్ష్యంగా పెట్టుకున్న బృందాలు | బలహీనవర్గాలకు పథకంలో ప్రాధాన్యతలు | నిధులు/సబ్సిడి సమకూర్చు విధానం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|
| **కిశోర బాలిక పథకము ( కేంద్ర ప్రభుత్వ పథకము)** | ఈ పథకము రాష్ట్రములో ప్రస్తుతము 13 జిల్లాలో అమలులో ఉంది. అమలువుతున్న జిల్లాల్లో కూడా కొన్ని వి.సి. ప్రాజెక్టులలో అమలు చేయబడుతుంది. జిల్లాలో ప్రాజెక్టు అమలు ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు డైరెక్టరు పైన ఉన్నది.<br>- 11-17 సంవత్సరాల మధ్య వయస్సున్న బాలికల లబ్ది కొరకు ఏర్పాటు చేయబడిన పథకము.<br>ఈ పథకము ద్వారా బాలికలలో<br>1) శారీరకంగా ఎదురయ్యే మార్పులు నియంత్రించుకొనే అవగాహన పెంపొందించడము.<br>2) స్వయం నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యాలు పెండచము<br>3) బాల కార్మిక వ్యవస్థ పట్ల వ్యతిరేకత కల్పించగల దృష్టిని పెంపొందించడము.<br>4) నూరు శాతం ప్రాథమిక విద్య కల్పించడము.<br>5) బాల్య వివాహాలను వ్యతిరేకత కల్పించడము.<br>6) పరిశుభ్రత పోషకాహారము ఆరోగ్యము, ఆరోగ్య విద్య, శిశు అభివృద్ధి మొదలైన అంశములపట్ల సామాజిక భాగస్వామ్యాలు ఏర్పడేడటట్లు చేయుడం బాలికా మండలాలు పాత్ర వహించేటట్లు చేయడం. | ఎంపిక అయిన జిల్లాలలో, అట్టి జిల్లాలోని ఎంపిక అయిన ప్రాజెక్టులలో ప్రతి గ్రామంలో 11-17 సంవత్సరాల మధ్య వయస్సున్న బాలికలు 20 మంది చొప్పున 20 గ్రామాలలో | | ప్రాజెక్టు డైరెక్టరు ఐ.సి.డి.ఎస్. వారి నుండి గ్రామ స్థాయి సెంటర్లకు నిధులు సి.డి.పి.ఓ.ల ద్వారా విడుదల చేయబడతాయి. | - కిశోర బాలికలు బాలికా మండలాలుగా రూపుదిద్దుకొని ఐ.సి.డి. ఎస్.కిసమాజానికి మధ్య వారధిలా పని చేస్తారు.<br>- అంగన్‌వాడి కార్యకర్తలు బాలికల సమగ్రాభివృద్ధి కోసం వివిధ కార్యక్రమా లు నిర్వహిస్తారు.<br>- ఆరు నెలల శిక్షణా కార్యక్రమం బాలికలకు ఉంటుంది ఈ క్రింది అంశములపైన అవగా హన కల్పిస్తారు.<br>1) ఐ.సి.డి.ఎస్.లోని వివిధ సేవల గూర్చి సమాచారము.<br>2) ప్రాథమిక విద్య<br>3) పొదుపు, రుణ సౌలభ్యము<br>4) ఆరోగ్యముపారిశుధ్యము<br>5) జానపద బృందాల ద్వారా సమాచారం<br>6) పరిసరాల పారిశుధ్యం<br>7) కిశోర బాలికాభివృద్ధి<br>8) శిశు జననము ఆరోగ్యము గూర్చిన అవగాహన |

# ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ప్రాజెక్టులు

| కార్యక్రమం | కార్యక్రమం అమలులో ప్రధానఅంశాలు | పథకంలోలక్ష్యంగా పెట్టుకున్న బృందాలు | బలహీనవర్గాలకు పథకంలో ప్రాధాన్యతలు | నిధులు/సబ్సిడి సమకూర్చు విధానం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|
| **గ్రామీణ జీవనోపాధుల పథకము (ఎ.పి.ఆర్.ఎల్.పి. పథకము)** | - ఈ పథకము అనావృష్టి పీడిత జిల్లాలు ఐదింటిలో అమలవుతోందిజ 1)అనంతపురం 2) కర్నూలు 3) మహబూబ్‌నగర్ 4) నల్గొండ 5) ప్రకాశం.<br>- వ్యవసాయ ఉత్పత్తులు వ్యవసాయేతర జీవనోపాధుల మెరుగు పర్చడం.<br>- విద్య, ఆరోగ్య సేవలు అందించడం<br>- ఉపాధి ఆహార భద్రత కల్పించడము<br>- వాటర్ షెడ్ ఆదర్శవంతమైన అమలు<br>- త్రాగునీరు, సాగునీరు సమర్థ వినియోగం<br>- మానవ వనరులు, సహజ వనరులు గుర్తించి విశ్లేషించి<br>- మానవ వనరులు, సహజ వనరులు గుర్తించి విశ్లేషించి వాటిని బలపరిచే చర్య చేపట్టటం. | - మహిళల స్వయం సహాయ బృందాలు.<br>- పేద కుటుంబాలు. | భూమిలేని వారు, సన్నకారు రైతులు, మహిళా బృందాలు | - గ్రామాలలో మహిళా బృందాలు, వాటర్‌షెడ్ బృందాలు ఏర్పడతాయి.<br>- పొదుపు, అక్షరాస్యత అటవీ ఉత్పత్తుల వినియోగం పశుపాలన మొదలైన కార్యక్రమాలలో ఈ బృందాలు కృషి చేస్తాయి.<br>- వాటర్ షెడ్ కార్యక్రమాల అమలు చేపడతాయి.<br>- నిధులను గ్రామ స్థాయి బృందాలకు పి.డి.డి.పి.ఏ.పి. విడుదల చేస్తారు. | - జిల్లాలో వాటర్‌షెడ్ సలహా సంఘము ఉంటుంది. గ్రామ స్థాయిలో బృందాలకు శిక్షణ సలహాలు, పర్యవేక్షణ కొరకు అధికారులతో (ఇంజనీరింగ్ వ్యవసాయ అటవీ అధికారులతో టీము ఉంటుంది.) |

# ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ప్రాజెక్టులు

| కార్యక్రమం | కార్యక్రమం అమలులో ప్రధానఅంశాలు | పథకంలోలక్ష్యంగా పెట్టుకున్న బృందాలు | బలహీనవర్గాలకు పథకంలో ప్రాధాన్యతలు | నిధులు/సబ్సిడి సమకూర్చు విధానం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|
| **జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమాలు ( డి.పి.ఇ.పి) (కేంద్ర ప్రభుత్వ పథకము)** | - బడిఈడు పిల్లలందరకు ప్రాథమిక పాఠశాలలు అందుబాటులో ఉండేవిధంగా చేయడం.<br>- 5 నుండి 11 సంవత్సరాల వయస్సుగల బాల బాలికలను ప్రాథమిక పాఠశాలలో నమోదు అయ్యే విధంగా చూడడం.<br>- పాఠశాలలో చేరిన బాల బాలికలందరిని రోజూ హాజరయ్యే విధంగా విధంగా చర్యలు తీసుకొనుట.<br>- నూతనంగా పాఠశాలలు స్థాపించుట.<br>- భవనాలు లేని పాఠశాలలకు భవనాలు నిర్మించుట.<br>- నూతనంగా స్థాపించిన పాఠశాలలకు ఇద్దరు ఉపాధ్యాయులు నియమించుట.<br>- పాఠశాలలకు విద్యా కమిటీలు ఏర్పడి పాఠశాలలో నమెదు, చదువులలో ప్రగతి పాఠశాల పనితీరులో పర్యవేక్షణ | - పాఠశాలలో నమోదు కాని, బడికిరాని పిల్లలు<br>- మధ్యలో చదువులు విడిచినవారు.<br>- పాఠశాలలు లేని గ్రామాలు<br>- విద్యా బోధనకు కనీస అవసరాలు లేని గ్రామాలు. | షె.కు/షె.తె. ఆవాస ప్రాంతాలకు ప్రాధాన్యత | జిల్లా విద్యాశాఖాధికారి నుండి నిధులు విద్యా కమిటీలకు విడుదల చేయబడతాయి. | |

# ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ప్రాజెక్టులు

| కార్యక్రమం | కార్యక్రమం అమలులో ప్రధానఅంశాలు | పథకంలోలక్ష్యంగా పెట్టుకున్న బృందాలు | బలహీనవర్గాలకు పథకంలో ప్రాధాన్యతలు | నిధులు/సబ్సిడి సమకూర్చు విధానం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|
| **గ్రామీణ నీటి సరఫరాపారిశుధ్య పథకము** | త్రాగునీటి సంస్కరణల అమలు కోసం పైలెట్ జిల్లాలుగా 1) చిత్తూరు 2) నెల్లూరు 3) ప్రకాశం 4) నల్లగండ 5) ఖమ్మంలలో అమలు జరుగుతున్నది.<br>- ప్రజల ఇష్టం మేరకు త్రాగు నీటి సౌకర్యాలు అందించడము.<br>- నిర్మాణ వ్యయంలో వినియోగదారులు 10 శాతం ఖర్చు భరించడము.<br>- నిర్వహణ మరియు యాజమాన్య బాధ్యతలు వినియోగ దారులే పూర్తిగా వహించడము.<br>- ప్రభుత్వము అన్ని స్థాయిలలో సేవలు అందించడము మరియు సమన్వయ కర్తగా వ్యవహరించడము. | త్రాగునీరు అవసరము ఉన్న అన్ని గ్రామ ప్రజలు | హాబిటేషన్ స్థాయి కమిటీలో మొత్తం సభ్యులలో 22 శాతం షె.కు/ షె.తె. కుటుంబాల నుండి సభ్యులుగా ఉంటారు. | - హాబిటేషన్ వారిగా ప్రజల త్రాగునీటి సరఫరా పథకాలను, రూపొందించుకొని, నిర్మించు కుంటారు.<br>- ప్రతి ఇంటి నుండి ఒకరు సభ్యులుగా ఉండి గ్రూపు ఏర్పరుచుకుంటారు. సగం సభ్యులు మహిళలుగా ఉంటారు.<br>- ఈ గ్రూపు 7-11 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు ఉంటుంది. వీరిలో సగం మంది మహిళలు 22 శాతం షె.కు/షెతె కుటుంబాల నుండి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీలకు జిల్లా కమిటీల నుండి రూపొందించిన పథకాల అవసరాల ప్రకారం నిధులు వస్తాయి. | |

# అనుబంధం - 11

## 73వ రాజ్యాంగ సవరణను అనుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (పంచాయితీరాజ్ శాఖ) నవంబర్ 2004 వరకు విడుదల చేసిన ఉత్తర్వులు

| క్ర.సం. | జి.ఓ.యం. యస్.నెం. | విడుదల చేసిన శాఖ | తేది 1994 | ఉద్దేశించబడినపం.రా. | చట్టంలోని సెక్షన్ | విషయము |
|---|---|---|---|---|---|---|
| 1. | 304 | మండల్-1 | 24.5.1994 | అ.సం. | 1(3) | ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టం-1994 అమలులోనికి వచ్చే తేది నిర్ణయం (30.5.94). |
| 2. | 337 | ఎలక్షన్-1 | 3.6.1994 | అ.సం. | 200 | పంచాయితీరాజ్ సంస్థలకు ఎన్నికల నిర్వహణకై రాష్ట్ర ఎన్నికల కమిషన్ పోస్టును సృష్టించుట. |
| 3. | 361 | ఎలక్షన్-1 | 18.6.1994 | అ.సం. | 200(1) | శ్రీ కె.కాశీపాండ్యన్ ఐఎయస్(రిటైర్డ్) గారిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమించుట. |
| 5. | 367 | మండల్-1 | 22.6.1994 | అ.సం. | 235(1) | పూర్తిస్థాయి రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని మరియు చైర్మన్, సభ్యులు, మెంబర్ సెక్రటరీ నియామకం. |
| 6. | 378 | మం॥-1 | 28.6.94 | అ.సం. | 268(1) | గ్రా.పం., మం.ప., జి.ప.లకు సంబంధించిన నిబంధనల గూర్చి. |
| 7. | 434 | మండల్-1 | 15.7.1994 | అ.సం. | 259(1) &(2) | బైలాలు తయారు చేయుటకు నిబంధనలు |
| 8. | 436 | మండల్-1 | 15.7.1994 | మం.ప. | 268(1) | మం.ప., జిల్లా పరిషత్ పరిధిలో పన్నుల విధింపుకై నోటిఫికేషన్ జారీ చేయుట, మరియు తీర్మానాలను ప్రచురించుటకై నిబంధనలు-జారీ. |
| 9. | 437 | మండల్-1 | 15.7.1994 | అ.సం. | 268(1) | వ్యక్తిగతకేసులో నిబంధనల సడలింపునకై ప్రభుత్వానికి గల అధికారము. |
| 10. | 444 | పం.-4 | 19.7.1994 | అ.సం. | 268(2)(3) | అద్దెల మంజూరికై సమర్ధాధికారిచే |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | | అద్దె విలువ ధృవీకరణ పత్రం–రూల్స్. |
| 11. | 472 | మండల్–1 | 26.7.1994 | మం.ప. | 268(1) | మండల పరిషత్‌కు రూ॥5 పర్‌క్యాపిటా గ్రాంటు వివరాలకై నిబంధనలు. |
| 12. | 492 | ఈ–4 | 20.7.1994 | మం.ప. | 268(1) | యంపిడిఓ సర్వీసు రూల్స్ (తొ॥బడినవి). |
| 13. | 506 | మండల్–1 | 6.8.1994 | మం.ప. | 268(1) | మండల, జిల్లా పరిషత్తుల మరియు స్థాయిసంఘాల సమావేశాలకు నోటీసు జారీచేయుట – నియమావళి. |
| 14. | 508 | మండల్–1 | 6.8.1994 | అ.సం. | 268(1&3) 148(4), 177(2) | మండల, జిల్లాపరిషత్తులు 'కామన్ సీల్' వాడుట – నిబంధనలు. |
| 15. | 559 | మండల్–1 | 5.9.1994 | మం.ప. | 208(1) | మండల, జిల్లాపరిషత్తులు రిజిస్టర్లు, అకౌంట్స్, నిర్వహణ – నిబంధనలు. |
| 16. | 600 | ప్రొ.–4 | 20.9.1994 | అ.సం. | -- | అంచనా విలువకు సంబంధించి, సాంకేతిక మంజూరుకై ఇ.ఇ.లు మరియు యస్.ఇ.లకు అధికారాల్ని హెచ్చించుట |
| 17. | 626 | మండల్–1 | 28.9.1994 | అ.సం. | 2(8) | పం.రా.చట్టం 2 సబ్‌సెక్షన్ ప్రకారం పం.రా. కమీషనర్‌గారు అధికారం చలాయించుటకై నిబంధనలు. |
| 18. | 662 | మండల్–1 | 15.10.94 | మం.ప. | 26(3), 193(5) | తాత్కాలిక మండల అధ్యక్షులు, తాత్కాలిక జిల్లా పరిషత్ చైర్మన్‌ల అధికారాలు |
| 19. | 683 | మండల్–3 | 25.10.94 | అ.సం. | 243&235 | రాష్ట్రఆర్థిక సంఘంయొక్క విధులు. |
| 20. | 703 | మండల్–1 | 5.11.1994 | అ.సం. | 268(1), 266(2) | లోకల్‌ఫండ్ డైరెక్టర్‌ను పంచాయితీ రాజ్ సంస్థలకు అడిటర్‌గా నియమించుట. |
| 21. | 704 | మండల్–1 | 5.11.1994 | మం.ప. | 268(1) 171(1) | మండలపరిషత్తు యొక్క నిధులను వినియోగించుటకై నిబంధనలు. |
| 22. | 750 | మండల్–1 | 25.11.94 | అ.సం. | 268(1) | ఎన్నికలనిమిత్తం వాడుకోబడిన ప్రైవేటు గృహంయొక్క యజమాని తనకు చెల్లించిన పరిహారము హెచ్చింపు కొరకు ధరఖాస్తు చేయుటకై నిబంధనలు. |
| 23. | 755 | మండల్–1 | 30.11.94 | అ.సం. | 268(1), | సర్పంచు, పంచాయితీ సభ్యులు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | 8,11,12, 13,14,15, 151,153, 154,177,179, 182&183 | మండల ప్రాదేశిక, జిల్లాప్రాదేశిక సభ్యుల ఎన్నికలకు సంబంధించి. |
| 24. | 756 | మండల్-1 | 30.11.94 | అ.సం. | 268(1),149(1) 153(1&6) 177(3) 188(1&7) | మండల జిల్లాపరిషత్ కో-అప్టెడ్ సభ్యుల మరియు జిల్లా ఉపాధ్యక్ష ఎన్నికకు సంబంధించిన నియమావళి |
| 25. | 877 | ఎలక్షన్-1 | 31.12.94 | మం.ప. | 268(1) | చట్టప్రకారం మండలాన్ని ప్రాదేశిక నియోజక వర్గాలుగా విభజించుటకై నిబంధనలు |
| 26. | 878 | ఎలక్షన్-1 | 3.12.1994 | మం.ప. | 205(2) | ఎన్నికల నిర్వహణకోసం ఏ ప్రాంగణాన్ని ఐనా వినియోగించుటకై నియమావళి. |
| 27. | 927 | ఎలక్షన్-3 | 30.12.94 | అ.సం. | 200(3) | రాష్ట్ర ఎన్నికల కమీషన్ సర్వీసు నిబంధనలు |
| | | | **1995** | | | |
| 28. | 66402 | ఎలక్షన్-1 | 3.1.95 | అ.సం. | -- | మండలాన్ని ప్రాదేశిక నియోకవర్గాలుగా చేసే జిఓ 877లోని రూల్సుకు మార్గదర్శక సూత్రాలు. |
| 29. | 7 | ఎలక్షన్-3 | 4.1.1995 | అ.సం. | -- | పంచాయితీరాజ్ సంస్థలలో రిజర్వేషన్లు పాటించుట-సభ్యులు, ఛైర్మన్ల పదవుల రిజర్వేషన్లు నిర్ణయించుటకై క్యాబినేట్ సబ్ కమిటీ నియామకం. |
| 30. | 15 | ఆక్ట్స్-4 | 10.1.1995 | మం.ప. | 174(2) &178 | మండల, జిల్లా పరిషత్‌ల బడ్జెట్ - నిబంధనలు |
| 31. | 63 | మండల్-3 | 1.2.1995 | అ.సం. | 268(1),4(1) 148(1), 177(1) | తేది 30.5.94 నుండి అమలులోకి వచ్చు గ్రామపంచాయితీలు, మండల పరిషత్‌లు మరియు జిల్లాపరిషత్‌లు |
| 32. | 73 | ఎలక్షన్-3 | 4.2.1995 | అ.సం. | 2(బి) | పం.రా. సంస్థలలో రిజర్వేషన్ |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | | నిర్ణయించుటకై జిల్లా కలెక్టర్, ఆర్డీఓ/ సబ్‌కలెక్టర్లకు అధికారాలను డెలిగేట్ చేయుట |
| 33. | 78 | ఎలక్షన్-2 | 6.2.1995 | -- | -- | ఆం.ప్ర. ఎన్నికల కమిషన్ సిబ్బందిని డ్రాఫ్టు చేయుటకై కమిషనర్‌కు అధికారాలు |
| 34. | 80 | ఎలక్షన్-3 | 7.2.1995 | అ.సం. | 268(1) | గ్రామపంచాయితీ సభ్యులు, సర్పంచ్, మండల, జిల్లా పరిషత్ చైర్మన్‌ల ఎన్నికల నిబంధనలకు సవరణలు |
| 35. | 81 | ఎలక్షన్-3 | 7.2.1995 | అ.సం. | 268(1),149(1) 153(1&6) 177(3) 181(1&7) | మండల, జిల్లా పరిషత్తు కో-ఆప్టెడ్ సభ్యులు మరియు అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికల నియమావళికి సవరణలు. |
| 36. | 10467 | ఎలక్షన్-3 | 2.3.95 | అ.సం. | -- | అధ్యక్ష, ఉపాధ్యక్ష, చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికలో పాల్గొనే హక్కుగల సభ్యులు. |
| 37. | 113 | పం.-4 | 4.3.1995 | అ.సం. | -- | ఎపిఐఐ కార్పొరేషన్‌ను స్థానిక పారిశ్రామిక వాడలు/అభివృద్ధి ఏరియా నిర్వాహక అథారిటీగా ప్రకటించుట |
| 38. | 124 | ఎలక్షన్-3 | 8.3.1995 | అ.సం. | 268(1) | గ్రామపంచాయితీ సభ్యులు, సర్పంచ్ మండల సభ్యులు మరియు జిల్లా సభ్యుల ఎన్నికలకు సంబంధించిన జి.ఓ. 755 తేది 30.11.94కి సవరణలు. |
| 39. | 126 | ఎలక్షన్-3 | 10.3.1995 | అ.సం. | 233, 268(1) | ఎన్నికల వివాదాలపై నిర్ణయానికి సంబంధించిన జి.ఓ. నెం.111 తేది 3.3.95కు సవరణలు. |
| 40. | 131 | ఎలక్షన్-4 | 11.3.95 | మం.ప. | 149(1) 197(3) | మండలపరిషత్, జిల్లా పరిషత్‌లో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక. |
| 41. | 132 | ఎలక్షన్-3 | 11.3.1995 | అ.సం. | 252(1) | గ్రా.పం., మండల, జిల్లా పరిషత్ సభ్యులు, సర్పంచు, అధ్యక్షుల పదవీ ప్రమాణ స్వీకారానికి సబంధించిన ఉత్తర్వులు. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 42. | 135 | ఎలక్షన్-3 | 13.3.1995 | అ.సం. | 268(1) | జోడు పదవుల నిర్వహణను నిరోధించుట - ఉత్తర్వులు |
| 43. | 138 | ఎలక్షన్-3 | 15.3.1995 | అ.సం. | 268(1),149(1) 153(1&6) 177(3) 181(1&7) | కో-ఆప్టెడ్ సభ్యులు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు సంబంధించిన జి.ఓ.నెం.756 తేది 30.11.94కు సవరణలు. |
| 44. | -- | -- | 15.3.1995 | అ.సం. | 10462 | గుర్తింపుపొందిన పార్టీ విప్ నియామకం సూచనలు జారీ. |
| 45. | 13543 | ఎలక్షన్-3 | 15.3.95 | అ.సం. | -- | వాయిదాపడిన సమావేశంలో కోరం మరియు జంట పదవులుగల సభ్యులు పాల్గొనుట. |
| 46. | 155 | ఎలక్షన్-3 | 16.3.1995 | అ.సం. | 268(1), 149(1),153 (1&6), 177(3),181(1&7) | జి.ఓ. 756కు సవరణలు. |
| 47. | 156 | ఎలక్షన్-3 | 16.3.1995 | అ.సం. | -- | పం.రా.సంస్థలకు ఎన్నికల గురించి |
| 48. | 161 | మండల్-2 | 18.3.1995 | మం.ప. | 268(1), 159(2) | మండల సమావేశాలకు హాజరైన ఆహ్వానితులకు అలవెన్సులు చెల్లింపు. |
| 49. | 20488 | ఎలక్షన్-3 | 23.5.95 | అ.సం. | -- | ప్రయాణం చేయనందుకు అనర్హత. |
| 50. | 217 | మండల్-3 | 31.3.1995 | అ.సం. | 268(1), 23(1), 157&185 | గ్రా.పం. సర్పంచు, ఉ.స., వార్డు మెంబర్లు, మండల, జిల్లా పరిషత్‌ల అధ్యక్ష, ఉపాధ్యక్ష, సభ్యులు, కో-ఆప్టెడ్ సభ్యుల రాజీనామాలు |
| 51. | 222 | మండల్-2 | 7.4.1995 | మం.ప. | -- | కృష్ణా జిల్లాలో "మోపి దేవి" మండల పరిషత్ ఏర్పాటు, అవనిగడ్డ చల్లపల్లి మం.ప. పునర్నిర్మాణం-ప్రాథమిక నోటిఫికేషన్ జారీ |
| 52. | 224 | మండల్-1 | 10.4.95 | మం.ప. | 268(1) | మండల, జిల్లా పరిషత్తు ప్రొసీడింగ్స్ యొక్క నకళ్లను ఇచ్చే విధానం. |
| 53. | 271 | ఎలక్షన్-3 | 17.5.95 | అ.సం. | -- | వెనుకబడిన వర్గాల జనాభా లెక్కలకు సంబంధించిన జి.ఓ.నెం.19 తేది : 17.1.95కు పాక్షిక సవరణలు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 54. | 279 | ఎలక్షన్-3 | 19.5.95 | అ.సం. | 268(1) | పంచాయితీ సభ్యులు, సర్పంచు, మండల జిల్లా పరిషత్తు సభ్యుల ఎన్నికలకు సంబంధించి 94 చట్టంలోని ప్రకరణలకు సవరణలు. |
| 55. | 20483 | ఎలక్షన్-3 | 23.5.95 | అ.సం. | 252(2) | పం.రా.సంస్థలకు ఎన్నికైన సభ్యుల ప్రయాణం వివరణ. |
| 56. | 291 | ఎలక్షన్-1 | 24.5.95 | అ.సం. | 268(1&2) | జి.ఓ.879 మరియు 72 తేది 3.12.94 & 4.2.95లకు సవరణలు |
| 57. | 317 | ఎలక్షన్ | 20.3.95 | అ.సం. | 153,181 | విప్ జారీ-పరిణామములు-స్పష్టీకరణ. |
| 58. | 366 | ఎలక్షన్-2 | 2.6.95 | అ.సం. | -- | సభ్యుల, సర్పంచుల ఎన్నికలు -95కు సంబంధించి బ్యాలెట్ పత్రాల ముద్రణాధికారం జిల్లా కలెక్టర్లకు అప్పగించుట. |
| 59. | 469 | ఎలక్షన్-3 | 5.6.95 | అ.సం. | 2(బి) | జి.ఓ.నెం.626,73 మరియు 285లకు తేది 28.9.94, 4.2.95 & 20.5.95కు సవరణలు. |
| 60. | 597 | మండల్-2 | 16.8.95 | మం.ప. | -- | మం.ప. సమావేశాలకు హాజరైన అనధికారులకు టి.ఎ., డి.ఎ.లు - నిబంధనలు. |
| 61. | 603 | పం.-1 | 19.8.95 | అ.సం. | -- | పి.ఆర్. కమీషనర్‌గారి అత్యవసర అధికారాలు. |
| | | | **1996** | | | |
| 62. | 3 | ఎలక్షన్-7 | 2.2.96 | మం.ప. | -- | జిల్లాలోని యంపిడిఓలను బదిలీ చేసే అధికారం - ఉత్తర్వుల జారీ. |
| 63. | 1289 | మం.-3 | 10.1.96 | మం.ప. | -- -- | అధికారిక కార్యక్రమాలకు జెడ్‌పిటిసిలకు ఆహ్వానం - సూచనలు. |
| 64. | 24 | -3 | 12.1.96 | అ.సం. | -- | ఎస్టిమేట్లపై పరిపాలనా ఆమోదం మరియు నామినేషన్ అధికారాలపై గల జి.ఓ.నెం. 1007 టిఆర్&బి తేది 5.11.76 ఉత్తర్వులు జారీ. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 65. | 57385 | మం.-3 | 12.1.96 | మం.ప. | -- <br> -- | జిల్లాపరిషత్, మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశాలలో సీడింగు ఏర్పాట్లు – సూచనలు. |
| 66. | 34 | మండల్-2 | 20.1.96 | మం.ప. | -- | గ్రామాభివృద్ధి అధికారుల అధికారాలను మండలంలోని ఇతర గ్రామాభివృద్ధి అధికారులకు బదిలీ చేయుట- మండలాధ్యక్షునికి అధికారం దఖలు పరచుట |
| 67. | 35 | మండల్-2 | 20.1.96 | మం.ప. | -- | గ్రా.అ. అధికారుల అధికారాలను ఇతర మండలంలోని గ్రా.అ. అధికారులకు బదిలీ చేయుటలో చైర్‌పర్సన్‌గారి అధికారాలు. |
| 68. | 36 | మండల్-2 | 20.1.96 | మం.ప. | -- | యంపిడిఓల సాంవత్సరిక ఆంతరంగిక నివేదికను మండలాధ్యక్షునిచే రూపొందించుట |
| 69. | 48 | పం.-3 | 27.1.96 | అ.సం. | -- | పం.రా. & గ్రా.అ. శాఖలో నైపుణ్యం అవసరంలేని పనులకు రూ॥2 లక్షలు అంతకులోపు పనులను నామినేషన్‌పై అప్పగించే విధానాన్ని నిలుపుచేయుట. |
| 70. | 62 | ప్రొ-2 | 2.2.96 | అ.సం. | -- | పం.రా. & గ్రా.అ. శాఖలో రూ॥2లక్షల లోపు నామినేషన్ పనులకు నిబంధనలు-సవరణ. |
| 71. | 224 | మం.-1 | 18.4.96 | మం.ప. | 268(1) | ప్రొసీడింగ్సు నకలు పొందుటకు సంబంధించిన రూల్సు. |
| 72. | 1433 | మం.-3 | 30.7.96 | మం.ప. | -- | మండల పరిషత్ సమావేశాలలో ప్రోటోకాల్ పాటించుటకు సూచనలు. |
| 73. | 335 | పం.-3 | 6.8.96 | అ.సం. | సూచనలు | జిల్లాపరిషత్, మం.ప. మరియు గ్రా.పం.లకు 37.5%,37.5% మరియు 25% దామాషా పద్ధతిన కేటాయించుట-ఉత్తర్వులు జారీ |
| 74. | 341 | ప్రొ.-1 | 13.8.96 | అ.సం. | సూచనలు | మం.ప.లకు మరియు గ్రా.పం.లకు మైనర్ ఇరిగేషన్‌లను బదలాయించుట. |
| 75. | 382 | ఎలక్షన్-3 | 7.9.96 | అ.సం. | 153(1),177(3) 181(1&7) | కో-ఆప్టెడ్ సభ్యులు, అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలకు సంబంధించిన నిబంధనలు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 76. | 411 | ఎలక్షన్-9 | 4.10.96 | అ.సం. | 44(2) | జిల్లా పంచాయితీ అధికారులకు ప్రత్యేక నిబంధనలు-సవరణ ఉత్తర్వులు జారీ. |
| 77. | 412 | ఎలక్షన్-9 | 4.10.96 | అ.సం. | సూచనలు | గజిటెడ్ హోదా తర్వాత డివిజనల్ పంచాయితీ అధికారి పోస్టులను జోనల్ పోస్టులుగా కొనసాగింపు - ఉత్తర్వులు జారీ. |
| 78. | 489 | ఎలక్షన్-7 | 3.12.96 | మం.ప. | 268(1&3) 167(1) | మండలపరిషత్ - అభివృద్ధి అధికారుల విధులు - బాధ్యతలు. |
| 79. | 341 | ఆ.ప్రణాళిక | 4.3.96 | మం.ప. | -- | మండలపరిషత్తు పర్యటనలకై అద్దె జీపు వినియోగం - నిబంధనలు - జారీ. |
| 80. | 1433 | మండల్-3 | 30.7.96 | మం.ప. | -- | మండలస్థాయి సమావేశాలలో ప్రోటోకాల్ పాటించుట - నిబంధనలు. |
| | | | **1997** | | | |
| 81. | 137 | మం.-3 | 27.3.97 | అ.సం. | 245(1)(2) | ఉప సర్పంచు, మండల, జిల్లా పరిషత్‌ల వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం - నిబంధనలు - జారీ. |
| 82. | 247 | మండల్-3 | 28.6.97 | అ.సం. | -- | రాష్ట్ర ఆర్థిక సంఘం సర్వీసు నిబంధనలు-97 |
| 83. | 270 | సిబ్బంది-6 | 9.7.97 | అ.సం. | 268(1) | ఆం.ప్ర.పం.రా. మరియు గ్రా.పం. శాఖ కమీషనర్ కార్యాలయంలోని అదనపు కమీషనరు సర్వీసు తాత్కాలిక నియమాలు - జారీ. |
| 84. | 349 | ప్రొ.-2 | 20.9.97 | అ.సం. | -- | పబ్లిక్ స్థలాల ఆక్రమణల తొలగింపుకై - ఉత్తర్వులు జారీ. |
| 85. | 443 | ఎలక్షన్-1 | 24.11.97 | అ.సం. | 200(3) | రాష్ట్ర ఎన్నికల సంఘం సర్వీసు నిబంధనలు -జీతభత్యాలకు సంబంధించిన జి.ఓ.నెం. 927 తేది 30.2.94కు సవరణలు. |
| | | | **1998** | | | |
| 86. | 28 | మండల్-1 | 16.1.98 | మం.ప. | 268(1) 253(1,2,3) | మం.ప. పరిపాలనా నివేదిక సమర్పించుటకు నిబంధనలు. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 87. | 132 | ఎలక్షన్-9 | 24.3.98 | అ.సం. | -- | ఎ.పి. పంచాయితీ సబార్డినేటు సర్వీసు రూల్సు |
| 88. | 170 | మండల్-2 | 7.4.98 | అ.సం. | సూచనలు | వి.డి.ఓ.ల ద్వారా ఇ.ఓ.(ఆర్.డి.) పోస్టుల నియామకం - ఉత్తర్వులు - జారీ. |
| 89. | 188 | మండల్-3 | 21.4.98 | అ.సం. | -- | పం.రా.చట్టం-98 అమలులోకివచ్చు తేది ప్రకటన. |
| 90. | 204 | ఎలక్షన్ | 4.5.98 | మం.ప. | -- | మండల, జిల్లా పరిషత్‌లలో యస్.సి., యస్.టి., బి.సి. మరియు మహిళలకు రిజర్వేషన్లు కేటాయించుట. |
| 91. | 253 | మండల్-1 | 6.6.98 | అ.సం. | 245(1&2) 268(1) | జి.ఓ.నెం. 200 తేది 28.4.98కి సవరణలు. |
| 92. | 278 | మండల్-1 | 20.6.98 | మం.ప. | 172(1) | మం.ప.కు రూ|| 8/- చొప్పున తలసరి గ్రాంటు చెల్లింపు నిబంధనలు. |
| 93. | 338 | ఎలక్షన్ | 1.8.98 | అ.సం. | 200(3) | రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఎలవెన్సులకు సంబంధించిన జి.ఓ.927 తేది 30.12.94కు సవరణ. |
| 94. | 174 | ఆర్&బి | 21.10.98 | అ.సం. | -- | అధికారాల బదలాయింపు - జిల్లా రోడ్లు, ఫెర్రీలను పం.రా. సంస్థలకు బదిలీ చేయుట. |
| 95. | 438 | అ.-4 | 24.10.98 | మం.ప. | 268(2) | మండలపరిషత్, జిల్లాపరిషత్‌ల బడ్జెట్ తయారీ నిబంధనలకు సవరణ. |
| 95. | 447 | పం.రా.2 | 29.10.98 | మం.ప. | -- | మండల పరిషత్ జనరల్ ఫండ్సును, వినియోగించుటకై నిబంధనలు. |
| 96. | 463 | ఎలక్షన్ | 6.11.98 | అ.సం. | -- | హైకోర్టు జడ్జి మాదిరిగా రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌కు వేతనాల చెల్లింపు-ఉత్తర్వులు-జారీ. |
| 97. | 464 | మండల్-3 | 7.11.98 | అ.సం. | -- | రాష్ట్ర ఎన్నికల సంఘం చేసిన నిధులకు సంబంధంలేని సిఫారసులు ఆమోదం-ఉత్తర్వులు-జారీ. |
| 98. | 474 | మండల్-3 | 11.11.98 | మం.ప. | -- | మం.ప. అభివృద్ధి అధికారుల నుండి మండల విద్యాధికారులకు అధికారాల అప్పగింత. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 99. | 477 | ప్రా.-2 | 12.11.98 | అ.సం. | -- | టెండర్లు-పంచాయితీరాజ్ డిపార్టుమెంటులో టెండర్లను క్రమబద్ధీకరించుట-నిబంధనలు. |
| 100. | 1863 | పి.ఆర్.&ఆర్‌డి (పనులు-1) | 23.11.98 | అ.సం. | -- | ఆయకట్టుదార్ల కమిటీల ఏర్పాటు. |
| 101. | 511 | మండల్-3 | 8.12.98 | అ.సం. | -- | రెండో రాష్ట్ర ఆర్థిక సంఘం నియామకం - ఉత్తర్వులు - జారీ. |
| 102. | 515 | మండల్-3 | 21.12.98 | అ.సం. | -- | శ్రీ డి.యం.నారాయణ గారిని రెండో ఆర్థిక సంఘం చైర్మన్‌గా నియమించుట. |
| | | | **1999** | | | |
| 103. | 30 | మండల్-2 | 22.1.99 | అ.సం. | సూచనలు | ఆం.ప్ర.రాష్ట్ర వాణిజ్య సంస్థచే ఫారాలు, రిజిస్టర్లు పం.రా.సంస్థలకు సరఫరా - ఉత్తర్వులు - జారీ. |
| 104. | 67 | ఎలక్షన్-8 | 9.2.99 | మం.ప. | -- | యం.పి.డి.ఓ. పోస్టులకు ప్రత్యేక నిబంధనలు సవరణ - ఉత్తర్వులు - జారీ. |
| 105. | 94 | ఎలక్షన్-3 | 8.3.99 | అ.సం. | సూచనలు | పంచాయితీరాజ్ ఇంజనీరింగు అధికారులకు సాంకేతిక మంజూరు ఇచ్చే అధికారం-నిబంధనలు. |
| 106. | 107 | మండల్-3 | 16.3.99 | అ.సం. | -- | రెండో రాష్ట్ర ఆర్థిక సంఘానికి మరో ఇద్దరు సభ్యుల నియామకం ఉత్తర్వులు - జారీ. |
| 107. | 150 | పం.-3 | 30.3.99 | అ.సం. | -- | సీనరేజి ఫీజు బకాయిలు విడుదల - ఉత్తర్వులు - జారీ. |
| 108. | 26 | స్త్రీ,శిశు | 17.4.99 | అ.సం. | -- | అశక్తతా వ్యక్తుల సర్వే - పం.రా. సంస్థలకు అధికారాల సంక్రమణ. |
| 109. | 195 | ప్రా-2 | 10.5.99 | అ.సం. | -- | పంచాయితీరాజ్ శాఖలో టెండర్ల డివిజను నిబంధనల క్రమబద్ధీకరణ. |
| 110. | 244 | మండల్-2 | 16.6.99 | మం.ప. | -- | వి.డి.ఓ. గ్రేడ్-3 నియామకం. |
| 111. | 251 | మండల్-3 | 17.6.99 | అ.సం. | -- | రెండో ఆర్థిక సంఘం విధులు-బాధ్యతలు. |
| 112. | 209 | పం.-2 | 4.2.99 | మం.ప. | -- | గ్రా.పం. పరిధిలో జరిగే అధికారిక కార్యక్రమాలకు సర్పంచులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించుట. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 113. | 502 | మండల్-2 | 13.10.99 | అ.సం. | -- | వర్కుబుక్కులు, ఇతర స్టేషనరీ రాష్ట్ర వాణిజ్య సంస్థచే పం.రా.సంస్థలకు సరఫరా-నిబంధనలు. |
| 114. | 522 | మండల్-3 | 4.11.99 | జి.ప. | సూచనలు | (తొలగించబడింది.) |
| 115. | 529 | ఎలక్షన్ | 9.11.99 | అ.సం. | 201(3) | రాష్ట్ర ఎన్నికల కమీషన్ సర్వీసు నిబంధనలు-98 |
| 116. | 531 | మండల్-2 | 11.11.99 | మం.ప. | -- | కడప జిల్లాలో "శ్రీ అవదూత కాశీనారాయణ మండలం" ఏర్పాటు-ప్రకటన జారీ. |
| 117. | 532 | మండల్-2 | 12.11.99 | అ.సం. | సూచనలు | వి.డి.ఓ. శిక్షణా సంస్థలను ఆం.ప్ర. గ్రామీణాభివృద్ధి అకాడమీ(అపార్డ్)కి బదిలీ. |
| 118. | 540 | పిఆర్&ఆర్డి | 24.3.99 | -- | -- | డిఆర్డిఎ, ఇతర లబ్ధిదారుల దరఖాస్తులపై సర్పంచుల సంతకం. |
| 119. | 546 | పిఆర్&ఆర్డి | 23.3.99 | -- | -- | పంచాయితీలోని చెరువులలో చేపలుపట్టే హక్కులు మత్స్య సహకార సంఘాలకు ఇవ్వటం, సంఘాలు లేనిచోట బహిరంగవేలం వేయుట-నిబంధనలు. |
| 120. | 556 | రూల్స్ | 3.12.99 | మం.ప. | 268(1)<br>171(1) | మం.ప.నిధుల వినియోగానికి సంబంధించిన జి.ఓ.నెం.704 తేది 5.11.94కు సవరణ. |
| 121. | 563 | ఎలక్షన్-1 | 13.12.99 | అ.సం. | -- | రాష్ట్ర ఎన్నికల కమీషన్ నియామకం - ఉత్తర్వులు - జారీ. |
| 122. | 565 | (పిటిసి-3) | 31.3.99 | -- | -- | వృత్తి పన్ను గ్రాంటులు ప్రతి మూడు నెలలకోసారి పూర్తిగా విడుదల చేయుట - ఉత్తర్వులు - జారీ. |
| 123. | 568 | మండల్-2 | 25.12.99 | మం.ప. | -- | 53 వి.డి.ఓ.గ్రేడు-3 పోస్టుల మంజూరు-ఉత్తర్వులు - జారీ. |
| 124. | 1107 | (యంపి-3) | 23.3.99 | -- | -- | మండలాధ్యక్షులు, జిల్లా పరిషత్ సభ్యులకు సచివాలయములోనికి ప్రవేశానికి గుర్తింపు కార్డులు జారీ. |

**2000**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 125. | 33 | మండల్-2 | 25.1.00 | మం.ప. | 148(1&2) | కడప జిల్లాలో 'శ్రీ అవధూత కాశీ నారాయణ మండలానికి, బి.కోడూరు మండలం నుండి కొన్ని గ్రామాల బదిలీ-జి.ఓ.నెం.63 తేది 1.2.95కు పాక్షిక సవరణలు. |
| 126. | 40 | మండల్-2 | 31.1.00 | మం.ప. | 148(1&2) | లక్ష్మీనరసుపేట మండలం ఏర్పాటు-జి.ఓ. నెం.65 తేది 1.2.95కు పాక్షిక సవరణలు. |
| 127. | 45 | ఎలక్షన్-6 | 5.2.00 | అ.సం. | 169(4),195(4) 268(1) | పంచాయితీరాజ్ సంస్థలలో బదిలీల క్రమబద్ధీకరణ. |
| 128. | 58 | రూల్స్ | 18.2.00 | అ.సం. | 268 | పంచాయితీరాజ్ సంస్థలలో ప్రయివేటు మార్కెట్ల నిర్వహణ-నిబంధనలు. |
| 129. | 73 | రూల్స్ | 29.2.00 | మం.ప. | 268(1) 162(2) | రెండు లేదా మూడు మండలాలచే ఉమ్మడి సంస్థల ఏర్పాటు. |
| 130. | 86 | ఎలక్షన్ | 9.3.00 | మం.ప. | -- | మం.ప.లకు ప్రత్యేకాధికారుల నియామకం. |
| 131. | 91 | ఎలక్షన్ | 15.3.00 | అ.సం. | -- | రాష్ట్ర ఎన్నికల కమిషన్ జీతభత్యాలు-నిబంధనలు. |
| 132. | 142 | రూల్స్ | 18.4.00 | అ.సం. | 262(1) 268(1) | ప్రభుత్వం, కమిషనర్, కలెక్టరు గార్ల అత్యవసర అధికారాలు. |
| 133. | 153 | ఎలక్షన్ | 30.4.00 | అ.సం. | -- | పం.రా.చట్టం-సవరణలు-ప్రకటన-జారీ. |
| 134. | 189 | రూల్స్ | 6.6.00 | అ.సం. | 268(1) | గ్రా.పం.లు, మం.ప.లు, జి.ప.లచే న్యాయ సంబంధమైన పనుల అప్పగింత - నిబంధనలు. |
| 135. | 204 | మండల్-3 | 27.6.00 | అ.సం. | -- | రెండో ఆర్థిక సంఘం కాలపరిమితి పెంపు - ఉత్తర్వులు - జారీ. |
| 136. | 205 | ఎలక్షన్ | 28.6.00 | అ.సం. | 268(1) | ఎన్నికల నిర్వహణకు సంబంధించిన జి.ఓ. నెం.755 తేది 30.4.94కు సవరణ. |
| 137. | 72 | విద్యాశాఖ | 3.7.00 | మం.ప. | -- | ఉపాధ్యాయుల ప్రత్యక్ష నియామక నియమాలు. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 138. | 266 | రూల్స్ | 16.8.00 | అ.సం. | 260(3) | పం.రా. అధికారులకు అధికారాల డెలిగేషన్. |
| 139. | 268 | రూల్స్ | 23.8.00 | అ.సం. | -- | ఎన్నికల నిర్వహణకు సంబంధించిన జి.ఓ. నెం.755 తేది 30.11.94కు సవరణ. |
| 140. | 118 | విద్యాశాఖ | 20.9.00 | మం.ప. | -- | మండల, జిల్లా పరిషత్తుల ఉపాధ్యాయుల బదిలీ క్రమబద్ధీకరణ - నియమాలు-జారీ. |
| 141. | 325 | ఎలక్షన్ | 23.10.00 | అ.సం. | -- | రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లోని పదవులను శాశ్వతంగా కొనసాగించుటకు ఉత్తర్వులు. |
| 142. | 364 | ఎలక్షన్ | 1.12.00 | అ.సం. | -- | రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఆర్థిక అధికారాలను డెలిగేట్ చేయుట - ఉత్తర్వులు. |
| 143. | 379 | ఎలక్షన్ | 11.12.00 | అ.సం. | -- | ఎన్నికల నిర్వహణ జి.ఓ.-94కు సవరణలు. |
| 144. | 402 | మండల్-2 | 30.12.00 | అ.సం. | -- | రాష్ట్ర వాణిజ్య సంస్థచే పంచాయితీరాజ్ సంస్థలకు స్టేషనరీ సరఫరా. |
| | | | **2001** | | | |
| 145. | 1 | పరిశ్రమలు వాణిజ్య | 1.1.01 | అ.సం. | -- | చిన్నతరహా ఖానిజ రాయితీ (ఇసుక పాటుల) నియమాలు. |
| 146. | 8 | ఎలక్షన్-2 | 6.1.01 | జి.ప. | -- | డిప్యూటీ గణాంకాధికారుల తాత్కాలిక నిబంధనలు-సవరణ-ఉత్తర్వులు-జారీ. |
| 147. | 41 | ఎలక్షన్-6 | 12.2.01 | అ.సం. | -- | పంచాయితీరాజ్ కమిషనర్‌కు మరియు జిల్లా కలెక్టర్లకు అధికారాలు ప్రదత్తం చేయుట. |
| 148. | 18774 | ఎలక్షన్ | 24.2.01 | అ.సం. | -- | వెనుకబడిన తరగతుల ఓటర్ల గుర్తింపు. |
| 149. | 119 | మండల్-2 | 27.3.01 | మం.ప. | సూచనలు | శ్రీకాకుళం జిల్లాలోని 'లక్ష్మీనరసుపేట' మండల పరిషత్‌కు సిబ్బంది మంజూరు-ఉత్తర్వులు-జారీ. |
| 150. | 140 | ఎలక్షన్ | 20.4.01 | అ.సం. | -- | గ్రా.పం., మండల, జి.ప.ల్లో రిజర్వేషన్లు ఉత్తర్వులు - జారీ. |
| 151. | 145 | ఎలక్షన్ | 26.4.01 | అ.సం. | - | గ్రా.పం., మండల, జి.ప.ల్లో రిజర్వేషన్లకు సంబంధించి-అనుబంధ ఉత్తర్వులు-జారీ. |
| 152. | 349668 | ఎలక్షన్ | 26.4.01 | అ.సం. | -- | స్థానములు, ఎరువులు, ప్రత్యేకించుటకు సంబంధించిన సూచనలు. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 153. | 154 | మండల్-3 | 4.5.01 | అ.సం. | 235(1) | రెండో ఆర్థిక సంఘం కాలపరిమితి మరో 6నెలలపాటు (30.11.01)వరకు పొడిగింపు. |
| 154. | 172 | మండల్-2 | 16.5.01 | మం.ప. | -- | వి.డి.ఓ.గ్రేడు-3 నిబంధనలు - జారీ. |
| 155. | 197 | మండల్-2 | 13.6.01 | మం.ప. | -- | కరీంనగర్ జిల్లాలో 'ఎలిగేడ్' మండలం ఏర్పాటు. |
| 156. | 215 | పం.-3 | 25.6.01 | అ.సం. | 268(2) | గ్రా.పం., మండల, జి.ప.ల ఆస్తుల బదిలీ - నిబంధనలు. |
| 157. | 228 | పం.-4 | 10.7.01 | అ.సం. | -- | గ్రా.పం.లు, మండల, జి.ప.లు కొనుగోలుకై టెండర్లను ఆహ్వానించుట- సూచనలు-జారీ. |
| 158. | 266 | పం.రా. | 16.8.01 | అ.సం. | 260(3) | పం.రా. అధికారులకు అధికారాల డెలిగేషన్. |
| 159. | 303 | మం.-2 | 4.10.01 | మం.ప. | -- | మండల స్థాయిలో పంచాయితీ విస్తరణా ధికారి (పంచాయితీ) పోస్టురద్దు మరియు ఇఓపిఆర్‌డి&ఆర్ పోస్టుకు సృష్టించుట. |
| 160. | 347 | ఎలక్షన్-6 | 24.11.01 | అ.సం. | -- | ఆం.ప్ర.పం.రా. సర్వీసు నిబంధనలు. |
| 161. | 352 | ఎలక్షన్ | 24.11.01 | అ.సం. | 268(1) | రిజర్వేషన్లకు సంబంధించిన జి.ఓ.నెం. 140 తేది 20.4.01కి సవరణలు. |
| 162. | 361 | మండల్-1 | 1.12.01 | అ.సం. | 235(1) | రెండో ఆర్థిక సంఘం కాలపరిమితిని తేది 31.3.02 వరకు పొడిగింపు. |
| 163. | 375 | మండల్-1 | 15.12.01 | అ.సం. | సూచనలు | పం.రా. సంస్థల పనులలో ప్రజా అంచనాలు మరియు గ్రామకమిటీలను ఏర్పాటు చేయుట. |
| | | | **2002** | | | |
| 164. | 40 | రూల్స్ | 7.2.02 | జి.ప. | 268(1&2) 195(1) | డిప్యూటి సి.ఇ.ఓ.గారి అధికారాల జి.ఓ.కు సవరణలు. |
| 165. | 177 | మండల్-1 | 14.5.02 | అ.సం. | 235(1) | రెండో ఆర్థిక సంఘం కాలపరిమితి 30.6.2002 వరకు పొడిగింపు. |
| 166. | 205 | ఎలక్షన్-9 | 31.5.02 | అ.సం. | సూచనలు | డివిజనల్ పంచాయితీ అధికారులను ఆర్‌డిఓ ఆధీనంలో ఉంచు జి.ఓ.నె.128 తేది 17.4.02 రద్దు. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 167. | 244 | ఆర్డి-4/ఏ2 | 26.6.02 | మం.ప. | -- | ఆం.ప్ర. నీరు, భూమి మరియు చెట్ల చట్టంలోని నిబంధన 8(1) మరియు 9(1) ప్రకారం జిల్లా  మండల స్థాయిలో అథారిటీల ఏర్పాటు. నోటిఫికేషన్, జారీ పం.రా.చట్టంలోని సెక్షను 268 సబ్‌సెక్షన్ (1) మరియు సెక్షన్ 40 & జి.ఓ. 289 తేది 1.8.97 ప్రకారం |
| 168. | 303 | ఆర్డి-1/ఏ | 7.8.02 | అ.సం. | -- | "వి.డి.ఓ. ట్రైనింగు సెంటరు" పేరును "విస్తరణ శిక్షణా కేంద్రము" (ఇ.టి.సి.)గా మార్పు – ఉత్తర్వులు – జారీ. |
| 169. | 311 | ఆర్డి-4/ఏ2 | 16.5.02 | అ.సం. | -- | వాటర్ కన్సర్వేషన్ మిషన్ – గ్రామ, మండలాల నియోజకవర్గ స్థాయిలో నీటి వినియోగ సంఘాల ఏర్పడిన చోట్ల గౌరవ శాసన సభ్యులు, జిల్లా పరిషత్ సభ్యులు, మండల పరిషత్ సభ్యులు, గ్రా.పం. సభ్యులకు సరియగు చోట్ల స్థానం కల్పించుట – సవరణ ఉత్తర్వులు – జారీ. |
| 170. | 316 | మం.–1/ఏ2 | 19.8.02 | అ.సం. | 268(1) 161(2) | కార్యాచరణ కమిటీలు – ఆం.ప్ర.ప.రా. చట్టం–94 సెక్షన్ 268(1) మరియు 161(2)(2)ను అనుసరించి నీటి పరిరక్షణ, సరఫరా కమిటీ ఏర్పాటు – ఉత్తర్వులు – జారీ. |
| 171. | 348 | మం.–1/ఏ2 | 18.9.02 | మం. | -- | కార్యాచరణ కమిటీలు – పం.రా. చట్టం–94 సెక్షన్ 161(2) ప్రకారం "పనుల కార్యాచరణ కమిటీ" ఏర్పాటు – ఉత్తర్వులు – జారీ. |
| 172. | 385 | ఆర్డి-4/ఏ2 | 24.10.02 | అ.సం. | -- | ఆం.ప్ర. నీరు, భూమి మరియు చెట్ల చట్టం నిబంధన 8(1) మరియు 9(1) ప్రకారం మండలస్థాయి అథారిటీ ఏర్పాటు – శుద్ధ ప్రతి – జారీ. |
| 173. | 405 | ఆర్డి-4/ఏ2 | 8.11.02 | అ.సం. | -- | ఆం.ప్ర. నీరు, భూమి మరియు చెట్లు – |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | చట్టం-02 - మండల స్థాయి అథారిటీ ఏర్పాటు కొన్ని క్లారిఫికేషన్లు - జారీ. |
| | | **2003** | | | |
| 174. 5 | ఆర్‌డి-4/ఎ3 | 2.1.03 | అ.సం. | -- | వాటర్ కన్సర్వేషన్ మిషన్ రాష్ట్ర నీటి పరిరక్షణ కమిటీ కాలపరిమితి పొడిగింపు-ఉత్తర్వులు-జారీ. |
| 175. 13 | మం-1/ఎ1 | 2.1.03 | అ.సం. | -- | మూడవ రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు - ఉత్తర్వులు - జారీ. |
| 176. 18 | మం-1/ఎ2 | 8.1.03 | అ.సం. | -- | ఆం.ప్ర.పం.రా. చట్టం-94 - సెక్షన్ 20 మరియు 3లకు సవరణలు - చట్టం 22/2002గా నమోదు చేయుట. |
| 177. 21. | మం-1/ఎ2 | 29.1.03 | అ.సం. | -- | ఆం.ప్ర.పం.రా. చట్టం-94 - సెక్షన్ 20 మరియు 3లకు సవరణలు - చట్టం 22/2002గా నమోదు చేయుట. |
| 178. 22 | మం.1/ఎ2 | 29.1.03 | అ.సం. | -- | ఆం.ప్ర.ప.రా.చట్టం-94 - సెక్షన్ 19 క్లాజు (2)(బి) తొలగింపు - చట్టం 22/02గా నమోదు చేయుట. |
| 179. 23 | మం.1/ఎ1 | 30.1.03 | అ.సం. | -- | ఆం.ప్ర.పం.రా.చట్టం-94 - సెక్షన్ 7 సబ్ సెక్షన్ (3)కి సవరణ, చట్టం 22/02గా నమోదు చేయుట. |
| 180. 26 | మం.1/ఎ3 | 31.1.03 | అ.సం. | -- | ఆం.ప్ర.పం.రా. చట్టం-94 - క్రొత్త సెక్షన్ 20(బి) చేర్చుట మరియు చట్టం 22/02గా నమోదు చేయుట. |
| 181. 51 | ప్రో.-3 | 3.3.03 | మం.ప. | -- | మండల పరిషత్ భవనాల పట్టిక (154) - సవరించిన అంచనాలకు పరిపాలనా మంజూరు - ఉత్తర్వులు - జారీ. |
| 182. 95 | ఆర్.డి.-ఎ2 | 9.4.03 | అ.సం. | -- | ఎ.ఎం.ఆర్. అపార్డు - కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థలను బలోపేతం చేయుట - రూ॥ 47.70 లక్షలు మంజూరు - ఉత్తర్వులు - జారీ. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 183. | 120 | ఆర్‌డి4/ఎ2 | 10.4.03 | అ.సం. | -- | ఆం.ప్ర. నీరు, భూమి మరియు చెట్లు చట్టం – రాష్ట్రస్థాయి అథారిటీలో శాసన సభ్యులను నామినేట్ చేయుట – ఉత్తర్వులు – జారీ. |
| 184. | 161 | టూరిజం-2 | 1.12.03 | అ.సం. | -- | జి.ఓ. 288 సవరణలు. |
| 185. | 165 | మం.1/ఎ1 | 22.5.03 | అ.సం. | -- | రెండవ రాష్ట్ర ఆర్థిక సంఘం రిపోర్టు ఆధారంగా క్యాబినెట్ కమిటీ సిఫార్సుల మేరకు పంచాయితీ రాజ్ సంస్థలకు రూ॥ 150/- కోట్లు మంజూరు – ఉత్తర్వులు – జారీ. |
| 186. | 177 | పం.3/ఎ3 | 7.6.03 | అ.సం. | -- | 11వ ఆర్థిక సంఘం – పదకొండవ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి సంబంధించిన అదనపు మార్గదర్శక సూత్రాలు – ఉత్తర్వులు – జారీ. |
| 187. | 209 | ఎన్నికలు/ఎ1 | 7.7.03 | మం.ప. | -- | ఎన్నికలు – బుక్కరాయ సముద్రం – మండల పరిషత్ హైకోర్టు తీర్పు వల్ల రద్దు చేయబడినందువల్ల ఆం.ప్ర.పం.రా. చట్టం-94 ప్రకారం బుక్కరాయ సముద్రం మండల పరిషత్‌కు ప్రత్యేకాధికారిని నియమించు. |
| 188. | 220 | మం.-1 | 18.7.03 | అ.సం. | -- | గ్రామీణ పారిశుద్ధ్య కార్యక్రమము – ఇంటెన్సివ్ పారిశుద్ధ్య ప్రచార కార్యక్రమం కోసం రూ॥ 25 లక్షలు మంజూరు – ఆమోదం ఉత్తర్వులు – జారీ. |
| 189. | 1593 | టూరిజం | 1.12.03 | మం.ప. | -- | జిల్లా, మండల స్థాయి క్రీడా అథారిటీలను పం.రా. సంస్థలకు బదిలీ చేయుట. |
| 190. | 280,281 283,284,286 నుండి 298 24.9.03 300,303 నుండి 305 | | 11.9.03 | మం.ప. | -- | మండల పరిషత్ అధ్యక్షులపై అవిశ్వాస తీర్మానాలు. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 191. | 311 | ప్రా.4/ఎ1 | 29.9.03 | మం.ప. | -- | ఆం.ప్ర.పంచాయితీరాజ్ ఛాంబర్స్ - ఐటమ్ నెం.43 - మం.ప. స్వంత నిధుల నుండి పనులు చేపట్టుటకు మం.ప. అధ్యక్షులకు అధికారాలు డెలిగేట్ చేయుట - ఉత్తర్వులు - జారీ. |
| 192. | 318 | ఆర్.డి.3/ఎ1 | 7.10.03 | అ.సం. | -- | పేదరికం నిర్మూలన - రాష్ట్రస్థాయి మిషన్ నిర్మాణం - కాల పరిమితి రెండేళ్ళపాటు పొడిగింపు - ఉత్తర్వులు-జారీ. |
| 193. | 322 | మం.-/ఎ1 | 8.10.03 | అ.సం. | -- | మూడవ రాష్ట్ర ఆర్థిక సంఘం - విధుల నిర్మాణం - ఉత్తర్వులు - జారీ. |
| 194. | 403 | మం.1/ఎ2 | 16.12.03 | అ.సం. | -- | చట్టాలు - ఆం.ప్ర. (ఆంధ్రప్రాంతం) జిల్లా బోర్డు చట్టం-1929 మరియు తెలంగాణా ప్రాంత బోర్డు చట్టం-1955, 2001వ సంవత్సరపు 38వ చట్టం - పేపర్లు నమోదు. |
| 195. | 404 | మం.1/ఎ2 | 16.12.03 | అ.సం. | -- | ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (సవరణ) చట్టం-2001. 2001 సంవత్సరపు 37వ చట్టం - పేపర్లు నమోదు. |
| 196. | 623 | రెవెన్యూ రిలీఫ్-2 | 4.4.03 | అ.సం. | -- | కరువు నివారణ చర్యలకోసం 22 జిల్లాల్లో యస్‌జిఆర్‌వై స్కీం నిమిత్తం రూ॥125 కోట్లు విడుదల - ఉత్తర్వులు - జారీ. |
| 197. | 235 | రవాణా/ రోడ్లు(ఆర్-5) | 9.12.03 | అ.సం. | -- | అధికారాల బదలాయింపు. |
| 198. | 362 | పరిశ్రమ& వాణిజ్యశాఖ | 20.12.03 | అ.సం. | -- | అధికారాల బదలాయింపు. |
| 199. | 394 | వ్యవసాయ& సహకార శాఖ | 15.12.03 | అ.సం. | -- | అధికారాల బదలాయిపుం. |
| | | | **2004** | | | |
| 200. | 2 | మం.2/ఎ2 | 3.1.04 | మం.ప. | -- | మండల పరిషత్ - భూపాలపల్లి మండల పరిషత్ - వరంగల్ జిల్లా శ్రీ సుంకరి కిరణ్ మండల పరిషత్ అధ్యక్షునిపై అవిశ్వాస |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | | తీర్మానం – తేది 9.9.03, అధ్యక్షుని తొలగింపు – నోటిఫికేషన్ – విడుదల. అవిశ్వాసానికి సంబంధించిన ఇతర ఉత్తర్వులు (జి.ఓ.లు) జి.ఓ.నెం. 3,7,11,12,16,18,20, 38,39,51,59,114 115,148, 149, 158,173 ,180,181,182,185,187 196 నుండి 203,209,210, 213,214,225 నుండి 228, 252 నుండి 254, 266,267,274 275, 283,286,295,296 (వివిధ తేదీలు) |
| 201. | 35 | పిఆర్&ఆర్డి (ఆర్డబ్ల్యూయస్) | 6.2.04 | అ.సం. | -- | రాష్ట్రంలో స్వజలధార మరియు సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమ అజమాయిషీకై కోర్ గ్రూప్ మరియు నోడల్ అధికారి ఏర్పాటు. |
| 202. | 80 | ప్రొ.3/ఎ1 | 3.3.04 | అ.సం. | -- | పి.ఆర్.&ఆర్.డి. శాఖ – ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థాపన – నోటిఫికేషన్ – విడుదల. |
| 203. | 13 | జి.ఎ.డి. | 4.6.04 | అ.సం. | -- | సచివాలయంలో నీటి నిల్వ ప్రాంతాల అభివృద్ధి శాఖ ఏర్పాటు. |
| 204. | 172 | ఎన్నికలు/03 | 16.7.04 | అ.సం. | -- | రూల్సు – రాష్ట్ర ఎన్నికల కమిషన్ సర్వీసు నిబంధనలు –1999 – సవరణలు – నోటిఫికేషన్ – జారీ. |
| 205. | 194 | ఎన్నికలు/04 | 4.8.04 | అ.సం. | -- | రూల్సు – ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషన్ సర్వీసు నిబంధనలు–1999 – సవరణలు – నోటిఫికేషన్ – జారీ. |
| 206. | 258 | ఆర్.డి.4/ఎ2 | 4.9.04 | అ.సం. | -- | ఆం.ప్ర. నీరు, భూమి, చెట్లు (సవరణ) చట్టం–2004 అమలులోకి వచ్చు తేదీ – నోటిఫికేషన్ – ఉత్తర్వులు – జారీ. |
| 207. | 276 | ఆర్.డి.4/ఎ2 | 23.9.04 | అ.సం. | -- | ఆం.ప్ర. నీరు, భూమి, చెట్లు అథారిటీ – గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ గారిని |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | అథారిటీ పరిపాలకులుగా నియామకం – ఉత్తర్వులు – జారీ. |
| 208. | 287 | ఆర్‌డి4/ఏ2 | 5.10.04 | అ.సం. -- | ఆం.ప్ర. నీరు, భూమి, చెట్లు చట్టం-02 – పారిశ్రామిక అవసరాలకోసం భూగర్భజలాల వాడకానికి అనుమతి – ఉత్తర్వులు – జారీ. |

**వివరణ :** **గ్రా.పం = గ్రామ పంచాయతీ**

**మం.ప = మండల పరిషత్**

**జి.ప. = జిల్లా పరిషత్**

**అ.సం. = అన్ని సంస్థలు (గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్)**

# పంచాయితీరాజ్ వ్యవస్థ 2 (25 ప్రశ్నలు)

## జి సైదేశ్వర రావు

1) 1984లో జిల్లా ప్రణాళికలపై ఏర్పాటు చేసిన కమిటీ ఏది ?

ఎ) సీహెచ్ హన్మంతరావు

బి) అశోక్ మెహతా

సి) జి.వి.కె.రావు

డి) ఏదీ కాదు

2) జిల్లా కలెక్టర్ లేదా మంత్రి అధ్యక్షతన జిల్లా స్థాయిలో ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేయాలని సూచించిన కమిటీ ఏది ?

ఎ) సీహెచ్ హన్మంతరావు

బి) అశోక్ మెహతా

సి) జి.వి.కె.రావు

డి) ఏదీ కాదు

3) 1985లో గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలన, పరిపాలనా ఏర్పాట్లు అనే అంశం పరిశీలనకు ఏర్పాటైన కమిటీ ఏది ?

ఎ) సీహెచ్ హన్మంతరావు

బి) అశోక్ మెహతా

సి) జి.వి.కె.రావు

డి) ఏదీ కాదు

4) 1986లో పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం కోసం రాజీవ్ గాంధీ ప్రభుత్వం నియమించిన కమిటీ ఏది ?

ఎ) బి.ఎల్. సింఘ్వి

బి) జి.వి.కె రావు

సి) 1 మరియు 2

డి) ఎల్.ఎమ్.సింఘ్వి

5) పంచాయతీ సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి వాటిని పరిరక్షించాలని సిఫార్సు చేసిన కమిటీ ఏది ?

ఎ) పి.ఎల్ రావు

బి) ఎల్.ఎం. సింఘ్వి

సి) సి.హెచ్. హన్మంతరావు

డి) ఎవరూ కాదు

6) పంచాయతీ ఎన్నికల వివాదాల పరిష్కారానికి ప్రత్యేక జ్యుడీషియల్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని చెప్పింది ఎవరు ?

ఎ) మహాత్మా గాంధీ

బి) జవహర్ లాల్ నెహ్రూ

సి) ఎల్.ఎం.సింఘ్వి

డి) అశోక్ మెహతా

7) ఎల్.ఎం.సింఘ్వి కమిటీ సిఫార్సులతో ఎన్నో రాజ్యాంగ సవరణ బిల్లును 1989లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టింది ?

ఎ) 64వ

బి) 69 వ

సి) 73 వ

డి) 74 వ

8) స్థానిక సంస్థలకు సంబంధించి ఎవరు ప్రధానిగా ఉన్నప్పుడు 73 వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది ?

ఎ) రాజీవ్ గాంధీ

బి) పి.వి.నర్సింహారావు

సి) వి.పి.సింగ్

డి) ఇందిరాగాంధీ

9) నూతన పంచాయతీ రాజ్ వ్యవస్థకు ప్రాణం పోసిన రాజ్యాంగ సవరణ చట్టం ఎన్నవది ?

ఎ) 74 వ

బి) 73 వ

సి) 64 వ

డి) 65 వ

10) 1992లో పీ.వి.హయాంలో కొత్త పంచాయతీ రాజ్ వ్యవస్థకు పార్లమెంటు ఆమోదం తెలిపింది. అయితే ఎన్ని రాష్ట్రాలు ఈ బిల్లును ఆమోదించాయి ?

ఎ) 20

బి) 18

సి) 17

డి) 16

11) పంచాయతీ వ్యవస్థకు సంబంధించిన బిల్లుపై సంతకం చేసిన రాష్ట్రపతి ఎవరు ?

ఎ) వి.వి.గిరి

బి) కె.ఆర్. నారాయణన్

సి) జ్ఞానీ జైల్ సింగ్

డి) శంకర్ దయాళ్ శర్మ

12) దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది ?

ఎ) 1993 ఏప్రిల్ 24

బి) 1993 ఏప్రిల్ 23

సి) 1994 ఏప్రిల్ 24

డి) 1994 ఏప్రిల్ 23

13) పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్మాణానికి సంబంధించిన

వివరణలు రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు ?

ఎ) 11 వ

బి) 10వ

సి) 9వ

డి) ఏదీ కాదు

14) ఏ రోజును పంచాతీయ రాజ్ దినోత్సవంగా జరుపుకుంటారు ?

ఎ) ఏప్రిల్ 23

బి) ఏప్రిల్ 24

సి) అక్టోబర్ 2

డి) నవంబర్ 26

15) పంచాయతీలు నిర్వహించాల్సిన ఎన్ని విధుల గురించి 11వ షెడ్యూల్ లో ఉన్నాయి ?

ఎ) 19

బి) 39

సి) 49

డి) 29

16) పంచాయతీ రాజ్ చట్టంనకు సంబంధించి ఈ కిందివాటిలో సరైనది ఏది ?

1) 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పడింది

2) 11వ షెడ్యూల్ లో పంచాయతీల విధుల గురించి ఉంది

3) పంచాయతీ రాజ్ చట్టాన్ని మొదటగా రూపొందించిన రాష్ట్రం కర్ణాటక

4) పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఎన్నికలు నిర్వహించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

ఎ) 1,2,3,4

బి) 1,2,3

సి) 1,2 మాత్రమే 3,4 కాదు

డి) 1 తప్ప మిగిలినవన్నీ కరెక్ట్

17) 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఏర్పడిన పంచాయతీరాజ్ చట్టంలో గ్రామసభల గురించిన ప్రస్తావన రాజ్యాంగంలో ఏ ప్రకరణలో కన్పిస్తుంది ?

ఎ) 243 ఎ

బి) 243 బి

సి) 243 సి

డి) 243 డి

18) ప్రతి రాష్ట్రంలో 3 అంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని చెప్పే అధికరణం ఏది ?

ఎ) 243 ఎ

బి) 243 సి

సి) 243 బి

డి) 243 డి

19) 243 డీ ప్రకరణ ప్రకారం పంచాయతీల్లో మహిళలకు ఎంత శాతం రిజర్వేషన్ కల్పించాలి ?

ఎ) 50శాతం

బి) 1/6

సి) 1/9

డి) 1/3

20) పంచాయతీల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు

ఉండాలని ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ బిల్లు ఏది ?
(ఈ సవరణ బిల్లుకు ఆమోదం లభించలేదు)

ఎ) 73

బి) 74

సి) 110

డి) 111

21) 110 రాజ్యాంగ సవరణ బిల్లుకు పార్లమెంటులో అనుమతి లభించనప్పటికీ దేశంలో ఎన్ని రాష్ట్రాల్లో పంచాయతీల్లో మహిళలకు 50శాతం కోటా ఉంది ?

ఎ) 10

బి) 11

సి) 12

డి) 23

22) పంచాయతీల పదవీ కాలానికి సంబంధించి ఈ కింది వాటిలో ఏది కరెక్ట్ ?

1) పంచాయతీల పదవీ కాలం 5 యేళ్ళు

2) పదవీకాలానికి ముందే రాష్ట్ర ప్రభుత్వం రద్దు

చేయొచ్చు

3) మధ్యలో రద్దయితే ఏడాది లోపు ఎన్నికలు పూర్తి చేయాలి

4) పదవీకాలం 6 నెలల కంటే తక్కువగా ఉంటే ఉప ఎన్నికలు జరపనక్కర్లేదు

ఎ) 1,2,3

బి) 1,2,4

సి) 1.2,3,4

డి) 1, 2 మాత్రమే 3, 4 కాదు

23) పంచాయతీ సభ్యుల అనర్హతలకు సంబంధించి ఈ కింది వాటిలో ఏది కరెక్ట్ ?

1) సభ్యుడి వయసు 21 యేళ్ళ కంటే తక్కువ ఉంటే

2) అధికార దుర్వినియోగానికి పాల్పడితే

3) ఏపీ, తెలంగాణలో 1995 తర్వాత ఇద్దరి కంటే ఎక్కువ సంతానం కలిగి ఉంటే

4) స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి రాజస్థాన్ కనీస అర్హత నిర్ణయించింది

ఎ) 1,2,3,4

బి) 1,2,3 మాత్రమే

సి) 1,2 మాత్రమే 3,4 కాదు

డి) 2,3,4 మాత్రమే

24) గ్రామపంచాయతీల్లో వార్డుల సంఖ్యను ఎలా నిర్ణయిస్తారు ?

ఎ) పంచాయతీ ఓటర్లు

బి) పంచాయతీలో SC/ST/OBC ఓటర్లు

సి) పంచాయతీ జనాభా

డి) మండల జనాభా ఆధారంగా 1/3 వ వంతు

25) పంచాయతీ రాజ్ వ్యవస్థపై అశోక్ మెహతా కమిటీని నియమించినప్పుడు భారత ప్రధాని ఎవరు ?

ఎ) మొరార్జీ దేశాయ్

బి) ఇందిరా గాంధీ

సి) రాజీవ్ గాంధీ

డి) జవహర్ లాల్ నెహ్రూ

జి సైదేశ్వర రావు పి ఈ టి
9059157400
ఖమ్మం

# పంచాయితీరాజ్ వ్యవస్థ (25 ప్రశ్నలు)

జి సైదేశ్వర రావు

( రాబోయే రోజుల్లో VRO/VRA, జూనియర్ అసిస్టెంట్లు, అటవీ శాఖలో ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వస్తున్నందున గ్రామపంచాతీయ వ్యవస్థపై అందరికీ అవగాహన వచ్చేందుకు వీలుగా  పంచాయతీ రాజ్ వ్యవస్థ కు సంబంధించి సిరీస్ ను కంటిన్యూ చేస్తున్నాం. )

1) భారత్ లో స్థానిక స్వపరిపాలనా వ్యవస్థలకు జీవం పోసిన బ్రిటీష్ గవర్నర్ జనరల్ ఎవరు ?

ఎ) లార్డ్ రిప్పన్

బి) లార్డ్ మెకాలే

సి) బెంటింక్ ప్రభువు

డి) ఎవరూ కాదు

2) బ్రిటీష్ కాలంలో స్థానిక స్వపరిపాలన వ్యవస్థలకు పునరుజ్జీవనం పోసిన చట్టాలు ఏవి ?

ఎ) 1919 భారత ప్రభుత్వ చట్టం

బి) 1935 భారత ప్రభుత్వ చట్టం

సి) 1947 భారత ప్రభుత్వ చట్టం

డి) 1 మరియు 2

3) గ్రామీణ ప్రాంతాలను బలోపేతం చేయడం ద్వారా గాంధీజీ కన్న కలలను సాకారం చేయాలని ఎక్కడ ప్రస్తావించారు ?

ఎ) రాజ్యాంగ ప్రకరణలు

బి) ఆదేశిక సూత్రాలు

సి) ప్రాథమిక హక్కులు

డి) ఏవీ కావు

4) బ్రిటీష్ హయాంలో మొదటి మున్సిపల్ కార్పోరేషన్ ను 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు ?

ఎ) కలకత్తా

బి) బొంబాయి

సి) మద్రాస్

డి) పుణె

5) స్థానిక సంస్థల పితామహుడు అని ఎవర్ని అంటారు ?

ఎ) లార్డ్ రిప్పన్

బి) లార్డ్ మేయో

సి) లార్డ్ మెకాలే

డి) మెట్ కాఫ్

6) 1946లో తాలూకాలను ఫిర్కాలుగా విభజించి ప్రాంతాల అభివృద్ధికి ఎక్కడ ప్రయత్నాలు జరిగాయి ?

ఎ) మద్రాస్

బి) బొంబాయి

సి) కలకత్తా

డి) పుణె

7) స్వాతంత్ర్యం తర్వాత వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం 1952లో ప్రవేశపెట్టిన పథకం ఏది ?

ఎ) సమాజ వికాస పథకం

బి) గ్రామీణాభివృద్ధి పథకం

సి) సమాజ అభివృద్ధి పథకం

డి) ఏదీ కాదు

8) ఆదేశిక సూత్రాల్లో ఎన్నో ప్రకరణల్లో గ్రామపంచాయతీ వ్యవస్థ అమలు చేయాలని ప్రస్తావించారు?

ఎ) ప్రకరణ 30

బి) ప్రకరణ 40

సి) ప్రకరణ 50

డి) ప్రకరణ 39

9) 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తిని ఎప్పుడు కల్పించారు ?

ఎ) 1972

బి) 1982

సి) 1993

డి) 1992

10) ఎవరి సలహా మేరకు 1952 అక్టోబర్ 2 నుంచి అమల్లోకి వచ్చిన సమాజ అభివృద్ధి పథకంను అమల్లోకి తెచ్చారు ?

ఎ) వి.టి.కృష్ణమాచారి

బి) బల్వంత్ రాయ్ మెహతా

సి) అశోక్ మెహతా

డి) ఆచార్య వినోబా భావే

11) 1952 అక్టోబర్ 2 నుంచి అమల్లోకి వచ్చిన సమాజ అభివృద్ధి పథకానికి సహకారం అందించింది ఎవరు ?

ఎ) సేవా గ్రామ్ సంస్థ

బి) ఫోర్డ్ ఫౌండేషన్

సి) ఇన్ఫోసిస్

డి) ఏదీ కాదు

12) సమాజ అభివృద్ధి పథకం (1952), సమాజ విస్తరణ పథకం (1953) పనితీరును పరిశీలించడానికి ఏర్పాటు చేసిన కమిటీ ఏది ?

ఎ) అశోక్ మెహతా

బి) దంత్ వాలా కమిటీ

సి) బల్వంత్ రాయ్ మెహతా

డి) సి.హెచ్ హనుమంతరావు కమిటీ

13) 1957లో బల్వంత్ రాయ్ మెహతా కమిటీ ఎన్ని అంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను సిఫార్సు చేసింది ?

ఎ) నాలుగు

బి) మూడు

సి) రెండు

డి) ఐదు

14) బల్వంత్ రాయ్ మెహతా కమిటీ సిఫార్సులకు అనుగుణంగా ఏ రాష్ట్రంలో మొదట స్థానిక వ్యవస్థను అమలు చేశారు ?

ఎ) ఆంధ్రప్రదేశ్

బి) మధ్యప్రదేశ్

సి) గుజరాత్

డి) రాజస్థాన్

15) 1959 నవంబర్ 1 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను ఎక్కడ ప్రారంభించింది ?

ఎ) షాద్ నగర్

బి) సిద్ధిపేట

సి) గుత్తి

డి) విజయనగరం

16) మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను సమీక్షించి సిఫార్సులు చేయడానికి ఏ కమిటీని ఏర్పాటు చేశారు ?

ఎ) దంత్ వాలా కమిటీ

బి) జి.వి.కె.రావు కమిటీ

సి) అశోక్ మెహతా

డి) సీహెచ్ హన్మంతరావు కమిటీ

17) 1978 ఆగస్టులో అశోక్ మెహతా కమిటీ ఎన్ని పంచాయతీ రాజ్ వ్యవస్థను సిఫార్సు చేస్తూ 132 సిఫార్సులతో నివేదిక ఇచ్చింది ?

ఎ) మూడు అంచెలు

బి) రెండు అంచెలు

సి) నాలుగు అంచెలు

డి) ఏవీ కాదు

18) భారతదేశంలో నగర స్థానిక సంస్థలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ?

ఎ) 64వ సవరణ

బి) 72వ సవరణ

సి) 73వ సవరణ

డి) 74వ సవరణ

19) గ్రామీణ సమాజానికి అత్యధిక అధికారాలు ఎవరి కాలంలో ఉండేవి?

ఎ) బ్రిటిష్

బి) పాండ్య

సి) మొగలులు

డి) చోళులు

20) మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పేర్కొన్నారు?

ఎ) 9వ భాగం

బి) 8వ భాగం

సి) మూడో భాగం

డి) 21వ భాగం

21) పంచాయతీరాజ్ వ్యవస్థల గురించి 'విఫలమైన దేవుడు కాదని, వాటికి సరైన విధులు, నిధులు సమకూరిస్తే విజయవంతంగా పనిచేస్తాయని' ఎవరు పేర్కొన్నారు ?

ఎ) ఎల్.ఎమ్. సంఘ్వీ

బి) బల్వంతరాయ్ మెహతా

సి) అశోక్ మెహతా

డి) జి.వి.కె రావు కమిటీ

22) మండల వ్యవస్థను మొదట ప్రవేశపెట్టిన రాష్ట్రం ఏది ?

ఎ) ఆంధ్రప్రదేశ్

బి) కర్ణాటక

సి) రాజస్థాన్

డి) మధ్యప్రదేశ్

23) మండల పరిషత్తులను మొదట ప్రవేశపెట్టిన రాష్ట్రం ఏది ?

ఎ) ఆంధ్రప్రదేశ్

బి) కర్ణాటక

సి) రాజస్థాన్

డి) మధ్యప్రదేశ్

24) బ్లాక్ స్థాయిలో ప్రణాళికలను రూపొందించడానికి ఏర్పాటు చేసిన కమిటీ ఏది ?

ఎ) దంత్ వాలా కమిటీ

బి) బల్వంతరాయ్ మెహతా

సి) అశోక్ మెహతా

డి) జి.వి.కె రావు కమిటీ

25) గ్రామ పంచాయతీల సర్పంచ్ లను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలని సూచించిన కమిటీ ఏది ?

ఎ) దంత్ వాలా కమిటీ

బి) బల్వంతరాయ్ మెహతా

సి) అశోక్ మెహతా

# గ్రామ పంచాయితీ ఆర్థిక వనరులు(గ్రూప్-3 పరీక్షల ప్రత్యేకం)

-గ్రామ పంచాయితీ ప్రాంత ప్రజల అవసరాలు నెరవేర్చడానికి, గ్రామాభివృద్ధికి పనుల నిర్వహణకు, కార్యక్రమాల అమలుకు ముఖ్యంగా కావాల్సిన నిధులు.

## గ్రామ పంచాయితీ నిధులు.

గ్రామ పంచాయితీ సొంత ఆదాయాన్ని సమకూర్చుకోడానికి చట్టపరంగా అవకాశాలు ఉన్నాయి. పన్నులు విధించి, వసూలు చేసుకొనే అధికారం కేవలం గ్రామ పంచాయితీలకు మాత్రమే ఉంది.

గ్రామ పంచాయితీకి నిధులు నాలుగు విధాలుగా సమకూరుతున్నాయి.

విద్యా-విజ్ఞాన వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAEdQrr7Jhup5fdmvGw

1. గ్రామ పంచాయితీ సొంత ఆదాయం
2. రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపులు
3. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక కమిషనుల నుంచి విడుదలయ్యే గ్రాంట్లు
4. విరాళాలు, డిపాజిట్లు

## 1. గ్రామ పంచాయితీ సొంత ఆదాయాలు

### ఎ. తప్పనిసరిగా విధించే పన్నులు

1. ఇంటి పన్నులు

2. కోల గ్రామం లేక కాటా రుసుము

3. ప్రకటనలపై పన్ను

4. ఇళ్లపై ప్రత్యేక పన్నులు

5. లైబ్రరీ పన్ను

**బి. ఐచ్ఛికంగా విధించే పన్ను**

1. ప్రత్యేక కార్యక్రమాల కోసం

2. వ్యవసాయ భూములపై విధించే పన్ను

3. ఖాళీ స్థలంపై సెస్సు

**సి. ఫీజులు, రుసుములు**

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdcrrJ1hup5fdmvGw

1. లైసెన్సు ఫీజులు 2. ఆక్రమణ రుసుము

3. వారంటు, జప్తు ఫీజు 4. రహదారి రుసుము

5. లే అవుట్ ఫీజు, బిల్డింగ్ పర్మిషన్ ఫీజు

6. లైసెన్సు లేని కుక్కలు, పందులపై రుసుము

7. బందెలదొడ్డి రుసుము 8. అపరాధ రుసుము

9. నీటిపంపులపై ఫీజు 10. కేబుల్ టి.విపై ఫీజు

**డి. ఆదాయాన్నిచ్చే ఆస్తులు**

1. సంతల వేలం 2. సైకిల్ స్టాండు వేలం

3. కబేళాల వేలం 4. పండ్లతోటల వేలం

5. కంపోస్టు వేలం 6. చేపల చెరువులు వేలం

7. లీజుకిచ్చిన ఆస్తుల నుంచి ఆదాయం

8. ఫెర్రీల వేలం 9. ఇసుక వేలం

10. పండగలు, ఉత్సవాల నుంచి ఆదాయం

## 2. రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపులు

ఎ. వృత్తి పన్ను బి. లోకల్ సెస్సు

సి. నీటి తీరువా డి. స్టాంపు డ్యూటీపై సర్‌ఛార్జి

ఇ. వినోదపు పన్ను ఎఫ్. మెజిస్ట్రీరియల్ రుసుము

జి. సీనరేజీ పన్ను

## 3. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్థిక సంఘాల నుంచి గ్రాంట్లు

### ఎ. రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు

1. రూ.4 తలసరి గ్రాంట్లు
2. సిబ్బంది జీతాల గ్రాంటు
3. విద్యుత్ వినియోగ ఛార్జీలు
4. రాష్ట్ర ఆర్థికసంఘం గ్రాంటు
5. ఉత్తమ పంచాయితీ గ్రాంటు
6. ఉత్తమ పన్ను వసూళ్లకు గ్రాంటు
7. సర్పంచ్ గౌరవ వేతనం

### బి. కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు

1. కేంద్ర ఆర్థికసంఘం గ్రాంటు

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచార్ మాధ్యమం
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

2. సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన

3. ఇతర పథకాల గ్రాంట్లు

4. విరాళాలు, డిపాజిట్లు

**ఎ. ప్రజా విరాళాలు**

**బి. పనులకు కాంట్రాక్టర్లు చెల్లించిన డిపాజిట్లు**

**సి. నీటి పంపు డిపాజిట్లు**

గ్రామ పంచాయితీ విధించే పన్నులు, వసూలుచేసే ఫీజులు, రుసుములు ప్రభుత్వం జారీచేసిన నియమాలకు అనుగుణంగా విధించి, వసూలు చేయాలి.

విద్యా-ఉద్యోగ-వార్తా సమాచారం గ్రూప్స్
https://t.me/joinchat/AAAAAEdOrr7Jhup5fdmvGw

## గ్రామ పంచాయితీ నిధి

గ్రామ పంచాయితీకి వచ్చే ఆదాయం మొత్తాన్ని 'గ్రామ పంచాయితీ నిధి' అంటారు. ప్రత్యేక పన్నుల ద్వారా లభించే ఆదాయాన్ని 'ప్రత్యేక నిధి (స్పెషల్ ఫండ్)'గా అకౌంటు నిర్వహించాలి. ఇలాంటి నిధి రాబడి ఖర్చులు వేరుగా అకౌంటు చేయాలి.

## గ్రామ పంచాయితీ వ్యయాలు

గ్రామ పంచాయితీ నిధిని ఈ కింది విధంగా ఖర్చు చేయాలి. గ్రామ పంచాయితీలకి వాటిల్లోని నిధులు ముఖ్యంగా మూడు అకౌంట్లలో ఖర్చు చేస్తారు.

1. సాధారణ నిధి

2. ప్రత్యేక నిధి (స్పెషల్ ఫండ్)

3. వివిధ పథకాల నిధులు

**1. సాధారణ నిధి :** సాధారణ నిధి ఈ కింది విధంగా ఖర్చు చేయాలి.

1. సిబ్బంది జీతభత్యాలు - 30 శాతం

2. పారిశుధ్యం - 15 శాతం

3. వీధి దీపాలు - 15 శాతం

4. నీటి సరఫరా - 15 శాతం

5. రోడ్లు, డ్రెయిన్లు - 20 శాతం

6. ఇతర అంశాలు - 5 శాతం

మొత్తం -100 శాతం

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdOrr7Jhup5fdmvGw

-ఈ వ్యయాలన్నీ ప్రతి సంవత్సరంలో బడ్జెట్‌లో పొందుపరచి, గ్రామ పంచాయితీ ఆమోదాన్ని పొందాలి.

**2. ప్రత్యేక నిధి :** ఏ కార్యక్రమ నిర్వహణ కోసం ఈ పన్ను విధించారో అదే కార్యక్రమాలకు ఖర్చు చేయాలి. ఉదా : వ్యవసాయ భూములపై పన్ను (ఈ నిధి ఖర్చు చేయడంలో ఏదైనా మార్పు అవసరమైతే జిల్లా కలెక్టరు అనుమతి పొందాలి).

**3. వివిధ పథకాల నిధులు, ఆర్థిక మిషన్ నిధులు**

నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన మార్గదర్శక సూత్రాలను అనుసరించి, ఖర్చు చేయాలి.

-గ్రామ పంచాయితీ నిధులు ఖర్చు చేయనప్పుడు పాటించాల్సిన నియమాలు

★ప్రభుత్వ నియమాలకు లోబడి ఖర్చు చేయాలి.

★ అవసరం మేరకు తప్ప సాధారణ నిధుల నుంచి ఎక్కువ డబ్బు 'డ్రా' చేయకూడదు.

★గ్రామ పంచాయితీ బడ్జెట్ కేటాయింపులకన్నా వ్యయం మించకూడదు.

★ ప్రతి ఖర్చు గ్రామ పంచాయితీ సర్వసభ్య సమావేశంలో ఆమోదం పొందాలి.

★ ఎట్టి పరిస్థితులలోనూ పన్నులు, ఫీజుల వసూళ్ల కింద వచ్చిన నగదును నేరుగా ఖర్చు చేయడానికి అధికారంలేదు.

★ గ్రామ పంచాయితీకి బ్లీచింగ్ పౌడరు, విద్యుత్ పరికరాలు, ట్యూబులు, బల్బులు మొదలైనవి కొనుగోలు చేస్తున్నప్పుడు రేటు కాంట్రాక్టు ఉంటే దాని ప్రకారం మాత్రమే కొనాలి. లేదా ప్రభుత్వ నియమాల ప్రకారం కొనుగోలు చేయాలి.

★ఎట్టి పరిస్థితుల్లోనూ మార్కెట్ ధరలకు మించి, ఎక్కువ ఖరీదుతో కొనకూడదు.

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

★ పంచాయితీ కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా స్టాకు రిజిష్టరులో నమోదు చేయాలి.

★ పనులు నిర్వహించేటప్పుడు కాంట్రాక్టర్లకు అడ్వాన్సు చెల్లించకూడదు.

★ చెక్కులు రాసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

జి.ఓ.నెం 30 ప్రకారం పంచాయితీ ఫండుకు సంబంధించిన అన్ని చెక్కులపై సర్పంచి సంతకం చేసే అధికారం ఉంది. గ్రామ పంచాయితీలో నిర్వహించే పనులకు, కొనుగోళ్లకు, ఆగంతక ఖర్చు (కంటెంజెన్సీ) లకు పార్ట్‌టైమ్ ఉద్యోగులకు జీతాలు మొదలైన చెల్లింపులు చెక్కుల ద్వారానే జరగాలి. ఈ చెక్కులపై సంతకం చేసేటప్పుడు సర్పంచ్ ఈ కింది జాగ్రత్తలు పాటించాలి.

విద్యా-ఉద్యోగ-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdOn7Jhup5fdmvGw

### 1. బిల్లును సరిచూడడం

**పనులకు చెల్లింపులు :** గ్రామ పంచాయితీలో చేపట్టిన పనులకు చెల్లింపులు చేయాల్సి వస్తే ఈ కింది విషయాలు పరిశీలించాలి.

★కార్యదర్శి ఉంచిన నోట్ ఫైల్‌లో పని వివరం, పంచాయితీ తీర్మానం, పరిపాలనా మంజూరు, సాంకేతిక మంజూరు, పని అప్పగించిన వివరాలు, నిధుల వివరాలు పరిశీలించాలి.

★ కొలతలు మెజర్‌మెంట్ పుస్తకంలో (ఎం.బుక్) రికార్డు

చేసిన విషయం.

★బిల్లులో కొలతల వివరాలు ఎం.బుక్‌లోని ఆప్‌స్ట్రాక్‌లో కొలతల వివరాలు ఒకటిగా ఉన్నాయా లేదో సరిచూడాలి.

★బిల్లులో రాసిన మొత్తం చెక్కులో రాసిన మొత్తం ఒకటిగా ఉన్న విషయాన్ని ధృవీకరించుకోవాలి.

ఈ వివరాలన్నీ పరిశీలించి, తృప్తిపడిన తర్వాతనే చెక్కుపై సంతకం చేయాలి.

**కొనుగోళ్లకు చెల్లింపులు :** గ్రామ పంచాయితీ అవసరానికి కొనుగోళ్లు చేసిన సరుకులు, సామగ్రి, వస్తువులు మొదలైన వాటికి చెల్లింపులు చేసేటప్పుడు ఈ కింది విషయాలు గమనించాలి.

https://t.me/joinchat/AAAAAEdC[illegible]7Jhup5fdmvGw

★సెక్రటరీ ఉంచిన నోట్ ఫైల్‌లో కొనుగోలు చేసిన వస్తువుల వివరాలు, పంచాయితీ తీర్మానం సరుకులు, పంచాయితీకి అందిన వివరాలు చూడాలి.

★ వచ్చిన సరుకులు బిల్లు ప్రకారం స్టాకు రిజిష్టరులో నమోదుచేసిన వివరాలు సరిగా ఉన్నాయా లేదా చూడాలి.

★ సరఫరా చేసిన సరుకు నాణ్యత పరిశీలించి, తృప్తిపడాలి.

★ చెల్లింపు కోసం తయారుచేసిన బిల్లులో చెల్లించాల్సిన మొత్తం చెక్కులో రాసిన మొత్తం సరిపోయిందీ లేనిదీ చూడాలి.

పై వివరాలన్నీ పరిశీలించి తృప్తిపడిన తర్వాతనే చెక్కులో సంతకం చేయాలి.

**ఆగంతక ఖర్చులకు (కంటెంజెన్సీస్) చెల్లింపులు** : గ్రామ పంచాయితీలో అప్పుడప్పుడు వచ్చే ఖర్చులకు లేదా అనుకోకుండా వచ్చే అవసరమైన ఖర్చులకు చెల్లించేటప్పుడు ఈ కింది జాగ్రత్తలు తీసుకోవాలి.

★ ఏ అవసరానికి ఎంత ఖర్చు చేస్తారు? ఈ ఖర్చులు చేయాల్సిన అవసరం ఉందా? చేసిన ఖర్చుకు సరైన బిల్లులు ఉన్నాయా?

★ ఇలాంటి ఖర్చుకు పంచాయితీ ఆమోదం ఉందా? లేక ధృవీకరణ ఉందా?

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్స్
https://t.me/joinchat/AAAAAEdQrr7Ihup5fdmvGw

ఇలాంటి విషయాలన్నీ సెక్రటరీ ఉంచిన నోట్‌ఫైల్ ద్వారా పరిశీలించి, తృప్తిపడిన తర్వాత బిల్లులు మొత్తం, చెక్కుపైన రాసిన మొత్తం ఒకటిగా ఉన్న విషయాన్ని పరిశీలించి, సంతకం చేయాలి.

**పార్ట్‌టైమ్ ఉద్యోగస్తుల జీతాలు చెల్లింపులు** : సెక్రెటరీ ఉంచిన నోట్‌ఫైల్‌లో ఇలాంటి ఉద్యోగస్తులను పంచాయితీలో వినియోగిస్తున్నందు వల్ల అనుమతి ఉన్నదా? ప్రభుత్వ నియమాలు అనుమతిస్తున్నాయా? నియమాల ప్రకారం ఏఏ

పనికి ఎవరెవరికి ఎంతెంత చెల్లించాలి? చెల్లించడానికి నిధులు ఉన్నాయా? అనే విషయాలన్నీ పరిశీలించాలి.

★బిల్లు చేసిన మొత్తం చెక్కుల్లో రాసిన మొత్తం ఒకటిగా ఉన్న విషయాన్ని సరిచూసుకుని, తర్వాత సంతకం చేయాలి.

## 2. చెక్కు రాసేటప్పుడు, సంతకం చేసేటప్పుడు

★చెక్కు జారీ చేయడానికి ముందుగా బ్యాంకులో/ ట్రెజరీలో తగినంత నగదు నిల్వ ఉన్నట్లుగా నిర్ధారణ చేసుకుని మాత్రమే చెక్కు జారీచేయాలి.

★చెక్కుపై ఉన్న అంశాలు స్పష్టంగా పెన్నుతో రాయాలి.

★ చెక్కుపై రాసిన అంశాలతో దిద్దుళ్లు, కొట్టివేతలు చేసినట్లయితే చెక్కుపై సంతకం చేసేవారు ఆ దిద్దుళ్లను ధృవీకరిస్తూ పక్కన సంతకం చేయాలి.

★ చెక్కు మొత్తాన్ని అంకెల్లో రాసేటప్పుడు అంకెలకు ముందు ఖాళీ లేకుండా చూడాలి.

★ చెక్కులో రాసే అంశాలన్నీ చెక్కు కౌంటర్ ఫైల్‌పై రాసి, దాని వెనుకభాగంపై చెక్కు తీసుకునేవారి సంతకం తీసుకోవాలి.

★ఒకవేళ చెక్కు రద్దుచేయాల్సి వస్తే, ఆ చెక్కుపై అడ్డంగా గీతలు కొట్టి, రద్దు చేసినది అని రాయాలి.

★ ఖాళీ చెక్కులపై అంటే వివరాలు నింపని చెక్కులపై సంతకాలు చేయకూడదు.

★చెక్కు, పాసుపుస్తకాలను జాగ్రత్తగా భద్రపరచాలి.

https://t.me/joinchat/AAAAEdGrr7Jhup5fdmvGw

# గ్రూప్ పరీక్షల ప్రత్యేకం(గ్రామ పంచాయితీ-కమిటీ సమావేశాలు)

గ్రామ సమావేశాలలో / పంచాయితీ కమిటీల సమావేశాలలో ప్రజల సమస్యలు , అవసరాలు, గ్రామాభివృద్ధి గురించి ప్రజాప్రతినిధులు చర్చించి , తగిన నిర్ణయాలు తీసుకుంటారు. తరచుగా సభ్యులను సమావేశపరచి వారితో చర్చించి , నిర్ణయాలు తీసుకోవాలి. మెజారిటీ సభ్యుల నిర్ణయాలను అమలుచేయాలి.

## పంచాయితీ సమావేశాలు

విద్యా-ఉద్యోగ-వార్తా సమాచారం గ్రూప్స్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

- సర్పంచ్ కనీసం నెలకొకసారి పంచాయితీ సమావేశం నిర్వహించాలి. అవసరమైనప్పుడు ఎన్ని సమావేశాలైనా నిర్వహించవచ్చు.

- గత సమావేశం జరిగిన 90 రోజులలో తిరిగి సమావేశం నిర్వహించకపోతే, పంచాయితీ కార్యదర్శిపై క్రమశిక్షణా చర్య తీసుకోవచ్చు.

- గత సమావేశం తరువాత   90 రోజులలో తిరిగి సమావేశం నిర్వహించడానికి సర్పంచ్ అనుమతివ్వకపోతే కార్యదర్శి తానే సమావేశం ఏర్పాటు చేయవచ్చు.

- సర్పంచ్ ఆదేశం మేరకు గ్రామ పంచాయితీ కార్యదర్శి సమావేశం ఏర్పాటు చేస్తాడు.

- సమావేశం తేదీ , సమయం, స్థలం సర్పంచ్ నిర్ణయిస్తారు. సమావేశం ఎజెండా కార్యదర్శి సర్పంచ్‌తో చర్చించి , తయారుచేస్తారు.

- కార్యదర్శి సమావేశం ఎజెండాతో సభ్యులకు నోటీసు అందజేయాలి.

- సమావేశం సెలవుదినాల్లో నిర్వహించకూడదు.

- సమావేశం పంచాయితీ కార్యాలయంలో , కార్యాలయ వేళల్లో నిర్వహించాలి.

## సమావేశాల్లో పాల్గొనే సభ్యులు

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్స్
https://t.me/joinchat/AAAAAEdQh7hup5fdmvGw

1. గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు , 2. ఎంపిటిసి సభ్యులు , 3. పంచాయితీ కో-ఆప్షన్ సభ్యులు , 4. మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు.

## సమావేశాలు నాలుగు రకాలుగా పేర్కొనవచ్చు.

### 1. సాధారణ సమావేశం

సమావేశం తేదీకి స్పష్టంగా మూడురోజులైనా ముందుగా (నోటీసు అందినరోజు , సమావేశం రోజు మినహా) నోటీసు సభ్యులకు ఎజండాతో అందజేసి, సమావేశం నిర్వహించాలి.

### 2. అత్యవసర సమావేశం

సభ్యులతో అత్యవసరంగా చర్చించాలని భావించినప్పుడు సభ్యులకు తక్కువ వ్యవధితో ఎజెండాతో నోటీసు అందజేసి , సమావేశం నిర్వహించవచ్చు.

ఉదా : 1. ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవాల్సిన తక్షణ చర్యలు.

2. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అత్యవసరంగా పంపాల్సిన తీర్మానాలు మొదలైనవి.

## 3. ప్రత్యేక సమావేశం

ఏదైనా ప్రత్యేక విషయంపై నిర్ణయం తీసుకోవడానికి నిర్ణీత వ్యవధిలో ఎజెండాతో సభ్యులకు నోటీసు పంపి , సమావేశం నిర్వహిస్తారు.

ఉదా : 1. మూడు మాసాలలోపు ఏదైనా తీర్మానం రద్దు చేయడం లేదా మార్పు చేయడం.

2. బడ్జెట్ ఆమోదించడం, 3. ఉపసర్పంచ్ ఎన్నిక.

4. ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం.

5. ఇంటిపన్నుపై ప్రత్యేక పన్ను.

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్

## 4. అభ్యర్థన సమావేశం

గ్రామ పంచాయితీ మొత్తం సభ్యులలో కనీసం మూడో వంతు మంది సభ్యులు ఏ తేదీన , ఎందుకోసం సమావేశం కావాలని కోరుతున్నారో సమావేశానికి పదిరోజుల ముందు నోటీసు ఇచ్చి , ఆ నోటీసు అందిన ఐదు రోజుల్లోగా సర్పంచి సమావేశం ఏర్పాటు చేయాలి.

- ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడంలో సర్పంచ్ విఫలమైతే నోటీసులో సంతకం చేసిన సభ్యులే కనీసం మూడురోజుల వ్యవధిలో సభ్యులకు నోటీసు ఇచ్చి , వారే సమావేశానికి పిలవవచ్చు.

- ఈ సమావేశం పంచాయితీ కార్యాలయంలో మాత్రమే నిర్వహించాలి.

## సభాధ్యక్షత

- సర్పంచ్ సభకు అధ్యక్షత వహించాలి.

- సర్పంచ్ హాజరుకాకపోతే ఉపసర్పంచ్ అధ్యక్షత వహించాలి.

- ఉప సర్పంచ్ కూడా హాజరుకాకపోతే సభ్యులలో ఒకరిని ఎన్నుకొని, సభకు అధ్యక్షునిగా నియమించవచ్చు.

## సమావేశం ఎజెండా

సమావేశంలో చర్చించే అంశాల క్రమాన్ని ఎజెండా అంటారు. ఎజెండా కింది విధంగా ఉండాలి.

- గత సమావేశపు తీర్మానాలను చదివి వినిపించడం , ధృవపరచడం.

https://t.me/joinchat/AAAAAEdOrr7Jhup5fdmvGw

- గత సమావేశం నుంచి ఇప్పటివరకూ వసూళ్లు , ఖర్చుల వివరాలు.

- గత సమావేశం నుంచి ఇప్పటివరకూ నీటి సరఫరాపై సమీక్ష.

- గత సమావేశం నుంచి ఇప్పటి వరకూ వీధి దీపాలపై సమీక్ష.

- అభివృద్ధి పనులు/ అనుమతుల విషయంలో తీర్మానించడం.

- అధ్యక్షుని అనుమతితో ఇతర విషయాలు.

## సమావేశం నోటీసు జారీ చేసే విధానం

https://t.me/joinchat/AAAAEdQrr7Jhup5fdmvw

- ఎజెండా నోటీసుపై పంచాయితీ కార్యదర్శి సంతకం చేయాలి.

- నోటీసు జారీ చేసే కాలంలో సభ్యుడు ఇంటిలోకానీ , గ్రామంలో కానీ లేనట్లయితే అలాంటి నోటీసును వారి కుటుంబంలో పెద్దలకు ఎవరికైనా అందజేసి , ఆ వ్యక్తి సంతకం పొందాలి. కుటుంబసభ్యులు ఎవరూ లేకపోతే నౌకరుకి ఇచ్చి , వారి నుంచి రశీదు పొందాలి.

- సభ్యుడు తాత్కాలికంగా గ్రామం విడిచి వెళితే , వారి అడ్రస్సు తెలుసుకొని, ఆ అడ్రస్సుకు రిజిష్టరు పోస్టు ద్వారా సదరు నోటీసు పంపవచ్చు.

- సభ్యుని అడ్రస్ తెలియకపోయినా , వారి ఇంటిలోని సభ్యులు నోటీసు తీసుకునేందుకు నిరాకరించినా , నోటీసును సభ్యుని ఇంటి తలుపుకు అంటించి, ఇద్దరు పెద్దల సాక్ష్యాన్ని ఆఫీసు ప్రతిపై పొందాల్సి ఉంటుంది.

- చర్చనీయాంశాలు ఎక్కువగా ఉన్నప్పుడు సమయం చాలనప్పుడు సమావేశాలను వాయిదా వేయవచ్చు. అలా వాయిదాపడిన సమావేశాలకు తిరిగి నోటీసు పంపనవసరం లేదు. కానీ కొత్త అంశాలు చర్చించకూడదు. హాజరుకాని సభ్యులకు మాత్రం అలాంటి సమావేశం ఏ తేదీకి వాయిదా పడిందో, ఎన్ని గంటలకు సమావేశం ప్రారంభించనున్నారో , నోటీసు ద్వారా తెలియజేయాలి.

పోటీ విజ్ఞాన వార్త సమాచార గ్రూప్

## కోరం

- గ్రామపంచాయితీలో అప్పుడున్న సభ్యులతో కనీసం 1/3 వంతు సభ్యులు హాజరుకానిదే సమావేశం నిర్వహించరాదు.
- సమావేశం నిర్ణీత సమయానికి కనీస సభ్యుల సంఖ్య (కోరం) ఉండాలి. కోరం సభ ప్రారంభం నుంచి సభ పూర్తయ్యే వరకూ ఉండాలి.

- నిర్ణీత సమయం తర్వాత అరగంటలోపు కోరం కాకపోతే హాజరైన సభ్యులందరూ మరికొంతసేపు నిరీక్షించడానికి అంగీకారం తెలియజేసినప్పుడు తప్ప , సమావేశం వాయిదా వేయవచ్చు.

## తీర్మానాలు

- ఏ సభ్యుడైనా చర్చించదలచుకొన్న విషయాన్ని లేదా నిర్ణయాన్ని చేయాలనుకొన్న విషయాన్ని తీర్మాన రూపంలో సభలో ప్రవేశపెట్టవచ్చు.

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAE

- మెజారిటీ సభ్యుల ఓట్లను బట్టి సమావేశంలో అంశాలు తీర్మానించవచ్చు.

- ఓటింగులో ఇరుపక్షాలకూ సరిసమమైన ఓట్లు వస్తే అధ్యక్షుడు తన నిర్ణాయక ఓటును వినియోగించవచ్చు. దీనినే కాస్టింగ్ ఓటు అంటారు. సభాధ్యక్షునికి నిర్ణయాత్మక ఓటు ఉంటుంది.

- ఆమోదించిన తీర్మానం మూడు నెలలోపు రద్దు చేయకూడదు. అట్లా చేయాల్సి వస్తే ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి , గ్రామ

పంచాయితీ మొత్తం సభ్యులలో కనీసం సగం మంది బలపరిస్తేనే తప్ప అలాంటి తీర్మానం రద్దు కాదు.

-సభ ముందున్న విషయంలో స్వప్రయోజనం ఉన్నట్లయితే గ్రామ పంచాయితీ పరిశీలిస్తున్న విషయంలో ఆర్థికపరమైన సంబంధం కలిగిన, లేదా ఆర్థిక సంబంధం కలిగిన కంపెనీలో భాగస్వామిగా ఉన్న సభ్యుడు ఆ సమావేశంతో పాల్గొనడంగానీ, ఓటు చేయడంగానీ కుదరదు.

-సర్పంచ్ తన దృష్టిలో ఏ సభ్యుడైనా చర్చ విషయంలో స్వప్రయోజనం ఉన్నదని అనుకున్నట్లయితే ఆ సభ్యుని సమావేశానికి హాజరుకాకుండా చేయవచ్చు లేదా సభ్యుని సమావేశం నుంచి పంపివేయడం ద్వారా చర్చలోనూ, ఓటింగులోనూ పాల్గొనకుండా చేయవచ్చు.

-సమావేశంలో పాల్గొననీయని ఉత్తర్వులను సవాలు చేయవచ్చు. అలాంటి సవాలు సభ ముందుంచితే సమావేశం తుది నిర్ణయం తీసుకుంటుంది.

-సభ ముందున్న ఏ విషయంలోనైనా సర్పంచ్‌కి స్వప్రయోజనం ఉందని ఎవరైనా సభ్యుడు అభిప్రాయపడి నట్లయితే సర్పంచ్ తనకు తానుగా సభ నుంచి గైర్హాజరు కావాలి.

## సభ్యునిగా అర్హత కోల్పోవడం

-ఎవరైనా సభ్యుడు తన పదవీకాలం ప్రారంభమైన తేదీ నుంచి లేదా తాను హాజరైన తదుపరి సమావేశం నుంచి 90 రోజులలో గ్రామ పంచాయితీ సమావేశాలకు హాజరు కాకపోయినా , వరుసగా నిర్వహించిన మూడు సాధారణ సమావేశాలకు హాజరు కాకపోయినా సభ్యునిగా అర్హత కోల్పోతారు.

- మహిళా సభ్యుల విషయంలో నెలలు నిండినందున కలిగే శారీరక అశక్తత వల్ల ఒక సభ్యురాలు లిఖితపూర్వకంగా తాను ఏ తేదీ నుంచి హాజరుకాలేదో తెల్పుతూ సర్పంచ్/ కార్యదర్శికి తెలియజేస్తే సమావేశానికి హాజరుకాని కాలాన్ని లెక్కించడంలో తడవకు నాలుగు నెలలు మించని కాలాన్ని మినహాయించాల్సి ఉంటుంది.

## సభ్యత్వాన్ని తిరిగి పొందడం

-సెక్షన్ -20(బి) ప్రకారం ఎవరైనా సభ్యుడు/సభ్యురాలు అనర్హత పొందితే సర్పంచ్ లేదా కార్యదర్శి ఈ విషయాన్ని వెంటనే జిల్లా పంచాయితీ అధికారికి తెలియజేయాలి.`

- జిల్లా పంచాయితీ అధికారి నుంచి నోటీసు అందిన 30 రోజుల్లో అనర్హత పొందిన సభ్యుడు / సభ్యురాలు పంచాయితీకి దరఖాస్తు చేసుకుని , తిరిగి సభ్యత్వం పొందవచ్చు. రెండోసారి ఇదే కారణం చేత అనర్హత పొందినట్లైతే వారిని తిరిగి పదవి పునరుద్ధరణ చేసే విషయం గ్రామ పంచాయితీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారాల కోసం
https://t.me/joinchat/AAAAAEdu...hup5fm...

## మినిట్స్

పంచాయితీ ప్రతి సమావేశం ప్రొసీడింగ్స్ మినిట్స్ పుస్తకంలో రాసి, సభాధ్యక్షుడు చివర సంతకం చేయాలి.

-మినిట్స్ సమావేశం అంతాన్ని క్లోజ్ చేయాలి. తరువాత సమావేశాల్లో మినిట్స్ చదివి , చదివిన విషయాన్ని రికార్డు చేయాలి. ఎజెండాలో ప్రతిపాదించిన క్రమంలోని సమావేశం ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించాలి.

## గ్రూప్-3 పరీక్షల ప్రత్యేకం(పట్టణ స్థానిక సంస్థలు (అధికరణ-74))

**ఇందులో ప్రధానంగా మూడు పట్టణ స్థానిక సంస్థల గురించి తెలుసుకుందాం.**

1. మున్సిపల్ కార్పొరేషన్

2. పురపాలక సంఘం

3. నగర పంచాయితీ

వీటికి తోడుగా ఇతర స్థానిక సంస్థలు కంటోన్మెంట్ బోర్డులు , టౌన్‌షిప్‌లు, ఏరియా డెవలప్‌మెంట్ కమిటీలు కూడా ఉంటాయి.

### మున్సిపల్ కార్పొరేషన్

విద్యా-వార్తా సమాచారం గ్రూప్స్
https://t.me/joinchat/AAAAAEdOrr7Jhup5fdmvGw

పెద్ద నగరాలు లేక కాస్మోపాలిటన్ నగరాల్లో మున్సిపల్ కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తారు. రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా ఏర్పాటు చేస్తారు. దీని ఆదాయం 10 లక్షలకు పైన ఉంటుంది. ఒక కోటి జనాభా గల పెద్ద పట్టణాల్లో ఏర్పాటు చేయబడుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు మొదలైన నగరాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్పొరేషన్ ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులచే పాలనా నిర్వహణ కొనసాగుతుంది. అయితే కొన్ని సందర్భాలలో ప్రత్యక్ష ఎన్నికల ద్వారా రాజకీయ అధికారులను ఎన్నుకునే పద్ధతి కూడా ఉంది.

కార్పొరేటర్ల ఎన్నికలలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు వెనుకబడిన తరగతులు, మహిళా వర్గాలకు నిర్దేశించబడిన రిజర్వేషన్లు అమలవుతాయి. వీరికితోడు కో-ఆప్టెడ్ సభ్యులు , అధికారిక సభ్యులు , పార్లమెంటు, శాసనసభల సభ్యులు కూడా ఉంటారు.

ఈ స్థానిక సంస్థలు తక్కువ ఆర్థిక మూలాలతో , ఎక్కువ నియంత్రణలతో నిర్వహించబడుతున్నాయి. అంటే ఈ సంస్థలు స్వయంపాలన చేసే విధంగా అవకాశాలు కల్పించబడినాయి.

## రాజకీయ ఆర్థికవర్గం

ప్రతి మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నుకోబడిన ముఖ్య అధిపతి (మేయర్) ఉంటారు. కొన్ని సందర్భాలలో వీరిని కూడా ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకొంటారు. కానీ అధిక సంఖ్యాక కార్పొరేషన్లలో పరోక్ష ఎన్నిక జరుపబడుతుంది. వీరి పదవీకాలం అధికారాలు, విధులు మొదలైన అనేక అంశాలను వాటికి ఏర్పాటు చేసే శాసనసభ చట్టంలో వివరించబడతాయి.

విద్యా విజ్ఞాన-శాస్త్ర సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAFdOrr7Jhup51dmvGw

## మేయర్

మేయర్ కార్పొరేషన్ అధిపతి, ప్రథమనగర పౌరుడు వాస్తవ అధికారి కాదు. ఆయన ప్రజాప్రతినిధి కౌన్సిల్‌చే ఎన్నుకోబడిన అధిక హోదా , గుర్తింపుగల ప్రజాప్రతినిధి, ప్రస్తుతం ఆ పదవి అలంకారప్రాయంగా ఉంది. మేయర్ పదవీకాలం ఐదు సంవత్సరాలు. మరల ఎన్నిక కావచ్చును. ఈయనను అధికారం నుంచి అవిశ్వాస తీర్మాన ప్రతిపాదన ఆమోదం ద్వారా తొలగించగలరు. మేయర్‌కు కౌన్సిల్‌లో అధిక సంఖ్యాకుల ఆమోదం

అవసరం. ఆయన తన రాజీనామా సమర్పించి , పదవి నుంచి తప్పుకోవచ్చు. అప్పుడు డిప్యూటీ మేయర్, మేయర్ పదవిని నిర్వహిస్తారు.

## అధికారాలు – విధులు

మేయర్ పదవి ఉత్సవ పూర్వకమైనది. నామమాత్రపు అధికారాలు కలవు అని చెప్పబడినను, కొన్ని అధికారాలు ఆయనకు కేటాయించబడి ఉన్నాయి. కొన్ని రాష్ట్రాలలో ఈ అధికారాలలో కొన్ని ప్రత్యేక భిన్నత్వాలున్నా ఆయనకు అధికారాలు కలవు అని చెప్పవచ్చు. అవి..

1. ప్రథమ నగర పౌరునిగా , ఆయన అన్ని పౌర సమావేశాలకు అధ్యక్షునిగా వ్యవహరిస్తారు.

2. పురపాలక కార్పొరేషన్ సమావేశాలకు , కౌన్సిల్ సమావేశాలకు ఇతర సంఘాల సమావేశాలకు అధ్యక్షత వహించి , కార్యక్రమాలను ఉత్తమ ఆదర్శవంతమైన మార్గంలో నడిపిస్తారు.

3. కార్పొరేషన్‌లో నిర్వహించే అన్ని సమావేశాలను ఏర్పాటుచేస్తారు.
4. నిర్ణాయకపు ఓటు వేసే హక్కు ఉంది.

5. ఆయనకు కార్పొరేషన్ రికార్డులు , ఆధీన కార్యాలయాలను చూసే అధికారం ఉంది.

6. కార్పొరేషన్‌కు అధికార వర్గాలకు , రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతారు. రాష్ట్ర ప్రభుత్వానికి కార్పొరేషన్‌కు మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తారు.

7. మేయర్ కార్పొరేషన్ పనులను , ఆధీన కార్యాలయాలను ఇతర అధికార వర్గాలను పర్యవేక్షణ, తనిఖీ, నియంత్రణ చేస్తారు.

8. ప్రజల నుంచి స్వీకరించే మహాజర్లు , నివేదికలు, డిమాండ్లు కమిషనర్‌కు పంపి, వాటిని నిర్వర్తించే సూచనలు చేస్తారు.

9. కొన్ని కార్పొరేషన్‌లో ఆర్థిక, కార్యనిర్వాహక, అధికారాలు ఉంటాయి.

## కార్పొరేషన్ కౌన్సిల్ కమిటీలు

మేయర్, డిప్యూటీ మేయర్ , కౌన్సిల్ కమిటీలు కార్పొరేషన్ కౌన్సిల్‌గా చెప్పబడుతుంది. ఇది శాసన చర్చా వేదికగా వ్యవహరిస్తుంది. ఈ కమిటీలు అధికారిక కమిటీలుగా పరిగణింపబడటంవల్ల కార్పొరేషన్ విధుల నిర్వహణలో ప్రధాన భూమికను పోషిస్తాయి. వీటిపై చర్చలు చేసి , తీర్మానాలు నిర్ణయాలు చేయడం , వాటిని అమలు పరిచేటట్లు చేసే కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తాయి.

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచార గ్రూప్

## కమిటీలు

కమిటీ సభ్యుల సంఖ్య, ఇతర అంశాలను రాష్ట్ర శాసన సభే శాసనం ద్వారా నిర్ణయిస్తుంది. సాధారణంగా మూడు నుంచి 16 మంది సభ్యులుంటారు. ఈ కమిటీ సభ్యులను , ఛైర్మన్లను ఆ కార్పొరేషన్ కార్పొరేటర్లు , ఇతర సభ్యులు ఎన్నుకొంటారు. కమిటీ సమావేశాలలో కనీస హాజరు సంఖ్య 1/5 వంతు మంది. కమిటీలో మెజారిటీ సభ్యులు తీర్మానాలు, నిర్ణయాలు చేస్తారు. వాటిని కమిషనర్ అమలు చేయాలి.

కార్పొరేషన్ కౌన్సిల్ ప్రత్యేక ప్రయోజనాల కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తుంది. ఆరోగ్యం, లైసెన్సులు, మొదలైన ప్రత్యేక విషయాలపై సిఫార్సులు చేసేందుకు ఇతర ప్రత్యేక పనులపై తీర్మానాలు చేస్తాయి.
ఈ కమిటీ సభ్యులు కార్పొరేషన్ దైనందిన విధినిర్వహణలో జోక్యం కల్పించుకోకూడదు. వారు ఆ కార్పొరేషన్ పరిధిలోని పౌరులందరికీ ప్రాతినిధ్యం వహించే విధంగా పనిచేయాలి. కౌన్సిల్ కమిటీలు కార్పొరేషన్ అధికారులను ఆ పరిధిలోగల పౌరులందరికీ సేవలందించే విధంగా మార్గదర్శనం చేయాలి.

స్థాయీ సంఘాల కార్యనిర్వాహక , పర్యవేక్షక, ఆర్థిక అధికారాలను కలిగి ఉంటాయి. వీరి నిర్ణయాలు, తీర్మానాలు కౌన్సిల్ ఆమోదంతో చేయబడటం వల్ల తుది నిర్ణయాలుగా అమలు జరుపబడతాయి. ఇలాంటి కమిటీలు ప్రజల ప్రయోజనాలను , ఆకాంక్షలను, సౌకర్యాలను, శ్రేయస్సును పెంపొందించడం చాలా అవసరం అవుతాయి.

## మేయర్ అధికారాలు

పురపాలక కౌన్సిల్ అంటే మేయర్ , డిప్యూటీ మేయర్ , కార్పొరేటర్లు అందరూ కలిసి ఉండే సభ. వీరు ఈ కింది విధులు , అధికారాలు నిర్వర్తిస్తారు.

1. సమావేశాలలో బైలాస్ , నియమాలు, నిబంధనలు తయారుచేసి , ఆమోదింపజేస్తుంది.
2. చట్టంలోని అధికార పరిధులలో వివిధ రకాల పన్నులు విధిస్తుంది.
3. మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్‌ను చర్చించి, ఆమోదిస్తుంది.

4. పాలనా వ్యవహారాలు, నిర్వహణ, పర్యవేక్షణ, నియంత్రణలను చేస్తుంది.

5. కార్పొరేషన్ పాలనా వ్యవహారాల్లో ప్రశ్నలు వేసి , వాటికి జవాబులను కమిషనర్ నుంచి తెప్పించుకుంటారు.

6. కార్పొరేషన్ పాలనా సంబంధిత రికార్డులను , ఇతర అంశాలను కోరి , పొందే అధికారం ఉంది.

7. రాష్ట్ర ప్రభుత్వాన్ని కమిషనర్ బదిలీ తొలగింపుల గురించి కౌన్సిల్ ఆమోదంతో తీర్మానాన్ని పంపుతుంది.

8. కొన్ని రకాల ఉద్యోగుల నియామకం చేస్తుంది.

**పౌర సంబంధిత విధులు, అధికారాలు**

74వ రాజ్యాంగ సవరణ ఆధారంగా 12వ షెడ్యూల్‌లో పట్టణ స్థానిక సంస్థల అధికారాలను పొందుపరిచారు. అవి 18 రకాలు.

1. నగర ప్రణాళికలు.

2. భూ వినియోగాలను క్రమబద్ధీకరించడం, కట్టడాలను క్రమబద్ధీకరించడం.

3. అభివృద్ధిని ఉద్దేశించే సామాజిక, ఆర్థిక ప్రణాళికలు, కార్యక్రమాలు రూపొందించడం, అమలు చేయడం.

4. రోడ్లు, భవనాల నిర్మాణాలు, మరమ్మతులు.

5. గృహ వినియోగాలు, ఇతర వినియోగాలకు నీటి సరఫరా.

6. ప్రజారోగ్యం, శానిటేషన్, కఠిన నీటి పరిశుభ్రత నిర్వహణ.

విద్యా-ఉద్యోగ-సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

7. అగ్నిమాపక దళాలు, స్టేషన్‌ల ఏర్పాటు.

8. పట్టణ అటవీ పరిరక్షణ, పరిసరాల పరిరక్షణ.

9. దళిత, బలహీన వర్గాలు, ఇతర సహవర్గాల పరిరక్షణ.

10. మురికివాడల నిర్మూలన, అభివృద్ధి.

11. పట్టణ బీదరిక నిర్మూలన - బీద జనోద్ధరణం.

12. పార్కులు, ఆట స్థలాలు , ఇతర అలాంటి వాటిని ఏర్పాటు చేసి నిర్వహించడం.

13. విద్యా, సాంస్కృతిక, ఇతర రకాల అంశాల అభివృద్ధికి కృషి చేయడం.

14. శ్మశానవాటిక ఏర్పాటు నిర్వహణ, విద్యుద్ధీకర శ్మశాన వాటికల ఏర్పాటు.

15. జంతు హింసను నివారించడం, పశుగ్రాసం సంరక్షణ ఏర్పాట్లు.

16. జనన మరణాల నమోదు, జనాభా గణన.

17. వీధిదీపాలు, బస్సు నిలిపే ప్రదేశాలు , వాహన నిలుపు ప్రదేశాలు ఏర్పాటు చేయడం.

18. కబేళాల ఏర్పాట్లు, నిర్వహణ. తోలు పరిశుభ్ర పరిశ్రమల ఏర్పాట్లు.

# దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ-బిట్ బ్యాంక్

♦ ప్రతి గ్రామ పంచాయతీకి ఒక కార్యదర్శిని ప్రభుత్వం ఎప్పుడు ఏర్పాటు చేసింది ? – 1.1.2002

♦ గ్రామ కార్యదర్శి విధులు ఏమిటి ? – గ్రామ పంచాయతీల తీర్మానాలు, కమిటీల తీర్మానాలు అమలు చేయాలి – గ్రామ పంచాయతీలో పనిచేసే ఉద్యోగులపై నియంత్రణ – జనన మరణాల నమోదు – వివాహాల నమోదు – చట్టంలో నిర్దేశించిన ఇతర బాధ్యతలు

♦ గ్రామ పంచాయతీకి ప్రధాన వనరులు ఏవి ? – ఇంటి పన్ను, వృత్తిపన్ను, దుకాణాలపై పన్ను, ప్రకటనలపై పన్ను – ఫీజులు, రుసుములు, ఆదాయాన్నిచ్చే ఆస్తులు – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే గ్రాంట్లు – రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫారసులపై రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు

♦ స్థానిక సంస్థలకు ప్రధానమైన ఆదాయ వనరు ఏది ? – ఇంటిపన్ను

♦ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్ని అంశాలను స్థానిక సంస్థలకు బదిలీ చేసింది ? – 10 అంశాలు

♦ అన్ని అంశాలను స్థానిక సంస్థలకు బదిలీ చేసిన రాష్ట్రాలు ఏవి

?

– కర్ణాటక, కేరళ, తమిళనాడు

♦ రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉన్న కేంద్ర పాలిత ప్రాంతాలు ఏవి ? – దాద్రానగర్ హవేలి, డామన్ అండ్ డయ్యూ, గోవా, లక్షద్వీప్, పుదుచ్చేరి

♦ భారతదేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థల పనివిధానంపై శిక్షణ ఇవ్వడానికి ఏర్పాటైన సంస్థ ఏది ? – ఎన్ఐఆర్డి

♦ విలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ పేరుతో గ్రామీణ సంస్థలను ఏర్పాటు చేసిన రాష్ట్రం ఏది ? – హర్యానా

విద్యా-విజ్ఞాన-సాగరా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdnvGw

♦ 73వ రాజ్యాంగ సవరణ తరువాత 3 స్థాయిల్లోని సంస్థలకు 'గ్రామ స్వరాజ్' అనే పేరుతో ప్రత్యక్ష ఎన్నికలను నిర్వహించిన రాష్ట్రం ఏది ?

– మధ్యప్రదేశ్

♦ స్థానిక సంస్థల్లో సమర్థవంతంగా పనిచేయనప్పుడు ప్రజాప్రతినిధులను మధ్యలోనే తొలగించే రీకాల్ పద్ధతిని ప్రవేశపెట్టాలని సూచించింది ఎవరు ? – మహాత్మా గాంధీ

♦ ఏ రాష్ట్రప్రభుత్వం ప్రయోగాత్మకంగా స్థానిక సంస్థల

ప్రతినిధులను వెనుకకు పిలిపించే పద్ధతిని ప్రవేశపెట్టింది ? – మధ్యప్రదేశ్

♦ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు వేయడాన్ని తప్పనిసరి చేస్తూ చట్టం చేసిన రాష్ట్రం ఏది ? – గుజరాత్

♦ గ్రామసభ ద్వారానే ప్రభుత్వ పథకాలకు లబ్ధి చేకూర్చుతున్న రాష్ట్రం ? – కేరళ

♦ 1978 నుంచి నేటివరకూ స్థానిక సంస్థలకు నియమబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్న రాష్ట్రం ఏది ? – పశ్చిమ బెంగాల్

♦ కేంద్రప్రభుత్వంలో ప్రత్యేకంగా పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు ? – 27 మే, 2004

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5dmvGw

♦ జిల్లాస్థాయిలో స్థానిక సంస్థల్లో సామాజిక న్యాయ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించిన కమిటీ ఏది ? – జలగం వెంగళరావు కమిటీ

♦ ఏ రాష్ట్రంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు జిల్లా పరిషత్‌లో ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉండరు ? – మహారాష్ట్ర

♦ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అశోక్ మెహతా కమిటీ సిఫారసులకు అనుగుణంగా చట్టంను రూపొందించగా,

మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా ప్రజాపరిషత్‌లు, జిల్లా ప్రణాళిక, అభివృద్ధి సమీక్ష మండలులు ఏ సంవత్సరం నుండి అమలులోకి వచ్చాయి ? – 15 జనవరి, 1987

♦ మండలాధ్యక్షునిగా పోటీ చేయడానికి గల అర్హతలేమిటి ? – 21 సంవత్సరాలు నిండి ఉండాలి, ఏ మండల పరిషత్ సభ్యునిగా పోటీ చేయాలనుకుంటే ఆ మండలంలో ఓటరుగా పేరు నమోదు చేసుకుని ఉండాలి

♦ మండల పరిషత్ చివరి సమావేశం జరిగిన తేదీ నుండి 90 రోజుల లోపల మరొక సమావేశం ఏర్పాటు చేయనట్లయితే ఎవరిపై రాష్ట్రప్రభుత్వం క్రమశిక్షణా చర్య తీసుకుంటుంది ? – ఎంపీడీఓ

విద్యా-విజ్ఞాన-సమాచార గ్రూప్

♦ జిల్లా పరిషత్‌లో ఎన్ని రకాల సభ్యులుంటారు ? – ఎక్స్ అఫిషియో సభ్యులు, ఆ జిల్లాలోని శాసనసభ్యులు, ఆ జిల్లాలో ఓటరుగా నమోదైన ఎమ్మెల్సీలు, ఆ జిల్లాలోని లోక్‌సభ సభ్యులు, జిల్లాలో ఓటరుగా నమోదైన రాజ్యసభ సభ్యులు

♦ జిల్లా పరిషత్‌లో శాశ్వత ఆహ్వానితులు ఎవరు ? – జిల్లా కలెక్టర్, జిల్లాలోని మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా మార్కెటింగ్ సొసైటీ చైర్మన్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్

♦ జిల్లా పరిషత్ సంవత్సరానికి కనీసం ఎన్నిసార్లు సమావేశమవ్వాలి ?

– నాలుగుసార్లు

♦ జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్, ఎన్నికైన సభ్యులు రాజీనామా లేఖలు ఎవరికి పంపడం ద్వారా రాజీనామా చేయవచ్చు ? – కలెక్టర్

♦ చైర్మన్, వైస్ చైర్మన్‌లను ప్రభుత్వం ఏ సంవత్సరాలలో తొలగిస్తుంది ? – ప్రభుత్వ ఉత్తర్వులను అమలుచేయనప్పుడు, అధికార దుర్వినియోగానికి పాల్పడినప్పుడు, చట్టం ద్వారా తనకు సంక్రమించిన అధికారాలను నిర్వర్తించడంలో పలుసార్లు విఫలమైనప్పుడు, అధికార విధులను స్వార్థానికి వినియోగించినప్పుడు

https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdnyGw

♦ 2009లో ప్రభుత్వం జారీచేసిన ఆదేశాన్ని అనుసరించి వారి పదవీకాలం లో ఎన్నిసార్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు ? – ఒకసారి మాత్రమే

♦ ప్రతి జిల్లా పరిషత్‌లో ఎన్ని స్థాయీ సంఘాలు ఉంటాయి ? – 7

♦ వ్యవసాయాభివృద్ధి స్థాయీ సంఘానికి ఎవరు ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా వ్యవహరించడమే కాకుండా ఆ స్థాయీ సంఘానికి చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తాడు ? – జిల్లా పరిషత్ వైస్ చైర్మన్

♦ జెడ్.పి. చైర్మన్ అధికారాలేమిటి ? – జెడ్.పి. సమావేశాలకు అధ్యక్షత వహించడం, జెడ్.పి. సీఈఓ మీద పాలనాపరమైన నియంత్రణ, జెడ్.పి. రికార్డులు తనిఖీ చేయడానికి సంబంధించి పూర్తి అధికారాలను కలిగి ఉంటారు

♦ జిల్లా పరిషత్ ఆదాయ వనరులు ఏమిటి ? – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరుచేసే నిధులు, రాష్ట్ర ప్రభుత్వ పన్నులు, ఫీజులలో జిల్లా పరిషత్ వాటా, మండల పరిషత్‌ల ద్వారా, ప్రజల ద్వారా వచ్చే విరాళాలు, జిల్లాలోని ఒక్కొక్క పౌరునికి రూ.4 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం విడుదల చేసే గ్రాంటు

♦ చైర్మన్, వైస్ చైర్మన్‌లు ఇద్దరూ ఎన్ని రోజులకు మించి హాజరు కాలేని సందర్భంలో చైర్మన్ అధికార విధులను జిల్లా పరిషత్ సభ్యులలో ఒకరికి రాష్ట్ర ప్రభుత్వం బదలాయిస్తుంది. అతడే తాత్కాలిక అధ్యక్షుడుగా ఉంటాడు. – 15 రోజులకు మించి

♦ గెలిచిన అభ్యర్థి అక్రమంగా గెలిచాడని కోర్టు భావించినట్లయితే అభ్యర్థి ఎన్నిక ను రద్దు చేయవచ్చు. ఎన్నికల నియమాల ప్రకారం ఎన్ని సంవత్సరాలపాటు అతడు ఎన్నికల్లో పాల్గొనకుండా చేయవచ్చు ? – 6 సంవత్సరాలు

♦ జిల్లా పరిషత్ అధ్యక్ష/ ఉపాధ్యక్షులు ఎన్ని రోజుల వరకు కూడా ఒక్క సమావేశాన్ని ఏర్పాటు చేయలేకపోయినట్లయితే ఎవరిపై

క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయి ? – కార్యనిర్వహణాధికారులపై

♦ గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలు తాలూకా/ బ్లాక్ పంచాయతీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తే, మహారాష్ట్ర, తమిళనాడు దేనికి ప్రాధాన్యతను ఇస్తున్నాయి ? – జిల్లాలకు

♦ ఏ గవర్నర్ జనరల్ 11 మే, 1772లో సూపర్‌వైజర్లను కలెక్టర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశాడు ? – వారెన్ హేస్టింగ్

♦ రాజ్యాంగంలోని ఏ ప్రకరణం కార్యనిర్వాహకవర్గం నుండి న్యాయ విధులను వేరుపరచినది ? – 50వ ప్రకరణం

♦ పంచాయతీరాజ్ సంస్థలకు ఆర్థిక వనరులు ముఖ్యంగా నాలుగు మార్గాల ద్వారా లభిస్తున్నది అవి ? – రుణాలు, గ్రాంట్లు, పన్నులు, వర్తక వ్యాపారాల నుండి వచ్చే ఆదాయం

♦ ఏ ప్రకరణ ప్రకారం రాష్ట్రాలు జిల్లా ప్రణాళికా కమిటీలను ఏర్పాటు చేసుకున్నాయి ? – 243 జెడ్‌డీ

♦ "పంచాయతీరాజ్ ఫ్రమ్ లెజిస్లేషన్ టు మూవ్‌మెంట్" గ్రంథ రచయిత ఎవరు ? – డాక్టర్ జార్జ్ మాథ్యూ

♦ MP LADS (Member of Parliaments Local Area

మన-విజ్ఞాన-వార్త సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmyGw

Development Scheme రూపొందించిన భారత ప్రధాని ఎవరు ?

– పి.వి.నరసింహారావు

♦ పంచాయతీరాజ్ సంస్థలు ప్రభావవంతమైన సమర్థవంతమైన స్థానిక స్వపరిపాలనా సంస్థలుగా పనిచేయాలని తమిళనాడు ప్రభుత్వం భావించింది. ఇందుకొరకు వాటికి తగిన అధికారాలు కల్పించేందుకు సిఫారసులు చేయడానికి 1996లో ఏర్పాటు చేసిన కమిటీ ఏది ?

– ఎల్.సి.జైన్ కమిటీ

♦ పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ 2000 సంవత్సరంలో ఎవరి ఆధ్వర్యంలో కమిటీని వేసింది ?

– వి.ఎస్.రమాదేవి

♦ వి.ఎస్.రమాదేవి కమిటీ సూచించిన సిఫారసులలో ప్రధానమైనవి ఏవి ? – గ్రామ పంచాయతీలను స్వయం ప్రతిపత్తిగా సంస్థలుగా తీర్చిదిద్దాలి, జిల్లా ప్రణాళికా సంఘాలు ఆచరణలో సక్రమంగా పనిచేసేలా చూడాలి, పంచాయతీరాజ్ సంస్థలకు శిక్షణ పొందిన సాంకేతిక సిబ్బందిని నియమించాలి, పంచాయతీలు పన్నులు విధించుకునేందుకు వీలుగా

https://t.me/joinchat/AAAAAEdOrr7Jhup5fdmvGw

## రాష్ట్రప్రభుత్వాలు తగిన చట్టాలు చేయాలి

♦ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు విద్యార్హతలను ఏ రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది ? – రాజస్థాన్

♦ పంచాయతీ ఎన్నికల్లో విద్యార్హతతోపాటు వివిధ ప్రమాణాలను పాటించాలని ఏ రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించింది ? – హర్యానా

♦ 15 ఆగస్టు, 2015 నాటికి ఏ రాష్ట్రాల్లో మాత్రమే స్థానిక సంస్థల్లో 'రీకాల్ పద్ధతి' అమలులో ఉంది ? – మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్

♦ ఏ భారత ప్రభుత్వ చట్టంలో స్థానిక ప్రభుత్వాలను రాష్ట్ర జాబితాలో చేర్చారు ? – 1935

విద్యా-విజ్ఞాన సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

♦ 1989లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం పట్టణ, నగరపాలక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించడం కోసం ఎన్నవ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది ? – 65వ

♦ 74వ రాజ్యాంగ సవరణ ఎప్పటినుంచి అమలులోకి వచ్చింది ? – 1 జూన్, 1993

♦ 74 వ రాజ్యాంగ సవరణ (1993) ద్వారా IX A భాగాన్ని కలుపగా ఎన్నవ షెడ్యూల్‌ను కొత్తగా చేర్చారు ? – XII

షెడ్యూల్‌ను

♦ పట్టణ, నగరపాలక వ్యవస్థలకు సంబంధించిన ఎన్ని అధికారాల విధుల గురించి XIIవ షెడ్యూల్‌లో పేర్కొన్నారు ? – 18 అధికార విధులు

♦ 74వ రాజ్యాంగ సవరణ చట్టం (1992) ద్వారా మున్సిపాలిటీ (కొత్త పట్టణ, నగరపాలక వ్యవస్థ)ల చట్టంను రాజ్యాంగంలోని IX (A) భాగంలో మొత్తం ఎన్ని ప్రకరణల్లో పొందుపరిచారు ? – 18 ప్రకరణలు

♦ ప్రస్తుతం భారతదేశంలో 10 లక్షల జనాభా దాటిన నగరాలు ఎన్ని ఉన్నాయి ? – 53

విద్యా విజ్ఞాన-వార్తా సమాహారం గ్రూప్

♦ ఏ ప్రకరణ ప్రకారం ప్రతి రాష్ట్రంలోను మున్సిపల్ వ్యవస్థను వివరించినది ? – 243 ఓ

♦ ఏ ప్రకరణ ప్రకారం మెట్రోపాలిటన్ ప్రాంతం అనగా 10 లక్షలు లేక అంతకన్నా ఎక్కువ జనాభా కలిగిన ప్రాంతం. ఆ ప్రాంతం ఒకటి లేక అంతకన్నా ఎక్కువ జిల్లాలకు విస్తరించి ఉండవచ్చు, లేక ఒకటి లేక అంతకన్నా ఎక్కువ మున్సిపాలిటీలు లేక పంచాయతీలు లేక మరేవైనా ప్రాంతాలను కలపడం వల్ల ఏర్పడవచ్చు ? – 243 పి (సి)

♦ ప్రకరణ 243 ఆర్ ఏమి తెలియజేస్తున్నది ? –

## మున్సిపాలిటీల నిర్మాణం

♦ ఏ ప్రకరణ ప్రకారం శాసనసభ వార్డు కమిటీలతో పాటుగా మరికొన్ని ఇతర కమిటీలను కూడా ఏర్పాటు చేయవచ్చును ?

– 243 ఎస్ (5)

♦ ఈ క్రింది దానిని పరిశీలించి సరైనదో కాదో చెప్పండి ?

-కనిష్టం- గరిష్టం

మున్సిపాలిటీ వార్డుల సంఖ్య -23 -50

మున్సిపల్ కార్పొరేషనలో వార్డుల సంఖ్య -50 -100

మెట్రోపాలిటన్ సిటీలో -100 -200

– సరైనదే

♦ మున్సిపాలిటీలలో సీట్ల రిజర్వేషను తెలియజేయు ప్రకరణ ఏది ? – 243 టీ

♦ సభ్యత్వానికి సంబంధించిన అనర్హతలను ఏ ప్రకరణ తెలియజేస్తుంది ? – 243 వీ

♦ మున్సిపాలిటీల అధికారాలు, హక్కులు, బాధ్యతల గురించి వివరించే ప్రకరణ ఏది ? – 243 డబ్ల్యూ

♦ మున్సిపాలిటీలకు పన్నులు-విధులు వంటి వాటి గురించే వివరించే ప్రకరణం ఏది ? – 243 ఎక్స్

విద్యా విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmVGw

♦ మున్సిపాలిటీల ఆర్థిక స్థితిగతులపై ఆర్థిక కమిషన్ ఏ ప్రకరణ ప్రకారం ఏర్పాటు చేస్తారు ? – 243 వై

♦ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ఆర్థిక సంఘం (స్టేట్ ఫైనాన్స్ కమిషన్) ఏ సంవత్సరంలో ఏర్పడింది ? – 1994

♦ ప్రకరణ 243 జెడ్‌బీ ప్రకారం కేంద్రపాలిత ప్రాంతాలకు వర్తింపచేయడం కాగా, ఏ భాగం నుండి కొన్ని ప్రాంతాలకు మినహాయింపును కల్పిస్తున్న ప్రకరణ ఏది ? – 243 జెడ్‌సీ

♦ జిల్లా ప్రణాళికా కమిటీ ఏ ప్రకరణం ప్రకారం ఏర్పాటు చేయడమైనది ? – 243 జెడ్‌డీ

♦ జిల్లా ప్రణాళికా కమిటీకి ఎక్స్ అఫిషియో చైర్‌పర్సన్‌గా ఎవరు వ్యవహరిస్తారు ? – జిల్లా పరిషత్ చైర్మన్

https://t.me/joinchat/AAAAAEtOrr7Jhup5fdmvGw

♦ జిల్లా ప్రణాళికా కమిటీకి మెంబర్ సెక్రటరీగా వ్యవహరించేది ఎవరు ? – కలెక్టర్

♦ జిల్లా ప్రణాళికా కమిటీకి 24 మంది సభ్యులు ఎన్నుకోబడగా, శాశ్వత ఆహ్వానితులు మినహా మొత్తం సభ్యుల సంఖ్య ఎంత ? – 30

♦ జిల్లా ప్రణాళికా సంఘానికి ఎంతమందిని నామినేట్ చేస్తారు ? – 4

♦ జిల్లా ప్రణాళికా కమిటీకి శాశ్వత ఆహ్వానితులు ఎవరు ? – జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు. – కార్పొరేషన్ మేయర్లు, మున్సిపాలిటీ ఛైర్మన్‌లు

♦ ఏ ప్రకరణ ప్రకారం జిల్లా ప్రణాళికా కమిటీ రూపొందించిన అభివృద్ధి ప్రణాళికను జిల్లా ప్రణాళికా కమిటీ అధ్యక్షుడు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలి ? – 243 జెడ్‌డీ (4)

♦ మెట్రోపాలిటన్ కోసం ప్రణాళికా కమిటీ ఏర్పాటును తెలియజేస్తున్న ప్రకరణ ఏది ? – 243 జెడ్‌ఈ

♦ దేశంలోని మొట్టమొదటి పట్టణాభివృద్ధి సంస్థ ఏది ? – ఢిల్లీ (1964)

♦ భారతదేశంలో పట్టణ స్థానిక సంస్థలను ఎన్ని రకాలుగా వర్గీకరించారు ? – 8 రకాలు

♦ తెలంగాణలోని పట్టణ స్థానిక సంస్థలను 3 రకాలుగా విభజించారు. అవి ? – మున్సిపల్ కార్పొరేషన్లు, – పురపాలక సంఘాలు – నగర పంచాయతీలు

♦ నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి తెలంగాణలో పట్టణ స్థానిక సంస్థలను రెండు రకాలుగా విభజించారు అవి ఏవి ?

– మున్సిపల్ కార్పొరేషన్లు -మున్సిపాలిటీలు

♦ ఏ చట్టాన్ని అనుసరించి మొదటిసారిగా హైదరాబాద్ నగరానికి, సికింద్రాబాద్‌లకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు ? – 1950 హైదరాబాద్ కార్పొరేషన్ చట్టం

♦ ఏ చట్టం ప్రకారం 3 ఆగస్టు 1960న హైదరాబాద్, సికింద్రాబాద్ కార్పొరేషన్‌లను ఒకే కార్పొరేషన్‌గా విలీనం చేశారు ?

– హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం – 1955

♦ కేంద్రపాలిత ప్రాంతాలలో స్థానిక సంస్థలను దేని ద్వారా ఏర్పాటు చేస్తారు ? – పార్లమెంట్ చట్టం

విద్యావిజ్ఞాన-ఉద్యోగ సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5FdmYGw

♦ 2 అక్టోబర్ 2016 నాటికి భారతదేశంలో మొత్తం 206 మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి. వాటిలోకెల్లా అత్యంత పెద్దది ఏది ?

– గ్రేటర్ ముంబయి కార్పొరేషన్

♦ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ల సంఖ్య ఎంత ? – 14

♦ భారతదేశంలో మొదటిసారిగా మేయర్‌గా ఎన్నికైన పర్వీన్ భాను అనే హిజ్రా ఏ రాష్ట్రానికి చెందినది ? – కర్ణాటక (బళ్లారి)

♦ ఉమ్మడి రాష్ట్రంలోని పురపాలక సంఘాలన్నీ ఒక సమగ్ర చట్టం ద్వారా నిర్వహించడం కోసం ఏ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టాన్ని రూపొందించారు ? – 1965

♦ ఎన్ని లక్షల జనాభా దాటిన ప్రాంతాన్ని మెట్రోపాలిటన్ ప్రాంతాలుగా గుర్తిస్తారు ? – 10 లక్షల జనాభా

♦ మున్సిపల్ కార్పొరేషన్లకు ఆదాయ వనరుల మార్గాలు ఏవి ?
– ప్రజలపై వేసే పన్నులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి లభించే గ్రాంట్లు, ఫీజులు, అద్దెలు, ప్రజలు, సంస్థల నుంచి సేకరించే రుణాలు

విజ్ఞాన్-వర్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

♦ 40 వేల కంటే ఎక్కువ, 4 లక్షల కంటే తక్కువ జనాభా ఉన్న పట్టణాన్ని దేనిగా గుర్తిస్తారు ? – మున్సిపాలిటీగా

♦ మున్సిపల్ ఛైర్మన్ గురించి కింది వాటిని పరిశీలింపుము ?
– పురపాలక సంస్థ ప్రథమ పౌరుడు, పార్టీ ప్రాతిపదికపై ప్రస్తుతం పరోక్షంగా ఎన్నికవుతున్నాడు. మండలిలోని కొన్ని స్థాయీ సంఘాలకు అధ్యక్షత వహిస్తాడు

♦ పురపాలక సంస్థ పాలనాధిపతిగా వ్యవహరించేది ఎవరు ? – మున్సిపల్ కమిషనర్

♦ ప్రతి పురపాలక సంస్థలో కొన్ని స్థాయీ సంఘాలుంటాయి. అవి

ఏవి ? – విద్య, విత్తం, ఆరోగ్యం, మహిళా సంక్షేమం, పన్నులు, వెనుకబడిన వర్గాల సంక్షేమం

♦ ప్రకరణ ఎన్నవ దానిలో పేర్కొన్న 18 విధులు పట్టణ స్థానిక సంస్థలకు బదిలీ అయ్యాయి ? – 243 డబ్ల్యూ

♦ పురపాలక సంఘాలకు వచ్చే ఆర్థిక వనరులు ఏవి ? – పన్నుల ద్వారా వచ్చే ఆదాయం ఉదా: ఆస్తి పన్ను, పన్నేతర ఆదాయం ఉదా : నీటి చార్జీలు, నిర్దేశించిన ఆదాయాలు ఉదా : వినోద పన్ను, స్టాంపు డ్యూటీపై సర్‌చార్జి వృత్తిపన్ను, ప్రభుత్వం నుండి వచ్చే ప్రణాళికా గ్రాంటు ఉదా : నీటి సరఫరా అభివృద్ధి, పథకాలు, స్వర్ణ జయంతి షహరీ రోజ్‌గార్ యోజన మొదలగునవి.

విద్యా-విజ్ఞాన-సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdOrr7Jhup5fdmyGw

♦ పారిశ్రామికంగా శీఘ్రగతిన అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో అలాగే మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడానికి అనువైన పరిస్థితులు లేని ప్రాంతాలలో ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేస్తే దానిని ఏమంటారు ? – నోటిఫైడ్ ఏరియా కమిటీలు

♦ పౌర సదుపాయాలు కల్పించడానికి చిన్న పట్టణాలలో 'సెమీ మున్సిపల్' అథారిటీ పద్ధతిలో ఏర్పాటు చేసినవాటిని ఏమంటారు ? – టౌన్ ఏరియా కమిటీలు

♦ సైనిక స్థావరాలు ఉన్న ప్రాంతాలలో పౌర సదుపాయాలు కల్పించడానికి కేంద్రప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటిని ఏమంటారు ? – కంటోన్మెంట్ బోర్డు (Cantonment Board)

♦ 2017 నాటికి దేశవ్యాప్తంగా ఎన్ని కంటోన్మెంట్ బోర్డులున్నాయి ? – 62

♦ కంటోన్మెంట్ బోర్డు చట్టాన్ని మొదటిసారిగా ఏ సంవత్సరంలో రూపొందించారు ? – 1924

♦ ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు, ఆ ప్రాంతంలో నివసించేవారికి పౌర సదుపాయాలను కల్పించడానికి ఏర్పాటు చేసినవాటిని ఏమంటారు ? – టౌన్‌షిప్ (Townships)

♦ మేజర్ పోర్ట్స్ చట్టం 1963 ప్రకారం ప్రస్తుతం భారతదేశంలో ఎన్ని పోర్టుట్రస్టులు ఉన్నాయి ? – 13

# <u>స్థానిక సంస్థల ఏర్పాటు, అధ్యయనం - వివిధ కమిటీల వివరణలు</u>

## 1. బల్వంతరాయ్ కమిటీ (1957)

- సమాజాభివృద్ధి పథకం, జాతీయ విస్తరణ సేవా పథకాలు ఆశించిన ఫలితాలు కలగకపోవడం వల్ల సంస్థాగత ఏర్పాటును సూచించడానికి జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి 16న బల్వంతరాయ్ మెహతా కమిటీని ఏర్పాటు చేసింది.

- ఈ కమిటీ మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థను సిఫారసు చేస్తూ తన నివేదికను నవంబర్ 24, 1957న సమర్పించారు.

విద్యా-విజ్ఞాన-వార్త సమాచార గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrh7Jhup5fdmvGw

- నివేదికలోని ప్రధానాంశం "ప్రజాస్వామ్య **వికేంద్రీకరణ - ప్రజల భాగస్వామ్యం**".

- జాతీయాభివృద్ధి మండలి 1958 జనవరిలో ఆమోదించి, పంచాయితీరాజ్ సంస్థల ఏర్పాటుకు తగిన చట్టాలు చేసింది.

- దేశంలో పంచాయితీరాజ్ సంస్థలను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం "రాజస్థాన్" లోని నాగోర్ జిల్లా, 1959, అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా అప్పటి ప్రధాని నెహ్రూ దీనిని ప్రారంభించారు.

- రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్ (అక్టోబర్ 11, 1959).

- నవంబర్ 01, 1959 రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించారు. అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి.

- ఆంధ్రప్రదేశ్‌లో 1959లో స్థానిక స్వపరిపాలనా సంస్థలను ఏర్పాటు చేసినప్పటికీ, 1964లో ఎన్నికలు నిర్వహించారు.

## బల్వంతరాయ్ సిఫారసులు

★జిల్లా పరిషత్ - జిల్లా స్థాయి

★పంచాయితీ సమితి - బ్లాక్ సాయి

★గ్రామ పంచాయితీ - గ్రామ స్థాయి

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్స్
https://t.me/joinchat/AAAAAEdOrr7Jhup5fdmvGw

- ఈయన మూడంచెల విధానాన్ని సూచించారు.

- ఐదు సంవత్సరాలకు ఒకసారి స్థానిక సంస్థలకు నియమబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి.

- పార్టీ ప్రాతిపదికపై కాకుండా స్వతంత్ర ప్రాతిపదికపై ఎన్నికలు నిర్వహించాలి.

- గ్రామ పంచాయితీ వ్యవస్థలకు ప్రత్యక్ష ఎన్నికలను నిర్వహించాలి.

- జిల్లా పరిషత్తు, పంచాయితీ సమితులకు అధ్యక్షులను పరోక్ష పద్ధతిలో ఎన్నుకోవాలి.

- స్థానిక పరిపాలనలో ప్రాథమిక యూనిట్‌గా ''పంచాయితీ సమితి''ని పరిగణించాలి.

## 2. అశోక్ మెహతా కమిటీ (1977)

- బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫారసుల ప్రకారం ఏర్పాటు చేసిన పంచాయితీరాజ్ సంస్థలు అనుకున్న లక్ష్యాలను సాధించ లేకపోవడంతో సమగ్రంగా పరిశీలించడానికి 1977 డిసెంబర్ 12న మొరార్జీదేశాయ్ నేతృత్వంలోని జనతా ప్రభుత్వం అశోకమెహతా కమిటీని నియమించింది.

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdOrr7Jhup5fdmVGw

- ఈ కమిటీ 132 సిఫార్సులతో తన నివేదికను 1978 ఆగస్టు 21న సమర్పించింది.

- జనతా ప్రభుత్వం రద్దు కావడంతో ఈ కమిటీ నివేదికను అమలు చేయలేదు.

- 1979లో రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో కొన్ని మార్పులు చేసి, కొన్ని రాష్ట్రాలు తమకు అనుగుణంగా మార్పులు చేసుకున్నాయి.

- ఆ రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక.

- అశోక్ మెహతా కమిటీ సిఫార్సుల ఆధారంగానే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో మండల వ్యవస్థను ప్రవేశపెట్టారు.

**నోట్ :** బల్వంతరాయ్ కమిటీ ఆధారంగా ఏర్పడిన పంచాయితీరాజ్ సంస్థలను మొదటి తరం, అశోక్ మెహతా కమిటీ ఆధారంగా ఏర్పడిన పంచాయితీరాజ్ వ్యవస్థలను రెండో తరంగా పేర్కొంటారు.

విద్యా-విజ్ఞాన-వారధి సమాచార గ్రూప్
https://t.me/joinchat/AAAAA...hup5fdm...

## అశోక్ మెహతా కమిటీ సిఫారసులు

- మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ స్థానంలో రెండంచెల వ్యవస్థను ప్రవేశపెట్టాలి.

- జిల్లా స్థాయి - జిల్లాపరిషత్, బ్లాక్ స్థాయి - మండల పంచాయితీ.

- గ్రామ పంచాయితీ రద్దు చేసి, వాటి స్థానంలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలి.

- 15,000 నుండి 20,000 జనాభాతో కూడిన కొన్ని గ్రామ పంచాయితీలను పంచాయితీ సమితిగా ఏర్పాటు చేయాలి.

- పంచాయితీరాజ్ వ్యవహారాల నిర్వహణకు పంచాయితీరాజ్ మంత్రిని నియమించాలి.

- పంచాయితీరాజ్ వ్యవస్థ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ప్రత్యక్షంగా పోటీ చేయాలి.

- పంచాయితీరాజ్ సంస్థలోని అన్ని పదవులకూ కాల వ్యవధిని నాలుగు సంవత్సరాలుగా నిర్ణయించాలి.

- పంచాయితీ సంస్థలకు రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలి.

- ప్రభుత్వంపై ఆధారపడకుండా పన్నులు విధించి, స్వతంత్రంగా నిధులు సమకూర్చుకోవాలి.

https://t.me/joinchat/AAAAAEdOrr7Jhup5fdmvGw

## 3. దంత్‌వాలా కమిటీ (1978)

- 1978లో బ్లాక్ స్థాయిలో ప్రణాళికీకరణపై అధ్యయనం చేయడానికి దంత్‌వాలా కమిటీని ఏర్పాటు చేశారు.

**సిఫారసులు..**

- గ్రామ పంచాయితీ సర్పంచ్‌లను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలి.

- బ్లాక్ స్థాయికి ప్రాధాన్యతనిస్తూ, దానిని ఒక యూనిట్‌గా భావించి, ప్రణాళికలు రూపొందించాలి.

- జిల్లా కలెక్టర్ జిల్లా ప్రణాళికలో ప్రధానపాత్ర పోషించాలి.

## 4. సి.హెచ్. హనుమంతరావు కమిటీ

- జిల్లా ప్రణాళికల పనితీరుపై నివేదికను సమర్పించడానికి హనుమంతరావు అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

### సిఫారసులు...

- మంత్రి లేదా కలెక్టర్ అధ్యక్షతన పనిచేసేలా జిల్లా ప్రణాళికా సంఘాలను ఏర్పాటు చేయ్యాలి.

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచార గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

- బ్లాక్ అభివృద్ధి అధికారి పోస్టును రద్దు చేయాలి.

- జిల్లా ప్రణాళిక కార్యకలాపాల్లో, అభివృద్ధిలో జిల్లా కలెక్టర్ సమన్వయకర్తగా పనిచేయాలి.

## 5. జి.వి.కె.రావు కమిటీ (1985)

- ఈ కమిటీ ప్లానింగ్ కమిషన్ ద్వారా నియమిత మవుతుంది.

- దీనిని ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలన, పరిపాలన ఏర్పాట్లు అనే అంశాన్ని పరిశీలించడానికి 1985

సంవత్సరంలో జి.వి.కె.రావు అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు.

## సిఫారసులు...

- బ్లాక్ వ్యవస్థను రద్దు చేయాలి.

- అభివృద్ధిలో జిల్లా పరిషత్ కీలకపాత్ర పోషించాలి. ఈ జిల్లా పరిషత్‌కు కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరించాలి.

- అభివృద్ధి కార్యక్రమాలన్నీ కలెక్టర్ ద్వారా నిర్వహించాలి.

- ఒక వేళ కలెక్టర్‌కు పని భారం ఎక్కువైనట్లయితే సీఈఓ, డీడీఓలను నియమించాలి.

విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvew

## ౬. ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ (1986)

- 1986లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వ హయాంలో పంచాయితీలను బలోపేతం చేసేందుకు అవసరమైన సిఫారసులు చేయడానికి సింఘ్వీ కమిటీని నియమించారు.

## సిఫార్సులు...

- స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి, వాటిని పరిరక్షించాలి.

- గ్రామ పంచాయితీలకు ఆర్థిక వనరులు కల్పించాలి.

- కొన్ని గ్రామ సముదాయాలకు న్యాయ పంచాయితీలను ఏర్పాటు చేయాలి.

- ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి ప్రాతిపదిక అయిన గ్రామసభను ఏర్పాటు చేయాలి.

- పంచాయితీ ఎన్నికలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించడానికి ప్రత్యేక జ్యుడీషియల్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలి.

- క్రమం తప్పకుండా ఎన్నికలను నిర్వహించాలి.

- రాజ్యాంగ బద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలను బదిలీ చేయాలి.

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQn7Jhup5fdmvGw

## 7. ఆర్.ఎస్.సర్కారియా కమిటీ (1983)

- ఈ కమిటీని 1983 సంవత్సరంలో ఆర్.ఎస్ సర్కారియా అధ్యక్షతన ఏర్పాటు చేశారు.

- దీనిని కేంద్ర, రాష్ట్రాల మధ్య వివాదాలను పరిష్కరించడానికి ఏర్పాటు చేశారు.

- ఈ కమిటీ తన నివేదికను 1987 సంవత్సరంలో సమర్పించింది.

## సిఫారసులు...

- పంచాయితీరాజ్ వ్యవస్థకు స్వయం పోషకత్వం కల్పించి, దేశం మొత్తానికి వర్తించేలా పంచాయితీరాజ్ వ్యవస్థను అందించాలని ఈ కమిటీ సూచించింది.

- స్థానిక సంస్థలను రద్దు చేయడానికి సబంధించి అన్ని రాష్ట్రాల్లోనూ ఒకేరకమైన చట్టాన్ని అమలు చేయాలి.
- పంచాయితీరాజ్‌కు సంబంధించిన అధికారాలను రాష్ట్రాలకు అప్పగించాలి.

- స్థానిక సంస్థలను ఆర్థికంగానూ, విధుల పరంగానూ పటిష్టపరచాలి.

విజ్ఞాన-వార్తా సమాచార గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdm

## 8. పి.కె.తుంగన్ సబ్ కమిటీ (1988)

- సర్కారియా కమిటీ సూచనలను పరిష్కరించడానికి అప్పటి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి పి.కె.తుంగన్ అధ్యక్షతన ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని 1988 సంవత్సరంలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

## సిఫారసులు...

- స్థానిక సంస్థలకు రాజ్యాంగ బద్ధత కల్పించాలి.

- జిల్లా స్థాయిలో, జిల్లా పరిషత్ ప్రణాళికను అభివృద్ధి చేసే ఏజెన్సీగా పరిగణించాలి.

- ఎల్.ఎం.సింఘ్వి, పి.కె.తుంగన్ కమిటీ సిఫారసుల మేరకు 64వ రాజ్యాంగ సవరణ బిల్లును రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 15 మే, 1989లో లోక్‌సభలో ప్రవేశపెట్టింది.

- 64వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో 2/3వ వంతు మెజారిటీ పొందినప్పటికీ రాజ్యసభలో రెండు ఓట్ల తేడాతో బిల్లు వీగిపోయింది.

ఉద్యోగ-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdOrr7Jhu5fdmvGw

- వి.పి.సింగ్ ప్రభుత్వం పంచాయితీలకు, పురపాలక సంఘాలకు సంబంధించిన ఉమ్మడి బిల్లును సెప్టెంబర్ 7, 1990న 74వ రాజ్యాంగ సవరణ బిల్లుగా లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లు చర్చకు నోచుకోలేదు.

- పి.వి.నరసింహారావు ప్రభుత్వం సెప్టెంబర్ 1991లో పంచాయితీలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును, మున్సిపాలిటీలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును వేర్వేరుగా పార్లమెంటులో ప్రవేశపెట్టింది.

- ఈ బిల్లును పార్లమెంటరీ కమిటీకి నివేదించగా, పార్లమెంట్ డిసెంబర్ 22, 1992న ఆమోదించింది.

- తర్వాత ఆ బిల్లును రాష్ట్రాల శాసనసభల ఆమోదం కోసం పంపితే 17 రాష్ట్రాలు ఆమోదం తెలిపాయి.

- అప్పటి భారత రాష్ట్రపతి శంకర్ దయాళ్‌శర్మ ఏప్రిల్ 20, 1993న ఈ సవరణ బిల్లుపై సంతకం చేశారు.

- తర్వాత 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించారు.

**Table - 7**

- పంచాయితీలకు సంబంధించిన 73వ సవరణ చట్టం 24, ఏప్రిల్ 1993 అమలులోకి వచ్చింది.
- పంచాయితీ రాజ్ దినోత్సవంను ఏప్రిల్ 24 గా జరుపుకుంటారు.
- పట్టణ, మునిసిపాలిటీ సంబంధించిన 74వ రాజ్యాంగ సవరణ చట్టం 01 జూన్ 1993 నుండి అమలులోనికి వచ్చింది.
- 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోనికి వచ్చిన తరువాత పంచాయితీరాజ్‌ను మొదటి సారిగా ఏర్పాటు చేసిన రాష్ట్రం కర్ణాటక.
- 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం దేశంలోనే పంచాయితీలకు మొదటి సారిగా ఎన్నికలు జరిపిన రాష్ట్రం కూడా కర్ణాటక.